5-5-7

1918
AUG 1918

1424
13407

Пе 29
/
1Зи89

43

12AUG1918
MADRAS

ప్రకీర్ణోపన్యాసములు.

ప్రకీర్ణోపన్యాసములు



ఇది

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారిచే

రచియింపఁబడి



డి. వి. రమణారావు చేఁ

బ్రికటింపఁబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు.

రాజమహేంద్రవరము:

శ్రీవిద్యానిలయముద్రాక్షరశాల.

1918.

వెల రు. 2.]

[కాపీరైటు.

12AUG1918
MADRAS

పీఠిక

ప్రకీర్ణోపన్యాసము లనుపేరు గలయీగ్రంథమున, మున్న నేను వ్రాసినగ్రామ్యనాదఖండనోపన్యాసములు, సంఘవిషయకోపన్యాసములు, భాషావిషయకోపన్యాసములు, మొద లగువివిధోపన్యాసము లున్నవి. మున్న వ్రాసినకొన్ని యంతగిపురోపన్యాసము లే మయ్యెనో యిప్పుడు కానఁబడ కుండ నున్నవి. కాకినాడలోనియాంధ్రభాషాసంరక్షకసమా జముకోఱకు వ్రాసిన ' విమర్శాదర్శ ' విమర్శాదర్శ మనుపేరు గలమూఁడుచిన్నపుస్తకములప్రతు లిప్పు డెక్కడనో కాని దొరకకుంటచే వానినిగూడ నిందు ముద్రింపించికొనవలసి వచ్చినది.

భాషాభిమానులు, బహుకవిపండితపోషకులు, వితరణ శీలురు, నన్నుఁ బోషించుప్రభువులు శ్రీపీఠికాపురాస్థానా ధీశులు నగుమహారాజరాజశ్రీ శ్రీ శ్రీ రాజారావువేంకటకుమార మహీపతిసూర్యారావుబహద్దరువా రీగ్రంథముద్రణమునకుఁ గా వలసినధన మొసఁగిరి. వారికి వారికుటుంబమునకుఁ బర మేశ్వరుఁడు దీర్ఘాయురారోగ్యైశ్వర్యాది సమస్తశ్రేయోభి వృద్ధులను గటాక్షించి సదా రక్షించు గాత !

పీఠికాపురము.
26—5—18.

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

విషయసూచిక

కవి	1
కవులకొకవిన్నపము	7
గ్రామ్యవాదులభాషాపవాదము	17
గ్రామ్యవాదవిమర్శనము	41
ఆంధ్రభాషామహాజనసభలు	87
ఆంధ్రసాహిత్యపరిషత్తు	92
ఆంధ్రసాహిత్యపరిషత్సభ	98
చూడదగినది	103
వింత	109
మటియొకమార్పు	116
వచనరచన	121
దేశభాష	126
విమర్శనగ్రంథములయావశ్యకత	129
తలక్రిందునడక	134
జంటకవులు	138
దేశభాష, పురాణపఠనము	144
మతవిషయికవిద్యాభ్యాసము	149
ఎంతభద్రముగనున్న నంతక్షేమము	153
మానసప్రపూర్ణా	159
అదిలేదు	164
పురాణపఠనము	171
విమర్శాదర్శ విమర్శాదర్శము	182
స్వప్నకావ్యము	460
అంతఃపురోపన్యాసము	494

సంపూర్ణచంద్ర సన్నిభమైన వదనపుండరీకమును, బింబములపై జీరాడు తెగబారెడు నుంగరాల తలవెండ్రుకలును, జెవులం బొడుచునట్లు చెలరేగిన చేరెడుకన్నులును, సంపెంగమొగ్గవలె సోగయైన ముక్కును, ముద్దులుమూటగట్టు గడ్డమును, నట్టెముదహాస మొనర్చిన సుందరములగు చిన్నగుంటలుగల సిద్దంపుజెక్కులును, మల్లెమొగ్గలవంటి దంతములును, స్వచ్ఛమై, ప్రేమరసపూర్ణమైన యంతఃకరణమును నడుచునపుడు, మాటలాడునపుడు, చూచునపుడు, నవ్వునపుడు, సాధారణమైన, యనిర్వచనీయమైన, యద్భుతమైనలావణ్యమును, గల పతివ్రతాతిలకమగు భార్యను సరోత్తమగుణయుతుండగు భర్తయెంతగాం బ్రేమించునో, బాహ్యప్రకృతిని, జంద్ర తారాది ప్రసవ విరాజితనభశ్శిరోజబంధమైన యీప్రకృతిని, గతినోర్వీధరోరోజమండల ప్రభాడంబరయగు నీప్రకృతిని, దిన మణి సిందూరతిలకలలితాలికఫలకయగు నీప్రకృతిని, మహా సదీమందారమాలా విరాజిత కంఠసీమయగు నీప్రకృతిని, యథార్థకవితారసపూర్ణుండగుకవి యంతకంటె ననేకసహస్రాం శము లధికముగం బ్రేమించును. ఈప్రకృతికాంత కన్నెత్తి చూచినచూపులకుం, గన్నువాల్చి చూచిన చూపులకు, నటి

గన్నగఁ జూచిన జూపులకు, నోరఁగఁ జూచిన చూపులకుఁ, జూచిచూఁడనట్లు చూచినచూపులకు, చూడకుండఁజూచినట్లు చూచిన చూపులకు, గవిమహామోదముతో ముదిసిముదిసి పోవును. నటివలె నాకుపచ్చని 'మొకమాలు' చీరనొకవేళను, బెండ్లికూఁతువలెఁ గన్నులు మిఱుమిట్లుగొలుపుఁ బసుపురం గులుగలగాగరా యొకవేళను, సంకేతస్థలికిఁ బోవు సైరిణివలె బంగారు జలతారంచు గల నీలంపుఁబట్టువసప మొకవేళను, గేవలమునికాంతవలెఁ గాషాయాంబర మొకవేళను, జిన్నిముగ్ధ వలె వర్ణసాంకర్య సంకలితమగు వస్త్రమొకవేళను, ధరించి నిం తవింతమాన్పులచే వింతవింతశోభలు గనఁబఱచుచుఁ దన యెదుటఁ బ్రకాశించు నీమహామాయాత్మకుఁడీమణి యొక్కఁ-యీ డులేని నోటనాడలేని సౌందర్యమును మహానిశితములగు తన నేత్రములఁగ్రోలి యపరిమితానందమున మత్తెక్కిన ట్లుం డును. మొగమున నొకపుడు చల్లని మందహాసము, నొకపుడు గుమగుమలాడుచుఁ బాణిము లేచివచ్చినట్లుచేయుదివ్య తమ పరిమళభారము, నొకపుడు రొసరొసతో ధుమధుమతోఁ గూడినబిగింపుగలముడిఁబెట్టుతనము, నొకపుడు కలికికులుకు మొలకపలుకుల మొగము మొత్తఁబోఁగని తియ్యందనము, నొకపుడఁట్ట బుడిబుడిదుడుకు నిట్టూర్పులతో నొడవెడు బొప్ప ధారలును, నొకపుడు రోషతీవ్రత్వముచేఁ గన్నుల నిప్పులురుల నొదవించు బడబడాడఁబరయుతములగుహుంకారములు, మొద లగు వివిధహావభావలక్షణములు గనఁబఱచు నామహాపోషి

వనితాశిరోమణి కధీనుఁడై, యచ్చికానంద పరవశుఁడై, యడఁగి
యుండును. ఎట్టిదురవగాహ మోహపాశాబద్ధుఁడగు కాముకుఁ
డైనను బ్రకృతి కాంతాకాముకుఁడగు కవికందఁడు. వృద్ధులం
దఱుకంటె మహావృద్ధుఁడయ్యును, నిత్యయౌవనధారిణియగు
నీకాంతయందు నిష్కారణనిరంతరాయనిర్వ్యాజప్రేమ మెవని
మనసునుండి వెల్లివిరియునో యతఁడు కవి.

బాహ్యప్రకృతి యెంతపిపులమో, యెంతవిచిత్రమో,
యెంతవివిధభేదానుభేదాగాధమో, యాంతరప్రకృతి యంత
కంటె విపులము, విచిత్రము, వివిధభేదసహితమై యున్నది.
బాహ్యప్రపంచమునఁ బ్రకాశించుసూర్యచంద్రాదులకంటె
నాంతరప్రపంచికసూర్య చంద్రమండలము లచ్చికతేజస్సాం
దర్యములు. బాహ్యసముద్రములకు లెక్కకలదు గాని, యాంతర
సముద్రములకు లెక్కలేదు. పైనఁగల యుప్పెనలు గాలి
వానలు లోలోనఁగల్గు తుపానుల కీడురావు. పైనుండు నగ్ని
పర్వతసంక్షోభము లోనియగ్నిపుట్ట్-సంక్షోభమున కందదు.
పైనఁ బ్రకాశించు నింద్రధనువ్రల వైచిత్ర్య మాంతరశక్రచాప
ముల వైచిత్ర్యమునకు సరిరాదు. తేజముచే, విలువచే, పరిమా
ణముచే, బాహ్యప్రపంచమునందలిరత్నసంతాన మాంతరమణి
గణమునకుఁ దీసిపోవును. అనిర్వచనీయమగు చిత్కళాసాన్ని
ధ్యముచే నాంతరప్రపంచ మన్నివిధముల నచ్చికపరిభాపరికి ప్ర
మై యుండును. ఈప్రపంచమును గవి యాంతరనేత్రములతోఁ
జూచి యానందించుచుండును. ఈరెండుపరిపంచముల యన్యో

న్యసంబంధమును, భేదమును, స్వభావసిద్ధమగువ్యక్తిచేఁ గని పట్టఁజాలినయాతఁడు కవి. అకారములచే, గతులచే, నసంఖ్య, ములగుభేదములుగలసర్వప్రపంచవస్తువుల కన్నిటికి వెలుపల లోపల నొకవిలక్షణవ్యక్తి యెడములేకుండ నిండియున్నదని యు, నీవస్తువులన్నియు నావర్ణనాతీతమగువ్యక్తిసంబంధమగు వన్నెలు, చిన్నెలు, విలాసములు, భావాదులేయనియు, నందు చే భేదము మిథ్యయనియు, సత్య మేకత్వ మనియు, నావేశ ముచేఁ గనిపెట్టఁదగినయాతఁడు కవి. ఈశక్తియంచు మాత్ర ము కవికి వేదాంతికి సామ్యము గలదు. అందుచేతనే "అరి స్టాటిల్" అను నాతఁడు కవిత్వము మహావేదాంతమని చెప్పి యున్నాఁడు. కాలికిందనణఁగియుండుగడ్డిపఱక మొదలు సర్వ వ్యాప్తమగునాకాశమువఱకును బ్రతివస్తువునందు నీతిని, శాసనమును, మతమును, గనిపట్టఁదగిన యాతఁడు కవి. అట్లు కనిపట్టి యూరకుండక యొకపుడు ఘంటానాదముతో, నొక పుడు సింహగర్జనముతో, నొకపుడు విజయభేరీనినాదముతో, నొకపుడు కలమృదుల వీణాక్వాణనముతోఁ దనయాయను భవమును లోకులకు వెల్లడించు నాతఁడు కవి. ఎదుటలేని వస్తువుల నెట్టవస్తువులనైన నట్టికల్పనాశక్తిచే జుట్టుచేతఁబట్టి, యెట్టయెదుట కీడ్చించిఁ సానఁబెట్టిన చాయకత్తికంటె దీక్ష్ణ మైన దృష్టిచేఁ బరిశీలించి, పరిశీలించిన వెంటనే తద్బహిరంతర స్వరూపముల నామూలాగ్రముగ గ్రహించి, గ్రహించిన వెంటనే యవి తన కెట్టు లగపడునో కొంచెము హెచ్చు

తగ్గుగ నట్టులే యితరులకుఁ గనఁబఱుపఁగలయాత్రఁడు కవి.
ఇతరుల యవస్థాభేదము లనుభవభేదములు (Emotions)
లోని భేదముల నన్నిటిని దానుగ్రహించి, తనవిగఁ జేసికొని,
తన్ను మఱచి, యితరుల హృదయముల దూరి వారిలో
దాదాపుగ నైక్యమొంది, వారు తదవస్థాభేదములచేఁ
దదనుభవభేదములచే నెట్లు మాటలాడుదురో, యెట్లు నవ్వు
దురో, యెటులేడ్తురో, యెట్లుగా మఱియుంకేమి యాచరిం
తుకో, యట్లాడి, యట్లునవ్వి, యట్లులేడ్చి, యట్లాచరించు,
నాతఁడు కవి. అంతరప్రపంచములోని వ్యాపారములు దృష్టిగోచ
రములు గాకుండుటచే వానిని సులభగ్రహణయోగ్యములు
గఁజేయుటకై బాహ్యప్రపంచమునఁనుండు వస్తువులను జట్టు
చట్టుసండర్భానుసారముగ నుపమలుగఁజేసి తెలియని వానిని
దెలియునట్లుచేయుచుఁ జేకట్టిపై వెలుతురును ప్రసరింపఁజేయు
తేజశ్శాలియగు నాతఁడు కవి. ఎవనిపలుకు లొకపుడు చందన
తుషారములకంటెను, బుతుస్ని యాలింగనముకంటెను, జల్లనివి
గను, నొకపుడు కొఱకచ్చులవలెఁ బిడుగులవలెఁ దీవ్రములుగను
నుండునో, యొకపుడు పూలవాసలుగ, నొకపుడు బాణఘాత
ములుగ నుండునో, యొకపుడు సుధారసనిధానములుగ నొక
పుడు హాలాహలకీలలుగ నుండునో, యట్టిలోకసమోహినీ
కరణవాణీవిశారదుఁడగు నాతఁడు కవి. మావిచిగురు తిని సుఖ
ముచే మైమఱచి గానమొసర్చు కోకిలమువలెఁ, బద్మరంద
పానమొసర్చి మత్తెక్కి రుమ్మని పాడెదుబంభరమువలెఁ

బ్రహ్మకృతిజ్ఞానాస్వాదన శీలుఁడై పట్టుఁజాలని యావేశమున దేవతా గానమొనరుపఁగల గాయకశిఖామణి యగు నాతఁడు కవి.

వైద్యుఁడు వివిధౌషధులఁ గలిపి యొకవింతమందు సేయునట్లు, చిత్రికారకుఁడు వివిధములగు రంగులఁగలిపి యత్యంతాహ్లాదకరమగు నొకవింతవర్ణము నొనరించునట్లు, రామాశుగ తీవ్రత్వముగల తనదృష్టి నొకసారి పదునాల్గుభువనములయందు నొక్కవిసరున ముందునకు వెనుకకుఁ బఱపి నర్వావస్తుజాలమును బరిశీలించి యావస్తువులలో దేనిదేనినేకీభవింపఁగలిపిన బాగుగనుండునో యోజించి వానినట్లు గలిపి, నూతన వస్తువులుగఁజేసి, వాని నొక్కతాపునుంచి, వానికి నూతన నామముల సృజించి, వానిని వాగ్రూపములగు పత్రికలుగఁ జేసి మనయెదుటఁ బెట్టఁగలుగు సృష్టివైచిత్ర్యకళాధరీకృత బ్రహ్మవిశ్వామిత్ర బ్రహ్మయగు నాతఁడు కవి.

ఎట్టిపిచ్చిలో నేవిధమైన వెఱ్ఱిను లేదో, యెట్టి యున్మాదము ప్రపంచోద్ధరణపటిష్ఠమో, యెట్టిమతిమాలినతనములో, జ్ఞానవిజ్ఞానములు దుర్నిరీక్ష్యమగు తేజస్సుచే వెల్గునో, యెట్టివెఱ్ఱికి వేయువిధములుగాక కోటివిధములయ్యును బరమార్థగ్రహణ విధానమను నొక్కటే విధముగలదో, యెట్టి వెఱ్ఱి వెఱ్ఱులన్నిటికంటెను వెఱ్ఱిదో, యట్టివెఱ్ఱిని, నట్టిలోకాతీతమగు వెఱ్ఱిని, అట్టివెఱ్ఱిలేని వెఱ్ఱిని, గలిగి తానుధన్యతఁజెంది, మనల ధన్యులఁజేయు నాతఁడు కవి.

[సువర్ణలేఖ-పరీధావి సంవత్సర ఫాల్గుణ శు ౧౧ మంగళవారము.]

కవుల కొకవిన్నపము

కలహాకారణములలోఁ గాంతాకనకము లత్యంతపరిబలము లని పూర్వులు వచించి యున్నారు. కాని వానికిఁ గల యాపూర్వపరిష్ఠ యిప్పుడు కొంతమాసినది. వారకాంతలలో నేమి, న్యాయవాదులలో నేమి, ప్రభువులలో నేమి, కొందఱు తమతమ కాఱుములలో నింద్రజాలమహేంద్రజాల విద్యలు, మాఁకిచతంత్రములు, వీతిహోత్రిస్పర్శ లేకుండ వేల కోలఁది కొంపలఁ గాల్చుటలు, కుబేరునిచేతికిఁ గుండఁపెం కిప్పించుటలు మొదలగు చిత్రవిచిత్రచర్యలతో వారి కథాకలాపములఁ దెగించి వినిపించి తెయితక్కలాడి మఱియొకపాత్రిమునకుఁ జోటిచ్చుటకై తాము రంగస్థలమునుండి నిష్క్రమించిరి గాదా! అటులే పూర్వయుగముల జనుల కాశలు కల్పించి, యసూయల వర్ధిలఁజేసి, యాహవముల సిద్ధింపఁజేసి కచాకచి—ముష్టామువ్టి—నఖానఖి— దంతాదంతిగఁ బోరాడు నట్లుచేసి భూభాగమున శవపర్వతములు, రక్తనదులొనర్చి పరిపంచమంతయు నట్లుడికినట్లు చేసి యీడ్చియీడ్చి కొట్టిన కాంతాకనకముల కీయుగమున మునుపటి—'వక' రున్నట్లుకనఁబడదు. పూర్వపుదాష్టికము లేదు. ఏలయన—కలహామును

బనిలేనిదే పుట్టించుటయందుఁ, బెంచుటయందు, వ్యాపింపఁ
జేయుటయంచు, వానికంటె సమర్థత్రయగు కవిత్ర గజ్జగట్టి,
గరిచెభాగవత మాడుచుండఁగ దాని ధాటిని, దానితాండవ
మును, దానిబుగ్గపోట్లను, దాని కట్టుమాటలను, దానిబల్లెపుఁ
బోటులను, దాని కొఱకచ్చువిసరులను, దాని పిల్లపిఱుగులను,
గాంచి యవి సిగ్గుపడి, యోడిపోయి, తెరమఱుఁగునకుఁ బోయి
యచ్చట లోలోపలఁ దార్కిడులాగుట, వెనుక యంగుచేయుట,
తెరదింపుట మొదలగు నపరిధానకృత్యములకు లోనైయున్నవి.
కల్లుపాక లోనికలహాములు కవిత్వమునుగూర్చినకలహాముల
కాలికింద దూరిపోవుటకయినఁ బనికిరాకున్నవి. గుడిసెవేళ్ళ
టుల కొంపలలోని గ్రుద్దులాటలు కవితాజిజ్ఞాసకుల కాలితన్ను
లమోదద దిగదుడుపులుగ నున్నవి. అపహరించిన సొమ్ములలో
భాగముతెగక కత్తుకలు తెగఁజేసికొనఁ బ్రియత్నించుచోరుల
కత్తివిసరులు కవిత్వపరిష్వంగమును బంచుకొనుటలోఁ గలిగిన
కటారిప్రేటులముందుఁ బటాపంచలయి పోవుచున్నవి. పరిస్థితి
మిట్టి దురవస్థలోఁ గవిత్వముండవలసి వచ్చెను.

అద్దములోఁ దాను మనుష్యుఁడు; బుద్ధిలోఁ దాను
బృహస్పతి; కవిత్వములోఁ దాను గాళిదాసుడ నని కొంచె
మెచ్చుతగ్గుగఁ బ్రితిజనునకు నమస్కృతి. "నీవు గూపవంతుఁ
డవు కావు. నీవు బుద్ధిమంతుఁడవు కా" వని యొకని నొకఁ
డధిక్షేపింప నది పరకారణ మగును. కాని యిట్టివైరము
"నీకవిత్వము బాగుగలే"దని యధిక్షేపించుటవలనఁ గలిగిన

వైరములో సహాసాంశమైన నుండదు. ఈవైరము శాంతించు నదికాదు. దీనికి తుది లేదు. ఇది దినదినప్రవర్ధమానము. ప్రాతదగుకొలంది చేవలు దేరును. ప్రాతతాటియాకు కొంపపైబెట్టిన యగ్గి పల్లెయంతయుఁ గాలినపిమ్మటనైన నాఱును గాని, హృదయమునఁ బడినయాయగ్గి యవిచ్ఛిన్నజ్వాలాజాజ్వల్య మానమై తాను మాడి, యనేకహృదయముల మాడ్చి, శాశ్వతముగ నుండును. కవితాసూయ యిట్టిభయంకరస్వభావ యగునప్పు డొకదేశమున నిద్దఱుమగ్గురు కవులుకంటె నెక్కుడుగ లేకుండునెడల నంతబాధ లేదు. కాని యిప్పు డందఱును గవులే! కోటలోఁ గవులు—గుట్టిఫులాయములలోఁ గవులు, తురకగూడెములోఁ గవులు. అగ్రహారములోఁ గవులు, మాల పల్లెలోఁ గవులు, మంగలిపిట్టలోఁ గవులు. ఇంటి కిద్దఱు ముగ్గురు విధముగఁ గవు లభివృద్ధి జెందినారు గాని, వీరి వాగ్వితయంతయుఁ గవిత్వమనుట కవకాశము లేదు. నిరర్థకమైనధ్వని—స్వభావమారణ హోమము—అక్షరరూపకమగు తుక్కు—గణబద్ధమగు పెంట—ఇట్టిదైనను దనకవిత్వము రసపుష్టిగ నుండ లేదని యెవఁడైన నసినట్లు తమకుఁ దోఁచిన యెడలఁ, ఆఁ! ఆఁ! ఆలాగా! అప్పుడే యంతవట్టునకు వచ్చినదా? తిట్టు! కొట్టు! అక్క-! పొడు! చంపు!" అను మాటలే కవినోట బయలు వెడలును.

ఇప్పుడు కవులు కొన్నికొన్నిచోటుల జంటలు జంటలు గా నేర్పడియుండుటచేత నూపిరికి విరామమైనఁ గలుగకుండ,

కలము మసిబుడ్డిలోనుంచి తీయనెడమైనఁ గలుగకుండ—వ్రాఁ
తలోఁ బత్తిముదిర్పునట్టి యవకాశమైన నొదవకుండ, ఒకఁ
డువిడిచిన వెంటనే రెండవవాఁడు సుతిలో సుతిఁ గలిపి—
పెస్థాయుల్లో--పెసంగతులు—గట్టుమని--యీకాశీవీథిని తార
కము ముట్టునట్లు పల్లటీలు కావు—పరికరవిసరులు కావు—
ఊఁపులు కావు—ఈష్మలు కావు—జారులు కావు—ఎదు
రెత్తులు కావు—పరియోగించి పడపడ పాడి పాటకుబలవంత
ముగఁ దాళము ఖండచతురశ్రాదిజాతులతో సవ్యపసవ్యప్రభా
వములతో, వైచుచున్నారు. దినమున కొకచిత్రిగ్రంథము
బయలు వెడలుచున్నది. శృంగభంగములు కావు, గార్ధభ
రోదనములుకావు, మార్జ్యాలోపాఖ్యానములు కావు, శిరోమం
డనములు గావు, దంతఖండనములు కావు, కపోలచపేటికలు
కావు—శివశివా—పల్కటకర్ష్యముకాని గ్రంథములు—పెం
టలపైఁ బుట్టకొక్కులవలె—కక్కగొడుగులవలె, మొండి
చేతులవలె, దుర్వాసనలతో, దుష్ప్రీతులతో, దుష్టసూప
ములతో బయలుదేరుచున్నవి. ఏకవి తన్నుఁ దిట్టెనో యా
కవిని దాను దిరిగిత్రిట్టిన మంచిదే. అంటటితో నంద ఆద్యష్ట
వంతులే. తొంపలుకూలకుండును. మర్యాదలుమాసిపోకపోవును
అట్లు కాదు. తన్నుఁ దిట్టినకవికి మొదట స్తుతివ్యాజమునఁ
దిట్లు. పలుచపలుచఁగఁ దిట్లు. పైఁబాటునఁ దిట్లు. పడపడఁ
దిట్లు. తండ్రిగారి తప్పుసాక్ష్యమునకుఁ జెప్పు దెబ్బలు. తాత
గారి శవవహనమునకు బడితెవేర్పులు. మేనత్తగారి వ్యభి

చారమునకు బూతులు. అభము శుభమెఱుఁగని పుణ్యాత్మ్ర
లగు పోషించుపర్భువులకు నపర్తిష్ఠావాక్యములు. వారిపూ
ర్వుల బుద్ధిహీనతలకు బూతులు. సర్వకారణుఁడగు బ్రిహ్మకుఁ
బడఁదీసి లెంపకాయలు! కవితాపీఠ మీర్తిగ తుడుముమొదలు
దేవతార్చనము వఱకు కుక్కమ్ముట్టుకొని పోవఁగ ధ్వంసమై
యున్నది.

ఓకవులారా! ఇది మెట్టిస్థితియో యోఁచించితిరా? మీ
కోపములఁ గట్టిపెట్టుకొని, మీయసూయల నివారించుకొని,
గ్రంథకర్తృవంశలోపములను దడవుట మానివైచి, లోకోప
కారులగు మహాపుర్షులయంతఃపుర రహస్యములను వెలికిఁ
దీయు దుష్టస్వభావమడఁచుకొని, శాంతిని సంపాదించుకొని,
మీవలనఁ గవిత యెంతవ్యాకులత నొందుచున్నదో, యొక్క
నిముసము నిమీలితలోచనులయి నిదానింపరా? అదిగో చూ
డుఁడు! ఎడమచేతిని నేలపై మోపి, తల నెడమపూఁపున
నూన్చి యెట్లు దీనమూర్తియై యున్నదో చూడుఁడు! కొంచె
ము సమీపింపుఁడు! కన్నులవెంట నదిగో రక్త మొలుకు
చున్నది చూచితిరా? ఏలయో కనిపెట్టితిరా? భగవద్గుణవర్ణ
నాకుసుమాలికారచనకు, శ్రీరామచంద్రాది మహావతారపురుష
పరమపవిత్ర కథావిధానసుధామధురాలాపవిలసన విజృంభణ
మునకై సృష్టింపఁబడినతాను కులకాంతల యభిమానములఁ
గూల్చుటకును, పుణ్యపురుషుల మర్యాదలఁ దీసివైచుటకును,
బూతులాడుటకును, నిపుడు వినియోగపడుచుంటిని గదా

యని కాదా! అటు చూడుఁడు! కాళులకు గుడ్డపేలికలు గట్టి
గ బిగించుకొని మూల్గుచున్న దేమి? సరససంగీతసహితనాట
రంగస్థలములలోని దరువులకుఁ గందార్థములకుఁ బాటలకుఁ
బారసీకపుమట్టులకుఁ బరవడులు దొక్కిక్కఁ గాళ్ళు నొచ్చి
నవి కాఁబోలును. కవులారా! ఆమహనీయురాలి పాదములపైఁ
బడుఁడు. చేసినతప్పులకు మన్నింపుమని ప్రార్థింపుఁడు. ఇఁక
నెప్పుడు గవిత్వమును దుర్వినియోగమును జేయమని ప్రమా
ణము చేయుఁడు! పాటికవులను సహోదరులుగఁ జూచుకొందు
మని యొట్టు పెట్టుకొనుఁడు!

కవీంద్రులారా! లోకములోని జీవులలో మీరు పర
మోత్కృష్టులని చెప్పిన నతిశయోక్తి కాదు. సృష్టి మీచేతిలో
నున్నది. దైవసృష్టవస్తువు లశాశ్వతములు. మీచే సృష్టింప
బడిన కథానాయకులుగాని తదితరులుగాని శాశ్వతజీవులు. తర్క
మున మహాపండితుఁడైనఁగాని వ్యాకరణమునమహావిద్వాంసుఁ
డైనఁగాని యాతని పరిమోజకత శాస్త్రములోని పంక్తులను
తప్పులేకుండ నప్పఁజెప్పుటయందే కాఁబడుచున్నది. నూతన
ప్రపంచనిర్మాణము మీది. సాక్షాద్బ్రహ్మలోకబ్రహ్మలగు మీరు
మీసృజనశక్తిని సద్వినియోగ మొనర్చినయెడల లోకమున
కెంతమహోపకార మగును! మీరెంతకృతార్థు లగుదురు!
మీపేరు లెంతశాశ్వతముగ నుండును! మీవంశమువారు వెనుక
ముందు తరించి యెంతధన్యాత్మ లగుదురు!

అదిగాక మీరంతగా నసహనించుచున్న కవితకు మఱియొకవైపునుండి వచ్చుచున్న మహోపదలను బరిగణించి తిరా! ఒక్క-సారి డెూకింపుడు! గ్రీసుదేశమున 'సాఫొక్లిసు' 'యూరిపిడిస్' 'ఇస్కిలస్' మొదలగు మహాకవు లొనర్చి నట్టియు, నాంగ్లేయదేశమున 'షేక్సుపియరు' రచియించి నట్టియు, జర్మనీదేశమున 'గెయిటి' వ్రాసినట్టియు, నార్యావర్తమున గాళిదాసాదికవు లొనర్చినట్టియు రూపకరూపక మగు గ్రంథసామగ్రిగొని కొందఱుబుద్ధిమంతులు దూష్యమను చున్నారు! ఆనాటకములు వ్రాయఁగూడదు. చదువఁగూడదు. చూడఁగూడదు. వినఁగూడదు. తలపఁగూడదు. ఏల? అవి నీతిని బోధింపకపోవుటయే గాక యవినీతిని బోధించుటచేత.—గంగాతరంగనిర్ఘోషములచే నీతిని లోకమునకు వెల్లడించుటకు సృష్టింపఁ బడిన కవితాకాంతయొక్క యీనోట్రిలో మహాను భావుఁ మట్టిని గొట్టుచున్నారు. అడ్డముగ బొమ్మజెముడు కంపను గొట్టుటకు సిద్ధముగ నున్నారు. ఆహా! ఆహా! వింటిరా! మఱికొంద ఱేమనుచున్నారో! 'రసగంగాధర మేమి, సాహిత్య రత్నాకర మేమి, పరితాపరుదీయ మేమి, వేయుఁడి చలి మంట వేయుఁడి! అలంకారశాస్త్రమంతయు వట్టిపిచ్చిమాటలు తాగుబోతుల కూఁతలు. ఒక్క-సహజోక్తియే అలంకారము. కావున నొలిపింపుఁడు—కవిత నెత్తి మీఁదిరాగిడి తీయుఁడు—ముక్కున నత్తు పెఱుకుఁడు—మెడలోనిహారములఁ ద్రెంపుఁడు కాలిమంజీరములను, మట్టియల నూడ్చి' డనుటయే కాక,

పూచిన తంగేడు చెట్టువలె నున్న యాపుణ్యాత్మ్మరాలిని ద్రవించి పోసిన నూతనవితంతువువలెఁ జేయుచున్నారు. ఇంకముందు కట్టుబట్టనై న నుంతురో లేదో! కవులారా! ఇంతటిత్తో నామె యాపదలు పరిసమాప్తి నొందినవా! లేదు. నాయనలారా! లేను. అలంకారములు లేకపోయిన నేమి! ఐశ్వర్యము లేక పోయిన నేమి! బ్రతికియుండిన నంతే చాలు సని కవితాకాంత విరాగస్థితి నుండగా మతికొందఱు మహాపురుషు లేమిచేయు చున్నారు! కత్తులు నూరుచున్నారు. అయ్యో! ఎందులకో? ఆమెమొక్కఁ గోసెదరట!కన్నులూడఁబీకెదరఁట! కూడఁబుట్టిన యవయవము లగుయతిపాత్రిసములను బీకించెదరఁట! నిజమేనా! అంత్రవఱికు చేయఁగలరా? ఏమో? ఎవ్వఁడెఱుగును! ఆమె యదృష్టమునకుఁదీత యారంభించినప్పుడు డేమిజరుగకపోవును? ఏనిమిసమున ముక్కఁడి నగుదునో, ఏనిమిసమున వికర్ణ నగుదునో, యని యామె మహోందోళనమున నేడ్చుచు—వలవల నేడ్చుచు—నేడుపులో నోదార్పుగఁ గీడులో మేలుగ నేనెట్టి కుహూపనై నను బ్రిదికియుండినఁ జాలునని కొంత్రఁ మొండితన మునఁ గాలక్షేపము చేయుచుండఁగఁ గవులారా! మఱి యొక ధ్వని వినఁబడుచున్నది. ఇది మఱింత భయముగ నున్నది. ఁచూచెదరేమి! ఈడ్చు! జుట్టు మెలతవేసి యీడ్చు! కవిత యఁట! తానఁట! కొట్టు! మూర్తిపైఁ గొట్టు! సంధులఁట సమా సములఁట సుశబ్దము లఁట! పొడు! ఆమెచేత్రిలో నున్న వ్యాకర ణము వేయి కాశిపోత్రియిలో! ఈచేత్రిలోనున్న లక్షణశాస్త్ర

మఁళిలోపాటు— చూచెదరేమి? ఏమ్చుచున్నను సుశబ్దముల
తోడనే యేమ్చుచున్నది. నొక్క! గొంతుకనొక్క! ఎక్కించు!
మనగాత్మ్యకవితను ఎక్కించుపీఠమందు' అని చెవులు చిల్లులు
వడ వినఁబడుచున్నవి కాదా! అయ్యయ్యో! చంపుదురు
కాఁబోలును---కవులారా! దిక్కుమాలి ప్రాణావసానయసమయ
మున నున్న కవితను రక్షింపరా! రక్షింపరా! అయ్యో! గుటుకు
మననున్నది కాఁబోలును! ఇప్పుడైనఁబూర్వవైరములుమాసరా!
నడుము కట్టుకొనరా! దీక్షను వహింపరా! కలములను చేతఁ
బుచ్చుకొనరా! కవితాబాధ తొలఁగింపరా! విూరు కాక
యామెకు దిక్కెవ్వరు? ఆమె ప్రాణములు విూయఱచేతులలో
నున్నవి.

ఆమెమరవస్థఁ గాంచి కొందఱు మహారాజులు కొందఱు
మహాజనులు సంఘముగఁ జేరి యామెను రోగహీనఁగఁ జేసి
యుజ్జీవింపఁజేయుటకు మహాకృపాస్వరూపులయి ప్రయత్నించు
చున్నారు. అందుకొఱకు వారు కొన్నికొన్ని మార్గములను
జూపినారు. అవి సరిగ నున్నట్లు విూకుఁ దోఁచిన యెడల
నట్లవలంబించికాని, లేనియెడల వానిని నిరసించిగాని విూయి
ష్టానుసారముగఁ గవితా పోర్జీవనోపాయము లాలోచించి
లోకోపకారు లగునట్లు మిమ్ము సవినయముగఁ బ్రార్థించు
చున్నారము. విూరనోన్యము పేర్మించి క్షీరోదకన్యాయ
మున నుండుఁడు! కవులలో సఖ్యమునఁగాని, వైరమున సగ్రంథ
జాల మెన్నఁడు వర్ధిల్లదు. కావున నచ్చటచ్చటఁ గొన్ని కవి

సంఘములు స్థాపించి తలచుకలిసికొనుచు నన్యోన్యాభివృద్ధి కయి సంభాషణము లొనర్చుకొనుచు భాషాభివృద్ధికై తగు నేర్పాటులను జేయఁ బ్రార్థించుచున్నాము. మాకుఁ గవితా శక్తి లేని హేతువుచేత మిమ్ము ప్రార్థించుట తక్కఁ సంతకంబు చేయుసడేదియు లేదు. మాప్రార్థనము గట్టినోటిదై యున్నదని మీరాగ్రహింపక మాయంతఃకరణపారిశుద్ధ్యమును గమనించి మమ్ము దీవింపఁగోరెదము.

[సువర్ణలేఖ సం 3. సంచిక 1910.]

12AUG1918
MADRAS

గ్రామ్యవాదుల భాషావవాదము.

హరిహరీ! మనగాంధికాంధ్రభాష మరణించినదా? ఎప్పుడు? ఎవ్వరును వినలేదే? ఈయాకస్మికోపద్రవ మేల కలిగినది? ఈనడుమ భాష కసహ్యత యని కూడ వినలేదే! ఆరోగ్యముగనే యున్నదని యందఱుఁ జెప్పుకొనుచుండిరి కాదా! అందులో నలువది యేఁబది సంవత్సరములనుండి మఱింత నీరోగగ్రస్థితిచే విరాశిల్లుచున్నదే! దేహదార్ఢ్యము కలిగి హృదయోల్లాసము కలిగి చకచకలాడుచు నెకఁడఁజూచినఁ దానన్దై పరికాశించుచున్నది కదా! మునుపటి తట్టరాగిడులతో బుట్టపూలతో వైట్టిగ సింగారించుకొనుట మాని నూతననాగరకత్ర కర్వాములైన యొకటిరెండు భూషణములుమాత్రమే ధరించి ముసిముసి నగవుల మిసమిసలతో బుగ్గగులాబుల బుగబుగల తోఁ గన్నులపండువు సేయుచున్నదే! ప్రస్తుతకాలానుసార ముగఁ బ్రస్తుతజనచిత్తరంజకముగఁ బ్రాచీనబడబడాయమాన శబ్దాడంబరములు, సందిగ్ధసంభాషణములు వివిధాభిప్రాయపరికాశకవచోవైఖరులు నాంతరంగకాఠిన్యము వదలుకొని పువ్వులవలె నవ్వులవలె మృదులములైన లలితములైన ముద్దుముద్దు పలుకులతో స్పష్టములై స్వచ్ఛములైన దాఁపటికము లేని విడి విడిపలుకులతో నేకాభిప్రాయబోధకము లగు టకుటక్కు-మను

సూటిపలుకులతో-ననఁటిపండొలిచి చేతఁబెట్టినట్లు కులుకుచుఁ గులుకుచుఁ బలుకుచున్నదికదా! కొందఱను దనచుట్టుఁ గూర్చుండఁబెట్టుకొని వారికిఁ జిత్రచిత్రికల్పనలు గలసొంపులకల్పి తకథలను-నేదేని పరభాషాకథలను-సరసముగ సమంజసముగ సందర్భముగఁ జెప్పి హృదయరంజన మొనర్చుచున్నఁడే! మఱి యొకచో నాటకరంగములఁజేరి బంగరుగజ్జెలు గట్టుకొని తాండవమాడుచు దర్శకులను గూడఁ దెయ్యితక్కలాడించుచున్నఁడే! మునుపటి లెక్క, మునుపటి బిగింపు, మునుపటి "ననున్నమట్టికొనకుఁదనము" విడిచి యాంగ్లేయభాషలో నున్న పాశ్చాత్యశాస్త్రములలోని విలువగల పదార్థముల నొడిలోవైచికొని తెచ్చి మనకుఁ గాసంత కాసంతగఁ గోరుముద్దలకిందఁ బెట్టి నోరూరఁజేయుచున్నఁడే! ఎక్కడఁ జూచినఁ దానయై సభాముఖముల నీకితినిగూర్చి, రాజభక్తినిగూర్చి, తనసేవను గూర్చి సింహాఘోషమున నుపన్యసించుచున్నఁడే! లోకవార్తాభోషనమున జనులకు లౌకికజ్ఞానసంపద నీయఁదలఁచి యిటు బ్రిస్టల్‌పురము మొదలుకొని యటు బొంబాయివరకు నొక్కటే మోక్షితగఁ బ్రిక్షిధ్వనులిచ్చినట్లుగఁ బలుకుచున్నదికదా! తన నివాసమునొఱకుఁ బట్టనమనక, పల్లెయనక యవకాశమున్నఁ తవఱకుఁ గొన్నిస్థలములందు మందిరములను గట్టినఁడే! కొన్ని చోటులఁ గట్టుచున్నఁడే-మఱి కొన్నిచోటుల శంకుస్థాపనమునకు యత్నించుచున్నఁడే! బ్రిదుకఁదలఁచి-చిరకాలము బ్రిదుకఁదలఁచి-శాశ్వతముగ బ్రిదుకఁదలఁచి, బ్రిదుకనఁగ నింతపా

మరత్వెముగఁ బ్రాకృతులాడుభాష మరణించిన దని గ్రామ్య వాదులు కఠోరముగఁ బలికిరా! పాపమునశాంతింపనుగాక!!

శతుర్విత్వెమున్న యెడల సాధించురీతిని సాధింపవలయును గాని చావువార్తలు వైతురా? నోటి కంకదని, వెగటని, కటువని, కొఱుకఁబడదని, పాషాణమని భాష ననేకవిధముల దుర్భాషలాడినారు. ఈవాగ్దోషము చాలదా? భాషనుసేవించి, పూజించి, దానిసాన్నిధ్యమునసే నిల్చి, దానికిఁ బామరజన స్పర్శముచే నపవిత్రిత గలుగకుండఁ గాపాడుచు, దానికి శక్తి వంచనము లేకుండ సరోపచారములు సేయుచు, దానికటాక్షమువలనసే జీవయాత్రఁ సడపుకొనుచు, దానికై తమతనువులను బ్రాణముల నర్పింపఁదలఁచి పాటుపడుచుండు పండితోత్తములను బుంఖానుపుంఖముగఁ దిట్టినారు. ఈపండితద్వేషము చాలదా? భాష చచ్చినదని నోరారఁ బలికినఁగాని పగతీఱలేదా?

పేరు లేని సామాన్యజనుని యథార్థమృతివార్తనే జనులు వెల్లడిసేయుట కిష్టపడరు కదా! మనజాతిలోని భూతభవిష్యద్వర్తమానప్రాణముల కన్నిటికిఁ బ్రాణమైన మనతెనుఁగు బాస చచ్చినదను ససత్యవార్త వీరెట్లు నోటఁ బలుకుటకు సాహసించిరో! అంతటితో నూరకుండక యీవార్తను గ్రంథస్థము సేయుటకు వీరిగుండె లెట్లుతాళెనో? గ్రామ్యవాదులు విద్యావంతులు బుద్ధిమంతులుగాని వేఱుకారు. వారు బుద్ధిపూర్వకముగ నసత్యమూఁదువారు కారు. అందుఁబో నిట్టిలోకోప

ద్ధివకరమైన యసత్యమాడుదురా? ఈమాయ యేమో బో
ధపడకున్నది. భాషలోనే యీయింద్రజాలము నీకనుకట్టు
నిద్రాముఖత్వము నున్నదేమో? మనకందటికు జీవకళలను
గనఁబరచి వారికందరకుఁ బ్రేతకళలు గనఁబఱుచు చున్న
దేమో? ఇంకొక చిత్రము! మ. రా. శ్రీ సెట్టి లక్ష్మీనర
సింహముగారు, రావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులు
గారు సొక్క యయ్యవారులయొద్ద విద్యనేర్చినవారే కద!
ఒక్కతీరుపలుకాడువారేకద! ఒక్కదారిని బోవువారేకద!
రామమూర్తిపంతులుగారికనులకు భాష మొద్దువలె నున్నది.
లక్ష్మీనరసింహముగారి కనులయెదుట మిలమిలలాడుచున్నది.
అందుచేతనేకదా! "Every living language is in a state
of continuous growth and development; it is only
when it becomes dead, that it becomes stationary;
Telugu is not a dead language." అని శ్రీలక్ష్మీనరసింహ
ముగారు భాషకు జీవపత్రికను దయచేసియున్నారు. అన్యోన్య
విరుద్ధముగఁ బల్కునీగ్రాంథ్యవాదులలో మనకు సూత్రికారు
లెవ్వరు? "గీర్వాణమిత్తు, బొప్పడుపా" యేతాద్యదర్వాకికగ్రంథ
సంధానధురంధరులగు లక్ష్మీనరసింహముగారా? వారికంటె
వయోవృద్ధులుఁ బ్రాపంచికజ్ఞానవృద్ధులు నగురామమూర్తి
పంతులుగారా? వీరిమాటలు నమ్మి భాష కుత్తరక్రియ లా
రంభింపవలసినదా? వారిమాటలు నమ్మి యుపచారక్రియ లారం
భింపవలసినదా? కాని వీరిట్టి చావు బ్రిదు కెఱుఁగని మా

టులు మాటలాడుచున్నా రేమి? రామమూర్తి పంతులుగారి రీదిగువవాక్యములలో భాషామృతిని స్పష్టపటిచినారు. వారి "A memorandum on modern Telugu" లో "I understand that some of the educated men in the Telugu country are desirous of reforming the modern language and the old grammar and modern vocabulary. This is, in my opinion, unscientific, unnatural and impracticable. This is simply a quixotic method of reforming a language. It is like putting into the skull of a mummy the brains and eyeballs of a living body and hoping to make it think and see" మటియొక చోట నాగ్రంథమందె "The dead language of his poetry which he has substituted Etc., Etc" మటియొక చోట "Latin the old literary language of Italy has been dead and unintellegible to the people (Old literary Telugu is now like Latin)" మటియొక చోట "The Pandit who has no sense of the correct usage of old words naturally commits serious blunders when he attempts to write in a dead language" గ్రాంథిక భాష మృతభాష కాదని మాయభిప్రాయము. ఏలయన గ్రాంథిక భాషాపదములనే కొన్నికొన్నిమార్పులతో మనము మాటలం దుపయోగించుకొనుచున్నాము. మాటలలోని యీమార్పులను నవి వ్యాకరణజ్ఞానశూన్యత్వముచేతను, బలుకబడిలోని తొం దరచేతను, నిజమైన యుచ్చారణము తెలియకపోవుటచేతను, మఱికొన్ని యితరకారణములచేతను గలుగుచున్నవి. శబ్దము లలోని యీదోషములు మనదోషమువలననే కలిగినవి. ఇట్టి

దోషము లుత్తమవచనగ్రంథములలో వర్జింపవలసినదని యూ
నివర్సిటీవారు ద్రావిడభాషాసందర్భమున నిట్లు తీర్మానించి
యుండిరి. "That slang and other similar irregular forms of expression which are either the result of violation of accepted rules of grammar or are produced by means of contractions or other modifications due to hurry, indiference and ignorance be declared to be unacceptable in dignified prose composition" ఇట్టి దుష్టరూపములు పదములకుఁ బూర్వో
దాహృతకారణములవలన వచ్చియున్నంతమాత్రముచేత నీశ
బ్దములు పూర్వశబ్దములకంటె భిన్నములని చెప్పఁదగదు. అట్లు
చెప్పుట మిక్కిలి యపార్జిత. కుష్టరోగముచే నొకని కొడ
లంతయు వికృతరూప మొందియున్నను నాతఁడు మనుపటి
వాఁడేకాఁడా? నల్లనియాతఁడు శ్వేతరోగముచే వర్ణవ్యత్యాస
మొందినంతమాత్రమున నాతఁడు మఱియొకఁడగునా? కా
లును దెగఁగొట్టించుకొనినంతమాత్రమున నరుఁడు కొత్తయా
తఁడగునా? వీపుపైఁ బెద్దకంతి నూత్రనముగఁ గలిగిన నరుఁడు
కంతికారణమున మాఱియొకమానిసి యగునా? అటులే శబ్ద
ము పైఁజెప్పిన కారణములచే నడిమినడిమివర్ణములలో వ్య
త్యాసదశ గలిగినఁగాని, రూపమునఁ గొంతహెచ్చిన మొందినఁ
గాని, లేక కొంతయాధిక్య మొందినఁగాని యదియే శబ్దము
కాని వేఱుకానేరదు. కావున సంభాషణములోని శబ్దములన్ని
యు గ్రాంథికశబ్దములే యని యొప్పికొనక తీఱదు. కాని యవి

కొందఱు మనుజుల దంతములక్రిందఁ బడి నలిఁగినవి; తెగినవి; సాగినవి; చప్పఁబడినవి. కానిండు! ఎట్టులైన నవి గ్రాంథికశబ్దములే. ఇట్టిదుర్దశ నందినయట్టి గ్రాంథికభాషనే మనము సంభాషణములో నుపయోగించుకొనుచున్నాము. ఏదీ? ఒక్కతె లుఁగుపదము-గ్రాంథికభాషలో లేనిది, గ్రామ్యభాషలో నున్నది, మీరు చెప్పఁగలరేమో యోజించుకొనుఁడు అట్లుండుటకు సాధ్యమెట్లున్నది? కావున సంభాషణములో నుపయోగించుకొనుచున్న భాష గ్రాంథికభాష-చెడినగ్రాంథికభాష-దురవస్థనొందిన గ్రాంథికభాషయై యున్నది.

అట్టిగ్రాంథికభాషను సంభాషణములో వాడుకచేసికొనుచు ,,గ్రాంథికభాష మాటలలో నుపయోగింపఁబడునది కాదు, కావున నది చచ్చిన''దని వాదించుట పాండిత్యలక్షణమా? అది మననోటఁ బడకపోవుటచేతఁ జచ్చిన దనుటకంటె నోటఁ బడుటచేతనే చావునకు సిద్ధమైయున్నదని యనుట యథార్థముగ నుండును గాదా?

బొబ్బిలిపాట బజారులో విని మాయింటిపక్కనుండి వారియిండ్లకుఁ బోవు నిద్ద ఆట్లనుకొనుచుండిరి. ,,ఇజాసగరం రాజు మామోసం చేసాడాఁ. బూసీతో యాకమై పండంటి బొబ్బలోరిని పాడుచేసాడాఁ.'' యని యొక్కఁడనఁగ ,,బొబ్బిలోరు బొబ్బిలోరంటే నాకు బోదపళ్ళేదెవ్రా'' యని యింకొక్కఁడనెను. అంత మొదటివాఁడు ,,రామేణ మంతాయిని

రావుడికి చీత యావాద్దన్నట్టుందిరా! బొబ్బిలిరోరనఁగ మఱి గత్తే మనవూరెలమోరేరా! నెన్నపట్టమాయన్న మనపెద్ద రాజుగారు దత్తుచేసుకొన్నట్టే బొబ్బిలిరాజుగారు మనరాజుగారి తాతగారినిగంబోలాగి దత్తుచేసుకొన్నారు. ఇది తాతల్నాటి కత'' యని పలికెను. ఈసంభాషణములోని పదములు గ్రాంథిక పదములు కావా? పరమపూజ్యులు సహితము గ్రాంథికభాషా పదములనే యుపయోగపఱచుకొనుచున్నారు. తప్పుగ నుపయోగిపఱచుకొనుటకు వారిమాధ్యమే కారణము. తప్పుగనో యొప్పుగనో పండితులు పామరులు సందఱును గూడ గ్రాంథిక భాషాపదములనే యుపయోగించుకొనక తప్పదు. గ్రామ్య భాషలో నత్తిసులభముగ గ్రంథము వ్రాయసంకల్పించుకొనిన మ. రా. శ్రీ. సెట్టి లక్ష్మీనరసింహముగారు తమ ''Greek myths'' అనుగ్రంథము రెండవభాగమున 82 వ వ పేజీలో 22 పంక్తులలో 29 సంస్కృతపుమాట లుపయోగించిరి. ''రాజకీయవ్యవహారము, హాస్యాంగము'' డను మొదలగు సమాసముల సహితమొక్క మాటగనే గణించిత్రిమి. మన మనసులోని గంభీరాభిప్రాయములను వెల్లడింపవలయు ననిన గ్రాంథికభాషకంటె మఱియొక దారిలేదు. ఏల? మాటలాడు కొనుభాషలో ననఁగ— గ్రామ్యభాషలో నేమంతపదజాల మున్నది! ఆహారనిద్రా విషయకాభిప్రాయముల వెల్లడించుటకుఁ దగిన కొన్నిమాటలేకాని యంతకంటె నెక్కుడు మాట లెక్కడివి? రాజసేవార్హములైన మాటలేవి? సభాసమ

ర్థము లైనమాట లేవి! దేవప్రార్థనాది కార్యార్థము లగుమాట లేవి? మతవిషయికము లగుమాట లేవి! నీతిపరిపాదకము లగు మాట లేవి! బహిఃప్రాపంచిక బోధకము లగుమాట లేవి! ఆంతర ప్రాపంచికజ్ఞానబోధకము లగుమాట లేవి! 'రాజు' నకు గ్రామ్య మున నేమున్నది? 'ఏలిక' యని యున్న దందు రేమో? కాని 'యేలిక' యని మాటలలో వాడుకొనుచుంటిమా? 'మంత్రి' కేమున్నది? 'మనుష్య'న కేమున్నది? 'ప్రాణము'న కేము న్నది? మనస్సు, దేవుడు ధాన్యము, నీతి, వీధి, పుస్తకము, దయ, దానము, ధర్మము, సత్యము, వ్యవసాయము, (కృషి యనుసర్థమున) వేదము, పురాణము, పరిపంచము, నీరము మొదలగు పదములకు గ్రామ్యమున నేమున్నవి? కూటిగుడ్డ మాటలలో గుడుగుడు గుంచములాడ దగిన గ్రామ్యభాషలో వేలకొలది యిట్టి గ్రాంథిక భాషాపదములను వాడుకొనుచు గ్రాంథిక భాష వాడుకలో లేదని యనుటకు నోరెట్లు వచ్చి నదో వింతగనున్నది! గ్రాంథిక భాష సంతబహుళముగ నుప యోగించుకొనుచు నదిలేకుండిన యెడల నొకని యభిప్రాయ మొకనికి వెల్లడికాకపోవుటచే మనమే చావవలసి యున్నప్పు డది చచ్చెనని పలుకుట భాషయెడల బూర్ణమైన విశ్వాస ఘాతుకత సూచించుచున్న దని మా యభిప్రాయము. నిత్యో పయోగములోనున్న భాష చచ్చినదని చెప్పుటయు సూర్యుడు కాంతిహీనుడని చెప్పుటయు నొక్కటియే. భాష చచ్చినదను మాట కేవలమసందర్భము. అహేతుకము.

సంస్కృతభాష మృతభాష యని సామాన్యాభిప్రాయమై యున్నది. కాని సంస్కృభాషాపరిచయము పూర్ణముగ సంపాదించియున్న పాశ్చాత్యులలో మహనీయుఁడగు (Max Muller) దొరగారు వేఱుగ నభిప్రాయ పడుచున్నారు. వారిమాటలను గ్రింద నుదాహరింతును.

"Sanskrit, therefore, as a language spoken by the people at large had ceased to exist in the third century B. C. Yet, such is the marvellous continuity between the past and the present in India, that in spite of repeated social convulsions, religious reforms and foreign invasions, Sanskrit may be said to be still the only language that is spoken over the whole extent of that vast country." అని చెప్పియున్నారు. భరతఖండము నం దంతట నిప్పటి వఱకు సంస్కృత మొక్కటే సంభాషణ మున కుపయోగింపఁబడుచున్న భాష యని కంఠోక్తిగఁ జెప్పినారు. సంభాషణార్హమైనభాష చచ్చినదని గ్రామ్యవాదులనఁగలరు; కాని గ్రాంథికభాషాపండితుఁడగు (Max Muller) గారనుటకు సాహసింతురా? అంతేకాక దాదాపుగ నన్నివిధము లగువాఙ్మయములు నప్పటికి (1892) సంస్కృతమునఁనే వ్రాయఁబడుచున్న వని యిట్లు వారు చెప్పుచున్నారు.

"Though the Buddhist sovereigns published their edicts in the vernaculars, public inscrptions and private official documents are composed in Sanskrit to the present day.....the literature of India never

ceased to be written in Paninean Sanskrit.....Even at the present moment after a century of English rule and English teaching, I believe that Sanskrit was more widely understood in India than Latin was in Europe at the time of Dante.

Whenever I receive a letter from a learned man in India it is written in Sanskrit. Whenever there is a controversy on questions of law and religion, the pamphlets published in India are written in Sanskrit. There are Journals written in Sanskrit which must entirely depend for their support on readers who prefer that classical language to the vulgar dialects. There is the "Pandit" published at Benares containing not only editions of ancient texts but treatises on modern subjects, reviews of books publihed in England and controversial articles all in Sanskrit.

* * * *

Still more extraordinary is the number of Sanskrit texts issuing from native presses for which there seems to be a large demand, for, if we write for copies to be sent to England, we often find that after a year or two, all the copies have been bought up in India itself. That would not be the case with Anglo Saxon texts in England or with Latin texts in Italy. But more than this we are told that the ancient epic poems of Mahabharata and Ramayana are still recited in the Temples for the benefit of visitors." (అడుగున గీతలు మావి) ఇటులే (Max Muller) గారు

సంస్కృత భాషావ్యాప్తిని గూర్చి మఱికొన్ని యంశములు వ్రాసిరి. సంస్కృతభాషలో 1892 సంవత్సరమువఱ కనేక గ్రంథములు పుట్టుచున్న వనియును, ననేకపత్రికలు ప్రకటింపఁబడుచున్న వనియుఁ, బురాణాదులు సంస్కృతమునఁ బఠింపఁబడుచున్న వనియుఁ, దన కుత్తరములు సంస్కృతమున వచ్చుచున్న వనియు, శాస్త్రవాదములు సంస్కృతమున జరుపఁ బడుచున్న వనియు నెన్ని సంస్కృతగ్రంథములైనను గాలాతీత మగునెడల నింగ్లాండువారికి ఱగులకుండ హిందూదేశము ననే పాఠకులు కొనుచున్నారనియు, భాషాజ్ఞానమున భరత ఖండమునం దంతవ్యాపించియున్నదనియు, సంస్కృతభాషను ధారాళముగ మాటలాడ సమర్థులగుపండితులు గలరనియు, నది (Anglo Saxon. Latin)వంటి మృతభాష కాదనియు, నొక్క సంస్కృతభాషయే భరతఖండమునం దంత సంభాషణములో నున్నభాషయని చెప్పవచ్చుననియు వారు వెల్లడించిరి. అందుచే నొకవిధముగ సంస్కృతభాష చావలేదనియే వారియభిప్రాయ మైనట్లు స్పష్టమగుచున్నది. "India what it teaches" అను వారి గ్రంథములో మూఁడవ యుపన్యాసమును భాషాభిమాను లందఱు జదివి సంతసింపవలసినదని మాపార్థనము.

సంస్కృతభాషయే మృతభాష కాదని స్పష్టముగఁ గన బఱచుచుండఁగ నీక నాంధ్రభాష మృతభాష యని చెప్ప నొప్పునా? ఊరెగిరిపోవునట్లు మాటలాడుచున్న యుపన్యాస కర్త మూఁగవాఁడని చెప్పుటకుఁ జెవిటివాఁడైన సాహసించునా?

నిరంకుశముగ నాకసమున నెగురుపక్షికి రెక్కలు లేవని వా
దింపవచ్చునా? సంవత్సరమున కొక్కపిల్లను గనునిల్లాలు
గొడ్రాలని పలుకదగునా? ఉన్నవాడు లేనివాడని యన
వచ్చునా? ఆంధ్రభాషలో సంవత్సరమున కెన్నియోగ్రంథ
ములు పుట్టుచుండగా, జిల్లాకు మూడేసి నాలుగేసి యాంధ్ర
పత్రికలు ప్రచురింపబడుచుండగా, నెల కెన్నిదో యుప
న్యాసము లాంధ్రమున బయలు వెడలుచుండగా, నుదయ
మున లేచినదిమొదలు తిరుగఁ బండుకొనువఱకు నాంధ్ర
భాషలోఁ దఱుచుగ మనము మాటలాడుకొనుచుండగా,
నిద్రలో—సన్నిపాత్రరోగావస్థలోఁ గూడ నాంధ్రమునే మన
ముచ్చరించుచుండగా నాంధ్రభాష చచ్చినదా! మనకు భా
షాభిమానము చచ్చినదిగాని భాషచావలేదే! మనకు భాషా
జ్ఞానము చచ్చినది కాని భాషచావలేదే! భాషను వృద్ధిపఱచు
కొను నేర్పు మనకుఁ జచ్చినది కాని భాషచావలేదే! మనసం
బంధమైన దేదైనఁ జచ్చియుండును, జావవచ్చును గాని మన
భాషమాత్రము చావలేదు; చావదు.

గ్రాంథికభాష మృతభాష యనునంశమే గ్రామ్యవా
దుల వాదమున కాయువుపట్టు. ఇది నిలువఁబడినఁ గాని వారి
వాదము నిలువఁబడదు. అది యాయుర్గ్రంథి యన్నమాటయే
కాని యామూడి ముట్టుకొనుసరికే నీడిపోవుచున్నది. శ్రీశంకరా
చార్యులవారు బౌద్ధమతఖండనపరిశంసలో బౌద్ధవాద మిసుక
మాయివలె నున్నదని సెలవిచ్చిరని వింటిమి. ప్రయత్నమునఁ

బూడ్చ నక్కఱలేకుండఁ దనంతఁ దాను బూడిపోవుచున్నదఁట గ్రామ్యవాదుల భాషామృతివాదము కూడ నట్లేయున్నదని మాయభిప్రాయము. దీనినిగూర్చి విశేషచర్చ యావశ్యకము కాదు. అయినను వారిరాకడ మఱియొకతీరున నుండునేమో యదియుఁ గూడ యోజింతము.

గ్రామ్యవాదు లిట్లందురని యూహించుకొందము. "గ్రాంథికభాషలోని శబ్దములే దాదాపుగా సంభాషణములో, వాడుకొనుచున్నమాట సత్యమే; కాని గ్రాంథికభాషలోని యనేకశబ్దములను యథారూపములతో వాడుకొనుచుండుట లేదు. క్రియలకు భూతాదికాలములలోను, బ్రథమాదిపురుషములలోను గ్రాంథికభాషలోఁ గలుగుమార్పులను వాడుకలో మన ముపయోగించుచుండుట లేదు. ఆమార్పులు శాస్త్రీయమైనవి కావు. వైయాకరణుఁ డిష్టానుసారముగ శాసించినవి అందుచే నవి సహజమైన గ్రామ్యభాషలో నిలువఁబడ లేదు వేఱురూపము లొందినవి. ఇట్టివేఱురూపములు Phonetics అనుశాస్త్రము ననుసరించి కలిగియున్నవి. ఇవి స్వభావసిద్ధములగురూపములు. "వచ్చుచున్నాఁడు" అనునది గ్రాంథికభాష 'వచ్చు' క్రియకుఁ బ్రథమైకవచనము. ఇది "Natural laws" వలన వస్తున్నాఁడుగా మాఱినది. గ్రాంథికభాష చచ్చినదనఁగ శబ్దాంతములంతలి యాపత్యయాదిరూపములు చచ్చిన వని మాయభిప్రాయము. వాడుకలో లేని హేతువుచే నవి చచ్చె ననుట తప్పలేదు." ఇది గ్రామ్యవాదులవాద మని

యనుకొందము. మనము దీనిఁగూర్చి యీయందగిన పరిత్యుత్తర మిాకిందనుదాహరింతుము.

Natural laws వలనఁ గలిగిన శాస్త్రీయస్వరూపము లని గ్రామ్యవాదులు చెప్పినవేవో యవి యజ్ఞతాదిదోషముల వలనఁ గలిగిన తప్పులని మేముచెప్పుదుము. "Natural laws" అనుపదము మిగుల స్థూలమైనది. అవి రెండువిధములు. బాహ్యపరిపంచముతోఁ జేరినవి. ఆంతరపరిపంచముతోఁ జేరినవి. గ్రహామల యాకర్షణశక్తి మొదలగునవి బాహ్యపరిపంచముతోఁ జేరినవి. స్వర్తక్షణశక్తి మొదలగునవి యాంతరపరిపంచముతోఁ జేరినవి. మొదటివానినిగూర్చి విచారణము నన కిప్పు డక్కఱలేదు. ఆంతరపరిపంచతత్త్వమును బాగుగఁ బరిశీలించినయెడలఁ గేవల మనోన్యవిరోధములగల రెండు విధములగు శక్తులు దానిలో నగపడుచున్నవి. Emotion (హృదయానుభవము) సంబంధ మగుశక్తి యొకటి; Intellect (జ్ఞాన) సంబంధమగుశక్తి యొక్కటి. మొదటిదానికి సంబంధించిన Natural laws (స్వాభావికశాసనములు) కొన్ని యున్నవి. రెండవదానికి సంబంధించినవి గొన్నియున్నవి. Emotion తో సంబంధించిన శాసనములు మనుజుని యాము ష్మికసుఖమున కెగలాగుచుండును. రూపవతి యగుపరకాంతను జూచినపుడు మనుజునికి దానిపై నపేక్షపుట్టించునది Emotion తో సంబంధించిన శాసనమైయున్నది. పరస్త్రీవాంఛ పాప

మనియు నింద్రియనిరోధ మొనర్చినఁగాని యాత్మ కుత్తమ గతి కలుగదనియు బోధించి మనసున కైహికవైరాగ్య మిచ్చు నది Intellect తోఁజేరిన శాసనమైయున్నది. మొదటిది మన పూర్వత త్త్వమగు పశుత్వమున కై పడలాగుచుండఁగ రెండవది మనపరత త్త్వ మగుదైవత్వ మునకు నెగఁద్రోయుచుండును. రెండును గూడ స్వాభావికశాసనములే. (Natural laws)మను జుఁడు వేశ్యాదాసాధముఁ డగుటయు వేదాంతశిఖామణి యగు టయు Natural laws ప్రకారమే. న్యాయాధిపతియగుటయు Natural laws ప్రకారమే; వానిచే మరణదండనము నొందు మనుజఘాతుకుఁ డగుటయు Natural laws ప్రకారమే. విత రణపరాయణుఁ డగుటయు Natural laws ప్రకారమే; తస్క రాధముఁ డగుటయు Natural laws ప్రకారమే. పరబ్రహ్మ మగుటయు Natural laws ప్రకారమే. పశుహంత యగు టయుNatural laws ప్రకారమే. కాని వేశ్యాదాసుని జనులు ద్వేషించుచున్నారు; వేదాంతిని స్తుతించుచున్నారు. త్యాగిని గార వించుచున్నారు. తస్కరుని శిక్షించుచున్నారు. న్యాయకర్తను మన్నించుచున్నారు; నరహంతను బూతులు తిట్టుచున్నారు. అటులే Natural laws వలనఁగలిగిన శబ్దములలో నుత్తమము లగువాని గ్రాంథార్హములని గ్రంథకర్తలు గ్రహించుచు న్నారు; కొన్నిటిని నిందార్హములని పరిత్యజించుచున్నారు. కావున Natural laws వలనఁ గలిగినవను కారణముచే నన్ని శబ్దములు శాస్త్రీయములని దోషరహితములని గ్రాంథికభాషా

పరిగ్రహణయోగ్యములని వాదించు గ్రామ్యవాదులవాదము హాస్యాస్పదము.

దీనికి గ్రామ్యవాదు లిట్లు ప్రత్యుత్తర మిచ్చెదరను కొందము. "మీరు తెచ్చిన సామ్యము దీనికి సరిపోదు. స్వర శాస్త్రసంబంధమగు స్వాభావికశాసనములలోఁ గొన్నిశబ్దము లను బాపుచేయునవి కొన్ని బాగుచేయునవిలేవు. శాసనాను సాధ్యముగ శబ్దములలో వచ్చుమార్పు లన్నియు సహజములే. అందుచే నన్నిశబ్దములు గ్రాహ్యములు కాదగును." సరే. వీరివాద మసమంజస మయ్యును వాదార్థమై సమంజసమని కొంతసేపంగీకరింతము. Natural laws చే మార్పులు గలుగు సమస్తశబ్దములుఁగూడ గ్రాంథికభాషాపరిగ్రహణయోగ్యము లని వీరిసిద్ధాంతము. "చూచినాను" అనుపది గ్రాంథికశబ్దము. "చూచాను. చూశినాను; చూశాను; చూచా; చూశా" అను నవి Natural laws ననుసరించి వచ్చినమార్పులు. కావున నివియన్నియు గ్రంథములలో నుపయోగింపఁదగినవే యగును. కాని గ్రామ్యవాది "చూచాను" అనురూపమునే గ్రంథస్థము చేయుట కంగీకరించును గాని మిగిలినవి నిరాకరించును. ఎందు చేత? మిగిలినవి కేవలము పామరులు మాటలాడుకొనుమాట లగుటచేత. Natural laws యొక్క- యమలునకు శబ్దము లోనే కాని పండితపామరభేదముతో నిమిత్తమేమున్నది? "చూచాను" అనురూపముకంటె Natural laws యొక్క- పనిచే "చూశాను" అనురూపము మిక్కిలినిగ్గు, సాపు

కలది. దానికంటె ''చూశా'' యనురూపము సంక్షేపపుగిట్టు దిట్టముచే మఱింత పరిశస్తమైన రూపము. ఇట్లు Natural laws యొక్క చేతులకిందఁ గాళ్లకిందఁబడి నలఁగి నలఁగి శబ్దము లింకను వంకలుతీఱి- నున్నఁబడి- గుండ్రఁబడి- నిగనిగలాడి-పరిశస్తమనులు కానున్నవికావా? అందుచే గ్రామ్యవాదుల వాదపరికారము మాదిగవాండ్రిలో సధమాధముఁడు మాటలాడు మాటలు మహాపరిశస్తములు. మహోద్గ్రంథవినియోగార్హములు. వీరి వింతవాదముచే జాతిపరిపంచము శబ్దపరిపంచముఁగూడఁ దలక్రిందైనవి.

కాని గ్రామ్యవాదులు సూక్ష్మబుద్ధి కలవారు. వారిట్లు తెచ్చుకొనిన "Natural laws"ను నమ్ముకొన్నయెడల నీబాధ యున్నదని యెఱిఁగియుండియే, "Natural laws" అను పెద్ద మాటను బండితులు గడగడలాడుటకై పైడాబునకై కల్పించి తదనిష్టనివారణార్థముగ "Upper classes" (ఉత్తమజాతులవా) రుపయోగించు శిష్టగ్రామ్యమే పరిగ్రహణయోగ్యమని బంధుకట్టుగటి నిర్మించికొనిరి. శబ్దపరియోగమున శిష్టుల కెంతస్వేచ్ఛయో యశిష్టుల కంతస్వేచ్ఛయేకద! శిష్టులు నశిష్టులు ననుభేదము గ్రామ్యవాదులు చేయఁగలరు గాని Natural laws అట్టిభేదమును జేయునా? పామరులమాటలు కేవలము నింద్యము లని వారు శాసించుటకుఁ బామరులు చేసికొన్న పాపమేమి? అదిగాక వారిమాటలను నిందించుట Natural laws యొక్కపనిని దిగుఁదోఁడుట, పాడుచేయుట

పరిగ్రహణయోగ్యములని వాదించు గ్రాంథికవాదులవాదము హాస్యాస్పదము.

దీనికి గ్రాంథికవాదు లిట్లు ప్రత్యుత్తర మిచ్చెదరను కొందము. "మీరు తెచ్చిన సామ్యము దీనికి సరిపోదు. స్వర శాస్త్రసంబంధమగు స్వాభావికశాసనములలోఁ గొన్నిశబ్దము లను బాధచేయునవి కొన్ని బాధచేయుననవిలేవు. శాసనాను సాధ్యముగ శబ్దములలో వచ్చుమార్పు లన్నియు సహజములే. అందుచే నన్నిశబ్దములు గ్రాహ్యములు కాఁదగును." సరే. వీరివాద మసమంజస మయ్యును వాదార్థమై సమంజసమని కొంతసేపంగీకరింతము. Natural lawsచే మార్పులు గలుగు సమస్తశబ్దములుఁగూడ గ్రాంథికభాషాపరిగ్రహణయోగ్యము లని వీరిసిద్ధాంతము. "చూచినాను" అనునది గ్రాంథికశబ్దము. "చూచాను. చూశినాను; చూశాను; చూచా; చూశా" అను నవి Natural laws ననుసరించి వచ్చినమార్పులు. కావున నివియన్నియు గ్రంథములలో నుపయోగింపఁదగినవే యగును. కాని గ్రాంథికవాది "చూచాను" అనురూపమునే గ్రంథస్థము చేయుట కంగీకరించును గాని మిగిలినవి నిరాకరించును. ఎందు చేత? మిగిలినవి కేవలము పామరులు మాటలాడుకొనుమాట లగుటచేత. Natural laws యొక్క- యమలునకు శబ్దము లోనే కాని పండితపామరభేదములో నిమిత్తమేమున్నది? "చూచాను" అనురూపముకంటె Natural laws యొక్క- పనిచే "చూశాను" అనురూపము మిక్కిలినిగ్గు, సాధు

కలదిం దానికంటె "చూశా" యనురూపము సంక్షేపపుఁ గట్టు దిట్టముచే మఱింత పరిశస్తమైన రూపము. ఇట్లు Natural laws యొక్క చేతులకిందఁ గాళ్లకిందఁబడి నలఁగి నలఁగి శబ్దము లింకను వంకలుతీఱి- నున్నఁబడి- గుండ్రఁబడి- నిగనిగలాడి-పరిశస్తములు కానున్నవికావా? అందుచే గ్రామ్యవాదుల వాదపరికారము మాదిగవాండ్రిలో సధ మాధముఁడు మాటలాడు మాటలు మహాపరిశస్తములు. మహోద్గ్రంథనినియోగార్హములు. వీరి వింతవాదముచే జాతి పరిపంచము శబ్దపరిపంచముఁగూడఁ దలక్రిందై నవి.

కాని గ్రామ్యవాదులు సూక్ష్మబుద్ధి కలవారు. వారిట్లు తెచ్చుకొనిన "Natural laws"ను నమ్ముకొన్నయెడల నీబాధ యున్నదని యెఱిఁగియుండియే, "Natural laws" అను పెద్ద మాటను బండితులు గడగడలాడుటకై పెడాబునకై కల్పించి తదనిష్టనివారణార్థముగ "Upper classes" (ఉత్తమజాతులవా) రుపయోగించు శిష్టగ్రామ్యమే పరిగ్రహణయోగ్యమని బంగుకట్టుకొనిరి. శబ్దపరియోగమున శిష్టుల కెంతస్వేచ్ఛయో యశిష్టుల కంతస్వేచ్ఛయేకద! శిష్టులు నశిష్టులు ననుభేదము గ్రామ్యవాదులు చేయఁగలరు గాని Natural laws అట్టిభేదమును జేయునా? పామరులమాటలు కేవలము నింద్యము లని వారు శాసించుటకుఁ బామరులు చేసికొన్న పాపమేమి? అదిగాక వారిమాటలను నిందించుట Natural laws యొక్కపనిని దిరుగఁదోఁడుట, పాడుచేయుట

కాదా? అట్టి యసహజమైనపనికి గ్రామ్యవాదు లేల ప్రాను కొనవలయును? గ్రామ్యవాదులారా! అధమజాతుల వారి మాట లెందులకు నింద్యములయ్యెనని మీరాలోచించితిరో మనస్ఫూర్తిగ జెప్పుడు. Natural laws గీచురల్ లాస్ అని యసర్థము లగుమాటలను జెప్పకుడు. వాండ్రు కేవలము విద్యాశూన్యులు, నాగరకత లేనివారు, సత్సహవాసము లేని వారు, మంచిచెడ్డ లెఱుగనివారు కావున వారిమాటలు తప్పు లని-- కేవలము తప్పులని--వట్టితప్పులని మీయభిప్రాయము. అంతరంగికాభిప్రాయమై యుండును లెండు. దానికేమి? యథార్థముకూడ నదియే. అందుచేతనే "Upper classes" అను నవుధూపపుగల్పన మొక్కటి మీకుగావలసివచ్చినది. శిష్టుల మాటలుమాత్రమే పరిగ్రహణయోగ్యము లని హంస పాదము పెట్టవలసివచ్చినది. అధమజాతులవారికంటె శిష్టులు విద్యాబుద్ధిసత్సహవాసనాగరకతా సదసద్వివేచనములు కొంచెము హెచ్చుగ గలవాము. అందుచే వారికంటె వీరిమాట లలో దప్పులు కొంచెము తక్కువగానుండును. మిక్కిలి తప్పులున్న యధమజాత్రిమాటలను వదలి తక్కువతప్పులున్న శిష్టుల మాటలను దీసికొనవలసివచ్చినది. తప్పులు తక్కువ యని మాటవరుస కనుటగాని వీరికి మాత్రము తప్పు లేమంత తక్కువ? బ్రాహ్మలలోనే, నూటి కనువదిమంది కేవల పంచములవలె విద్యాశూన్య లని శ్రీ॥రా॥ పంతులుగారే సెల విచ్చియుండగ నిట్టివిద్యాహీను లెట్టితప్పులతడకలుగ మాట

లాడుదురో వేఱె చెప్పవలయునా? కేవల పంచములకంటె వీరొక్క రేఖామాత్రమైన మెఱుఁగుగ నుందురు. కావున వారి మాటలనే గ్రంథార్హములు సేయవలసివచ్చినది. మడికట్టు కొని మఱి తేగలు ఫలాహార మెందులకు? కృష్ణాజినపుసంచిని దాఁచిపెట్టిన జగన్నాథపరిసాదమునే కన్నుల కద్దికొని స్వీకరింపరాదా? తప్పులతడక లనుకారణమున సధమజాతివారి మాటలు వదలుకొన్నప్పుడు స్వచ్ఛమై- పవిత్రమై- పూజనీయమైన గ్రాంథికభాషలోని పదములనే యంగీకరింపక, యటులిటులు కాని మఱిలేని మాధ్యమికమార్గ మెందులకు?

మేము Natural laws ను నిందించువారము కాము కాని, వానివలన గలుగు గూపమూలన్నియు మంచివని చెప్పఁగలవారము కాము. మంచిగూపములు మాత్రమే పరిగ్రహింపఁదగును. అట్లు పూర్వవ్యాకరణవేత్తలు, పూర్వగ్రాంథికులు పరిగ్రహించియే యున్నారు. వారు Natural laws నెఱుఁగని వారు కారు. కాని Phonetics అని స్వాభావికశాసనము లని బెదరుపుట్టుమాటలు వారు మనవారివలె మాత్రిము పైకనలేదు. కాని కవిత్రయపరియోగములకు భిన్నములగు ప్రయోగము లుండఁగూడదని చల్లఁగ నిమ్మళముగ నొక్కశాసనమును వారు చేసినారు. దీనిని బట్టియే వారిస్వాభావికశాసనజ్ఞానమును మీరు తెలిసికొనవచ్చును. స్వాభావికశాసనములపని సదేపఱగ హద్దులేకుండ వెట్టికొట్టుగఁ బోనిచ్చినయెడల భాష ధ్వంసమైపోవుననియు నొకనిమాట యొకనికిఁ దెలియ

కాదా? అట్టి యసహజమైనపనికి గ్రామ్యవాదు లేల పూను
కొనవలయును? గ్రామ్యవాదులారా! అధమజాతుల వారి
మాట లెందులకు నింద్యములయ్యెనని మీరాలోచించితిరో
మనస్ఫూర్తిగ జెప్పుడు. Natural laws గీచురల్ లాస్ అని
యసర్థము లగుమాటలను జెప్పకుడు. వాండ్రు కేవలము
విద్యాశూన్యులు, నాగరకత లేనివారు, సత్సహవాసము లేని
వారు, మంచిచెడ్డ లెఱుగనివారు కావున వారిమాటలు తప్పు
లని-- కేవలము తప్పులని--వట్టితప్పులని మీయభిప్రాయము.
ఆంతరంగికాభిప్రాయమై యుండును లెండు. దానికేమి? యథా
ర్థముకూడ నదియే. అందుచేతనే "Upper classes" అను
నపుడూపపుగల్పన మొక్కటి మీకుగావలసివచ్చినది.
శిష్టుల మాటలుమాత్రమే పరిగ్రహణయోగ్యము లని హంస
పాదము పెట్టవలసివచ్చినది. అధమజాతులవారికంటె శిష్టులు
విద్యాబుద్ధిసత్సహవాసనాగరకతా సదసద్వివేచనములు కొంచె
ము హెచ్చుగ గలవాడు. అందుచే వారికంటె వీరిమాట
లలో దప్పులు కొంచెము తక్కువగానుండును. మిక్కిలి తప్పు
లున్న యధమజాతిమాటలను వదలి తక్కువతప్పులున్న శిష్టుల
మాటలను దీసికొనవలసివచ్చినది. తప్పులు తక్కువ యని
మాటవరుస కనుటగాని వీరికి మాత్రము తప్పు లేమంత
తక్కువ? బ్రాహ్మణులలోనే, నూటి కఱువదిమంది కేవల
పంచములవలె విద్యాశూన్య లని శ్రీరా॥ పంతులుగారే సెల
విచ్చియుండగ నిట్టివిద్యాహీను లెట్టితప్పులతడకలుగ మాట

లాడుదురో వేఱె చెప్పవలయునా? కేవల పంచములకంటె వీరొక్క రేఖామాత్రమైన మెఱుఁగుగ నుందురు. కావున వారి మాటలనే గ్రంథార్హములు సేయవలసివచ్చినది. మడికట్టు కొని మఱి తేగలు ఫలాహార మెందులకు? కృష్ణాజినపుసంచిని డాఁచిపెట్టిన జగన్నాథపరిసాదమునే కన్నుల కద్దికొని స్వీకరింపరాదా? తప్పులతడక లనుకారణమున సభ్యజాతివారి మాటలు వదలుకొన్నప్పుడు స్వచ్ఛమై- పవిత్రమై- పూజనీయమైన గ్రాంథికభాషలోని పదములనే యంగీకరింపక, యటులిటులు కాని మఱిలేని మాధ్యమికమార్గ మెందులకు?

మేము Natural lawsను నిందించువారము కాము కాని, వానివలన గలుగు రూపములన్నియు మంచివని చెప్పగలవారము కాము. మంచిరూపములు మాత్రమే పరిగ్రహింపఁదగును. అట్లు పూర్వవ్యాకరణవేత్తలు, పూర్వగ్రాంథికులు పరిగ్రహించియే యున్నారు. వారు Natural laws నెఱుఁగని వారు కారు. కాని Phonetics అని స్వాభావికశాసనము లని బెదరుపుట్టుమాటలు వారు మనవారివలె మాత్రిము పైకన లేదు. కాని కవిత్రయపరియోగములకు భిన్నములగు ప్రయోగము లుండఁగూడదని చల్లఁగ నిమ్మళముగ నొక్కశాసనమును వారు చేసినారు. దీనిని బట్టియే వారిస్వాభావికశాసనజ్ఞానమును మీరు తెలిసికొనవచ్చును. స్వాభావికశాసనములపని సదేపఁగ హద్దులేకుండ పైట్టికొట్టుగఁ బోనిచ్చినయెడల భాష ధ్వంసమైపోవుననియు నొకనిమాట యొకనికిఁ దెలియ

కుండఁ దలలు పగులఁగొట్టికొని జనులు సంఘమరణముల నొం
దుదురనియు వారిట్టియమూల్యమగు శాసనమును జేసిరి. ఈ
శాసనమునకుఁ మాత్రము వారు కారణము చెప్పలేదు. పాశ్చా
స్త్యానుకరణము చేయవలసినదని చెప్పిన పెద్దలు దానికిఁ గారణము
ను జెప్పిరా? అటులే దీనికిఁగూడ వారు కారణమును జెప్ప
లేదు. అందుచే వారియభిప్రాయమును మన మెఱుఁగలేక
వారు భాషాభివృద్ధి నెఱుఁగనివారని-స్వాభావికశాసనజ్ఞానశూ
న్యులని-వారిని మనము నోటికిరాని మాటలాడుచున్నాము.
యథార్థముగ భాషాభివృద్ధి నెఱుఁగనివారము మనము. స్వా
భావికశాసనజ్ఞానశూన్యులము మనము. మనకుఁ దగినబిరుదము
లను మనముంచుకొనవలసినదే కాని యనర్హుల నెత్తిఁగట్టనేల?

స్వాభావికశాసనములఁ బట్టి కలిగినపరిశ్యయాదిరూప
ములలో సుష్ఠుగనున్నవేవో శబ్దశాస్త్రజ్ఞులు గ్రంథకర్తలు
నిదివఱకే పరిగ్రహించిరి. కావున మిగిలిన యన్నిరూపములు
నిందార్హములు-ఙనఁగ వట్టితప్పు-లని స్పష్టము. తప్పులను-వప్పు
లని యెఱిఁగియుండి గ్రంథస్థములు సేయుమను గ్రామ్యవా
దుల వాదము మఱింత తప్పు.

పరిశ్యయాంతములలో దాదాపుగఁ బూర్వవిభక్తిపరి
శ్యయము లన్నియు నిప్పు డెట్టిమార్పును లేకుండ వాడుకొను
చున్నాము. క్రియలకుండు పూర్వపరిశ్యయాదులలోఁ గొన్ని
మాత్రము మాటలలో వాడుక చేయుట లేదు. ఏల? బుద్ధిలేక.
ఔచిత్యము లేక. కొందఱకు విద్య లేక-స్పష్టముగఁ బలుకుట

కోపిక లేక-సంగ్రహముగ బలుకు నపేక్షచేత-తొందరచేత-నింక ననేక కారణములచేత నట్లు వాడుక చేయుట లేదు. ''చూచినాను, వచ్చినాను'' అనురూపములు ''చూశా, వచ్చా'' యనురూపములకంటె నాబ్రాహ్మణపంచమపర్యంత మొక్కనికైన దక్కువగ దెలియునెడల నప్పుడు పూర్వపత్యయరూపములు చచ్చినవనుఁడు. అంతవఱ కనఁగూడదు. ఆపశ్చాత్యయరూపములు సత్యములు. ''అసత్యమాడితివేమిరా'' యని యొకనిని మనుమడుగ ''నిప్పుడు సత్యము వాడుకలోనే లేదండి'' యని వాఁడు ప్రత్యుత్తరమిచ్చెననుకొందము. అంత మాత్రముచే సత్యము చచ్చినదని చెప్పుట తప్పు. సత్యము చెప్పుమని శాసించువేదమును దిద్దుమని చెప్పుట వెఱ్ఱి. అది గాక జనులిప్పటికిని సభలయం దుపన్యాసము లిచ్చునపుడు గాని, విద్వాంసులతో సంభాషించునపుడుగాని, యింటియొద్ద మాటలాడినట్లు మాటలాడక గ్రాంథికప్రత్యయరూపములను గమనించుచునే యున్నారు. "Even we, in this literary age and at a distance of thousand years from those early fathers of languages, do not speak at home as we speak in public''—Max Muller. కొంచెము జాగ్రత్తతో మాటలాడునెడల భాషాల్పపరిచయముగలవాఁడైనను-తుదకు--విభక్తిచంద్రికలోఁ గ్రియలఁ గూర్చిన పదిపత్రికములు చదివిన రెండవతరగతి ''Form'' పిల్లవాఁడైనను--చచ్చినవని చెప్పఁబడిన పూర్వప్రత్యయరూపములు తప్పకుండ మాటలాడఁగలఁడు. అంతవఱ కెందులకు? ఆంధ్రిభాష నాఱు మాసములు నేర్చికొనిన యాంగ్లేయుఁడు శుద్ధగ్రాంథికభాషను సులభముగ మాటలాడఁగలఁడు. అట్లిప్పు డనేకులు మాట

కుండఁ దలలు పగులఁగొట్టికొని జనులు సంఘమరణముల నొం
దుదురనియు వారిట్టియమూల్యమగు శాసనమును జేసిరి. ఈ
శాసనమునకు మాత్రము వారు కారణము చెప్పలేదు. పాణి
స్నానము చేయవలసినదని చెప్పిన పెద్దలు దానికిఁ గారణము
ను జెప్పిరా? అటులే దీనికిఁగూడ వారు కారణమును జెప్ప
లేదు. అందుచే వారియభిప్రాయమును మన మెఱుఁగలేక
వారు భాషాభివృద్ధి నెఱుఁగనివారని-స్వాభావికశాసనజ్ఞానశూ
న్యులని-వారిని మనము నోటికిరాని మాటలాడుచున్నాము.
యథార్థముగ భాషాభివృద్ధి నెఱుఁగనివారము మనము. స్వా
భావికశాసనజ్ఞానశూన్యులము మనము. మనకుఁ దగినబిరుదము
లను మనముంచుకొనవలసినదే కాని యనర్థముల నెత్తిఁగట్టనేల?

స్వాభావికశాసనములఁ బట్టి కలిగినపరిహార్యాదిరూప
ములలో సుష్ఠుగానున్నవేవో శబ్దశాస్త్రజ్ఞులు గ్రంథకర్తలు
సిద్ధవఱకే పరిగ్రహించిరి. కావున మిగిలిన యన్నిరూపములు
నిద్యములు-ఙనఁగ వట్టితప్పు-లని స్పష్టము. తప్పులను-నప్పు
లని యెఱిఁగియుండి గ్రంథస్థములు సేయుమను గ్రాంథ్యవా
దుల వాదము మఱింత తప్పు.

పరిహార్యాంతములలో దాదాపుగఁ బూర్వవిభక్తిపరి
హార్యము లన్నియు నిప్పు డెట్టిమార్పును లేకుండ వాడుకొను
చున్నాము. క్రియలకుండు పూర్వపరిహార్యాదులలోఁ గొన్ని
మాత్రము మాటలలో వాడుక చేయటలేదు. ఏల? బుద్ధిలేక-
ఔచిత్యములేక-కొందఱకు విద్యలేక-స్పష్టముగఁ బలుకుట

కోపిక లేక-సంగ్రహముగ బలుకు నపేక్షచేత-తొందరచేత-నింక నానేకకారణములచేత నట్లు వాడుక చేయుట లేదు. ''చూచినాను, వచ్చినాను'' అనురూపములు ''చూశా, వచ్చా'' యనురూపములకంటె నాబ్రాహ్మణపంచమపర్యంత మొక్కనికైన దక్కువగ దెలియునెడల నప్పుడు పూర్వపత్యయరూపములు చచ్చినవనుట. అంతవఱ కనుగూడదు. ఆపత్యయరూపములు సత్యములు. ''అసత్యమాడితివేమిరా'' యని యొకనిని మనుమడుగ ''నిప్పుడు సత్యము వాడుకలోనే లేదండి'' యని వాడు ప్రత్యుత్తరమిచ్చెననుకొందము. అంత మాత్రముచే సత్యము చచ్చినదని చెప్పుట తప్పు. సత్యము చెప్పుమని శాసించువేదమును దిద్దుమని చెప్పుట వెఱ్ఱి. అది గాక జను లిప్పటికిని సభలయం దుపన్యాసము లిచ్చునపుడు గాని, విద్వాంసులతో సంభాషించునపుడుగాని, యింటియొద్ద మాటలాడినట్లు మాటలాడక గ్రాంథికప్రత్యయరూపములను గమనించుచునే యున్నారు. "Even we, in this literary age and at a distance of thousand years from those early fathers of languages, do not speak at home as we speak in public''—Max Muller. కొంచెము జాగ్రత్తతో మాటలాడునెడల భాషాల్పపరిచయముగలవాడైన సను-తునకు--విభక్తిచంద్రికలోని గ్రియలు గూర్చిన పదిపత్రికములు చదివిన రెండవతరగతి ''Form'' పిల్లవాడైనను--చచ్చినవని చెప్పఁబడిన పూర్వప్రత్యయరూపములు తప్పకుండ మాటలాడఁగలఁడు. అంతవఱ కెందులకు? ఆంధ్రిభాష నాఱు మాసములు నేర్చికొనిన యాంగ్లేయుఁడు శుద్ధగ్రాంథికభాషను సులభముగ మాటలాడఁగలఁడు. అట్లిప్పు డనేకులు మాట

లాడుచున్నారు. ఈపడుమ పాఠశాలాపరీక్షానికారియగు నొక యాంగ్లేయుఁడు గ్రామ్యభాషకంటెఁ దనకు గ్రాంథికభాష సులభతరముగఁ దెలియునని చెప్పినట్లు వినియుంటిమి. చచ్చిన పిశ్యమును లిన్న జీవకళలు కనఁబఱచునా?

పరిదేశమందుఁ బరిజాతియందుఁగూడ వ్యావహారిక భాషకును గ్రాంథికభాషకును భేదమున్నది. వ్యావహారిక భాషలో వ్యాకరణనియమము లంతగాఁ బరిగణింపఁబడవు. శబ్దముల యుచ్చారణములంత సుష్ఠుగ నుండవు. ఇట్టిలోపములు విద్యవచ్చినవాఁడు విద్యరానివాఁడుఁ గూడఁ జేయును. గ్రాంథికభాష యీలోపములకు లోనుగాక పరిశుద్ధముగ నుండును. గ్రాంథికభాషాపయోగములు వ్యావహారికభాషలో నరులందఱుఁ గూడ నుపయోగింపకున్నను, గ్రాంథికపయోగములు చచ్చెనని చెప్పుట కెంతమాత్రి మవకాశము లేదు. వ్యావహారికభాషకు గ్రాంథికభాషకు విశేషభేదమున్నదని Wyld దొరగారిట్లు చెప్పుచున్నారు. "The differences between written and spoken English are deeper than those produced merely by a pronunciation which has far outstripped its symbolical expression and includes also differences of style, of idioms, of choice of words and grammatical forms. (ఇందులో నియడుగు గీఁత మేము గీచితిమి.)

కావున గ్రాంథికభాషలోని క్రియాప్రత్యయములు మనమందఱము నాగరకభాషలో నుపయోగింపకున్నను నవి చచ్చెనని చెప్పుట తప్పు! గ్రాంథికభాషలో మాటలాడు పండితు లనేకులున్నారు. అంతవఱ కెందులకు? క్రైస్తవమత

బోధకాలమున స్వచ్ఛమగు నాంధభాషలో మాటలాడు మాలవాండ్రినేకు లున్నారు. అది యొకవిశేషము కాదు.

కావున గ్రాంథికభాషలోని శబ్దములుచావలేదు. పరిత్యయ ములు చానలేదు. గ్రాంథికభాష మృతభాష కాదు. Natural laws వలన గలిగిన పరిత్యయరూపములలో శుద్ధములైనవే గ్రాంథికప్రత్యయరూపములు. ''వచ్చు + చుఁ + ఉన్న + వాఁడు.''--'వచ్చుచునున్న వాఁడు' మొదటిరూపము. ఇది పిదప 'వచ్చుచున్న వాఁడు' అయ్యెను. తరువాత 'వచ్చుచున్నాఁడు' అయ్యెను. ఈరెండురూపములు పరిశుద్ధము లగురూపములని వ్యాకరణవేత్తలు పరిగ్రహించిరి. ఈరూపములు Natural laws వలన సిద్ధించినవే. ఇంతమట్టుకే పూర్వులు పరిగ్ర హించిరి. Natural laws మఱికొన్నిరూపములు 'వస్తున్నాడు, వస్తుండాడు, వొస్తున్నాఁడు, వొస్తుండాడు, వస్తుడు, వొస్తుడు' అనునవి కలిగించినవి. ఇవి కేవలము నియమశూన్యములుగ గ్రహించి వీనిని గ్రాంథికులు పరిత్యజించిరి. ''వారు పరిగ్ర హించినదెల్ల బూజ్యము; వారు పరిత్యజించినదెల్ల నింద్యము నసి యెచ్చటనున్నది; వారిమాట మాకేమిశాసనమా?'' యని గ్రామ్యవాదులు నియమశూన్యులు కావున ననవచ్చును. ఎవనికిఁ దోచినట్లు వాఁడు చేయవచ్చునని వారిసిద్ధాంతము. అట్లేయగునెడల ప్రపంచమంతయు నొక్కదినములోఁ బ్రళయ దశకు రాఁగలదు. ఇందునుగూర్చి వారికిఁ బూర్ణప్రమాణవాది యగు Wy d దొరగారిట్లు చెప్పుచున్నారు. "A preliminary qusetion meets us. Whence are the laws of style derived? To whom or what are we to refer on difficult or disputed points? Most rhetoricians ancient and modern have answered that."

లాడుచున్నారు. ఈపదుమ పాఠశాలాపరీక్షాధికారియగు నొక యాంగ్లేయుఁడు గ్రామ్యభాషకంటెఁ దనకు గ్రాంథికభాష సులభతరముగఁ దెలియునని చెప్పినట్లు వినియుంటిమి. చచ్చిన పర్యాయము లిన్న జీవకళలు కనఁబఱచునా?

పరిదేశమందుఁ బరిజాతియందుఁగూడ వ్యావహారిక భాషకును గ్రాంథికభాషకును భేదమున్నది. వ్యావహారిక భాషలో వ్యాకరణనియమము లంతగాఁ బరిగణింపఁబడవు. శబ్దముల యుచ్చారణములంత సుష్ఠుగ నుండవు. ఇట్టిలోపములు విద్యవచ్చినవాఁడు విద్యరానివాఁడుఁ గూడఁ జేయును. గ్రాంథికభాష యీలోపములకు లోనుగాక పరిశుద్ధముగ నుండును. గ్రాంథికభాషాపయోగములు వ్యావహారికభాషలో నరులందఱుఁ గూడ నుపయోగింపకున్నను, గ్రాంథికపయోగములు చచ్చెనని చెప్పుట కెంతమాత్రి మవకాశము లేదు. వ్యావహారికభాషకు గ్రాంథికభాషకు విశేషభేదమున్నదని Wyld దొరగారు రిట్లు చెప్పుచున్నారు. "The differences between written and spoken English are deeper than those produced merely by a pronunciation which has far outstripped its symbolical expression and includes also differences of style, of idioms, of choice of words and grammatical forms. (ఇందులో నియడుగు గీఁత మేము గీచితిమి.)

కావున గ్రాంథికభాషలోని క్రియాప్రత్యయములు మనమందఱము నాగరకభాషలో నుపయోగింపకున్నను నవి చచ్చెనని చెప్పుట తప్పు! గ్రాంథికభాషలో మాటలాడు పండితు లనేకులున్నారు. అంతవఱ కెందులకు? క్రైస్తవమత

బోధకాలమున స్వచ్ఛమగు నాంధభాషలో మాటలాడు మాలవాండ్రినేకు లున్నారు. అది యొకవిశేషము కాదు. కావున గ్రాంథికభాషలోని శబ్దములుచావలేదు. ప్రత్యయములు చావలేదు. గ్రాంథికభాష మృతభాష కాదు. Natural laws వలన గలిగిన ప్రత్యయరూపములలో శుద్ధములైనవే గ్రాంథికప్రత్యయరూపములు. ''వచ్చు + చుఁ + ఉన్న + వాఁడు.''--'వచ్చుచునున్న వాఁడు' మొదటిరూపము. ఇది పిదప 'వచ్చుచున్న వాఁడు' అయ్యెను. తరువాత 'వచ్చుచున్నాఁడు' అయ్యెను. ఈరెండురూపములు పరిశుద్ధము లగురూపములాని వ్యాకరణవేత్తలు పరిగ్రహించిరి. ఈరూపములు Natural laws వలన సిద్ధించినవే. ఇంతమట్టుకే పూర్వులు పరిగ్రహించిరి. Natural laws మఱికొన్నిరూపములు 'వస్తున్నాఁడు, వస్తుండాడు, వొస్తున్నాఁడు, వొస్తుండాడు, వస్తుడు, వొస్తుడు' అనునవి కలిగించినవి. ఇవి కేవలము నియమశూన్యములుగ గ్రహించి వీనిని గ్రాంథికులు పరిత్యజించిరి. ''వారు పరిగ్రహించినదెల్ల బూజ్యము; వారు పరిత్యజించినదెల్ల నింద్యము నసి యెచ్చటనున్నది; వారిమాట మాకేమిశాసనమా?'' యని గ్రామ్యవాదులు నియమశూన్యులు కావున ననవచ్చును. ఎవనికిఁ దోఁచినట్లు వాఁడు చేయవచ్చునని వారిసిద్ధాంతము. అట్లేయగునెడలఁ ప్రపంచమంతయు నొక్కదినములోఁ బ్రళయ దశకు రాఁగలదు. ఇందునుగూర్చి వాదికిఁ బూర్ణప్రమాణవాది యగు Wy d దొరగారిట్లు చెప్పుచున్నారు. "A preliminary qusetion meets us. Whence are the laws of style derived? To whom or what are we to refer on difficult or disputed points? Most rhetoricians ancient and modern have answered that."

మ॥ . రా॥ శ్రీ గిడుగు రామమూర్తి పంతులవారి "Memorandum on Modern Telugu" అను గ్రామ్యవాద గ్రంథమును విమర్శింతుమని ఈనడుమను వాగ్దానియుంటిమి. తద్విమర్శనమంతయు నొక్క పత్రికలో నిముడమకానఁ గొన్ని పత్రికలలోఁ గ్రమక్రమముగ నది యింతటినుండి కానఁబడును. వాదమున కాధారములని వారభిప్రాయపడిన కారణముల నన్నిటిని సవిస్తరముగా నొకదాని పిమ్మట నొకదానిని విమర్శించుటకుఁబూర్వమున నీవాదమును గూర్చి కొన్నిస్థూలాంశములను విమర్శించుట మంచిదని మాయభిప్రాయము.

గ్రామ్యవాదులాయభిసంధి కొనియాడఁదగినదనిచెప్పుట కెంతమాత్రము సందేహము లేదు. భాష నభివృద్ధిపఱచుటయే వారి పరిధానోద్దేశము. భాషలో వ్రాయఁబడు గ్రంథములన్నియు కొంచెము హెచ్చుతగ్గుగ జనుల కందఱకుఁ దెలియఁదగిన సులభశైలితో వ్రాయఁబడయవలయుననియే వారి ముఖ్యాభిప్రాయము. మనము పాశ్చాత్యనిద్య సభ్యసించుట వలన నేర్చుకొనిన కొత్తయంశముల నీగ్రంథములలో నన్ను కూలముగఁబొందుపఱిచి తదంశములన్నిటిని జనసామాన్యము నకు బోధపఱిచి జ్ఞానాభివృద్ధి నొసఁగవలయుననియే వీరి మంచి తలఁపు. ఇట్టి యభిప్రాయములు శిరఃకంపనార్హములు కావని యెవ్వరయినఁ జెప్పఁగలరా? బంగారమునకుఁ బరిమళమబ్బినట్లు వీరి సదుద్దేశములకుఁ బూసిక మిగులఁ దోడ్పడుచున్నది. వీరు సంఖ్యలోఁ దక్కువవారైనను సాహసమున నెక్కువ

వారై యున్నారు. భాషాసేవనొనర్చు పట్టుదల వీరికిఁ బ్రిబల మగుట నిశ్శంకము. అంత్రవఱకు వీరి నెంతయైనఁ గొనియాడఁ దగును. కాని సదుద్దేశముల తోడనే సత్కార్యములు కానేరవు. సదుద్దేశములకు సత్సాధనములు సాహాయ్యపడవలయును. వీరి సాధనములు సమంజసములు కావు. కావున వీరి భాషామండనోద్దేశము భాషాఖండన ఫలముకిందఁ బరిణమిత మగుచున్నది. వీరుప్రత్యక్షముగ భాషాఖండనమునే బోధించుచున్నారు. గ్రాంథికభాషను వ్యాపుమాపుటకే వీరు బద్ధకంకణులైయున్నారు. అది చేసికొనిన మహాదోషమేమి? అది సులభముగ నందఱకు విడదఁట! భాషను సులభముగ గ్రహింపలేకపోవుట భాషలోపమా? పాఠకులలోపమా? భాషను కొంచెము దీక్షతోఁ బఠించినయెడల భాషాజ్ఞానము కుదురనివాఁడుండునా? పఠింపకుండ భాష రావలయునని నది యంతపైపైన నున్నదా? భాషయందు మీకు నిర్లక్ష్యమున్నప్పుడు మీయందు భాష కభిమానముండునా? భాషాగ్రంథము మీకుఁ దలకిందనెత్తునకైనఁ బనికిరానప్పుడు భాషాజ్ఞానము మీ తలలో నేల దూరును? భాష మీకుఁ గష్టమా? భాష మీకుఁ దెలియదా? ఎట్టిదారుణాభిప్రాయమున నుంటిరి. పలుక దగని పలుకెంతసాహసమునఁ బలికితిరి, ఎవఁడు? ఆచదివినవాఁడెవ్వఁడు? రెండుమూరులయిన పట్టుదలతో భాష నభ్యసించినవాఁడెవఁడు? ఒక్కమాసమయినఁ గష్టపడి వ్యాకరణ నియమములను గ్రహించినవాఁడెవ్వఁడు? ఇంతదేవ్రలాడినను భాషరాని

వాఁడెవ్వఁడు? ఎవ్వఁడో?ఒక్కనిసేకృతి ప్రవేలుమడచిచెప్పుఁడు. భాషలోఁబుట్టి, భాషనేర్చుకొని భాషరాకభ్రష్టుఁడైనప్రపంచాతీతపురుషుఁడెవ్వఁడో చూత్రము. చూచి యథార్థముగ వాఁడు స్వభాషాజ్ఞానమున కర్హుఁడు కాని యత్యద్భు తాజ్ఞానత్వమే యగునెడల నన్న యభట్టుకాలమునుండి యిప్పటివఱకున్న భాషా గ్రంథములన్నియుఁ బరశురామప్రీతి సేయుదము. మనకుఁ గొఱుకఁ బడని భాషాపాషాణముతో మన కేమిపని. పండ్లువిఱు గఁగొట్టుకొనుటకా? తలఁబగులఁగొట్టుకొనుటకా? భాషకఱిన" మను పనికిరాని పొల్లుమాటలతో నేమిపర్యోజనము? భాష లోఁ గఱిన శబ్దములుండుస్తు. సులభశబ్దములుండును. ఈమట్ట లక్షణము, ఈపాపము, ఈపోఁగాలము మభాషకొక్కదానికే దాపురించినదా? మీరు స్వభాషను బరాభవించి పరిత్యజించి చిరకాలమునుండి యాంగ్లేయభాషను జదువుచుంటిరికదా!ఇన్ని మాన్యములమ్మ్రొని యింతసొమ్మ వ్యయపరచి యింత దేహ శ్రమచేసి యిందఱనాశ్రయించి యిగతచిత్తక్లేశమొంది సంపా దించిన మీయాంగ్లేయభాషలోని గ్రంథములన్నిటిని మీరు చదివి తెలిసికొనఁగలరా? మీకుఁ దెలిసిన గ్రంథములకంటె తెలియని వెన్ని రెట్లున్నవో గ్రహించుకొంటిరా? మీకు వచ్చినమాటలకంటె రానిమాటలెన్ని వేలున్నవో తెలిసి కొంటిరా? ఇంగ్లీషుభాష స్వభాషయైనవానికి మాత్రిము భాషావాక్యములన్నియుఁ దెలియునా?భాషాగ్రంథములన్నియు బోధ్యములగునా? కావని యీభాషను గట్టుకట్టి మీవలెఁ బంట

పయిఁ బారవేయుట కాతఁడు పర్యాప్తించునా? ఇంతకాలము నుండి మీఁగాంగ్లేయభాష నభ్యసించుచున్నారు. ఆంగ్లేయ గ్రంథము లెన్నియో వాగ్యుచున్నారు. ఆంగ్లేయోపన్యాసము లెన్నియో యిచ్చుచున్నారు. మీ కేమాత్రము భాషా సౌకర్యము కలిగినది! ఏమాత్రము సౌలభ్యము సిద్ధించినది. గ్రంథజ్ఞాన శూన్యుఁడగు జన్మమాత్రాంగ్లేయునికి English idiom లోనున్న సౌలభ్యములో సాఁబాలైన సగ్ధశతాబ్ది మాంగ్లేయభాష నభ్యసించిన మీకలవడినదా? భాషోచ్చారణాచాకచక్యమైనఁ బట్టుఁబడినదా! ఏలపట్టుఁబడును. పరభాష యెన్నటికిని పరభాషయే? అందులో స్వభాషయే పరభాషయైనమీకది పట్టువడునా? పట్టుపడలేదని యాంగ్లేయభాషను వదలిత్రిగా? ఏలవదలుదురు. వదలిన యెడల మీకేమేడలు మిద్దెలెక్కడివి? గుఱ్ఱాలబండ్లు మోటారుబండ్లెక్కడివి? ఉద్యోగములు మాన్యములెక్కడివి? నగలు దుస్తులెక్కడివి? అధికధనార్జనతంత్రమైన యాంగ్లేయభాషాపఠనమును మీరు వదలినయెడల మీమాటలయందు గౌరవమెవరికి? మీగ్రంథముల యందాదరణ మెవరికి? మీజోలి యెవనికిఁ గావలయును? మీ మొగమున నెవఁడు చూచును? ఇప్పటి కేవలాంధ్రిభాషాపండితులగతి యెట్లున్నదో మనము చూచుచుంటిమికాదా? గంపెడుపిల్లలతోఁ గడుపులు మాడుటలేదా? వారినడుములకుచినుఁగులు గావంచలేమి? మీనడుములకు ప్లానలు షరాయిలేమి? వాఁడి కాపురములకుఁ దాటాకు గుడిసెలేమి? మీకాపురములకు

దివ్యమందిరము లేమి? వారికి బుణపత్రిము లేమి? మీకుగవర్న మెంటు పత్రిము లేమి? వారినెత్తిపై బెద్దమ్మ తొక్కులాట లేమి? మీనెత్తిపై జిన్నమ్మ చిదివ్వలాసము లేమి? వారు మీ కంటె నెట్లుతక్కువ? వారికంటె నేయంశముల మీరెక్కువ యనుకొనుచున్నారు? యోగ్యతలో గౌరవములో విద్యాధి కతలో వారు మీకుం దీసిపోవువారా? అట్టిచో వారు తొమ్మ దేవీపుత్రిలేమి? మీరు సంపత్కుమారులేమి? పోనిండు! ఏ చినుంగుగుడ్డలు గట్టుకొనియో యేగంజిత్రాగియో, యేపాత్రి సామగ్రి సమకూర్చియో వారు పరిచ్ఛన్నముగ భగవద్ధ్యా నము చేయుచుం బ్రాణమాత్ర చేసికొనుచుండఁగా మీరూరక వారినిఁ జీవాట్లా? శరపరంపరలుగా శాపములా? మీ రాంగ్లేయ భాషను నేర్చుకొనుకుండ నాంధ్రభాషాసేవయే చేసియుండిన యెడల మీగతులుగూడ నింతలే యయియుండునుగదా? ఇంక సందేహమా? ఇట్టికుర్గతులు సిద్ధించుననియే మీరు యావచ్చి త్తము నాంగ్లేయ భాషపైఁబెట్టియాంధ్రభాషయం దుదాసీను లైయున్నారు. దానియం దనాదరణమును కనఁబఱచినారు. ఆభాషలోని గ్రంథములను మీరు చదువలేదు. ముట్టలేదు. తలఁపలేదు, స్వప్నములలోనికియిన రానీయలేదు. ఆగ్రంథ ములు చదువని యెడల మీకుఁ బాఠశాలలలోని యుపాధ్యా యులవలన శిక్షయేమోయని యూహింపఁగ దాని సేరయిన లేనేలేదు. ఆంధ్రగ్రంథములు చదివి తీరవలసినపూర్వ విద్యా పద్ధతుల దినములలోనే మీరాంధ్రగ్రంథముల నంటిన పాప

మునఁ బోలేదు. దేశభాషయగుటచేఁ దెలుఁగుతర్జుమా వాని యుటచేతను నాల్గుముక్కలల్లి వ్యాసము వానియుటచేతను పరీక్షలోఁ గృతార్థులయినాము. అప్పుడే యాంధ్రిమక్కువకు రానప్పు డిప్పుడా? ఆంధ్రభాషాపఠనమువలన ఫలాశయు శిక్షా భీతియుఁగూడ లేనప్పుడు దానిపాడుమొగ మెవఁడుచూచును! భాష బ్రీతికియున్న సంతోషమెవనికి? చచ్చిన సంతాపమెవనికి? ఇన్ని కారణములాలోచించి యింతదూరదృష్టితో విమర్శించి కేవలైహికవాంఛా పరాయణులయి బుద్ధిపూర్వకముగ మీరాంధ్రిభాషను ద్వేషించుటయేగాక మీపుత్రపౌత్రులనుగూడ భాషాజ్ఞానశూన్యులుగ జేయఁదలఁచి వంశములనుస్వభాషాసంపర్కముండి పవిత్రిములుగ చేసికొనుటకుఁ బడరానిపాటులు పడుచున్న మీకిప్పుడు భాష కఠినముగఁదోఁపదా? భాషా గ్రంథములు పాషాణములుగఁ దోఁపవా? భాషయే వేఱుభాష గఁగూడఁదోఁపదా? అందుకొఱకు భాషకుఁదిట్లా? పండితులకుఁ బరాభవమా? భాషాఖండనమునకుఁ బ్రియత్నమా? ఉపనయనమగుబాలుఁడు ‘‘శివిక్ను’’ను చదువుకొను నపేక్షతోడనో ‘‘యాల్జీబా’’ను నేర్చుకొను నాందోళనముచేతనో సంధ్యావందనమంతయుఁ గాదుగదా? యూహారారంభమున నత్యావశ్యమంత్రిమగునాపోశనమంత్రమైన నేర్చుకొనకుండ మానివైచి శాశ్వతసుఖములని నిశ్చయించిన యైహికసుఖాభాసములు నెత్తి నాయఁగొట్ట నటువదియవయేట బుద్ధివచ్చిన వాఁడై వెనుకనేర్చిన Materialistic చదువులన్నియు మట్టిగ

లపఁదలఁచినవాఁడై తిరుగనాగమాచారమునఁబడి సంధ్యావంద
నము పఠింపఁదలచి ,,హంసస్యుచిష'' త్తను, మంత్రిను నోటి
కంకక పోవుటఁజూచి సంధ్యావందనమునకు మంత్రిములకు
సాగదీసి చెప్పఁదెబ్బలా? పుంఖానుపుంఖములుగఁ బురోహితు
నికి బూతులా? ఉచ్చరింపఁదగిన సులభకీతిని మంత్రిములు
పలుక లేదని మహర్షుల నుచ్చరింపఁగూడని మాటలా' ,,మా
భాష మాకుఁ దెలియుట లేదు. అది చదువుకొనినను మాకు
రా''దని బహిరంగముగఁబలుకు నాంధ్రులనదుము బెదురులేని
యీపలుకువిన్న నొడలుగగురుపొడుచుచున్నది.,, నాభార్య
నేను జెప్పినమాటవినఁడండి. అదినాకు స్వాధీనయగు దారిలే
దండి'' యని పదుగురియెదుటఁబలుకు గృహస్థుఁడు జంకులేని
వాఁడుకాఁడా! అందుకొరకు మామగారిని దిట్టువాఁడు మత్రి లేని
వాఁడు కాఁడా' కేవల పరభాషయైన ఆంగిలేయభాషను చేత
నైనంతమట్టునకు మీరు స్వాధీనము చేయుచున్నారా? లేదా?
మనలోని శూద్రులు క్రైస్తవమతమునఁ గలసిన మూలమూ
లగలు గూడ నాంగిలేయభాషాపాఁడిత్యమును గొలఁదిగనో
యెక్కువగనో సంపాదించుచున్నారా? లేదా? అదిగాక యీ
భాషలో నున్న యనేక శాస్త్రముల నవలీలగ నభ్యసించుట
మనము చూచుచుంటిమా? లేదా? తేనెపాకమునను న్నతిమ్మన
పారిజాతాపహరణము Tennyson's In memorium కంటెఁ
గష్టమా Trignometry కంటెకష్టమా? అట్టివే మనలోనధమ
జాతివారలకయిన నవశ్యములయినప్పుడు...అయ్యయ్యోమన

భాష-మన యాంధ్రభాష—వంశానుక్రమాచారముగ మన
రక్తమాంసాదిత త్వ్వములలోప్రచ్ఛన్నజ్ఞానస్వరూపమతో నిమి
డియుండిన మనతేట తెనుఁగుబాస—మనకుఁదెలియదు మనము
నేర్చుకొనినయైన గాదని పలుకుటకంటె యనౌచితి మఱియొక్కటి
లేదని మాయభిప్రాయము. మనకేరాకపోయిన యెడల నది
మఱియెవ్వరికి రాఁగలదు? "Mr. Brown, the well-known
Telugu Scholar" అని పలుకుచు వారి పలుకులను బ్రౌఁబ
లుకులవలె బ్రమాణముగ మన గ్రామ్యగ్రంథకర్తగారు తీసి
కొనినారే! పరదేశీయుఁడయినట్టియు హిందూదేశమునకు వచ్చి
వఱకు నాంధ్రభాషాపరిచితిస్వల్పమునైన లేనట్టియు బ్రౌను
దొరవారు చదువుకొనుటచేత నేకదా—దీపుచే చదువుకొనుటచే
తనే కదా—పండితులను మీవలె చెడమడనిట్టక వారిసేవచేసి
భాషనభ్యసించుటచేత నేకదా-ప్రసిద్ధాంధ్రపండిత వర్యులయిరి.
అన్యదేశవాసుఁడగు నీదొరగారే చదువుకొని యాంధ్రపండితుఁ
డయినప్పుడు ఆంధ్రదేశమునఁబుట్టిన మనరామమూర్తిపంతు
లుగారు చదువుకొనినయెడల నాంధ్రపండితులు కాకపోవుదురా?
రామమూర్తిపంతులగారనిన వారనియే మాయభిప్రాయము
కాదు. వారుపండితులేకావచ్చును, అంధ్రిమాతాపితలకుఁ
బుట్టియాంధ్రదేశీయవాయు నీరాహారభక్షణమొనర్చి యాంధ్ర
భాషకాని యాంధ్రులందఱు బుద్ధిగలిగి భాషనభ్యసించవలసిన
దని మాయభిప్రాయము. ఆంధ్రిసకాంధ్రిభాషాజ్ఞానసంపాదన
ము మిగుల సులభము. స్వభాషాజ్ఞానము మిగుల గౌరవప్రదము

అంతేకాని ''మాభాషమాకు రాదండి అదికష్టమండి'' యను సనర్హవాక్య మాంధ్రునినోటనుండి యెప్పుడును వెడలఁదగదు. ఆంధ్రదేశముపుట్టి యెంతకాలమైనదో! యాంధ్రజాత్రిపుట్టి యెంతకాలమైనదోకాని, యిట్టియనుచితవాక్యము నేడు బయలువెడలినది. అనుచితమను మాట నిస్సందేహము. కావున నిప్పుడైన తప్పుతెలిసికొని భాషానిరసన పండిత దూషణపారాయణములకు శాంతిచెప్పి బుద్ధిగలిగి చదువుకొని జన్మముచేతనే కాక భాషాజ్ఞానముచేఁ గూడ నాంధ్రులమనిపించుకొందము.

శ్రద్ధతో భాషాగ్రంథములు చదివినయెడల భాషరానివాఁ డెవ్వఁడుండడు. అందులో స్వభాషరానివాఁడు బొత్తిగనుండడు. భాషాజ్ఞాన మపేక్షించినవాఁడు గ్రంథములు కఠినశైలితో వ్రాయఁబడియుండెనని జంకఁదగదు. కొన్నిగ్రంథములాంగ్లేయగ్రంథములవలెనే కఠినశైలితోనుండును. కొన్ని సులభశైలితోనుండును. కొన్ని మాధ్యమికశైలితోనుండును. ఒక్కగ్రంథములోనే యొకప్పుడీ శైలిభేదములన్నియుఁ గానఁబడవచ్చును. కఠినశైలికూడఁ దఱచుగఁ బాఠకుల కవశ్యము కాదా? పాఠకుల శబ్దజాల మభివృద్ధి నొందనక్కఱలేదా? మనకు శబ్దజాలము గ్రంథశోధనమువలన రావలయును గాని మఱియెట్లు రాగలదు? నిఘంటువులను వల్లించు పురాణాచారము ''బుట్టదాఖ'' లయినదికాదా? వింతవింతలగు నూతనశబ్దములు మనజిహ్వాగ్రమున నిలువనియెడలఁ బ్రపంచసంబంధములగు వివిధనూతన వ్యాపారములలో మన మనస్సులం దుద

యించు క్రొత్తకొత్తయూహాములను వెల్లడించుటయందు సౌ
లభ్యము మనకెట్లు సిద్ధింపఁగలదు? ‘‘పేక్నుసియసు పదునైదు
వేలమాటలను బ్రియోగించినాఁడనియు ‘‘మిల్టను యెనిమిది
వేలమాటల నుపయోగించినాఁడనియు నాంగ్లేయకవుల చరిత్ర
ములు వ్రాసినవారు వ్రాయలేదా అంత శ్రమపడి మాటలను
లెక్కఁబెట్టి వారట్లు వ్రాయుట కభిప్రాయ మేమైయుండును?
విశేషశబ్ద జాలము నుపయోగప రచిన కవి విశేషభాషాపాండి
త్యము కలవాఁడనియు విశేషవిష యములగూర్చిచర్చించి విపు
లముగ వ్రాసినవాఁడనియుఁ దద్గ్రంథపఠనము పాఠకులకు విశేష
ప్రయోజనకారియనియు వెల్లడించుటకేకదా వారట్లువ్రాసిరి?
శైలిలోఁ గాఠిన్యము సౌలభ్యమనునవి గ్రంథకర్తలహృదయ
వైఖరిననుసరించియు వాగ్వైఖరి ననుసరించియుఁ దరచుగ
నుండును. అదిగాక వర్ణ్యవస్తుభేదములఁ బట్టియు, వర్ణ్యరసభేద
ములఁ బట్టియుఁగూడ శైలి భేదింపవిలసియుండును. అదిగాక
కల్పనలలోని నీరసత్వమును గ్రమ్మ కొనుటకుఁ గవి యొకపుడు
బడబడాయమాన ప్రిబలశబ్దప్రియోగమునఁ బ్రికాశించును.
ఇది కవితావృత్తిలోని మోస ములలో నొకటి. అల్పపండితు
నకు నెత్తికొక సేలువ నడుమున కొక సేలువ యొడలికొక
సేలువ కావలయును. సామాన్యవైష్ణవభక్తునకుఁ జెమ్మ్రకా
యలంత తిరుమణికాపు కావలయును. మంత్రములు రానిమధ్వా
చార్యులు దేవతార్చనకాలమున జెవులు బగులునట్లు జేగంటఁబడఁ
గొట్టుదురు. అన్నివృత్తులలో నల్పజ్ఞానికాడంబరమే యావశ్యకము.

అదిగాక, కవులలో సన్నిజాతులలోవలెనే యుత్తమ మధ్యమాధమ కవులున్నారు. ఉత్తమకవులు పాయికమునగ గల్పనాచాతుర్యమునే కాని శబ్దచాకచక్యమును జూడనేచూడరు. రసవిజృంభణమున కేకాని వచోగుంభనమునకుఁ జూడరు. ఇట్టివారల యపమూల్యకల్పనలన్నియుఁ దరచుగ వట్టి పొడిపొడి మాటలతో నుండును. బ్రహ్మవర్చసమునఁ బ్రకాశించు పరమ హంసకు గౌపీనమే పరమాలంకారముకదా? ఇఁక మధ్యమ కవులలోఁ గల్పనాచాకచక్యము తక్కువకాని పలుకుల బడబడ హెచ్చు. ధూమశకటములలోని "ఇంటర్మడియేటు" బండివలె నాశ్రయించినవారికి వీరు కొంతసుఖము నీయకపోరు. కొంత కష్టము నీయకపోరు. అటుగఁగొంతగ నిటుగఁగొంతగ వీరెట్లో యంతర్ధానమొందిరి. కాని యధమకవులుమాత్ర మఖండులు. అసమానులు. అసాధ్యులు. వీరికిఁ గల్పనాసామర్థ్యము కాసంత యైన నుండునో లేదో! గూపాయకు దమ్మిడికాసువంతున్న యెడల వారు మనముగూడ ధన్యులమేకాని యదిట్టయెసను సండేపాము. వీరివాక్కులలో శబ్దాడంబరమే పరిధానము—పరిధాన మసనేల—సర్వము—కవితాప్రాణతేజము వీరిహృదయముల మిక్కిలికునుకుచున్నది. అందుచే వీరికొండలనేడిమి మిగుల తక్కువ. కాళ్లుచేతులుగూడఁ గొంచెముచలువలు గ్రమ్మియున్నవి. అందుచే నడుగునఁ గుంపట్లు బెట్టుచున్నారు. పైనఁ గంబళ్ళు గప్పుచున్నారు. వేడినిబుట్టించు పసపు మిగులగాటుగల వెల్లుల్లి పాయలను రాచుకొనుచున్నారు. ఉష్ణౌషధముల నుపయోగించు

చున్నారు. పై తెకతెకలు, పొకపొకలు, వెట్టివాసనలు, గా
టులే మిగిలినవి కాని కవితాదీపకళిక కాసంతయైన వెలుగి
లేదు. పాండిత్యప్రభవుచే వీరు బలాత్కారమునఁ గవితా
కన్యచేత్రిని బట్టిరి. అది గుంజుకొనుచున్నది. వీరు ముందుసకు
లాగుచున్నారు. అది రొసరొసలాడుచున్నది, వీరు వెకవెకలా
డుచున్నారు. అది మొగము చిట్లించుకొని తీండ్రించుచున్నది
వీరు చిత్రచిత్రీయమకములగమనికలుగలపలుకులతో దానివ
శ్యగఁ జేసికొనుటకుఁ బాకులాడుచున్నారు. అది చేయిలాగు
కొని ,,పో. దూరముగఁబో,, యని కేకలువైచుచున్నది. ,,అన
న్వయాద్యలంకారము లనేకములిచ్చెద,,మని యాసలుగొల్పు
చున్నారు ,,ఛా,, యని యది యుమ్మియుచున్నది. వీరు బడ
బడలాడుచు రుూంకరించుచున్నారు. అది పడదిట్టుచుఁ బారి
పోవ బ్రియత్నించుచున్నది. వీరు చక్రబంధాదిబంధముల దాని
బిగించుచున్నారు. అది కెవ్వున నేడ్చుచుఁ ,,దురో,, యని
యెగిరిపోవుచున్నది. కవితాపాణిగ్రహణ శ్రాద్ధమిట్లు వీరు
కడతేర్చుచున్నారు. ఇక వీరిగ్రంథములలో ఛేకానుప్రాస
ములు కావు వృత్త్యనుప్రాసములుకావు. లాటానుప్రాసములు
కావు. అనుకోక్తులుకావు. అతిశయోక్తులుకావు. అస్వభావ
వర్ణనములుకావు. ఏకాక్షర ద్వ్యక్షర త్ర్యక్షర పద్యములుకావు.
అర్థశ్లేషలుకావు. శబ్దశ్లేషలుకావు. పద్యగర్భితపద్యములుకావు
అష్టదళపద్మబంధములుకావు. కంకణబంధములుకావు. వీరి
కవిత మనసునకు దూరమక్కఱలేదు. చెవియొద్ద నాగినఁజాలు

గల గల లాడినఁజాలు. బడబడ లాడినఁజాలు. గట్టువఁన్నఁ
జాలు. టప్పువన్నఁజాలు. ధాఁమ్మన్నఁజాలు ఆకాశమువలె శబ్ద
గుణప్రధానము. దీపావళినాటి బాణసంచువలె నర్థనాశనసహి
తశబ్దాడంబరప్రధానము — ఇట్టిగ్రంథములు యథార్థముగ
నిరుపయోగములు. ఈగ్రంథములు మీాలిష్టానుసారము పరి
హరింపవలసినవేకాని ముందెవఁడైన నాంధ్రకవితాచరిత్రిను
విపులముగా వ్రాయఁదలఁచినవాఁడుండునెడల వానికి సనాతన
కవితాప్రచారమార్గమున నివి మెలురాలుగ నుపయోగపడునని
యుంచవలసివచ్చెను. ఇట్టిగ్రంథములకుఁ గారణము కేవలము
కవుల యల్పబుద్ధియేకాదు. ప్రజల యభిరుచికూడను; మనుజుల
కవితారుచులు చూలింతరాండ్రి వస్తురుచులవలె మిగుల చం
చలములు. జనులుకాని యొకపుడుపోషించు జనపతులుకాని
శ్లేషకవిత్వమునకు శిరఃకంపనముసేయఁగఁ గవులు కడుపు
కక్కుర్తిచే శ్లేషకావ్య మేడ్చుచున్నైనఁ జెప్పవలసివచ్చెను.
Charles II కాలములో Puritan ల పరమకఠిన నీతిప్రివర్తన
ప్రధానమగు పరిపాలనయయినపిమ్మట బహుజనులు దుర్నీతిప్రి
వర్తనాసక్తతను జెలరేఁగి చెడిపోయిరి. ఆకాలమునఁ గవులు
వ్రాసిన గ్రంథములలోని నాయకులు తాగుబోతులు. సంసార
ఘాతుకులు. జూదరులు ఆగ్రంథములలోని నాయికలకు మం
చముక్రింద నొకమగఁడు. పక్కలో నొకమగఁడు. మనసులో
నొకమగఁడు. కవులు కాలానుసారముగఁ బ్రిజల యిష్టానుసార
ముగఁ బోవలసియుండును. ఎటులైనను గఠినశబ్దాడంబర

కాలముగడచిపోయినది. ఇంకనారికేళపాకములకు బొమ్మరాయి పాకములకు బెదరనక్కఅలేదు. ఇంక బుద్ధ శంకర రామానుజ మాధ్వమహామ్మదీయమను పంచక్లేషప్రధాన సంబంధములతోడలలు బొమకొనననక్కఅలేదు. నాలుగుపాదము లొక్కటే సమాసముగల పద్యములతో నింకరాపిళ్ళ బడనక్కఅలేదు. ఆకాలము లంతరించినవి. ఆకవులు గతించినారు. అట్టివానికి సంతసించు జనులు జనపతులుగూడ గాలధర్మమునొందిరి. ఇప్పటివారిలోడ దఱచుగ సందఱకు బడబడ లేమాత్రమును కిట్టవు. ఇది యపరిమోజకతవలన నపాండిత్యవలననే కలిగియుండవచ్చును. లేదా సులభగ్రంథములుకాని శీఘ్రముగ నముడ్రపోవను భయముచేనైనడ గలిగియుండవచ్చును. ఎట్లయినను మంచిదే? ఇప్పటివారికి స్వభావోక్తియందేకాని మిగిలిన యలంకారములం దపేక్షతక్కవ. ఇది యలంకారజ్ఞాసశూన్యతవలననే కలిగియుండవచ్చును. అదియే మంచిదను నూహాముచేనైన గలిగియుండవచ్చును. ఎట్లయినను దోషముకాదు. ఇప్పటివారికి స్త్రీవర్ణనములలో నేమియు ముందడుగులేదు. అవి తల పెట్టనే తలపెట్టరు. ఇట్టి కాంతావయవసర్వరణ పరాఙ్ముఖిత తమగ్రంథములను బఠీకులకడ బఠనీయగ్రంథములుగ నుంచరను భయముచేనైన గలిగియుండును. లేదా వనితలనుగాంచి వెనుకడుగువైచు నీరసతత్వస్వభావమునలన నైన గలిగియుండును. ఎట్లయిన మంచిదే—మనకిప్పుడు కావలసినది ఫలముకాని కారణము కాదు. గ్రంథము కఠినమని

యిప్పుడేమాత్రమును జడియనక్కఱ లేదు. మారుసూలపదములు
ప్రయోగములు బాధించునేమోయని భయపడనక్కఱలేదు.
ఇప్పటి కవులు కొంత యాంగ్లేయభాషాపరిచితి కలిగినవారయి
యున్నారు. కావున బాశ్చాత్యజ్ఞానబోధనమును దమగ్రంథ
ములగుండ జనసామాన్యమునకు వీరు చేయఁజాలియున్నారు.
ఇదిగాక వీరిలోఁ గొందఱు పాశ్చాత్యశాస్త్ర భాగములఁ
గొన్నిటి నాంధ్రీకరించి జనులకు శాస్త్రజ్ఞానము సులభముగ
సంపాదించుకొనఁదగినదిగాఁ జేయుచున్నారు. మరికొందఱు
పూర్వ చరిత్రాదికములను నాటకాది రూపములుగ మార్చి
జనులకు మిక్కిలి తేలికమాటలచే దేశభక్తిని, రాజభక్తిని,
నీతిని మొదలగు వానిని నేర్పుచున్నారు. మఱికొందఱు హాస్య
లతాదులు వ్రాసి జనుల దురభ్యాసములను లోపములను
వెల్లడించి వారిని దిద్దుటకు బాటువడుచున్నారు. మరి
కొందరు చిత్రికల్పనలుగల కథలను వ్రాసి బాలుర కుత్సా
హమును నీతిని గలుగఁజేయుచున్నారు. ఇదియిట్లుండ భాషా
పోషకులగు భాగ్యవంతులు ప్రభువులు మొదలగువారు స్వభా
వసిద్ధములగు కల్పనలుండు గ్రంథములకు బాత్రోచిత్యము,
యుక్తిసందర్భముగల పరిబంధములకు నీతిని దైవభక్తిని
మృదురీతిని బోధించు పుస్తకములకు సులభశైలితో నుండు
నెడలఁ బారితోషికము లీయఁబడునని వెల్లడించుచున్నారు.
గడచిన యేబది సంవత్సరములలో విశేషాంధ్రగ్రంథములు
వ్రాయఁబడినవని చెప్పఁగలము. అందుచే భాషాభివృద్ధిచేయు

వలయునను పట్టుదల వీరికి బాగుగనున్న ట్లూహింపఁదగునుఁ
అదిగాక కాలమే యట్టిమార్పును గలుగఁజేసినదని కూడఁ
జెప్పవచ్చును. వీరికాలములో భాషాభివృద్ధి యెంతగా
నైనదో! ఎన్ని నవలలు ఎన్ని యాంధ్రీకృతములగు నవలలు
ఎన్ని నాటకములు! ఎన్ని యాంధ్రీకృత నాటకములు! ఎన్ని
పరిబంధములు! ఎన్ని యాంధ్రీకృత శాస్త్రగ్రంథములు! ఎన్ని
చరిత్రాత్మకగ్రంథములు! ఎన్ని విమర్శగ్రంథములు! ఎన్ని
నీతిబోధక గ్రంథములు! ఎన్ని గ్రంథమండలులు! ఎన్ని పరి
షత్తులు! ఎన్ని మహాజనసభలు! ఆంధ్రకవితా సాహిత్య పరి
పంచ మిప్పుడెంత కదలికతోనున్నది! ఈగ్రంథములు దరచుగ
సులభశైలితోడనే వ్రాయఁబడినవని చెప్పుటకు మేమెంతమా
త్రము జంకము.

గ్రామ్యవాదుల కింతకంటె కావలసినదేది? వారు
గ్రాంథికభాషకు బదులుగా గ్రామ్యభాష నేల యుంచవలయు
నని శ్రమపడుచున్నారు? గ్రామ్యభాష యందఱుఁ దెలియు
ననియేకదా! ఇప్పటి గ్రాంథికభాషయే యట్లు తెలియుచున్న
ప్పుడింక బాధయేమి? అట్లేకాదు. అంతకంటెఁ గూడ బాగుగా
తెలియునని మానమ్మకము. సులభశైలినున్న నియమసంక
లితమగు గ్రాంథికభాష తెలియునట్లు నియమరహితమైన గ్రా
మ్యభాష దేశవిద్యాస్థిత్యాదిభేదములచేఁ గలిగిన భేదరూప
ములు గలదగుటచేఁ దెలియదు. అందుచే సులభశైలినున్న
గ్రాంథికభాషనే గ్రామ్యవాదు లాచరించవలసియున్నది. ఇప్పటి

వారి గ్రంథములను స్త్రీలు చదువుకొనుచున్నారు. పిల్లలు చదువుకొనుచున్నారు. చదువుకొనలేనివారు విని గ్రహించుచున్నారు. సర్వజనసుబోధములయి యున్నవి. గ్రంథముల శైలి సౌలభ్యమున కింతకంటె బ్రబల నిదర్శన మేమున్నది. అట్టిచో ప్రస్తుతగ్రాంథికభాష సర్వథా సమాదరణీయముగదా! ఉండవలసినగ్రంథములన్నియు సిప్పుడు తెనుఁగులో నున్నవని మేము చెప్పము. ఇంకయు నసేకగ్రంథము లాంగ్లేయభాషాపరిచయముగలవారు తెనుఁగున వ్రాయుఁదగియున్నది. అవి యన్నియు గ్రాంథికభాషనే వ్రాయవచ్చును. మనకేమైన పరభాషాపదము లావశ్యకములయినచో నిశ్శంకముగా వానినే తీసికొని మనవిభక్తిప్రత్యయములజేర్చి మనభాషలో వాడుకొందము. దీనికడ్డు పెట్టువా రెవ్వరు? అడ్డిన నాగువా రెవ్వరు?

బ్రహ్మశ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారు తెనిఁగించిన వాల్మీకిరామాయణములోని పద్యములు నిఘంటుసాహాయ్యమునను విడలేఁదని యేమేమో యనుచితమగునిందను శ్రీ రామమూర్తిపంతులుగారొనర్చిరి. అపద్యపాషాణములేవియో? ఆపారకులెవ్వరో? అర్థభేదనమున సాహాయ్యపడిన యాపండితపరివరులెవరో? పరిశీలించిన నిఘంటు సముదాయమేదో యవియన్నియు సవిస్తరముగ దెలిసినమెడలఁబరిశీలింపవచ్చును. అంతేకాని ఊకదంపుమాటలతో నుపయోగమేమి? ఆంధ్రభాషను గొంచెము శ్రద్ధతోఁ గృషిచేసిన నెట్టివానికైన సులభముగఁ దెలియఁగల మృదుశైలితో సుబ్బారావుపంతులుగారు

శ్రీరామాయణమును వ్రాసిరని మేము చెప్పఁగలము. గ్రామ్య వాదపరిముఖులైన శ్రీరామమూర్తిపంతులుగారికి గ్రాంథిక భాషావాద ప్రముఖులగు శ్రీ సుబ్బారావు పంతులుగారియెడల విశేషాను రాగముండుటకు గారణము లేదుగాని యీయభి ప్రాయము

అదిగాక, రావుబహద్దరు కందుకూరివీరేశలింగముపంతులు గారు తమగ్రంథములలోఁ గొన్ని వాడుకలో లేనిపదము లుప యోగించినారనిశ్రీరామమూర్తిపంతులు గారభిప్రాయపడిరి. ఆశబ్దము లేవియో యెక్కడఁ బ్రయోగించిరో స్పష్టీకరింపలేదు వాడుకలోనున్న పదము లనేకములు భారాళముగ నుప యోగించి గ్రంథముల నంత సులభశైలితో వారువ్రాసినందు లకు మిగుల సంతసింప వలసినదేకాని యీనెపములు గణింపఁ దగదు. ఏవైన నట్టిశబ్దములున్నను రసము చెడినదా? అర్థము చెడినదా? చెవికింపుగ లేదా? ఏమంత యుపద్రవమువచ్చినదని యీస్వల్పాంశమున కీటొంపు పొడువవలయును? కవులుఁ గొన్ని ప్రయోగచ్యుతములగు శబ్దములను నుపయోగపరచుట కభికారమున్నది. అట్టిశబ్దములను వచనములందు బహిష్క రించుము. ఆంగ్లేయాధునిక కవులుగూడ వాడుకలోలేని శబ్ద ములఁ బ్రయోగించియుండలేదా? విక్టోరియారాణిగారి కాల ములో- నాంగ్లేయభాష యత్యుచ్చమైన యభినవస్థితికి వచ్చిన కాలములో--వాడుకలోలేని పదములు గ్రంథములందుపయో గించుట కవులు మానినకాలములో—లార్డు టెన్నిసన్ వ్రాసిన

"డోరా" లో గొన్ని వాడుకలో లేనిపదము లగుపడుచున్నవి. వాడుకలోలేని పదములు వాక్యగూడదను నియమముతో బట్టుదలతో 'డోరా' వ్రాయబడినట్లు చెప్పబడియున్నది. ఇది యీమహాకవి వ్రాసి—తుడిచి మరల వ్రాసి యంతకంటె సులభముగ వ్రాయవలయునను ప్రయత్నముతో దిగుగ్రహించి వాడుకలోలేని పదములు చొరకుండునట్లు మరల మరల జాగ్రత్తగ బరిశీలించి వ్రాయబడినదని చెప్పబడినది. దీనిలోనున్న వాడుకలోలేని పదముల నిందుదాహరించుచున్నారము.

(1) The old man was *wroth* (2) He *spied* her (3) Thou *shouldst* take (4) The boy set up *betwixt* his grandsires knees (5) I never came a *begging*. Those four *abode* within that house. యిట్టివియున్నవి. ఇంతమాత్రమునకు కవి పరిత్యక్తకు లోపమా? కావ్యసంపత్తికి లోపమా? భాష కనర్థమా? ఏమిలోపము సిద్ధించినది? ఆంగ్లేయాభినిక కవులుగూడ నిట్లే చేయుచున్నారనియు నట్లు మనముగూడ పాశ్చాత్యముగ జేయవచ్చుననియు మేము 'చెన్నిసను' మాట తలపెట్టితిమేకాని వారిని నిందించుటకు గాదు. గ్రామ్యవాదులకంత బట్టున్న యెడల నట్టిశబ్దములు కవి తావరణమునుండికూడ బహిష్కరింపబడుటమాకుసమ్మతమే.

పరిస్తుత గ్రాంథిక భాష కాలక్రమమున మార్పులుజెంది సౌలభ్యమును బొందుచున్నది. ఇంకను బొందగలదు. ఇతర

భాషాపదములను మనలోఁ దగినపర్యాయములు లేనియెడల మనభాషలోనికి నిశ్శంకముగఁ జేర్చుకోవచ్చును. వాడుకలో లేనిపదములను వచనములందుగాని పద్యములయందుగాని మానివేయవచ్చును. చిరకాలమునుండియున్న యీభాషను మన మభివృద్ధిపరచవలయును. దీనివల్లన మనకీకార్యములు జరుగుట లేదని దీనినేల నిరాకరింపవలయునో గోచరింపదు. దీనినే గౌరవించి దీనిలోనే నూతనగ్రంథముల నూతనకల్పనలతో వ్రాసి దీనిలోనే పాశ్చాత్యజ్ఞానసంపదను బొందుపరచి దీనినే జనులకు బోధించి దీనినే నూతనశబ్దజాలమున నభివృద్ధిపరచి దీనినే సర్వవిధముల బాగుపరచి ప్రబలజేయఁదగునని మాయభిప్రాయము. ఉన్నదేదో మనకన్నివిధముల నుపయోగించునప్పుడు మరియెంకటి యేల?

ఆంధ్రభాష మాకుఁగాని మాపిల్లలకుఁగాని రాదనియనుట కేవలము బుద్ధిహీనతయనియు నాంధ్రరక్తమునఁ బ్రవహించువాఁడెవ్వఁడైన సరే! యీబ్రాహ్మణచండాలపర్యంత మట్లనుట కేవలము దేశమునకు భాషకు జీవతత్త్వమునకుఁ బ్రాపంచిక సృష్టిస్థితికి నత్యంతవిరుద్ధమనియు నట్టియవాచ్యపు నిరాభగ్యపు టసందర్భపుపలుకు-పాయికముగఁ బ్రపంచోద్భవమునుండి యేకాలమందు నేదేశమునందు నేజాతియందు నెట్టియనాగరికదశయందుఁ గూడఁ గలిగియుండునని చెప్పుటకు గుండెతాళఁదగని యీపలుకు—ఆంధ్రభాషా మహోదరదృష్టమున—నాంధ్రదేశ మహోదుర్దశచే—నాంధ్ర

జనకృతపూర్వసంచితపాపవిశేషమున-మూర్ఖుని భూమికేతువు పలె నుదయించెనని యు నిట్టిమూఢుల భగవంతుఁడే నివారింపఁ గలఁడనియు, బరించిన మెడల భాషరాదను పరిజ్ఞాహీనపరిసం గములు గట్టఁ బెట్టుఁడనియు, భాషాగ్రంథములు గొన్నికొన్ని కాలములలో పరిజాభిరుచ్యాది కారణములచే శబ్దభూయిష్ఠ ములై కాసంత కఠినములుగ నుండెననుమాట యసత్యముకా దనియుఁ బ్రస్తుతకాలమందనేక కవులనేకగ్రంథము లత్యంత సులభశైలితో వ్రాయుచున్నారనియు దేశకాలపాత్రిముల ననుసరించి యితరభాషావాక్యములు సితరభాషార్థపర్యాయ ములుకూడ నాంధ్రీభాషలో నావశ్యకతనుబట్టి చేర్చుకొను చున్నారనియు సమస్తజనులకు సులభముగఁ దెలియుటయే గ్రామ్యభాషాగ్రంథ రచనోద్దేశమని గ్రామ్యవాదులు కంఠో క్తిగఁ జెప్పుటచేతఁ సౌలభ్యములో దానికిఁ దీసిపోకుండుట వలన బ్రస్తుతగ్రాంథికభాషలోనే ముందు వ్రాయఁదగిన గ్రంథములన్నియు వ్రాయఁదగుననియు వెనుకటి పెంకితనము మొండితనము వదలి ''నన్నఁ దగులఁబోకను'' నత్యాచార పరిచారమూవలకుఁ దోరిచి మృదువై నమ్రతై యందరితోఁ గలసిమెలసియున్న యీభాష మనకు సర్వవిధముల సహాయపడు యోగించుచుండుటచేత నిష్కారణముగ దీనిని గాదని మతి యొకదానిని దీనిస్థానమున నుంచఁ బ్రయత్నించుట యునాల్ర దాగ్రహలక్షణమనియు, నీభాషనే యంగీకరింప నుజ్జీవింపజేసి యుద్ధరింపఁజేయుఁడనియు నర్థమిచ్చెడు. సంశయముల నిదివఱకు

మేము వెల్లడించియుంటిమి ఇట్లు మేమనుట తప్పగాదుగదా! ఇట్లు మేము వారినిగోరుట న్యాయమనియే భాషాభిమానులంద అకుఁ బోఁచుచున్నది కదా! అకాలమృత్యువునుండి భాషనుద్ధరింపవలయునని యాకోర్కించుట యకార్యకరణముకాదుకదా! న్యాయమైన యీపార్థనము గ్రామ్యవాదు లంగీకరించుట న్యాయముకాదా! మన్నింపఁబడునది యాంధ్రజనులలో లక్షకు దాదాపుగా 99999 గురి పార్థనము— ఉద్ధరింపఁబడునది యనాదియై యమృతోపమానమై మన యన్నికష్టసుఖములఁ దోడయినదై మనఖ్యాతిని వెల్లడించునదై, మనమేమిచేసిన నింతయైన దిరుగుబాటులేక పడియుండు నాంధ్రభాషయైన ప్పుడు న్యాయమాలోచించి సత్యమరయు బుద్ధిగలవారై వెట్టిపట్టుదలలను విడచిపెట్టి భాషాదాక్ష్యాన్యమైనఁగల్గి మామసవిని విందురా? ఊహింపుమా. ఏల? రామమూర్తిపంతులుగారాగి లేయభాషలో గారణమిట్లు చెప్పుచున్నారు?

I understand that some of the educated men in the Telugu Country are desirous of reforming the modern Language on the old grammar and modern vocabulary. This is in my opinion, unscientific unnatural, and impracticable. It is simply a quixotic method of reforming a language. It is like putting into the skull of a mummy the brains and eye balls of living body and hoping to make it think and see.

పాపము శాంతించునుగాక! ఏమి యీదారుణహాస్యములు! ఆంధ్రభాషకుర్మిశేషురాలై నదఁట! ఎంతమాట! ఎప్పుడు?

మన మెవ్వరమీదుర్వా ర్థవినలేదే! హరిహరి! ఎవ్వరికిఁదెలియ కుండ నెట్లు చచ్చిపోయినది చెప్పుమా! తనచాపునుగూర్చి మనంతోఁ జెప్పవలదని గ్రామ్యవాదులతోఁజెప్పి కాలధర్మ్మ మొందినదేమో! వట్టిమాట—రామమూ ర్తి పంతులుగారు పొరబాటుగ వినియుందురేమో? ఏది వాగ్రుచోయి యేది వాగ్రసియుందురో ,,మీరెవ్వరు చూడలేదుగాని మిన్నువిఱిగి క్రిందఁబడినది, నేనుజూచిత్రి''నని పలుకు బుద్ధిమంతుఁడు ప్రస్తు తమందు రామమూ ర్తిపంతులుగారి నివాసమగు జిల్లాకు ముఖ్యపట్టణములోని యుస్మ త్తశాలకర్వ్వాడై యుండడా? కాని రామమూ ర్తిపంతులుగారి వ్రాతలోఁ బ్రిమాదపడలేదు. నీలి వా ర్త వీరు గల్పింపలేదు. సత్యమని వారికిఁ దోచినదే వాగ్రసినారు. ఇక్కడఁ బొరబాటుగునెడల వీరిగ్రంథములో 15 వేజీలో "The dead language of his poetry which he has substituted .. ..,, అని వాగ్రయుటకూడఁ బొరపాటైయుండునా? మఱియు 26 వేజీలో Latin, the old Literary language of Italy has been dead and unintelligible to the people (old Literary Telugu is now like Latin) యనునదికూడఁ బొరబాటా? మరియు 44 వేజీలో The Pandit who has no sense of the correct usage of old Telugu words naturally commits serious blunders when he, attempts to write in a dead language అని కూడా వాగ్రసియుండిరి.

భాష చచ్చినమాట నిజమైనను గాకున్నను చచ్చినదని వీగూహించినట్లు సత్యముగ నమ్మవలసియున్నది. భాష నేటి కాలమునకుఁ జేయుచున్న యీమోసమేమో యీయింద్రి జాలమేమో బోధపడకున్నది. రామమూర్తిపంతులవారి కన్న లవంటి లెక్క కన్నలకుఁ గొన్నిటికి మరణలక్షణము లగపడుచున్నది. తదితరాఖిలజనుల నేత్రములకన్నిటికి జీవలక్షణము లగపడుచున్నది. ఇంకొకవిశేషమున్నది. ఈభాష యెన్నివగలు నేర్చుకొన్నదో ఎన్నికనికట్టు లభ్యసించినదో ఎంతమాయలమారితనము చూపించుచున్నదో మనరామమూర్తిపంతులుగారు మ॥ సెట్టి లక్ష్మీనరసింహముగారు నొక్కపఱుమువారేకదా! ఒకయయ్యనాతులయొద్ద విద్యనేర్చినవారే కదా! ఒక్కజాతిపలుకు పలుకువారేకదా! ఒక్కఫలమపేక్షించినవారేకదా! అట్టిచో సెట్టి లక్ష్మీనరసింహముగారికి రామమూర్తిపంతులుగారికిఁగూడ భాష చచ్చినట్లు కానబడవలసినదేకదా! అలాగునఁ గనఁబడుచున్నదా? లేదు.

"Every living language is in a state of continuous growth and development, it is only when it becomes dead that it becomes staticnary. Telugu is not a dead language" అని లక్ష్మీనరసింహముగారు వ్రాయుచు భాషకు జీవపత్రికను గటాక్షించియున్నారు. రామమూర్తిపంతులుగారి మాటలను నమ్మి భాషతత్వరక్రియలారంభింపవలసినదా? లక్ష్మీనరసింహముగారి మాటలనునమ్మి

"అమ్మా! నీవు బ్రతికియుండగనే కిట్టనివారు నిన్ను గూర్చి యెట్టిదుర్వాక్యములాడినారు. పోనీ! ఇందువలన నీకుఁ బీడా పరిహారమైనది. నీవు చిరంజీవినివయి వర్ధిల్లుమవు' అని భాషను లాలించి యుపచార క్రియలారంభింపనలసినదా? వీరిద్దఱు చావుబ్రతుకు లెఱుఁగనిమాటలు మాటాడుచున్నా రేమీ? అయిన నాంధ్రభాష యంతరించినదనుటకు రామమూర్తిపంతులుగారికున్న ప్రబలాధారములేవియో? ఎన్నియో యాధారములేల? అది గ్రింథస్థమై యుండుటయేకాని మాటలలో నుపయోగింపఁబడుటలేదు. ఇదియొక్కటే యాధారము. జనుల సంభాషణమున కక్కఱకురాని భాష చచ్చినదని చెప్పుటలోఁ దప్పేమున్నదని వారివాదము. ఈవాదమే పుక్కిలి వింతగానుండఁగా మఱియొక్కవింతమాట వారాడుచున్నారు. ఆంధ్రభాష "bogus language" అని వారు సెలవిచ్చినారు. ఇది యథార్థమైన భాషకాదట! చేతభాషయఁట! గ్రామ్యభాషయే దేశభాషయఁట. సత్యభాషయఁట. స్వభావసిద్ధమగు భాషయఁట. స్వభావమున కస్వభావమున కెంతదూరమున్నదో సత్యమున కసత్యమున కెంతవ్యత్యాస మున్నదో వారియూహాపరికారముగ గ్రామ్యమునకు గ్రాంథికభాషకు నంతభేదమున్నది. అందుచే గ్రాంథికభాష వేరు. గ్రామ్యభాష వేరని వారియభిప్రాయమయినట్లు స్పష్టము. ఈవాదమెంత యథార్థమో మీతము. గ్రాంథికభాషకంటె గ్రామ్యభాష భిన్నమైన భాషకాదనియు గ్రాంథికభాషలోని మాటలనే

నూటికి దాదాపుగా నెనుబదివఱకు మనము మాటలాడుటలో నుపయోగపఱచుకొనుచున్నామనియు మాయభిప్రాయము. సంఘములలోఁ గ్రియాంతరగూఢాదులలో గ్రామ్యభాషాశబ్దములకు గ్రాంథికభాషాశబ్దములకు భేదమున్నమాట సత్యమే. అందు వలన శబ్దభేదములేదు. భాషాభేదములేదు. క్రియాంతాది రూపములలో సిట్టిభేదము వ్యాకరణజ్ఞాన శూన్యతవలన సత్సహవాసాభావమువలన సంభాషణలోని తీవ్రతవలన మఱి యనేక కారణములవలనఁ గలిగియుండును.

"The Gramya Controversy" అను గ్రంథమున 34 పేజీలో యూనివర్సిటీవా రిదివఱకే That slang and other similar irregular forms of expression which are either the result of violations of accepted rules of grammar or are porduced by means of contractions or other modifications due to hurry indifference and ignorance be declared to be unacceptable in dignified prose composition" అని దార్శివిదుల కోరిక లచొప్పున నంగీకరించి యున్నారు. అనియున్నది. ఈశబ్దరూపభేదములకుఁ గారణమిది. మఱియొకటికాదు. ఈభేదములుతప్ప గ్రామ్యగ్రాంథిక భాషాశబ్దములలోమాత్రము భేదమేమియు లేదు. ఆశబ్దములేయివి. ఇవియే యాశబ్దములు గ్రాంథికభాషలోని మాటలే మనము వాడుకొనుచున్నారము. నన్నయాదులకాలములో గ్రాంథికభాష మిగుల పురాతనస్థితిలోనున్నది. ఆకాలపుకవులు రచియించిన గ్రంథములలోఁ గొన్నిపద్యములిం దుదాహరిం

చుచున్నాము. ఈపద్యములలోని మాటలకు మనము నిత్యము మాటలాడుకొను మాటలకెక్కడ భేదమున్నదో పరిశీలించుడు. అవి యివియే యగునో కాదో యాలోచింపుడు.

భాగవతము అను శాసనికము.

చ. అనవుడు వానుకి ప్రభృతులక్కట ధర్మ్రవుగాదు నీవు సూ।
చిన తెరువట్టి గెల్పుశుభసిద్ధియొనర్చునె? యట్లుగాక య।
వ్వనితయుఁ దల్లిగాదె? గరువంపుఁదలంపునఁ జూడనీకుని।
ట్లనఁదగునమ్మ యెట్లయిన నయ్యెను బాపము సేయవచ్చునే?

ఆ. వె. ఒకటి గొలనిలోనను నొక్కటిగొండ।
మీఁద సంచరించు మీరు రెంటి।
నడఁగ నొక్కమాట యడరిపట్టుట కృత్య
మనియెదరు వశంబె? యట్లు చేయ॥

క. ఈతఁడు దక్కఁగ నొరులకు
నీతెఱఁగుబలంబు వెరవు నేలకలుగు నం
చాతరుశాఖవిడిచి చని
రాతని దీవించి యోగ్యమయ్యెడు నెడకున్.

ఆ. వె. విపులశాఖనిచట విడిచిన నిచ్చటి
జంతుకులము లెల్ల జచ్చునింక
నేమి సేయువాఁడ నేనను నెవ్వగ
పుట్టె సవ్వి హాంగ పుంగవులకు.

ఆ. వె. ఆత్మ్రబొంగి మొక్కియతఁడాలమందల।
పరపుటైన యెడల కరిగి యరిగి।

కొండయంత వెన్నగూర్చి వేగమక్కొని।
పోయి యమ్మహాగ్నిఁ బొదువవచ్చి॥
భీష్మపర్వమున.

గీ. కౌరవులలోన నిప్పు డెవ్వారితోడ
ననికిఁగడగుదునో చూచికొనఁగవలయు
నరదమల్లన యుభయసైన్యముల నడిమి
నేలకటువోవఁగానిచ్చి నిలుపుమచట.

ఆ. వె. ఎల్లభువనములను నేలుటకైనను
నిట్టికూరకర్మ మెట్లుసేయ
వచ్చుఁగడఁగి యెదిరి వాఁకేమిసేసిన
మారుసేయ నాకు మనసురాదు.
ఉద్యోగపర్వము.

గీ. పాండవులు తండ్రిసచ్చిన పగిజులువారి
నరసిప్రోచిరి శైశవ మాదిగాఁగ
నడుమనిప్కారణమ దిగ విడువనగునె?
పారమొందంగ రక్షింపు గారవమున.

క. తనుదానపోలుగాకే
మనవచ్చు సజాతశత్రు సతిశాంతతయున్
వినయము గౌరవమును నే
జనపతులకుఁ గల్గుజెపుమ సౌజన్యనిధీ!

ఉ. వారలు శాంతశూరులు భవచ్చరణంబులు గొల్వఁబూనియు
న్నారటుగాక నీకది మనంబున కప్రియమేని నింతకున్

బోరికి వచ్చుచుండుదురు భూవర! రెండు దెఱంగులందు నీ
కారయ పథ్యమేదియగు సవ్విధమేర్పడ నిశ్చయింపుమా॥

ఉ. ఏమును వారుఁ బంచికొని యేలుటగల్గదు పల్క-కుండు మిం
కేమియు వాడిసూదిమొన యించుకమోపిన యంతమాత్ర
యున్ భూమియొసర్చి పాండున్నప పుత్త్రులకిత్తునె యెవ్వరైన
స॥ గ్రామమున్న జయంబుఁగొని రాజ్యము చేయుట నిశ్చ
యించితిన్॥

క. చని కొలువున ధర్మసుతుం
గని దుర్యోధనుఁడు చెప్పగా ననునియమిం
చినమాటలు గొన్ని గలవు
విను మాంగక యనిన నతఁడు విని యిట్లనియెన్.

క. అనుజుల తనుజుల చావులు
గనుగొని మఱితాన భీము గదచే నిలగూ
లిన యప్పుడయిన దుర్యో
ధనుఁడు మదిఁదలంపుగాక తనదుష్కృతముల్.

విరాటపర్వము.

గీ. రాగరసమగ్నుఁడయ్యె సైరంధ్రిజూచి
యకట! వీనికినేమి యపాయమగునొ
వలదు తగదన్న నుడిగెడు వాఁడుకాఁడు
మాయదైవమ! యేనేమి చేయుదాన.

అరణ్యపర్వము.

గీ. ఏడుమాటలాడిన నంత నెట్టివారు
నార్యజనులకుఁ జుట్టంబు లగుమఁదనినఁ
జిరసమాలాప సంసిద్ధిఁ జేసినీకు
నేనుఁ జుట్టమనని వేఱి నేలచెప్ప?

క. నీకొడుకు సత్యవంతున
కీకన్నియదగు నరేంద్ర! యీకన్నియకున్
నీకొడుకు దగుననన్యగు
ణాకరులీ యిరువురను సమంచితమూర్తుల్.

సీ. ఈరాజసుతుఁకకు సిద్ధిసంబున మృత
ణంబని మునుచెప్పె నారదుండు
మునినాథు వచనం బమోఘంబుగావున
నేమరకేను నే డితనితోడ
నడవికి నేగితి నచటనీత్రిదు సుప్తుఁ
డైయున్న నెడవచ్చె నంతకుండు
వచ్చి యవ్విభుని జీవము గొనిపోవంగ
వెనుకను చని యేను వివిధభంగి

ఆ. వె. చాల ధర్మశాస్త్రసంస్తుతించుటయుఁక్ష
పార్థివత్తుఁడగుచు నజ్ఞముండు
నాకునెమ్మనోసఁగె నాలుగు వరములం
దొకటసతఁను జీవ యుక్తుఁడయ్యె.

క. తనమగని నత్తమామల
జననీజనకులను దన్ను సకలకులంబున్
ఘనముగ సముద్ధరించెను
జనవర! సావిత్రి దత్ను చరిత్రను కంటే

ఉ క్షత్రియ వంశ్యులై ధరణిఁ గావఁగఁబుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రులనఁ గాఁగలనాలుగుజాతులన్ స్వచా
రిత్రము దప్పకుండఁగఁ బరిక్షితు కాచినయట్లు రామమా
ధాత్ర్యరఘుక్షితీశుల్ముదంబునఁగాచిరె? యేయుగంబులన్.

గీ. వర్ణధర్మముల్ గాచుచు వసుధయెల్ల
ననఘు చరితుఁడై యేలిన యయ్యయాతి
భూసురోత్తమ! భార్గవ పుత్రియైన
దేవయానిని దానెట్లు దేవిఁజేసె?

ఆ. వె. తగిలిజరయురుజయు దైవవశంబున
నయ్యెనేని వాని ననుభవింతు
గాక యెఱిఁగియెఱిఁగి కడఁగియూరెంటిఁజే
కొంచురయ్య యెట్టి కుమతులైన.

క. మఱచిన దలపింపగ నగు
నెఱిఁగినవాడెల్లపట్ల నెఱిఁగింపనగున్
మఱియెఱిఁగి యెఱిఁగినొల్లని
కఱటిన్ దెలుపంగ గమల గర్భునివశమే?

ఆ. వె. ఏలయెఱుక లేని యితరుల యట్లు నీ
వెఱుఁగనెనుచుఁ బలికె దెఱఁగెయెఱఁగి
యేనకాని దీని నెఱుఁగ రిందొరులని
పల్వఁబలుకనగునె? ధార్మికులకు.

సభాపర్వము.

క. భూనాథ! యిది యపూర్వ మ
మానుషము విచిత్రరత్న మయమిట్టిసభన్
మానవలోకేశ్వరుఁడం
దేనెన్నఁడుఁజూడ వినియు నెఱుఁగఁధరిత్రిన్.

క. ఏమఱుకజనుల యోగ
క్షేమంబుల నడపుచున్న కృష్ణునియోగ
క్షేమంబులడిగి యపుడు మ
హాముదమున ధర్మసుతుడు హరికిట్లనియెన్

క. ఈహరికరుణయు నర్జు
సాహాయ్యముగలుగ నీ పరిసాదమున జగ
ద్దోహి జరాసంధు మహా
సాహసువశియింతునుగరిసంగరిమమునఁ.

ఉ. సంతతమైన సర్వసుఖ సంపదగల్గిసు దానికిఁ దగఁ
సంతతిలేమిఁజేసి యది సర్వసు హీనమకాఁదలంచి ని
శ్చింతుఁడనై ధృతిం దపసుసేయఁగవచ్చితిఁ బుత్రజన్మమా
సంతకునేను మీదయఁ గృతార్థతఁబొందుదు సన్మనీశ్వరా.

క. ఒక్కొక్క కన్నును జెవియును
జెక్కునుజనుబొడ్డుమూపుఁజెలువగుచేయున్
బిక్కయుఁబిఱ్ఱుదును గాలును
నక్కజముగ మనుజశకలమై యుదయించెన్.

ఆ. వె. ఎత్తికొని చనంగ నిమ్మగునట్లుగా
మెదలుచున్నవగ్గియ్య లదిమి రెంటిఁ
గూడఁబట్టెనవియుఁగూడి యెండొంటితోఁ
జిక్కనంటి రెండు నొక్కటయ్యె.

క. న్యాయంబువిడచి సొబలు
మాయాద్యూతమునఁ బాపమతివై భరతా
మ్నాయులగు పాండవేయుల
శ్రీయిమ్మెయిఁ గొనిననిన్ను సీయనరె? యెరుల్.

ఇంక భాస్కరరామాయణములోఁ గొన్ని పద్యములనెత్తి వ్రాయుదును.

ఉ. ఎక్కడిచేవఁ గల్గిన యనేకబలీముఖులోలిఁగొల్వఁగా
నిక్కడికుగ్రిసేనఁగొని యేపున భానుసుతుండువచ్చు నిం
కెక్కడిలంక మీకుఁగల దెక్కడ రావణుఁడెక్కడివాఁడు మీ
రెక్కడివాఁఁలందరకు నేర్పడఁ గాలముచేరెనావుడున్॥

చ. ఱువురురక్కసుల్ సవసమెప్పుడు నేదొరకొంటినంతలోఁ
బరిగొనివచ్చి వేదికలపై రుధిరంబులుసల్లి మాంసముల్
నెరపుచు యజ్ఞవిఘ్న మవలీలనొనర్తురు సారెసారెకున్
గెరలిశపింప వారిఁబరికించి తపోవ్యయమోర్వలేమిచే.

ఉ. ఈకొంఅగాని కార్యమిటు లెవ్వఁడొకొ యనుకూలశత్రుఁడై
నీకఁ బ్రియంబుగాఁబలికె నీవునునిత్తెఱఁ గాచరింపఁగా
రాకతలంచి చూడనిఁదె రాక్షసవంశ వినాశకాలమో
కాకిటు దానుడీకొనునె కాదనకీదృశ మెవ్వఁడేనియున్.

శా. వింటే లక్ష్మణ రామునార్తరవమై వీతెంచె నేనొంటి బో
మ్మంటిక్ తమ్ముఁడ! యేమిపుట్టెనొక డేఁహోలక్ష్మణాయంటఁగా
వింటిక్ దాలిమిఁబట్టజాలనటవీ వీథిక్ గురంగంబు వె
న్వెంటక్ బోకతలంపఁ గీడు సనవే వేగక్ నిన్నుక్ వేడెదన్.

శబ్దాలంకార భూయిష్టమసియు బహుసంస్కృతపద భార సంకీర్ణమనియు నెన్నఁబడు భాగ్జనతమునుండిగూఁడగొన్ని పద్యములు వ్రాసెదను. ఆయాగ్రంథములలో నిన్నవపద్యము చూచుకొనుమని వ్రాసిన మీరు శ్రద్ధవహించి చూచుకొన రేమోయను భీతిచేత నేను వీనినన్నిటి నిచ్చట నుదహరించితిని. ఇదివఱ కీపద్యములను మీరు వినినియెడల నిప్పుడైన వానిని జదిని పూర్వ మహాకవుల గ్రంథరచనావైఖరి యెట్టిదో తెలిసి కొని తద్గ్రంథములను మంచైన బఠింతురేమో యను నాస చేత నిట్లొనర్చితిని.

ఉ. అన్న! శమింపుమన్న! తగదల్లుఁడు గాఁడిది, మేనఁగోడలా
మన్ననసేయుమన్న! విను మానిని జంపుట రాచపాడిగా
దన్న! సుకీర్తివెమనఁగదన్న! మహాత్ములుబోవుత్రోవఁబో
వన్న! భవత్సహోదరిగ దన్న! నినుక్ శరణంబువేడెదక్.

క. కట్టా! యార్గురుకొడుకులఁ
బట్టి వధించితివి యాఁడుఁబడుచిది కోడల్
నెట్టనఁ జంపఁగవలెనే
కట్టిడివి గదన్న యన్న! కరుణింపఁగదే?.

క. పుత్త్రిఁడు నీబ్రిదుకునకును
శత్రిండని వింటిఁగాన సమయింపఁదగున్
బుత్త్రిలకు నోమనెత్తిని
బు త్త్రిదానంబు సేసి పుణ్యము గనవే?.

క. ఇట్లైనఁ దడయనేటికిఁ
బట్టణమున మందలందుఁ బల్లెలనెల్లన్
బుట్టెడి పెరిగెడు శిశువులఁ
బట్టివధించెదము మమ్మ్ర బంధుమధీశా!

అ. వె. వెదకిన్నవెదకి దైత్యవీరులు సాధుల
నడప వారి బలము లడఁగిపోయె
యశము సిరియు ధర్మమాయువుభద్రింబు
నార్యహింసచేయ నడఁగుగాదె?

అ. వె. ఏమినోముఫలమె యింతపొ్రిద్దొకవార్త
వింటి మబలలార! వీనులలర
మనయశోద చిన్నిమగవానిఁ గనెఁటి
చూచివత్త మమ్మ్ర సుదతులార!

మ. బలురోగంబుల నొందకన్నవె పశుల్ పాలిచ్చునే ధేనువుల్
కొలఁకుల్ వాగులువారి పూరితములే గోష్ఠప్రదేశంబుల్ల
బులులున్ దుష్ఫలుసంచరింపవుక దాపొల్వారునేఘోషముల్
కలవేపచ్చనిపూరిజొంపములు తత్కాంతారభాగంబులన్

క. నీకాంతయొద్ద నీవును
నీకాంతయు గారవింప నినుఁదండ్రిగనా
లోకించుచు నీమందను
నాకొడుకున్నాఁడు నంద నందాన్వితుఁడై.

క. ఊరకరారు మహాత్ములు
వా రధముల యిగ్డ్లకడకు వచ్చుటలెల్లన్
గారణము మంగళములకు
నీరాకశుభంబుమాకు నిజము మహాత్మా!

క. పడతీ! నీబిడ్డఁడు మా
కడవలలోనున్న మంచి కాగినపాలా
పడుచులకుఁ బోసి చిక్కిన
కడవలఁబోనడచె నాజ్ఞకలదో లేదో.

మత్తకోకిల

పుట్టిపుట్టఁడు నేఁడుదొంగిలఁబోయి మాయిలుసొచ్చితా
నట్టియందక బోలుపీటలు నొక్కపోవిడియెక్కిచే
పెట్టఁజాలక కుండకిందొక పెద్దతూఁటొనరించి మీ
పట్టి మీఁగడపాలుజేరలబట్టి తాఁగెఁ దలోదరీ!

క. కొడుకులు లేరని యొకసతి
కడువగవఁగదన్ను మగనిఁగాఁ గైకొనినన్
కొడుకులు గలిగెదరని పైఁ
బడినాడివినుము శిశువుపనులే తల్లీ!

క. చన్నువిడిచి చనఁడిట్టులు
నెన్నఁడుఁ బొరుగిండ్లతోరివ లెఱుఁగడునేఁడా
గన్నులు తెఱవని మాయీ
చిన్నికుమారకుని అవ్వ సేయందగునే?॥

క. వీరెవ్వరు! శ్రీకృష్ణులు
గారా యెన్నఁడునువెన్న గాసరఁట! కదా!
చోరత్వంబించుకయును
నేరరఁట ధర్త్రినిట్టి నియతులుకలరే!

ఆ. వె. పిడుగుపడఁగలేదు పెనుగాలి విసరదు
ఖండితంబులగుటఁ గాసరాదు
బాలుఁడితఁడు పట్టి పడఁద్రోయఁజాలఁడు
తరువులేల కూలె ధరణిమీఁద.

క. కలఁడందురు దీనులయెడఁ
గలఁడందురు పరమయోగి గణములపాలన్
గలఁడందురన్ని దిశలను
గలఁడు గలండనెడువాఁడు కలఁడోలేడో.

క. పలికెడిదిభాగవతమఁట!
పలికించెడివాఁడు రామభద్రుండఁట! నేఁ

బలికిసభవహారమగునఁట!

పలికెద వేరొండుగాథఁ బలుకఁగనేలా?

భాగవతమున నీపద్యములకంటె నెక్కు-వ కఠినములగు పద్యములుండవచ్చును. "శబ్దములు కఠినములా సులభములా" యనునది పరిస్తుతవిచారణీయాంశముకాదు. సులభమైనచోట కష్టమైనచోట "గ్రాంథికశబ్దములిప్పుడు మాటలలో నుపయోగించుచున్నామా లేదా?" యను సంశయమే విచారింపఁదగినది.

గ్రాంథికభాషలోని యీమాటలే మనము సంభాషణములో నుపయోగించుకొనుచున్నామా? వీనికంటె భిన్నములగు మాటలేమైన నుపయోగించుకొనుచున్నామా? ఎక్కడనో యేదో వాడుకలేని పదముండుట తట్టిస్థించునెడల దాని నిప్పుడు మనము ప్రయోగముల మానివేయవచ్చును. (ఇదివఱకే Leader యొక్క హద్దు సతిక్రమించితిమి. భాష చావలేదని ముందు నిశ్శంకముగ సిద్ధాంతీకరింపఁగలమని తలఁచుచున్నారము.)

గ్రాంథికభాషలోని పదములనే మనము ధ్వంసమాలయిన రూపములతో సంభాషణమున వాడుకొనుచున్నాము. కాని యీపదములు వానికంటె నెంతమాత్రమును భిన్నములు కావు. అవియే యివి కాని కొంచెమురూపములలో మారియున్నవి. ఈమార్పులు మనయజ్ఞతాదోషమునఁగలిగినవి. శబ్దసౌష్ఠవజ్ఞానశూన్యతవలనఁగాని శీఘ్రిముగఁ బలుకుకోరికవలనఁగాని, సంక్షేపముగఁ బలుకు నపేక్షవలనఁ గాని, మఱికొన్ని

యితరకారణముల పలసఁగాని, యీమార్పులు కలిగియుండ వచ్చును. కన్నులు నడిమికాలమునఁ బోయిన యాత్రఁడంధుఁడయి పిదప వేరునరుఁడగునా? అయితే శబ్దములు మననోళ్లఁబడి నలిగి సాగిపోయి వేరురూపములొందినను నవి వేరుశబ్దములనఁగూడదు. ఆశబ్దములనే నాగరకభాషలో వాడుకొనుచుండునప్పుడు గ్రాంథికభాష సంభాషణమున వాడుకలేదని చెప్పుట కవకాశమెట్లు కలిగెను? అట్లుచెప్పుట సాహసము.

సంస్కృతపదములను మనము చిరకాలమునుండి మన యాంధ్రమున వాడుక చేసికొనుచున్నను నవి మన భాషలో "Naturalise" కాలేదని మహారాజశ్రీ రావుసాహేబు గిll వారమూర్తిపంతులుగారు ప్రవాసియున్నారు. యిదివింతమాట. ఇంగ్లీషువలన వీరికి భాషాభిజ్ఞానము తక్కువకాఁబోలునని యూహింపవలసివచ్చినందులకు విచారించుచున్నాము. భాషాసంస్కారము భాషాభిజ్ఞులు పూనుకొనఁదగిన పనికాని భాషాపరిజ్ఞానరహితులు పూనుకొనఁదగినది కాదు. సంస్కృతశబ్దములు మన యాంధ్రభాషలో సనేకములుచేరి భాషలో నైక్యములయిపోయినవి. నిజమైన యాంధ్రభాషలో విశేషశబ్దజాల మేమున్నది? కృషికక్కఱకువచ్చు కొన్నిమాటలు, కూటిగుడ్డలకక్కఱకువచ్చు కొన్నిమాటలు కుటుంబములోని నిత్యకర్మలకక్కఱకువచ్చు కొన్నిమాటలు, తప్ప మఱియేమంత విశేషశబ్దజాల మున్నది? రాజకీయవ్యవహారముల సంబంధములయి

నట్టివి కాని వర్తకవ్యాపార సంబంధము లయినట్టివికాని, దైవసార్థనాదిక సంబంధములయి నట్టివికాని, మాటలున్నవా? లేవు. ప్రాణము, మనసు, కుటుంబము, దానము, నీతి, స్వర్గము, నరకము, పాపము, పుణ్యము, మూర్తి అను నీమాటలకుంగాని యిట్టిమాట లనేకములకుం గాని ఆంధ్రభాషలో నేమున్నవి? ఏమియు లేవు. ఈమాటలనే మన భాషలోనికిం దెచ్చిపెట్టుకొన్నాము. ఈమాటలకుం దెనుంగునం బర్యాయపదము లిప్పటివఱకు లేకయే పోవుటచే నాంధ్రభాష యున్నన్నా ళ్ళీమాటలనే వాడుకొనక తప్పదు. ఈమాటలాంధ్రభాషతో నవిచ్ఛిన్న సంబంధమునొందినవయి యుంటచే సంస్కృతపదములు మన భాషలో Naturalise కాలేదను మాట యనాలోచనీయమగునది కాదా? ఇట్టిమాట లనేక సహస్రములు మనభాషలోఁ జేరినవి. వానిని స్వేచ్ఛగా స్వభాషావాక్యములకంటె నెక్కువసౌలభ్యముతో వాడుకొనుచున్నాము. గ్రాంథికభాషలోని యిన్నిమాటలను నిట్లువాడుకొనుచుండియు గ్రామ్యవాదులు గ్రాంథికభాషవాడుకలో లేదనుచున్నారు. ఈవాదస్వారస్యమేమో బోధపడదు. మాటలలో నుపయోగపడుచున్న భాష చచ్చినదని వాదించుట "మాటలాడుచున్నవాఁడు చచ్చినాఁ" డని చెప్పుటకంటె నెట్లు భిన్నము?

ఇదిగాక Max Muiler'గారు India, What it teaches' అను వారిగ్రంథమున మూడవయుపన్యాసమున సం

సంస్కృతభాషా మృతిగూర్చి కొంత చెప్పియున్నారు. సంస్కృతభాష మృతభాష యని సామాన్యజనాభిప్రాయమైనను వారు వేరుగ నభిప్రాయపడుచున్నారు. సంస్కృతభాషలోఁ దనకాలమున (1892) అనేకగ్రంథములు పుట్టుచుండుటచేతను బత్రికలనేకములు ప్రచురింపఁబడుటచేతను దనకుఁ బండితులు వ్రాయులేఖలు సంస్కృతమున నుండుటచేతను శాస్త్రవాదములు సంస్కృతముననే జరుపఁబడుటచేతను సంస్కృత భాగవతాదిపురాణములు జనోపయోగము నిమిత్తము దేవాలయములఁ జదువఁబడుటచేతను భాషాభిజ్ఞానము దేశమంతట వ్యాపించియుండుటచేతను సంస్కృత మొక్కటే యార్యావర్తదేశమునం దంతటను సంభాషణార్హమైన భాషయని చెప్పనొప్పునని వారు వ్రాయించి యున్నారు. సంస్కృతభాష Anglo-Saxon వంటి-మృతభాష కాదని వారు స్పష్టముగఁ బలికినారు. సంస్కృతభాషయే మృతభాషకానప్పుఁడిక నాంధ్రభాష చచ్చినదని యెట్లు చెప్పవచ్చును? ఆంధ్రభాషనే నిత్యము మనము మాటలాడుచు నాంధ్రభాషయందే యనేకగ్రంథములన్నియు వ్రాయుచు నాంధ్రభాషయందే యనేకపత్రికలు ప్రచురించుచు నాంధ్రభాషయందే యనేకోపన్యాసములఁ బ్రచురింపుచున్న మన మాంధ్రభాష చచ్చినదని చెప్పుట కేవల మసందర్భము. అట్లు చెప్పఁదగదు.

కావున నాంధ్రభాష మృతభాషకాదు. గ్రాంథిక భాష చచ్చినదని గ్రామ్యవాదుల యభిప్రాయము. దానిలోని

పరోక్ష్యయ:రూపములు చచ్చినవనియేమో వారిట్లు స్పష్టముగ నెక్కడను జెప్పియుండలేదు. ఐన నదియే వారియభిప్రాయమై యుండునని మనమెంచి యీవాదమెంత సందర్భముగనున్న దో విమర్శింతము. గ్రాంథిక భాషలోని ప్రత్యయగూపములువై యాకరణుడు యథేష్టముగ గల్పించినవనియును నవి Phonetec శాస్త్రానుసారముగ గలిగియుండలేదనియు, వానికి బ్రతినిధులుగ వానిస్థానములవచ్చిన గ్రామ్యభాషా పరోక్ష్య గూపములు స్వాభావిక శాసనానుసారముగ సిద్ధించియుండు టచే నివి సహజములనియు, నవియే శాస్త్రీయములగుటచే గ్రాంథార్షములనియును బూర్వపరోక్ష్యగూపములు వాడు కలోనుండని హేతువుచే నవి చచ్చెనని చెప్పవచ్చుననియు గ్రామ్యవాదుల వాదమని యనుకొందము. అన్ని పరోక్ష్య గూపములు స్వాభావిక శాసనానుసారముగనే వచ్చినవనియు వైయాకరణుడా గూపములలో నర్షములగు నవియే పరిగ్రహించి మిగిలినవి యనియమములనుకారణమునఁ బరిత్యజించె ననియు మాయభిప్రాయము వచ్చుచు-ఉన్న-వాఁడు=వచ్చు చునున్న వాఁడు ఇది మొదటిగూపము ఇదియే వచ్చుచున్న వాఁడు అయ్యెను. తరువాత వచ్చుచున్నాఁడు అయ్యెను. ఈగూపములు స్వాభావిక శాసనానుసారముగ సిద్ధించెను. ఇవి యేకాక స్వాభావికశాసనానుసారముగ "వస్తున్నాఁడు వస్తుం డాడు వస్తుడు వొస్తున్నాడు వొస్తుండాడు వొస్తుడు" అనుగూ పములు కూడ సిద్ధించినవి. ఈగూపములు కేవల నియమశూన్య

ములగుట చే వైయాకరణులు గ్రంథకర్తలు పరిత్యజించిరి. ఇవి నియమాభావమునఁ దప్పులుగ నెంచఁబడినవి. ఈతప్పులనే గ్రామ్యవాదులొప్పులని వాదించుచున్నారు. అంతటితో నూర కుండక వీని పూర్వరూపముల స్థానములందివి గ్రంథముల నుప యోగపఱుపఁబడవలయునని చెప్పుచున్నారు.

స్వాభావిక శాసనములవలనఁ గలిగిన రూపములలోఁ గొన్నియొప్పేమిటి కొన్నితప్పేమిటి యనియు నొప్పులుగనే యుండవలయుననియుఁ బూర్వప్రత్యయములు హేతుకలో లేని హేతువున వానికి బదులుగ వీనినిగ్రంథములఁ జేర్చుఁడని మేము చెప్పుదుమనియు గ్రామ్యవాదులందురు. స్వాభావికశాసనములు తప్పులకు నొప్పులకుఁ గూడఁ గారణములగును. మనుజుఁడింద్రి యలోలుఁడై పతితుఁడగుటయు స్వాభావికశాసనములఁబట్టియే! ఇంద్రియ సుఖవైముఖ్యమున వైరాగ్యముగల్గి జ్ఞానియగు టయు స్వాభావికశాసనములఁబట్టియే! మనుజునకు రోగము గలుగుటయు రోగము నివృత్తియగుటయు స్వాభావికశాసన ములపరికారమే! విద్యావంతుఁడగుటయు శుంఠ యగుటయు స్వాభావిక శాసనములపరికారమే! బాలుర స్వాభావిక శాసన ములపరికారమే దుస్సహవాసమొనర్చి పుస్తకములు పార వైచి వీధులఁదిరిగిఁ జనులతోఁ బోట్లాడి, కల్లుదాగివి, వేశ్యల యిండ్లకుఁబోవుచుండఁగా స్వాభావికశాసనములపని నడ్డుపెట్టఁ గూడదని తల్లిదండ్రులు బాలుర నుపేక్షించుచున్నారా? అది గాక స్వాభావికశాసనములు కొంతమట్టునకే సదుపాయ

మొనర్చి యట్టిపైన కీడు కూడఁజేయును. రొట్టెను గాల్చు
నది స్వాభావికశాసనమే! మాడ్చునది స్వాభావికశాసనమే!
వితరణసుఖమిచ్చునది సివిల్ జయిలు బాధనిచ్చునది స్వాభా
వికశాసనమే! బుద్ధికి చాకచక్యమిచ్చునది యున్మాదమిచ్చునది
కూడ స్వాభావికశాసనమే! కావున స్వాభావిక శాసనమువలన
మంచియుఁ జెడ్డయుఁ గూడ జరుగుననుట స్పష్టము. మంచిని
గ్రహించి చెడ్డను బరిత్యజించవలయుననుట యంతకంటె
స్పష్టము. అటులే స్వాభావిక శాసనములఁబట్టి మంచిరూప
ములు చెడ్డరూపములుగూడఁ గల్గును. మంచివానిని బరిగ్ర
హించుట గ్రింథికర్తలపని. అట్లు వారిదివఱకే చేసినారు.
కావున నూతన ప్రత్యయరూపములు తప్పులగుటచేఁ బరిగ్ర
హింపఁదగదు.

అందుచేఁ దప్పులుకాని పూర్వప్రత్యయములనే పరిగ్ర
హింపవలయును. కాని యవి నాగరకభాషలో నేఁ వ్యవహ
రింపఁబడుట లేదు? తొందరచే—బుద్ధిలేమిచే, సంక్షేపమం
దాసక్తిచేఁ గొందఱకు విద్యలేక, సుష్టుగఁబల్క నోపిక లేక,
యీ మొదలగు కారణములచే వానిని వాడుకచేసికొనుట లేదు.
అంతమాత్రముచే నవి చచ్చెనని చెప్పుటకు వీలులేదు. ఆపూ
ర్వప్రత్యయరూపములు ప్రయోగించినయెడల నెవ్వనికైనఁ దెలియ
కుండునెడల—నొక్కనికైనఁ దెలియకుండునెడల—నప్పుడా
పూర్వప్రత్యయములు చచ్చెనని చెప్పవచ్చును. అట్టిస్థితి యెన్నటికి
రాదు. అదిగాక వానిని జనులుత్తములతో సంభాషించున

ప్పుడు సాధ్యమైనంతమట్టునకు వాడుకొనుచునే యున్నారు. కేవలము గ్రాంథిక భాషలోనే మాటలాడు పండితులుకూడఁ గొందఱున్నారు. అది యాంధ్రులమగు మనకేమియుఁ గష్టము కాదు. కొలఁదిదినముల పరిశ్రమముతోడను నియమముతోడను సట్టిసంభాషణాసౌష్ఠవము పశ్చిమనుష్యునికిఁ గుదురును. విజాతీయులే యాంధ్రమును నేర్చుకొని యట్లు మాటలాడు చుండ నాపశ్చాత్యులము చచ్చినవని చెప్పవీలులేదు. కావున శబ్దములుగాని శబ్దపశ్చాత్యయములుగాని చావనిహేతువుచే భాష చావలేదు. గ్రాంథికభాష చచ్చినదను వాదమే గ్రామ్యవాదుల వాదమునకు ముఖ్యమైనది. ఈవాదము నిలువఁబడినగాని వీరివాదము నిలువఁబడదు. దీనియవస్థ యిట్టులున్నది.

మేము రావుసాహేబు గి॥ రామమూర్తిపంతులుగారి పుస్తకమును చూచుటతోడనే యొకటి రెండు పత్రికలలో దానిని విమర్శించవచ్చునని విమర్శన మారంభించితిమి. ఇదివఱకు నాల్గుపత్రికలలో విమర్శించితిమి. ఇంకను విమర్శింపవలసిన స్థూలాంశములే పూర్తికాలేదు. ఈయంశములు విమర్శించుటయే యింక రెండుమాసములు పట్టునని తోఁచుచున్నది. చూచినకొలఁది విమర్శించినకొలఁది యీవాదములోని యసందర్భములు తలసూపి విజృంభించుటచే నీచిక్కు సిద్ధించినది. స్థూలాంశ విమర్శనమగుపిమ్మట పుస్తకములోని సూక్ష్మాంశములను క్రమక్రమముగ వారమునకొక్కపత్రికలో విమర్శిం

పఁబూనినయెడల నారుమాసములయినఁ బట్టునని భయపడు చున్నాము. ఒక్క గ్రంథవిమర్శనము పత్రికలో నంతకాలము జరుపుట మాకిష్టములేదు. అదిగాక మాపాఠకులకిది విసుగుగఁ దోఁపవచ్చును. దీనికి Leader స్థానమిచ్చి యింతవఱకు గారవించుచున్నాము. ఇఁకమీఁదు పత్రిపత్రికలోను దప్పకుండ దీనిని విమర్శించి Leader ను వదలుకొనఁజాలము. వీలగునెడల మఱియొకతావున విమర్శింతుము. లేదా సాధ్యమైనంత త్వరలో నొక గ్రంథమును వ్రాసి పరిచురింతుము.—ఇందుకు గ్రామ్యవాదులు మమ్మ మన్నింతురుగాక;—

ఆంధ్రభాషామహాజనసభలు

పరిషత్తు

ఈనెల 19, 20 తేదులను రాజమహేంద్రివరములో గొప్పపరిషత్తు జరుగునని తెలియుచున్నది. ఇట్టిపరిషత్తు క్రిందటిసంవత్సరమున వైశాఖమాసములో నిడుదవోలు గ్రామమున జరిగినది. అప్పటికిఁ గాలువలు కట్టివేఁయుఁబడుటచే వచ్చిన జనసమూహమునకు స్నానపానాదులకు మిగుల నిబ్బంది గలిగెను. మ॥ రా॥ శ్రీ॥ కొవ్వూరి చంద్రారెడ్డిగారు విశేషధన వ్యయమొనర్చి అధిక దేహశ్రమమొనర్చి జనసమూహమున కనుకూలమగు నాతిథ్య మొసఁగిరి. వారనుదినము గొంచెము హెచ్చుతగ్గందఱి బసలకు స్వయముగ విచ్చేసి వారిక్షేమము మిగులశ్రద్ధతో నరసిరి. అయిననేమి? మండునేసవి. ఆచెవి గాడుపు లీచెవికి విసరినవి. ఉడుకుపిడుగులు వర్షించినట్లయ్యెను. విఁదుమిక్కిలి కాలువ కవితా చమత్కృతి గ్రహింపలేని ప్రభువు హృదయమువలె నీరసమై మాలిన్యసంగతమైయుండెను. వేడి దుమ్ములుపానులు రేఁగెను. పలచపలచగ తాటాకులు వేయఁబడిన బసలలోనుండు జనులు మాటమాట యెలుకలుమాడి నట్లు మాడఁజొచ్చిరి. అట్టి యసందర్భసమయమున బరిషత్తు జరుపఁబడుటకేదో తగినకారణ ముండియుండును.

ఈసంవత్సర మట్లుకాక చైత్రమాస ప్రారంభమునసే వేసవి యింక ముదరకమునుపే కాలువలు కట్టునొందకమునుపే యీసభ రాజమహేంద్రవరమున జరుపఁబడునని విని సంతసించితిమి. అదిగాక రాజమహేంద్రవరము గోదావరితీరమున నుండుచే 3 గంటలు కాగనే పయ్యేరగాలి వీచ మొదలిడునుగాన నిదాఘ బాధను జనులంతగా బడరని యనుకొనవచ్చును. ఎటులయినను బరదేశీయులకు భోజన మజ్జనములకుఁ గొంతక్లేశమయుండక తప్పదు. ఇల్లు బయలుదేరుటతోడనే యీచిక్కు బాటసారికంటె ముందు బయలుదేరును. దేశోపకారపరాయణులగు వారు స్వసౌఖ్యమునకంతగాఁ జూచుకొనక యిట్టిమహాసభలకు దయచేసి దేశక్షేమమునకుఁ గావలసిన ముఖ్యాంశములన్నియు జర్చింతురు. ఈసంవత్సరపు సభకూడ జయప్రదమగుట్లు సర్వేశ్వరుఁడనుగ్రహించుగాత.

ఇట్టిసభలమూలముగ వేరువేరు జిల్లాలలోని మహాజనులందఱొకచో సమావేశమగుట జరుగుచున్నది. సంఘమందే గొప్పశక్తియున్నదని చెప్పినప్పుడు విద్వన్మహాజనసంఘమందు వేఱ చెప్పనేల? వీరంద ఱిట్లుకలియుటవలన సనోన్యమైత్రియు సనోన్యాభిమానమును గలుగును. వీరందఱు కొంచెము హెచ్చు తగ్గుగ నొకచో నారగించి శయనించుటచే సనోన్యసోదర భావ మంకురించుచున్నది. వీరందఱు తమకుఁ దెలిసిన వివిధాంశములఁగూర్చి ముచ్చటించుకొనుటచేతను వివాదాంశములఁ గూర్చి వాదించుకొనుటచేతను వీరిలో నొకనివలన నొకనికి

నూతన సదభిప్రాయ స్వీకరణము పూర్వదురభిప్రాయ నిరాకరణము సత్యగ్రహణము మిథ్యావిసర్జనము సత్కార్యోత్సాహ సమృద్ధి యసత్కార్యవైముఖ్యము మొదలగునవి సిద్ధించుచున్నవి. ఇంతయేకాక నేనే తెలివిగలవాడనను దురహంకారము నాయభిప్రాయమే సత్యమను పట్టుదలయు నశించును. విద్వాంసుల యభిప్రాయములందు గౌరవబుద్ధి యుదయించును. అజ్ఞాతవిషయములెన్నియో జ్ఞానభండారమునఁ జేరును.

ఇట్టిప్రయోజనము లిట్టి సభలవలన సామాన్యముగ సిద్ధింపవలసినవే. వానినిగూర్చి యాలోచింప నావశ్యకము లేదు. కొంతకాలముష్ణుండి సంవత్సరసంవత్సర బాహుళ్యముగ జరుగుచున్న యీసభలవలన సిద్ధించిన విశేషప్రయోజనము లేమైనఁగలవా యని మనలో మనము నిలువఁ దీసికొని పరిశ్నించుకొనఁగ నట్టిపరిశ్నమున కుత్తరము అందదగినంత సంతుష్టికరముగ లేదేమోయని సందేహాము వొడమముచున్నది. సభలు దేశదేశములఁ బాకుచున్నవి. జనసంఖ్యాకములుగ వచ్చుచున్నారు. ధనవ్యయ మభివృద్ధి నొందుచున్నది. ఉపన్యాసార్హావిషయములు పెరుగుచున్నవి. ఉపన్యాసకర్తలు సంఖ్యలో ధోరణిలోఁ బ్రబలుచున్నారు. కాని వేనినిగూర్చి యిందఱు మహాజనులిన్ని మారులిన్ని సంవత్సరము లింతదీక్షతోఁ బలుకుచుండిరో యవి మాత్రము సామాన్యముగానీ సభలు పుట్టక ముందెటులుండినవో యిప్పుడుకూడఁ గొంచెము హెచ్చుతగ్గుగ నటులేయున్నవి. వానికెదుగు బొదుగు గనఁబడదు. ఏవియుఁ బూర్ణముగఁ దేలవు. స్వల్పముగఁ దేలినవా

చరణమున కక్కఱకుఱాపు. కిందటి సంవత్సరమున గాణ్మ్య భాషలో గ్రంథములు వాణియుట యను సంశమునుగూర్చి రెండుదినములు విశేషోపన్యాసములు చదువఁబడెను. ఎవరి యుపన్యాసములలో వారు వారి చాకచక్యమును గనఁబఱచు కొనిరి. గ్రామ్యగ్రంథము లవశ్యము వ్రాయఁదగునను వారు సహితము వారి యుపన్యాస లేఖనములో సర్ధానుస్వార శకట రేఫ నియమమునుఁ బూర్ణముగఁ బాటించిరి. సంధినియమము సంపూర్ణముగ నవలంబించిరి. ఆంధ్ర సంస్కృత వ్యాకరణ నియమములలోఁ జీమకాలంతయయిన వ్యత్యాసమును గను పడుపడైరి. వీరి యుపన్యాసాభిప్రాయము ననుసరించి గాణ్మ్య గ్రంథమే మంచిదనుకొనమా? వీరి యాచరణమునుబట్టి కాదనుకొనమా? అగ్రాసనాధిపతియయిన నీసందేహము విడఁగొట్ట వైరి. ఈసారాంశమేమో చెవిని వైచుకొనఁదలఁచి యనంతపురము జిల్లానుండి నిడదవోలు వచ్చిన యాతఁడు బండియెక్కిన గుంటకల్లులో నెంత జ్ఞానశూన్యుఁడుగ నుండెనో వేసవికాలపు రెండను మాడి గుంటకన్నులతోఁ దిరుగ నూరికిఁ బోవునప్పుడు గూడ నంతే జ్ఞానశూన్యుఁడుగ నుండెను. ఇదిగాక సంఘసంస్కరణమునుగూర్చి యీపరిషత్తుల నెన్ని యుపన్యాసము లీయఁబడినవి! చర్వితచర్వణము, పిష్టపేషణము. బోధనములో సింహఘోషణము. ఆచరణములో చెవులపిల్లిదాటు. పరిషన్మధ్యమునన్న ఝూంకారము పడమటింటిలో సున్న. బోధించు సట్లాచరించు మహానుభావులొక రిద్దఱుండవచ్చును. కాని మొత్తముమీఁద సంఘసంస్కరణము కూడ వెనుక నెటులుండె

నో యింత భగీరథ ప్రయత్నము తరువాత కూడఁ గొంచెము హెచ్చుతగ్గుగ నటులేయున్నట్లు కనఁబడుచున్నది. ఈసభ లింతవఱకు విశేషఫలము లేమియు నిచ్చినట్లు కనఁబడదు. కొందఱకుఁ గోర్టుసెలవులలో వేడుక తిరుగాటలుగను, కొంద ఱకు ముచ్చట తీర్థములుగను, కొందఱకు సాంవత్సరికసంతర్పణ ములుగను గనుపడుచున్నవి కాఁబోలునని యితరు లనుకొందు రేమోయని భయపడుట కాస్పదమగుచున్నది. ఏలయన నే విద్వాంసుఁడైన నుపన్యాసమిచ్చిన కాసంతసేపును సత్యబుద్ధితో వీరావేశముతో దైవలగ్నచిత్తతతో ధారాళముగ నుండును. ఉపన్యాసపీఠమును దిగి కోటు దులుపుకొని కూలివానినెత్తి మీఁద మూటపెట్టి రైలుటికెట్టు స్వగ్రామమునకు గొను కొఁకునరికి బూర్వావస్థయంతయుఁ బూర్ణానుస్వారము. తిరిగి చైత్రిమాసము వచ్చువఱకు బరిషచ్చింతయులేదు. పరిషత్స్వ ప్నములేదు. ఇట్టివారు నూటికి దాదాపుగఁ దొంబదియైదుగు రిదివఱకున్నారు. వీరివలన దేశక్షేమమునకుఁ బ్రతిబంధమేకాని ప్రయోజనములేదు. అహోరాత్రిములు దైవధ్యానమును జేయు పరమయోగివలె సర్వకాలసర్వావస్థలయందు దేశసేవ చేయువాఁడు దేశభక్తుఁడు. తనశక్తియుక్తులు వెల్లడికావలయు ననికోరక జనుల మెప్పునకై యణుమాత్రమైన ననేక్షింపక స్వలాభము నేమాత్రమునయిసను వాంఛింపక దేశాటనమున గష్టనిష్ఠురతలకు జంకక దైవభక్తిపూర్ణుఁడై దేశసేవ చేయు వాఁడు దేశభక్తుఁడు.

ఆంధ్రసాహిత్యపరిషత్తు.

సర్వవిధముల సదుద్దేశములతో స్థాపింపఁబడిన సంఘము లలోఁ బరిషత్తుగూడ నొకటి. కొందఱు మహారాజులు భాషాభిమాన సంపన్నులయి పరిషత్పరిపోషణార్థముగ విశేషధన మొసఁగిరి. ఇంక నొసఁగఁదలఁచియున్నారు. జనులవలనఁగూడఁ దగుపాటిధనము పోగుచేయఁబడినది. ఇదియంతయు భాషాభివృద్ధికై వినియోగపడవలసియున్నది. భాషాభివృద్ధి తత్పరులగు గొప్పయుద్యోగులు పండితులు, న్యాయవాదులు మొదలగు వారిసంఘమున సభ్యులుగ నున్నారు. వీరందఱు శ్రమపడి పరిషద్దేశమును బూర్ణముగ నెరవేఱుపవలయును. మనసంఘములఁ దఱుచుగ సహాసము ఐకమత్యము గానరావు. అచ్చట నిచ్చట స్వల్పముగ నుండవచ్చును. కాని పారిభాషికముగమాత్ర మట్టి సుగుణములను మనమింక బాగుగా నలవాటుపరచుకొన వలసినస్థితిలో నున్నారము. ఇన్ని యనోన్యవిరోధమతము లున్నప్పు డైకమత్య మెటులుండఁగలదు? ఆంగ్లేయభాషాపరీక్షలలో నవధియగు పరీక్షలోఁ గృతార్థత నొందవచ్చును. ధారాళమగు లేఖనశక్తిని వాగ్ధాటి నలవరచుకొనవచ్చును. ఉత్తమోద్యోగములను సంపాదించవచ్చును. ధనరాసులను గడింపవచ్చును. ఘనులలో ఘనుఁడను కీర్తిని సేకరింపవచ్చును

కాని—మతములో సహనమును సంపాదించుట బహుకష్టము ఆతఁడునియోగి-నేనువైదికుఁడనుఅతఁడుమాధ్వుఁడుననుభేదము మనము సర్వసంగ పరిత్యాగులమైన సన్యాసులమైనను వద లదు. మతవిషయికవైషమ్యము మనయెమ్మెకలలోని పూలు గులోని పూలుగైయున్నది. సర్వభూత సమదృష్టినిచ్చు జ్ఞాన మునగాని యిట్టివిషమత్వము నశింపదు. మతములెన్నభేద ములుగ నున్నను విశేషోపద్రవము లేదు కాని యీశతుర్త్వమే సర్వవిధాభివృద్ధులకుఁ బ్రతిబంధకముగ నున్నది. ఇట్టి వైరము పూలచ్ఛేదము చేసినగాని మనసమాజములు వృద్ధిఁ గాంచనేరవు—ఇదిమనమందఱమెఱిఁగిన యంశమే! ఈయం శము ననేకపర్యాయము లనేకులు మతబోధ్ధ లుపన్యాసపీఠముల నుండి యుత్తుంగస్వరములఁ బలికియే యున్నారు. కాని యాచ రణకాలమందు మూర్తిము జ్ఞానము జ్ఞానమే. కర్మము కర్మమే. విద్యాగంధము మనతలకే యెక్కినది! కాని హృదయమునఁ బ్రాకలేదు. ఇట్టి యసందర్భస్థితి కడుశోచనీయముగ నున్నది.

ఇదికాక, కాంతలలోఁ దానేసుందరినను నొకచెట్టి ప్రతి కాంత కెటులుండునో పురుషులలోఁగూడఁ దానేబుద్ధిమంతుఁడ నను గర్వము ప్రతిపురుషునకుండును. బుద్ధిలేనివానికే యిట్టి గర్వముండఁగఁ గొలఁదియో గొప్పయో యున్నవారిమాట చెప్పెడిదేమి? తాను మాటలాడునది సత్యము. అతనివాద మసమంజసము—ఇది సామాన్యముగఁ బ్రజాభిప్రాయము. ఏదైన వివాదాంశము వచ్చినయెడల—దానినిగూర్చి యంద

తియభిప్రాయమును బూర్ణముగఁ దెలిసికొనవలయును. ఎవని యభిప్రాయమునైనఁ దృణీకరింపరాదు. అందఱకుఁ దమయభిప్రాయములను వెల్లడించుటకు నధికారముండితీరవలయును. అట్లుకాక కొండఱే యట్టియధికారమును దీసికొనిన యెడల సంఘమున నసంతుష్టి ప్రబలును. అదిగాక సంఘజ్ఞానాభివృద్ధికి పరిబంధము. తక్కువవాని యభిప్రాయమైన నొకప్పుడు గొప్పవారి యభిప్రాయముకంటె సమీచీనతరముగ నుండవచ్చును. కావున గొప్పతక్కువభేదములు లేకుండ నందఱియభిప్రాయములను దెలిసికొనుట మంచిది.

ఇదికాక తనయభిప్రాయముకంటె భిన్నమైన యభిప్రాయమిచ్చినవానిపైజనునకు వెంటనే యొకవిధమయిన యనిష్టత యుదయించును. ఇది జనసామాన్యమునకు సహజము. అట్టి వాఁడెవఁడైన నెప్పుడైన నేవిషయమునైనఁ దనయభిప్రాయమును వెల్లడించుట సిద్ధించినప్పుడు తదభిప్రాయమెటులున్నను బూర్వవైషమ్యమున నీతఁడు నాతనిఁబట్టుడలతో నెదురొక్కను. క్రమముగ వైరమభివృద్ధి జెందును. కక్షలు పరిబలుటచే సమాజైక్యము నశించును.

మఱియు సంఘమున గొప్పవారుందురు. కొలఁదివారుందురు. తక్కువవారిలో నీగొప్పవారిని ధనమునకై యాశ్రయించువారో యుద్యోగములకై యాశ్రయించువారో కొందఱుండవచ్చును. ఇట్టివారు గొప్పవారికంటెఁ గొన్నియంశములందు తెలిసినవారయ్యును తమపోషకుల యభిప్రాయమునకు

భిన్నములైన యభిప్రాయములను సత్యములయ్యును వెలిబు చ్చుటకు భయపడి తఱచు వారియభిప్రాయములలోనే యేకీభ వింతుము. ఇందువలన నాముష్మికనష్టమునూహాట యటుంచినను ఐహికమున సంఘజ్ఞానమునకు మిగుల నష్టము సంభవింపఁ గలదు. గొప్పవారొక సామాన్యపు తెలివిగలమాట చెప్పి నను వారియనుగ్రహమును సంపాదించుకోనఁగోరి తక్కువ వారు కొందఱు దానిని బృహస్పతివాక్యమనియు వేదవాక్యమ నియుఁ గొనియూహింతురు. ఇట్టిస్తోత్రిపాఠములు సంఘమందు సంహరింపవలయును. గొప్పవారి యనుగ్రహముపైఁ బ్రీతుక వలసిన యీఁబీఁగలు, హృదయస్వాతంత్ర్యమొందవలయును. గొప్పవారి కసూయ యహంభావము వదలనప్పుడు వీరు చానిని బొందినలాభ మేమున్నది?

మఱియు సభకధ్యక్షుఁడగు నాతఁడు తనయధికారమును గఱకుగఁ గనఁబఱుపఁగూడదు. న్యాయమాలోచింపఁగ నందఱ యభిప్రాయముల నేకముఖముగఁ జేయుటకంటె దన కేమియధి కారమున్నది! సభావ్యవహారిక విషయముల నేదైన స్వల్పా ధికారమున్నను దానిని మృదులముగ, సభాజనరంజకముగ గనఁబరుపవలయును గాని కఠినముగ జనహృదయచింతాకర ముగ నుపయోగింపఁదగదు. అట్టిసభాధిపతి సర్వసాధారణ ముగ గొప్పయుద్యోగి కాకయుండుట మంచిది. కారణాంతర ములచే నట్టియుద్యోగియుండినను నాతని యధికారమును సభా

శాలకు వెలుపలిద్వారమున నుంచి తాను సామాన్యసభికుఁడుగ లోనికి రావలయును.

పరిషత్తుస్థాపింపఁబడి రెండుసంవత్సరములై సది. మిగుల బాల్యావస్థలోనున్నది. బాలారిష్టాదిదోషములు పెక్కులావరించుసమయము. పరిపోషణమునకై భాషాభిమానుల యధీనము చేయఁబడియున్నది. ఈభాషాభిమానులందఱు పరిషదుద్దేశముల బాగుగ నుత్తేజిఁగి దేశాభివృద్ధిముందు భాషాగౌరవాభివృద్ధిముందు భాషాగ్రంథాభివృద్ధిముందు--తమచిన్నచిన్న జాత్యైరములను తమ యహంభావములను దమయసూయలను, దమయాధిక్యములను తమయధికారములను మరచి సర్వజన సమదృష్టిసి సంపాదించుకొని నిష్కల్మషముగ, నిరంతరముగఁ బాటుబడి చిరకాలము బ్రబుకఁదగిన ఈసంఘమును సంరక్షింపవలసియున్నది.

వీరిట్టి మహాకార్యమును దైవముఖమును జూచి చేయవలసియున్నది. కాని వా రేమనుకొందురో వీ రేమనుకొందురో యని చూడవలసినపనిలేదు. గ్రామ్యభాషాపరిపోషకుల యుద్యమముల వలన దేశభాషలు సర్వకళాశాలలలో నవశ్యపఠనార్హాములుగఁ జేయఁబడినవను సెనేటువారి తీర్మానము వలనను భాషకు దురవస్థ సిద్ధించినదని భయపడవలసియున్నది. కాని దైవకటాక్షముచే సర్కారువారు న్యాయమాలోచించి ప్రజాఘోషములను బరిపూర్ణముగ విని, భాషల నుద్ధరింతురను

విశ్వాసముఁ గలవారమైయున్నాము. గ్రామ్యవాదుల వలన
విశేషోపద్రవమేమియు నుండఁగూడదు. ఈసడుమఁ బరిషత్తులో
నట్టివారు ముగ్గురు నల్వురకంటె నెక్కువగ లేరనివినుచున్నాము.
వారుకూడ నింక దూరమాలోచించి గ్రాంథికభాషయందే
గౌరవముగలవారయి గ్రామ్యభాషాగ్రంథ రచనోద్దేశమును
వదలుకొందురని నమ్ముచున్నాము. ఏది యెట్టులున్నను మన
భాషను మనము సర్వవిధముల నభివృద్ధినొందునట్లు చేసికొను
భారము మనది.

ఆంధ్రసాహిత్యపరిషత్సభ

ఆంధ్రభాషకు ముఖ్యస్థానమైన రాజమహేంద్రివరనగరమున నీనెల 19, 20 తేదీలను ఆంధ్రసాహిత్యపరిషత్సభయొక్క రెండవసాంవత్సరమహోత్సవ మన్నివిధముల జయప్రదముగ జరిగినదని విన్నవించుటకు మిక్కిలి సంతసించుచున్నాము. కార్యసూచిక ననుసరించి నియమితకాలమునకు శ్రీవీరేశలింగం హైస్కూలుభవనమునం దీసభ సమావేశమైనది. సేకృకులు, పండితులు, కవులు, సుమారయిదారువందలకు పైగా విచ్చేసియుండిరి.

రెండుసంవత్సరములకిత మీసభ మదరాసుపట్టనమున స్థాపింపబడినట్లుండరు నెఱిగియున్న విషయమే! స్థాపకులు తమ సాంవత్సరిక సభల నేటేట నాంధ్రదేశమునందలి ముఖ్యపట్టణములయందు జరుప నిశ్చయించుటచేతనే పరిషద్ధ్యేయములు నాంధ్రలోకమునకు వెల్లడిచేయనెంచిరనియు ఆయాలోచనము మిక్కిలి శ్లాఘనీయమనియు తెలియుచున్నది. మాతృభాషనుద్ధరించుటకై కంకణముఁ గట్టుకొని ఈసభ నింతజయప్రదముగ జరిపిన యాహ్వానసభ్యులను పరిషత్సభ్యులను పరిభులను పండితులను మేము కడుంగడు సభినందించుచున్నాము.

సభయందలి ముఖ్యవిషయములన్నియు జాగరూకతతోడను, దూరదృష్టితోడను పరిశీలనముతోడను గమనించి

కార్యనిర్వాహకులు మిక్కిలి పాటుబడిరి. ఆంధ్రదేశమునందలి మహాపురుషు లనేకు లలంకరించిన యీసభలోఁ జర్చింపవలసిన విషయములుమాత్ర మనేకములు విడిచివేయఁబడుటమాత్రము మిక్కిలి శోచనీయము.

వ్యాసములు కొన్ని చదువఁబడినవి. అందు జయంతిరామయ్యగారి మాతృభాషాసేవావిషయిక వ్యాసమును కొమర్రాజు లక్ష్మణరావుగారి ''పరిక్షితిశాస్త్రములు మాతృభాషలో నుపదేశించుట యెట్లు?'' అనువ్యాసమును, తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారి ఆంధ్రనాటకముల వ్యాసమును పాశ్చిముఖ్యమును వహించిప్రజల హృదయముల నాకర్షింపఁగలిగినవి. ఇచ్చట నొక్కవిషయము మాత్రము చెప్పవలసియున్నది. ఇట్టి మహోత్కృష్టమైన సభయందుఁ జదువవలసిన వ్యాసములు మిక్కిలి యోగ్యమైనవి క్లుప్తమైనవియు సుబోధకమైనవియునై యుండవలసియున్నదిగదా? అందు పండిత పామరజనహృదయరంజకముగమృదుమధురశైలినిపై వ్యాసములను వ్రాసినవారిని మేము మిక్కిలి కొనియాడవలసియున్నది. అట్టిముఖ్యవ్యాసములు కాలము జాలనందున సంపూర్ణముగ శ్రోతలకు వినుపింపఁజాలసందులకు కార్యనిర్వాహకులు కొంతవఱకును వ్యాసరచసకారులు కొంతవఱకును లోపములను గలిగించిరని సాహసించి వచియించుచున్నాము. అట్టి స్వల్పకాలమునిచ్చి పెద్దవ్యాసమును ముగింపఁగోరుట కార్యనిర్వాహకుల లోపము స్వల్పకాలములో తాము కొన్నివిషయములను

మాత్రమే చెప్పవలసియుండుట యెట్లంగియుఁ బెద్దవ్యాసములను వ్రాసికొనివచ్చుట వ్యాసకులలోపము. ఎట్లయినఁ బరిశీలనము నుచేసి కొన్నిమాసములు కష్టపడి వ్రాసికొనివచ్చిన వ్యాసములను కాలములేదను స్వల్పకారణమువలనఁ జదువనీయకుండుట సమంజసముగ లేదు. ఇట్టిసభలయందు వ్యాసములను జదువక పరిసంగములనైనఁ జేయింపవలయును. లేదేని యిట్టి సభలనుజరుపుటకు కాలమునుహెచ్చుగనైనఁ దీసికొనవలయును కడచిన సంవత్సరమాంధ్రభాషాసభవారు నిడదవోలునందు గూడ వ్యాసములను జదివింపలేకపోయిరి. అది మండలసభతో "అచ్చిగాడిపెళ్లిలో బుచ్చిగాడి వడుగు" వలె జరుగుట యను కొంటిమిగాని కేవలమీసభయే వేరుగ జరిగినప్పుడు గూడ వ్యాసములను జదువనీయలేకపోవుట నిర్వాహకుల లోపమని చెప్పవలసియుండును. ఇంకను గొన్ని వ్యాసములు చదువలేదు కాని యవిగూడ జదువవలసిన నేమయియుండవలసినదో తెలియకున్నది. భాషామహాసభలు రెండు చేసినపిమ్మట కలిగిన వ్యాసపఠనవిషయకమగు ననుభవమును నిర్వాహకులు ముందుగమనించి లోపములేకుండ నొనరింతురని నమ్మచున్నాము.

భాషావిషయిక మహాసభలోఁ దీర్మానించనలసివ

(1) సిఘంటువు (2) తాళపత్రిగ్రంథములు (3) పఠనీయగ్రంథములు (4) సాహిత్యము (5) శాసనసంపాదనము (6) చరిత్రములు (7) శాస్త్రములు (8) విమర్శనములు (9) పత్రికలు (10) విజ్ఞానసర్వస్వము మొదలగు విషయము

లను గురించియు చదివిన వ్యాసములలోని (11) శృంగారము (12) పురాతనపుకవుల చరిత్రము (13) నాటకములు (14) గ్రామ్యభాష (15) కావ్యములు మొదలగు విషయము లను గురించియు చర్చించి తీర్మానములను జేయవలసియున్నది. ఇతరభాషలయందలి పరిషత్తులవారును నిట్టి విషయములను గురించి తప్పక తీర్మానములను జేసికొనుచున్నారు. కేవలము ప్రభుత్వమువారికి పంపువిషయములను గురించియే రాజకీయ సభలయందువలె నొకటిరెండు తీర్మానములను మాత్రముజేసి నాలుగు వ్యాసములను మాత్రము జదువుటకాదు. పరిషత్తు స్థాపించిన పిమ్మట యిట్టి సభలయందు చేయవలసిన పనులనేకములుగలవు.

వంగభాషయందును తమిళసంఘమునందును నింక నితర భాషలయందును వారు చేయు తీర్మానములనుఁ జూచినఁగాని మనము పరిషత్తుల నెట్లునడపవలయునో తెలియదు. అంతియ గాని యెచ్చటనో చెన్నపట్టణమునఁ బేరునకు పరిషత్తును స్థాపించి, యేటేట నొక పట్టణవాసుల యాతిథ్యమున సభలను జరుపుచుండినంతమాత్రమున పరిషద్దేశ్యములు నెఱవేఱఁ జాలవు. మాసోదరులు పరిషత్కార్యములను జాగుచేయుచుండి రనియు నిఘంటు నిర్మాణము ప్రథమము. ముఖ్యము. శీఘ్రముగ కావలసినదనియు మనవిఁజేసికొనుచున్నాము.

ఏకార్యమైనను నుపదేశమొసరించి నప్పటికంటె యా చరణ యందెక్కుడుగ నుపయోగము గలుగఁజేయును. పండిత

వ్యాసములు కవుులపద్యములు పత్రికలలో దిన దినము చూడ వచ్చును. శాస్త్రజ్ఞానముకంటె యనుభవజ్ఞానము మిక్కిలి యోగ్యమైనది. కావున క్రియారూపమున మీాయుపదేశము లను ప్రజలకుఁ జూపి నిజమైన మాతృభాషాసేవ చేయవలయు నేగాని యిట్లు చేయవలయునను కేవల వాగ్రూపక యుపన్యా సములును లిఖితరూపక వ్యాసములును ప్రయోజనపడవు.

గ్రామ్యభాష వలదని పరిషత్తువారిచే జేయఁబడిన తీర్మానములు ప్రభుత్వమువారు గౌరవింపఁదగియున్నవి. గ్రామ్య భాషలో రచియింపఁబడిన గ్రంథములను పఠనీయగ్రంథము లుగ నేర్పఱుచువారు యీమహాసభయందు గ్రామ్యభాష కావలయుననువారు నయిదాఱువందలలో నిద్దఱుమాత్ర మేయని వినినప్పుడు తాము ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగ నెట్లు గ్రంథములను నిర్ణయించుచున్నారో తెలియఁగలదు. ఏభాష యందును లేని గ్రామ్యభాషను గ్రాంథికముగఁ జేయుప్రయ త్నము మనకు వచ్చుట మిక్కిలి విచారకరము. అట్టిగ్రంథము లను పఠనీయగ్రంథములుగ నిర్ణయించుటకంటె గొప్పపొర బాటు మరియొకటి లేదని ఖండితముగఁ జెప్పనగును.

ముందు సంవత్సరము సభ నింతకంటె నెక్కుడు పట్టు దలతో పనిజేసి తమకార్యములను కార్యనివేదన పత్రికలో నుండునట్లు చేయుటకు సభ్యులు ప్రయత్నింతురని నమ్మ్ర చున్నాము.

చూడఁదగినది

——:o:——

ఈనడుమ రాజమహేంద్రివరమున బహుశ్లాఘ్యముగ జరిగిన పరిషత్తునందు ,,ఆంధ్రిదేశమున నాంధ్రిభాషయందు దినపత్రిక యొక్కటియైన లేదనియు నట్టిలోపము సాధ్యమై సంతత్వరలోఁ దీర్పగలందులకు ముఖ్యముగఁ బ్రయత్నింప వలయు''ననియు నొకయేర్పాటుకూడ చేసినట్లు వినుచున్నాము ఇట్టియేర్పాటు మిగుల స్తోత్రార్హము. ఇట్టిప్రయత్నము మిగుల దేశాభివృద్ధికరమని యందఱి యభిప్రాయమనుట కెంత మాత్రిము సందియము లేదు. ఇప్పటికి వారపత్రిక లేకాని దిన పత్రిక లెచ్చటను లేవు. ఆంధ్రిదేశమునకు దినపత్రికను జూచు నంతటి మహోద్భటము త్వరగ లభింపవలయునని మేము దైవ మును బ్రార్థించుచున్నాము. ఆంధ్రిదేశమం దనేకలక్షల జనసంఘమున్నది. ఇంతసంఘమునఁదును భాషాపరిచయము గలవారు నూటి కిరువదిమందియైన నున్నారో లేరో—వీరందఱి కైనఁ బత్రిక్రిఁజూచు నలవాటు లేకున్నది. వీరిలోఁ గొందఱాంగ్లేయభాషా దినపత్రికలను జూచువారగుటచే నాంధ్రి భాషాపత్రికను జూడరు. ఆంధ్రిభాషయం దనాదరణము వీరికి వదలినగాని పత్రికాపఠనము వీరిలో వృద్ధికానేరదు. అనేకాంగ్లేయభాషాపత్రికలను దప్పనిసరిగ వీరు చూచుచు న్నారు. పత్రికారానిదినమున నల్లమందువేసికొనుట మరచిన

వారివలెను, కాఫీ వేళకు లేనివారివలెను, వీరుపడుబాధ యిం
తింతని చెప్పవీలులేదు. గ్రంథపఠనముకంటె బత్రికాపఠన
మందే వీరి కాదరణము హెచ్చు. వీరు తెరపి తక్కువయగు
న్యాయవాదులో, డిప్యూటీకలక్టర్లు మొదలగు సర్కారుకొ
లువులో, యాంగ్లేయ భిషక్కంత్రిపారగులో, యుపాధ్యాయులో,
వర్తకులో యయ్యును దుట్టతుదకు నిదురబోవుట కొకగంట
పూర్వమందైన నుత్సాహముతో నాంగ్లేయపత్రికను జూచు
చున్నారు. ఇట్టివీరు—ఆంధ్రభాషాపత్రిక వచ్చుటతోడనే,
పెదవి విరిచి యసహ్యత నొందదగిన వస్తువుగ జూచు
చున్నారు. వీరిబల్లలపైన పోస్టుజవా నెటులు పత్రికలు
పెట్టెనో యటులే యవి పడియుండునన్ను. వీరికరస్పర్శనగౌరవ
మునైన నవి పొందనేరకున్నవి. ధూళిపడిన మొగముతో
నక్కడ నొక్కవారమో పదుమో పడియుండగ దుదకు
నేచాకలివాని చీపురుకట్టచేతనో బడి హైన్యముగ బెంట
వీధిలో యంత్రకంటె కొంచెము గౌరవపదమైన హైదరుపేళ్ల
బుట్టలోనికో యీడ్వబడుచున్నవి. వీరిలో గొందరు తెలుగు
పత్రికలను దెప్పింపనే దెప్పింపరు. తెనుగుపత్రిక లున్నవను
సంగతి యెఱుగుదురేమో? ఎంత పెద్ద వారపత్రికయైన
సంవత్సరమునకు నాలుగు రూపాయలకంటె నెక్కువ చందా
గలది లేదుగదా? అంతస్వల్పవ్యయము సేయుటకు వీరు
లోభించుచున్నారా? లేదు. సంవత్సరమునకు ముప్పదియు,
నలువదియు నాంగ్లేయపత్రికలకై వ్యయమొసర్చువారికిది

యేమిలెక్క-? పత్రికలు చదువుకొనినయెడల వారికివి సుబోధ్యము కావని మానినారా? ఇప్పటిపత్రికలన్నియు నత్యంత సులభశైలినిసర్వజనవిజ్ఞేయముగ వ్రాయఁబడుచున్నవి. కావున వీరికిఁ దెలియవని మానలేదు. తెరపిలేక మానినారా? క్లబ్బులో గంటన్నర చీట్లాటకుఁ దెరపియుండఁగా, పెన్నిను కోర్టులో రెండుగంటలు లోకాభిరామాయణమునకుఁ దెఱపియుండఁగా దేశభాషాపత్రికను జూచుట కరగంటసేపు తెరపిలేకయుండదా! కావునఁ దెఱపిలేకయు మానలేదు. "తెలుఁగు పత్రికలలో నేమున్నవండి? వట్టితుక్కు" అని వీరభిప్రాయపడుచున్నట్లొక గాఢముగు పరితీతిమాత్రమున్నది. ఇంగ్లీషుపత్రికలు వీరు చూచినవారగుటచే వీరికిఁ దెలుగుపత్రికలలో నూతనవిచిత్రవార్తలు లేకపోవచ్చునుగాని వీరి మనస్సుల నాహ్లాదింపఁజేయు మంచియుపన్యాసములు లేవా? నీతిబోధకములగు కథావళులులేవా? నవ్వుపుట్టించు చిన్నచిన్న పరిహాసనములు లేవా? గ్రంథవిమర్శనములు లేవా? దేశాభివృద్ధికి భాషాభివృద్ధికి సాధనములగు సంశయములఁగూర్చిన యాలోచనములు లేవా? ఇంతమట్టునకివి వీరికిఁజాలవా? "ఏమున్న" దనునాక్షేపణ మేమంత సమంజసముగనున్నది? అదిగాక, వీరు పత్రికపై నుడ్డుగసంటించిన పీచుకాగితము పుట్టునజింపకుండనే బాగుగాలేదని యసిక్షేపణమా? అదిగాక, వీరంతయభిమానించుకొని కునుకుచున్నకన్నులను బొడుచుకొని వైస బొడుముఁబీల్చివైనఁ జదువుకొనుటకు—యథార్థముగఁ

బలుకఁగ--నాంగ్లేయపత్రికలలోఁగొన్నిటిలోమాత్ర మింతకం
టెనున్న విశేషమేమి? వీరికభిమానముగల యాంగ్లేయభాషలో
నవివాగ్రియఁబడుటచేత నవిచదువు చున్నారు. అభిమానము లేని
యాంధ్రభాషలోనివి వాగ్రియఁబడుటచే నివి వర్జించు చున్నా
రు. ఇంతకంటె మరియొకలా గనుకొనుట కవకాశమేమైన ను
న్నదా? ఉన్నట్లుతోచదు.

ఆంగ్లేయభాష యెంతమాత్రమును రాక కేవల మాం
ధ్రభాషమాత్రమే తెలిసినవారిలోఁ బత్రికను దెప్పించుకొను
టకు శక్తిగలవారందఱు తప్పక తెప్పించుకొని చదువుచునే
యున్నారు. వీరిలోప మెంతమాత్రము లేదు. ఎటువచ్చినను
నాంధ్రభాష కదనముగా నాంగ్లేయభాష నభ్యసించిన వారి
వలననే—ఆంధ్రభాషకు నాంధ్రభాషాపత్రికల కెంతమాత్రము
సాహాయ్యము జరుగుటలేదు. ఇది కడుశోచనీయమగు దుర
వస్థాగ్రిగణ్యము. స్వభాషాగ్రింథాభివృద్ధికి—స్వభాషాపత్రి
కాభివృద్ధికి—స్వభాషాగౌరవాభివృద్ధి కక్కఱలేకుండానే వీరియాం
గ్లేయభాషాపాండిత్య మెందులకు? వీరు కష్టపడి గ్రింథములు
వ్రాయనక్కఱలేదు. శ్రమపొనర్చి పత్రికల సంపాదింప
నక్కఱలేదు. వారమునకొక్కసారి బెదరుచు బెదరుచు వీరి
యింటిలోఁ బ్రివేశించిన పత్రికలను తల్లియగు తెలుఁగుబాస
యందుండవలసిన గౌరవముచేతనైనఁగాని—ప్రవేచ్ఛచే జనన
స్థానమైన త్రిలింగదేశమందలి విడువరాని విశ్వాసముచేతనైనఁ
గాని—యొకసారి విస్పి— రాత్రిభాగమున— భోజనాంతర

మన—భార్యను, బిల్లలను చుట్టు గూరుచుండఁబెట్టుకొని—
తాంబూలచర్వణ మొసర్చుచునై న—విలాసముగ—నడుమ
నడుమ మాటలాడుకొనినఁ దప్పలేదు. ఒక్క యరగంట
సేపు—దాని నామూలాగ్రముగ— స్వచ్ఛముగ— చదువు
నెడల—కొడుకులు—కడుపారఁగన్న కొడుకులు---అగౌరవించు
చున్నారని కుమిలి కుమిలి—గ్రుడ్లనీరుగుక్కుకొని—లోలోన
నేడ్చుచున్న మన యాంధ్రభాషామాత్ర యెడలెఱుఁగని
యుత్సాహముతో నుప్పొంగిపోవునే! విద్యాధికులని దేశాభి
మానులని పేరుపొందిన వీ రీమాత్రపు మాతృసేవయైనఁ జేయ
లేరా? ఇది వీరి ధనసంపాదనమున కడ్డురాదే? వీరి యితర
వ్యాసంగముల నభ్యంతర పెట్టదే? వీరిలోఁ గొందఱుజీవనాధార
వృత్తులచే స్వభాషాసంబంధము విశేషముగ లేనివారున్నారు.
భాషాసంబంధము పరిపూర్ణముగనున్నయుపాధ్యాయులుకూడఁ
దెలుఁగుపత్రికలను దిగమడిచి వైచుచున్నారు. ఇంతకంటె
భాషకు దురవస్థ యున్నదా? భాషాగ్రంథాభివృద్ధికి నూతన
నిఘంటు నిర్మాణాదులకు మహారాజులు లక్షలు వ్యయము
సేయుటకు సిద్ధమైయుండఁ బండితాగ్రగణ్యులు భాషాసేవకై
తమమేధలను మేఁకలనువలె బలిసిచ్చుటకు సాహసించియుండ,
వీరు కడుపుచల్ల కదలకుండ నింటిలోఁ గూరుచుండి పత్రికా
పఠనమైనఁ జేయలేరా? మహారాజుల సంఖ్యతక్కువ—మహా
గ్రంథకర్తలసంఖ్య తక్కువ—పాఠకులసంఖ్య యట్లుకాక
మిగుల హెచ్చుకదా? వీరికి భాషాభిమానము గలిగినఁగాని

పత్రికాపఠన మభివృద్ధికాదు. దురదృష్టవశమున వీరికి భాష యందనాదరణ మీనాటి దానాటిదికాదు. చిరంతనమైనదై యున్నది. అసహ్యమని యాలోచింపక వీరు పత్రికాపఠన మారంభింపవలయును. ఏమంత యసహ్యము? వేపగింజకంటె చేదుకాదు. మిరపకాయకంటె కారముకాదు. పత్రికాపఠన మెట్లో వీరలవాటు చేసికొనక తప్పదు. అలవాటగునటకే కష్టము. తరువాత నాంగ్లేయపత్రికాపఠనమువలె విడువమని నను విడునదికాదు. దైవికటాక్షముచే నిది దురభ్యాసముకాదు వారపత్రికలకే యిట్టి తహతహాయగుచుండ దినపత్రికలు గూడ వచ్చునేమోయని వీరు బెదరనక్కఱలేదు. భాషాభిమానమనునది యొక్కటి యున్నయెడల నేమియు దొందర లేదు. "తల్లిని గౌరవింపవలసిన" దను లోకసామాన్యనీతిని భాషయొక్క దినముల సామాన్యతనుబట్టి యింతదూరము చెప్పవలసి వచ్చినందులకం చింతించుచున్నారము.

పింత

క్రిందటిమార్చి 8 తేదిని సెనేటువారిచ్చిన తీరుమానము దేశభాషాభివృద్ధులకుఁ బ్రతిబంధముగ నుండుటచే నట్టి తీరుమానమును, సెనేటువారిచేఁ బునరాలోచనమునకుఁ దెప్పించి మార్పించి న్యాయమును దయచేయించవలసినదని సర్కారువారికిఁ దమలిఖిత ప్రార్థనములను బంపుకొనుటకై యనేక పట్టణములందనేక సభలు దేశభాషాభిమానము గలవారందఱు పురుషులు—స్త్రీలు—చేసియున్నట్లు మాచదువరులకెల్ల విశదమే! క్రిందటినెల 30 తేదిని మనయాంధ్రదేశములో నొకపట్టణమగు పర్లాకిమిడిలో నొకసభ జరిగినది. అదియు దేశభాషావిషయిక సభయే! కాని మనదురదృష్టవశమున భాషాభిమానులగు తత్సభాసదుల తీరుమానము మన మనస్సులను విశేషముగ రంజింపలేకున్నది. వారుకూడ సర్కారువారికి దేశభాషలను గూర్చి ప్రార్థనాపత్రిమును బంపుకొనినవారే! కాని సెనేటువారి తీరుమానమును స్థిరపరచవలసినదని వీరు పంపుకొనినారు. వీరిప్రార్థనకు మనప్రార్థనకు నున్న స్వల్పభేదమిదియే! వీరిసభలోఁ బ్రధానోపన్యాసకర్త మ. రా. శ్రీ. గిడుగు రామమూర్తిపంతులవారు. వీరు గ్రామ్యవాదశిక్షామణులలో నొక్కరు. సెనేటువారి తీరుమాన మొక్కగ్రామ్యవాదు

లకు మాత్రమే హృదయరంజకముగ నున్నది. తత్కారణ
ములు సులభగ్రాహ్యములు. గ్రాంథికభాషను దలయెత్తనీకుండఁ
జేయవలయునని కంకణముఁ గట్టుకొన్న గ్రామ్యవాదులకుఁ
"గళాశాలలలో గ్రాంథికభాషాగ్రంథపఠన మావశ్యకములే"
దను నీతీరుమానము స్వోద్దేశోద్దీపనసాధకమగుటచే సంతోష
కరముగ నుండుట యాశ్చర్యమేమున్నది? కాని వారెంత
సంతోషించినను బహిరంగముగ నిట్టిసభ సేయుటకంగీకరింపరో
సాహసింపరో యనుకొంటిమి. బాలురందఱు గ్రాంథికభాషా
పరిచయశూన్యులగుటచేత విశిష్టమైన గ్రామ్యభాషాభిమా
నము గలవారగుదురనియు గ్రామ్యభాషలోనే వారు గ్రంథము
లింక వ్రాయుదురనియు శుద్ధసరస్వతి నీడ్చివైచి గ్రామ్యసర
స్వతినిస్థిరముగ బ్రహ్మదేవునకుఁ బునఃపరిణయము సేయవచ్చు
ననియు వీరులలోలోననుప్పొంగుదురని మాత్రమే యనుకొంటిమి
కాని, "మాపిల్లలకుమాభాషలోజ్ఞానమక్కఱలేదుకావున నెనేటు
వారితీరుమానమునే స్థిరపరుపు" మనిసర్కారువారినిఁ బ్రార్థించు
టకైయిట్లుసభచేయుటకుఁ బూనుకొందురని మేమూహింపలేక
పోయితిమి. ఏల యూహింపలేకపోయితిమో చెప్పలేము. కాని
యెటులయినను నాంధ్రదేశమునఁ దాము బుట్టినవారుకదా?
ఉగ్గుపాలనుండి యాంధ్రభాషాభ్యాసమును దాము జేయుచు
న్నారుకదా? తామాంధ్రభాషలోని భారత, భాగవత, రామా
యణాదిగ్రంథములఁ జదివి కొలఁదియో గొప్పయో జ్ఞానమును
సంపాదించుకొనినవారుకదా? తామాంధ్రభాషా గ్రంథాభివృద్ధి

తత్పరులుగదా? అట్టివారు—మనవంటివారు - మనతెలుఁగు వారు—ఁఁమాబాలురింక నాంధ్రభాషాగ్రంథములను మఁట్ట నక్క-అలేదు'' అని ప్రత్యక్షముగఁ బలుకుటకు వీరు సాహసింపలేకని మేమనుకొంటిమి. అట్లు ప్రత్యక్షముగఁ బలుకుటయు నైనది. ప్రార్థనను బరిపాలకులకుఁ బంపుకొనుటయు నైనది.

ఈసభలో గిడుగు రామమూర్తిపంతులవారు భాషాగ్రంథపఠన మావశ్యకముగఁ జేసిన పూర్వవిద్యాభ్యసనపద్ధతి బాగుగనున్నది కాదనియు, భాషాగ్రంథపఠనము స్వేచ్ఛాసారమగునట్లు చేసిన నవీనపద్ధతియే బాగుగనున్నదనియు, వివిధశాస్త్రములలో బాలురు దమకిష్టమైన దానిని దీసికొనుటకిచ్చిన స్వేచ్ఛవలనఁ బ్రత్యేక ప్రత్యేక శాస్త్రపండితులగుదురనియుఁ గొంత యుపన్యసించిరి. వీరాంధ్రభాషలో మిగుల సమర్థులని వినుచున్నాము. విశేష గ్రంథదర్శులని వినుచున్నాము. వీరికిట్టి పాండిత్యము పూర్వవిద్యాభ్యసన పద్ధతినుండియే వచ్చినదికాదా! వీరిజ్ఞానము వీరిసంతతివారభివృద్ధిపఱచుటకుఁ బదులుగ నంతమొందించునెడల మిగులశోచనీయము కాదా?

మనభాషాజ్ఞానము మన కక్క-అలేదని పలుకుట—అదియేమోకాని —వినువారికి, భయంకరముగఁ గనఁబడుచున్నది. ఇట్టి నవీనవిద్యాభ్యసన పద్ధతినిగూర్చిన యేర్పాటులు జరిగినప్పుడు కీర్తిశేషులగు కృష్ణస్వామియయ్యరుగారు తన

భాసదులలో నొక్కరుగనుండిరి. వారు భాషాగ్రంథపఠనమును గూర్చి నూతనవిద్యాశాసనములలోఁదగినంతశ్రద్ధతీసికొనిసభ్యులాలోచింపసందులకు విచారపడితిననియొకమాసు బహిరంగముగ నెలవిచ్చిరి. ఇదిగాక 1906 సంవత్సరములో నీనవీనపద్ధతుల యంగీకారము నిమిత్తమై సర్కారువారి యొద్దకు నెనేటువారు పంపినప్పుడు వారీపద్ధత్రిలోని దేశభాషానిరాదరణమును గనిపెట్టి యిదిదేశాభివృద్ధి పరిపంథకరమని యభిప్రాయపడిరి. వారి యాశయము నిట్లు వెల్లడించిరి.

"If those who had secured a University Education were to do the best for the country with the education they had received, it was imperative that they should possess a sound knowledge of the vernaculars"

(యూనివర్సిటీపరీక్షలలోఁ గృతార్థులయినవారు తామునేర్చినవిద్య వలన దేశమున కత్యంతక్షేమము చేయఁదలఁచిన యెడల దేశభాషలలోఁ బరిబలమయిన జ్ఞానమును సంపాదించుట విధియైయున్నది.) ఇందువలన దయాస్వరూపులగు సర్కారువారికి నవీనపద్ధతులలో సంతుష్టికరమగు నీభాగమునుమార్చి భాషాగ్రంథపఠన మావశ్యకము చేయవలయుననియు అభిప్రాయ ముదయించినట్లు కనఁబడుటలేదా? కాని యట్లు మార్చుటకు వారికిఁ గలిగిన పరిబంధ మీదిగువ వారి మాటలతోఁడనే వివరింతము.

"The Courses recommended by the senate were so fitted and adapted to the specialised plan of study as not to admit of easy alteration without reconstituting the whole scheme of studies"

(బాలురకు ప్రత్యేక ప్రత్యేకశాస్త్రములందు పూర్ణ పాండిత్యమును గలుగఁజేయుటకు దగునట్లేర్పాటుచేసిన యీ పద్ధతులలో (భాషావిషయమున మాత్రము) సులభమైన మార్పు చేయుటకు ప్రస్తుత నవీనపద్ధతినంతయు మార్చినఁగాని వీలుకలుగదు.) బాలురకంత చిన్నవయస్సులో నేకైకశాస్త్ర పాండిత్యము నిచ్చుటకుఁ బ్రయత్నించుట కూడ సరాకారు వారి కనిష్టమైనట్లు వారివక్ష్యమాణ వాక్యసూచనమువల ననే కనఁబడుచున్నది.

"The courses of study proposed for undergraduates were of a too highly specialised character and that a more general plan of study would be more adopted to the youth of the students and the circumstances of education in this country, at any rate during the first two years of Undergraduate study, specialisation commencing after the passing of the Intermediate Examination"

భాషాగ్రంథపఠన మావశ్యముచేయుచు నీనవీనపద్ధతిని దిరుగమార్చి మాయంగీకారము నిమిత్తము పంపవలసినదని యాకాగితములును దిరుగ నెసేటువారికిఁ బంపినయెడల నిది వఱకే కొంతకాలమునుండి తమయొద్ద నవి తమయంగీకారము నకై నిరీక్షించియున్న హేతువుచే మిగుల నాలస్యమగునని కాఁబోలు సరాకారువారు వానినన్నిటి నామోదించుచు నింట ర్మీడియేటుపరీక్షకు మాత్రము దేశభాషలందు వ్యాసలేఖన మావశ్యకమని తీరుమానించిరి. దేశభాషావ్యాసలేఖనమనఁ బరీక్షయున్నంతమాత్రమున బాలురకు భాషాజ్ఞానము గలుగు

నని సర్కారువారభిప్రాయపడి యట్లుచేయలేదు. ఏమియు లేకుండుటకంటె నిదియైన గొంతమంచిదికాదా? యని-ద్వితీయ పక్షముగ—నట్లుచేసిరి. అట్లయిన వారు చేయుటఁబట్టియే మాబాలురకు నీపూఁటనాల్గు సంవత్సరములనుండియు నక్షర స్వరూపమైనఁ గుక్షిస్థమైయున్నది.

దేశభాషాభిమానులందఱు సహస్రసభాముఖములఁ, మా హాష కుపదర్శివము సిద్ధించుచున్నది. బాలురింక దేశభాషా దేవానాంప్రియులై పోవుదురు. న్యాయము దయచేయు" డని సర్కారువారిని విషయవిధేయతలతోఁ బ్రార్థించుచుండ వారి ప్రార్థనలకు వ్యతిరేకముగా "దేశక్షేమమును బరిపూర్ణముగ నాచరించుటకొఱకుఁ బాలురకు దేశభాషాపాండిత్యము పుష్క లముగ నుండకతప్ప"దని మాగమశాసనమువలె నానతిచ్చు సర్కారువారి యభిప్రాయమునకు భిన్నముగా మాపర్లాకిమిడి భాగ్యోత్కర్షములు భాషాపరిజ్ఞానమును మాబాలుర నంటనీయ వనిదని సర్కారువారిని బ్రార్థింపఁ బాగుగనున్నదా? మనదేశ క్షేమమండే వీరికపేక్ష లేకుండునా? మనబాలురు భాషాభి జ్ఞులై బాగుపడుటయే వీరియభిసంధి కాకుండునా? అట్లుకాదు. ఎటులయిన గ్రామ్యభాష నుద్ధరింపవలయునను తీవ్రతయే వీరి నింత సాహసముగలవారిగఁ జేసినది. క్రిందటినెల 20 తేదీని జరిగిన పరిషత్తునకు మ. రా. శ్రీ. గిడుగు రామమూర్తి పంతులుగారు విచ్చేసిరి. ఆయన గ్రామ్యభాషను గూర్చి యేదోకొంత యుపన్యసించిరి. అది మనవారి కెంతమాత్ర

మభిమచింపలేదు. దాదాపుగా రెండువేలజనులతో నిండిన పరిషత్తులో ''గ్రామ్యవాదు లెవ్వరో చేతులెత్తు''డని సభాపతి కోరగ గిడుగు రామమూర్తి పంతులుగారివి కాక, మటకి రెండు చేతులెత్తబడినవి. ఈ రెండుచేతు లొకటినిమాత్రము కావు-ఇద్దఱవే! పరిషజ్జనమంతయు నీహస్తత్రయదర్శనముతో 'నహా హా' యని అగ్రాంథిక భాషావాదమంతరించినదని యందరా మోదించిరి. అట్టి సన్నివేశము మనరామమూర్తి పంతులుగారికి విశేషసంతోషమొసగియుండలేదు—వారు పర్లాకిమిడి తిరుగ దయచేసిన యొక వారము లోపుగనే యీసభ—యీతీరు మానము—యీవార్తన యంతరించినవి. గ్రామ్యభాషావాద మందు జనులకు గౌరవము లేదనియు గ్రామ్యభాషావలంబకుల సంఖ్య తగ్గిపోయినదనియు వారుమాత్రము గ్రహింపకుందురా? ఎట్టులయినను గ్రామ్యవాదులు గ్రామ్యభాషనుద్ధరించు సత్కృమ గుదీక్ష గలిగినవారగుటచేత వారిదివఱకందులకై యెంత శ్రమ యొనర్చిరను దాని నుద్ధరించుట వారిశక్తిని మీరినపనియగు నట్లు వారికీనడుమను బొడకట్టుటచేతను వారిట్లు సర్కారు వారిని బార్థించుటకుఁ గారణమెనది. ''భాషలు చెడిపో నున్నవి. బాలురు భాషాశుంఠలగుచున్నారు. భాషాభివృద్ధిని దానిమూలమున దేశాభివృద్ధిని మాకొసఁగి మమ్మఁ గటాక్షింప వలయునని మనము సర్కారువారి బార్థింప—మనవారు—మనతోడివారు—మనదేశీయులు—మనసోదరులు—మన ప్రార్థనను ద్రోసివేయవలసినదని సర్కారువారిని బార్థించుట—వింతకాదా! వింత!! కడువింత!!

మటియొక మార్పు

మనరాజధానియందంతట దాదాపుగా నన్నిగొప్పస్థలములందును గళాశాలలలో నింటర్మీడియేటు బియ్యేపరీక్షలలో దేశభాషలు ముఖ్యముగఁ బఠనీయములు చేయుఁడని సర్కారువారికి బార్థనలంపుకొనుటకై సభలనేకములు జరిగినవనియు నట్టిప్రార్థనలు బంపుకొనఁబడినవనియు నందరెఱుఁగుదురు. కాని తత్సభలలో నొకమాఖ్యాంశమునుగూర్చిమాత్రము మాలోచనము జరిగియుండలేదు. ''స్కూల్ ఫైనల్'' పరీక్షకుఁగూడ దేశభాషాపఠన మావశ్యకములేదు. మూడవషారము పరీక్షలో గృతార్థుఁడగుబాలుఁడు స్కూల్ ఫైనలుకుజదువవలసినవాఁడై నయెడల దేశభాషనుజదువవలసిన నిర్బంధ మాతనికిలేదు. ఇంటర్మీడియేటుపరీక్షకు జదువు బాలునకు పదునారు పదునేడేండ్లయిననుండునుగాని మూడవషారమును వదలిన బాలునకు పదుమూడుసంవత్సరములు సామాన్యముగానుండును. పదునారేండ్లవానికే దేశభాషాపఠనము నిర్బంధముచేయుడని మనము కోరుచున్నప్పు డంతకంటె చిన్నవానికది నిర్బంధముగ నుండదుగదా? అట్లుకూడ చేయుడని మనము సర్కారువారిని బార్థింపఁదగదా? ''స్కూల్ ఫైనల్'' యూనివర్సిటీపరీక్ష

గాదు. కావున నిదివఱకు మనముచేసిన విన్నపములు యీనివ
ర్నిటీపరీక్షలతో సంబంధమున్న సెనేటువారి తీరుమానమును
రద్దుపరచుటకై చేసినవగుటచేతను, దత్ప్రార్థనములలో యీ
నివర్సిటీతో సంబంధములేని "స్కూల్ ఫైనల్" మాట
యెత్తుకొనుటకు వీలులేకపోవుటచేత మానియుందురా? యీని
వర్సిటీ పరీక్షయైననేమి? సర్కారుపరీక్షయైననేమి? మనము
విజ్ఞాపనముచేసికొనుట పైమెట్టగుసర్కారువారికేయగునప్పుడు
దీనిసహేతుకముగానుండు జనుల యభిప్రాయమును దెలుపుకొనియుం
డినయెడల బాగుగనుండునేమో!

భగవత్కటాక్షమున దేశభాషాదృష్టవశమున సెనేటు
వారి తీరుమానముపైన సర్కారువారీయందలచిన యభిప్రా
యము మనకనుకూలముగనే యుండునని యనుకొందుము. ఇం
టర్మీడియేటు బియ్యేపరీక్షల కప్పుడు దేశభాషాపఠన మావశ్య
కముగనుండును గావున నాపరీక్షలకుం బోదలంచిన బాలునకు
"స్కూల్ ఫైనల్" మార్గముగంబోవుట కవకాశముండదు.
మూడవఫారము దాటినతోడనే మూడుసంవత్సరములు దేశ
భాషను వదలినబాలుండు తిరుగ దానిని బైపరీక్షలలో గ్రహిం
చుటకిష్టపడునా? ఇష్టపడినను భాష స్వాధీనమగునా? అందు
వలనం బైపరీక్షలకుంబోవు బాలురెల్లరు మెట్రిక్యులేషను పరీ
క్షకే పోకతప్పదు. "స్కూల్ ఫైనల్" పరీక్షకుంబోవువారా
పరీక్షతో విద్యాసమాప్తి చేసికొనువారగుటచేత నాపరీక్షకుం
బ్రాముఖ్యము తగ్గును. ఒకపరీక్షయనునది రెండవపరీక్షకుం

గ్రింది మెట్టుగనుండుట తగునుగాని ముందటిపరీక్షకుఁ బోకుండ నభ్యంతర పెట్టునదిగ నుండఁదగదు. అదిగాక బాలురకంతచిన్న వయస్సులో దేశభాషావర్జనస్వాతంత్ర్యముకూడ మంచిది కాదు.

ఈనడుమ తిరుచునాపల్లిలో జరిగిన విద్యాపరిషత్తున కగ్రాసనాధిపత్తియగు Rev. F. A. Gardiner గారు "తమ యుపన్యాసములో" నింటర్మీడియేటు బి. యే. పరీక్షలకు దేశ భాషాపఠన మావశ్యకములేదని వారి యభిప్రాయమును వెల్లడించుచు "స్కూల్ ఫైనల్" పరీక్షాపద్ధతిలో మాత్రము దేశభాషను ముఖ్యముగఁ బఠనీయముగఁ జేసిన మంచిదని సెల విచ్చిరి. ఇంటర్మీడియేటు పరీక్షకు మూడవఖండములోని భాషాభాగమును మిక్కిలి తక్కువసంఖ్యగల బాలురు పరిగ్రహించుటకు "స్కూల్ ఫైనల్ పరీక్షాపద్ధతిలోని దేశభాషా వర్జనస్వేచ్ఛయే కారణమని కొందఱభిప్రాయపడుచున్నారు. కాని డైరెక్టరుగారి యభిప్రాయమెటులున్నదనఁగా:—ఇంటర్మీ డియేటు బి. ఏ. పరీక్షలలో దేశభాషాపఠన మావశ్యకము కాకపోవుటచేతనే "స్కూల్ ఫైనల్" పద్ధతిలో బాలురు దేశభాషలను మిగుల తక్కువగ తీసికొనుటకు గారణమైనదని నారభిప్రాయపడుచున్నారు. డైరెక్టరుగారి యాలోచన సమం జసముగనున్నది. "ఇంటర్మీడియేటు పరీక్షవద్దనుండి యేలాగున నైనను దేశభాషాపఠనము లేనేలేదు గదా! యీమూడుసం

వత్సరములు మాత్రిము దానిని బఠించినయెడల దానిలోఁ బాం
డిత్యము కుదురునా? స్వల్పమైనఁ గుదిరినయెడల దానివలన
మించు ప్రయోజనమేమున్న"దని యాలోచించి బాలురు
తమస్వేచ్ఛను మూడవపక్షారము దాటగనే వినియోగపరచుచు
న్నారు. ఇంటర్మీడియేటుపరీక్షకు బియ్యేపరీక్షకు దేశభాషాపఠ
నమే యావశ్యకము చేసినయెడలఁ బైపరీక్షలకుబోవు బాలురం
దరు స్కూల్ ఫైనల్ పద్ధత్రిలో దేశభాషలున్నభాగమునే దీసి
కొందురు. కాని దేశభాషాభాగముతో నొక్క optional చేరి
యుండును. ఈ optional ను వృథగ వారు చదువనేల? అది
గాక పైపరీక్షలకు ప్రోనిష్టములేని బాలుర్తైనను "optionals',
చదువక దేశభాషలనే చదువుదురు. కావున నీపద్ధతిలోని
"optionals" అనావశ్యకములుగఁ గానఁబడుచున్నవి. వాని
నీపద్ధతినుండి తప్పించుటయే మంచిదిగఁ గానఁబడుచున్నది.
దేశభాషాపఠనము పైపరీక్షల కావశ్యకమని సర్కారువారు
చేయుట కాలోచించుచున్న మార్పుతో నీమార్పు కూడ
చేయుట మంచిది.

అదిగాక మూడవపక్షారము దాటినపిమ్మట స్కూ-లు
ఫైనలుకుఁ జదువవలసిన యూరు (Terms) లోను నాలుగు
terms అయినను optionals విషిగాఁ జదువవలసియున్నదని
కూడ పినుచున్నాము. రెండు terms అనగా నొక సంవత్స
రము వఱకు optionals చెప్పినను జెప్పకపోయినను బాధలే
నట్లు కనఁబడుచున్నది. అట్టిస్వేచ్ఛ పాఠశాలాగురువులయినను

బాగుగ నాలోచించి optionals పద్ధతిని నాలుగవ Form లో
మాని అయిదవ ఫారమునుండి యేల యారంభింపఁగూడదు?
అట్లు చేయుటకు వారికి స్వాతంత్ర్యము లేదని తోచినయెడలఁ
బరీక్షాధికారులద్వారా సర్కారు వారికి వ్రాసి యేల వారి
యంగీకారమును బడయఁగూడదు? పాఠశాలాగురువులు కొంద
ఱుజేరి యీయంశమును బాగుగనాలోచించి గమనించవలసిన
కీతిని గమనింతురుగాక!

వచనరచన

పూర్వము సంస్కృతమున నేమి యిప్పుడైన నాంధ్ర
మున నేమి వచన పరిబంధములు మిక్కిలి తక్కువగనున్నవి.
వచనమును వ్రాయువాడు వట్టి తెలివితక్కువవాడని సాధా
రణ జనాభిప్రాయమైయున్నది. కవితామణి కోటీరమును ధరిం
చుట కర్హుడు కానివాడే యీకష్టులమోపు మోయదగిన
వాడని జనుల నమ్మకము. ఆడుది తాను మిగుల రూపవతి
యని లోకు లనుకొనుట కెంతయాత్రపడునో పురుషుడుతాను
మిగుల బుద్ధిమంతుడని జనులనుకొనుట కంతకంటె నెక్కు-వ
యాత్రిపడును. అగరునూనెల మెఱుంగులు, నద్దమునెదుటి తిరు
గులు, నాభరణముల హొరంగులు, మొగము పొడుముల తెఱం
గులు, కన్నత్రిప్పుల వెరగులు మొదలగు సౌందర్యకళాసంపా
దనసామగ్రి యాడుది యెంత యాచరించినసంత యామెకే
నష్టము. ఆపత్కాలములో నసురక్షణముకై పనికిరాదగు
ధన మాస్థాళీకశోభకై సబ్బుబిళ్ళలకిందసరిగి నురుగై కరగి
పోవును. పోనిండు. అందువలన నితరుల కేమినష్టము. వంగని
ముంగురుల వంచుటకై కాగిదములనో, కారులనో యుపయో
గించి పడరాని పాటుల నామె పడనిండు. ముంగురులు వంగ

కున్నను నలుగురినవ్వులాటచే నామెతలయే వంగనిండు. అందు వలన నితరుల కేమినష్టము. కాని బుద్ధిమంతుడని యనిపించు కొనదలచిన పురుషుడు వాఙ్మయమునఁ జేయుపరియత్న మట్టిది కాదు. బాహ్యపరిపంచజ్ఞానము లేక యాంతరప్రపంచ జ్ఞానమంతకంటె లేక కవిత్వమనఁగనేమో మొదలేమొఱుఁగక యత్రిప్రాసబద్ధమైనదే కవిత్వమని నిశ్చయపఱచుకొని పామర జనులనెట్లో యొకట్లు రంజింపఁజేయుటయే పరిభానోద్దేశముగఁ జేసికొని యేపాఁడుప్రబంధమో యేపాటలు నాటకమో పరిపంచ మున నాత్రఁడు మెల్లగఁ జారవిమచుటత్రోడనే—ఇఁక భాషకుఁ గల్గు ముప్పెంతో జెప్పఁదరమా? దేశమునకుఁగల్గు నపకీర్తి యెంతయో నిర్వచింపఁదరమా? జాతికిఁగల్గు నగుబాటెంతో చెప్పవశమా? వాఙ్మయమున కింతకంటె పాషాణప్రయోగము మరియేది యుండఁగలదు. అక్కఁడు కవిశిఖామణియని యంతకుఁ దగిన విమర్శకులు కొందఱాతనిని స్తుతులఁ జేయుచు నాతని యష్టావకక్రిశిష్యులు సభినందింపఁగనే జనులందఱాతనిని దారినే యవలంబింతురు. ఆతనికంటె లఘుతరముగఁ బ్రకృతిని బహి రంగముగఁ దలఁబగులఁగొట్టి చంపుదురు. ఇఁక నెక్కడఁ జూచినఁ గవితాగళ బంధములే. పరిపంచజ్ఞాన జలద జంఝూమారుత ములే. ప్రకృతికాంతాశిరఃకృంతకములే!

ఇట్టిగ్రంథములు శీఘ్రముగ నశించిపోక నిలుచునా? నశించును—అట్లే నశింపకుండునెడల నరపరిష్కృతియట్టి వాసర

ప్రకృతిలోనికి దిగిపోయి యదియట్టె చతుష్పాత్ప్రకృతిలోనికి జారిపోయి యదియట్టె యవయవశూన్యపిండ ప్రకృతిలోనికిఁ గరిగిపోయి జగత్తు వికాసశూన్యమగు ప్రపథమావస్థలోనికి వచ్చియుండదా? అట్టి యుపద్రవ మేలసిద్ధింపఁగలదు. అందుచే నట్టిగ్రంథములు నశింపను. కాని చేయఁదగినంత యుపకృతి చేసినపిదపఁగదా? ఎల్లకాల మేకొడ్డైన నట్టిగట్టుకొని యూఁగు లాడునా?

కవులు కానివారు కవితను జెప్పినందువలన గలుగు పుట్టిమునుక యిది! కవితాకాలము గడచిపోయినది. ఇప్పుడైన నట్టియునార్ద్రముఁ గలవాఁడు లక్షుకుఁగోటి కెవ్వఁడైన నుండిన నతఁడు కవితాగానము చేయవచ్చును. అంతేకాని కవిత్వమున ఘనతయున్నదని యూహించి యందుకై ప్రయత్నించి జను లసందర్భగ్రంథముల సృజించి యకాలపుపైట్టులై ప్రకృతికాపత్తు తెచ్చిపెట్టుట న్యాయమా!

మనుజుఁడగువాఁడు తనయభిప్రాయములకుఁ గర్తకర్మ క్రియలుగల సందర్భములగు సహేతుకములగు వాక్యములతో వెల్లడించుట యుచితము. అది యత్యావశ్యకముగూఁడను. అందుచేత వచనరచన యెక్కువ యుపయోగకారికాదా? ప్రపంచమంచున్న మహానాగరకదేశము లందెల్లఁ వచనగ్రంథములే హద్దులేకుండ వృద్ధియగుచున్నని. కవితాభివృద్ధికి నానాగరకత కెట్టిసంబంధమో గద్యాభివృద్ధికి నాగరకత కట్టిసంబం

ధము. కావున గాలానుసరణముగ గద్యగ్రంథములే మిక్కిలి యభివృద్ధి నొందవలసినది.

అట్లు వానిసంఖ్య యభివృద్ధినొందుచున్నదా? లేదని చెప్పుటకు లజ్జపడక తప్పదు. ఎందుచేత? వచనగ్రంథకర్త వట్టిశుంఠయను వెట్టిలోకము నావరించి యున్నది. వచనరచన వలననేకాని భాష యభివృద్ధికొందదు. దేశమున్నతదశకు రాదు. మనుజులు జ్ఞానయుక్తులుకారు. శాస్త్రములు వ్యాపింపవు. సత్యము పరిబలదు. అట్టివచనరచనను మనవారడుగు దొరికిక్కినారు. దాని ననుసరించిన వానిని దీసివేత మనుజుని కిందఁ బరిగణించుచున్నారు. కుక్కమూతి పిందెపండితునిగ భావించి తృంచివైచుచున్నారు. అట్లు తృంపకున్నఁ దల్లి చెట్టు నశించునని యాందోళనపడుచున్నారు. వెలుఁగుచున్న దీపము నార్పుచున్నారు. వెనుకకు నడచుచున్నారు,

ఇట్లున్నను గాలమాహాత్మ్యముచే గొన్ని వచనగ్రంథములు బయలుదేరకపోలేదు. అవి చాలభాగము నవలలై యున్నవి. వానిలో నితరభాషలనుండి యాంధ్రీకృతములైనవి కొన్ని యున్నవి. ఇప్పటి వచనశైలి తరచుగ నీరసముగను నిష్ప్రాభముగ నున్నదికాని మిగుల సంతుష్టికరముగ నుండలేదు. ఇంకను బలిష్టమై, భారాళమై, పౌరుషయుక్తమై, ప్రాణధురంధరమైన శైలి బయలుదేరలేదు. క్రమక్రిమముగఁ బయలుదేరఁగలదు. పదిపద్యములు సులభముగ వ్రాయవచ్చు

నుగాని యొకపంక్తి వచనము సుష్టుగవ్రాయుటకష్టము. సందర్భ
శుద్ధియు, హేతుకల్పనమును, కార్యకారణ సంబంధజ్ఞానమును,
గలవాఁడేకాని యుత్తమవచనగ్రంథమును వ్రాయఁజాలఁడు.
అట్టిశక్తులను వన్నెఁజెట్టి యభివృద్ధిపరచుటయందు గణితము
కంటె గద్యరచనయే యెక్కువశక్తి కలదియైయున్నది. ఉత్తమ
వచనగ్రంథములింక విరివిగఁ బయలుదేరుట యావశ్యకమై
యున్నది. అట్టిలోపమును దీర్చుటకు బుద్ధిమంతులు ప్రయ
త్నింతురుగాక.

దేశభాష

—:o:—

"దేశభాష లింటర్మీడియేటు బియ్యేపరీక్షలలో నవశ్య పఠనార్హములుగఁ జేయఁబడవని సెనేటువారు తీర్మానించి" రనుసంశ మందఁజెఱఁగినదియే! అట్టితీర్మానము దేశభాషోపద్రవకారియగుటచే దేశీయజనుల కందఱి కసంతుష్టిగ నుండునని చెప్పవలసినపనిలేదు. దాక్షిణాత్యులగు మహాజనులు కొందఱు తిరుచునాపల్లి, మదరాసు, కుంభకోణము మొదలగు పట్టణములలో నింతనుఁగూర్చి గొప్పసభలు గావించుచున్నారు. తమకిందువలనఁ గలిగిన యసంతుష్టిని గవర్నమెంటువారికిఁ దెలియపఱచుచు నిట్టితీర్మానము రద్దుపఱచుటకై తగునేర్పాటు సెనేటువారితోఁ జేయవలసినదని వారినిఁ బ్రార్థించుచున్నారు. అధోగతిపాలుగానున్న భాషలనుద్ధరించు మహోపకారమును గవర్నమెంటువారు చేసినను జేయకపోయినను, వారినట్లు ప్రార్థించుటమాత్రము దేశీయులకందఱకు ముఖ్యమగువిధియై యున్నది. కాని యాంధ్రులింక నేపురములోన నింతనుగూర్చి సభలు కావించిన ట్లగపడకున్నది. కారణమేమో గోచరింపకున్నది. దాక్షిణాత్యులప్రార్థన సఫలమగునెడలఁ దమకోరికయు నెఱవేఱునని యూరకుండి యుందురా? ఇది భాషోపద్రవము కాదని యూరకుండి యుందురా? ఆంధ్రుల లోమాత్రము సెనేటువారి తీర్మానమునకు విచారపడనివారు

గొందఱున్నారు. వీరు గ్రామ్యభాషలో గ్రంథములు వ్రా
యుఁడని బోధించువారై యున్నారు. వీరందువలనఁ బూర్వగ్రం
థములం దాదరణము తక్కువగలవారై యున్నారు. వీరు
పూర్వగ్రంథభోరణిని సుష్ఠుగ గ్రంథమునం వ్రాసినయెడల
భాష యభివృద్ధి నొందదనియు, భాషాపరిశుధ్యమును బాడు
చేసినగాని భాష యభివృద్ధినొందదనియు నమ్మకముగలవారు.
వీరియభిప్రాయము సరియగునో కాదో యీసందర్భమున మన
కాలోచనీయమగు సంశముకాదు. సెనేటువారు పైనఁజెప్పిన
పరీక్షలకు దేశభాషలను బలాత్కారపఱన యోగ్యములుగఁ
జేసియుండినయెడలఁ దద్భాషాగ్రంథములను బాలురు చదువ
వలసివచ్చును. అందువలన వానికి వారిపైనభిమానము సభి
రుచి గలుగును. పూర్వగ్రంథశ్రేణిని బాలురు గ్రంథములు
వ్రాయుటకుఁ బ్రియత్నింతురు. నూతనగ్రామ్య భాషాగ్రం
థలేఖనము వారికిసహ్యముగఁ దోఁచును. ఇప్పుడు పెంట
మీఁద బాఱవేయుటకుఁ దగినదని చెప్పఁబడు వ్యాకరణము
తిరుగ వ్యాసపీఠముమీఁదకు వచ్చును. కావున గ్రామ్యభాషా
పోషకుల యుద్యమము నిష్ఫలమగును. ముందురాఁబోవు
బాలురు తమయభిప్రాయముల ననుసరించి గ్రామ్యభాషలో
గ్రంథములు వ్రాయుదురనియు నందువలనఁ దామారంభించిన
గ్రామ్యగ్రంథములు క్రమక్రమముగ నభివృద్ధియై పరిబలి
పూర్వగ్రంథముల నామమాత్రావశిష్టములుగఁ జేయుననియు
వీరు కొండంతయాస పెట్టుకొనియున్నారు. కావున సెనేటు
వారి తీర్మానమును రద్దుపఱచునట్లు ప్రయత్నముచేయుట వీరి

కంత రుచింపకుండవచ్చును. కాని యిట్టివారాంధ్రులలో మిగు లందకు-వసంఖ్యగలవారై యున్నారు. మిగిలిన యాంధ్రు లిట్లూరకుండుట భాషానిరాదరణమును సూచించుచున్నది. ఆంధ్రభాష యిదివఱకే యనేకాపదలకు లోనైయున్నది. దానికిఁ బూర్వగ్రంథకర్తలొసఁగిన భూషావిశేషము లూడ్చి బడుటచే నది కొంచెము హెచ్చుతగ్గుగ మొఱఁగువలె నున్నది. దానిపారిశుధ్యము గూడఁ గొంతనశించినది. యతిప్రాసములు లేకుండఁ గవిత్వము చెప్పఁదలఁచిన కొందఱు తనసహజావయ వములలోఁ గొన్నిటి నూడఁబెఱికి ముక్కుడిని సొట్టనునేకాక్షి నెక్కుడఁజేయుచుమరో యని గడగడ వడఁకుచున్నది. ఇది యిట్లు లుండఁగా గ్రామ్యభాషాగ్రంథమహోపద్రవమొకటి మీఁదఁ బడనైయుంటచేఁ బ్రాణములయిన నిలుచునో లేదోయని హాహాకారము నొందుచున్నది. చావునకు సిద్ధమైన యిట్టిదుర వస్థలోఁ బిడుగువలె సెనేటువారి తీర్మానము పొడసూపినది. ఇట్టిస్థితిలోనున్న భాష నుద్ధరించుటకై ప్రయత్నింపక యింక నుపేక్షాభావమున నూరకుందురా? "డిల్లీశ్వరోవాజగదీశ్వ రోవా" యనునట్లు మనకు సర్కారువారికంటెగాని, సర్వేశ్వ రునికంటెగాని రక్షకులెవ్వరులేరు. ఇప్పుడు విద్యాభ్యాస మొన ర్చుచున్న బాలురతండ్రులు సంరక్షకులు మొదలగువారును ముందిఁకఁ బిల్లలఁ గనఁదలఁచినవారును గలిసి దాక్షిణాత్య లొనర్చినట్లే సభలఁజేసి వాదిప్రార్థనలను గవర్నమెంటువారికిఁ బంపుకొనవలయును. తరువాత భగవంతుఁడున్నాఁడు.

నిమర్శనగ్రంథముల యావశ్యకత

ఈకాలమునఁ గవులు కానివారులేరు. కొంత యాంగ్లేయభాషా పరిచితిఁ గలిగిన వెంటనే ప్రతివానుజుఁడును గవి యగుటకుఁ బ్రయత్నించుచున్నాఁడు. ఆంధ్రభాష మనకు స్వభాషయయినను దానియందుగూడఁ దగుమాత్రపుఁ గృషి యైనఁ జేసినఁగాని మనమాభాషలో గ్రంథములు వ్రాయ శక్తిఁగలవారము కాము. భాగవతాదిగ్రంథములు బాగుగఁ జదువవలయును. పూర్వపరిబంధములు కొన్నిమాత్రమే చదువఁదగినవి. ఆధునికగ్రంథములలో నర్వానులగువానిని జదువవలయును. చిన్నయసూరి వ్యాకరణమైనఁ జదువవలయును. సిద్ధాంతకౌముది చదివియుండునెడల మంచిది. సాంస్కృతిక భాషాపరిచయము స్వల్పమైన లేకుండ నాంధ్ర గ్రంథరచన పనికిరాదు. అలంకారలక్షణములు కొన్నియైన నేర్చియుండవలయును. కావ్యదోషము లేవో గుర్తెఱిఁగి యుండవలయును. ఇక్కడకివి యన్నియుఁ జేర్చి కూర్చిన జ్ఞానసమూహమైన గ్రంథకర్త కాఁదలఁచినవాని కుండకతప్పదు. అక్కడ కది మిక్కిలి తక్కువ. ఈమాత్రపు స్వల్పజ్ఞానమును సంపాదించి యంతట గ్రంథములు వ్రాయఁబలసినదని మాయభిప్రాయ.

ముకాదు. గ్రంథకర్త కాదలంచిన యాతని కర్తవ్యధమసామగ్రి యావశ్యకమైన నుండవలయును.

ఇప్పటి గ్రంథకర్తలు సామాన్యముగ సహజపాండితీ సంపన్నులు. కాళికాదేవిచే నాలుకపై బీజాక్షరవిలేఖన మొం దినవాసు కాని పామరజనులవలె గష్టపడి చదువుకొనిన వారు కారు. వాదిపుణ్యవశమున వారికి గ్రంథకర్తృత్వము నిరా ఘాటముగ సిద్ధించినది. అబ్బాయి నాయుడు వ్యాకరణ మయిన మట్టుకొనకుండ, విభక్తిచందిక పేరైననెత్తకుండ, సుమతీశతకమును స్వప్నములోనికైన రానీయకుండ ననేక గ్రంథములు మనవారు వ్రాయుచున్నారు. ఆగ్రంథములఁ జదివి మనలోని గుణగ్రహణపారీణులు శిరఃకంపనము చేయు చున్నారు. వ్రాసినగ్రంథకర్తలు కేపాటిపాండిత్యమో వినురసి కాగ్రణుల కామాతృపు రసగ్రహణశక్తి. వీరి గ్రంథములు వారుకొనియాడుటచే వీరు గ్రంథకర్తలమసి నిశ్చయపఱచు కొనుచున్నారు. వీరిగుణగ్రహణశక్తియం వారికి విశ్వాస ముండుటచే వీరువిమర్శకులమని నిశ్చయపఱచుకొనుచున్నారు. ఇట్లన్యోన్యవిశ్వాసములు వీరు కలిగియున్నారు. అందుచే గ్రంథకర్తలసంఖ్య వృద్ధియగుచున్నది. విమర్శకులసంఖ్య వృద్ధియగుచున్నది.

యథార్థముగ వారు గ్రంథకర్తలుకారు. వీరు విమర్శ కులునుగారు. సంధ్యానందమైన రాకుండ సవనకర్మమునకుఁ

బూనుకొనుట యుచితమా? సప్తాలంకారములైన రాకుండ స్వీకకల్పనమునకుఁ బ్రయత్నించుట బుద్ధిలక్షణమా? ‘అలా’లు రాకుండఁ బాలబోధము చదువఁబూనుట తగునా? గ్రంథకర్త యనిపించుకొనినందు వలన నేమో ఘనతయున్నదని యంద ఱెట్లు శ్రమపడుచున్నారు. ఎప్పటికేమి వచ్చునోయని చిన్న తనమునసే గ్రంథకర్తలగుచున్నారు. గ్రంథకర్తృత్వమునకుఁ గావలసినవి కల్పనములుగాని, శబ్దములు కావనియుఁ గల్పన ములు బుద్ధిలో సిద్ధివఱకే యుండెననియు, శబ్దములు తమ యంతతామే సిద్ధించుననియు, నట్టి సన్నివేశము మిగుల సహజ మనియు వారెంచుచుఁ గలమునడచినరీతినెల్ల గ్రంథములు వ్రాయుచున్నారు. ఈరు గ్రంథకర్తలని యనిపించుకొనక పూర్వమే మనము గ్రంథకర్తలని యనిపించుకొనవలయునను నాంక్షోళనముతోఁ గొందఱు పూపమెదడునే పొడిచి పొడిచి గ్రంథరచన కుపయోగించుచున్నారు. మనకెవ్వరైనఁ గోప మొండెనో వారినెల్లఁ జమత్కారముగఁ దిట్టుట కిదియొకసులభ మార్గమని యెంచి కొందఱుఁ గ్రంథరచనకుఁ బూనుకొను చున్నారు. చిల్లర దుకాణము పెట్టి చింతపండు మిరపకాయ లమ్ముకొనుటకంటె నేదో ‘యగారమని’ పేరుపెట్టి ‘అహల్యా దేవీంద్రీయ’ మను నాటకమునో ‘అక్బరుసాహేబు’ నవలనో యమ్ముకొనుట వలన సంతకర్చు జరిగిపోవుటయేకాక, సభా పూజ్యతకూడఁ గలుగునని కొందఱు గ్రంథరచనకైయత్నించు చున్నారు. వారినిఁజూచి వీరు వీరినిఁజూచి వారు నిట్లు బహుళ

గ్రంథరచనాధురంధరత్వమునఁ బ్రకాశించు చున్నారు. గ్రంథము లనేకములు బయలు వెడలుచున్నవి.

కాని యివి యన్నియు భాష నలంకరించుటకఁ బదులుగ నసహ్యపఱచుచున్నవి. పరిశుద్ధి చేయుటకఁ బదులుగ మైలపఱచుచున్నవి. పూర్వ గ్రంథకర్తలు భాషాపాండిత్యమును సంపాదించి ప్రాపంచికజ్ఞానమును సంపాదించి, భవసంబంధములగు ననేకకష్టనిష్ఠురతలకోర్చి తీర్థాటన శ్రమమునకోర్చి మనస్సును పరిపక్వ మొనర్చుకొని నడిమివయసు దాటిన పిమ్మటఁగాని గ్రంథరచనకు శ్రీరామ చుట్టకుండెడివారు. ఇప్పుడట్టి యభ్యంతరము లేవియులేవు. బాలకవులు, అతిబాలకవులు, చంటిపిల్లకవులు గూడఁ బయలుదేఱుచున్నారు. పదకొండు సంవత్సరములలో నాఁడుది గర్భవతియై పిల్ల నెట్లుగను చున్నదో, యట్లే యీపిలకజుట్టుకవులుగూడఁ గ్రంథముల ముల లోకమున నవతారమొందఁ జేయుచున్నారు.

పిల్లకానుపులచే నిల్లునిండినట్లే, యనర్ఘాల గ్రంథసులచే గ్రంథనిలయములు నిండుచున్నవి.

ఈగ్రంథములలోఁ గొన్నియైన నుత్తమమైనవియుండక పోవు. కాని యవి గంపెడుపాకలోని బియ్యపు గింజలువలె నెచ్చటనో యున్నవి. ముచ్చిబంగారమునకున్న తళుకు మంచిబంగారమునకుండదు. అభ్రికపురేకు కలిగించినంత కంటిమిరుమిట్లు హీరముకలిగింపలేదు. అటులే నిరుపయోగమగు గ్రంథమునకున్నంత జనాదరణము మంచి గ్రంథమునకుండదు. అసత్య

మంచున్న యాసక్తి సత్యానుసకుండదు. జనుల రుచులిట్లు గ్రంథకర్తల బుద్ధులవలెనే చెడియున్నవి. దేహారోగము సిద్ధించునప్పుడు దానిని వైద్యుడు మానుపఁదగును. అట్లే జనుల మనస్సులలోని యీదుష్టరుచులను విమర్శకుఁడు మానుపఁదగినపాఁడు.

ఆతఁడు విద్వాయుక్తుఁడై పరికృతిజ్ఞాన సంపన్నుఁడై యసూయారహితుఁడై, గుణగ్రహణపాకిఁడై, నిర్భయస్వభావుఁడై, యాత్మశ్లాఘాపేక్షా శూన్యుఁడై యుండవలయును. అట్టియాతఁడెవ్వఁడైనఁ బూనుకొని యీగ్రంథములన్నియుఁ బరిశీలించి విమర్శింపవలయును. దేనికెంత విలువయో నిశ్చయపఱుపవలయును. నిరాకరింపఁదగినవానినిఁ దోర్చివేయవలయును. సుగుణభారమున నడుగునఁబడి ప్రాడిపోయిన మంచి గ్రంథములను బైకిఁ దీయవలయును. అది విమర్శకుఁడు చేయవలసిన యుత్తమమగుపని. అట్టివిమర్శకులు కొందఱుబయలు దేఱి భాషకీయుపకారము చేయఁదగినది. కృమకృమముగఁ గాలమే చేయునని యుపేక్షింప వీలులేదు.

తలక్రిందునడక.

———.(o):———

పశ్చిమమనుజుఁడు ముందుగ వ్రాయుటనేర్చుటకుఁ బూర్వమే మాటలాడ నేర్చుకొనియుండును. అటులే మనుజజాతియంతయు వ్రాయుట నేర్చుటకుఁ బూర్వమే మాటలాడ నేర్చుకొనినది. వ్యవహారికభాష చిరకాలముండినపిదపఁగాని గ్రాంథికభాష బయలుదేరదు. కావున గ్రాంథికభాష యనునది వ్యవహారికభాష పండితులచేతఁబడి వహించిన స్వచ్ఛస్వరూపము. గ్రాంథికభాష చెడి గ్రామ్యభాషయై యుండలేదు. గ్రామ్యభాష బాగుపడి గ్రాంథికభాషయైనది. శ్రీమత్ పేటీ శ్రీనివాస్యంగా రీయభిప్రాయమునే యిట్లు వెల్లడించినారు.

Man spoke for ages before he began to write. The spoken language existed long before the literary dialect was evolved, hence the spoken language could not be a corruption of the literary dialect which was born from it.

నన్నయభట్టారకుని కాలములోఁగూడ వ్యావహారికభాషాభేదము లనేకములుండక తప్పదు. ఒకజాతివారు ప్రయోగించిన ప్రత్యయరూపములు మరియొకజాతివా రుపయోగింపక యొకనాడు వారిమాటలు మరియొకనాడు వారికర్థముకాక గ్రామ్యభాషా విభేదములు పలుతెఱఁగులై యుండకతప్పదు.

వ్యావహారికభాషలన్నియుఁ బ్రథమావస్థలో నట్లేయుండును. శబ్దరూపములకు నియమముండదు. ప్రత్యయరూపములకు నియమముండదు. అర్థమునకుఁగూడ నొకపుడు నియమముండదు. సందర్భము సంబంధము లేనిమార్పులు శబ్దములందు జనుల యిష్టానుసారము జరుగుచుండును. ఒకదారి యొకక్రమముండదు. ఇట్టినుర వస్థనుండియే గ్రాంథికభాష యుద్భవించును. అక్రమమునుండియే యెప్పుడు క్రమ ముద్భవించుట. అట్టి యాంధ్రవ్యావహారికభాషాస్థితిలోఁ బ్రథమమున నన్నయభట్టారకుఁడు భాషకుఁ గ్రమమేర్పఱచినాఁడు. గ్రామ్యభేదములలో నన్నిరూపములను బాగుగఁ బరిశీలించి వానిలో సందర్భములును సహజములును సత్కళావంతులగు సజ్జనులు వాడుకొనువియుసగు పదములను వేఱుచేసి మిగిలినవి నిరాకరించి వ్యాకరణమొనర్చినాఁడు. అంతట గ్రాంథికులు నియమసహితమగు సుష్ఠుభాషలో గ్రంథములు నియమానుసారముగ వ్రాసిరి. నన్నయభట్టు శబ్దసౌష్ఠవమునుగూర్చి మనకు శాసనకర్తయేకాక దానినిఁగూర్చి భారతమును దెనిఁగించి మార్గదర్శకుఁడుకూడ నయ్యెను. ఆతనిదారినే తరువాతి గ్రాంథికులు సాధ్యమైనంతవఱకు నడచుచుండిరి. కొన్నికొన్ని భేదములు కాలానుసారముగ సిద్ధించినవి.

కావున సహజమైన భాషాభివృద్ధికి దారి యెట్లున్న దనఁగ తప్పులనుండి యొప్పులకై యున్నది. అక్రమమునుండి క్రమమునకయి యున్నది. వివిధభేదములుగల గ్రామ్యభాషా

భేదములనుండి సర్వదేశమున నొకటియైన యొప్పయిన స్వచ్ఛమైనయొక్క-భాష యుత్పత్తికై యున్నది. ప్రపంచమునన్ను న్న భాషలకన్నిటికి నదియే స్వభావమై యున్నది. ఇందువిషయమై Wyld దొరగా రిట్లాంగ్లేయభాషనుగూర్చి వ్రాసిరి.

The works written in this country down to the third quarter of the fifteenth century show more or less strongly marked points of divergence in the form of language according to the province in which they were written. These differences are observable in the vocabulary more strongly still in the inflections and characteristically of all in the sound system so far as this can be reconstructed from the spelling—From the period at which Caxton's activities began [1475] the dialectical variety which had hitherto been so remarkable a feature disappears to all intents and purposes from literature. Henceforth the language of books becomes uniform, the spelling owing to the necessity for comparative consistency felt by the printers rapidly crystallises and the form of language thus displayed differs but little in its written form from that of the present day of which it is indeed the lineal ancestor

ఇంకను మఱియొక చోట నిట్లు చెప్పిరి.

.....and also but by no means least in importance as an agent in smoothing out the most marked local peculiarities of dialect is the wonderful increase of facilities in locomotion which enables the population to move about freely and to visit easily districts comparatively far removed from their place of abode.

వ్యావహారిక భాషలలోని భేదములన్నియుఁ గాలక్రమమున ననేకకారణములచే నశించును. వీనివలననుండియే యొప్పయినట్టియు సర్వజాతి కొకటియయినట్టియు గ్రాంథిక భాష యుద్భవించునట్లు స్పష్టమగుచున్నది.

ఇది యన్ని దేశములలోని యన్ని జాతులవారి యన్ని భాషలకు సహజమైన దారియైయుండఁగ మన గ్రామ్యవాదులీదారి కెదురెత్తుగఁ బోవుచున్నారు. గ్రాంథిక భాషను దిరుగ భేదయుక్తమగు గ్రామ్యభాషలలోనికి లాగుచున్నారు.

వివిధగ్రామ్యభేదముల దుష్టసంపర్కముతో నధమస్థితికిఁ బోవుచున్న సర్వజనసమాదరణీయమగు గ్రాంథిక భాషను దిరుగ తప్పులతడకఁజేసి యధమస్థితికి లాగి యేకోయొక్కయూరివారికో యొక్కజిల్లావారికో తెలియునట్లుగమాత్రమే చేయుటకు యత్నించుచున్నారు. ఇట్టి సహజమగుపద్ధతి తలక్రిందునడకకంటె భిన్నమగునా!

జంటకవులు

ప్రకృతిలో జంటపువ్వులరుదు. జంటకాయలరుదు. జంటపిల్లలు మిగులతక్కువ. కాని జంటకవులు తఱచుగనున్నారు త్వరగ వృద్ధినొందుచున్నారు. ఇరువదిమువ్వది సంవత్సరములకుఁ బూర్వము నిట్టివింతసన్నివేశ మార్యావర్తదేశమున లేదు. ఆర్యావర్తదేశమునసే యసనేల? అఖిలప్రపంచమండుఁ గూడ లేదనియే చెప్పవచ్చును. ఇంగ్లాండుదేశమున మాత్రమునఁ బూర్వమందొకటి రెండుజంట లిట్టుల్లుండెనని తెలియుచున్నది. వారైన నేనో యొక్కనాటక రచనయందో యొక్కశిల్ప పరిబంధరచనయందో యన్యోన్యసాహాయ్య మొనర్చుకొని యుండిరి. వాఱిద్దరిట్లు రచియించినగ్రంథము వారిలో నొక్కని పేరిటనే వెలువడుచుండెను. కాని యుభయకవి నామసమంచిత మై యుండెడిదికాదు. కాని యిప్పటి కలియుగములో నెవ్వరే గ్రంథమును వ్రాసిన నిద్దఱిపేరిటనే యాగ్రంథము వెలువడుచున్నది. ఒకఁడు కాశిలోనుండి డుంఠివినాయకుని బ్రహ్మచర్యవ్రతము నాటకము వ్రాసినాడనుకొందము. ఆతనితోడు కవియగు మఱియొకఁడు రామేశ్వరమునుండి ,,మళయాళ మహిళాకల్యాణ'' మను నవలను వ్రాసినాఁడనుకొందము. ఆతని నాటకమునుగూర్చి యీతఁడెఱుఁగకపోవచ్చును. ఈతనినవ

లనుగూర్చి యాత్రఁడెఱుఁగకపోవచ్చును. కాని యీరెండు గ్రంథములుగూడ నీకవిద్వంద్వము పేరిటనే బయలువెడలు చున్నవి. మఱికొందఱు .జంటకవులు. తామువ్రాయఁదగిన గ్రంథములో నొకొక్కభాగము నొకొక్కఁడు వ్రాసి పూర్తిచేయుచున్నారు. మఱియొకజంటలో బద్యములు వ్రాయఁదగిన యాత్రఁడు పద్యములు వ్రాయుచున్నాడు. వాని నంతబాగుగ వ్రాయనేరని యాత్రఁడు వచనమును వ్రాయుచు న్నాఁడు. మఱియొకజఁటలో నొకఁడు వచనమైన వ్రాయు టకుఁ జేతగానియాత్రఁడు గ్రంథమును వ్యాకరణాదిదోషరహి తముగఁజేసి ముద్రాయంత్రశాలకు పంపుటకై సాపు వ్రాయు చున్నాఁడు.

మేము సోదరకవుల నిద్దఱ నెఱుఁగుదుము. వారొకక్క గురువునొద్ద విద్యాభ్యసమొనర్చినవారు. ఒకక్కయింటిలో నివ సించి పాఠములఁ జదువుకొనుచుండెడివారు. ఒకక్కచో నిద్రిం చుచుండెడివారు. ఒకక్కవిధమైన దేహతత్త్వముఁగలవారు. రుచి గ్రహణగుణగ్రహణాదులయం దొకక్కవిధమగుశక్తిఁగలవారు. వారిలోఁ గనిష్ఠుఁడు జ్యేష్ఠునియొద్దనే కవిత్వమును నేర్చు కొనెను. అన్నవలెనే కవిత్వముఁ జెప్పుటకుఁ దమ్ముఁడు యత్నిం చెను. తమ్ముని కవితాధోరణి తనదివలెనే యుండునట్లుచేయుట కన్న యెంతయో పాట్లుపడియెను. ఏమిచేసిననేమి అన్నదమ్ముల లిద్దఱి కవిత్వములలో విశేషభేదముండక తప్పినదికాదు. అభే దము సామాన్యమానికూడఁ జెప్పుటకు వలనుపడదు. ఒకని కవిత

తోఁగలసిన కవిత మఱి యొక్కనికిఁ జెప్పటకవకాశ ముండిన యెడల నట్టియవకాశము వీరిద్దఱకంటె నెక్కు-వుగ మఱి యెవ్వరికుండదు. ఇట్లున్నను వీరికవితలకుఁ బరస్పరభేదమపార ముగనుండి తీరినది. వీరుమాత్ర మొక్క-ముంచిపని చేసిరి. వీరు రచించిన గ్రంథములలో నెవ్వరురచించిన దానికి వారిపేరే పెట్టుకొనిరి. కాని యిద్దఱుఁగలిసి సరస్వతిని గాళ్లపై పున నొకరు, తలపైపున నొకరు, పట్టి భూమికిదింపి యుండలేదు.

ఇంతకలయికఁగలఁ సోదరులకవ్వితమువలే కలియకపోయి నప్పు డొకనియోగియు నొకవైదికుఁడును గలిసి కవిమిథునమై గ్రంథమునొనర్చినఁ గవిత్వములు కలియునా? ఒకమధ్వాచారి యు నొకమహామ్మదీయుఁడుఁ గలిసి కవిత్వముచెప్పిన నదు కునా? "గ్రంథములోఁ గవిత్వములు కలియవలయుననఁ మాటయేమి దేనికది వేఱుగనుండఁ గూడదా" యని శంకింతు రేమో? దేనికదివేఱుగ నుండునట్లుండునెడల రెండుకవిత్వ లొక్క-గ్రంథములో మిడుకవలసిన యావశ్యకతయేమి? ఆ కవులిద్దఱు చెఱియొకగ్రంథము వ్రాసికొని యుండరాదా? ఒక్క-గ్రంథములోని వీరికవిత్వములు వైలిలోనే కలియనప్పుడు రసవిజృంభణమున నేకీభవించునా? ఏకవిషయకమగు గ్రంథ ములో రసపరిపాక భేదముండవచ్చునా? సామాన్యమగు చేతి పనియైన నిద్దఱుకలసి చేసినయెడల నది ధ్వంసముకాకుండ నుం డఁగలదా? అత్తకోడలుగలిసి చేసినవంట యింటివారి కెంగిలి లంఘనమువంటిది కాదా? ఆంగ్లేయవైద్యుఁడు నాయుర్వేద

వైద్యుఁడు గలసి వైచిన పెసరగింజంత మాత్రికు ఫిరంగిగుం డంత పనికాదా? ''ఇద్దఱుకలసి యేచేతిపనియైన జేయఁ కూడదా'' యని యందురేమో? ఇద్దఱుకలసి తాడిచెట్టును డబ్బిచిప్పలువైచి చీలవచ్చును. యిద్దఱుగలిసి యొకగోతిని దవ్వివచ్చును; ఇంకఁబదుగురు కలసినను బాధలేదు—నూర్గు రుగలసి రథము లాగవచ్చును. బుద్ధివై శద్యముతో సంబంధము లేని మొండిమోటపనులలో ననేకజనులసాహాయ్య మావశ్య కమేకాని కవులుచేయవలసిన పని గోయి తవ్వుటకాదు. వా రట్లుకలిసి తవ్వుటయే సంకల్పించుకొనినయెడల నట్టి గోయి సరస్వతీ సమాధి కక్కఱకు రావలసినదే.

కవితాతత్త్వమును బూర్ణముగ గుఱ్ఱెత్తిఁగి యుండుట బహుదుర్లభము. కవిత్వమును జెప్పుచుంటిమని యనుకొను వారిలోనే యాత్మత్వమును దెలియనివారు మిగుల నున్నారు. పద్యరచనయే కవిత్వమని యూహించువా రిప్పటికిఁ బాప మనేకులు గలరు. కవితాత్మ త్వ మిట్టిదని వెల్లడించుటకు మా కిక్కడఁ దావుచాలదు. దానినిగూర్చి మాపత్రికయందు వెను కటిసంచికలో కవియను శీర్షికక్రింద వ్రాసియున్నాము. బా హ్యాంతరపరికృతిచిత్రిలేఖనమైన కవితా మహాకార్యము యొక్క యత్యల్పనికతను గ్రహింపలేకయు సామాన్యకార్యమను కొని—చేయి చేయిగలిసి యొకపూలనున్న కొయ్యపెట్టెను మఱియొకపూలు పెట్టుటవంటి కార్యమనుకొని—మనవారు

దేహాశ్రమనివారణార్థముగాఁ గొందఱు జంటకవులుగ నేర్పా
టగుచున్నారు. ఇది సమంజసముగ గనఁబడుట లేదు.

ఒక్కకవికే యావస, కౌమార, వార్ధకము లనుసరించి
కవితాశైలియు రసోత్పాదనశక్తియు పాత్రౌచితీవ్యక్తీకరణ
పటిష్ఠతయు మొదలగునవి భేదించును. మనస్సు కేవలసంకల్ప
వికల్ప సన్నిపాతము. రావియాకువలె, నేనుఁగుతొండమువలె,
సముద్రమువలె, సర్వదాచంచలమై యుండును. దేశభేదములఁ
బట్టి కాలభేదములఁబట్టి, యాహారభేదములఁబట్టి స్థితిభేదములఁ
బట్టియు, బాహ్యప్రపంచమున గలుగుచున్న భేదములఁబట్టియు
మనస్సు చిత్రవిచిత్రముగ సనిర్వర్ణ్యముగ మారుచుండును.
ఇంద్రధనుస్సు రంగులనలె, నదిగోయనుసరికి మారుచుండును.
ఈమార్పులవలన నొక్కకవికే మార్పులభేదములఁబట్టి కవితా
పరిపాకము భేదభేదముగ సిద్ధించును. ఇవియన్నియు కనిపెట్టి
వానిని లోకమునకు వెల్లడించి కవికిపాక్షిక స్వ్యపుకాని యప్రా
శస్త్యముగాని యివ్వఁదగినవాఁడు విమర్శకుడు. మనలోవిమర్శ
కులు మిక్కిలి యరుదుగ నున్నారు. విమర్శకులసంఖ్య యభివృద్ధి
నొందవలసి యున్నది. వారు యథార్థబుద్ధితోఁ బ్రస్తుతగ్రంథ
సమూహమును విమర్శింపవలసియున్నది. ఒక్కకవిప్రాసిన గ్రం
థమునే యెంతబుద్ధిమంతుఁడైన విమర్శకుడైనను విమర్శించుట
పైనఁజెప్పిన కారణమునఁ గష్టమయినప్పు డిద్దఱుగలసి ప్రాసిన
యిప్పటిగ్రంథములను విమర్శించుట యెవ్వరితరమయిననగునా?
ఆయొక్కనికిఁ గాలానుక్రమముగఁ గలిగిన రసశైల్యాదిభేదము

లునుదత్కారణములను గనిపెట్టుటయే దుస్తరమైయుండ మఱి యొక్క కొంపలికంపచిక్కు దానిపైన వేయందగునా? ఱంతకు నెవ్వ రేభాగము వాసిరో యెవరికిని దెలియదు. ఇట్లనేక కారణములవలన కవుల యోగ్యతాయోగ్యతలు విమర్శించి లోకమునకు వెల్లడిసేయుట విమర్శకునికి యసాధ్యకార్య మగును. ఇప్పటి కవియుగాచారమువలన స్వభావసిద్ధములగు స్వకపోలకల్పితగ్రంథము లు బయలువెడలుటకు వీలులేకున్నది సరికదా ముందుత్తమములగు విమర్శనగ్రంథములు బయలు దేరుటకుగూడ బ్రతిబంధకముగ నున్నట్లు కనబడుచున్నది.

దీపిక

——:o:——

పురాణపఠనము.

నవనాగరికతా సభ్యతమున మనవారు నిరుపయోగములని హేయములని తోచివైచిన పూర్వాచారములలో బ్రతికాత్రి పురాణపఠన మొకటి. మనపూర్వులు-పూర్వుల దనుక నెందులకు—దాదాపుగా నిరువది సంవత్సరముల కిందవఱకు మనవారుసహితము భోజనానంతరమునఁ బ్రతికాత్రి యంచు నిట్టి పనికాకిచారమును నిర్దిదర్దీక్షతోఁ బాటించెడివారు. అట్టిసమయమున నింటిలోని స్త్రీపురుషాదులు పురాణపఠకుని చుట్టునఁజేరి యాతఁడు చదువు కథాభాగమును శ్రద్ధాభక్తులతో వినుచుండెడివారు—లోకమాతయగు సీతామహాలక్ష్మి లంకానివాసమున దుఃఖించినపుడు వీరు కూడ దుఃఖించుచు, శ్రీరామచంద్ర భగవానుఁడు జగత్పావనియై తనయర్ధశరీరిణి యయిన జానకిని గోలుపోయి యామెకై వెదకుచుఁ బంపాసరోవర తీరమునఁగూర్చుండి తత్ప్రదేశ రామణీయకతను గాంచియు, సరోవరసరోజ సౌరభము నాఘ్రాణించియు, కల కలారావము లిచ్చెడు జలవిహంగముల మధురధ్వనులువినియు, 'హా! జానకీ' యెచ్చటనుంటివని చుట్టునున్న వర్వతములపై

కరగిపోవుసట్లు బిగ్గఱగనేడ్చినప్పుడు వీరుకూడ విలపించుచు ధర్మరాజాదులు దుర్వ్యాప్తముస నోడి భార్యనుగూడ నొడ్డి పోగొట్టుకొని యరణ్యవాసదీక్షాబద్ధులై పోవునప్పుడు, భీమార్జునులు కోపము పట్టఁజాలక దుర్యోధనాదులను దూషించినప్పుడు వీరుకూడ వారినిదిట్టుచు భక్తశిఖామణియైన విదురుఁడు శ్రీకృష్ణభగవానుని బూజించినప్పుడు వీరుకూడ నామహనీయునికిఁ జేతులెత్తి నమస్కరించుచు, యోగ్యతయందు న్యాయమందు సత్పరివర్తనమునందు సభిమానము నాసక్తి యాదరణమును గలవారగుచు, నయోగ్యతయందు సన్యాయమందు నసత్పరివర్తనమందు నసహ్యత యనాదరణముఁ గలవారగుచుఁ బురాణపఠనమగు కాసంతసేపైన నుండెడివారు. దుష్టులు శిష్టుల నెట్లుగా బాధించుచుంతురో శిష్టులు వారు పెట్టుకష్టముల నెట్టి యోపికతో నెట్టి గాంభీర్యముతో సహించుచుంతురో యసత్యమెట్లు పరాజయము నొందెనో సత్యమెట్లు దిగ్విజయ మొందెనో వీరు నిత్యమును వినుచుందురు. రాజనీతులు వ్యావహారిక పద్ధతులు సదాచారములు, పతివ్రతాధర్మములు మతసాంప్రదాయములు వేదాంతగోష్ఠు లనేకావృత్తులుగఁ దిరిగిపోవుటచే వానిసార మంతయు వీరిగక్తముసఁ గలిసి పరిణమించుచుండెను. సంసార మున సదిలేదు యిదిలేదని యేదియో యొకలోపముచే లేచి నది మొదలుకొని తిరుగఁ బండుకొనువఱకు నేడువవలసిన గంటలలో నీపురాణశ్రవణపుగంటయే మిగుల సార్థకమైనదిగ వారెన్నుకొనుచుండెడివారు. పురాణమును వినుటకుముందు వారి

చిత్తము లెంతకలఁగియుండినను తత్క్షణానంతరమున స్వచ్ఛ
ములై నిష్కల్మషములై యుండెను.

మహామహుల మహాపదలముందు తమ స్వల్పాపదలను
మఱచిపోవుచు వారట్టి కష్టావస్థలయందుఁ గనఁబరచిన సంభ్ర
మదాహ్లాదమును గాంచి తమతొందరపాటును దూరుకొనుచు
నవతారపురుషులకే యటులైనప్పుడు మనలెక్కయేమి యని
యొకవిధమగు నైచ్యమును బాపించిక విరాగత్వయు దృఢ
మగు దైవభక్తియు మనస్సున గుమురుపఱచుకొనుచుండెడి
వారు. ఇట్టియవస్థ వీరికొక్కదినమునగాదు. కొంచెము హెచ్చు
తగ్గుగ జీవించియున్న దినములన్నిటియందును ఒక్కొక్కపురా
ణపఠనమునగాదు. అనేక పురాణపఠనములందు—ఒక్కసారి
పఠనమున గాదు. అనేక రువ్వలుదీరిన పఠనమందు ఇట్లు వీరు
నిర్మల హృదయములతో— దైవభక్తి పూర్ణహృదయము
లతో—రాత్రులు సుఖముగఁ బండుకొను నప్పుడు రాజ
కార్యధురంధరశిఖామణియగు నాంజనేయుఁడమ్మవారికి శ్రీ
రామ ముద్రిక నిచ్చుచున్నట్లో, బాలకృష్ణుఁడు మోకాళ్లు
భూమిపైనాని చేతులు ముందుసకు బింకముగనుంచి చిన్నబొజ్జ
కదలుచుండ తోలీడ్చుకొని పాకుచున్నట్లో జన్మసార్థకమగు
నట్లు స్వప్నములఁ గాంచెడివారు. ఇట్టిబహుళోపయోగపావన
మగు నీపాకీనాచారమునకును మనవారిప్పుడు "ప్రాచీనావీతి"
చెప్పినారు. మనవారికిప్పుడెట్టి స్వప్నములు వచ్చుచున్నవో
వింటిరా? ఇంగ్లీషు వార్తాపత్రికలో టక్కుబాలకనుయుద్ధ వా

ర్తలు చదివిచదివి పరుండుటచేఁ దనకొంపకాలిన్లే Reynolds నవలలు చదివి చదివి యుండుటచేఁ దన పక్కలోని భార్య నెవ్వఁడో యెత్తుకొనిపోయినట్లే స్వప్నములు గాంచుచున్నారు. కాంచి యేడ్చుచున్నారు. Sound Sleep లేదని సల్ఫోనెల్ (Sulphonel) పుచ్చుకొనుచున్నారు. ప్రాత్రయాచార మేల యుంచవలయునను పట్టుదలతప్ప వీరికి మరేమియు లేనట్టు కనఁ బడుచున్నది. ఇట్టి పురాణపథనమును బూడిదఁగావించుటకంటె కర్తవ్యమేదియు లేదుకాఁబోలును? ఐహికాముష్మిక ఫలసాధక మగు దీనిని విడుచుటకంటెఁ బురుషప్రయత్న మేదియుఁ గానఁ బడదయ్యెఁ గాఁబోలు! ఈయాంగ్లేయ విద్యాధురీణులలోఁ జాల మందికి నాంధ్రభాషాపాండిత్య మెటులున్నదనిన సుమతీశత కార్ధభేదనమునకు బ్రౌణ్యనిఘంటు సాహాయ్యము కావలసియున్నది. పోనిండు! ఉగ్గుపాలతోనలవాటయిన భాషలలోవీరివాగ్ధోరణి యెటులున్నదనిన, Life లో ups and downs మహా inevitable సుమండి" యనునట్లుగా నున్నది. వీరు దేశభాషా దూరులై చెడనేచెడినారు. వీరికై విచారించువారులేరు. విచారించిన. లాభమును లేదు కాని వీరిపిల్లలను వీరు దేశభాషాజ్ఞాన శూన్యులగునట్లు పాడుచేయుచున్నారు. ఇది మిగుల సంతాపకరము. ఇది మిగుల పాపకరము.

"అబ్బే! తెలుగులాంగ్వేజి" లో నేమున్నది. పురాణములన్నియుఁ బూటకములు బూతులండి" యని వీరు వీరిపిల్లల యెదుటనన్నఁగ—వీరిపిల్లలు భాషాభిమానమెటులుండును! తండ్రి

చాయయే కొడుకుదికదా? కోతి కిచ కిచలాడఁగ కోతిపిల్ల ''కృష్ణకృష్ణా'' యనునా? 'అమ్మ' 'తాత' యని యేభా షలోఁ బ్రబ్రథమమున మాటలాడ మొదలు పెట్టితిమో 'రామ య్యతండ్రి' యని యేభాషలో నవసానదశయందాడి ప్రాణ ముల విడుతుమో యట్టిస్వభాషయందు మనకున్నగౌరవము ప్రేమము, భక్తి యీలాగున నున్నప్పు డితరులకు దానియం దెట్లుండును కావున మనతప్పు మనము తెలిసికొని మనపిల్లల నైనఁ గాపాడుదము. బుట్టదాఖలు చేయఁబడిన పురాణ పథ మును తిరుగ నుద్ధరింతము. ప్లాసీయుద్ధమున విజయమొందిన సేనాధిపతి పేరు చెప్పఁగలిగి కర్ణుడెవఁడో చెప్పలేని మనబాలు రచే మనపురాణేతిహాసములను దఱచు చదివించి వారి కాంధ్ర భాషాభిమానము నాత్మగౌరవము, సన్యాయవర్తనపరాఙ్ముఖ త్వము, నాపత్సహనసాటవము నాత్మ్యమతాచారావలంబ నాభిముఖ్యము నసంత కల్యాణగుణపరిపూర్ణ పాదారవింద లగ్న నిశ్చలభక్తి మోగమును గలుగఁజేయఁ బ్రయత్నింతము.

మత్తవిషయిక విద్యాభ్యాము

ప్రాథమిక పాఠశాలలలోనేమి, తదుపరిపాఠశాలలలోనేమి, బాలురభ్యసించుచున్న విద్యలు కేవలమైహికజీవనోపాయోపయోగములుగ నున్నవి. కాని యంతకంటె భిన్నములుగ లేవని చెప్పుటకు విచారింపవలసియున్నది. మనస్సునకు విద్య దేహమునకు సాధనమువంటిది. సాధనముచే దేహామున్నుండు సర్వావయవములు సమముగా బలిష్టతఁ గాంచవలసియున్నది. అట్టిదే సత్సాధనము. అట్లుకాక కొన్నియవయములకు మాత్రమే బలమిచ్చి కొన్నిటిని దుర్బలములుగఁ జేయునట్టిది దుష్టసాధనము. అందువలనఁ బ్రయోజనము లేకుండుటయేకాక పరిమాదముకూడఁ గలుగును. అట్లే మనస్సును బలిష్టముగఁ జేయఁగలసాధనము విద్య. దాని నన్నివయిపులఁ బలపరచవలయును గాని యొక్కవయిపునమాత్రము దృఢముగ నొనర్చి మిగులు వైపుల నీరసింపఁజేయఁదగదు. వడ్రముచేయువానికి నూర్ధ్వకాయముమాత్రమే బలిష్టమగుచున్నది. కట్టుయంత్రముత్రొక్కునాని కధఃకాయముమాత్రమే బలపడుచున్నది. ఈదువానికిఁ బరుగెత్తువానికిసర్వకాయము,సమముగబలాన్వితమగుచున్నది. ఇప్పటి విద్యలవల్ల మనసునందలి యైహికభో

గమే బలపడుచున్నది. ఆముష్మికభాగము క్రిమక్రిమముగ నశించి యిప్పుడు పరమపదించుటకుఁగూడ సిద్ధముగనున్నది. ప్రపంచమందలి జన్మమే మనసులోని యైహికతత్త్వనిరాస నమునకు నాముష్మికతత్త్వపోర్జీవమునకునని పెద్దలు వచియించియుండ నీనిద్యలవలన జన్మఫలమే నశించుచున్నది. ఐహికసుఖములఁద్యజింపసక్తుఅయే లేదనుకొందము. దానితోఁగూడఁగొంతయైన నాముష్మికచింత లేకుండునెడల విద్యరాని యితరజంతువులకు విద్యాన్వితులగు మనుజులకు భేదమేమి కలదు?

ఇప్పటి పిల్లలు చిత్రవిచిత్రములయిన గణితకల్పనలను జేయఁజాలియున్నారు. కాని కొంద అంత్రకంటెఁ జిత్రములయిన యసత్యకల్పనలను జేయఁజాలియున్నారు. వెల్లింగ్టనును నెల్సనును స్తుతించుచున్నారు. రామకృష్ణులను దిట్టుచున్నారు. కాగిదములమీఁద చిత్రములను బాగుగ వ్రాయుచున్నారు. ఇంటిలోని పూజావిగ్రహములను నిరాకరించుచున్నారు. దేశద్రోహమని మాటలు చెప్పుచున్నారు. ఇంటియొద్ద దల్లిదండ్రులను నిందించుచున్నారు. ఎంతసేపు డ్రాయింగని పెన్సిలు అని, కాంపోజిషనని యింకనేమేమో యవియేకాని సత్యమని, దేవుఁడని, మతమని, గురుజనవిధేయతయని యెంతమాత్రము నిప్పటిబాలుర హృదయములనున్న ట్లగపడదు. ఇట్టిస్థితి కడు శోచనీయముకాదా? ‘‘ఇప్పటినుఁడి తొందరయేల? పెద్దతన మున నివియన్నియు నేర్చుకొనఁగూడదా’’ యని యంచుఁ నేమో

చిన్నతనమునననుండియు నిస్సత్యముగ నిర్దైవముగ సవిధేయ తగాఁ బెరిగినయాతఁడు పెద్దవాఁడయిన పిమ్మట బాగుపడఁ గలఁడా? ఇప్పటిబాలురు బొట్టుపెట్టుకొన్న వానినిజూచి నవ్వు చున్నారు. మడికట్టుకొనిన వానినిజూచి వెక వెక లాడు చున్నారు. సిగరెట్టుకాల్చనివానిఁజూచి నిందించుచున్నారు. రవం తసేపు పార్థనజేసికొందునన్న వానినిజూచి ‘‘ఓల్డుఫ్యూలను చున్నారు. బాలురయవస్థ యిప్పటికింతమట్టునకు దిగినది. ఇంకనొ క్కయర్ధశతాబ్దమిట్టులుండినయెడల నందఱు కేవలోగరాదిప రాయణులయిన నాస్తికులగుట కేమియు సందేహమున్నదా? పాఠశాల వదలివయిచేవఱకు ననఁగ దాదాపుగ నిరువదినాల్గు సంవత్సరములవఱకు దైవచింతయే మనస్సునఁ బ్రవేశింపకుం టయేకాక, దైవదూషణయే యభ్యాసముగాఁగల బాలకుఁడు తరువాత మతమునకు దైవచింతకుఁ దిరుగ నెట్లురాఁగలఁడు? ఇఁక నాస్తికత తప్ప మఱేదియు నుండదు.

ఇప్పటిబాలురను మేము నిందించువారముకాము. వారల విద్యాపద్ధతిని నిందింతుము. కొన్నికొన్నిపాఠశాలలలో మతవిద్య యని యొకటి నామమాత్రముగ నున్నది. మతగురువొక్కఁడు కూడనట్టివాఁడే యున్నాఁడు. కాని యావిద్యకు కాలమేర్పాటు లేదు. ఏర్పాటున్నఁ జదువుకొను బాలకులులేరు. చదువుకొనని బాలుర శిక్షించువారు లేరు. చదువుకొన్నవారి నేమివచ్చినదని యడిగి ప్రోత్సహించువారులేరు. ఇఁక నట్టివిద్య యెట్లుశోభింపఁ గలదు. అదియుండుట మరింత హాస్యాస్పదముకాదా? ఒకపాఠ

శాలలో సంధ్యావందనపు క్లాసున్నది. ఉన్నది; పేరునకు మాత్రిము, గురువులు చెప్పనిచ్చ్చగించినను బాలురు నేర్చుకొనరు. గురు డేమిచేయఁగలడు.

ద్వైతాద్వైతవిశిష్టాద్వైతమతములని మూడు మతములున్నవికదా. పరస్పరభేదములుగల ఈమూడుమతములవారికొక్క మతవిద్య యెట్లుచెప్పనగును. ''అని కొంగము పర్శ్నింతురు. అట్లు మూడుమతములు లేవు. ఉన్నదొక్క మతమే. అది వైదికమతము. దానికర్థములు మాత్రిము మూడున్నవి. ఆఅర్థభేదము లిప్పుడు బాలురకు బోధింపుమని యెవ్వరును జెప్పుచుండుటలేదు. మూడుమతములకు సామాన్యములయిన యంశములు కోటులున్నవి, ఆయంశముల నేలబోధింపఁ గూడదు? ముక్యవస్థలో నెక్కడనో భేదములున్నవను కారణముచే మతబోధను మానివయిచెదరా?

మతవిషయము కావున సర్కారువారి పోషణములేని పాఠశాలలెన్నియున్నవి కావు? వాని యధ్యక్షులయిన నీపని నేలచేయింపఁగూడదు. అట్లుచేసినయెడల వారి నభ్యంతరపెట్టు వారెవ్వరు! కావున నీవిషయమునఁ ద్వరలో వారయిన శ్రద్ధ తీసికొని పనిచేయఁ బ్రార్థితులు.

———.(o):———

ఎంతభద్రముగనున్న సంక్షేమము

రాష్ట్రముల నిదివఱకు భూమిమీఁదుగ వచ్చు శత్రువులనుండి సముద్రముమీఁదుగ వచ్చు శత్రువులనుండి కాపాడుకొనుట యాచారమైయుండఁగ నిప్పుడుగాలిమీఁదనుండి వచ్చువారినుండికూడఁ గాపాడుకొనవలసివచ్చినది. ఈయంశమే యిప్పు డాంగ్లేయరాజ్యమువారి గంభీరమగు నాలోచనకు లోనైయున్నది. ఈనడుమ నడిచేయిని గొన్నిగాలియోడ లింగ్లాండు దేశమునకుఁ బైసంతరిక్షభాగమున నాకస్మికముగ వచ్చెనని తెలియవచ్చుచున్నది. ఎందుల కీయోడ లిట్లు రావలయునో దురూహ్యముగ నున్నది. ఈయోడ లెవ్వరివోకూడ నిశ్చయముగఁ దెలియకుండ నున్నది. కాని రాత్రిభాగమున వచ్చుటను బట్టియు వచ్చినవారు నిదానించుట కపేక్షించిన వివిధములగు స్థలములనుబట్టియు వారుపయోగించెడు పరికరాదిపములను బట్టియు నింగ్లాండురాజ్యమువారి స్వరక్షకసంబంధములగు నాయువు పట్లను దెలిసికొనుటకే వచ్చియుందురని యూహింపవలసి వచ్చుచున్నది. వచ్చినవా రెవ్వరో తెలిసికొనుట దుస్సాధ్యము. ఇంగ్లాండుదేశరక్షక రహస్యము లెఱుఁగఁ దలఁచివచ్చువారు కొంచెము హెచ్చుతగ్గుగ నింగ్లాండువారితోఁ దుల్యులయి

యుండవలయును. వారి యాధిక్యమునుగూర్చి యసూయచెం
దువారై యుండవలయును.

కొంతకాలమునుండి జర్మనీదేశపువా రిట్టిపవననౌకలను
గట్టించుటయందు విశేషధనమును వ్యయపెట్టుటయు విశేష
శ్రమ మొనర్చుటయుఁ గలిగియున్నది. రాజ్యరక్షణాది కార్య
ములయం దీపవననౌకాసమూహమునకు మహోద్దిష్టదినములు
ముందున్నవని వీరి సంపూర్ణవిశ్వాసము. ఇప్పటివఱకు వీరు
కట్టించిన గాలియోడలసంఖ్యయే హెచ్చుగనున్నది. ఇంక
నధికవ్యయమొనర్చి కట్టింపఁదలఁచి యున్నారు. ఈనడుమ
జర్మనీదేశపు వార్తాపత్రికలు గొన్ని యింగ్లాండు సట్లుదర్శిం
చిన గాలియోడలు జర్మనీవారివనుకొనిన జనుల దుగభిప్రా
యములనుగూర్చి పరిహసించినవి. తమదేశపు గాలియోడలని
యితరు లూహించుటకుఁ దగినన్ని సన్నివేశములున్నవని జర్మ
నీవారభిప్రాయపడి సట్లూహింప వలసియున్నది. అట్లూహిం
పఁదగిన యవకాశమున్నప్పు డట్టియోడలు మావికావని జర్మ
నీరాజ్యమువా రింగ్లాండురాజ్యమువారికి బాహాటముగఁ దెలి
యపఱచఁ దగినది. అట్టులాచరింపక పోవుట మతింత యను
మానమున కాస్పదమై యున్నది.

కావున జర్మనీవారెయట్లాంగేయరాజ్య రహస్యములఁ
దెలిసికొని వచ్చియుండవచ్చును. వారేయగునెడల వారిగౌర
వమునకు నట్టిసని తగదు. దేశీయాన్యోన్య గౌరవనిబంధనలకు
వారు వ్యతిరేకముగ నడచినవారయి యుందురు. ఈనడుమ

నెవ్వరో ప్రపంచదేశస్థుఁడు జర్మనీమీఁదుగా గాలియోడపైఁ బోవుచుండఁగ నాతఁడు తమ రహస్యముల నెఱుఁగవచ్చిన గూఢచారుఁడని తలఁచి వానిని జర్మనీవారు శిక్షింపలేదా! అప్పటి మనస్థితియే యిప్పు డింగ్లాండు వారికుండునని వా రూహింప లేకుందురా?

ఇఁకవఱకు మనపరిపాలకులు పవననౌకా నిర్మాణమును గూర్చి నిర్లక్ష్యము చేసినారు. గాలియోడ లెన్నటికి యుద్ధ నావలవలె బలిష్టములగు వస్తువులు కానేరవనియో, వానికిఁ జంచలమగు గాలిలోనే విశేషోపద్రవములు సిద్ధించి వాని యంత నవియే నశించునసియో, లేక స్థలయుద్ధమండేమి, సముద్రయుద్ధమండేమి, తమకుఁగలుగు జనసాహకయంత్ర సాహాయ్యమునందు నిశ్చలమగు నమ్మకము కిలిగియుండుట చేతనో మఱియేకారణము చేతనో మన ప్రభువు లుపేక్షించిరి. యుద్ధనావలవలె గాలియోడలు పనిచేయవనుకొనినను వాని వలె సేనాసంఘములను విశేషముగ మోసికొని పోవుటకుఁ జాలవని యనుకొన్నను రాత్రిభాగముల దొంగపోటునవచ్చి రాజ్యరహస్యములఁ గనిపెట్టుటకైనఁ జాలియున్నవిగదా? కావునఁ బరిపాలకు లుపేక్షింపక నౌకానిర్మాణమును శీఘ్రముగఁ జేయించుటకుఁ దగుప్రయత్నములఁ జేయవలసి యున్నది. ఎంతశీఘ్రముగఁ జేయింపఁదలఁచియున్నను, నాలస్యము కాకమానదు. ఈలోపునఁ దిరుగ నేదేశమువారైన నిటు లింగ్లాండునకు రహస్యదర్శనము లిప్పింపకుండ జాగ్రతపఱచు

కొనుటకై కొన్నిచట్టములను (Home Secretary) హోము సెక్రిటరీగారు నిర్మించిరి. వాని ముఖ్యాంశము లీదిగువ వివరింతుము.

"ఇతరదేశీయులగు పవసనావికాజను లింగ్లాండురాజ్య మునకు రాదలచినయెడల మొదట "బ్రిటిషుకన్నలు" నొద్ద చీటిని సంపాదింపవలయును. సంపాదించిన పిమ్మట నలువది యేడుగంటలలోపల లోనికి రాగూడదు. వా రెచ్చట దిగు దురో వారి ప్రయాణోద్దేశ మేమో వారు తెలుపవలయును. వారట్లు దిగగానే దిగిన ట్లందులకొఱకు నియమింపబడిన యుద్యోగికి తెలుపవలయును. గాలిచేతోడలగునెడల మూడు పౌనులును మింటిగుమ్మటము లగునెడల నొకపౌనును "ప్యాసు" నిమిత్త మీయవలెను. "ఆప్యాసు" కాగితములో నుదాహరింపబడు కాలములోపుగా నందులో జెప్పబడు వారిననుసరించి వారియోడలు గాని గాలిగుమ్మటములు గాని ముందు ప్రయాణమును జేయవలయును.

ఇంగ్లాండు రాజ్యమువారి యాహ్వానముగాని యంగీకారముగాని లేకుండ విదేశీయ యుద్ధనావలు రాజ్యములోనికి రానీయబడవు.

ఈనిబంధనలకు వ్యతిరేకముగనడచువారికి నాఱుమాసములు శిక్షయు రెండువందల పౌనులు జరిమానాయును విధింపబడును. గూఢచారత్వమునకై శిక్ష విధింపబడునెడల

దచ్చిక యేడుసంవత్సరముల ద్వీపాంతరవాసమై యుండ వలయును.

రాజ్యరక్షక సంఘమువారిచే నీనిబంధనలు చేయఁబడినవి. భూమిమీఁదుగఁగాని సముద్రము మీఁదుగఁగాని వచ్చువారెల్లరకు నిరభ్యంతరముగ లోనికి రానిచ్చు నధిపతి సత్కార శీలతఁగల నింగ్లాండురాజ్యము వారిచే నిప్పుడుచేయఁబడిన యీనిబంధనలు మిగులఁ గఠినముగనున్నవనియు మంచి యుద్దేశములతో స్నేహమార్గముగ వచ్చువారిని రానీయకుండ నభ్యంతర పెట్టుటకును వచ్చునెడల వారికి విశేషాసదుపాయము సేయుటకును జాలియున్ననియు దేశీయపత్రికలలో నింగ్లీషున వ్రాయఁబడునవి కొన్ని యభిప్రాయపడుచున్నవి. రాజ్యరహస్య రక్షణకార్యవిషయమున నెంతజాగ్రత్తగనున్న నంత మంచిదిగాదా ? ఎన్నికట్టుదిట్టములు చేసిన నంతక్షేమముగాదా ? యీనిబంధనలకు జడిసి వినోదార్థము సదుద్దేశములతో రాజ్యదర్శనముసకై వచ్చువారు రాకుందురుగాక. లేక యట్లు వచ్చువారు నిబంధన ఫలకములగు నసదుపాయముల నొందుదురుగాక. వీని వినోదభంగములకంటెను స్వల్పాసదుపాయము కంటెను నాంగ్లేయుల రాజ్యరహస్య రక్షణకార్యము ఘనతరము ముఖ్యతరముకాదా! వినోదభంగకారులగు హితులు కొంతకాలము పిమ్మట రావచ్చును. ఆసదుపాయము లొందిన హితులు అత్యవసరమునుబట్టి చేసిన నిబంధనలను తొలఁగింప వచ్చును. ఆయువుపట్లు నెఱిఁగిన యదివర్గ మట్లుతొలఁగించునా?

యుద్ధనావలను నిర్మించి పవనమార్గమున రహస్యభేదనము గాకుండఁ దమ్మ రక్షించుకొనిన పిమ్మట నీనిబంధనలను రాజ్యమువారు రద్దుపఱతురేమో? యిప్పటివఱకు మనరాజ్య మువారికి రెండు యుద్ధనావలకంటె నెక్కు-వగలేవు. జర్మనీ వారికి పదుమూఁడని కొందఱు పదునాఱని కొందఱు చెప్పు చున్నారు.

కొంతకాలమునుండి జర్మనీదేశపువారు తమసముద్ర సేనాదిసామగ్రిసంఘమును విశేషవ్యయముతో నభివృద్ధి పఱుచుచున్నారు. ఈపర్యత్నము సముద్రసేనా సామర్థ్య మునఁ గమకుండు ఘనతఁ దగ్గించుటకుఁ గాఁబోలునని యిం గ్లాండువారు తమసైన్యముల నభివృద్ధిపఱచిరి. తుదకు నింగ్లాం డువారి సముద్ర నౌకాసామర్థ్యఘనతకు జర్మనీవారొప్పుకొనిరి సైన్యాభివృద్ధుల నిమిత్తమింక విశేషవ్యయము లీరెండుదేశము లకుఁగూడఁ దగ్గినవని సంతసపడవలసి యున్నదికాని జర్మనీ వారు తమ స్థలసైన్యములలోఁ గొన్నిమార్పులు చేయు చున్నారు. ఇట్టిమార్పులఁ జూచి యీవిసరు తమపైఁ బడు నేమోయని పైకించివారు వారిజాగ్రత్తలో వారుండుటకుఁ బర్యత్నించుచున్నారు.

———.(o):———

మానసపుత్రి

ఈనడుమఁ గొన్నిమాసములనుండి రాజమహేంద్రివర
ములోని జనులందఱి యుల్లములు సంభ్రమసంయుక్తములుగ
నున్నవని చెప్పుట యసత్యముకాదు. రావుబహద్దరు వీరేశ
లింగము పంతులుగారి బాల్య యౌవన కౌమారదశలు చాల
భాగమువఱకు రాజమహేంద్రివరమఁలో జరిగియుండెను.
వార్ధక్యమిప్పుడు జరుగుచున్నది. వీరినడువడిని జనులు దాదా
పుగా నేఁబది సంవత్సరములనుండి పరిశీలించుచున్నారు. వీరు
వివేకవర్ధనియనుపత్రికను స్థాపించి తద్రచనాసాధనమున నప్పటి
నుండి జనులకఁ గొంత నూతనమార్గజ్ఞానము నిచ్చుటకఁ బ్ర
యత్నించినారు. పరిహసనాదులు వ్రాసి యప్పటిజనులలోని
దురాచారాదుల వెల్లడించి సదాచారములని వారికిఁ దోఁచిన
వానిని బోధించినారు. ఆదినములలో వేశ్యకాంతాదరణము
విశేషముగ నుండెను. వారకాంతలఁగూర్చి కొన్నియుపన్యాస
ముల నిచ్చియు హాస్యవర్ధనులు వ్రాసియుఁ దజ్జాతియందు
జనుల కసహ్యతను గలిగింప విశేషముగ వీరు పాటుపడిరి.
వేశ్యలకు బహిరంగముగ నాకాలమున సభలో నుడుపులు
చదివించువాడుక యుండెను. అట్టివాడుక వీరిమూలమున

నశించెను. వివాహాదులయందు వేశ్యలను బిలుచు నాచారముఁ గూడ వీరిచూలమునసే నశింప నారంభించెను. వేశ్యాకాంతలకు వీరేశలింగము పంతులుగారు బలవద్విరోధి యయ్యెను. వారు బహిరంగముగనే యీసదాచార సంపన్నుని దిట్టుచుండెడివారట! ఇదిగాక లంచములు తీసికొను నుద్యోగులందఱుఁ గూడ వీరియందు బద్ధమత్సరులై యుండిరి.

తరువాత పునర్వివాహ సంస్కరణ ప్రయత్నమొనరించి శ్రీపంతులవారు రాజమహేంద్రివర జనులకే కాక యుత్తర సర్కారులలోని జనులకు మహావిరోధియయ్యెను. పునర్వివాహము శాస్త్రీయమని వాదింపఁ దలఁచి యాఁధ్ర పండితు లందఱితోడను బలవచ్ఛత్రుత్వమును వారు కలిగించుకొనిరి. పర్యవసానమునఁ జెప్పఁదలఁచిన దేమనఁగా; వీరు వీరి వయఃకాలమున సర్వజనశత్రుత్వమును సంపాదించుకొనిరి. వీరి ననేకవిధముల నవమాన మొనర్చుటకు, శిక్షించుటకుఁ గూడ ననేకులు పూర్వమునఁ బ్రయత్నించియుండఁగ వేదమార్గ దూరుఁడని, దురాచార తత్పరుఁడని వీరిని చాలవఱ కందఱు దూషించినవారే, కాని యట్టి మహాశత్రుత్వ దినములలోనై న వీరు వ్యభిచార పరాయణత నొందియుండలేదు. అప్పటిజనుల బుద్ధులు కీకల్పనముగలిగి యుండలేదని యనుకొనవలసివచ్చినది. అట్లే కలిగియుండునెడల నాకాలపు శత్రుత్వ సంపత్తికిని వీరి పడుచుఁదనపు స్థితికిఁ గొంచె మనుగుణముగ నుండియుండునేమో! కాని పూర్వపువారి లోపము నాధునికులు బూర్తి

చేసినందులకు మనవారి పూర్వాదరణమును గణింపవలసియు న్నది. కాని యపవాదారోపణ కార్యమందుఁ దగని యాలస్యమొనర్చినారు. ఇంతకుఁ బదిపదునాఱు వత్సరముల క్రిందటనైన నిటినేరమును వారిపై మోపడించియుండిన యెడల నేదో కొంచెము రక్తపటిమ యతిహీనముగనైన శేషించి యుండుటచేనిట్టు చేసియుండిరని లోకమునకైన నొక కారణాభాస మగపడియుండును. మనవారు దటుచుగ నెప్పటికార్య మప్పుడు చేయ నేర్పులేని యాలస్యపరులగుటచే నట్టికృత్రిమసంతుష్టియైనఁగలుగుట కవకాశము గలిగినదికాదు. కడుశోచనీయము.

శ్రీపంతులుగారు కడువృద్ధులు. డెబ్బదికి సమీపించుచున్నారు. చిరకాల శ్వాసకోశరోగముచే బహుదుర్బలులైయున్నారు. రెండుమూడు సంవత్సరముల క్రిందవఱకు నేక పత్నివ్రతుఁడను ఖ్యాతినొందినారు. అట్టివారిపై నిట్టి దుష్కృతి కలుగుట దేశమునకంతకు విచారకరముగ నున్నది. వారిపైఁ దేఁబడిన యభియోగము కొట్టివేయఁబడినదను సంతోషమయిన నీసంతాపమును గ్రిమ్మరవేయఁజాలకున్నది. పూర్వమున రోముదేశము నొకన్యాయాధిపతి కలఁడఁట! ఆతనియొద్ద కొక యభియోగ మొకనిచే నొకనిపైఁ దేఁబడినదఁట! ఎవ్వరిపైనభియోగము తేఁబడినదో యాతఁడు తనపక్షమున సాక్షియొక్కఁడేయుండెనని న్యాయాధిపతితో మనవిచేసికొనెనఁట! అధమమిద్దఱయిన సాక్షులుండవలయునను పూర్వశాసనము ననుసరించి యాన్యాయాధిపతి ఒకసాక్షి సాక్ష్యమంగీకరింపఁ

బడదు. ఆసాత్యము, కేటో, యేనునాక్షేపించ్చినను దానిసంగీక రింప వీలులేదని చెప్పెనఁట!— కేటో యను పేరుగల సత్యవాది యొక్కఁడాకాలమున జీవించియుండెను. శాసనస్థితినిఁబట్టి పర మార్థనాక్యభుకీణుఁడగు కేటో మాటకూడ నెట్లు నిరాకరణీ యము గావలసియుండెనో యట్లే విధురుఁడయిన తరువాత నాతఁడు రోగపూర్ణుఁడైనసరే వార్ధక్యకంపమానతనుఁడైన సరే పరనాకీసోదరుఁడయినసరే యీలక్షణములన్నియుఁ గల పీకేశలింగముగారైనసరే విత్తంతుసన్నిధానమున విజనస్థలినున్న యెడలఁ గాలస్థితినిబట్టి యపవాదమునకు లోనుగాకతప్పదు. సర్వసంగపరిత్యాగియగు వృద్ధయోగియు నట్టిదేయగు యోగి నియు నొకచెట్టుకిందనడవిలో హృద్భయకశ్మలమైన లేకుండఁ బరమపవిత్రితాసంపన్నతచేఁ గాలము చేయుఁగలరుగాని యప వాదను దప్పించుకొనఁజాలరు. అదిమాత్రిము తప్పదు.

మేము శ్రీపంతులనారిపై నేరముల మోపినవారిని నిం దించువారముకాము. పంతులవారిని వృథగ స్తుతించువారము కాము. పంతులవారెట్టి దోషమును జేసియుండలేదు. వారు దోషసహితులని వారిశత్రువులకుఁ బూర్ణమైననమ్మకముగూడ నుండకపోవచ్చును. వీరి వినోదులందఱు దాదాపుగా వీరి శిష్యులే. వీరిపాదములయొద్దఁ గూరుచుండి విద్యనభ్యసించిన వారే. వీరి నవతారపురుషునిగ గణించినవారే. వీరివాక్యమును వేదవాక్యమువలె గౌరవించినవారే. వీరియుత్తమగుణసన్నిపా తమునకు శిరఃకంపనమొనర్చి వీరివలె నడచుకొనుటకుఁ బ్రయ

త్నించినవారే. వీరికి సంస్కరణపర్యత్నమున సర్వవిధములఁ
దోడుపడినవారే. వీరగ్నివో నురుకుడన్న నందరుఱుకుటకు సిద్ధ
పడినవారే. వీరివిగ్రహమును బూజించినవారే. అట్టివీరిశిష్యు
లే యిప్పుడు వీరికెదురుగ సాక్ష్యమిచ్చినవారఁ. దేశక్షేమమని
తనకుఁ దోఁచినపనులందు నారతికప్పురమువలె హరించిపోవు
చున్నశరీరము భార్యాలోపమున సగము జచ్చిపోయియుండఁగ
నిట్టియపవాద మీయసపై రావలసినదా! వీరు దోషగంధలేశ
మైన నెఱిఁగినవారని యెవ్వరైనను జెప్పఁగలరా! అట్టిచోనిట్టి
సన్నివేశమేల సిద్ధింపవలయును? వీరికోషముకాదు. వీరిపూర్వ
జన్మకర్మదోషము! వీరిదుష్టదినమాహాత్మ్యము! అదియేకార
ణము. కాని మఱియొకటి కాదు. కానేరదు. ఇందువలన సంఘ
సంస్కర్తలయినఁ దెలిసికొనఁదగిన యంశ మొక్కటియున్నది.
అది యేదనఁగ:—

మన పరియోజకతలు పనికిరావు. మనము స్వతంత్రుల
మని యనుకొనఁదగదు. భాగ్యభాగ్యములు మనచేతిలోలేవు.
మనబుద్ధులు నిరుపయోగములు. మనము కర్మముచేతిలోని
బొమ్మలము.

ఎవనికెప్పుడేమి యవునో? యెవనికెవ్వఁ
డేమి యగునో? యెప్పుడేది యెచట
నెట్లు జరుగఁదగునో యెవ్వఁడెఱుంగు
మనుజతంత్రపాళి పనికిరాదు.

అ ది లే దు

——:o:——

ఉత్తమమైన వివేచనాశక్తి మనుజులకుండుకున్న శక్తులలో స్తోత్రపాత్రమైనది. ఇప్పటి మనవారలలో నీశక్తిగల వారు మిక్కిలి తక్కువగా నున్నారని చెప్పవలసివచ్చినందులకు మిగుల విచారించుచున్నాము. నూటికిట్టివారు పదుగురుండిన నుండుగాక. మిగిలినవారు దానిని లేనిపోరు దాని నుపయోగింపనివారునై యున్నారు. వీరు బుద్ధిహీనులని చెప్పవీలులేదు. వీరనేకాంగ్లేయపత్రికలలో దిగ్విజయపత్రికలను సంపాదించినవారే! ఉపన్యాసపీఠముల నిర్భీతిగ నిలువఁబడి శార్దూలగర్జనమున జాములకొలఁది నెట్టియెట్టి కఠినాంశములనైనఁ బూర్వపక్ష సిద్ధాంతములొనర్పశక్తిగలవారే! ఉపాధ్యాయపీఠముల నలంకరించి లొడిలెడుబుడుతలను లోకోపకారక విద్యాప్రవీణులఁ జేయఁజాలిన మహాధీశాలురే— న్యాయసభలఁ గాలాంబరకవచధారులై, కాకిని గ్రద్దను, గ్రద్దను కాకినిఁజేయఁజాలిన కర్కశతర్కవాగ్వాహినీ మహామంత్రి కలాపకలాగరిష్ఠులే! మహారణ్యమును భేదించి మార్గమును దీసినట్లు పరస్పరాసందర్భవివిధసాక్షి వచనరచనాసంచయమునఁ బరమార్థమును దీయఁజాలిన పార్థివిక న్యాయస్థానాసనాధిష్ఠాతలే!

కోటులకొలఁది రాఁబడిరాఁగలుఁగు గొప్పగొప్పసంస్థానములందు పరిపూర్ణరాజ్యతంత్రి నిర్వహణ పరిబలపాండితీ పటిష్ఠులగు పరిధానులే! ఆంగ్లేయ దినపత్రికారాజనులఁ జెరఁగి చెరఁగి చెలరేఁగి చిత్రిచిత్రి వ్యాసానువ్యాసవాదములఁ జిత్తజల్లుగ వర్షింపఁజాలిన ధారాధరలేఖనీ చాలనధురంధరులే! అయిన నేమి? వీరిలోఁ జాలమంది వివేచనవిభవాభావులయి యుండుట వింత. ఒక్కనిదర్శనము మాత్రిమే యాలోచింతము.

శ్రీయానిబిసెంటు దొరసానిగారు మనదేశమున నంద ఱుఁ గృతపరిచయులు—తాతపేరు మరచినవారైన నీతరుణీ మత్తల్లిపేరు మరువరు. తండ్రి తద్దినకాలమంద్రైన నొక పావు గంటసేపు పవిత్రిగమమంత్రిశ్రీవణ భారమును సహింపలేని సంభ్రమసంయుక్తస్వభావులయిన నామె యుపన్యాసకాలమందు భోజనసౌఖ్యముల మఱచి గంటలకొలఁది యామె—

.....“పృథులపాంచనక్షనోరంజనా। యత గంభీర నిరర్గళక్రిమసుధా భాత్యద్భుతాస్తోకవా।
గ్వితతోర్మ్రపచమోద్ధఘుంఘుమఘుమో ద్వేలాయతోద్ఘో షలన్॥”

దేహమంతయు నొక్కటే చెవిఁజేసికొని కదలకుండ మెద లకుండఁ జచ్చినట్లు గూర్చుండి వినెడివారు. ఖండ్లలోని రాధా కృష్ణపత్రిమలకు సంజీవాంజనేయమునకు సంవత్సరమునకైన నొక్కమొక్కిక పాపమెఱుఁగని విగ్రిహారాధన విద్వేషులయిన్నా మెవిగ్రిహమునకు సాష్టాంగనమస్కారములు

పదేపదే చేసినారు. ఆనిబిసెంటుగారి వాక్యమునకున్న పరిమాణగౌరవ మాగమవాక్యమునకే యార్యావర్తమున లేదు. ఇట్టిమెను మన్నించి, గౌరవించి, పూర్తించి, పూజించినవారు సామాన్యజ్ఞానసహితులగు పామరజనులా? కాదు. ఋష్యశృంగునివలె తలలకుఁ గొమ్మలువచ్చినవారు. గౌతమమహర్షికివలె నఱకాళ్లగన్నులున్నవారు కార్తవీర్యార్జునివలె సహస్రబాహులుగల వారు. ఆర్యావర్త మహారత్నములు! భరతఖండతేజోనిధులు! బుద్ధివైశద్యబృహస్పతులు! ఈమె శారదాపరావతారమని యీమెకాళ్లుఁ గన్నులకద్దుకొనిన వారిప్పటికున్నారు. ఈమె భరతఖండవర్ధనమునకై యవతరించిన పరమతేజస్సని కొలిచిన వారిప్పటికున్నారు. సీతామహాదేవి పాదములయొద్ద మారుతి గూర్చుండునట్లు మహాభక్తిత్పరులై యొడలు ముడుచుకొని తలలువంచుకొని యర్ధనిమీలితనేత్రులై యొదిగి యడఁగి యడఁగి నిరంతరధ్యాననిష్ఠాగరిష్ఠతాపరవశత్వమున నీమెపాదము లయొద్దఁ దదుపన్యాసకాలమందు గూరుచుండినవారిప్పటికున్నారు. తమ్ముల కన్నము పెట్టక, యక్కసెల్లెండ్రి నాదరింపక యొక్కపైసపోయిన హోరిహోరునఁనేడ్చు కృపణాశిరోమణులను, గాశీపాఠశాలా నిర్మాణమహాపుణ్యకార్యమునకుఁ గాసులు సంచులు వర్షించిరి. ఆమె నార్యావర్తాదృష్ట దేవతగ భావించి బ్రహ్మరథమునుగూడఁ బట్టిరి.

వారే—అట్టివారే—అట్లుచేసినవారే—ఆమెపూజారులే—ఆమె దాసానుదాసులే—యిప్పుడు—శరపరంపరలుగ

వడగండ్లవానలుగ, బుంఖానుపుంఖములుగ—ఓ! హద్దుపద్దు లేక—విచ్చలవిడిగ—వచ్చినకల్పనలు రాని మనోద్దండత్వతో దూషించుచున్నారు. She has got only the gift of the gab but in other respects she is nothing" అని యొక్క మహానుభావులు—పలికిరి. గంగాతరంగనిర్ఘోష నీకాశమని మొన్న మొన్న జెప్పఁబడిన యీమె వావదూకతాపైభవ మివ్వాపు "Gab" కిందదిగినది? దివ్యజ్ఞాననిధియనియు, సత్యా వతారమనియు, దేశోద్ధరణదీక్షకంకణయనియు, నమృతస్వరూపి ణియనియు, నఖిలజనాజ్ఞానవిధ్వంసినియనియు, జన్మతారక జంగమ మోక్షలక్ష్మియనియు, సనేకసహస్రముఖముల నాసేతు హిమా చలపర్యంతము స్తుతిపాఠములను బార్థనాశ్లోకములను బడసిన యీమె నాల్గురోజులక్రిందట "Nothing" లోనికి జరజరజారి నది. ఎందుచేత? ఆమె యేదియో తప్పుచేయఁబడినట్లు భావిం పఁబడుటచేత—ఆమె తప్పుఁజేసియేయుండినయెడల నేలదానిని జేయవలసి వచ్చెను? ఆమె మనమందఱవలెనే మనుజస్త్రీ మెత్తిన దగుటచేత, మనుజులమగు మనమందఱ మసత్యమాడ నివారమేనా? ఆమెయసత్యమే యీడియుండినయెడల నంత యీమెయే యసత్యమేలయాడవలయు నని మీరందఱీమెను దూషించుచున్నారా?" "అంతయీమె అంతయీమె" యని ముండేలయనుకొనవలయును? అందఱవంటిదే యని యిప్పుడేల యుపేక్షింపవలయును? ఆమె యపరోక్షజ్ఞాన నిక్షేపమని ముంగుమిమ్మనుకొని గింతుబుచేయ మన్నదారెవ్వరు? ఇప్పుడు

మనయందఅవలెనే మాయాతిరోహితాత్మజ్ఞానశూన్యయని
కత్తులు నూరుమన్నవా రెవ్వరు? ముందు సత్యావతారమసి
యామెకాళ్ళుఁ జాగిలఁబడుమనిన వా రెవ్వరు? అసత్యమాడిన
దని యిప్పు డామెను గలపుపోటులు పొడుపుమనినవా రెవ్వరు?
దేవతాంశసంభూతయని ముందు తెయితక్క లాడుమనినవా
రెవ్వరు? మానుషికప్రమాద దోషసహితయని యిప్పుడు కొఱ
కొఱలాడుమన్నవా రెవ్వరు? ఆమె తప్పేచేసియుండినయెడల
నామె తప్పుచేయుటగాదు. ఆమె పరిమాదరహితమైన పరమ
స్వచ్ఛమైన పరబ్రహ్మతత్వమని మనమనుకొనుట తప్పు—
ఆమె వేదాంతవిద్యానిగ్రహమని యామెబండిని బుజముల
మీఁదఁ బెట్టుకొని మీరులాగినప్పుడు—నామె సర్వమానవుల
వలెనే పరిమాదయుక్తయగు కేవలమనుజకాంతయే—మిథ్యా
వాదిని యని యామె విగ్రహమును సహితము మీగోడలనుం
డనీయక వీథిలోఁ బారవైచినప్పుడుకూడ నామె కేవల మనుజ
కాంతయే.

లోపము మనదైయుండ దూషణ మామె కేల?
మనలో గూపాయకుఁ బదునై దణ్ణలవంతు జనమునకు
వివేచనశక్తి లేదు. ఎవ్వరో విదేశమునుండివచ్చి చక చక
లాడించిన యెడల మన మెంత విద్వాంసులమయిన
సరే! వెక వెక లాడుచు వెఱ్ఱిమొగములతో వారి ననుం
సరింతుము—ఇది మనస్వభావములో స్తంభప్రతిష్టనొందిన
పరిధానలోపము. మనము జదివినవిద్యలు కేవల ముదరపోష

ణార్థమై యుపయోగింపఁబడుచున్నవి. కాని బుద్ధిస్వాతంత్ర్యవృద్ధికై యుపయోగింపఁబడుట లేదు. అధీతవిద్యాకలాపముతోఁ దలలునిండినవి కాని హృదయములు నిండలేదు. ఈ తనుగూర్చిన పాఠము ముఖస్థమైనది కాని యాతకరస్థము కాలేదు. కాళిదాసు షేక్స్పియరు మొదలగు కవులగ్రంథముల లోని పాత్రముల ప్రకృతు లెట్టివో నిదర్శనుండిలేపి మనల నడిగినత్తునఁ జెప్పఁగలము కాని యనుదినమును గన్నులు దెరచి మనము చూచుచుండు జనుల ప్రకృతుల నిర్ణయింప లేము. విద్యాజ్ఞానతీర్థము విద్యాజ్ఞాన తీర్థముగనే—అనుభవ పరిసాద మనుభవపరిసాదముగనే యున్నది. జ్ఞానము లేదు. అనుభవము లేదు. చదువు లేదు. చర్య లేదు. నేర్చినవిద్య ననుభవములోఁ బెట్టి రూపాడించి రూపాడించినఁ గాని వివేచన (Judgment) కలుగదు అంతవఱకు మనలోఁ జాలమంది కోపికె లేదు. వేళ లేదు. వివేచనశక్తి సంపాదింపఁదగినదనుచింత కూడ లేదు. సప్లిమెంటల్ ప్రతివాది జ్ఞానముతో న్యాయ వాదికి సంతఖర్చు జరుగునుండఁగా ,,కాన్‌స్టీట్యూషనల్,, చిలుకపలుకులతో గణితశాస్త్రజ్ఞానకుఁ గదుపు నిండుచుండఁగా ,,సలూషన్ రెక్టెడ్ హైపోథిసిస,,తో సయిన్సు బియ్యే, ఫిలాసఫీ బాధను దప్పించుకొనుచుండఁగా, ,,బర్కిలీసిలాజిజంతో,, న్యాయశాస్త్రబ్రహ్మచారికిఁ బిక్కలోనికిఁ బెండ్లాము దొరుకు చుండఁగాఁ జదివినవిద్యల ననుదినమును నెమరునకుఁ దెచ్చుకొని యాజ్ఞానమును జర్యలో నుపయోగపరచి నడువడినిఁ గట్టుదిట్ట

పరచుకొని అధీతస్వల్పగ్రంథజన్యజ్ఞాన సాహాయ్యమున సత్యం తవిపులమైన బాహ్య పరిపంచగ్రంథమును నంతకంటె విపుల తరమైన యాంతరప్రపంచగ్రంథమును బట్టుదలతో జదివి బుద్ధికి స్వాతంత్ర్యమును వెన్నెముకను నిర్ధారణ శక్తిని సంపా దించుకొను మహాకష్టమును జనులు పడవలసిన యావశ్యకత యేమున్నది? మన కిదివఱకుఁ గలిగిన విద్యాలవల న గ్రొత్త యంశములు గ్రొత్తపద్ధతులు గనిపెట్టుట లేకపోయినఁ బోనిండు. గంటయేదో లొడుగేదో! తులసియేదో కుక్క పొగాకేదో, గృహదీపమేదో కొఱవిదయ్యమేదో నిర్ణయించు కొనుటకుఁ దగినంత బుద్ధిస్వాతంత్ర్యమైన సంపాదించుకొనక పోయినపిమ్మట స్వభాషల నెంగిలిగుంపునములచే పస్తుపెట్టి యితరవిద్యల నీనామములనమ్మ నేర్చుకొనిన లాభమేమియో మన బోధపడకున్నది. గ్రంథస్థజ్ఞాన మెంతయైన మనకున్నది. మన లోఁజాలమందికిమాత్రి ముండఁదగినదేదో—అదిలేదు. ఎందు కొఱకీవిద్యలో—అదిలేదు. "Our present grievance does not seem to be the want of taste but of common sense" అని అడ్డిసన్ను చెప్పినట్లు కొంచెము హెచ్చుతగ్గుగ మనస్థితి యున్నది.

పురాణపఠనము

ఆంగ్లేయభాష నేర్చిన హేతువుచేత నాంగ్లేయపద్ధతులు నాంగ్లేయమర్యాదలుహృదయమందు నాటుటచేత నాంగ్లేయ నాగరకతాపరిభావ మాపాదశిరఃపర్యంతము రక్తమందుఁ బ్రవహించుటచేత నాంగ్లేయస్వరూపస్వభావచేష్టానుకరణమే మహాఘనత యనుకొనుటచేత మనము చిరకాలమునుండి బుద్ధిపూర్వకముగ నిరాదరించి తృణపాయముగ విసర్జించిన మనపూర్వాచారములలోఁ బురాణపఠన మొకటి. కొలఁదికాలము క్రిందట పల్లెగ్రామమందు రామభజనచేయు చావడిలోనో మట్టిచెట్టు క్రింద వేయఁబడిన మట్టిదిన్నెపైననో మునసబుకరణముల రచ్చసాలలోనో రాత్రి యెనిమిదిగంటలసమీపమున బ్రాహ్మణులు, నబ్రాహ్మణులు, వృద్ధులు, బాలురు, పురుషులు, స్త్రీలు, సావకాశముగాఁ గొంతసేపు కూరుచుండి నిష్కల్మష హృదయములతో నిశ్చలదీక్షతోఁ బురాణము వినుచుండెడివారు. పల్లెటూరిబాహాటపాంచాలశయ్యలతోఁ బౌరాణికుఁడు గంభీరకంఠస్వరముతో నట్టి నిశ్శబ్దసమయమున భారతమో రామాయణమో భాగవతమో సార్థముగాఁ బఠించుచుండఁగా నామాకథాసందర్భముల ననుసరించి నవ్వువారు, నేడ్చువారు, వీరావేశమొందువారు, దుష్టులను దూషించువారు, శిష్టులను

భూషించువారు, కృష్ణాకృష్ణాయని తాత్కాలికభక్తితో నటి
చువారునై. పురాణసభయంతయు నొడలుతెలియని పవిత్రా
నుభవములో నోలలాడుచుండెదిగదా! అట్టిదినములేవి? అట్టి
గ్రామములేవి? అట్టిపురాణకథకులేరీ? అట్టిమనస్థితులేవీ?
మనపూర్వనాగరకతతోడిబాటు మనపూర్వైశ్వర్యములతోడి
బాటు మనపూర్వసునతలతోడిబాటుమనసుదినములతోడిబాటు
నవికూడ బూర్వపక్షములైనవా? అవికూడ బూర్ణానుస్వా
రములయ్యెనా? ఆహా! ఎంతకష్టము!

ఉదయముమొదలు సాయంకాలమగువఱకు బ్రొద్దిజన
మునకేదో కాంక్ష. ఏదోదేవులాట. ఏదోచిక్కెక్కదగద! ఒక్క
గడియనేపైన నిశ్చలముగ నీశ్వరధ్యానము చేసికొనుట కవ
కాశములేదుకదా! కుండలోబియ్యము నిండుకున్నవనియో,
నగలులేక భార్య కూతినుడుచుకొని పండుక్కొన్నదనియో,
పరిపాలకుడగు ప్రభువుమొగ మెట్టఁబడినదనియో, కన్న
పుత్రునియెడలు వెచ్చఁబడినదనియో, పరశురామకటాక్షు
మింటిపైకి వచ్చినదనియో, విడిఖైదుకై యప్పులవారు తన
పైకి "వారంటు" తెచ్చిరనియో, యెందులకో—మఱెందు
లకో—జాగ్రదవస్థలో నందఱు పాదుషా మొదలుకొని పక్కీరు
వఱకు—లోలోపలనో, కూనురాగముతోనో బారుమని పై
స్థాయిలోనో యేడువవలసినవారేకద! వారినిగొట్టియో, వీరిని
దిట్టియో, హస్తలాఘవముచేతనో, కనుకట్టుచేతనో, డాఁబు
స్యముచేతనో, దైన్యముచేతనో, యేలాగునను యొకలాగునఁ

బగలెల్లఁ గాలక్షేపమగుచున్నది. బ్రిదుకునకై పాకికులాడు టిట్లుండఁజాలకు సహజముగా నున్నదేకద!

పాణిగ్రాహికోఁజాలకు పడుచున్న యీపాటులతోఁ బగలు వ్యర్థమైనట్లే రాత్రికూడ వ్యర్థమైన యెడల బ్రితు కంతయు వ్యర్థమగునని యెంచి మనపూర్వులు పవిత్రమైన నీపురాణపఠనమర్యాదను స్థాపించిరి. ఇందువలన నొక్కసారి సామీప్య సామీప్య సాలోక్య సాయుజ్య మోక్షములు కర తలామలకములగునని వారి యభిప్రాయముకాదు. అసంతుష్టి మగు మనస్సునకు—సంతాపోపహతమగు మనస్సునకు—కష్టపరంపరలందు గడగడలాడు మనస్సునకు—పుణ్యకార్యము లందు దీక్షలేని మనస్సునకు—చిక్కిత్తిపైఁ గప్పదాటులువేయు మనస్సునకు—ఒకగడియసేపైన—పురాణకాలక్షేపము జరుగు రవ్వంతసేపైన—సంతుష్టి—శాంతి—ధైర్యము—సత్కార్యా చరణాభిలాష—మహాకార్యచింతాదూరత—కలుగుటకై యిట్టి సదాచారము పూర్వులచే నియమింపఁబడి యుండవచ్చును. ఏడవమాసము చూలుజాఱిపోయిన యిల్లాలు పురాణపుఁజాప డికిఁ బోయి కన్ననూర్గుఱుకొడుకులు కాటఁగలిసిపోయిన గాం ధారిచరిత్రమును విని కాసంత శాంతినొందదా? పాల్గుత్తెగక కట్టయెుకరు రోఁకలి యొకరు చేతఁబుచ్చుకొని యొకరిపైనొక్క రుంకింప సమకట్టిన సోదరులు కురుక్షేత్రయుద్ధగాథ ప్రత్యక్ష ముగా జరుగుచున్నట్లున్న మట్టిచెట్టుతిన్నపైకిఁ బోయి యీ ర్ష్యలనువదలి కట్టలనుకత్తులను సూలఁబాఱవైచి యంతకంటె

హానికరములగు 'కోర్కెలను' విసర్జించి సమంజసముగా సామ
రస్యముగ దగవులను జక్కగజేసికొనుట కూహాముగలవా
రగుదురుకదా! చక్కనిచుక్క నెక్కడనో చూచి దానినెటు
లైన సంగ్రహించుకొనివచ్చి సౌఖ్యవారాశి నోలలాడవలయు
ననియుట్టిపాటలూరుచుండుకాంతాలోలుడురావణాసురునిగతిని
రచ్చచావడిలో విని రవంతసిగ్గును బుద్ధిని నీతిని దెచ్చుకొని
పరిపర్తింపఁ బ్రియత్నించుననుగదా! ఇటులే—ఇటులే తామే
గొప్పవారు కారు తమకంటె గొప్పవా రనేకులున్నారనియుఁ
దామే బుద్ధిమంతులు కారు తమకంటె బుద్ధిమంతు లనేకు
లున్నారనియుఁ దమవే కష్టములు కావు తమకష్టములకంటె
సహస్రగుణము లధికములగు కష్టములు పూర్వులకుఁ గల
వనియు, నట్టివారట్టి కష్టములలోఁ దమవలె డిల్లపడక, పేలి
పోక, యేడ్వక, సహనబుద్ధితో, శాంతితో, ధైర్యముతో,
బుద్ధినిశ్చలత్వముతో నాకష్టముల నెమరొక్కని వానితో నూపు
లాటలు, రాపిళ్ళు పడిపడి పౌరుషమును వదలుకొనక తనువు
పరిపంచమునందు మనస్సుభగవంతునియందులగ్నముచేసి కష్ట
ములను బాసి కృతార్థులైరనియుఁ బురాణశ్రవణమున జనులు
నేర్చుకొందురు ఇదిగాక రాజనీతులు, సేవకనీతులు, వ్యవహార
నీతులు, పతివ్రతాధర్మములు, వైరాగ్యపద్ధతులు, మతసంప్ర
దాయములు, కర్మభక్తిజ్ఞానరహస్యములు, మోక్షమార్గ
ములు—ఇంకనెన్నో వారి హృదయములఁ బ్రవేశించునుగదా!
స్వల్పములగు మతసంసారకష్టములను మఱచిపోయి గుడుగుడు

గుంచమూలాడు తమచిత్తములను విశాలముచేసికొని సత్యాసత్య
ములనడుమఁ దప్పటడుగులనువేయు తమబుద్ధులను దిద్దికొని
హృదయశాంతిని గొంతవహించి యాపదలలో సహనబుద్ధి
యుంచుకొనవలయునని స్వల్పదీక్షనుబూని సంతుష్టమనస్కులై
ప్రశాంతముగాఁ గొంతప్రాపంచికవైముఖ్యము నొందిన హృద
యములతోఁ బురాణమైనపిమ్మట యింటికేగి సుఖముగా నెదఁ
జేయివైచికొని వారు నిద్రింతురు. అమ్మనారికి హనుమంతుఁడు
శ్రీరామ ముద్రికనిచ్చుచు రామభక్తిచే నాభక్తశిఖామణి
యొడలు తెలియక తాండవించుచున్నట్లో.—అగిడము నివా
రించుట కమ్మకట్టిన తోలీడ్చుకొని పోవుచున్న శిఖిపించశిరో
భూషణుఁడైన వెన్నముద్దకృష్ణునో ఆహా! జన్మములు కృతార్థ
ములగునట్లు--వారు స్వప్నములఁగాంచి మహానందముస దైవ
నామస్మరణముతో మేల్కాంతురుకదా!

మనలోని పూర్వవిద్యావంతులు నాగరకతకలవారు
కారనియు నెంతసేపు స్వలాభమునకై విద్యనేర్చినవారేకాని
పరోపయోగమునకై విద్యాప్రదానము చేసినవారు కారనియు
నసూయాపరులనియు నధమజాతులవారి యజ్ఞానమును బో
గొట్టుటకుఁ బ్రయత్నించినవారు కారనియు నిప్పుడొక్కనింద
వారిపైఁ గలిగినది. రాత్రిపాఠశాలలుపెట్టి యిప్పుడట్టిజాతుల
వారియజ్ఞానమును బోఁగొట్టఁ గొందఱు ప్రయత్నములఁజేయు
చున్నారు. రాత్రిపాఠశాలలను కొత్తయేర్పా టిప్పుడు కల్పిం
చితిమని మనవా రనుకొనుచున్నారు కాఁబోలు! మన పూర్వ

లకుఁ బురాణపఠనశాలలే యీమినీపాఠశాలలు. ప్రతిగ్రా మములోనున్న సర్వజనులే—జాతివయోలింగభేదము లేకుండ పాఠశాలలలోని శిష్యులు. పౌరాణికులే గురువులు. పురాణము లే పఠనగ్రంథములు. కాని యిప్పటి నిశాపాఠశాలలలోవలె, ఏ, బి, సీలు పూర్వపాఠశాలలలో మనవారు బోధింపలేదు. ఏబిసీలే చెప్పవలెనన్న మాటయేమి? అవి చెప్పిననేకాని విద్య కాదా? మనదేశస్థితి కనువైన విద్యను మనవారు బోధించిరి. మనతత్వములు కెక్కవలసిన విద్యను మనకు బోధించిరి. మనజాతీయమహావీరుల చరిత్రలు మనకు బోధించిరి. మన జాతీయమహాపవిత్రవ్రతల కథలను మనకు బోధించిరి. ఇంత కంటె నేమి యుపదేశింపవలయును? సంతుష్టికంటె సౌఖ్యము లేదని చెప్పిరి. ధర్మమే జయించునని యుపదేశించిరి. సత్యవ్రత ముకంటె వ్రతము లేదని యుద్ఘాటించిరి. వ్యవసాయపుస్తకమును వివ ర్జింపుమని చెప్పిరి. ఆంతరశత్రువులను నిర్జింపుమని శాసించిరి. పరిపంచము మిథ్యయని సూచించిరి. ఇంద్రియనిగ్రహమునకుఁ సాధనముల నుపన్యసించిరి. భక్తివలనఁగాని జ్ఞానమువలనఁ గాని మోక్షము ప్రాప్తించునని యానతిచ్చిరి. ఇంతకంటెఁ గావలసిన బోధ మేమున్నది? ప్రపంచమున సద్గుణగరిష్ఠుఁడై యుండవలసిన వానికిఁగాని ప్రపంచమును వదలి యోగనిష్ఠుఁడై యుండవలసిన వానికిఁగాని యింతకంటె బోధన మేమికావలసి యున్నది? ఇక నాంగ్లేయభాష రానిలోప మేమున్నది? వారి సారస్వతములోఁగాని తదితరమహాజాతుల సారస్వతములలోఁ

గాని యింతకంటె బ్రిబలబోధము లేమున్నవి? ఇంతకంటె మహత్తరాదర్శము లేమున్నవి? ఒక్కయసత్య మాడలేక రాష్ట్రిమును వదలి యడవులపాలై యష్టకష్టములఁబడి లేని ఋణము తీర్చుటకై భార్యను దాసిగానమ్మ్రొని తన్నుఁ జండాలునకు విక్రయించుకొని యేకపుత్రమరణమును లక్ష్యపెట్టక తప్పెఱుఁగని భార్యను జేతివాఁదుగ ఖండించుటకుఁ సిద్ధపడిన సద్గుణనిధియైన సాహసఖనియైన సత్యావతారమైన హరిశ్చంద్రునినంటి మహాపురుషుఁ డితరపరిపంచ సారస్వతము లన్నిటిలో నెందఱున్నారో యెఱుఁగరా? ఏకాదశీవ్రతమున కొక్కదినమైన భంగమువచ్చుట కిష్టపడక కన్నయొక్కకొడుకును గత్తితో గఱుక్కున వేయుటకు సిద్ధపడిన సాహసశాలి, ప్రిబల దీక్షాదక్షుఁడు భగవత్పాదారవింద నిశ్చలభక్తియుక్తుఁడగు రుక్మాంగదునివంటి మహామహుఁ డుద్భవించుటకు మనయార్యావర్తదేశమే తగునుగాదా? అట్టిదేశమునఁ బుట్టిన మానవు— అట్టిజాత్రిలోఁ బుట్టిన మనుజు— ఇప్పుడేమి చేయుచున్నాము. పురాణపురుషులు వట్టి Fools అనుచున్నాము. తత్ప్రవిత్రిచరిత్రిములు తలతోఁకలేని తప్పుడు కథ లను చున్నాము. పురాణములు కట్టుగట్టి మూలఁబాఱవైచినాము. వానిని జదువఁ దగదు. విశ్వసింపఁ దగదు. స్పృశింపఁ దగదు. ఇంతతో స్వదేశాభిమానము స్వభాషాభిమానము స్వజాత్యభిమానము సంపూర్ణదశకు వచ్చినవి. ప్రిఁతపీఁచుకాకితములపైఁ బరువడివాఱిన ‘పరమదయాకర’ యను పద్యమునకు ‘బ్రౌను’

నిఘంటు సాహాయ్యముసనైన సర్థము విడకున్నది. ఎవరికి? పెల్లీకిబ్రౌనింగునకు సునాయాసముగా వ్యాఖ్యానమొసర్వఁగల యాంగ్లేయశారదావతారములకు—కై వెవ్వారని యడుగ నాతనిచరిత్ర మామూలాగ్రిముగఁ దెలుపఁగల చరిత్రజ్ఞాన నిధులైనఁ గర్ణ్ డెవ్వరని యడుగఁ గ్రిందువిూఁదగుచున్నారు. ‘మార్లో’ వ్రాసిన నాటకము లేవనఁగ గుర్కిక్రదిప్పక చెప్పఁగలవారైన మాలతీమాధవీయ మెవరు వ్రాసినారని యడుగ మాటలాడ లేకున్నారు. ఆంగ్లేయభాషా సారస్వతములోఁ బాండిత్యము సంపాదించుకొనఁ గూడదని నాయభిప్రాయము కాదు. సంపాదించు కొనవలసినదే. శక్తివంచనము లేకుండ సంపాదించు కొనవలసినదే. ఎప్పుడు? మవజాతీయ మహాపురుషుల చరిత్రములు మనము తెలిసికొనిన పిమ్మట—మనజాతీయ మహాకాంతామణుల మహోత్కృష్టచారిత్రములను మనము తెలిసికొనిన పిమ్మట—ఐహికాముష్మిక సౌఖ్యప్రదములైన మన యితిహాసములలోని పురాణములలోని కావ్యములలోని జ్ఞానామృతమును గ్రోలినతరువాత—అంతేకాని అరుంధతి మగఁడెవరో మన మెఱుఁగక పోయినతరువాత “హెన్రీ దిథైతు” కెందఱుభార్యలో తెలిసికొననేల? చిత్రికూటపర్వతమున జాబాలి చేసిన బోధమునకు శ్రీరామచంద్రమూర్తి యెట్లు ప్రత్యుత్తరమిచ్చినాఁడో మనకుఁ దెలియకపోయినపుడు Plato’s Dialogues తలకెక్కించుగ నప్పఁజెప్పిన నేమివినియో గము? శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రసభలో రాయబారపుఁబలుకు

నెంతసందర్భముగా నెంతసమీచీనముగా నెంతమధురముగా నెంతయుక్తియుక్తముగాఁ బలికెనో యెఱుఁగమని మనకు పార్ల మెంటులో Gladstone గారి Budget speech వచోవిధేయమై యున్నదేమి ? మనపూర్వదేశస్థితిని గూర్చిన గ్రంథములు మనకు మొదటఁ గావలయును. మన పూర్వనాగరకస్థితిని గూర్చిన గ్రంథములు మనకు మొదటఁ గావలయును. మన జాతీయతత్వమూఁతోఁ జేరిన గ్రంథములు మనకు మొదటఁ గావలయును. సహనము సౌభాగ్యము సత్యము శాంతి శమము మొదలగునవి బోధించు మనజాతీయ సారస్వతమును వదలిన పిమ్మట జాత్యైకమత్యముండుట కవకాశ ముండునా? ఆత్మగౌరవాది సద్గుణపరంపర యధికముగనుండుట కవకాశముండునా? ఆత్మగౌరవము తగ్గినపుడు పరగౌరవము తగ్గుట యాశ్చర్యమేమి? జాత్యైకమత్యమునకు జాత్యభివృద్ధికి దేశాభిమానమునకు పురోభివృద్ధికిఁ గావలసినది పురాణపఠనము.

అట్టిపవిత్రములగు పురాణములఁ జదువక రాత్రి భోజ నమైనపిమ్మట Mail పత్రికారాజమును దీసికొని దానిలోని యుద్ధవార్తలను దీక్షతోఁ జదువుచున్నాము. లేసి మొడల మిగు లనాత్రమతోఁ జలింపని దృష్టితో Reynold's Novels జదు వుచున్నాము. చదివిచదివి నిద్రించుచున్నాము. పక్కలోని భార్యను దొంగలెత్తుకొనిపోయిరనియో పైనుండి 'బాంబు' పడుటచే నిల్లుకాలిపోవుచున్నట్లో కలలఁగని యేడ్చుచు లేచు చున్నాము. పురాణశ్రవణమైనపిమ్మట శాంతచిత్తులమై

సౌఖ్యముగ నిద్రించి స్వప్నములో జానకీజాని చరణారవింద ములఁ జూడవలసిన మనము దిక్కుమాలిన జర్మనుల శవము లను జూచుచున్నాము. దురదృష్టము! పురాణశ్రవణపఠనాదు లను మానివైచిన మనకింతకంటె మంచిగతి కలుగునా? మన దేశమున కింతకంటె నున్నతదశ గలుగునా? మనభాష కింత కంటె మహాపదవి కలుగునా?

ఆంధ్రోద్యమము పరిబలియున్న యీదినములలోనైన స్వరాజ్య పరిపాలనావిషయకములగు నధికారములవి కావ లయు నివికావలయునని వాదులాడుకొను నీదినములలో నైన భాషాభివృద్ధిమాట నెవ్వరు తలపెట్టకుండనున్నారే! జాతీయభాషాగ్రంథపఠనమును గూర్చి యెవ్వరును మాచ్చటిం పకుండనున్నారే! వింత! భాషాభివృద్ధి యైనఁగాని దేశాభివృద్ధి యెక్కడిది? భాషాగ్రంథపరిజ్ఞానము బహుళముగా సధమజా తుల కంగటకు వ్యాపించినఁగాని పరిపాలనాతంత్రమేమిసొగసు? అట్లొనర్చుటకుఁ బురాణపఠనముకంటెఁ బరిబలతరసాధన మేమున్నది? కావునఁ బరితిగార్మిమములో వీథిపురాణము లారం భింపవలసియున్నది. ఆస్థలమున కన్నిజాతులవారు రావలసియు న్నది. వ్యాసవాల్మీకివసిష్ఠవిశ్వామిత్రాదిబుషులు మనకిచ్చిన యమూల్యధననిక్షేపమును సోదరులమగు మనమందఱము విచ్చలవిడిగాఁ బంచుకొనవలసియున్నది. పంతులుగారూ మీ కుమారుఁ డేమిచదువుచున్నాఁడని యడుగ 1st Form ప్యాస యినాఁడన్నమాట యనక భాగతము చదువుచున్నాఁడని

పరిత్యుత్తర మెప్పుడువచ్చునో యప్పుడు దేశమున కదృష్ట
దినము లారంభమైనవని గ్రహించుకొనవలయును. భాష
యడుగంటిన నేదేశమునకైన నిదివఱ కదృష్టము పట్టినదా?
ఇకముందు పట్టునా! వీనిపురాణములకుఁ బోలేనివారింటిలోఁ
బురాణశ్రవణ మొనర్పవలయును. అప్పుడు దేశమునకుఁ బూ
ర్వమహోన్నతదశ గలుగును. అప్పుడు పూర్వసంపదలు సిద్ధిం
చును. పూర్వసంపదలు వచ్చుట సందేహమందురా? సంపద
లను దలపైఁదన్నిన సంతుష్టివచ్చును. ఎటులైననేమి?

విమర్శావర్శ విమర్శాదర్శము



''విమర్శాదర్శ'' యను పేరఁబుట్టిన వ్యావహారికభాషా గ్రంథముపై నీగ్రంథము విమర్శమై యున్నది. అందువలన దీనికిట్టి పేరుంచవలసి వచ్చినది. ''విమర్శాదర్శ'' యనుగ్రంథ మాంధ్రభాషలో వింతగ్రంథ మని తద్గ్రంథకర్తయగు మ. రా. రా. శ్రీ. బుట్టా శేషగిరిరావుపంతులుగారే సెలవిచ్చి యున్నారు. ''విషయము మన తెలుగున్నా రిదివరకు ఎరగనిది. ఈఅంశములు చెప్పే ఇతరగ్రంథము నేనెరిగినంతవరకు తెలు గులో లేదు. కొత్తవిషయము ఎత్తుబడిచేసి''.....అని వారు ''ముందుమాట''కఁ గ్రిందిమాటలుగా సెలవిచ్చియు న్నారు. తెలుఁగువా రిదివఱ కెఱుఁగని యీవిషయమును మనసునఁ బట్టించుకొనుట, తనజాత్రికంత్రయు భాషలో నొక్క టియేయైన యీగ్రంథములోని యంశములను బోధపఱచు కొనుట, నియమశూన్యనవీనాంధ్రభాషాశైలి కలవాటుపడి వాక్యసమామ్నాయమును సమన్వయమును జేసికొనుట తాత్ప ర్యము విడినపిమ్మటఁ బూర్వోత్తరసందర్భములను గనిపెట్టుట, దానిపై గుణదోషములను విమర్శించుట, మొదలగు మహా కార్యములు చేయుటవఱ కెందులకు? అగత్యమూరమువఱకుఁ

పోవు చెందులకు? ముప్పదియెనిమిది పత్రికములవఱకుఁ దిరిష్కా చెందులకు? కావ్యముయొక్క యాకుపచ్చనియట్టపై నూఁడవ సంఖ్యక్రిందఁ బెద్దయక్షరములతోఁ బ్రకాశించుచున్న 'విమర్శాదర్శ' యను పంచవర్ణసంపుటికేనీ! పండితులు—వ్యాఖ్యాన కర్తలు—కవిబ్రహ్మలు మహా మహోపాధ్యాయులు—గాని వ్యవాది శిఖామణులు—ఓ! ఎవ్వరైనసరే—అర్థము విడఁ గొట్టుఁడు! ఏదీ చూడుము! అద్దే! అన్వయమునకు సందిచ్చుటే? ఆలోచనమునన కంకుటే? అర్థమునకు లొంగుటే? అపూర్వ వ్యావహారికవాది వ్యాసఘట్టము!

ఎటులైనను దీనియర్థమును భేదించుతలఁపుతో నక్షర మున నొక్కఁడుచొప్పున మాలో నైదుగురము కూడితిమి. గ్రంథనామార్థవిమర్శనార్థమై చేరిన యీ 'పంచాయతి' లో నొకఁడు "హరిఃఓమ్" అని యిట్లారంభించెను. విమర్శ + అదర్శ కలిసి అకస్సవర్ణేతిసూత్రముచే విమర్శాదర్శమైనవి. ఆదర్శశబ్దమున కద్దమర్థము. కాన విమర్శమున కిది యద్దము. అనఁగ విమర్శవస్తుతత్త్వ మంతయు నద్దములో నీడవలె దీనిలో యథారూపమునఁ గనఁబడును. ఇది దీనియర్థమనెను. అంతట వేఱొకఁడు గొంతు సవరించుకొని "ఆదర్శశబ్దము స్త్రీలింగ మనుకొంటివా? గ్రంథకర్తగారి లింగభేదజ్ఞానము వంటిదే నీదికూడనా? "దర్పణేమకురావర్ణా" అను నమర వాక్య మిప్పటికైన నెమునకు రాలేదా? 'విమర్శాదర్శ'యను నట్టిది నష్టసమాసము. అపశబ్దసన్నిపాతము. నిరర్థకము-వట్టి

తప్పా. సుశబ్దమైన యెడల నర్థముండునుగాని యపస్వరమునకు రక్తియా? పాషాణమునకుఁ ద్రైలమా? అపశబ్దమున కర్థమా? ''విమర్శాదర్శను'' అని యుండవలయును గాని 'విమర్శాదర్శ' యని యుండఁగూడదు'' అని కంఠోక్తిగాఁ బలికెను.

అంతట 'సూతఉవాచ' యని వాదప్రారంభముచేసిన యాత్రఁడు రవంతతీండ్రిముతో ''గ్రింథక ర్తగారికంత యాధారము లేకపోలేదు. ''ఆదర్శ'' శబ్దమును జరిత్రాదులలోఁ జేర్చితినని యాత్రఁడు పలికినయెడల నీవేమి చెప్పఁగలవు?'' అనియెను

అటుపైని రెండవమాఱుపలికినయాత్రఁడే కొంత పరిహసించుచు ''చరితాదులలో గ్రింథక ర్తగారు దీనిని బడవే యుట గ్రామ్యవాదియగు తన్ను గ్రింథికవాదులమగు మనలోఁ బడవైచికొనుట కాని మఱియొకటికాదు. ప్రాచీనవ్యాకరణములను బరశురామప్రీతి సేయుటకే నిశ్చలదీక్షులు, బద్ధకంకణులునైన గ్రామ్యవాదులు తిరుగఁ జరితాదుల మొగమేమని చూతురు? చూడఁదగదు! శిలపెట్టఁదగదు! పలుకఁదగదు! మృతభాషాశల్యము మట్టఁదగదు! జ్ఞానాభివృద్ధి ప్రతిబంధకము! భాషాభివృద్ధిప్రతిబంధకమని యెంచి వ్యాకరణమును వారు తృణప్రాయముగ విసర్జించి గ్రామ్యవ్యాకరణసృష్టికై పండితబ్రహ్మచేఁ బ్రయత్నములు జరిపించుచుండ నిప్పుడు వారికి మనపూర్వచరిత్రాదులగొడవకావలయునా? నాస్తికుఁడు నాయసగారి తిరస్కార్యయసముంచునా? నాయనా! నీవెట్టిచే నీవట్లంటివి కాని వారికాత్రలఁపే యుండదు.'' అనియెను.

అంతట మొదటియాశ్చర్యమే ''వారికి లేకున్న లేకపో నిమ్మ! ''ఆదర్శశబ్దమును నేను జరిత్రాదులలోఁ జేర్చితిని. నీవేమి చెప్పెద'' వనియెను.

దానిపై రెండవయాతఁడు ''చేర్చుటకు నీవెవఁడవు? వలదని చెప్పుటకు నేనెవఁడను? మనమేమి సూత్రికారులమా? వార్తికకారులమా? భాష్యకారులమా? వ్యాఖ్యకారులమా? పేరుపొందిన కావ్యకర్తలమైన నగుదుమా? మనమా దానిసిఁ జేర్చుట? ఏమి! ఎట్టిపరిజ్ఞానాలులమైతిమి! ఏనుఁగు వహింపవల సిన బరువును బరిదుకునం దపేక్ష లేక బుద్ధిపూర్వకముగ మోఁదఁ బడవైచికొందుమా? ఎంతపరిజ్ఞానాలి—ఎంత శాస్త్రజ్ఞానసం పన్నుఁడు—ఎంతనిరాఘాటి కవనధారాపాకీణుఁడు—ఎంతవచ స్సౌందర్యమును గనఁబఱచి—ఎంతయౌచిత్యమును గనఁబ ఱచి—అప్పటి యెంతయావశ్యకతను గనఁబఱచి యొకచిన్న మాటను జరిత్రాదులలోఁ జేర్చి తనగ్రంథమున వాడును? ఆతఁడట్లువాడనీ! అంతమాత్రిమున నటి చరిత్రాదులలోఁ జేరునా? ఊహుఁ. తరువాతి పద్యకావ్యకర్తలలో—తరు వాతి గద్యకావ్యకర్తలలోఁ బేరుపొందినవా రెంద ఱాశబ్దము నట్లు వాడవలయును! మొదట నొక్కఁడు దానిమోఁదవైచిన చరిత్రాదికముదగ్రిపై నెందఱుగ్రంథకర్త లెన్నిమాఱులెంత కాలమా ముదగ్రినే వేయవలయును! అప్పటికదా యది చరి త్రాదులలో స్థిరముగఁ జేరి నాణెమగును! అంతేకాని యుబుసు పోక—యుత్తమభాషను ధ్వంసముసేయ నుద్దేశించి—పట్టుద

లయే కాని పరమార్థమును గణింపక—యెటులో పేరుపొంద నెంచి—నిజమైన భాషాజ్ఞానము లేక— యేతప్పుల తడకనో యల్లి—దానిలో నిది యే మదియేమియని శిష్టు లెవరైన నన్ని ప్రశ్నించినచో నది చరిత్రాదులలోఁ జేర్చితి నిది శకంధ్వాదులలోఁ జేర్చితినందువా? అటులైన నన్నితప్పులకు గతు లుండునే! ఇకఁ దప్పేమి! ఒప్పేమి! కావున నటు లెన్నఁడును జేయఁదగదు. నేనిప్పుడు కొత్తగఁ గవిత్వము నేర్చుకొని నూతనపరిస్తారమునఁ దిరిపాడియగు క్రొత్తపద్యమును గని పెట్టి—

"దర్పణమచ్చటిముఖ
సర్పంబగెచ్చటశిఖ
శూర్పణఖమ్మక్కుడు"

అని చెప్పసాహసింపవచ్చునా? "నీపాండిత్యముబండలు కాను! దర్పణము, సర్పము ముఖము ననుటకు మాఱుగాఁ బ్రతిశబ్దమునకు ముపర్ణలోపము నేల చేసితి" వని యెవ్వఁడైన నధిక్షేపింప మూటినిఁ గట్టుకట్టి చరిత్రాదులలోఁ బాఱవైచితి? అని నేనుబలుకఁదగునా? "వానిని చరిత్రాదులలోఁ బాఱవైచితిని సరే. "ఉండు" అను శబ్దమునకు "ఉడు" అని ప్రయోగించితివేమి" యని తిరుగ నాతఁడధిక్షేపింప "దీనిని "ఇఁకా" దులలోఁ జొచ్చివైచితిని. ఇఁక మాటలాడ" కని నేను మూర్ఖుఁడనై పలుకవచ్చునా? "ఇఁకాదు లాకృతిగణము కాదు; దానిలో నున్నవి మూఁడుశబ్దములే." యని యాతఁడు తిరుగ

సభిక్షేపింప ,,పోవోయి! నాయిష్టానుసారముగ నేను నాల్గన దియఁ జేర్చితిని. నీకు దిక్కున్న చోటఁ జెప్పుకో,,మ్మని నేనా తని నెమరొకనవచ్చునా?,, అని పలికెను.

ఈదీర్ఘపరిత్యుత్తరముపై మొదటియాతఁడేమియు మా టలాడక యూరకుండెను. అంత ,,పంచాయత్తి,, యొకనిమే షము మూకీభావమున నున్నది. అంతట మఱియొకఁడిట్లు వాద మారంభించెను. ,,విమర్శశబ్దము పుంలింగము; అది దీర్ఘాంతము కాదు. ,,కవిహృదయవిమర్శ,, యని వారు మూడవపుటలో హెచ్చిసియుండుటచేత విమర్శశబ్దము దీర్ఘాంతమని గ్రంథకర్తగారు భ్రమపడినట్లు తోఁచుచున్నది. కావున విమర్శా+దర్శకలిసి ,,విమర్శాదర్శ,, అను గూఢమును సిద్ధిం పఁజేసినవి. విమర్శాదర్శ యఁగ విమర్శమున కమావాస్య యని యర్థము. ఒకమానమునఁ జే సమావాస్యమానాంతత్రిథి యగుటచేత సమావాస్యకు లక్షితలక్షణచేత సవఘ్నియని యర్థ ముచెప్పవచ్చును. కావున విమర్శాదర్శయనఁగ విమర్శపద్ధతి పరిపూర్ణతకు హద్దనిస్పష్టమైనయర్థ,, మని యాత్రఁడు చెప్పెను అంతట మఱియొకఁడు,,ఏమియర్థమ! ఏమిసమర్థనము. ఎంతమూఢుఁడైనఁ దనగ్రంథమున కమావాస్యయనిపేరు పెట్టునా? బొమ్మజెముడుకంపయని పేరుపెట్టునా? కామది యని, రాగమంజరియని బుద్ధిమంతులు తమగ్రంథములకుఁ బేర్లుంచిరి కాని శాస్త్రయోగ్యపర్వము లగు త్రైపాక్షిక మాయ నూనపాణాత్మిక మనియు నెవ్వరైన నుంచిరా!

నామకరణవైఖరిసబట్టి నీవట్లనఁగూడదుకాని గ్రంథవైఖరిని బట్టి నీవట్లనుట తప్పుకాదు. అమావాస్యయని పేరుంచఁదగిన గ్రంథమిది కొంతయుగును. ఎన్నిమాఱు లోకవాక్యము చదివినను దానియర్థము గోచరింపదు. ఎంతశ్రద్ధతో నాలోచించిను సభిప్రాయము బోధముకాదు. ఈపుస్తకమును రెండుమాఱులు మనము దీక్షతోఁ జదివినను—మనము "తెలుఁగుల" మయ్యును—రవ్వంత భాషాపరిచయ మున్నవార మయ్యును—నాంగ్లేయభాషాజ్ఞానమును గొంత సేకరించినవార మయ్యును—నూతనసాంప్రదాయము లెఱుఁగనివారము కాకపోయినను—బఠించుటలో దీక్షాలోపము లేనివార మయ్యును—మనకు దీని యర్థము తెలియలేదని చెప్పటకు విచారమో—లేక సంతోషమో పొందితిమికాదా ? అర్థగ్రహణ సాధ్యమైన దీనితాళము "క్రొవ్వూరి" గారిచేతిలో నున్నదని గ్రంథకర్తగారివలననే తెలియుటచే నాదొరగారి పుస్తకములను సంపాదించి పఠించితిమికాచా? అంమూఁదనేకదా కొంత విడినది! వర్ణించినపద్ధతులు సుబోధములుగ నున్నను, వచనశైలిమాత్రము దురవగాహమైయున్నది. శైలిపరీక్షమాట ముందుఁ జూచుకొనవచ్చును. గ్రాంథికభాషకారుట్రాయి యని—కోఱుకఁబడదని—నిరర్థకమని దానిని జెడమడఁ దిట్టి సర్వజనబోధ్యమగునట్లు లెల్లరకుఁ దెలియఁదగిన వ్యావహారికభాషలో నిదర్శనమున్నకై గ్రాయుఁబడిన గ్రంథమిది! దీనిగతి యట్లున్నది. దీనిని జదువవలసిన గ్రాంథికులగతి యిటులున్నది. దీనినిగూర్చి తరువాతఁ బ్రస్తా

వింతము. నాయనా! నీవుచెప్పిన యమావాస్యాసంపర్కిదా
యము నామనస్సునకు నచ్చలేదు'' అని యనెను.

అంతట మిగిలినవారుకూడ నాయర్థము పొసఁగనేరదని''
చెప్పిరి. అంతట నింకొకఁడు తల పంకించి ''విమర్శ + అదర్శని
అని నేను బదచ్ఛేదమును జేసెదను. అదర్శ యనఁగ ''దర్శ''
కానిది. అనఁగఁ బూర్ణిమ. లక్షణచేఁ జందికయని యర్థము
చేసికొనవచ్చును. ''విమర్శకౌముది యని యర్థము.'' అని
యెను.

అంతట నొకఁడు ''నాయనా! మంచియర్థమునే చెప్పి
తివి. తనశబ్దము తప్పని గ్రంథకర్తగా రొప్పుకొనుటకు సిద్ధపడి
నను నీవొప్పుకొననీయఁకొట్లున్నావు? ''అదర్శ'' యనఁగఁ
బూర్ణిమ యని యర్థమా? మాసమునకుఁ బూర్ణిమ యని
యమావాస్య యని రెండుతిథు లుండినచో నీవుచెప్పిన యర్థ
ముసొసఁగును. ఈయర్థమును సాధింపఁదలఁచిన నీవు మిగిలిన
తిథులు నేమిసేయఁదలఁచుకొంటివో చెప్పుము. అదర్శ యనఁగఁ
బూర్ణిమ యని యర్థమే? సెబాస్! ఆయన బుట్టా శేషగిరి
రావుపంతులుగారు కారనఁగ వావిలకోలను సుబ్బారావుపంతు
లుగారని యర్థమా? గ్రామ్యవాదులలో నీయన—గ్రాంథిక
వాదులలో నాయన తప్ప మఱెవ్వరిదేశమున లేరా? వీరును
హారునుగూడఁ గానివా రెంద ఱున్నారు! నీవు చెప్పిన
యీయర్థము గ్రంథకర్తగారియెడల హెట్టియభిమానముచేఁ
జెప్పినావు. ఇటులే శ్రీరామమూర్తియెడల సంపూర్ణభక్తిగో

నెవ్వరో యొకరు తమరామాయణవ్యాఖ్యానమున నొకయర్థ
మును జెప్పినారు. ''అత్రపూర్వం మహాదేవం'' అను శ్లోక
ములో శ్రీరామచంద్రమూర్తి రామలింగప్రతిష్ఠ చేసినట్లుగా
వాల్మీకిమహర్షి స్పష్టముగ గంథోక్తిగబలికి యుండగ—
తాను వీరవైష్ణవుఁ డగుటచేత—తనకు శివుఁడు స్మర్తవ్యుఁ
గూడని, దర్శింపదగాని, దిక్కుమాలినవాఁడగుటచేత—తనకు
దైవమగు చక్రవర్తి తిరుమగనారు శివప్రతిష్ట చేసినాఁడను
మాట పైకిఁ బలుకుటచేఁ గాదుగదా చేసియుండు నేమో
యను నూహాపోహలమనసులోఁ బొడమఁటచేఁ దనకు నొడలు
చచ్చిన ట్లుండుటచేత—వాల్మీకికూడఁ గొంత శివపక్షపాతి
యేమో యను సందేహమునఁ గిలిగిన యసహ్యత యాతని
యందుఁ దనకుండుటచేత—సరళమై, వ్యక్తులమై, మకరంద
స్రుక్తుల్యమగు నామహర్షికవిత్వమును సంధిసంధుల విఱుగఁ
గొట్టుటకు జంకులేక యీ ''అత్రిపూర్వమ్'' అను శ్లోకము
నకే నా రొకదుష్టార్థమును జెప్పినారు. ''విమర్శ+అదర్శ''
అని నీవు చెప్పినట్లే ''అత్రపూరు+అమ్మహాదేవం (అపామ్
మహాదేవః)'' అని పదచ్ఛేదమును వారు చేసినారు. ''త్రిపు''
అనఁగా సీసము. ''అత్రిపు'' అనఁగా సీసము గానిది. అనఁగా
బంగారము. అని యర్థమును సాయించినారు. మిగిలిన
లోహము లన్నిటిని, మిగిలినవస్తుకోటిసంతను నీయన యేమి
చేసిరో తెలియదు. నాయనా! నీవు సాహసించి చెప్పితివి కాని
నీయర్థము సందర్భముగ లేదు. మహాదేవ శబ్దమునకు శంకరుఁ

డని యర్థము చెప్ప నిష్టము లేక యీ ఱొంకతిరుగుడును వా
రొనర్చిరి. ''అదర్శ'' యను శబ్దము వారి యభిప్రాయమున
లేనేలేదు. వారియభిప్రాయ మాదర్శమనియే కాని మఱి
యొకటి కాదు. ఏలయన నాకే ''ముందుమాట,, లో వెను
కటిపత్రికమున ''కాలక్రమేణ పండితులవ్యవహారములో కలి
గిన మార్పును యీవాక్యములనే, అద్దములో చూపినాను,,
అని వ్రాసి యున్నారు ఆయన తన తిప్పలుపడినప్పుడు
నీకీపట్టుదల యేల? ఊరకుండుము,, అని పలికెను.

అంతట సభ చిత్తరువువలె గొంతసేపు నిశ్చేతన్య
మయిన ట్లుండెను. నాయనలారా! నియమరహిత మయిన
వ్రాతలవలన లోకమునకెంతబాధయో చూచితిరా! లింగ
మును పిల్చిగి పూజరి వీరముష్టివాండ్రను గ్రుద్దుకొను మనిన
ట్లీగ్రంథకర్తగారు లింగమును భంగము చేసి పండితు
లను దలబాదు కొమ్మనినారు. ఇది యేటి న్యాయము!
గ్రాంథిక భాషానియమముల ననుసరించి యింతసేపటినుండి
యిందఱు గింజుకొన్నను దీనియర్థము విడిపోయినది కాదే!
శబ్దసౌష్ఠవము కొఱకు జూచిన యెడల నర్థము కుదురదు.
అర్థసందర్భము నపేక్షించిన శబ్దసాధుత్వము పొసగదు.
కాసముచే బాధపడుచున్న వానికి గ్రహణిరోగము కలిగిన
ట్లున్నది. కాసమును దగ్గింప మందీయ గ్రహణి యెక్కువ
యగునుం గ్రహణికి మందీయఁ గాసము హెచ్చగును. ఇట్టి
యపాయకర మగునంశ సిద్ధించినది. ఇది భాషకు మహా

ప్రారబ్ధము. వ్యావహారికభాషలో గ్రంథములను ప్రాయఁదలఁచినవారు వాడుకలోనున్న మాటలనే—కూటికి గుడ్డకక్కఱకువచ్చు కొలఁదిమాటలనే—లెక్క డొక్కలుపయోగించు తక్కువమాటలనే—తత్సమపదములజోలికిఁ బోక—వానికి దూరముననుండి యొక్కసమస్కార మర్పించి—గుడుగుడుగుంచముగఁ—జర్వితచర్వణముగ—గ్రామ్య పదములనే యుపయోగించి గ్రంథములను వ్రాయరాదా? అది పనికి రాదు. పాండిత్యపరికర్షమునకై—గ్రంథవిషయగౌరవార్థమై—వ్యావహారికభాషా దారిద్ర్యనివారణార్థమయి— తత్సమ శబ్దములను విచ్చలవిడిగా నుపయోగించు చున్నారు. ఉప యోగింపక తప్పదు. ఇక రాధార మేమున్నది? అట్లుప యోగించుచున్నవారు వాని కేర్పడిన నియమములతో వాని నుపయోగింపఁగూడదా? అది పనికి రాదు. వ్యావహారిక భాషలో వ్రాయుచున్నామను పేరు నిలువఁబెట్టుకొనుటకు వ్యావహారిక భాషాపద నియమములు— అనఁగా నసియమ ములు—ఆపదములతో లంకె పెట్టుచున్నారు. చెప్పు మీసా లకు మూతివిసాసాలకు ముడి పెట్టుచున్నారు. నోటిలో సిగ రెట్టు నెత్తిమీఁద శరకోపము! ఈయనుచితాసందర్భతి దూష్యసాంకర్యమునఁనే యీమహానర్థము భాషకుఁ గలిగి యున్నది. గ్రామ్యభాష కాదు. గ్రాంథికభాష కాదు. దిక్కు మాలిన కంచరగాడిదవాలకములోనికి దిగుచున్నది. ఈమాట లనే శ్రీరావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులుగారు

స్థిరపఱచిరో లేదో చూడుఁడు. ''వ్యావహారికభాష అన్నది కేవలమూ సంభాషణభాష కాదు. కాని దానికి దగ్గిరగా వుంటుంది. వాగ్రే విషయమునూ, వాగ్రేమనిషినీ పట్టి కావ్యభాషలోని ప్రయోగములు యెక్కువగాదూరి వోక ప్పుడు వ్యావహారికభాష కావ్యభాషను పోలవచ్చును. మఱి ఒకప్పుడు సంభాషణభాషవలె కావచ్చును'' అని వారు ''నిజమైన సాంప్రదాయము'' న సెలవిచ్చినారు. వెనుకనుండి చూచిన సాహేబు ముందునుండి చూచిన సాతాని వ్యావహారికభాష కేమి విచిత్రమైన నిర్వచనమును వాగు చేసినారు! అది కథనుబట్టిభేదించును; కంటినిబట్టి భేదించును; కలమునుబట్టి భేదించు నని వారియభిప్రాయము. ఇంత సందిగ్ధగూపమై— యింత సంకరగూపమై వ్యావహారికభాష యుండ ''ముండా ముత్తయిదువా కాని కొత్తకావ్యభాష ఒకటి కల్పించి'' యని మీఁదుమిక్కిలి గ్రాంథికభాషను వీరు తిట్టుచున్నారు. ఇంతయే చాలు! వీరి యసందర్భపు వ్రాఁతలను గూర్చి యిట విమర్శించుటకు మాకుఁ దావు లేదు.

ఒకవేళ నాదర్శశబ్దము వ్యావహారికభాషలో వాడఁబడుచున్నదేమో? అంచుచేతనే గ్రాంథకర్తగారు దాని గ్రాంథికరూపమును బఱగణింపక వ్యావహారికరూపమును బ్రయోగించిరేమో యని వాదమువరుసను యోజింతము. మాబోఁటిద్దఱు విశాఖపట్టణము గంజాముజిల్లాలు నెఱుఁగుదురు. ఒకఁడు కృష్ణా గోదావరీ గుంటూరుజిల్లాలు నెఱిఁగినవాఁడు.

ఒకడు నెల్లూరుజిల్లా నెఱిగినవాడు. ఒకడు బళ్ళారి కడప్పా లుజిల్లాలు నెఱిగినవాడు. ఈయెనిమిదిజిల్లాలలో నీయాదర్శ శబ్ద మెచ్చటను వాడుకచేయఁబడుట లేదని మేము నిశ్శంక ముగాఁ జెప్పఁగలము. ఎకఁడ వాడఁబడుచుండఁగ గ్రంథ కర్తగారు వినిరో వారికే తెలియవలయును.

"ఆదర్శా" యని దీర్ఘాంతశబ్దము సంస్కృతములో లేదయ్యెను. అందువలన నిది గ్రాంథికశబ్దము కాదయ్యెను. "ఆదర్శ" యను శబ్దము వ్యావహారికభాషలో లేదయ్యెను. అందువలన వాడుకపదమును గాదయ్యెను. కానిచో గ్రంథ కర్తగా రెందులకు వాడినారు? ఏమి యోజించి వాడినారు? ఏమియును లేదు. తనయిష్టానుసారముగ వాడియుందురు. తన యిష్టమే? తనస్వాతంత్ర్యతయే? శబ్దసృష్టియే? కవిబ్రహ్మత్వమే? ఎవరిమట్టుకు వారే యిట్టిశబ్దసృష్టి చేయునెడల భాషా బ్రతుకు కేమికావలసినది? తానుఁ బలుకఁదలఁచినది శబ్దమగునో కాదో చూచుకొనక నక్కఱలేదా? అది యేభాషాశబ్దమో పరిశీలించుకొనక నక్కఱలేదా? దాని కర్థవిచారణము కాసంత యైనఁ జేయనక్కఱలేదా? నోటి కెట్లు వచ్చిన నట్లు పలు కుటా? బానిని వాగియటా? దాని నటుపైన నచ్చొత్తించుటా? ఇట్టి దుష్ప్రయోగములు మనతోనైన నంత మొందకుండఁ బిల్లలకుఁగూడ నీగ్రంథములను బఠనయోగ్యములుగఁ జేయుఁడని పైయధికారులకుఁ బత్రిను లంపుకొనుటా? హరిహరీ! భాష కిందువలన నెట్టిదుర్గతి సంభవించుచున్నది!

విమర్శాదర్శశబ్దార్థవిమర్శన మిన్ని పత్రికలలో నింత విపులముగఁ జేయవలసి వచ్చినది. మన కాలేజీలలో విద్యార్థులకునూ ఆంధ్రసాహిత్యముతో పరిచయముకల తదితరులకునూ ఉపయోగించే నిమిత్తము దీనిని వ్రాసిన యాఁ ధ్రపండిత బోధాచరణ విదగ్ధుఁడైన పండితునకు—కొత్త విషయములలోఁ బరిభాషను గల్పించుటకుఁ జెనుదీయని యధునాతనవాగనుశాసనుఁడైన పండితునకు— విమర్శాదర్శ యని తన యాంధ్రిలోకోపకారక గ్రంథాదిని వ్రాయుట— యెంత తప్పో—యెంత సాంస్కృతిక శబ్దనియమజ్ఞానమును సూచించుచున్నదో—యంతకంటెను బ్రిబల తరమును, దుర్భరతరమునైన యెంతేయాంధ్రిభాషాజ్ఞానమును బ్రికటించు చున్నదో—యాంధ్రునకు—ఆంధ్రభాషలోఁ బండితుఁడై కా నక్కఱ లేదు—కవిత్వమే చెప్పనక్కఱ లేదు— నవలలే వ్రాయ నక్కఱలేదు— సామాన్యుఁడైన యాంధ్రునకుఁ దెలియునుగాని తదితరులకు—మహాపండితులకైనఁ దెలియునా? ఈదోష మిట్టిది యని దీనినిఁగూర్చి మన మొక యాం గ్లేయమహాపండితునకుఁ నచ్చఁ జెప్పినను నాత్రఁ డంతయు విని "Oh! nothing very objectionable after all! only a dropping of ము in the end. My son William, I very often call Will. Brevity is very often the soul of beanty too" అని మూఁడుముక్కలలో మనసిద్ధాంతమును ఖండించును. వారిభాషలోఁ దప్పును వారవలీఁ గనిపెట్టఁ

గలరు గాని మనభాషలోని తప్పును వారు కనిపెట్టలేక పోవుట వారితప్పు గాదు. ఆంధ్రనిభాషాజ్ఞాన మాంధ్రుఁడు నిర్ణయింపవలయును గాని యన్యుల కెట్టివారికిని సాధ్యముకాదు.

"విమర్శాదర్శ" వంటితప్పులు, వానికంటె నెక్కువ తప్పులుకూడ నీగ్రంథమున గ్రామ్యభాష కడుపుఁజలువచేఁ గావలసినన్ని యున్నవి. అట్టితప్పులనెల్ల నింతవిపులముగఁ బరిశీలించి భారతమంతగ్రంథమును వ్రాయుమమేమో యని మాపాఠకులు భయపడనక్కఱలేదు. గ్రంథకర్తగారియెడల నిర్లక్ష్యమును గనఁబఱచితి మనునిందను బొందకుండ సాధ్యమై నంతసంకుచితముగ విమర్శింతుము. ఈమాత్రమైన మేము వ్రాయుదుమా? ఈపుస్తకమున్నన నింత పరిశీలనముగఁ జూతుమా? ఈగ్రంథకర్తగారిపేరైన నెత్తుదుమా? ఆంధ్రదేశములోఁ బండితు లెందఱులేరు. వారిలో గ్రంథములు వ్రాయనివా రెందఱులేరు? వ్రాసినవారిలోఁ దప్పులెఱుఁగనివా రెందఱులేరు. వారిలో నెవరిజోలికైన మేము పోయితిమా? ఇంకముం పోదుమా? అట్టిచో నీగ్రంథ మెందులకు విమర్శించుచున్నారన నిట్లు చెప్పెదము.

గ్రామ్యవాద మెట్లున్నదనఁగా:—"గ్రాంథికభాష చచ్చినది. అది వట్టిశవము—వ్యావహారికభాష సజీవభాష—మనకుఁ బాశ్చాత్యప్రభువుల పరిపాలనము కలుగుటవలన నాగరకత హెచ్చినది. ప్రకృతిశాస్త్రజ్ఞానము ప్రబలినది—మనుపెట్టుఁగని యనేకవస్తువుల నిప్పు డెఱుఁగుదుము. మనుపు వెల్ల

డింపని యనేకాభిప్రాయముల నిప్పుడు వెల్లడింపవలసివచ్చినది, ఇవి యన్నియుఁబ్రిదికియున్న గ్రామ్యభాషలోనే వర్ణించి వెల్లడించి మనసోదరులకు బోధింపవలయును. గాని "సిప్పియోజ నమై కేవలగ్రింథస్థమైన" మృతభాషలో వెల్లడింపఁదగదు. గ్రాంథికభాష బహుకఠినభాష—అనావశ్యక నియమప్రూరిత మైనభాష— దుస్సాధ్యమైనభాష—ఎల్లరకును బోధపడని భాష—అంతేకాక నవనవసజీవాదర్శములకుఁ జచ్చినభాషలో సమకూర్చుట సాధ్యముకూడఁ గాదు." మాగ్రామ్యవాదిసోద రులయభిప్రాయ మిట్లున్నది. వ్యావహారిక భాషాగ్రింథములు సర్వజనసుబోధములుగ్ నుండు ననువారియాశయమును నిలువఁ బెట్టుకొనుటకై యిదివఱ కొకటిరెండుగ్రింథములను వారిలోఁ గొందఱురచియించిరి. ఆగ్రింథములసౌలభ్యానిక్య మెట్టిదో యిదివఱకే చదువరులకు విశదము కాకపోయి యుండదు. కృతి విమర్శనవిషయకము లగునాంధ్రిలోక నూతనాదర్శములను "కాశిపా" గారివి సంగ్రహించి యాంధ్రిజనుల కందఱి కీనవీనపద్ధతులను మిగుల సులభముగఁ దెలియునట్లు వెల్లడించి వారియజ్ఞానమునుబాపఁదలఁచి యింతటినుండి యీపద్ధతుల ననుసరించి గ్రింథములు వ్రాయవలసినదని బోధించి లోకోప కారమునుఁ జేయుటకై యీగ్రంథమును వ్యావహారిక భాషలో—గ్రామ్యవాదిమతము ననుసరించి నూతనాదర్శ వ్యక్తీకరణైకార్హమైన వ్యావహారికభాషలో మహారాజశ్రీ శేషగిరిరావు పంతులుగారు వ్రాసిరనుట. "ముందుమాట"

క్రింది యెల్లమాటలవలనను స్పష్టముగఁ గనఁబడుచున్నది. గ్రాంథ్యవాదుల యీయభిప్రాయమును ఖండించుటకే యీ గ్రంథమును మేము విమర్శింప మొదలిడితిమి. అట్లుచేయుట లో మామిత్రు లగుపంతులుగారి భాషాజ్ఞానము వెల్లడింపవలసి వచ్చినందులకు విచారించుచున్నాము. కట్టివంకఁ దీర్చఁదలఁచి కణుపునకు వెట్టఁదగిలింపవలసి వచ్చెను. ఇందులకు గ్రంథకర్త గారు మాపైఁ గినియకుందురు గాక!

ఇట్లు గ్రంథకర్తగారిని బ్రార్థించి ముందువిమర్శనకుఁ బూనెదము. "విమర్శాదర్శ" యను శబ్దముక్రిందనే "The Philosophy of Literature" అను నింగ్లీషుమాట లున్నవి. ఇది యీగ్రంథమున కాంగ్లేయనామమని యూహింపవలసి వచ్చినది. ఆంగ్లేయభాషాపరిచయము లేకుండ నాంధ్రగ్రంథ ములు వ్రాయువారికొఱకే—యాంధ్రగ్రంథ విమర్శనము చేయువారికొఱకే—యీగ్రంథము ప్రత్యేకముగ నుపయోగ పడుటకై గ్రంథకర్తగారు దీనిని వ్రాసియుండ దీనికొకఁ యాంధ్రనామము చాలదా? ఆంగ్లేయనామ మేల యావశ్యక మో మాకు బోధపడలేదు. "Philosophy of Literature" అనుపది కడుగొప్పపేరు. వాఙ్మయతత్త్వశాస్త్రమను గుండె లదరుపేరు దీని కెట్లుతగునో దురవగాహమై యున్నది. పరిమితి లేని సర్వసారస్వతమునకుఁ బందొమ్మిదిపత్రములలో నొకఁ తత్త్వశాస్త్రమునిమిడ్చి కుదించి వ్రాసినగ్రంథకర్తగారు బహు బుద్ధిమంతులని యోహింపవలయును. ఈగ్రంథములోని విషయ

మీాయససొంతము కాదని యంద తెఱుంగుదుము. పరిధానముగ
నేగ్రంథముల ననుసరించి యీాతడు దీసిని ర్వాసెనో యీాగ్రం
థములు ‘‘ర్కాషా గారి “Literary Interpretation of Life ,
Interpretation of Literature” అను రెండుగ్రంథములు.
ఈగ్రంథముల పేళ్ళలో, “Philosophy” అను శబ్ద మెటను
గనఁబడదేమి? మాత్కృకలో లేని “Philosophy” పుత్రికలో
నెటనుండి వచ్చినది? కాశీపాదొరగారధికధీసనాళులై యనేక
గ్రంథదర్పిష్టలై సారస్వతాత్పర్యంత పరిశీలనమువలనఁ గలిగిన
పాండిత్యపరిభావమునకు స్వకల్పనాశక్తిని దోడుపఱచి యీా
గ్రంథములను వాసిరి. గ్రంథములలో సారముండవలయును
గాని వానినామములలో సార మెందుల కని కాఁబోలు నహం
భావశూన్యులును, లౌకికజ్ఞాసంపన్నులు నగు నాదొరగా
రొకఁగ్రంథమునకు “Life” కు “Interpretaion” అనియును,
మఱియొకఁదానికి “Literature” కు “Interpretation” అనియు
నైచ్యానుసంధానముగఁ బేళ్ళుంచిరి కాని “Literature” కు
“Philosophy” కడుపు చెకఁలగు పేరు పెట్టియుండలేదు.
“Interpretation” అనునది యెంతయడఁకువతో సంబంధించిన
పదము; ‘Philosophy’ అనుపద మట్టిదా? గ్రంథవిషయగౌర
వమునకు గ్రంథనామము జనకియుండుట యుత్కృష్టము. సమ
ముగ నుండుట మధ్యము. అధికముగ నుండుట యధమము
కాదా? వేఁపబంగార మనుపేరు; ర్వేలితో నంటిన జిగురునా?

తగవేల? పోనిండు! గ్రంథగౌరవమునకుఁ దగినపేరే యుంచి రసి యొప్పుకొందుము. కాని యింగ్లీషుపేరికిఁ దెలుఁగు పేరికి సంబంధము కనఁబడదేమి? ఆంధ్రీమున దర్పణము నాంగ్లేయమునఁ ద_త్త్వశాస్త్రమునా? మామిత్తుల్లు వేఱు వేఱుపేళ్ళు రెండుగ్రంథమున కుంచిరికాఁబోలు! ఇఁక బము నాలు గుంచినను మాయాక్షేపణము లేదు కాని యొకదాని కొకటి సంబంధ మున్నపేళ్ళుమాత్ర మయియుండవలయును. లేదా గ్రంథవిషయమునకు సంబంధించిన పేళ్ళయి యుండ వలయును. భాషాంతరీకృతము లగు గ్రంథములకుఁ దత్క_ర్తలు తన్మాత్రికలపేర్లను నిలువఁబెట్టి దానికిఁ బైఁగ మఱి యొకపేరుంచుట యచ్చటచ్చట నున్నది. కాని కేవలము లేకపోలేదు. సంస్కృతశాకుంతలమును నింగ్లీషున వ్రాసిన "Monier Williams" దొరగారు మాత్మకపేరుంచి పైఁగ "The fatal ring" అనుపేరుంచినారు. గ్రంథవిషయసంబంధ ముండుటచే నీపేరు సందర్భముగనే యున్నది. కాని మన గ్రంథక_ర్తగారు మాత్మకలపేరు మానివైచి రెండును మాతన నామమునే యుంచినారు. వారియిష్ట మెట్టులోయట్టులే—కాని వారు రెండుపేళ్ళకు నడుమ "or" కాని "లేక" కాని "*alias*" కానివ్రాసి యుండినచో సనావశ్యకసందేహాస్పద మైయుండక బాగుగ నుండియుండునని మాయభిప్రాయము. ఇఁక నిది చాలును.

ఇంక మనవివిమర్శమున నుందుమాట ' ముందమాట'' ముందుమాట యనునది వీరుపయోగించిన యర్థములో నాంధ్రభాషకు వింతమాట. కేవలాంధ్రపండితులు కిది వ్యాస ఘట్టమే. మాకయినను గొంతసేపటివఱకు యట్టపరిశ్రమ వలె నుండెను. అది యుస్మదిష్టాసము దానియర్థరహస్యమును వెల్లడించెను. ఇంత శ్రమపడి వీకేమాట నేల సృష్టియింపవల యును ? పరిభాషాపదము కాదే ! చరిత్రాదులలోఁ జేర్చి 'ఉపోద్ఘాత' యనఁగూడదా? విధ్వంసము చేయుటలో నాంధ్ర సంస్కృతలక్షణభేదములను గణింపని వీరు దీని ''నేమ్యాదు లలోఁ జేర్చి 'ఉపోద్ఘాత' యనరాదా? ఎట్లుచేసిన వారిసనువా రెవ్వరు? భాష తిరుగఁబడునా? పాణిని బ్రిదికి యేడ్చునా?— ''వాడుకలో లేని సంస్కృతముగాని తెలుఁగుగాని, ఉపయో గించలేదని నానమ్మిక'' అని వీరు సెలవిచ్చియున్నారు. ముందు మాట యీయర్థమున వాడుకమాటయా? ఎటనో వారు చెప్పఁగలరా? లేకపోయినఁ బోనిండు! ఇది వాడుకమాటకాదు. పరిభాషాపదము కాదు. ఇది వీరు కల్పించినది. "Foreword" కిది యాంధ్ర ప్రతిబింబము. 'Fore'కి ముందని యర్థము. సరే 'word' కి మాట యని యర్థము, సరే. రెండును మేళవించి నప్పుడు వనభాషలో నాశబ్దమున ఉపోద్ఘాత మని యర్థ మున్నదో లేదో చూచుకొనసక్కఅలేదా? ఏదైన నొకచి క్కొక మనుజునికి సిద్ధించినసమయమున—సందువలన నాతని చిత్తమున కస్వస్థత సంభవించినసమయమున—నాతఁడు తన

మిత్రులితో ,,నాగతి యిటులయినది; ఇంక ముందుమాటయే'' మని యడుగును. ముందుమాట యనగా ముందు జరుగవల సిన యాలోచనము. ముందు చేయవలసినపని. 'మాట' కిక్క డ 'మాట' యనుసర్థమే లేదు. తఱుచుగ నీశబ్ద మిట్టి యర్థ ములో వీపార్శ్వికతెముల వాడఁబడుచున్నది. ఇది, యాంగ్లేయ భాషలోని "Foreword" అనుమాటకు సరియైన తెలుఁగు మాట యని యిదివఱకే చెప్పియుంటిమి. దానిలోనుండి తల కుందల—తోఁకకుఁ దోఁకగా నుద్భవించినది. ఆంగ్లేయభాష నుండి చిత్రములగు మాటలు నాంధ్రీకరించి వసము మన భాషలో నుపయోగించుకొనఁగూడదని మాయభిప్రాయము కాదు. వానికిఁ బర్యాయపదములు సులభమగునవి సంస్కృత భాషలోఁగాని మనభాషలోఁగాని దొరకనప్పుడు డాయాంగ్లే యపదములనే మనవ్యాకరణనియమముల కధీనములుగఁ జేసి భాషలోఁ జేర్చికొనవలసినదనియే మాముఖ్యాశయము. అంతే కాని గ్రింథకర్తగారివలె ,,నిష్ప్రయోజన'' ములగు పదము లను మక్కికిమక్కిగ నాంధ్రీకరించి విపరీతార్థముల నిచ్చు సట్లుగ భాషలోఁ జేర్పవలదని మామనవి. "Foreword" కు 'ముందుమాట' యని వీరు వ్రాసిరి. సరే యని యూరకుం టిమి. "Watch word" కు రేపు మఱియొకరు కాపరిమాట యనియో, జేబుగడియారపుమాట యనియో వ్రాయుదురు. అంతటితో నూరకుండక మఱియు సంస్కృతమెల్లుండి 'By word'

కు వలస మాట యని వ్రాయును. వీరియాంధ్రీకరణమార్శ దచే భాష పాడయిపోవలసినదా?

ఆంధ్రభాషలో గొంతపరిజ్ఞానము కలవారిప్ప డనేకు లాంగ్లేయగ్రంథముల నెన్నయో యాంధ్రీకరించుచున్నారు. వీరి యాంధ్రీకరణపద్ధతులు సొగసుగ లేవని మేమన్నటకై విచారించుచున్నాము. మన కాంగ్లేయ గ్రంథములలోని యభిప్రాయములు ప్రధానములు కాని వానిపదముల కూర్పు లతో మన కంతసని లేదు. కాని మనవా రనేకు లపరిధా నము లగువచస్సంధులనే దీక్షతో బరిగణించుచున్నారు. అట్లొనర్చి యదియే యాంధ్రీకరణసౌష్ఠవ మనుకొనుచున్నారు. అనర్థకము లగునావశ్యక శబ్దములను భాషలో బడవైచి దాని సభివృద్ధిపఱచుచుంటి మని యనుకొనుచున్నారు. ఇది తప్పు; భాష కిది భంగము కాని బహుమూసము కాదు. "To solve the riddle of life" అన జీవసమస్యను విడఁగొట్టుట యనియర్థము వ్రాయుచున్నారు. 'Riddle' అనఁగా సమస్య యని చెప్పవచ్చునా? సమస్యాపరిసంగ మాంగ్లేయ కవిత్వములో నున్నదా? సమస్యను బూరిచేయువాడుక యున్నది కాని విడఁగొట్టుట యెచ్చట నైన నున్నదా? "opinion from the chair" అనఁగఁ గుర్చినుండి (బయలు దేఱిన) యభిప్రాయ" మనుచున్నారు. కుర్చినుండి నల్లి బయలుదేఱవచ్చు గాని యూహము బయలుదేఱఁగలదా? "I second you" అనఁగ "నేను నిన్ను ద్వితీయించుచున్నాను

అనుచున్నారు. ఎంత విరుద్ధపు టాంధ్రీకరణము ; భాషపై నెంత స్వాతంత్ర్యత వహించుచున్నాము! అది మనచేతిలోని కట్టయో, కాలికింద జోడో యనుకొనుచున్నాము! హరి హరీ! భాష నీకిత్తిగాఁ గొందరు ధ్వంసపఱచు చున్నందుల కెన్నియుదాహరణము లని చెప్పగలము? ఆంగ్లేయవాక్యముల బందుకట్టునకుఁ బ్రతిబింబముగ నాంధ్రీకరించుచున్నారు. అట్లే కల్పితగ్రంథములను గూడ వ్రాయుచున్నారు.

1914 సంఱపు 14 వ యేప్రియల్ తేదిని బయలువెడ లిన సువర్ణలేఖాపత్రికలోని సాక్షిని జూచిన నవీనాంధ్రశైలి కొంత విశద మగును. చీనాదేశములో భూకంపము కలిగె ననియు నందువలన క్షోభించు జనులసాహాయ్యము నిమిత్తమై మన మిటఁ గొంతధనము ప్రోగుచేసి వారికిఁ బంపింపవలయు ననియుఁ గళ్ళెసిరాంపిళ్ళగా రాసాక్షిలో నుపన్యసించినారు. దానినంతను జదువుభారము మీకుఁ దగ్గించుటకై దానిలో నచ్చటచ్చటి వాక్యములు కొన్ని సువర్ణలేఖాపత్రికాధిపతి సెలవును బొంది యాకింద నుదాహరించెదము.

"ఏమి బుద్ధుఁడు! అందరి సోదరత్వమును బ్రకటించెము నకు విడమఱచినాఁడు. ఆతని మోహమతత్రయ్ణి యార్యావర్తపు గుండెకాయలో పుట్టి బుస్సునుమని పైదిక్కుదారిని చీనావఱ కేఁగి, జపానువఱ కేఁగి పూర్ఛ్చి జనులమనస్సులను తనత్వము నుండి యూర్ఛ్చిపోవఁ జేసెను. "Hear, hear" అతని మతపంచదార

పానకము ఎల్లమనిసి హృదయములో ఒక్కకుటుంబత్వ కండ చక్కెర గింజలను క్రిందికి డిస్టిలు చేసెను (Splendid).

&c. &c. &c.

ఓసోదరచీనా! భూకంపించుసట్టి భీతికాలములో నీమహా బిడ్డల నోళ్ళగుండ నీవిచ్చిన మూల్గు మాచెవిని బడి కన్నుల గుండ కారిపోయినది. ప్రపంచమొగముమీద పక్కవేసిన నీసోదరుల కండఅకు వారివారి హృదయానుభవిత నోప్పులను నీకు విప్పి చూపించ విధియై యయినది. మాకన్నీళ్ళ నీపుండ్లను గడిగి మాఊరకొట్టుటలు నీకు మెత్తని వలామపట్టులు మాటవలసినది.

&c. &c. &c.

ఓసభ్యతనుల్లారా! మీమాచెపులకు విప్పవలసినకొన్ని మాటలు నానాలుక కలిగియున్నది. ఉపద్రవమునకు మీ కన్నుల దెబిచి ఉపాదానమునకు మీజేబుసంచులను దెఱవ వలసియున్నది.

&c. &c. &c.

ఇంత చాలును. ఈశైలిగూర్చి సాక్షి సంఘోపన్యాస కర్త యగుజంఘాలశాస్త్రి చేసిన యధిక్షేపము 21 యేప్రి యలునాఁటిసువర్ణలేఖలో నున్నది. అదికూడ నిచ్చట నుదా హరింతుము.

"జంఘాలశాస్త్రి యిట్లు పలికెను:—

అగాధసనాధిపతీ! దాక్షిణాత్యసోదరులారా! పెళ్ళి గారియుపన్యాసమును వింటిని. తదర్థభేదనమునకై తలఁ

జింపుకొంటిని——ఊహుఁ——అంతయు విడలేదు. కొన్నికొన్ని వ్యాసఘట్టములు దురవగాహ దుర్గ్రహదుర వస్థాధురంధరము లైయున్నని. మన కంధ్రులకుఁ దెలియుటకొఱకే వారు మాటలాడినారుకదా! వారుపన్యసించిన దాంధ్రభాషలోనే కదా! అంతవఱకు మీకెవ్వరికి సందేహము లేదుగదా! గేదెదూడలను పెంచుట బహుకష్టము. వానికిఁ బాలెక్కువ విడిచినఁ గష్టమే తక్కువ విడిచినఁ గష్టమే. అది చావఁగ దానిస్థానము నలంకరించుటకుఁ జేత పెయ్య నొకదానిని జేయుట యాచార మని మీరంద రెఱుఁగకపోరు. ఈనడుమ మాతృస్వసోదరులుకొంద ఆంధ్రభాష చచ్చిపోయిన దని సెలవిచ్చి యున్నారు. దానిని మూడాక్షిణాత్యసోదరులు సరస్వతీస్తన్యగ్రహణార్థమై చేత పెయ్యఁగఁ జేసి వాడుచు న్నారేమో యనుసందేహము మనపిళ్ళగారివిచిత్ర విపరీతాం ధ్రభాషోపన్యాసాకర్ణనమున నాకుఁ గలిగినది.

&c. &c. &c.

(Well, go on, enter into the subject, please)

అను కేకలు.

"నాయనలారా! నామాటలు వినుట మీకంత కష్ట ముగ నున్నదా? మాయాంధ్రభాషను మీరిట్లు మాదిగ మంచముగఁ జేయుట మాకుఁ గష్టము కాదా! శిక్షకుసు మపేశలమై పుట్టతేనెరుచు లుట్టిపడుచు స్వచ్ఛమై, సరళమై, సకలఫలచంపకమువలె సరససౌగంధ్యసన్నిపాతసముద్గారిణియై

యశేషజనశిరఃకంపన కారణభోరణీ విరాజమానమైన మా యాంధ్రభాషను—మా తేట తెనుగు బాసను—మీ రేమి చేయు చున్నారు? ఆహా! మీ రేమిచేయుటకు సాహసించినారు! దానిని ధ్వంసముచేసినారా? దానిని గుహాపనుజేసినారా? దానిహింస యానమును ధ్వంసపఱచి కప్పదాటులక్రింద రొప్పుచున్నారా? ఆంగ్లేయభాషావాక్యముల బందుకట్టుతో దానిని బిగఁగట్టి చెఱఁగొట్టుచున్నారా? దానిఱుళంయుళారవమనోహరనూపుర కాలంకృతములగు మృదుపాదములకుఁ గర్ణజ్వరకారకములగు పాశ్చాత్యకఠినచర్మపాదరక్షలను దగిలించితిరా? మొలనూలు గఁటలచే విరాజిల్లు దానిసదసన్మధ్యస్థానమగు మధ్యము నకు మొరాకోతోలుతో మోటుపట్టిని బిగించితిరా? (well, well, kindly get into the subject) అనఁగ నీకుఁ గోపము కాసి "oh sons of the soil" అనఁగ ‚నోమట్టిక్రొడుకులారా' యని యాంధ్రీకరింపఁ బలుకుచున్నారా? "a cool-head" అనఁగ ,,జలువతలకాయ" యనుచున్నారా? "Schoolfinal Examination" అనఁగఁ ,,బాఠశాలాంతపరీక్ష" యనుచు న్నారా? "Pupils, series" అనఁగఁ ,,బిల్లలమాలిక" లను చున్నారా? "Historical pieces" అనఁగఁ ,,చరిత్రికసకి" లనుచున్నారా? ("well, kindly enter into the subject") ఇంకఁ జాలునా?

ఆంగ్లేయభాషాపదములకు విచిత్ర పర్యాయపదము లాంధ్రీకరింపఁ జేర్చుట, భాషావాక్యముల నడకలో నొక

విధమగు బింపు, గుదియు, నెక్కును దెచ్చుట, మొత్తము మీాద శైలి పూర్వసారశ్యమును విడుచుటయు, గ్రామ్య వాదులు తలచూపిన తరువాతనే భాషలోఁ గలిగినవి. గ్రంథ కర్తగారి ''ముందుమాట'' కూడ నటులే వచ్చినది. ఈ మాటను గూర్చిన విమర్శ మింతటితోఁ గట్టిపెట్టి దీనికింది మాటల మంచిచెడ్డల విమర్శింతము.

ఈయుపోద్ఘాతము స్థూలముగ రెండుభాగములుగ వాీయఁబడినది. మొదటిభాగమున గ్రంథవిషయగౌరవము వర్ణింపఁబడినది. రెండవభాగమున గ్రంథశైలిగౌరవము వర్ణింపఁబడినది. కాీపాదొరగారి యీగ్రంథములను జదివి యుంక నితరగ్రంథములను జదివి తత్తారమునెల్ల సంగ్రహించి కృతివిమర్శనాపద్ధతుల నెఱుఁగరని వీరు నిశ్చయపఱచుకొనిన మనయాంధ్రీసోదరుల యుపయోగముకొఱకై యీవ్యాసము లను వాీయుటచే వీరు భాషాభిమానులు దేశాభిమానులు ననిపించుకొనుచున్నారు. ''ఈధర్మములు మనసులో పెట్టి కొని క్రొత్తగ్రంథములను తెలుఁగులో గ్రాసేవారు తెలుగువారికి మహోపకారము చేసినవారవుదు'' రని వీరు వాీయించినారు. కావున ముందు లోకమహోపకారకగ్రంథములు పుట్టుటకుఁ గూడ నొకరీతిగ వీరే యాదిపురుషు లగుచున్నారు. స్వపర హస్తములచే లోకమునకు వీరుచేయ సంకల్పించుకొనిన మహోపకారములను లోకమెన్నఁడును మఱువ దగదు. విద్వాంసుని బ్రిదుకునకు రెండుదోషములు. తాను దరించుట,

తన గ్రంథములవలన నితరులఁ దరింపఁజేయుట. కాని మన గ్రంథకర్తగారి యుత్తమజీవమునకుఁ దాను దరించుటయుఁ దనగ్రంథములవలన నితరులఁ దరింపఁజేయుటయు, గ్రంథ రచనాపద్ధతుల బోధించుటచేత నితరులచేత మహోపకార గ్రంథములు వ్రాయించి వారిచేత లోకము నంతను దరింపఁ జేయుటయు ననుమూఁడుఫలము లున్నట్లు కనఁబడుచున్నది. "Poet of Poets" అని యాంగ్లేయదేశమునఁ గొందఱు కవులకుఁ బేరున్నట్లు మనగ్రంథకర్తగారు గ్రంథకర్తలకెల్ల గ్రంథకర్త యనుపేరు వహించిరను దస్పు లేదు.

"ఆంధ్రసారస్వతము సగటునఁ జూచి మంచిచెడ్డలు ఎన్నటకు ప్రయత్నము అంతగాజరుగలేదు. కడపటి రెండు వ్యాసములలోను అట్టిప్రయత్నము కొంత చేసి చూపినాను" అని వీరువ్రాయించినారు. ఇందువలన వీరాంధ్రసారస్వతమును సగటునఁ జూచినట్లు వీరిమాటలవలనఁ దేలుచున్నది. చూచి యుండవచ్చును. ఇది కాక వీరు M. A. పరీక్షలోఁ గృతార్థులైరి. బుద్ధిమంతులు కూడఁ గావచ్చును.

ఉపోద్ఘాతములోని రెండవభాగమున శైలిగౌరవము వర్ణింపఁబడిన దని చెప్పియున్నాము. "శైలివిషయమై ఒకటి రెండుమాటలు" అని వ్రాసినారు. వీరు చెప్పినయొకటి రెండుమాటలే కాని వీనినే మనము కొంచెము విపులముగ విమర్శింపనలసి యున్నది. వ్యావహారికభాషాశైలిరహస్య మేదియైనా యాశైలిని దామవలఁబించుటకుఁ గారణమేమో

మొదలగుసంశముల నొకటి రెండుమాటలలోఁ జెప్పినారు. ఈయొకటి రెండుమాటలుఁగూర్చియే—గాత్మ్యగాంఛికపక్షముల సనేకగ్రంథములు బయలుపెడలినవి. ఇవి సామాన్యపుమాటలు కావు. కావునఁ గొంత సవిస్తరముగ వీమర్శించుట యావశ్యకమై యున్నదని మాకుఁ దోఁచుచున్నది.

కాస, మావిమర్శమునకుఁ బూర్వము గాత్మ్యవాద మైఖరిపారంభమునుండి యిప్పటివఱ కెట్టులున్నదో కొంత తెలిసికొనవలసి యున్నది. ఈవాదము తలచూపి దాదాపుగ నైదుసంవత్సరములై యుండును. అంతరిక్షమున నేగ్రహము పుట్టినను దూర్పునఁ బుట్టినట్లు లాంధ్రభాషనుబట్టిన యీ గ్రహముకూడఁ దూర్పుననే పుట్టెను. అప్పటినుండి యిప్పటి వఱకు భాష నవిచ్ఛిన్నముగ బాధించుచున్నది. దీనిగతులు పర్షవర్షమునకు మాఱుచున్నవి కాని బాధ మాత్రము మాఱుటలేదు.

ఎట్టిసద్వాదము, నెట్టి సద్వైరముగూడ గురుపూజా సమస్కృతులతోఁ బారంభింపవలసియుండఁగా గాత్మ్యవాద మాంధ్రగురునిందా తిరస్కృతులతోఁ బారంభ మయ్యెను పాఠశాలలలోని యాంధ్రభాషాగురువులు జ్ఞానశూన్యులు—ఎట్టిశుంఠలు—నాగరకతారహితులు— సవసవా దర్శానుభవశూన్యులు—బోధసమాచరణసమర్థతాదూరులు— పూర్వాచారపరాయణులు సని వారిని నోటికి వచ్చినట్లు తూలనాడుటయే కాక వారు పిల్లలను బాడుచేయుచున్నారు. వారు

చెప్పుచు వు మాపిల్లల కక్కఅలేదు, అనిరుపయోగము
గు—సరార్థక మగుచదువును నేర్చుకొనుకాలమును మఱ్ఱెడైన
సిక్తరశాస్త్రము సభ్యసించుటలో వినియోగపఱుచు నెడల
బాలురకు దేశమునకుఁగూడ క్షేమ మని గ్రామ్యవాదులు
పిల్లల పిడుగులుగఁదాపరించిన సద్గురువులజీవహానిని జేయుటకుఁ
గూడ సాహసించిరి. భయభక్తులు చూపఁదగిన దేశికులనే
యీతిగఁ దిట్టినవారు చనవుస్వాతంత్ర్య గలతల్లిని నిందింప
మానుమరా? గ్రాంథికభాష కఠిన మని--సమయోచితము
లగునవన వాభిపాయములకు లొంగ దని—చదువుకొని
సను రాదని—వచ్చినను నిరుపయోగమని—మోఁదుమఁక్కలి
యఁ చచ్చినదని—దాని నంట్రఁగూడదనియు నింకనేమేమో
యసరాని వినరాని మాటలను కొండఱు కసిదీఱఁ బలికిరి.

It (reforming the modern language on the old Grammar and Modern Vocabulary) is like putting into the skull of a mummy, the brains and eye balls of a living body and helping it to make it think and see. యనురావవాక్య మీనిందా కథాపాకమునకు స్థాలీ పులాకన్యాయముగ గ్రహింపవలయును. అటులైన గ్రాం థికభాషలో నిదివఱకు వ్రాయఁబడినమహాగ్రంథముల నింక నేమి చేయవలయునని గ్రాంథికవాదులు మొఱ్ఱపెట్టుకొ నఁగా Let us pitch into the river of Oblivion &c., అని శ్రీనివాసయ్యంగారు గత్తినొకదానిని గరుణామయులై కసఁ బఱచినారు.

జనసామాన్యము మాటలాడుకొనుచున్న వాడుక భాష జీవద్భాష యనియు దానిలో నుద్గ్రంథములు వ్రాసి యవి బాలురకు జ్ఞానోపదేశముకొఱకు జెప్పింపవయుననియు నాంధ్ర లోకమున నూటికిఁ దొంబదుగురు జనులవఱకుఁ గేవలము విద్యావిహీనులై యున్నారు, కావున వారలకందఱకు మిగుల సులభముగఁ దెలియఁదగిన గ్రామ్యభాషలోనే గ్రంథములు వ్రాసి వారియజ్ఞానమును బరిహరింపవలయు ననియుఁ బెద్ద పెద్ద మాటల వా రాడఁజొచ్చిరి. లోకోపకారధురీణతాబోధకము లగు నీవాక్యములతో సర్కారువారినిగూడ విశ్వసింపఁజేసి వారియనుమతిచే గ్రామ్యవాదగ్రంథములకుఁ బాఠశాలలలో సందుచేసిరి. నోటిమాటలచే నింతవఱకు వారు కృతార్థులై కాని గ్రామ్యగ్రంథములు వ్రాయవలదా? జ్ఞానబోధము సేయవలదా? అవి వారితరమగునా! అంతట గ్రామ్యభాషలో నన్నఁగ నెవరిభాషలో వ్రాయవలయునో యనునంశమును విచారింప మొదలిడిరి. ఇది కొఱుకఁబడునంశమేనా! కొఱుకఁబడినను గొంతుదిగు, నంశమేనా? అక్షరాస్య లగువారు నూటికిఁ బదుగురే. మిగిలినవారందఱును బామరులే. కావున సర్వజనసుబోధ మగుభాషలోనే గ్రంథములు వ్రాయవలయు నని వారు తీర్మానించుకొనిరి. ఇది వారిపాటునకు బ్రథమావస్థ.

వారినవనవాదర్శములను గ్రంథముఖముగ వెల్లడించు టకు వారికిఁ గలవాక్యసామగ్రి యిమ్మడఁబోయిన "లెగు, తొంగో, యెల్తా" మొదలగు శబ్దరత్నములేకాని వాని కంటె

నేమియుఁ గనఁబడలేదు. నేఁడతో గోడ కట్టినగునా? గులక
రాలతో గోపురము కట్టినగునా? ''గట్టే'' వంటి పెంటతో
గ్రంథ మగునా? అందుచేతనే కాఁబోలు గ్రామ్యవాదులు
కొంత కన్నుదెఱచి మీనమేషములు గుణించి ''యీమాట
మాదిగచచ్చటపాకిబాధ మనము వదలుచుకొన్నఁగాని బ్రదుకు
నుపాయము లేదురా'' యని తలలఁ దడిమిచూచుకొని తిరుగ
గాములలోఁబడి యంతట గ్రంథార్హ్యభాష "Langnage of
the upper classes" అని తీరుమానించుకొనిరి. ఇది గ్రామ్య
వాదుల ద్వితీయావస్థ. చూచిత్రిరా—గ్రామ్యవాదుల తెలివి
లేమి—కాదు—వారి విశ్వాసహైన్యము! మొదట నధమ
జాత్యుద్ధరణమునకై యీమహాకార్య మారబ్ధమైనది. వారికి
వారిభాషతో బోధింప నక్కఱ-అలేదా? చిరకాలమునుండి
యుపన్యాసములిచ్చి నివ్వన జాత్యుద్ధరణమహాకార్యావశ్యకతను
లోకులకు బోధించి స్వయముగ వారికి బోధించుటకఁ గంక
ణము కట్టుకొని గవర్న మెంటువారినిగూడ దంభవాక్యములచే
సమ్మోహపఁజేసి తుదకిట్లు కార్యశూరతను గనఁబఱచినారు!
ఎట్టులైనను "Language of the upper classes" అనునది
గ్రంథార్హ్యభాష యని తేల్చుకొనిరి.

తరువాత మరియొకచిక్కు వచ్చినది. "Upper" అని,
"Lower" అని రెండుభాగములు చేసిరిగదా? వీరిలో వా
రెవరు వీరెవ రను మీమాంస వచ్చినది. శూద్రులు
"Lower" లో వారా? "Upper" లో వారా? వారిక్రింది

వారికంటె వాడు "Upper" లో వారు. వారి పైవారి కంటె "Lower"లో వారు. అటులని వారిభాష గ్రాహ్యమా? ఇటులనియగ్రాహ్యమా? ఇటులే యెవరిమట్టుసకు వారే యను వారెరి. ఏమిచేయుటకుఁ దోచఁదు. కడుపులో గుండెంచు చున్నది. ఎట్టులుకూడఁ బోకుండ నున్నది. ఈబాధ యిట్టు లుండఁగాఁ బైగ నింకొకవిధముగఁ బుట్టిమునుఁగుటకుఁ సిద్ధమై నది. బ్రాహ్మణక్షత్రియాదివ్యత్యాసము లేకుండ జాతివైరము లేమాత్రము లేకుండ నొక్కతల్లిబిడ్డవలె నైకమత్యమున నన్యో న్యానురాగమున నాంగ్లేయపరిపాలనమున బ్రదుకుచున్న యీం ధ్రులకుఁ దిరుగ ,,నీవర్ణము గొప్పనావర్ణము తక్కువ" యను నిష్ఫాకపునాఁటివైరము లేల తెచ్చిపెట్టుటకుఁ సిద్ధమెతిరని గ్రామ్యవాదులను దలుపుచాటుగ బుద్ధిమంతు లెవరైన మూఁదఁ బొడిచిరో, లేదా నిరాలోచనముగఁ బ్రవర్తించు చుంటిమని వారికే తోఁచినదో కాని చచ్చినంత కలగను నట్టులైనఁ జప్పున మేలుకొనుట మంచిదని యెంచి "Language of the Upper Classes" అను నసాధ్యపుమాటలను నమ స్కారపూర్వకముగ వదలుకొని "Language of the refined section of the community" (వారి మాటలు కేవల మివియే కాకపోవచ్చును. అభిప్రాయ మిది. (గ్రంథా ర్థభాష యని ముసుఁగులో గ్రుద్దులాటపడి తుదకుఁ దీర్మా నించుకొనిరి. ఇది మూడవయవస్థ. ఎందుల కీయవస్థ? ఉన్న దిప మార్పుకొనుట యేల? చీఁకటిలోఁ దడుముకొనఁ నేల?

ముఖికినీటికుండలో బడినేల? గోడతాకున మొగిముపై
బొప్పి కట్టించుకొన నేల? ఇట్టి పసి బుద్ధినుంతులకు
లక్షణమేనా? వీసెడు తలకాయలో వీసమెత్తు మెదడైన
నున్నవా డిట్టిపనికి బూనునా? కాని గ్రామ్యవాదులు
బుద్ధిహీనులు కాదు. పనికిమాలిన పట్టుదలచే వారిబుద్ధి
రాణింప కున్నది. ఆపట్టుదలకు గారణమేదియో చెప్పెదము.
ఇది సర్వజనబహిరంగ మగు రహస్యము. "రావు బహద్దరు
వీరేశలింగముపంతులుగా రిన్ని గ్రంథములు వ్రాయనేల?
వావిలికొలను సుబ్బారావుపంతులుగా రన్ని గ్రంథములు
వ్రాయనేల? వారు మనకంటె ఘనులా? వారికంటె
నెక్కువగ్రంథములు మనమేల వ్రాయరాదు?" అను సదభి
లాషము గ్రామ్యవాదులకు మొదట జనించినది. గ్రామ్య
వాదులు కాంగ్లేయభాషాజ్ఞానమేకాని దేశభాషలో నబస కొంత
తక్కువ. గ్రంథరచనకు విభక్తిచందికయైనం జదువవల
యునా? అబ్బాయినాయుడు వ్యాకరణమైన సధ్యయనము
సేయవలయునా? పూర్వగ్రంథము లేవియైన మచ్చుకైనం
జదువవలయునా? విభక్తిచందిక చేతంబట్టునెడల మనుమండు
వెక వెక లాపమును అబ్బాయినాయుడు వ్యాకరణమిమ్మని య
మ్మాయి నడుగుటకు సిగ్గు—పోనీ, శబ్దజాలసంగ్రహణార్థమై
పూర్వగ్రంథము లేమైనం జదివెదమన్న నేదియుం దెలియదు.
కుమారీశతకమైన శంకరనారాయణసెట్టి నిఘంటువునం గాని
విడదు. ఏమియుం జేయుటకుం దోచదు. మసూరికమువలెం

పిన్నతనములోనే యీ యవశిష్టములు తీతిపోవలసినవి. ఏబది యేండ్లకు గ్రింథరచనకఁ బూనినయెడల భాష యొకసారి లొంగునా? బాల్యమంత్యయుఁ జోట్లాటలోనో మతి దేసనో వెచ్చపటిచియన్ని బాధలు పడినయరువాత నొక్కసారి శిష్టుఁడు గావలయు ననియెంచి సంధ్యావందన మప్పుడు పఠింపఁ బ్రయత్నించిన బోసిబాపనయ్యకు "హగ్గంసశ్చిషద్వసురంతరిక్షసద్" అను మంత్రము నోటికఁకునా? తనబుద్ధిహీనతచే నీ మంత్రము రాలేదని యాత్మఁడు గ్రహింపక వచ్చినదికాదను నుడుకఁబోతుదనముతో "వేదర్షులు పట్టి fools మంత్రములను సులభముగఁ జెప్పక కఠినముగఁ జెప్పినారు; అది గాక గీర్వాణము కేవలము పరుషమైన భాషకూడను" అని వేద భాషను, వేదర్షులను గూడఁ దిట్టినట్లు మనగ్రామ్యవాదులు తమయశక్తిని నిందించుకొనక యిదివఱ కాంధ్రిభాషయెడఁ దాము గనఁబఱచిన యలక్ష్యమును దూఱుకొనక గ్రాంథిక భాషను గవులనుగూడఁ దిట్టసాగిరి. ఇంతటితో వారూరకుండిన యెడల బాగుగ నుండియుండును. భాష కింతయరిష్టము లేకుండును. గ్రాంథికభాష రాకపోయినఁ బోనీ గ్రామ్యభాషలోనే గ్రంథములు చెప్పి యెటులైన గ్రంథకర్తల మనిపించుకొందమను పట్టుదల వారికిఁ బూర్ణముగఁ గలిగినది. గ్రామ్యభాష గ్రింథార్హాభాషయని ధ్రువపఱచుటకిన్ని యసందర్భవాదములు చేయుచున్నారు. ఇన్ని యసందర్భగ్రంథములు వ్రాయుచున్నారు. ఇదివఱ కీవిషయమున మూడవస్థలు పడి

రని చెప్పియున్నాము. అంతటితో నాగలేదు. నాలుగవ యవస్థ వినుఁడు.

వర్ణపర్శింశ చేసినయెడల మాట దక్కదనివా రెట్లాగ నాగరతగలజనులు మాటలాడుకొనుభాష గ్రంథార్హాభాషయని తేల్చుకొనినారు గదా! దీనిలో నైనఁ దగవులేదా? నాగరకతను నిర్ధారణచేయు టెట్లు! పట్టణవాసి యగు మంగలి పల్లెటూరి బ్రాహ్మణునికంటె నాగరకత గలవాఁడు. అందుచే వీనిదర్శా సనము వదలి వానిపొదిని గ్రహించుట న్యాయమా? శూద్రు లలోఁగొంద ఱెంతవిద్యావంతు లైనను నెంతనాగరకతఁ గలవా రైనను నిప్పటివఱకు ''లెగు, ఆగుద్ది'' యనుచునే యున్నారు. నాగరకత లేకపోయినను జానపదులగు బ్రాహ్మణులు పుర ద్విజులకంటె స్వచ్ఛముగ సాంకర్యరహితముగ మాటలాడు చున్నారు. నాగరకతలోఁ దక్కువయని యీబ్రాహ్మణుల మాటలు త్యాజ్యములా? నాగరకతలో నెక్కువయని యీ శూద్రులమాటలు గ్రాహ్యములా? నాగరకులభాషయనుట యర్హముగ లేదని దూరాలోచనము పైవారికిఁ దెలియుట చేతను గ్రాంథికవాద లిందునుగూర్చిన యసిక్షేపములు మెండుగఁ జెప్పుటచేతను దీనినిగూడ వారు వదలుకొనిరి.

అప్పు డొకసింతయూహాముకూడ గ్రామ్యవాదులు చేసిరి. మనుష్యులలోఁ గొన్నిజాతులభాష యనినఁ గాని మనుష్యులలోఁ నాగరకులభాష యనినఁ గాని యింత యసిక్షేప ణమునకు నింతనిందకుఁ బాత్రులమైతిమి గదా? మనుష్యులపే

గింక నెత్తనే నలదు. మనుష్యులసంబంధ మైనదని పక్షం సింపనే వలదు, మనుష్య లుండుజిల్లాలలోఁ గొన్నిజిల్లాలభాష గ్రింథార్హమని నిశ్చయపఱుపఁదగుమని యూహించుకొనిరి. అందు మైఁ గృష్ణా గోదావరిజిల్లాలలోఁ భాష గ్రామ్యగ్రింథస్వీకరణా ర్హమని గ్రామ్యభాషా స్వభావనిర్వచన మెంతగిజగిజలాడినను స్వాధీనము కాకపోవుటచే గ్రామ్యభాషాస్థలనిర్దేశము వారిట్లు చేసిరి. ఆరెండుజిల్లాలలో వాడఁబడునట్టి భాషయే గ్రింథా ర్హభాషయని వారనుకొనుట కేమికారణమో బోధపడదు. రాజరాజన రేంద్రుఁడు భారతస్సృష్టిపోతన్నాహకారకుఁడైటుచే బ్రితమభాషాపరిపోషకుఁడైటుచే నాతనియందలి గౌరవమున గోదావరిజిల్లాను దానిపక్కనున్న కృష్ణాజిల్లాను వీరు గ్రహిం చిరికాఁబోలు. అట్టులైనఁ బదునైదుపర్వములు వ్రాసిన తిక్కనసోమయాజి యున్న నెల్లూరిజిల్లామాట యేమిచేసినారు? పోతన యున్నకడపజిల్లామాట యేమిచేసినారు? పెద్దనాద్యష్ట దిగ్గజములు పుట్టినట్టియు నాంధ్రభోజుఁడగుశ్రీకృష్ణరాయలవారు పుట్టినట్టియు బళ్ళారిజిల్లామాట నేమిచేసినారు? కొన్ని జిల్లా లనుమాత్రమే బహుమానించుట మిగిలిన జిల్లాలను బరాభ వించుటకాదా? ఇదికాక యాంధ్రోదయమవనున దంద కెఱిఁ గినదే కాదా? ఆంధ్రులంద ఱొక్కజేజాతీయనియు వారు నివసించియుండు సన్నిజిల్లాలను గలిసి యొక్కజేఖండము చేయవలసినదనియు వారి ప్రత్యేకపరిపాలనమునకు వేఱొక మహోద్యోగి యుండవలయు ననియు వారికిఁ బ్రత్యేకముగ

నొకసర్వకళాశాల యుండవలయు ననియు సర్వాంధ్రజనసామ
రస్యమునకు సంపూర్ణైకమత్యమునకు దేశక్షేమాభిలాషు లగు
మహాజనులందఱు మహాప్రయత్నములు చేయుచుండు నీమహా
వసరమున భాషాధ్వంసనబద్ధకంకణులగు కొందఱుగార్వ్యా
వాచములు మంచిచెడ్డ లెఱుంగక యీ జిల్లాలు పరిగార్హ్యము
లీ జిల్లాలు బహిష్కారయోగ్యములని రెండుఖండములకింద
నాంధ్రదేశమును విడదీయుట రాజనీతికి దేశక్షేమమునకు
దూరము కాదా? ''ఆంధ్రోద్యమమువలన మీ కేచిక్కు-న్నది.
మీరు బాగుగ నాలోచించుకొనకుండ నున్నారు'' ని మామిత్రు
లొకరు వారి సన్నిహేపించుటచేతనో వారియీ తప్పెంతపరి
బలమో వారే కనిపెట్టుటచేతనో జిల్లాలగూర్చి చేసిన యీ
విభాగమును వెంటనే కిమ్మనకుండ వదలుకొనినాము. ఇది వీరి
నాలుగవ యవస్థ.

''మనుష్యులమాట యెత్తినను జిక్కే-వచ్చినది. జిల్లాల
మాట యెత్తినను జిక్కే-వచ్చినది. ఇంక గతి యేదిరా భగ
వంతుఁడా'' యని పరిపరివిధముల నాలోచించిసను దెరువు
గానరాక ''పరిపంచమున్నంతకాలము స్థిరముగ నుండవలసిన
దానాదిపత్రిములలో నున్నభాష గ్రంథార్హాభాష. గోపుర
ములపైన మండపముల స్తంభములపై నున్నశాసనములలో
నున్నస్థిరభాష గ్రంథార్హాభాష. ఇవియే గ్రంథములలో
నుండవలయునని మేము చెప్పుభాష'' యని యీసారి కంతో
కిగా ధైర్యముగ విజయనగరసంఘములో గార్వ్యవాది

యొకరు పలికిరి. తెనుగదబమటకడ దిట్టులకు మనుష్యులు కారుకదా? శాసనములు సాధించునా? గోపురములు మ్రోడ విఱుచుకొని పడునా? యని కాబోలు వారికిగలిగినధైర్యము కాని శాసనములవైఖరి చూడ నీలాగున నున్నది.

"స్వస్తిశ్రీ విజయాభ్యుదయశాలివాహనశకవరుషాలు గరకెర టి మోదనడచే ఆంగిరసంవత్సరఫాల్గుణ శు శి లు శ్రీ మన్ మహారాజాధిరాజరాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయలదేవులు చిన్నాజిఅమ్మనారు తిరువేంగళ నాథదేవునికి ఆసవాలన్నైవేద్యం అవసరాసకు గిన్నె గికి తూకాలు 32ర పైడిగిన్నె సమర్పించ నవధరించిరి." ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రిక 225 పుట, ఆనందనామసంవత్సర శ్రావణమాసము.

"స్వస్తిశ్రీ శా వా గ2గ3 విరోధికృతునామసంవత్సర జ్యేష్ఠ శుద్ధ గశి లు కలిగిరి వెంకటాచలంగారు ముత్యాలపాటి పాలంలో కాశీరామేశ్వరవు భాటలో కోనేరు తొవ్వించి వూరితో సత్రిం కట్టించి ధర్మ్ం నడిపిస్తు వచ్చినాగు. తద నంతరం వారి రెండోసహోదరుడయిన కలిగిరి రామయ్యగారు అదేపర్కారం ధర్మ్ం జరిగిస్తు వచ్చినతర్వాత మూడో సహో దరుడయిన కలిగిరి శేషయ్యగారున్ను ఆధర్మ్ం పరిపాలన చేస్తూవచ్చి ఆయనదినములలోనున్న వారికి పిండ్మట్టనున్ను సదరహి వెంకటాచలయ్యగారి మనుమడైన కలిగిరి సుందయ్య కొన్నిదినములు సదరుపర్కారం ధర్మ్ం నడిపిస్తూవచ్చి దుర్మ్ఖి

సంవత్సర మాఘ శుద్ధ శిలు ధర్మసత్రం పెంకటిల్లు కట్టించి శార్వరి సం॥ ఆషాడ బ ౩ గురువారం శ్రీగింమ॥ గృహప్రవేశం అయినది.'' The True Tradition of Telugu Pages 17&18

స్వస్తిశ్రీ శకవర్షంబులు గతిశి అగు నేంటి సాధారణసంవత్సర ఫాల్గుణ శుద్ధ గగ గు నాండు.....చుండి పట్నమందును.....కొంమన సోమయాజులు చేసిన ధర్మాలు కందునూరను ఉత్తరారను చెఱువువెనకను ఆకట్ట ము మంచినీళ్ళనుయ్యి ఆకందుకూరి కోవ్వూరినడుమను కట్టిం చిన చెఱువున్న ఆకట్టమును ఇస్సీవనమున్న ఆఉత్తరపుం గొమ్మ్రనంగట్టించిన కొలనుచుండి తూర్పునకట్టించిన చెఱువు నున్న ఇన్ని అక్కడంజెట్టిన అశ్వద్ధాలున్న చుండిపోలి సము దగిము చెఱువు ఉత్తరపుంగొమ్మ్రను విశ్వేశ్వరలింగపరితి ష్ఠాను ఆగుడిన్ని కొమ్మ్ర సోమయాజులు తమపుత్రిండు హరిహరనాథునికి బుణ్యముగాను చుండికోట ఉత్తరపువంక దారలోను తగివ్వించిన మంచినీళ్ళబావి ఆసోమయాజుల పుత్రిండు రామచంద్రిండుచే ఇంచిసవి చుండిన నూకసమ్మ గుడిశిఖరము ఆఊరంగొండ ఉతరానను కట్టించిన చెఱువున్న ఆఅశ్వత్థాలున్న ఆయన తమ్మ్రండు నారపరాజుంగారు వైట్టిం చిన (వి) చుండికోట ఆకోట పడువటను పాలనఅవకొండాను మన్యముకొండాను కట్టించిన చెఱువున్న ఆనుఇన్ని ఆవన మున్న '' The True Tradition ct Telugu Prose Pages 18 & 19.

సున్నతరువాత దుర్హితము మకారమునకుఁ బూర్వమున సున్న మొదలగు నసాధ్వర్థకీతులతో శాసనము లున్నవి. ఉన్న యర్థానుస్వార మూడలాగఁ దలఁచినవారు పూర్ణబిందువుపై దుర్హిత మంతురా? అది గాక వరుషాలు స్థాల్గుణ, భాట, నేంటి, నాండు, ఐాకట్నము, చెఱువునున్న, చేఞ్చిన, ఉత రాసను, అశ్వతాలు, ఆనుఞ్ఞ, ఆవసమున్న మొదలగు దిక్కుమాలిన శబ్దప్రయోగములు గలిగి యున్నవి, కావున శాసనాదులభాష యనుటయు గ్రామ్యవాదులకు బాధాకరమే యగుటచే దానిని వదలుకొనిరి. ఇది యైదవయవస్థ.

చిత్తము తపఁచుచున్నది. మనసు తలకిఁ దగు చున్నది. బుద్ధికి నిశ్చలత లేకయున్నది. ఏమియుఁ దోఁచ కున్నది. అయినను వారు బుద్ధిమంతులు కావున మఱియొకచారి ద్రొక్కిరి. కోడం డర్తలతోడను, నల్లురు మామలతోడను, గొడుకులు తండ్రులతోడను, శిష్యులు గురువులతోడను, సేవ కులు ప్రభువులతోడను, భార్యలు భర్తలతోడను మంచిచెడ్డల తారతమ్యమెఱిఁగి మాటలాడుభాషయే గ్రింథార్హభాషయని నిశ్చయపఱచిరి. ఈదారివిడపాణినీయామమేమో బోధపడ కున్నది. విధేయురా లగుకోడలైసను సత్తగారితో నిట్లు పలుకవచ్చును. "అట్లా దేవులాడుకోవడ మెందుకు? (వెదుకు లాట) నూది గడపమూల్లో గుచ్చా" అనవచ్చును. ఈవాక్య ములో వారిసంబంధమునకు విరుద్ధమైన మాట లేదు. ఇవి యన్నియుఁ గుటుంబములోని సంబంధములు. గృహకృత్య

మ'ల నుపయోగపడు భాష యెంత భాష ? యేటి భాష ? నవ
నవాదర్శవ్య క్తీకరణమున కీపడమటింటి భాష చాలదనికాఁబోలు
వారు దీనిని వెంటనే గుప్పచప్పనకుండ వదలుకొనినారు. ఇది
యాఅపయవస్థ.

ఉత్సాహము పట్టువల చెప్పవచ్చినప్పుడు గాంభీర్య
వాదులదే. వా రీసుగుణములం దద్వితీయులు. వారివాదము
సువాదమైనది కాదు. కాని వా రీపట్టుదలతో దిగ్విజయము
చేయఁజాలుదురు. ఈనడుమ సత్యుత్సాహము గలగాంభీర్య
వాది యొకరు—పాపము—గ్రింథార్వాభాష యేదో అయిదు
సంవత్సరములనుండి తేలనేలేదని మహోందోళనము కడుపులోఁ
దాటాకులమంటవలె మండుచున్నది కాఁబోలు! ఈమాత్రమే
తెల్పకుండినయెడల బ్రిను కేలయని లోపల నహంభావముతోఁ
పహాతహాలాడుచున్నాఁడు కాఁగోలు! ''మాకింక దేనితోడను
బనిలేదు. ఆదిపూడి సోమనాథరావుగారు సభలో మాట
లాడే భాషే మాభాషయసి'' వాడుక భాషాభిమానిపేర
నాంధ్రిలోకమంతయు నదరుస ట్లాంధ్రిపత్రికలో నొకకేక
సశేషముగ నై చినారు. దానికి గాంధికవాదు లిచ్చినప్రత్యు
త్తరముచేతనో తనతప్పు దాఁ దెలిసికొనియెనో కాని సశేష
మనినవారు తిరుగ నగపడనేలేదు—పలుకనే లేదు. ఆ॥ సోమ
నాథరావుగారు బుద్ధిమంతుఁడు; నీతియుతుఁడు; దృఢదేహ
సంపన్నుఁడు; గంభీరవుఁడు; కావున నీయసను బట్టుకొనిన
యెడలఁ దనతెప్ప దాఁటించునేమోయని యీవాడుక భాషాభి

మాని యాసపడెనుగాఁబోలు ! ఎవరికిఁ దెలియును ? ఇది గ్రామ్యవాదుల యేడవయవస్థక్రిందఁ గట్టుకొనుమనఁ గట్టుకొందుము.

ఇఁక నెన్నిమాటలాడినఁ గార్యము లేదు. ఎన్నియాటలాడిన వినియోగము లేదు. ఇదివఱ కేడుమాఱులనుట, తప్పుట; వాయుట, చెఱుపుట; సిద్ధించెను. ఈసారి స్థిరమైన నిర్వచనమును జేయవలయునని సంకల్పించుకొని వారిట్లు నిశ్చయపఱుచుకొనిరి. ‘‘పాఱ్శ్వులు—అనఁగాఁ బండితులు—భాషాజ్ఞానము బాగుగఁగలవారు— భాషానియమముల బాగుగ నెఱిఁగినవారు బాగుగనాలోచించి నిదానముగ మాటలాడు నప్పుడేభాషలో మాటలాడుదురో అదే మాభాష’’యని నిశ్చయపఱుచుకొనిరి. అబ్బ! యిక్కడకు గిరగిరఁదిరిగి యథాస్థానమునకు మిగుల దగ్గఱగఁజేరిరి. ఇఁక బైమెట్టు గ్రాంథికభాషయే. వీరీసడుమఁబడిన యాందోళనము—చేసినగంధరగోళము— పొందినతిహాతిహా— మిగుల హాస్యాస్పదముగనున్నవి. కన్యాశుల్కమును వాసి శీర్షిక అప్పారావుపంతులుగారు జనుల నవ్వించిరి. అట్లు ‘‘గ్రామ్యవాదిగాబరా’’యను నొకనాటక మెవ్వరైన వాసిసయెడల దానికిఁ దోడుగ నుందును. ఈవిషయమున నొకచిన్నకథఁ జెప్పెనందులకుఁ బాఠకులు మన్నింతురుగాక.

ఒకయూర నొకమహామర్మజ్ఞుఁడుండెను. అతఁడు నల్లమందు మిగుల వేసికొనునలవాటు కలవాఁడు. ఎప్పుడును మత్తు

తోనుండవలయునేకాని వత్తుదిగుట కొప్పుకొననివాఁడు. ఆతఁ డొకసారి యూరు వెడలవలసివచ్చెను. ఉదయమునసే నల్ల మందువైచుకొని గుఱ్ఱమునెక్కి బయలుదేఱెను. గుబగుబ లాడుచున్న వత్తు లొపల సున్నపుగుల్ల పొంగువలె సొగసుగ నుండఁగ బయలుదేఱెను. ఇట్లు గుఱ్ఱము నొకటి రెండుమీళ్ల స్వబుద్ధిని నాతఁడు నడపిసమ్మోదటఁ గొంచెము విస్మృతినొంది కళ్ళెమును వదలివైచెను. ఇంతకంటెఁ గావలసినదేమియని కాఁబోలు గుఱ్ఱము మఱియొకసందునుండి వెనుకకు మఱలి తన పూర్వపుఁబాకలో నిలువఁబడెను. గ్రామాంతర మప్పుడే వచ్చి తిమని సాహేబుగారు సంతోషించి గుఱ్ఱమునుదిగి యాపాకలోఁ బండుకొని కొంతసేపటికిలేచి కూడనున్నపాక సామగ్రితోఁ బాకలో వంటఁ జేసికొన నారంభించెను. మహామంత్రీయస్త్రీలు వెలుపలికి రారు. చుట్టుపక్కలనున్న యొక్కముసలిదాసి యీతనిభార్యయొద్దకుఁ బోయి ''నీభర్త పాకలో వంటఁజేసి కొనుచున్నాఁడేల?'' యని యడిగెను. ఆమె తెల్లఁబోయి వీథితలుపు తీసి తొంగిచూడఁగఁ దనభర్తయీతి ముందుపెట్టి గడ్డము వెనుకకుఁబట్టి ''ఊహ్హా''నుచుఁ బ్రొయ్యి నూఁదుచు న్నాఁడు. ''నీయిల్లిదే. నీవు లోపలకు రావలసినద''ని యా దాసి చెప్పెను. ''నేను గ్రామాంతరములో నుంటిని. ఇది నాయిల్లు కాదు. నీవు పొమ్మ''ని యాతఁడు ప్రత్యుత్తరము చెప్పెను. అంతట భార్య యేమి చేయఁగలదు? వీథిలోనికి వచ్చి భర్తను లోనికిఁ గొంపోవునా? తీసికొనిపోయినయెడల

వచ్చునని యేమిసమ్మకము? కావున నాతఁడు వచ్చినపుడే వచ్చునని యెంచి వంటచేసికొనుబాధయైన నాతనికిఁ దప్పించుటకో అసు నింటిలో వండినవంటకములు మొదలగునవి పళ్ళెర ములఁబెట్టి యాతనికిఁ బంపించుచు వచ్చెను. ఇట్లాతఁడవి యున్నియు నారగించి వానిని బంపిన భర్తృప్రసాదపురాలిని గొని యాడుచుండెను.

అటులే మాగాల్యవాదిసోదరులు గ్రాంథికభాషను వదలుకొన్నారు. గిరగిరదిరిగి తిరుగ గ్రాంథికభాషపక్కనే దానిని దగులుచుఁగూడఁ జేరినారు. గ్రాంథికభాషాసామగ్రినే యథేష్టముగ నుపయోగించుకొనుచున్నారు. లోనికి రమ్మని మేము ప్రార్థించినను రారు. మాభాష వేఱు; మాకు విరాసు సంబంధము లేదనుచున్నారు. గ్రాంథికభాషాభవనపువీథి యరుగుసూఁదఁ గూరుచున్నారు. పైకథను మాకు విశాఖ పట్టణపుజిల్లావా రొకరు చెప్పిరి. వారికథను వారికిఁ దిరుగ నప్పఁజెప్పితిమి. చిట్టచివరకుఁ జేలినయంశ మేదనఁగా:—పండి తులు సాలోచనముగ మాటలాడినభాషయే గ్రాంథార్వాభాష. ఈయభిప్రాయమునే మనగ్రంథకర్తగా రుపోద్ఘాతములో వ్రాసినారు. దానిని విమర్శింపవలసియున్నది; గావునఁ బూర్తిగఁ గ్రింద నుదాహరింతుము.

"శైలివిషయమై యొకటి రెండుమాటలు. శైలివిష యమునుబట్టి మారును. పిల్లిని వర్ణించి వ్రాసే వ్యాసము నకునూఁ ఈవ్యాసములకునూఁ శైలిలో భేదము ఉండక

తప్పదు. ఈభేదము పదములలోను; వాక్యముల నడకలోను, తూగులోను, రసములోను ఉండును. విషయగౌరవమునుబట్టి ఇట్టిభేదము బాటించి సాధ్యమైనంతవఱకు భావములకు అనుగుణమైన శైలి ఉపయోగించినాను. కాని నిష్ప్రయోజనముగా కేవల గ్రంథస్థములై వాడుకలో లేనిసంస్కృతము గాని తెలుగుగాని ఉపయోగించలేదని నానమ్మిక. పాఠ్యుల (పండితుల) వాడుకను అనుసరించినాను. వ్యాకరణగూపములు చాలమట్టుకు ఇప్పటిపాఠ్యులవాడుకను అనుసరించి వాడినాను. అవి పండితులనోట పరిశుభ్రమై అనింద్యములై గ్రాహ్యములైన గూపములు. అవి వాడినంత మాత్రమున విషయగౌరవము చెడదనీ నానమ్మిక. అశ్లీలములు గ్రామ్యమును వెనకి తీసివేసినాను. ఎక్కడనైనా మిగిలి ఉన్నయెడల పెద్దలు చూపవలెనని కోరిక. చూపితే సవరించుకొందును. నూతనశైలి (modern style) అంటే ఇంతే అని నాఅభిప్రాయము. అశ్లీలములు గ్రామ్యములు లేకుండా పండితుల ఇప్పటి వాడుకను అనుసరించిన వ్యాకరణగూపములు పరియోగించడమే దీని రహస్యము. లక్షణముతోగాని ఈనూతనశైలికి మాటలతోడ బనిలేదు. పూర్వులు చెప్పిన లక్షణము మాని కొత్తలక్షణ మేల అవలంబించవలెను? అంటురేమో పండితులుకూడా పూర్వులు చెప్పినలక్షణము మీరి పలుకునప్పుడు లక్షణము మారినదనుకొనక తప్పదు. లక్షణము పండితులు చేసినది గనుక పండితులకు మార్చుటకు స్వాతంత్ర్యముండున్నది."

అచ్చుల నుచ్చరించుట కష్టతరమనియు నచ్చుగూ
గూడినహాల్లు నుచ్చరించుట సులభమనియు నంద లెఱుఁగఁ
దురు. అందులకుఁ గారణమేదియో కూడ నెల్ల రెఱిఁగిన
దియే. ''జబగడదశ్'' అనిపలుక సులభముగాని ''అఇఉణ్''
అని పలుకఁ గష్టము. ''జమఞణ'' యని పలుక వచ్చును
గాని ''ఏబిజ్, ఐజౌచ్'' అని పలుకఁ గష్టము. ఒక
యచ్చే పలుకుట కష్టమగునప్పు డొకయచ్చు నారువాత వెంటనే
మఱియొకయచ్చు వచ్చినప్పు డుచ్చారణము కష్టతరమని
వేఱఁ జెప్పవలయునా? నవ్వుచున్న మనుజుఁ డాకస్మికముగ
నాలుకఁ గఱచుకొనినయెడల నవ్వునోరణి వెంటనే యొకత్యటి
కాల మాఁగక తప్పనియట్లు లేచిన నమలుచున్న జనుని
పంటికిందఁ గాకస్మికముగ రాయివచ్చినయెడల నమలుట
యాఁగక తప్పనియట్లు మాటలాడుటలో నెటన్నెన నడుమ
నచ్చొకటి నిజస్వరూపముతో దాపరించిన యెడల మాట
యక్కడకుఁ గొంత యాఁగక తప్పదు. మూఢుఁడైనను నిటుప
యోగకష్టమును బడుట కియ్యఁగానఁడు అందుచే నెల్ల
జనులు నచ్చులను నిజస్వరూపములతో మాటలలో రానీయ
కుండ జాగ్రత్త పెట్టుకుందురు. అట్టి యచ్చులను దత్పూర్వ
హల్లులతోఁ గలిపికాని వానిస్థానముల యడాద్యాగమమును
బరిగ్రహించికాని వచనౌలభ్యమును గాంతురు. ఇట్లాచ
రించుట యనునది వ్యాకరణజ్ఞానముచేఁ గాదు. శబ్దార్థపరి
జ్ఞానముచేఁ గాదు. నాగరకతాధికతచేఁ గాదు. సంక్షేపా

పేక్షచేఁ గాదు. సౌలభ్యాభిలాషచేఁ గాదు. మనుష్యప్రకృతి చేతనే సిద్ధించుచున్నది. మాటలాడుట యెట్లు మనుష్యప్రకృతియో సంజ్ఞతో మాటలాడుటయు నట్లే ''ఏమమ్మా! నాన్నా! నాకదెందు కివ్వవూ?'' అని మాటలు నూతనముగ నేర్చిన బిడ్డఁడైన ననును. కడజాతిమాలవాఁడైన ''నదేంటయ్యా! మీయా వికృడ కొచ్చిందా? దిక్కుమ్మాలిన కెల్లి మొఱెట్టుకో'' యని పలుకును. మనుజుఁడు తాఁగి పేలుచున్నను సరే, సన్నిపాతరోగమున వదరుచున్న సరే; ఉన్మాదముచేఁ బ్రలాపించుచున్న సరే సంజ్ఞినియమము మాత్రము పాటింపఁబడక తప్పదు. మండూకమున కేతయెట్టిదో మనుష్యున కదియట్టిది.

ఒరులు చనువుకొనవలయుననియే మనము గ్రంథములు వ్రాయుచుంటిమి కాని వానిని గ్రంథకర్తగారు సెలవిచ్చినట్లు ''చిరునామా వ్రాసి బీరువాలో అట్టిపుగున పెట్టుటకు'' గాదుకదా! అయినను గ్రంథరచనోద్దేశము జనపఠనము కాకుండఁ బోవచ్చును. పండ్లగంపను జూచి బాలురు గంతులు వైచినట్లు మేఘమును జూచి నెమలిపురివిప్పి యాడునట్లు పద్మాకరమును జూచి భృంగము రొదచేసినట్లు వసంతసౌభాగ్యమును జూచి కోకిల పాడినట్లు ప్రకృతిమనోహరత్వగ్రహణాత్మోత్సాహముచే నొడలు తెలియని మహానందమున నొకపుడు కవి గానము సేయును ఈగానమునకు స్వోత్సాహమే ప్రేరకముగాని యితరులు వినవలయు ననుకోరిక కాదు. స్వపరభేద మెఱుఁగని యత్యంతాసం దావస్థలో

జేసినగానము తన సంతోషముకొఱకుఁ గూడఁ గాదు. సంతో
షము గానమునకుఁ గారణము గాని ఫలము గాదు. ఈ
యభిప్రాయమునే గ్రంథకర్తగారు గూడ ''ఉత్సాహము
ఉప్పొంగి కావ్యము చెప్పినప్పుడు చూచి ఆనందించేవారు
కలరా? లేరా? అనేప్రశ్న కలగనే కలగదు.....
తెలివితప్పి కవి తన నేర్పుకొద్ది వెట్టిమొట్టికూతలు పెడ
తాడు.....అది ఆకాశమం దెగిరేపక్షుల పాటవంటిది.''
యని చెప్పినారు.

కాని గ్రంథకర్తగారి యీపాటమాత్రము సంగీత సా
మగ్రియంతయు సమకూర్చుకొని సభానంజకతకొఱకుఁ బాడిన
పాటయేకాని యడవిపాటవంటిది కాదు. ''ఆకాశపంచాంగము
వంటిది కాదు. ''ఈవ్యాసములు మన కాలేజీలలో విద్యా
ర్థులకునూ, ఆంధ్రసాహిత్యముతో పరిచయము కల తది
తరులకునూ, ఉపయోగించేనిమిత్తము వ్రాసినాను'' అను
నది ముందుమాటకు మొదటి మాట. ఈగ్రంథమునకుఁ
గలిగే జనాదరణ చూచుకొని రెండవభాగము అచ్చువేయి
స్తాను.'' అనునది ముందుమాటకుఁ జివరమాట. కావున
విఘ్నేశ్వరపూజ మొదలుకొని మహదాశీర్వచనమువఱకుఁ
గ్రంథోద్దేశము జనోపయోగమనియే గ్రంథకర్తగారు నిశ్చ
యించినారు. ఇట్టి వీరి యుపకారబుద్ధి సర్వథా శ్లాఘనీయము.
కాని జనులు కుపచరింపవలసిన దీనిని జనులకై యెట్లువాసిరో
చూతము:—వరకు + ఎరగనిది; ఈ అంశములు చెప్పే యితర

గ్రంథము; విషయము ఎత్తుబడి; కల్పించుకోవలసి ఉంటుంది, చదివిన ఇతరగ్రంథములు గ్రంథములలో ఉన్న; ఉన్నఅంశములు; కేవలము ఆంధ్రీకరణములు కావు; విమర్శము ఆంగ్లములో; ఆంగ్లములో ఉన్నట్లు; అది అభివృద్ధి; అందుకు అనువైన; మార్గములు ఈవ్యాసములో; మంచిచెడ్డలు ఎన్నటకు; ప్రయత్నములు అంతగా; అందులో గనుసరించిన; కని పెట్టి అభిప్రాయభేదములకై; ముఖ్యములు కాని అభిప్రాయములు; భేదము ఉండక; రసములోను ఉండును; గౌరవమును బట్టి ఇట్టి భేదము; భావములకు అనుగుణమైన శైలిఉపయోగించినాను. తెనుగుగాని ఉపయోగించ; వాడుకను అనుసరించినాను. మిగిలిఉన్న; శైలి అంటే; అంటేఇంతేఅని; నాఅభిప్రాయము; గాని ఈనూతనశైలికి; ఏల అవలంబించవలెను; స్వతంత్రముఉన్నది; సమన్వయముఉంటే; ఉంటేఎట్లు; సమన్వయము ఎట్లు; నాఊహ; భాగమ అచ్చు; మొదలగు సిన్నివి సంధులుపయోగించినారు. భాషకు స్వభావసిద్ధములుగు సిన్నిసంధులు విడగొట్టినారు. ఏబదినాల్లు పంక్తులలో వ్రాయబడిన ముందుమాటలో నలువది విసంధులకు బైగ వాడుక చేసినారు. ఈరీతిగనే గ్రంథమునంతయు వ్రాసిరి. సంగ్రహరణమును గూర్చి వీరి కింత సాహసమేల? "ఎవడో యొకపురాతన పండితమ్మన్యుడు—బుద్ధిలేక—ఇతర భాషాపదసంపదాయమెఱుగక—యథేష్టముగా—నిర్హేతుకముగ - దనశాసనమే చెల్లవలయునను సహంభావముతో—సనావశ్యకముగు

నపయోజకమగు సంధినియమము నింతకట్టుదిట్టముగఁ జేర్చి
వాసిన నిరుపయోగవ్యాకరణమును బుద్ధిమంతుల మగుమే
మేల గౌరవింపవలయును? భాషాభివృద్ధిఁ గోరుసైరవిహారుల
మగుమే మానిరర్థకసూత్రముల కేల విధేయులమై యుండవల
యును? మాయిష్టము మాది. మాస్వేచ్ఛ మాది. వారు
చెప్పువారు మేము వినువారమా? భాష యొక్కవై యాకర
ణునిసొమ్మా? దానిపై నాతఁడు నిర్బంధములను వైచుట
కాతని కేమియధికార మున్నది? ఆనిర్బంధములన్ని యొక్క
సారి త్రోలగించుటకు మాకేల యధికారము లేదు? ఆతనితో
మాకు సంబంధము లేదు. ఆతని గ్రంథమగు వ్యాకరణము
మేము విసర్జింతు" మని యాతనిపై నున్నకోపముచేతను,
వ్యాకరణముపై నున్న రోఁతచేతను గ్రంథకర్తగా రిన్నివి
సంధులను బుద్ధిపూర్వకముగఁ బట్టుదలతో వాసిరేమో?
అటులే చేసియుండిన యెడల నింతకంటె నున్మాగముండునా?
సంధినియమమును దెచ్చినది వ్యాకరణమా? వర్షములు దెచ్చి
నది పంచాంగమా? పరమాణుమేళనము దెచ్చినది ప్రకృతి
శాస్త్రమా? కాదు—కాదు. కేవలము ప్రకృతియే దానికిఁ
గారణము. శబ్దోచ్చారణమెట్లు ప్రకృతిసిద్ధమో సంధినియమ
సంయుతశబ్దోచ్చారణ మట్లే ప్రకృతిసిద్ధమని యిదివఱకే చెప్పి
తిమి. నాలుగేసిమాటలలో రెండేసిసంధులైన లేకుండ నెవ్వరు
మాటలాడలేరు. ఇట్టి సంధిబాహుళ్యమును వ్యాకరణమే
యింకఁ దగ్గించినది. అన్నిసంధుల బాగుగఁ బరీక్షించి వానిలో

నసోష్ఠవములు నసమండసములు సగుసంధులను దగ్గించి వాని స్థానముల యడాద్యాగమములఁగూర్చి భాషను మృదులముగ సరళముగ వ్యాకరణమే చేసినది. మహామహోపాధ్యాయుఁడైన "నత్తేది" యని భార్య నడుగవచ్చును. ఈయత్వసంధి నాతని యెడల గౌరవముచే వైయాకరణుఁడు పాటింపక కవి ప్రయోగానుసారముగ నిరాకరించెను. "పనిచేసిచే సిప్పనే పంచుకొన్న" దని భార్య ప్రత్యుత్తర మీయవచ్చును. ఆమె యెడల గౌరవముచే నీక్రాన్వర్థకసంధిని బాటింపక యాతఁడు నిరాకరించెను. ఇటులే వైయాకరణుఁడు స్వభావసిద్ధ మగుసంధి వైపుల్యమును బ్రయోగానుసారముగఁ దగ్గించుటకే ప్రయత్నించెను. అందువలన సంధులు వ్యాకరణము తెచ్చిపెట్టిన వని గ్రంథకర్తగారు వ్యాకరణముపైఁగినియఁదగదు. దానిపై నాగ్రహపడి యెటులైన దానికి వ్యతిరేకముగ నడచుటయే, ప్రతిభయని, ప్రయోజకత్వమని, పండితలక్షణమని భ్రమపడఁ దగదు. వ్యాకరణమును దిరస్కరించి గ్రంథకర్తగారు సంధులను వదలినను బ్రకృతి యాయతను బట్టుకొని వదలునా? విసంధులు వేయవలయునని యింత పట్టుదలతో వ్రాసినవా రీయుపోద్ఘాతముఁజూచినే ప్రకృతిబలమాహాత్మ్యమునఁ దెలియకుండ నెన్ని సంధులాగమము లుపయోగించినారో చూడుఁడు:--

తెనుగు వారిదివరకు; నేనెరిగినంతవరకు తోడ్పడగలవని చేసినవారవుదురు; ఉపయోగింపలేదని; అనింద్యములై; గ్రాహ్యములైన; చెడదని; ఎక్కడనైనా; ఉన్న యెడల; లేకుండా;

క్రొత్త లక్షణమేల; మారినదనుకొనక, ఎట్లుండునో; ఎట్లుండ వలెనో; అదియేలాగు.

ఈవైఖరిఁ జూడ నెలుఁగుబంటిని నేను వదలినను న న్నది వదలుట లేదని మొఱవెట్టు మున్నివానికథ జ్ఞప్తికివచ్చు చున్నది. ''సర్వతంత్రిము ఉన్నది.'' యని యుత్వసంధి చేయక పోవుట కేమికారణము? ''ఎట్లుండు'' నని చేయుట కేమికార ణము? ''మారినదనుకొనక'' యనుటలో నిత్వసంధి చేయుట కేమికారణము? ''మిగిలిఉన్న'' యనుటలో దానినే చేయక పోవుట కేమికారణము? ''అది యేలాగు'' అనుచోట యడా గమమునకుఁ గారణమేమి? ''ఏల అవలంబించవలెను'' అను చోటఁ దదభావమున కేమికారణము? ఇట్టి పరస్పరాసందర్భ ముల నిఁక నెన్ని కనఁబఱుపవలయును?

ఇట్లు వ్రాయుట నియమమా? అనియమమా? నియ మానియమసాంకర్యమా? గ్రామ్యవ్యాకరణ మన నిట్టిదా? వ్యాకరణమును బ్రహ్మరంధ్రస్థానమునఁ గొట్టిసను నది చావకున్నదా? శేషగిరిరావుపంతులుగా రింతకంటె గట్టిదెబ్బ ముందుఁ గొట్టి దానిని భూర్తిగఁ జంపఁ దలంచినారా? అప్ప టికైనను జావకపోయిన నేమి చేయఁదలచిరి? మనుష్య పరిక్పత్రిఁ భూర్తిగ మార్చివైచెదరా? ఏమియు బోధపడదు. వీరివ్రాత యంత వట్టియడవి; దారి లేదు. దరిలేదు. కాంతి చొరదు. పగలే చీకటి. గ్రామ్యవాదిమణులలో నొక్కరగు శేషగిరిరావుపంతులవా రిట్టి విసంధివ్రాతలనే

వాసినారా? వారి పాఠపంచికజ్ఞానము వారి పరికృతిపరిశీలన
ము వారిభాషాసౌలభ్యము మనగ్రంథకర్తగారి కేవి? వారు
దారి చూపినను మనగ్రంథకర్తగారా దారినైన భోవ
లేకపోయిరేమి! సంక్షిసంయుక్తముగ మాటలాడుటయే మను
ష్యపరికృతియని వారు పూర్ణముగ గ్రహించియే కదా గ్రామ్య
గ్రంథగ్రామణి యగు కన్యాశుల్కములో నిట్లు వ్రాసిరి.
"ఒద్దు వొద్దంటూంటే యీ యింగ్లీషుచదువులో పెట్టావే.
మెరకపొలంశిస్తంతా వాడికిం దయిపోతూంది. కిందటియేడు
పకోడు ఫేలయిపోయినాడు &c. &c., మనవాడికో ముసలబీ
ఐనా పోలీసుపనైనా ఐతే రుణాలిచ్చి యీఅగ్రహారంభూము
లన్నీ కొనేస్తాము." ఈశైలి స్వభావసిద్ధము; సరళము కాదని
మనగ్రంథకర్తగారు కొత్తశైలి నవలంబించిరా? ఇష్టానుసార
ముగ శైలిని నిర్ణయించుకొనుట, దానిని మార్చుట గ్రంథ
కర్తకు దగునుగాని స్వభావమునే చంపఁబూనుట తగునా!

ఈయుపోద్ఘాతములోని విసంక్షిప్తవాక్యములన్నిటి యచ్చు
లను యథావిధిగ నుచ్చరించునెడల నత్తివానియెక్కువలెను,
నాగుపెలుక కూఁతవలె నుండుట కేమైన సందేహమున్నదా?
"ఎట్లుఉండు" అని రెండుసారులు పలికి చూడుఁడు. కప్ప
కూఁతకంటె భిన్నముగ నుండునేమో? గ్రామ్యభాష యిట్టు
లెక్కడనైన వాడఁబడుచున్నదా? పూర్వమునుండియున్న
గ్రాంథికభాషను వదలుకొని యంతకుఁ బూర్వమునుండియున్న
గ్రామ్యభాషను వదలుకొని మనుష్యజన్మసహజమగు ధ్వనిని

గూడవ పలుకొని గుబ్బిపుసకిలింపులతో మేకయబ్బులతో గర్గింథమునువాగిసిన గర్గింథక ర్తగా రెంత సాహసముకలవారో యోజించుటకైన మాకు సాధ్యము కాకయున్నది. వీరు Philology చదివినవారు. Phoneticsచదివినవారు. అట్టిగం థముల నితరులకు బోధించు నున్నతపదవిలో నున్నవారు. ''చదువవలె'' ననునది యసహాజగూపమఁట! చివరి నత్వ ముం డుటచేత దాని వెనుకటియుత్వమును బలుకుట కష్టము కావున నాయుత్వ మత్వముగా మార్చి ''చదవవలె'' ననుట సహాజ గూపమని వాదించువారిలో వీరు ముఖ్యులు. ఇట్టి వీరు ''వలె నుఅందురేమో'' ''వాడుకను అనుసరించిన'' అని వీరెట్టు లసఁగలిగిరో? ఇవి వేఱువేఱుశబ్దములైనను నుత్వమున కత్వ మునకుఁ జేరిక యేకైకశబ్దములలోవలెనే యున్నదికాదా? ''ఉ'' పలికిన యుత్తరనిమేషమునసే యిచ్చటఁగూడను ''అ'' పలుకవలయునుగాదా? వెనుకటిబాధ యిక్కడ నెట్లుతప్పినది? తప్పనిండు; తప్పకపోనిండు. ఈశాస్త్రచింతను గట్టిపెట్టుదము. ''వలెను అందురేమో'' యని కాని, ''వాడుకనుఅనుసరించి'' యనికాని యాంధ్రిదేశజనులలో నాబ్రాహ్మణచండాలపర్యంత మెకఁడైనఁ బలుకుచున్నాఁడా? అట్లుపలుకువాఁ డొక్కఁ డుండిన నీగర్గింథమునకు గతియున్నదని చెప్పవచ్చును. ''వాడు కలోలేని సంస్కృతముగాని తెలుఁగుగాని ఉపయోగించలేదని నానమ్మిక'' అని వీరు ''ముందుమాట''లో గట్టిమాట నొకటి వ్రాయించినారుకదా? ఇది వట్టిమాట యగునా? కాకపోయిన

యెడల గ్రంథక ర్తగారికి గ్రాంథికభాషాజ్ఞానమువంటిదే వ్యావహారికభాషాజ్ఞానము కూడనా? అంటుసొంటు లేకుండఁ బొడపొందు లేకుండ శుద్ధశబ్దములను వేనికవి వేరుగ నన్నముట్టు కొనకుఁ దనపుస్వభావమునఁగూర్చి వ్రాసిన యీగ్రంథమును నేమనుటకుఁగూడఁ దోఁచకున్నది.

అయినదానికిఁ గానిదానికిఁగూడ నాంగ్లేయభాషయే గ్రామ్యవాదుల కాదర్శమైయున్నది. దానిలో దానిచరిత్రను బట్టి వ్రాఁతక్రొత్తయింగ్లీషులను రెండువిభాగము లున్నవి. వానివలెనె మనకుఁగూడ రెండుండవలయునని పట్టుందులకు? చరిత్రవశమునఁ గలిగినవి "జబర్దస్తి"ని రాఁగలవా? వారి భాషావాక్యములలో నేశబ్దమున కాశబ్దము విడిగనుండును గావున మనభాషావాక్యములలోఁగూడ శబ్దములట్లు విడిగ విడిగ నుండవలయుననియే నిశ్చయపఱచుకొని వీరిట్లు విసంధిగ వ్రాసిరేమో! "I am in a great trouble" అను నాంగ్లభాషావాక్యములో నొకశబ్ద మొకదానితోఁ గూడనివ్రాయఁబడిగ "అతఁడు ఇక్కడ ఎప్పుడు ఉండెను" అని వ్రాసిన మంచిదని, యందువలన నాంగ్లేయుల యంతనాగరకులమని లోకమనుకొన వలయునని వీరు వ్రాసిరేమో! కాని పైయాంగ్లవాక్యము గూపమున విసంధిగ నున్నదికాని యుచ్చారణమున ససంధిగనే యున్నది. ఎట్లన "ఇయామునెగ్రేట్ట్రిబుల్" అని దానిని మన ముచ్చరించుచున్నాము. వారివలెనే మనముకూడ నుచ్చారణమున సంధిసహితముగఁ బలుకవలయునని గ్రంథకర్తగారి

యభిప్రాయమేమో! అట్లే పలుక వలసిన మొడల దేనిని విసర్జింప వలయునని వారు మహాప్రయత్నము చేయుచున్నారో యా సంధియే మటులఁ బ్రాప్తమగుచున్నది.

కావున నాంగ్లేయభాషావాక్యములను వీ రాదర్శముగ గ్రహింపలేదు సరే. అడుగడుగునకుఁ బ్రాఁకు భాషాలత న చ్చుచ్చునకుఁ దెగఁగొట్టి కట్టఁగట్టిన నది గ్రంథమగునా? ,,పండితులు వాడుక ననుసరించి'' యని మామిత్రులు వ్రాసి నారు. పండితు లిట్టిఖండఖండములభాషనే వాడుకొనుచు న్నారా? పోనిండు నరు లెవ్వరైన నిట్లు చెక్కచెక్కలుగ ముక్కముక్కలుగఁ బలుకుచున్నారా? లేకున్న నిది వాడుక భాషకాదా? కాదు. గ్రాంథికభాషయా? అంతకంటెఁ గాదు. మఱి యేది? గ్రంథకర్తగారికే తెలియవలయును.

విసంధిపరిశంసకూడ శైలిలో భాగమేకాఁపున దానిని గూర్చి యింతగ వ్రాయవలసి వచ్చినది. పై నుదాహరింపఁ బడినశైలివిషయకమగు నుపోద్ఘాతవాక్యములలో వీరు నూతన శైలిని నిర్వచించుటయేకాక దానిరహస్యమును గూడ వెల్లడించినారు. ఈరహస్యమును దెలియుట పోవుటచే శ్రీగు॥ అప్పారావుపంతులవా రొకదారినిఁ బోయిరి. శ్రీ గి॥ వా॥ పంతు లుగారు వేఱొకదారినిఁ బోయిరి. Theosophical society వారి మతరహస్యము వారిసభ్యులలో నంద ఱెఱుఁగుదురు. Free Masonry రహస్యములు దత్సభ్యుల కందఱికిఁ దెలి యును గాని వ్యావహారికభాషాశైలిరహస్యములు వ్యావహా

శికభాషావాదుల కందఱకుఁ దెలియవు. వారిలో వారికే తెలి
యని యీపరమరహస్యములను మనకు వెల్లడించిన గ్రంథ
కర్తగారు కృతజ్ఞతాపాత్రులు. ''అశ్లీలములు గ్రామ్యములు
లేకుండా పండితులు ఇప్పటివాడుకను అనుసరించిన వ్యాకరణ
రూపములు ప్రయోగించడమే దీనిరహస్యమ''ని యీయనసంప
త్సారములలోఁ దేలని యీరహస్యమును మూడుముక్కలలోఁ
దెమల్చినారు. ఈరహస్యమును గతిసముగ ననుసరించియే
యీగ్రంథమును వీరు వ్రాసినట్లు స్పష్టము. ''పాఱిజ్ఞుల
(పండితుల) వాడుకను అనుసరించినాను. వ్యాకరణరూపములు
చాలామట్టుకు ఇప్పటి పాఱిజ్ఞులవాడుకను అనుసరించి వాడి
నాను.'' అని వ్యాకరణరూపప్రయోగరహస్యమును గూర్చి
వ్రాసిరి. అశ్లీలములను గ్రామ్యములను దమగ్రంథమునఁ జేర
నీయలేదని యర్థమిచ్చునాకొ మిట్లువ్రాసిరి. ''అశ్లీలములు
గ్రామ్యములు వెదకితీసి వేసినాను.'' శబ్దజాలమం దుండు
నన్నియశ్లీలములను గ్రామ్యములను వెదకి తీసి గ్రంథమున
వేసితినని యర్థమిచ్చుచున్న దేల? యని మాలోనొకరు శంకిం
చిరి. ఆహా! అశ్లీలములను గ్రామ్యములను విసర్జించినానను
సర్థముగల్గు వాక్యమును వ్రాయనుద్దేశించి వానినే వెదకి
వెదకి పరిగ్రహించినానను ధ్వనిగలవాక్యమును వీరు వ్రాసిరి.
అశ్లీలనిరాసకవాక్యములోనే యింత యశ్లీలము ప్రత్యక్ష
మయ్యెనేమి? గ్రామ్యసరస్వతీకటాక్షమునఁ గాఁబోలు! సంభా
వసభ్రబాహ్మణుఁడు ''వాడికీడబ్బేనా శుంఠకునాకూడబ్బేనా''

యని పలికినట్లున్నది. ఒకనిని దిట్టఁబోయి యందుపైఁ దన గొప్ప చెప్పుకొనఁబోయి తన్నుఁ దిట్టుకొన్నాఁడు! ఇది యొక నికి బాధ లేనిమాట! పోనిండు. కాని మనగ్రింథకర్తగా దిట్టే యశ్లీలమును వ్రాసి యంతటితో నూరకుండెనా? ''ఎక్కడ నైనా మిగిలిఉన్న యెడల పెద్దలు చూపవలయునని కోరిక'' యనికూడ వ్రాసిరి. ఈగ్రామ్యభాషాగ్రంథములోఁ దాను వెదకివెదకి సంగ్రహించివ్రాసిన యశ్లీలములు చాలక కాఁబోలు. కాక యాత్రబుద్ధియందు విశ్వాసము లేక కాఁబోలు—వెద కుటలో నేమైనలోపము గలిగినదేమో యనుసందేహముచేఁ గాఁబోలు—గ్రింథకర్తగారు పెద్దలనుగూడ నీమహాకార్య మునఁ దనకుఁ గోడ్పడుమని ప్రార్థించుట్ట మఱింత హాస్యా స్పదముగనున్నది. ఒకమంగలి కోపముతో ''బుఱ్ఱ గొరిగిస్తా'' నని భార్యను దిట్టెను. ''గొరిగిస్తాయేమిటి? నీవే గొరగరాదా?'' యని యది తిరుగఁబడెను. ''నేను గొరిగితే నీకు సిగ్గౌస్తుందా! ఊళ్ళో పెద్దమనుష్య లందరిచేత గొరిగిస్తా''నని యామంగలి తీవ్రతతో బదులుచెప్పెను. మామిత్రులుగు శ్రీ॥ శేషగిరిరావు పంతులుగారి వాక్యముల కిదియర్థము కాదని మే మెఱుఁగక పోలేదు. వానికిట్టి యశ్లీలార్థ మగుచున్నదని మాత్రమే మేము మనవిచేసికొనుచున్నాము.

ఎటులైనను గ్రింథములో గ్రామ్యములు నశ్లీలములు లేకుండఁ జేసితినని మామిత్రులు నివేదించియున్నారు. వీరు వ్రాసినవానికంటె గ్రామ్యములు మఱొక్కడనో యున్నవా?

వానికొఱకు వేఱే వెమకవలయునా? పొగాకు లేకుండ ముక్కు పొడి చేయవచ్చునా? గరళము లేకుండఁ దరుణార్కము సేయ వచ్చునా?

గ్రాంథికభాషలో నీగ్రంథ మెవ్వఁడైన వ్రాసియుం డినయెడల దానియుపోద్ఘాతములో ''సశ్లీలములు గ్రామ్య ములునిందుఁ జేరనీయలే''దని యెన్నఁడు నాతఁడు వ్రాసి యుండఁడు. గ్రామ్యభాషకున్న పసయు బండారమే యవి కావున మా మిత్రులట్లు వ్రాయవలసిన పనిలేదు. మాది గ్రామ్యభాష కాదు; వ్యావహారికభాష యని మాతూర్పు సోదరులు వాదింపవచ్చును. వీరు మాటలాడునదే కాదు; ఆంధ్రభాషయంతయు వ్యావహారికభాషయే. గ్రంథవ్యవహా రార్హభాషయొకటి సంభాషణాదివ్యవహారార్హభాష మఱియొ కటి. లక్షణము కలిగినదే గ్రంథార్హభాష. లక్షణము లేనిదే మీభాష. లక్షణ మున్నదని మీరుమాత్రము చెప్పఁగలరా? ఉన్నయెడల నెక్కడ నున్నది? ఎవరు చేసినది? ఇంకను గాల గర్భగోళమున నున్న "Un-written Grammar" ను లక్షణ ముగ గ్రహించి యిప్పుడు వ్రాయుచున్నారా? పెండ్లి యెప్పుడో యగునెడల—పెండ్లికూఁతురు పుష్పవతియై కొన్ని సంవత్సరములకు గర్భవతియగునెడల—నాగర్భము పరిపక్వ దశకుఁ బూర్ణము జాఱిపోకుండునెడల—గండములన్నియుఁ గడవఁ గడుపు ఫలించునెడల—నాబిడ్డఁడాఅవనాఁడు సందు గొట్ట సంతకుపురి కేగకుండునెడల—నత్తనితల కొలఁతకు సరి

పోవు కుళ్ళాయి నిప్పుడు కట్టించి భద్రపఱచి, యందఱకుఁ గూఁడ జూపించుసంసారి యూరిలో నుండవలసినవాఁడా? ఉన్మత్తశాలలో నుండవలసినవాఁడా? ఈయెడలలో నింక మొదటియెడలయే మాసోదరులకు సడలలేదే! ఆఫ్రేండ్లనుండి పెండ్లికూఁతుకొఱకే యాంధ్రదేశమంతయు వెదకుచున్నారే! వ్యావహారికభాష యేదో యిప్పటికిఁ దేలలేదు. చేయఁబోవు లక్షణము. తేలలేనిభాషకై యున్నది. కావున లక్షణరహిత మగుభాష మాభాష. అందుచే మేము దానిగ్రామ్యభాష యని యంటిమి.

ఈశైలికి మూడే గుణములు. మొదటిది ''పాఠ్యుల వాడుకను అనుసరించుట.'' రెండవది—''వ్యాకరణమూప ములు చాలామట్టుకు ఇప్పటి పాఠ్యులవాడుకను అనుసరించి యుట.'' మూడవది— ''అశ్లీలములు గ్రామ్యములు లేకుండఁ జూచుట.'' మొదటిదియు, రెండవదియుఁ గూడఁ బండితులవాడుక ననుసరించియే. కాని మొదటిది శబ్దముల వాడుకతో సంబంధించియున్నది. రెండవది వ్యాకరణమూప ములవాడుకతో మాత్రమే సంబంధించియున్నది. తత్సమ తద్భవ దేశ్యాన్యదేశ్యశబ్దజాలమం దేయేశబ్దములు పండితుల మాటలవాడుకలో బాహాటముగ నున్నవో యాశబ్దములనే గ్రంథరచనయం దుపయోగించితి నని గ్రంథకర్తగారి యభి ప్రాయము. అందుచేతనే ''నిష్ప్రయోజనముగా కేవలగ్రంథ స్థములై వాడుకలో లేని సంస్కృతముగాని ఉపయోగించలేదని

నానమ్మిక" యని మామిత్రులు వ్రాసినారు. ఈనమ్మిక యేమాత్రము దృఢమైనదో చూత్తము. ఆదర్శశబ్దము నెట్టి పండితులైన మాటులలో వాడుక జేయుచున్నారా? "ముందు మాట" యనునది వారి వ్యవహారభాషలో నెక్కడనైన నున్నదా? "శైశవం" బనునది వాడుకమాట యేనా? "గాదిలిపట్టి" యనునది వ్యావహారికభాషాపదమా? "అవధా" రనునది కేవలగ్రంథస్థమై నిష్ప్రయోజన మైనపదము కాదా? "సత్యకామ" శబ్దమున కర్థమేమి? వ్యావహారికభాష దీని నెప్పుడైన దరి జేరనిచ్చెనా? "విదిత" శబ్దము వాగ్వ్యవహార మున గ్రొత్తదికాదా? "సరవి" శబ్ద మేపండితునినోట వెడ లగా వీరుగ్రహించియుందురు? "సరసతనీరసత"లోత్రిప్రయోగ మద్భుతప్రయోగము కాదా? "ఇచ్ఛామాత్రక" మను శబ్ద ముమాట యేమి? "ఉనికితములూ" దీని కర్థ మేమి? దీనిని నోట వాడిన నూతనపండితుడెవడు? "శుకపికకోకిల" లాంధ్రభాషకు సజస్పృష్టికి నూడగ్రొత్తకాదా? "స్వల్పవెల యిది కళ్ళెపిరాంపిళ్ళగారి సంకరప్రయోగము కాబోలు! "మహాత్రెలివి—అతిచురుకు—బహుపులు" సిత్యాదులు దీని సహోదరులు. దృష్ట యుపదేష్టయు గూడ బందెలదొడ్డి లోనే యుంచబడినవా? "కదూ!" ఈజిల్లాలోగాని దీనికి దిగువజిల్లాలలోగాని యీశబ్దము నేపండితనిర్వాహ్యు డుప యోగించుచున్నాడో మే మెఱుగము. "నఖశల్యపరీక్ష" యనునది ముం దాంజనేయస్పృష్టిలోని దగునేమోకాని యీ

బ్రహ్మసృష్టిలోనిది కాదు. ''అఇతే'' ''అనిఆ'' యని మాటలాడునరుడు మనుష్యజాతిలోనివాడగునా? ఇట్లైన్నియని యెన్నగలము ? ప్రాచిక చెట్టు ముండ్లకు లెక్కయేమి?

కావున ''వాడుకలో లేనిసంస్కృతముగాని తెలుగుగాని ఉపయోగించలేదని నానమ్మిక'' యని వీరు వ్రాసిన వ్రాత నమ్మిక; వారట్లు వ్రాయుటకుఁ బ్రియత్నించిరాయలేకపోయిరా? కాక ప్రియత్నింపనేలేదా? ప్రియత్నింపనే లేదని మాయభిప్రాయము. అట్లు ప్రియత్నింపఁదలఁచినవారైనయెడల ''లక్షణముతోగాని ఈనూతనశైలికి మాటలతో పనిలే'' దని వీరు కంఠోక్తిగాఁ బదిపంక్తులకిందనే యెనుకటి నమ్మిక కచ్చాటనమంత్రముగఁ దిరుగ వ్రాయనేల? దీనియర్థమేమో కొంత విచారింతము. దీనిలో ముఖ్యములైనమాటలు మాటలు, లక్షణము నైయున్నవి. లక్షణ మనఁగ నిదివఱకుఁ బుట్టనిలక్షణము కాఁబోలు మాటలనఁగ నేమియో యాలోచింతము. శైలికి మాటలతోఁ బనిలేదని వ్రాయుట విరుద్ధముగనే కానఁబడుచున్నవి. కాని మాటలు లేకుండ శైలి యగునని వీరియభిప్రాయము మాత్రము కాదు. మాటలను సరియగునర్థమిచ్చినట్లు కూర్పలేకపోవుటయే వీరికున్నచిన్న లోపము. పోనిండు వీరి విభాగము ననుసరించి మాటలు రెండే విధములు. ''నిష్ప్రయోజనముగఁ గేవలగర్వస్థములై వాడుకలోలేని'' సంస్కృతపుమాటలు, తెలుఁగుమాటలు ననునది మొదటివిభాగము. ''ప్రాజ్ఞులవాడుకలో నున్నమాట'' లనునది

రెండవ విభాగము. మాట లనఁగ మొదటితరగతిలోనివి కా
వచ్చును. రెండవతరగతిలోనివి కావచ్చును. మాటలతో
మాకుఁ బనిలే దనఁగఁ గేవలగ్రింథస్థములైన మాటలు
మఱియు వాడుకమాటలు గూడ నీశైలిలో నుపయోగింతు
మని యర్థము తేలుచున్నది. ''గ్రంథవ్యవహారవాగ్వ్యవహార
భాషాభేద'' మీశైలిలో గణింపవలసినపని లేదని మామి
త్రులు స్పష్టీకరించుచునే యున్నారు. దానిని బట్టియే యవ
ధారుశైశవాదికేవల గ్రింథార్హ శబ్దములిందుపయోగింపఁబడి
నట్లు తోచుచున్నది. కాని ''పాఱిజ్ఞుల (పండితుల) వాడుకను
అనుసరించినా'' నని వ్రాసినారు. అట్లు వా రనుసరింపలేదు.
అనుసరించుటకుఁ బ్రయత్నమైనఁ జేయలేదు: ఒకవేళ ''వా
డుక'' యనుశబ్దమునకు మామిత్రులు గ్రింథములలో వాడుక
యనియు మాటలలో వాడుకయనియు నెటులైనఁ దప్పించు
కొనుటకై రెండర్థము చెప్పిరదరేమో! నిష్ప్రయోజనముగాఁ
గేవలగ్రింథస్థ లైనవి యుపయోగింపలేదని వెనుకపంక్తిలోనే
సెలవిచ్చియున్నారు. తోఁక లాగినయెడల ముక్కూఁడిపోవు
చున్నది. పైమాటకుఁ గ్రిందిమాట వెనుపోటు. పైయర్థము
నకుఁ గ్రిందియర్థము దిగఁదుడుపు! పైభావమునకుఁ గ్రింది
భావమునకు వట్టిగడ్డికొఱకచ్చునాయ్యము! మీరు బి. ఏ. పరీ
క్షలోఁ దర్కశాస్త్రమును జదివియుండిరని వినియుంటిమి. కాని
మీది తర్కశాస్త్రజ్ఞానము మీరు సెలవిచ్చినట్లే చిరునామాప్రవాసి
బీరువాలో నట్టడుగునఁ బెట్టవలసినదే యయినందులకు విచా

రించుచుంటిమి. ‘‘బీరువాలో నట్టడుగునఁ బెట్టుట’’ యనఁగ నిరుపయోగ మగుటచే నిరాకరించుట యని వీరి యర్థమని తోఁచుచున్నది. అది తప్పని నూవినయపూర్వకాభిప్రాయము. బీరువా కలులుండునని యెల్ల రెఱిఁగినయంశమే. సర్వదా వాడుక చేయుగ్రంథములనే యడుగులలోఁగాని నడిమి యలులోఁగాని పెట్టుట యాచారమైయున్నది. నిరుపయోగగ్రంథములను జిట్టచివరనున్న పైయలులోఁ బొఱవైతుము. పైయలులో మంచిగ్రంథము లెవ్వరు పడవైవరు. గడియగడియకు లేచి చేయియెత్తి పైకిఁజూచి యందకపోయినఁ గాలికిందఁ బీఁటవై చుకొని లాగినప్పు డొకటికి బదులుగ రెండుగ్రంథములు మ్రోఁదఁబడిన సహించుకొని యెల్లప్పుడు కావలసినపుస్తకములకై యెవ్వఁడు సంతత బాధపడఁడు. వీరి యీమాటలకు మాత్సర్యగురుకాపాగారి మాటలు “fit to be labelled and shelved in the cabinet of Literary history or bibliography’’ అయి యున్నవి. వీనిలో నట్టడు గనియర్థమిచ్చుశబ్ద మేది? ‘Labelled’’ అనఁగఁ జిరునామాత్రవాసి’’ యని వ్రాసినారు. పోనిండు మే మనుమాట కాధార మేమని మాపాఠకులడుగవచ్చును. “consigned to the dust and silence of the upper shell’’ అని Macaulay వ్రాసి యున్నాఁడు. ఈమాటలను దప్పుగఁ దెలిఁగించి తలకిందసామెత నొకదానిని సరియగుసామెతయని యాంధ్రిలోకము నకు మాపితుర్రిలు బోధించుచున్నారు. ఆంధ్రిభాష నాంగ్లే

యీవిధమైన నభివృద్ధిపథము మార్గములలో నిది యొకటికాదో లు ! ఆంధ్రశైలివిమర్శనములో నీయడుగుపై యడుగులతగవులాటను మాపాఠకులు మన్నింతురుగాక! తుదకుఁ దేలినయంశ మేదనఁగ మామిత్రులు పుడిపులవాడుక నను సరించి వ్రాయనట్లు స్పష్టము. మాటలలో నీశైలికిఁ బని లేదని వీ రెప్పుడనిరో యప్పుడే గ్రాంథికశబ్దముల నన్నిటిని గూడ గ్రంథములోఁ జేర్పవచ్చునని స్పష్టపడుచున్నది. సరసత, నీరసత, శైశవము మొదలగు గ్రాంథికపదములను వాము ప్రయోగించుటచే మఱింత స్పష్టపడుచున్నది. వీరు శైలినిగూర్చి యేమి వ్రాసినను దుదకుఁ జేసినపని యిది. వ్రాయఁదలఁచికొనినట్లే చెప్పియుండిన బాగుగ నుండియుండును. కాని యీగ్రంథములో మాత్ర మదిలేదని విచారింపఁ బడదు. మామిత్రులవలంబించిన యీలేఖనపద్ధతినే మఱి యొకరు స్థిరపఱుచుచున్నారు. గ్రాంథికభాషావాదుల కీనడు మను గొన్నిపరిశ్రమలిచ్చిన మ॥చా॥శ్రీ॥ వేమూరి విశ్వనాథ శర్మగారిట్లు సెలవిచ్చిరి.

"వాడుకలోనున్న కొన్నిరూపములను గ్రాంథికము లుగ సంగీకరించవమన్నారు గాని భాషలోనున్న పదములన్ని టికిని గ్రామ్యరూపములను గల్పించవలె ననారా?"

"కావున బూర్వశైలికి నూతనశైలికి భేద మేమియు లేదు. పూర్వశబ్దప్రయోగము లన్నియు మా కిష్టము. వానిని మేముగూడ నిరాఘాటముగఁ బ్రయోగింతుము. కాని మఱి

కొన్నిరూపముల సదనముగా మాత్రిము మేము చేర్చెదమని వీరియభిప్రాయమై యున్నట్లు కనఁబడుచున్నది. ఈరూపములే వ్యాకరణదుష్టరూపములు. శుద్ధగ్రామ్యరూపములు. గ్రంథానర్హారూపములు. పురాతనాధునాతనగ్రంథకర్తలెవ్వరనుకరణమందుఁ దప్ప నారూపములను బుద్ధిపూర్వకముగ నుపయోగించి యుండలేదు. గ్రామ్యరూపములు పూర్వగ్రంథకర్తలలో నెవ్వరో ప్రయోగించియుండిరని మాసోదరులు సంతోషించుచున్నారు. అవి కేవలము పరిమాదనులు. ఆధునికగ్రంథకర్తలలో ననేకులు గ్రామ్యరూపముల నుపయోగించుచున్నారని మామిత్రులు సంతోషించుచున్నారు. అట్లు పరియోగించుచున్నవారు వ్యాకరణమును బాగుగ గ్రహింపక పరియోగించుచున్నారు. ప్రమాదమునఁ బ్రయోగించుచున్నారు. అంతేకాని వ్యాకరణనియమమును విసర్జింపవలయుననుపట్టుదలచేఁ బ్రయోగించియుండలేదు. తెలిసి చేసినతప్పులకుఁ దెలియక చేసిన తప్పులకు భేదము లేదా? ఈపరియోగములఁ గూర్చి త్వరలోనే ముచ్చటింపవచ్చును. మనసోదరులు గ్రాంథికభాషలోఁ జేర్పనుద్దేశించిన కొలఁదిమార్పు లేవో చూతము. గ్రామ్యవాది ప్రథానమూర్తియగు శ్రీ గిడుగు రామమూర్తిగారిచ్చిన పట్టికనే యీకిందనుదాహరింతుము.

1 (a) విభక్తిరూపములు: ఉ॥ గుఱ్ఱపువాడిని,—వాణ్ణి. వాడికి,—వాడి,—నుంచి మొ॥

(b) బహువచనరూపములు: ఉ॥ గురిపువాండ్లు,—వాళ్ళు,—కోడళ్లు, అల్లుండ్లు, అల్లుళ్ళు, మొ॥

(c) 'అవి' అనేసర్వనామము యొక్క విభక్తిరూపములు: వాటి, వాటిని, వాటికి.

II (a) శతార్థకరూపములు: ఉ॥ చదువుతూ, చేస్తూ, కొంటూ, రక్షించుతూ, రక్షిస్తూ, వస్తూ, చేయించుతూ, చేయిస్తూ.

(b) చేతాదర్థకరూపములు: ఉ॥ చదివితే, చేస్తే, కొంటే, రక్షించితే, రక్షిస్తే, వస్తే, చేయించితే, చేయిస్తే, దీనిలోని రెండవయక్షర మచ్చుతప్పు కానియెడల ససాధ్యపుదవ్వే.

(c) భవిష్యత్కాలరూపములు: ఉ॥ చదువుతాను, చేస్తాను, కొంటాను, రక్షించుతాను, రక్షిస్తాను, వస్తాను, చేయించుతాను, చేయిస్తాను.

(d) 'కొను' యొక్కరూపాంతరములు: (చేసు) కో (వలెను), (పట్టుకొని), (పట్టు) క (పోయినాడు) (చదువు) కో.

(e) భావార్థకరూపములు: చేయడము, చేయడము నకు, చెయడానకు, చేయడానికి, పట్టుకోవడము.

(f) అవ్యయములుగా వాడే క్రియారూపములు: చాలా, కూడా, దగ్గరా, (రా) కుండా, మళ్ళా, తిరిగి, మళ్ళీ, (మూ) డవ, (మూ) డో, మొ॥

(g) అపవ్యర్థకరూపములు: చదివినా; విన్నా, విన్నాను, పడ్డా, పడ్డాను.

(h) తద్ధర్మార్థకక్రియాజన్య విశేషణరూపములు: చదివే, వచ్చే, చదివేటి.

(i) పరిశ్రమార్థకరూపములు: వాగియు, వాగియండి, వాగినేది.

III పరిశ్నార్థక, ఏవార్థక, సముచ్చయార్థక రూపములు.

(a) ఏది (లేదు), ఏదిన్ని, ఇదేనా, ఇద్దరునూ, చెప్పి, చేసినాడుకాడు, ఎక్కడా, అంతా, ఎప్పుడూ, మొ॥

(b) వాడూనేనూ, తండ్రికొడుకులు, అన్నతమ్ములూ, అమ్మను అక్కాను మొ॥

పైన జెప్పిన యాకొలందిరూపములన్నియు గణింపా ర్హములుగఁ జేయవలసినదని గాణిమ్యవాదుల యభిప్రాయము. ఈరూపములు కొలందిసంఖ్య గలవనియే యెంచఁదగునా? కాని, మ॥ రా॥ సెట్టిలక్ష్మీనరసింహముగారు విశాఖపట్టణమున నాసడుమ జరిగినసభలో భాషావాదసందర్భమున వానిని గొలందిరూపము లనియే చెప్పినారు. ‘ఎన్నియో లేవు. విభక్తిరూపవచనములు కొన్ని ఒకటిరెండు; సర్వనామరూపములు. క్రియలలో భావార్థకాది రూపములు కొన్ని. స్వల్పముగఁ గొన్ని పరిశ్నార్థకాదిరూపము; లేవో మూడు నాల్గు

మాత్రమే గాంధిక భాషలోఁ జేర్పఁదగినవి. ప్రాచ్యులు వీనిలోఁ గొన్ని తమగ్రంథములందుఁజేర్పనే చేర్చినారు. మిగిలి యున్న నాల్గుగూడ మనము చేర్చిన యెడల గాంధిక భాష చెడ" దని యర్థమిచ్చు మాటలను బ్రౌఢిమచే సంక్షేపముగఁ జెప్పినారు. ఈసూపములఁగూర్చిన వీరిమాట లల్పములుగ నున్నవికాని యీసూపము లాంధ్రభాషాపంచమునంత నొకఁడుసారి తలకిందుగఁ జేయఁజాలి యున్నవి. పరిభమా సంబోధనవిభక్తిసూపములు వారి పట్టికలోఁ జేర్పఁబడకపోయి నను వానిలోఁగూడ గాంధ్యసూపముల కవకాశముండుటచేఁ దుదకన్నివిభక్తులలోను గొత్తసూపములు కావలసియున్నవి. మార్పులు రాఁదగినయన్ని శబ్దముల బహువచనసూపములలోను గొత్తసూపములు కావలసియున్నవి. అది, ఇది, ఎదియను సర్వనామముల ద్వితీయాదివిభక్తి షష్ఠకమునందుఁగూడఁ గొత్తసూపములు కావలసి యున్నవి. ఇకఁదుదకు విశేష్యములలోను సర్వనామములలోను రాఁదగిన సూపములై సవి క్రియల కన్నిటికి భూతభవిష్యద్వర్తమానతద్ధర్మకాలము లన్నిటిలోను సూడు పురుషములలోను రెండు వచనముల లోను గొత్తసూపములు కావలసియున్నవి. పరిపంచమున నుండు సన్నిక్రియలకు భావార్థకమునఁ గొత్తసూపములు కావలసియున్నవి. అన్నిక్రియలకుఁ జేదాద్యర్థకమునఁ గొత్త సూపములు కావలసియున్నవి. అవ్యయములుగా వాడఁబడు సన్నిక్రియలలోఁ గొత్తసూపములుకావలసియున్నవి. అవ్య

ర్థకక్రియ లన్నిటిలోఁ గొత్తరూపములు రావలసియున్నవి.
తద్ధరార్థకక్రియాజన్య విశేషణములలో నన్నియుఁ గొత్త
రూపములు రావలసియున్నవి. అన్నిక్రియలకుఁ బ్రార్థనాద్య
ర్థకమునఁ గొత్తరూపములు రావలసియున్నవి. అన్నిక్రియ
లకు వాదాపుస నన్నియర్థములలో నన్నిపురుషములలో నన్ని
వచనములలోఁ గ్రొత్తరూపములు రావలసియున్నవని గ్రామ్య
వాదుల యభిప్రాయము. ఇక్కడకుఁ గ్రియలపని పూర్తిగఁ
గడతేఱినది. కాక పరిశ్షార్థకమందు నేవార్థకమునందు సము
చ్చయార్థకమునందుఁగూడఁ గ్రొత్తరూపములు రావలసియు
న్నవి. ఇక్కడకు విశేష్యములైనవి, సర్వనామములైనవి.
క్రియలైనవి; క్రియాజన్యవిశేషణములైనవి; సముచ్చయాదు
లైనవి. ఇవి యున్నియు నన్నిపురుషములలో నన్నివిభక్తు
లలో నన్నివచనములలో నన్నియర్థములలోఁ గూడనైనవి.
ఇఁక నేభాషాభాగమైన మిగిలి యున్నదా? మన సోదరులు
మిగులనిచ్చినారా? కాని మామిత్రులగు మ॥ రా॥ సెట్టిలక్ష్మీ
నరసింహముగారు ,,అబ్బే! ఏమియు లేదు. టొక్కుటొక్కు''
మని ,,అక్కడ నొక్కటి ఇక్కడ నొక్కటి'' యని యర్థ
మిచ్చినట్లు తేల్చి తేల్చి వదలుగా జాఱవిడిచిన పూఁతుమా
టలు వామనుఁడు చాఁపిన మూఁడడుగులు సర్వజగము నాక్ర
మించినట్లు సర్వాంధ్రభాషాజగత్తును సంకరపఱచినవి. ఈ
సందర్భమున నొకచిన్నకథ జ్ఞప్తికివచ్చుచున్నది. ఒకకోమటి
కిశ్వరుఁడు పరీక్ష్యుఁడై యొకవర మిచ్చెదను గోరుకొమ్మని

యాజ్ఞాపించినాఁడఁట! ''నా మునిమనుమని కొడుకునెత్తికొని యేడంతెరువుల మేడమీఁద నేనువిహరింపుచుండఁగాఁ గోడంబ్రద్ద కోడండ్రి కోడండ్రిచే నేవఁజేయించుకొనుచున్న భార్య వచ్చి నాకు సురటివైచుచు బార్హిహ్మణపరిచారిక చేత్రిలోని బంగరు గిన్నెలోని క్షీరాన్నమును జిన్నవానికిఁ బెట్టఁగ వలదనియేడ్చు నాతనికిఁ జందమామ యదిగో! నీపెండ్లినాఁడు నీకును నీభార్య కును నేనుజూపింపఁబోవు సరుంధతియదిగో! చూడు''మని ముచ్చటలుచెప్పుకొనుచు సర్వకుటుంబముపై నిరంకుశాధికారినై విచారలేశమైన నెఱుఁగకుండఁ గాలక్షేపము సేయుచుండుదుదకు నీలోకమున నుండునట్లు వరమీయవలయు'' నని పరమేశ్వరుని గోరెనఁట! శంకరుఁడు మూఁడుకన్నులవాఁడయ్యు సదరిపడి కోమటి కుశాగ్రబుద్ధికి గుండెలు కొట్టుకొనెనఁట! ఇఁట గోమటికోరుకొనని దేమున్నది? అంగదార్ఢ్యము, సధికాయారోగ్యము, సత్సైర్థ్యము, సంగనాసేవ, యనంతవంశవృద్ధి, యనేక భృత్యసమృద్ధి, యధికారపంపత్తి, యమిత్రైశ్వర్యము, సవిచారమసస్కృత, సంతమాన నాలోకమున సత్కీయపదవి మసకోమటియొక్క-ముక్కులో గోరికొనినాఁడు. ఈనెటి చిత్రికథ మామిత్రులగు మ. రా. సెట్టి లక్ష్మీనరసింహముగారి మాటలవలన జ్ఞప్తికి వచ్చినది. ప్రస్తుతాంశవిసర్జనమునకై మాపాఠకులు మమ్మిఁకమింతురుగాక!

అల్పసంఖ్యాకరూపములని యనేకరూపములని యీ తగవులాట యేల? పోనిండు! ఆవశ్యక మగునెడల నన్ని

రూపములు చేర్చుకొనవలయును. భాషాభివర్ధనాపేక్షుల కది యపేక్షణీయమే కాక యనివార్యమగు విధికూడఁ గాదా! విధిని జేయుటలో సందేహమేల? సంతోషపూర్వకముగఁ జేయుదుము. కాని యిన్నిగొప్పరూపముల నొక్కమాఱుగ గ్రాంథికభాషలోఁ జేర్చుకొనుట కేమియావశ్యకత గలిగినదో యాలోచింతము. అంతకుఁ బూర్వము సంస్కరణవిషయమై కొన్ని మాటలు చెప్పెదము.

ఈకాలమున సంస్కరణమునం దభిలాషము లేనివా రెవ్వరు లేరు. కాలమునుబట్టి యటులుండుట కవకాశము లేదు. దేశకాలపాత్రములఁ బట్టి మనపూర్వులకు మనకు విశేష భేదమున్నది. మనపూర్వులవలెనే మనమిప్పుడు నడచుకొన వలయుననిన సాధ్యముకాదు. అందుచే ననేకవిషయములందు సంస్కరణము చేసికొనక తప్పదు. అట్లు చేసికొనకున్న నెగ్గ లేము. అందులో నూఱుసంవత్సరములనుండి ప్రకృతిచరిత్ర మునఁ గలుగుచున్నమార్పు లిన్నియన్ని కావు. కొన్నిమా త్రమే చెప్పెదము. ఎక్కడ జూచినఁ గళాశాలలే! ధూమ శకటస్థానములే! కర్మాగారములే! సచిత్రదర్శనశాలలే! చిత్ర వస్తుప్రదర్శనమందిరములే! తంత్రీవార్తాభవనములే! నాగర కతయు శాస్త్రజ్ఞానకళయుఁ జేయిచేయిపట్టుకొని యెల్లెడ, నవ్వులు పువ్వులు, వన్నెలు, చిన్నెలు, మణులు, కానులు, వెదచల్లుచు వర్షించుచుఁ దేజోమయస్వరూపములతో నాట్య మాడుచున్నవికదా! ఎన్ని నూతనవస్తువులు! ఎన్ని నూతనాభి

పాశ్చాత్యములు! ఎన్ని నూతనపద్ధతులు! ఎన్ని నూతనాదర్శములు! ఎన్ని నూతనసన్నివేశములు! అన్ని విషయములలోను లక్షోపలక్షలగు మార్పులు జరుగుచున్నవే! ఇట్టి కొత్తపరిపంచమునఁ బ్రాతమనుజుఁ డొకఁడుత్పాటికాలము బ్రదుకఁగలఁడా? కావున వెల్లఁనులును సంస్కరణదీక్షులై యున్నారు. జంకి వెనుకాము చున్న జనుఁ డెవ్వఁడైన నున్నఁ గాల మాతని బలాత్కార మునఁ బట్టి యీఁదుపెనతరఁగలలోఁ బాఱవై చుచున్నది. ఇట్టి కాలస్వభావమును మాగాశ్యవాదిసోదరులు బాగుగఁ బరిగణింపక గ్రాంథికవాదులను బ్రాచీనపద్ధతిమాత్రప్రమాణులని సంస్కరణనిరాసకుల్లని దూఱుచున్నాము. గ్రామ్యవాదులు సంస్కరణప్రియులని గ్రాంథికవాదులు బహిరంగముగ నొప్పు కొనుచున్నారు. యథార్థమాలోచింపఁగ గ్రాంథికవాదులు మూఢసంస్కరణపరాయణులే. గ్రాంథికవాదులకంటె గ్రామ్యవాదులు సంఖ్యలో మిగులఁ దక్కువ. పేరున్నవో లేనివో యుండఁదగినవో కానివో, యేవో కొన్ని గ్రంథములను గ్రాంథికవాదులే వ్రాసిరిగాని గ్రామ్యవాదులు వ్యావహారికభాషా శబ్దార్థవిషయకపూర్వపక్షసిద్ధాంతములతోడనే కాలము వృథ చేయుచున్నారు. వీరిట్లు చేయుచున్న శ్రమమును సద్గ్రంథ రచనయందే వినియోగించియుండినయెడల శ్రమమునకాసాఫల్యము, వారికాకీర్తి, వారి గ్రాంథికనాదిసోదరులకా మనశ్శాంతత, నేశమునకా క్షేమము, కలిగియుండును. అట్లు జరుగ లేదు. విచారించిన లాభములేదు. పోనిండు. గ్రాంథికవాదు

లాంగ్లేయభాషాపాండిత్యమునఁగూడ వారిసోదరులు కిసుమం
తయుఁ దీసిపోవువారుకారు. అనఁగూడదుకాని మాసోదరులలోఁ
గొందఱొప్పడిప్పడే ,,అప్పకవీయ'' మని ,,ఆముక్తమాల్యద''
యని పేళ్ళు లెక్కఁపెట్టుచున్నారు. గ్రాంథికవాదు లిదివఱకు
గ్రామ్యవాదులను బ్రార్థించినారు. ఇప్పుడు ప్రార్థించుచున్నారుఁ
వారు కూడిరానియెడల నీక ముందుఁగూడఁ బ్రార్థింపఁదలఁచి
యున్నారు. ప్రార్థన యేమని? ఇదిగో!—

,,సోదరులారా! హైందవులకు మహోద్భుతమున నాం
గ్లేయులపరిపాలనము లభించినది. మన మనేకాంశములను
మనపరిభువులవలన నేర్చికొంటిమి. ఇంకను నేర్చుకొనఁదగినవి
యనేకము లున్నవి. అన్నియంశములఁ గూడ శ్రద్ధాళువులమై
నేర్చికొందము. ఈజ్ఞానభాండారము నంతయు మనభాషలోఁ
జేర్చికొందము. ఆంధ్రభాషాభివృద్ధి చేయఁజాలని యాంగ్లేయ
భాషాజ్ఞానము మనకు నిరుపయోగము. నూటికిఁ దొంబదు
గురవఱకు జను లజ్ఞులు. సులభశైలిని రచించిన గ్రంథముల
మూలమున దేశీయులకు జ్ఞానబోధము సేయుదము. పూర్వ
పరిబంధపాకము మాకుఁగూడ నిష్పాదు రుచింపదు. ఇదివఱకు
మేము రచియించిన గ్రంథము లన్నియు సులభశైలినే
యున్నవి. అవశ్యక మగునెడల నింతకంటె సులభశైలి
వాక్యఁ బ్రయత్నింతము. వ్యావహారికభాష దీనికంటె
సులభమని భ్రమపడకుండుఁడు. నాటినాటి కదిభేదము. భేదము
సామాన్యమనికూడ నెంచకుఁడు. వ్యావహారికభాషకు స్థల

నిర్దేశముచేసి మీ రాంధ్రులలోఁ గలఁతఁ బెట్టుట న్యాయము కాదు. మీయుద్యమ మన్నివిధముల సహాయకర మై యున్నది. గ్రాంథిక భాషలోనే సులభశైలిని గ్రంథముల వ్రాయుదము. మునుపు మనవా రెఱుఁగని యనేక సహాస్రవస్తువుల నిప్పు డెఱుఁగుదుము. వాని కన్నిటికిఁ గొత్తపేళ్ళను గల్పింపవలసి యున్నది. అవి యాంధ్రభాషలోనే కుదుర్చు కొందము. కావేని సంస్కృతనామములఁ బరిగ్రహింతము. మఱియుఁ గాదేని యాంగ్లేయభాషా నామములనే బాహాటముగ మన భాషలోఁ జేర్చికొందము నూతనాదర్శములను జేర్చికొని యాకృతిగ నూతనశబ్దములను జేర్చికొని యాకృతిగ భాషకాత్మ బల మంగబలముఁ గూడ నిచ్చి దాని నిట్లు సంస్కరించి యభి వృద్ధిపఱుతము. మీరు మాలో నీసమయమునఁ గలియక పోవుట కడువిచారకరముగ నున్నది. ఆంధ్రభాషకభివృద్ధి యితరభాషాశబ్దగ్రహణమువలనఁగాని యితరజాత్యాదర్శగ్రహణమువలనఁగాని మఱియొకవిధముగఁ గలుగదు. మనభాషాభివృద్ధిహేతుకసామగ్రులు మనభాషకు వెలుపల నున్నవికాని దానిలో లేవు. క్రొత్తవానిని మనము సంగ్రహింపవలసి యుండ గ్రాంథికభాష కనర్హమని యిదివఱకు విసర్జించిన గ్రామ్యరూపములను దిరుగ గ్రాంథికభాషలోఁ జేర్చుమందు రేల? గ్రాంథికభాష యిదివఱ కారూపముల నెఱుఁగక పోలేదు. వానిశక్తి వానిరుచి యిదివఱ కెఱుఁగకపోలేదు. అవి యక్కఱకు రావనియే వాని దోర్సివై చినది. ఆవునకు

క్షీరవృద్ధి కలుగఁజేయవలయునన్న నెప్పటికప్పుడు కొత్తగడ్డి వేయవలయును గాని యదివేసే తొలికిక్ పాఱవైచినతుక్కును దానిముందు వైచిన లాభమున్నదా? అది మూలొక్కనునా? విశేష్యముల కేమి సర్వనామముల కేమి, ముఖ్యముగఁ గ్రియల కేమి, యింక నితరభాషాభాగముల కేమి, Phonetics శాస్త్రము ననుసరించి వానికి భాషలో లెక్కలేనన్ని రూపములు వచ్చియుండఁగా, వాగనుశాసనులు, తత్తుల్యులగు మహాధీశాలులు తదూహాపముల నన్నిటిని బాగుగఁ బరిశీలించి కష్టోచ్చారణములు, కటువులు, నశ్లీలములు నగురూపముల నన్నిటిని విసర్జించి మిగిలియుండు సర్వాములు యోగ్యములు నగు రూపములనే గ్రంథముల వినియోగపఱచిరి. విసర్జింపఁబడిన యీ పెంటను దిరుగ గ్రాంథిక భాషలో నెవ్వరైనఁజేర్చి పోవుదురేమో యనుభయముచేతనే కవిత్రియమువారు చేసిన ప్రయోగములకంటె భిన్నప్రయోగముల నెవ్వరును జేయఁగూడదని గ్రంథకర్తలు తమలోఁదాను కట్టుబాటుచేసికొనిరి భాషకాభయ మిప్పటికి మూలమునఁ గలిగినది. ఈపనికి మాలిన నిర్బాల్యమును దిరుగఁ జేర్చుకొనఁగూడదనియే వారి యభిప్రాయముకాని నాగరకతావృద్ధ్యనుసారముగఁ బ్రాపంచిక జ్ఞానవృద్ధ్యనుసారముగ శబ్దపరిపంచమునఁ జేరవలసిన నూతన శబ్దముల పుట్టుక కభ్యంతర పెట్టవలసినదని వారియభిప్రాయము కాదు. పూర్వులలోఁగూడ సంస్కరణాభిలాషులనేకులుండిరి. న్యాయ మాలోచింపఁగ నట్టిసహేతుకపరిశీలనసత్య

సంస్కరణ మిప్పుడు జరుగుటయే లేదు. తొందుకుతొందర లేకుండ నీప్రక్క నాపక్కను బడిపోకుండ నెదుటిదానిని దేని నైన డీకొనకుండ సతివేగముసంగాక క్రిమముగ నుచితముగ జనోపయోగముగ నొక్కసారిగంగాక మనపూర్వులు సంస్కరణశకటమును హేతురథస్థంపై నిష్పక్షపాతముగ నిరాఘాటముగ నడపిరి. అటులే భాషాసంస్కరణ మాచరించుకొందమని మామనవి.

ఇట్లు గాంధికులచే బ్రియోగార్హములని యెన్నుకొనబడిన రూపములం దక్క నితరరూపములను భాషలోం జేరనీయవలదు. ఈకట్టుబాటును వారు మాఅలేదా? (వీరు మాఅలేదా) యని పలుకకుండు. అందుచే మనముమాత్రమే మేల మాఅంగూడదని వాదింపకుండు. పెద్దలలోనిమంచి మన కవలంబనీయముగాని చెడ్డకాను. కట్టుబాటున్నప్పుడు దానిని మాఅినవా రుండకపోరు. అట్లుమాఅుట యనునది కట్టుబాటును మఱింత బలపఱచునుగాని నీరసపఱుపదు. అట్లు మాఅిన వారు తప్పుచేసినవారుగ లోకులచే నిప్పటికిం బరిగణింపంబడుచున్నారుకాని, మాఅుటవలననే గౌరవింపంబడుటలేదు. మన మందువలన వ్యాకరణనియమముగాని పూర్వకవినియమము గాని వదలుకొనవలదు. వారు మనకంటె బుద్ధిమంతులు. కట్టుబాటుల ననుసరించి భాషకుం గావలసినంత యభివృద్ధి కవకాశ మిచ్చియున్నారు. కావున హరిప్రయోగములు మనకపయోగములు. వారి దుష్ప్రయోగములు మనకు దుష్ప్ర

యోగములు. వారు నిరాకరించినవి మనకు నిరాకరణీయ
ములు. అన్నిదుష్టరూపముల నొక్క-సారి భాషలోఁ బ్రవేశ
పెట్టఁబూనుట సంకరీకరణముకాని సంస్కరణము కాదు. అది
కాక యిందుల కావశ్యకత మీ కేమి కలిగెను? ,,ఎవ్వఁడు,,
శబ్దమున కెన్ని యోరూపము లున్నవనుచున్నారు. ఒక్క-తె
శబ్దమున కనేకరూపము లున్నవనుచున్నారు. ,,ఆఁడుది,,
యను నర్థమిచ్చు శబ్దములనేకములు భాషలో నున్నవను
చున్నారు. ఇదివఱకున్న రూపములె యమితములుగ నున్న
వని మీ రనుచున్నారు. భాషను నిష్కారణముగఁ బద్దలే
బరువు చేసిరని వారిని నిందించుచున్నారు. అట్టిచో దొళ్ళ
దోఁపుగ మీదుష్టరూపములు భాషలోని కెందులకు? కండ
పొదుఁగునకుఁ దిరుగ జీడిపాగయేల?''

"I am coming'' అను నింగ్లీషువాక్యమునకు ,,నేను
వచ్చుచున్న వాఁడను.'' ,, నేను వచ్చుచున్నవాఁడను ''
,,నేను వచ్చుచున్నాఁడను.'' ,, నేను వచ్చుచున్నాను '' అని
నాల్గురూపములు తెలుఁగున నుండ నివియే యెక్కువ యని
సాధించుచున్న మీరు ,, నేను వస్తున్నాను ,, ,, నేను వస్తూ
న్నాను'' ,,నేను వస్తూన్నా,, ,,నేను వస్తున్నా,, ,, నేను
వస్తుండాను,, ,,నేను వస్తూండాను,, ,, నే నొస్తున్నాను,,
,,నే నొస్తూన్నాను,, ,,నే నొస్తున్నా,, నే నొస్తూన్నా,, ,,నే
నొస్తుండాను ,, ,, నే నొస్తూండాను,, ,, నే నొస్తును ,, ,, నే
నొస్తిని,, ,,వస్తిని,, ,,వచ్చె,, ,,బచ్చె,, ,,వస్తి,, ,,బస్తి,,

అను పందొమ్మిదిరూపములను బైగ భాషలోఁ బ్రవేశపెట్ట
నేల ప్రయత్నించుచున్నారు? ఈరూపములు కేవలము పామ
రులు ప్రయోగించురూపము లనుకొనెదరేమో? అట్లెంత
మాత్రము కాదు. వేఱువేఱు జిల్లాలలో నిష్కళంక భాషా
జ్ఞానము గలపండితులు మాటలలోఁ బ్రయోగించు ప్రయో
గములే యివి. మీఱన్నిటి కాంగ్లేయభాషయే యాదర్శము
కాదా? దానిలో "I am coming" అను రూపము తప్ప
వేఱురూప మున్నదా? ఇప్పుడు మాత్రము దానినేల మీ
రాదర్శముగఁ జేసికొనరు? ఇదివఱకే నాల్గురూపము లుండ
మీరు బైగఁ బందొమ్మిది దానిపైఁ గట్టెదరా? గుమ్మడి
కాయయంత కొవ్వున్న కలికికి నులకయుండసవరము లెందులకు?

"పోనిండు! మీరూపములు జనసామాన్యమునకు
సులభతరముగఁ దెలియునందురా! "ఆశయములూ, స్వోచ్ఛో
చ్చారణమునకునూన్నా, సారస్వతప్రచారమునకునూన్నా" మొదల
యినపదములకు సులభములని యెంచిన మీపాత్యయము లెన్ని
చేర్చినను నాశబ్దములు సులభము లగునా? కాఠిన్యము పద
ములఁబట్టి యుండును గాని పత్యయములఁ బట్టి యుండునా?
ఆజానుబాహు లనఁగ నర్థము తెలిసినవారు "అనడ" మనినఁ
గాని "యనుట" యనిన నర్థము తెలియఁజాలరేమి? రాజుగా
రాశితులఁ బోషించు రనఁగ నర్థవిషయమై యమావాస్యాంధ
కారముగ నుండువారికిఁ బోషిస్తాఁడనఁగనే పూర్ణచంద్రో
దయ మగునా? గ్రంథసౌలభ్య మపేక్షించిన మీరు సీమ

సీమకు మాఱు వ్యావహారిక భాషను దల పెట్టకుండనే యుండ వలసినది. అట్లు నిశ్చయించుకొన్నవా రొక్కగ్రంథమైన వాడుక భాషలో వ్రాయఁగలిగిరిరా? అన్నిరాకడలు వచ్చిన తరువాత సన్నిపోకడలు పోయుసతరువాతఁ దుట్టతుదకు మీ రేమి చేయుచున్నారు? మాఱుపూలపదము లుపయోగించుట లోను దురోబ్ధము లగుపదముల నుపయోగించుటలోను మీరు గ్రాంథికవాదులను గూడ మీఱుచున్నారు. వాడుక భాషలో వ్రాయుదమన్న వెనుకటి పట్టుదలను విడువలేక వాడుకలో నున్న వ్యాకరణదుష్టగూపముల నన్నిటిని గ్రాంథిక భాషలో నిప్పుడు చేర్చుటకుఁ బ్రయత్నించుచున్నారు. ఈపట్టుదల మీ కెందులకు? పట్టుదల యంటిమని కోపమా? సౌలభ్యపర్యాయ జనముకూడ లేనప్పుడు మఱెందులకు వానిని జేర్చ సాహసించు చున్నారు.''

'' మీవ్యాకరణగూపములు సుందరముగను మంజుల ముగ నున్నవని యెంచి మీ రిందులకుఁ బూనుకొంటిరా? మీకుఁ గనఁబడుచున్న యీసౌందర్యము నీమంజులత్వము గూపరసగుణగ్రహణపారీణులగు మీ పెద్దల కేల కనఁబడి యుండ లేదు? అవి యథార్థముగ మీరూపముల కుండిన యెడల వారేల వానిని వదలుకొని యుందురు? తీసివేతగిండలు తియ్యగ నుండునా? పొల్లుసకు బింక మెక్కడిది? కంఠములో వెలితి యెవనికైనఁ గమ్మిముగ నుండునా? '' చెప్పుమ '' కంకె '' చెబతాడు '' సుందరముగ నున్నదా? '' అనఁగ ''

కంటె ''అంటే'' మంజులముగ నున్నదా? ''వానిని'' కంటె ''వాడిని వాణ్ణి'' ఎక్కువ సొగసుగ నున్నవా? ''పడినను'' కంటె ''పడ్డా'' పడ్డానూ యెక్కువ మృదులముగ నున్నవా? ''ఉనికితములు'' ''ఊహలూ కష్టసుఖములూ'' అనునవి యెంత వికృతముగ నున్నవి? ఈదిక్కు-మాలిన దీర్ఘము లెందు నకు? సముచ్చయార్థమందు మీరు కటాక్షించిన యీతోకలు శబ్దముల కెంత యసహ్యకృత్యము దెచ్చిపెట్టుచున్నవో మీకు దక్కు సందడుకు బోధపడుచున్నదే? భాషాగర్వంథ మనుకొంటిరా? పంబదరు వన్నుకొంటిరా? ఇక జాలింపుడు.

''అదికాక శైలిలోని బూరోత్తరశబ్ద గౌరవము సమాసముగ నుండవలదో? అట్లు లేకుంట యెంత హాస్యాస్పదమో! భాషాజ్ఞ మున్న మీకుని దెలియకపోవుట యేల? ''వాడు వుపన్యాసాల్ని శాంకర శిరస్సరత్నరిర్ఘుకిధోరణీ ధుకిణతతో చెబతాడు'' సభామధ్యసముద్దీపిత స్వర్ణసింహాసనాగూఢశ్లాఘవచందుర్డిడు లే స్తే సభంతామాంతారా?'' యని యనదగునా? ఆనందిమోర యేమి? ఈపందితోక యేమి?

"The intellectual qualities of style are correctness, clearness and simplicity. It perhaps, goes without saying that a literary style must possess grammatical and rhetorical correctness'' అని ''శ్లాఘా దొరగారే "The Interpretation of Literature'' అనుగ్రంథమున 62 పేజీలో వ్రాసినారు. ఈలక్షణము లేవైన నేమాత్రమైన మీరగ్రంథశైలికిని గలవా? ఈగ్రంథమును బ్రత్యేక

ముగ నాంధ్రీకరించిన శ్రీ శేషగిరిరావుపంతులుగారి గ్రంథ శైలి కేమైనఁ గలవా? మీ రే యాలోచించి చెప్పుఁడు. ఇంత యసందర్భముగ వ్రాయఁగూడదను నియమము మీ కెక్కడిది? లక్షణము తోగాని ఈనూతనశైలికి మాటలతో పనిలేదు.

"ఇదికాక యర్థదార్ఢ్యావశ్యకతను బట్టియో శబ్దసౌష్ఠవావశ్యకతనుబట్టియో మఱి యాతనిమనసున నున్న యేపరియోజనముకొఱకో గ్రంథకర్త తనగ్రంథమున నొకపుడు వ్యాకరణవిరుద్ధపరియోగమును జేయవచ్చును. దానిని దరువాతినారు మన్నించి యాకృతిగనే పరియోగించినయెడల నది కొంతకాలమునకు భాషలో స్థిరముగఁ జేరునధికారము కలది కావచ్చును. అంతే కాని గ్రంథము లిప్పటికి వ్రాయఁగూడ ముండెప్పుడో వ్రాయఁదలఁచి పదుగురు కలసి కూర్చుండి యీరూపముల నన్నింటిని భాషలోఁ జేర్పవలయునని పట్టుదలతో మాటలాడువారు మీరుతప్ప మఱెవ్వరైన నెచ్చటనైన నుందురా? మీపరియత్నము గ్రంథకర్తృమర్యాదకు భాషాసాంప్రదాయమునకుఁ గేవలము విరుద్ధముగ నున్నట్లు మీకుఁ దోఁచుటలేదా? తలతో నడచుట యెన్నఁడైన జరుగునా?"

"సోదరులారా! మీరు చేయుచున్నప్రయత్నమాంధ్ర భాషకు బలమునకుఁ గాదు; సౌలభ్యమునకుఁ గాదు; సౌందర్యమునకుఁ గాదు; సౌష్ఠవమునకుఁ గాదు; సందర్భమునకుఁ గాదు; మీరు చేయుప్రయత్నము సహజముకూడఁ గాదు;

కావున వ్యాకరణదుష్టసూపములను గ్రంథములఁ జేర్పకుండఁ గ్రంథముల హాయిఁడము.'' ఇట్లు మేము మాసోదరులఁ బాధింతుము.

భాషనే యింత నిరాలోచనముగఁ బాడుసేయుఁదల్చు వారు మాపాఠకులను చూరదృష్టితో వింతురా? ఇదిగో. వా రిట్లనుచున్నారు. ''గృహవ్యాపారములలో రాజకీయ వ్యాపారములలో న్యాయాధికారులసభలలో నుపన్యాసపీఠములపై మీరు మాటలాడుకొనుచున్న శబ్దరూపములనే తుక్క-ని నిరాకర్తవ్యమని పెంట యని మీరు నిరాలోచన ముగ దూషించుచున్నారా? అట్టి పనికిమాలిన చెత్తయే యగునెడల మీరేల యట్లుపయోగపఱచుకొనుచున్నారు? ఇట్టియభివ్యక్తియునే శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారు తమనిజమైన సాంపత్తిదాయమున వెల్లడించినారు. ''పెద్దలు నోట పలికేది పరిమాణంకాదు పాతవ్యాకరణాలే పరిమాణమంటే ఎవరు ఆవ్యాకరణా లన్నీ చదవగలరు?'' అని వారు వ్రాసియున్నారు. ఇంతేకాక యీసూపములు '' పండితులనోట పడిశుభ్రమై అనింద్యములై గ్రాహ్యములైన రూపములు'' అని మనగ్రంథకర్తగారు పరిపాదించినారు. అని మొదట నపరిశుద్ధము లయ్యను బండితులు వానిని మాటలలో వాడుక చేసికొనుటవలన నవి తమపూర్వాపరిశుద్ధతను వదలి యనింద్యములను గ్రాహ్యములునగు రూపములైనవని మనమిత్రులు వానికి శుద్ధపత్రికను గటాక్షించినారు. ఆలాగే కానిండు!

వ్యావహారిక భాషావాదిసోదరులారా! మనమొక చిన్నపని చేయుదము. మన మొక్కనిముసము వాదభేదముల వదలుకొని—చేతులుచేతులు గలుపుకొని—మనసులు కలియవు కాదా యని హేళనము చేయుచున్నారా?—సరే! అటులే కానిండు! శుద్ధి గలియని రాగములెన్ని—లయ కుదరని కీర్తనము లెన్ని! పాండిత్యము లేనిప్రాఁత లెన్ని! సందర్భము లేనిమాట లెన్ని! అటులే—ప్రపంచచరిత్రనటనములలో నిది గూడ నొకటి యనుకొన వచ్చునుగావున—జేతులుచేతులు కలుపుకొని—కొందఱు పండితులయొద్దకుఁ బోవుదము. ఇది వఱకుఁ బండితులను మీరు పెట్టరాని తిట్లు తిట్టినారుకారా! ఆపండితులు నోటఁబలుకు మాటలనే మీవ్యావహారికభాషా గ్రంథములకు మూలాధారత్వములుగ నిప్పుడు గ్రహించుచున్నారు. తిరుగఁ బదునాల్గు పంక్తులక్రిందనే పండితలోకము నంత నెంతభయంకరముగ మామిత్రులుగు గ్రంథకర్తగారు తూలనాడిరో చూడుఁడు. "పండితుల బోధలకూ నడతలకూ ఎట్లు సమన్వయము లేదో" అని మామిత్రులు సెలవిచ్చినారు! ఆహా! ఇది పండితపరిపంచమున కెంతతిట్టో—ఎంతపోటో—మాగ్రంథకర్తగారు పండితులకందఁజొక్కచేత మెడలలోఁ బతకములు వ్రేచుచున్నారు! మఱియొకచేత గుండెలలోఁ బాఁకులను దూర్చుచున్నారు. దీనిని గూర్చి యిటఁగాదు! ముందుఁ బ్రస్తావింతము. సోదరులారా! పండితులమాటలే మీకుఁ బ్రమాణము లిప్పు డైనవికావున మనము పండితుల

యెద్దకే పోవుదము. పండితు లనఁగ గ్రాంథికవాది పండితు లని మే మనుకొంటిమి. అంతే కాదా? పట్టు మనఁగఁ బదుగు రైస లేనివిూలోఁ బండితు లెంద ముండఁగలరు? పండితులు యెద్దకుఁబోయి ''ఆర్యులారా! వ్యావహారిక భాషను గూర్చి విూతోఁ గొంత మాటలాడవచ్చితిమి. విూరు శబ్దసౌష్ఠవము పూర్ణముగ నెఱిఁగిన పండితులుగదా! విూరు మాటలాడు కొనుమాటలలోఁ దప్పు లున్నవా? లేవా? అవి నింద్యము లగునా? కావా? దైవముఖమును జూచి యథార్థముగఁ బలుకుఁడు''ని వారి నడుగుదము. వా రేమనుచున్నారో వినుచున్నారా? ''నాయసలారా? మీ రింత తెలివి గలవారని మే మనుకోలేదు. నీ తెలివిమూలాన్ని మా కోకథ జ్ఞాపకము వస్తూంది. వక వోడలో కొందఱు మనుష్యులు పోతూన్నారట. వాళ్ళలో కొందరు పడవ పైటాపుమీద నేవో వినోదాల్తో కాలక్షేపం చేస్తున్నారట. వారికందరికీ దూరంగా మరొకాడు కూర్చుని యేదో తన్లోతా నాలోచించుకుంటూ తలపంకిస్తూన్నట్ట. అత నెవడో మహావేదాంతిని వీరంద రనుకొన్నార. కొంతసేపైనతరువాత ఆవేదాంతి వీళ్ళవద్దికనా వచ్చి—''దేవుని మొహం చూచి సత్యంగా చెప్పండి. యీ సముద్రిమంతా నీటిమయ మవునా? కాదా? యేమి మాట్లాడేరిమి' న్నట్ట. వాడి తెలివితక్కువ పరిశ్నచూచి అంతా సవ్వార. వా డేలాటివాడో విూ రాలాటివాళ్లు. సముద్రమే నీటి మయం; నీటి మయమే సముద్రమైనట్లు గ్రాంథికభాషా

నియమాన్ననుసరించి చూపగా తప్పులే వ్యవహారభాష ; వ్యవహారభాషే తప్పులుకాదా" యని పండితు లనుచున్నాగు. సోదరులారా ! మన మింతటితో నూరకుండవలదు—తప్పు లని యెత్తిచూపుచుండి మీరేల యీమాటలు నుపయోగించు చొనుచున్నా " రని తిరుగ బ్రశ్నింతము.—" పలుకుబడి తొందరచేత—పూర్వపలవాటుచేత—కొత్తగా మాట్లాడితే యెబ్బెట్టుగా వుండి పైవాళ్లు నవ్వుతా రనే సందేహంచేత—అందరిది యొకటేధోరణి చొటచేత మన్నితప్పట్టేవా డెవడూ లేడనే ధైర్యంచేత—గృహకృత్యపుగొడవల తో మాత్రపు మాటలు చాలవుగనకనా అనే నిర్లక్ష్యంచేత--లోకవ్యవహారం యేదో రీతిగా నడిచిపోతుందిగదా? యిప్పుడు మార్చడమెందు కన్న పట్టుదలచేత—మే మొక్కళ్ళమూ మారిస్తే వూళ్ళో వాళ్ళంతా మారొచ్చిద్దా అనేనిరాశచేత—తప్పులని యెరిగుం డిన్ని తప్పులు మాట్లాడుతూన్నాం. తెలిసిందా? నిజ మిది. మీ రేమనుకున్నాసరే." యని వారు ప్రత్యుత్తర మిచ్చు చున్నారు. సోదరులారా ! మన మూరకుండవలదు. "మీరు మీకంటె పెద్దలగువారితో గౌరవపాత్రులగువారితో మాట లాడినప్పుడుకూడ నిటులే మాటలాడుదురా? ఇంతకంటె వేరుగ మాటలాడుదురా?" యని తిరుగ బ్రశ్నింతము. "మీరు పెద్దలుగారూ? పెద్దలైనా సరే, పిన్నలైనా సరే, ధోరణంతా వొకటే. పాలికాపొడైతే "కూడు తిన్నావురా" అంటాం. కుట్టూడైతే "అన్నం దిన్నావురా" అంటాం.

మీవంటివా రెవరైనా వొస్తే ''భోంచేశారా'' అంటాం. మీవంటివా రొస్తే ''రాం డంటాం'' తాశీల్దారుగారొస్తే ''దయచేయం డంటాం'' మీదగ్గరైతే ''కెడతా'' మంటాం. రాజుగారిదగ్గరైతే ''సెలవుచ్చుకుంటా'' మంటాం. ఈమాత్రపు శబ్దాల్లో భేదమే గాని వ్యాకరణసూత్రాలు పిల్లలదగ్గిరా వొక్కలాగే తగలేస్తా'' మని వారుత్తరము చెప్పుచున్నాను.

సోదరులారా! ఇంక మన మేమయిన నడుగవలసి యున్నదా? లేదనుచున్నారా? పోనిండు నే నింకొక ప్రశ్నమడిగెదను. ''ఆర్యులారా! మీకుం దూర్వానం గూర్చున్నవారే గాంభీర్యవాదులు. మీరు మాటలలో నుపయోగించు వ్యాకరణవిరుద్ధరూపము లన్నియు సాధువులనియు గాంభీర్యములైనవనియు వీగి నిశ్చయము. వాని నన్నిటిని గ్రంథస్థములు చేయుమ రంట. మీరాభిప్రాయ మేమి?'' ''మాకొంపతీసి మేము పలికినామనే వాస్తారా యేమిటి? ఏదో మూలబడున్న మానోళ్ళు బయలేయడ మెందుకు? ఈబుద్ధిమంతులకివ్వాకదం పెందుకోసమైనట్టు? అందుకోసమేర్పడ్డ గ్రంథభాషను మానడమేమిటి? ఈకుండలలో గుత్తాలు దోలడమేమిటి? దీనికి దానికిగూడా అపరిచ్ఛిన్న కాకపోతే కడితిగోలెములో స్నానమేమిటండి? ఏమి! మన తూర్పువారు! అయ్యా! మీకు మీగ్రంథాలకు వక్రనమస్కారము. మమ్మన్నీలాగయినా బ్రతుకనియ్యండి. గ్రాంథిక భాషలో గ్రంథాలు చెప్పలేక పోతే కృష్ణారామా అని వూరుకోండి. మీకేమి బలవంతమా?

అంతేకాని మడిగుడ్డ లుండగా మైలగుడ్డలో కెంటానంటారే" అని వారు ప్రత్యుత్తర మిచ్చినారు. సోదరులారా! ఇక బోవుదమా? "ఏమిటి వీళ్ళు వట్టి "fools" అని మొట్టమొదటి నుంచీ అనుకుంటూనే వున్నామ"ని పలుకుచున్నారా? వీరి యిసుక పాతలపై దివ్యభవనములు గట్టుదలంచిన మీమాట యేమిటో యాలోచించుకొనకే వారి ననెదరేమి? వారియజ్ఞా నమును మీరు పరిహరింపలేరు. కాని మిమ్ములను మీరు దిద్దు కొనఁ గలరుగాదా?

కాని బుద్ధిమంతులును ధైర్యవంతులునగు మనగ్రంథ కర్తగారి సందర్భమున నొక్కవిశిష్టవాక్యము సధికార బలము చేబ్రకాశింపాదించినారు. "పండితులుకూడా లక్షణము మీరి పలుకునప్పుడు లక్షణము మారిన దనుకొనక తప్ప" దని వారు నిస్సంశయముగా సెలవిచ్చియున్నారు. ఈవిశిష్టవాక్యమునకు, గారణ మేమైయుండునో? గ్రాంథికభాషాలక్షణమే సంభాషణ భాషకుఁ గూడ నుపమోగించునట్లు చేయఁబడిన దను మా మిత్రుల భ్రమమే దీనికిఁ గారణ మని మే మూహింపవలసి వచ్చినది. వీరు భ్రమించునట్లు వ్యావహారికభాష కనువగు నట్లు కూడ లక్షణము చేయఁబడి యుండలేదు. లక్షణమును సది గ్రాంథికభాషకే చేయఁబడినది. వ్యావహారికభాష యన లక్షణవిరహిత మగుభాషయనియే యర్థము. లక్షణ విరహిత మగుభాషలో మాటలాడుచుండు పండితులు లక్ష ణము మీఱి పలుకుచున్నారని మామిత్రులు పలుకుటయు,

నందువలన లక్షణము మాత్రము దనుకొనక తప్పదనియుఁ బలు
కుట యేమిసందర్భముగ నున్నది? మాటలకు లక్షణమే
లేనప్పుడు మాత్రము నేది? పూర్వపూర్వాకారణుల కాలములోనే
"వస్తాము" మొదలగునవి నింద్యగ్రామ్యములుగ నిరాకరింపఁ
బడి యున్నవి.—

ఒకవేళఁ బండితులు లక్షణము మాటపలుకునప్పు డ
నఁగఁ "బండితులు వ్యాకరణవిరుద్ధము లగుశబ్దములు గ్రంథ
ములఁ బ్రయోగించినప్పు డని" వీరి యభిప్రాయమేమో?
అట్టి విరుద్ధప్రయోగము లున్నయెడల వానిని గ్రంథకర్తల
పొరపాటు లననలయునుగాని వాని నాధారముగఁ జేసికొని
లక్షణమే మాటినదను కూడ మనగ్రంథకర్తగారు పలుక
సాహసింపవచ్చునా? సబుమేష్టర్ పెట్టుగారు లంచములు ప్రీసి
లో న్నచో "Penal Code" మాటినదనుట తగునా? పండితుఁ
డెవఁడైన నసత్యమాడినచో "నానృతంవదేత్" ను వేదవాక్య
ముపై నెట్టిగీతను పెట్టవలసినదేనా? విశ్వామిత్రుని మేనకా
సంగమమున నీతిచట్టము మాటిన దనవలసినదేనా? శాస్త్ర
ములు తప్పులను శాసింపవలసినవికాని తప్పులు శాస్త్రములను
శాసింపవలసినవా? కొంచెము హెచ్చుతగ్గుగ నన్ని భాషలలో
నందఱు గ్రంథకర్తలు కూడ దుష్టప్రయోగములు చేసి
యుందురు. ప్రమాదము మానుషికము కాదా? అల్పజ్ఞుల
గ్రంథములలోని తప్పులను బెంటుపై మొలిచిన కుక్కగొడు
గులనలె నెవ్వరును గణింపనే గణింపరు. మహాగ్రంథకర్తల

యుద్గ్రంథములలోని తప్పులను చులసీవసమందలి కుక్కపొగాకు మొక్కలవలె సపరిశీలనముగ బెద్దలుచూచి విసర్జించిరి. ఋ మూలతప్పులు నార్షములని మృదులముగ నిరాకరించిరి, కాళిదాసాది కవుల తప్పులను బ్రమాదములే యని త్రోసివైచిరి.

ఒక్కొక్క మహాపురుషుండు వ్రాసినగ్రంథముల నర్థ విచారణములో నిమిత్తమైన లేకుండ నూరక చదువుకొని పోపుటకే మనయాయువులో సగముకంటె నెక్కువగ బట్టును. అట్టి పుంభావసరస్వతులు దేశమునకు దేశభాషకే కాక లోక మునకుఁ జేసిన మహోపకారము ముందు బ్రాలేయాచల మొక్కపరమాణువైనఁ గానేరదు: అట్టివారి గ్రంథములలో నేవియైన నెఱుసు లుండినచో వానిని సురక్షితములు చేయ వలయు ననికొంద ఱూహించిరి. ఎవరెట్లుచేసినను గ్రంథ కర్తలయంచుండు మహాగౌరవముచే నింత దేవులాడిరి కాని తప్పులయం దుండుపేక్షచేఁ గాదు. తప్పులు తప్పులే. అందఱి వలెనే మనయాంధ్రకవులు కూడఁ దప్పులు వ్రాసియుండ వచ్చును. వ్రాసి రని కంతోకిగా శ్రీ గి॥ రామమూర్తి పంతులుగారు ,,లాక్షణికుఁడైన యప్పకవి తన లక్షణగ్రంథ ములో IV 271 వ పద్యములో వీటిలోపల '' అనిన్ని, ఆంధ్ర కవితాపితామహుఁడు మనుచరిత్రములో IV 58 వ పద్య ములో ,, తన్నిం '' అనిన్ని, ఆలంకారికుఁడైన మూర్తికవి తన నరసభూపాలీయములో ,,అరవై '' యనిన్ని, చిల్లరకవు లందరో ,,కొని'' ,క' చేసి ,, యెంచుక, మానుక, పట్టుక ''

అనిన్ని, వేమన "మునిగేరు ; పోయేనాఁడు ; ఇచ్చేవారల ; మొక్కేఁటి; కోరితే" అని ప్రయోగించియున్నారని నిజమైన సాంప్రదాయమున 65 వ పుటలో వ్రాసియున్నారు. ఇవియే కావుం. ఇట్టివనేకము లుండవచ్చును. ఇవి యన్నియు గ్రంథకర్తల తప్పులే యైన ట్లిప్పు డెట్లు నిర్ధారణము చేయవచ్చును? ఏనాఁటిగ్రంథకర్తలు! ఏనాఁటి గ్రంథములు! నూఱుసంవత్సరములలోపున మరణించినవారి తాళపత్రగ్రంథములనైన నిప్పుడచ్చు వేయించుటకై పరిశీలించినప్పుడు వానిలో ననేకస్థలముల పూజేసిపాదములపద్యములును రెండేసిపాదముల పద్యములును సగపాలు పాదములున్న రెండుపాదములు గీతములతో రెండుపాదము లాటవెలఁది సాంకర్యముగల వింతపద్యములు యతిప్రాసములు కుదురనిపద్యములు మనమెన్ని కాంచుచుండుట లేదు! ఈలోపములన్నిటిని మన మెట్లో సవరించుట లేదా? ఎటులో యొకటులు గ్రంథకర్త యభిప్రాయము లోకులకుఁ దెలిసినఁ జాలునని విశేష శబ్దవిచారణము సేయకుండ మన మెట్లో పూర్తిచేయుచుంటిమా లేదా? మొన్న మొన్నటివారి గ్రంథముల లోనే యిట్టి ప్రక్షిప్తము లింతగా నుండుటకు విధిలేని యవకాశము లిన్ని యున్నవి కదా! అట్టిచో నచ్చుకూటములు లేనిదినములలోఁ—గాగితములే లేనిదినములలోఁ దఱచుగ మసి రాచి యిరువదిమూళ్ళ తాళ్ళితోఁ గట్టి చెదలు పట్టకుండ బీటలపై వేలాడఁగట్టి ప్రతినిమేషమును దొట్టిలోనున్న చంటిపిల్లలవలె వేయికన్నులఁ గనిపెట్టి కాపాడవలసిన

సోపదర్శ దినములలోఁ బదాన్యంతమందున్న ,, వచ్చినన్ ,,
అను దానిని ,,వచ్చిననూ,, యనియు, ,,చాకలిని,, ,,తానకలి,,
యనియు, ,,గిన్నెను,, ,,గిండ్నె,, యనియు వ్రాయుటకంటె
సౌష్ఠవముతో వ్రాయఁజాలని లేకరు లున్నదినములలో—
వారినైనను గుటుంబములతో నింటఁబెట్టుకొని పోషించుచు
సంవత్సరములకొలఁది నింటనే యుంచుకొని బ్రతిమాలి గ్రంథ
ములు వ్రాయించుకొనవలసినదినములలోఁ—బూర్వగ్రంథము
లను మాత్రమే—భాషను ధ్వంసముచేయుట వారి పర్యు
త్సుకము కాదు—బుగ్గిచేయ సంకల్పించుకొనిన మహామ్లే
చ్ఛుల దినములలో—వాఙ్మాత్రప్రసన్నతయే కాని లక్ష్మీప్రస
న్నత లేనిదినములలో—మనపూర్వులు వ్రాసినగ్రంథము
లీమాత్రమైన, నింతమట్టునకైన, మనవారి భాషాభిమానము
చే, గ్రంథాభిమానముచే, దేశాభిమానముచే, నిలిచినవని
మహానంద మొందఁదగదా! టొక్కుటొక్కు మని యొకటి
రెండు గిన్నెలు పంతులుగారు పదివేళ్ళపై లెక్కపెట్టఁగల
తప్పులతోడనైన నిప్పటికి నిల్చియున్న వని సంతోషింపవలదా!
ఈగ్రంథములోని ఘుణాహరణావశిష్టము లగుఖండపాదములు
ద్విపాదములు మొదలగువానిని నెందఱెందఱో యెన్నివిధములుగ
సంస్కరింపఁగ సంస్కరింపఁగ నేటి కీతప్పు లయినవో! భాగ
వతమును వెలిగందల నారయాదు లగుపోతనామాత్యశిష్యు
లనేకస్థలముల సవరించిరని వినియుండ లేదా? అటులే గ్రంథ
కర్తలశిష్యులు, శిష్యోపశిష్యులు, వీథిపురాణవ్యాఖ్యాతలు,

లోకులు, గ్రంథముల నెన్నిమాటులు దిద్దిరో యెవరు చెప్పఁ గలరు? ఈతప్పులన్ని గ్రంథకర్తలవే యని పలుకుట వాహా సాహసము కాదా? వారు లోకమునకుఁ జేసిన మేలు మఱచి పోవుటయె కాక మీఁదుమిక్కిలి వారిదోషము లెన్నుటా? అప్పకవి ‘‘వీటి’’ నని ప్రయోగింప లేదా? యని గి॥ రా॥ పంతులుగారు సెలవిచ్చియున్నారు. అది ప్రక్షిప్తమని చూపుట కనేక కారణములు గ్రాంథికులు కనఁబఱచినారు. కొన్ని ప్రతుల లోని యథార్థరూపమును గూడ గనఁబఱచినారు. దేశము లకు, కాలకు మైత్రి గలిపెనని పోతనామాత్యభాగవతమునే సలక్షణగ్రంథముగ గ్రహింపక నిరాకరించిన యప్పకవి గి॥రా॥ పంతులుగా రొత్తి చెప్పినట్లు లాక్షణికుఁడైన యప్పకవి— ‘‘వీటి’’ ని బ్రయోగించునని మన మనుకొనవచ్చునా? ‘‘వీటి’’ ననుశబ్దమును మఱొకఁడనైన నాతఁడు తనగ్రంథములో నా యర్థమునఁ బ్రయోగించెనా? అదిగాక, రామమూర్తి పంతులు గారు చూపినతప్పుల నాయాగ్రంథకర్తలు తమగ్రంథములలో మఱొకఁడనైనఁ జేసియుండిరా? అవి యన్నియు గ్రంథకర్తల తప్పు లగునని చెప్పుట వలనుపడదని మాకుఁ దోఁచుచున్నది. పోనిండు. గ్రంథకర్తలతప్పులే యని యొప్పుకొందము. అట్టితప్పులసు దరువాతివా రెవరనుసరించిరి? అవి నిరాకరణీ యములే యని తటస్థముగ నూరకుండిరి కాదా? అది గాక తప్పుననుసరించు బుద్ధిమంతు లేజాతిలో నేకాలములో నేదేశ ములో నేభాషలోనైన నున్నారని యిప్పటివఱకు వినియుం

టివా? గురువుగా రడ్డాకు విస్తరిలో నన్నము: దినుచు: బ్రమాదవశమున: గుట్టుడుపుల్లను మింగ:గ వారిశిష్య లన్న మును మానివై చి పుల్లలనే మింగెదమందురా? అట్టివా రన్న యెడల సోదరులారా! మీరు వారెట్టివారని యూహించుకొం దురు? పూర్వుల దుష్ప్రియోగముల నింత కష్టపడి కనిపెట్టి వానికంటె నెక్కు-వతప్పులను బ్రియోగించుటకు: బూనుకొనిన మీరు సహస్రమణిసంకాశములగువారి సత్ప్రియోగకోటు లను మీరు చూచి గ్రహించి యానందించి వాని సౌందర్య ములో సహస్రాంశమైన సౌందర్యముగల సత్ప్రియోగము లతో సద్గ్రంథముల వ్రాయుట కేలపూనుకొనరాదు? అట్లు వ్రాయుటకు బుద్ధిమంతు లగు మీరు సమర్థులు గాక యుం దురా? గాయకుని గానములోని లేతముదుళ్ళు, సాపువరివి కలు, చౌకతానములు, మంద్రితారకములు గుర్తెఱిగి వాని వలెఁ బాడుటకు: బ్రియత్నింపవలయునుగాని యాతఁడు విధి లేక యబుద్ధిపూర్వకముగ మొగమునఁ గనఁబఱచిన వెక్కి రింపులను మాత్రమే దశగుణాధికముగ ననుకరించుట మతిమం తులలక్షణ మగునా? నతివానిన తిని మన మనుకరించిన యెడల నాతఁ డెప్పుడో మన్నపై బెడ్డను విసరఁడా? సోదరు లారా! అట్లు—మీ రీకీర్తిగఁ బూర్వుల ననుసరించుటవలన బూర్వమహాపురుషుల యాత్మశ్రీలకు బాధనిచ్చినవారుగూడ నగుదురు. వ్రాశ స్త్యమును వదలి ప్రమాదమును గ్రహిం చుట ప్రతిభకలపురుషునిపని కాదు కాదు.

అల్పబుద్ధు లన్నిజాతులవారిలోఁగూడఁ బూర్వపురు షులను జేతనైనవానిలో ననుకరించుట కొంత సహజమై యున్నది. "Shakespeare" ను "Macbeth" లోఁ దరువా తివా రెవ్వ రనుకరింపలేకపోయినను నాతనిమెడపటిలో నందఁ అనుకరించిరి. ఇప్పటి కది "Shakespearean Collar" అను పేరఁ బరఁగుచున్నది. అతని "King Lear" లో ననుకరింప లేకపోయినను గిరజాలలోఁ దరువాతివా రనేకు లనుకరించిరి. "Byron" వలెఁ గవితఁ జెప్పలేకున్నను నాతని గళపట్టవిసర్జ నమును, గాలుకుంటితనమునుమాత్రము తరువాతివా రనుక రించి రని "Macaulay" వ్రాయలేదా? ప్రత్యక్షముగ మే మెఱిఁగినయంశ మొకటిచెప్పెదము. మాకు నడుమువంచు కొని యూఁగుచునడచు గురుఁడొకఁ డుండెను. మాసహపాఠ కుఁడొకఁడాతని మనోనమగ్రత్వము ననుసరించుట మానివైచి యాతనియంగ నమగ్రత్వము ననుకరించెను. పాపము! ఇట్టివా రింతకంటె నేమి సేయఁగలరు? సూక్ష్మబుద్ధు లేదిసుగ్రహమో దానినే పరిగ్రహింతురు.

అంగవైకల్యానుకరణోన్మాద మిట్లున్నజాతులలోఁ దఱు చుగ నున్నది. కాని యెవ్వరును బూర్వుల గ్రంథదోషము లనుమాత్రమైన ననుకరించుట జరిగియుండలేదు. అది యిప్పుడు మనదేశమున సంభవించుట కడుశోచనీయము. కేవల మనుకరించుటయే కాదు. వారికంటె నెక్కువదోషములను వారియుటకు మాసోదరులు దీక్షవహించి యున్నారు. సోదరు

లారా! మీ రిట్లేల వ్రాయవలయును? ఈపరీక్షనుగూర్చి
గి॥ రా॥ పంతులుగారు రుత్తరముతో సిద్ధముగ నున్నారు. ''సిరం
కుశాఃకవయః''. అని కవులు వారి చిత్తంవచ్చినట్లు వర్ణలో
పాలువర్ణాగమాలు ఆదేశాలు అపభ్రంశలూ పద్యాలలో
గణాలు పాశిసలూ యతులు యమకాలు కుదరడానికోసం
ఏమిపడితే అది మార్చి వ్రాసినారు. వాటి అన్నిటికి సూ
త్రాలు చేసి అయినదీ కానిదీ ముడిపెట్టి సమర్థన చేయడానికి
ప్రయత్నించి అయినది కానిది అనీ, కానిది అయినదిఅనీ
లాక్షణికులు లక్షణాలు చేసినారు. ఓభగవంతుడా! ఏమిగతి?
పండితులకు మరి వేరే పని ఉండదుగనుక చచ్చినదాకా వ్యాక
రణాలు చదువుకొని ఇంగ్లీషుజన్మములోనైనా లక్షణముగా
మాటాడడము వ్రాయడము నేర్చుకోగలరేమోకాని—''యని
సరసముగ సాహసముగ వారు పలికిరి. బుద్ధివచ్చినదిమొద
లూపిరి పోవువఱకు బండితులు వ్యాకరణమును జదువుకో
వ్నను బునర్జన్మములందైన సలక్షణముగ వ్రాయుట సందేహా
స్పదమని వారు సెలవిచ్చుచున్నారు. వీరి భాషాపరిజ్ఞానము,
వీరి పరమార్థగ్రహణశక్తి వీరి పాండిత్యపరిజ్ఞానము, నద్వితీయ
ములుగ నున్నవి. సలక్షణగ్రంథలేఖనము సాధ్యముకాని
కావ్యము గావున వీరు చెప్పుపదేమనగ:—''అయ్యా! కర్మ
మా! దేవు డిచ్చిన నాలుక పెద్దలందరూ ఆడించినట్లు నేనూ
ఆడిస్తూఉంటే తప్పు అంటా రేమిటి? పెద్దలందరూ ఒక్కలాటి
అన్నమే తింటూ శాస్త్రములో చెప్పినట్లు అడవిలో ఆకృష్ట

పచ్చాలు ఏరి తెస్తేకాని అర్హమైన ఆహారము కాదంటే ఎక్క డికి పోయి లేకి ఏరి తెచ్చుకోగలరు అందరునూ?"

కావున జేలినపర్యవసానము:—తప్పులు లేకుండ వ్రాయుట సరునితరము కాకుండుటచే బుద్ధిపూర్వకముగ దప్పుల నెన్నియైన వ్రాయవచ్చునని తేలినది. ఆహా! మెట్టి నీతిని వీరు బోధించుటకు సాహసించిరి! ఎంతసిద్ధావంతుడైన విద్వత్సభా బారము గనలేడని వీరెఱిగి యుండియు వీ రీనాలుగు ముక్కలుమాత్ర మేల చదువుకొన వలయును? కేవల విద్యా విహీనతను వీ రుండిన యెడల నీగొడవలు లేకుండును గాదా? ఎంత శిష్టతగల బ్రాహ్మణుడైన కైన నుదక పవనాంత్ర క్రిమిజాలా హారణము తప్పసు కాపీన మాంసహారి కాకుండుటకు సాధ్యమే. లేదని యెట్లొగి గొడ్డుమాంసమును నిశ్శంకముగ దినుబ్రాహ్మణ చండాలుడెవడైన నున్న యెడల నాతనికి మనరావుసాహేబు గారు గుగూత్తములై యుండరా? వెగటుగు నీయంశవిమర్శ నము నింతటితో జాలించెము.

దీనికి బైనున్న వాక్యము "లక్షణము పండితులు చేసి, నది కనుక పండితులకు మార్చుటకు స్వతంత్రిము ఉన్నది" యనునది. లక్షణము పండితులు చేసినదే యగును. దాని దాని ననుసరించియే పండితులు వ్రాయదగినదియు నగును. కాని యప్పటప్పట నొకగ్రంథకర్త సుప్రయోగమని భ్రమ పడియో యేదైన ప్రయోజన మపేక్షించియో యపండిత ప్రయోగమును జేయుటయుం గలదు. లక్షణమును మార్చ

వలయు నను నుద్దేశముతో నాతఁ డీదుష్ప్రయోగమును జేయఁడు. అంత బుద్ధిహీనుఁ డాతఁడు కాఁడు. అప్రయోగము సొగసుగ నుంటచే దానిని విడువక మనసుపుట్టక చేసి యుండును. లాక్షణికు లింతమాత్రమున కే తన్ను దిట్టుదురా యనుధైర్యముచేతనైనఁ జేసియుండును. తిట్టుదురు గాని దాని కన్న నేమి చేయుదురను మొండితనమునఁనైనఁ జేసియుండును. ఇంతమాత్రమునకై లక్షణము మాఱిన దని చెప్పఁ దగదు. మార్చుట కాతఁడు స్వతంత్రుఁడును గాఁడు. ఆతని తరువా తివా రాప్రయోగమునే బహుళముగఁ జేసి యుండినచోఁ గొంతకాలమున కది లక్షణములోఁ గాలు పెట్టుటకు సమర్థత గలది యగును. అప్పుడైన నేమూత్రమున కిది యవిధేయమో దాని కాలికిందనే చేరును. పూర్వసామాన్యసూత్రమున కణు మాత్రమైన మార్పులేదు. భంగము లేదు. దాని వ్యవహార మునకు మినహాయింపుగ మాత్ర మది పొడచూపును. లక్షణమునకు మార్పనఁగ నిదియే. పండితుల స్వతంత్రత యనఁగ నింతయే. ఇట్టి మార్పులు బహుస్వల్పముగ లక్షణములో నెన్ని వందల సంవత్సరములలోనో జరిగియున్నవి. అభివృద్ధి దశలో నున్న యన్ని భాషల కిట్టిమార్పు సహజమే. కాని మనకూర్పుసోదరులు లక్షణములోఁ జేయనిశ్చయించిన మా ర్పెట్టులున్నది? అన్ని భాషాభాగములలో నన్ని విభక్తులలో నన్ని కాలములలో నన్ని పురుషములలో నన్ని వచనములలో నిదివఱకు నిరాకరింపఁబడిన దుష్ప్రయోగముల నన్నిటిని

బలాత్కారమున నొకకొసారి పరివేశపెట్టఁ బ్రయత్నించుట యై యున్నది. ఇది సంస్కరణపరియత్నము కాదు—సంహరణపరియత్నము. లక్షణమును మార్చుట కిప్పటిపండితులు మాతామ్రపుసోదరులట్లో నెవరు? ఇంకొక నాలుగువందలసంవత్సరములకైనను లక్షణమును మార్చుటకుఁ దగిన శబ్దార్థజ్ఞానము గల గ్రంథకర్త లెవరు? ఈపండితు లీగ్రంథకర్త లేనా లక్షణమును మార్చుట? లక్షణమనఁగ నుయ్యాయో, గొయ్యాయో యనుకొనుచున్నారు కాఁబోలు. మనవారు దానినిఁ దగ్గివ్వినప్పుడు మనకు దానినిఁ బూడ్చుటకు స్వాతంత్ర్యత లేదా యని వాదించుచున్నారా? ఆహా! విశాలక్షణజ్ఞాన మెంతదూరము వ్యాపించినది! ఈస్వల్పాంశమును ఖండించుటకై యిదివఱకుఁ జెప్పినమాటలే చర్వితచర్వణములుగఁ జెప్పనేల? కావున నొకటి రెండుమాటలు మాత్రమే చెప్పి చాలింతుము. లోకము నందు మంచికట్టుపాటు లన్నియుఁ బండితులు చేసినవే. అట్టి కట్టుపాటులలో నత్యంతపురాతనమైనది వివాహపుఁగట్టుపాటు. ఇది యారంభమైనదిమొద లిప్పటివఱ కీమర్యాదను గొందఱు పండితులుగూడ మీఱినారు; ఇంక మీఱుచున్నారు, ముందు మీఱఁగలరు. పండితులు చేసిన యీకట్టుపాటును బండితులు మార్చుటకు స్వతంత్రులని యెంచి యేపండితులు గాని మన దేశములో నింతవఱకు దేశపుణ్యమున బయలుదేఱి యుండ లేదు. కాని యవతలిప్రపంచమున నిట్టిప్రయత్నమును గొందఱు చేసిరి. వా రేమాత్రము కృతార్థతను బొందిరో యెన్ని బాధ

లకు లోనైరో యెంత నగుఁబాటునకుఁ బాత్రులో లోక మెఱుఁగక పోలేదు. సోదరులారా! మీరు భాషనొక్కసారి తలక్రిందుచేయుటకు సట్టి పర్యత్నమే మీకు లక్షణమును మార్చుటకు స్వతంత్రత యున్నదనియే యనుకొందము. ఇప్పుడు మీకంతమహాకార్యమున కేమి యావశ్యకత గలిగినది? ఆవశ్యకతనుగూర్చి వెనుక చర్చించితిమి; కావున నిటుఁ జెప్పఁ బనిలేదు. మనదేహముపై మనకు స్వతంత్రత యున్నది గదా యని యేనుఁగువలె దలపై మన్ను పోసికొనిన యెడల లోకులు మనలఁగూర్చి యేమనుకొందురో కాసంత యాలోచింపనక్కఱ లేదా?

"కాలక్రమేణ పండితుల వ్యవహారములో కలిగిన ఈ మార్పును ఈవ్యాసములనే అద్దములో చూపినా" నని మాఱు తుల్రాసినారు. దీనియర్థము మాకు బాగుగఁ దెలియ లేదు. మే మనుకొనినదే దీనియర్థమగునెడల సట్లు వీరు చూప లేదు. కాని గ్రామ్యవాదు లిప్పుడు చూపఁ దలఁచుకొనిన భాషావినాశక పర్యత్నమార్గమునే చూపినారు.

తరువాతఁ బఠితోర్వ్యామగు వాక్యరత్నము "పండితుల బోధలకు నడతలకూ ఎట్లుసహన్వయమో లేదో వారివ్యవహారములకూ నాగ్రితలకూ అట్టిసమన్వయము లేదు" అనునది— పండితులబోధములకు నడతలకు సమన్వయము లేదా? వారితరులకుబోధించుసదొకటియుఁ దా మాచరించుసది మఱియొకటియునా? ఇతరుల కసత్యమాడవలదని బోధించి తాము

దొంగసాక్ష్యముల నిచ్చుచున్నారా? ఇతరులకుఁ ద్రావవలదని బోధించి తాము త్రాగివుచున్నారా? ఇతరులకు వ్యభిచరింప వలదని బోధించి తాము వేశ్యాదాసులై భ్రష్టులై పతితులై పాపులై పోయిరా? ఎవ్వరిట్లు చేయుచున్నవారు? పండితులందఱునా? ఆంధ్రదేశమునకంతకు నల్వురైన—నొకఁడైన—మిగులలేదా? ఆహా! మామితుర్రి లెంతదారుణవాక్య మాడిరి. జాతిమానసనష్టమునకిందికి రాఁగలమాట నాడిరేల! ఆవశ్యకత సిద్ధించినయెడల వీరివాక్యమును బుజువుపఱుచుకొనఁగలరా! అయ్యయ్యో! కొందఱుపండితులనియైన ననలేదేమి? పండితలోకమంతయుఁ దిరుగఁబడి, శిష్టులందఱిపై వైచిన యీదుష్టవాక్యమును మీ రెట్లుసమర్థించుకొనఁగలరని వారిని నిలువఁబెట్టి యడుగ వా రేమిచెప్పెదరు? కోపావేశమున వారి కషాయమువచ్చుమాటనే వారాడిరేల? ఇట్టియర్థమునే వెల్లడింప వలసివచ్చినప్పుడు Shakespeare ఇట్టులే వ్రాసినాఁడా? సపరిహాసప్రయోగమాత్రప్రమాణులగు మన గ్రంథకర్తగారి నామోచ్చారణమున నుపయోగపడిన యీపిరితోడనే ప్రకృతిపరమార్థపరికటనపటిష్ఠుఁడగు Shakespeare పేరెత్తుట తప్పుకాదాయని మాలో నొక్కరు మందలించిరి. M. A. పరీక్షలోఁ గృతార్థులగుమామిత్రులు తమయాంగ్లేయ భాషాజ్ఞానమైన నీగ్రంథరచనయందుఁ దోడుచేసికొనకపోయిరని చూపించుటకై యాంగ్లేయకవిగారిమఁరిపే రీసన్నివేశమున ననర్హమైన నెత్తవలసి వచ్చినది.

"Do not. as *some ungracious* pastors do, show me the steep and thorny way to heaven, whilst, like a puffed and reckless libertine, himself the primrose path of dalliance treads''

అని Shakespeare వ్రాసినాఁడు కాఁడా? "Some" అనుమాటచాలక దానికి "ungracious" అనుమాటకూఁడఁ జేర్చి యాతఁడు వ్రాసినాఁడే! వీరివలెనే పండితులని సామాన్యముగఁ జెప్పినాఁడా? వ్రాత బలిగోరునని యెఱిఁగియుండియు మామిత్రుని యసాధ్యపుటవాచ్యపువ్రాత లేలవాని యవలయును? ఈమాటలవలన దైవము మెచ్చువలదా! లోకము మెచ్చువలదా? అయ్యయ్యో! పండితు లీమాటపైఁ గోపగింతురేమో యనుసందేహలేశమైన లేకుండ నిట్లు పలికితిరి? నారి కీసందేహము లేశముగాని లేదని మేము నిస్సందేహముగాఁ జెప్పఁగలము. అట్లుచెప్పుటకు మీ కేమియాధారమున్నదని మాపాఠకులు మమ్మ బ్రశ్నింపవచ్చును. అయ్యయ్యో ఈవాక్యమునకు దిగువ మూడవపంక్తిలోనే "ఈమాటలకుఁ బండితులు కోపగించిన కోపగింతురుగాక" యని మామిత్రుని లతినిర్లక్ష్యముగ నెలవీయలేదా? పాఠకులారా! మీరిప్పుడు సంతుష్టిపడితిరా? మఱియొక్కమాట! వారి నింతకంటె నెన్నిగుణములు తిట్టినను దిట్టవలసినదేయనియు, వారి కింతకంటె నెన్నిగుణములుగఁ గోపము మండఁజేసిన గార్హ్యపడుమున కంతమంచిదని మామిత్రుని యభి

ప్రాయము. అదెట్లు? దీనికిందిపంక్తిలోనే ,,వీరిదూషణలే సంస్కరణాభిలాషులకు దీవనలు,,ని వారు సెలవిచ్చినారు. పండిత నిరసనపాండిత్యమున కిది పరమావధి. కాని యింతకంటెను జెలరేగి మీరు వారిని దిట్టినను వారు మిమ్మ్ర దిరుగఁ దిట్టు వారు కారు సరికదా, పల్లెత్తుమాటనైన మిమ్మ్నువారు కారు సరికదా చిత్తమునఁ గోపమైనఁ బూనువారు కారు. తిరుగఁ బడి మీవలెనే వారాచరించువా రగునెడల మీకంటె వారు భిన్న లెట్లగుదురు? కావున వారిదీవనలను మాత్రిము నమ్మ్ర కొని యుండవలదు. మీరందులకు మఱియొకదారి చూచు కొనవలసినదే. గ్రామ్యవాది సోదరులారా? మీకంటికి భాషా పండితు లంతసలుసులవలెఁ గాసఁబడుచున్నారా? వా రంత పనికిమాలినవారనియే మీకుఁ దోఁచినదా? నలువది యేఁబది సంవత్సరములకు లోపుఁ గలిగిన నవలలు వ్రాసినవారు. చరిత్రికారకులు శ్రవ్యదృశ్యపరిబంధకారకులు, భాషాంతరీ కరణసమర్థులగు దేశీయులందఱు వీరివలననే యిట్టి లోకోపకార కస్థితిలోనికి వచ్చినవారు కారా? పాఠకులారా! ఈసందర్భమున 1913 సం॥ 22 జూలై తేదీ గలసువర్ణలేఖలోని పరిభాషావ్యా సమునుండి కొంత నిచ్చటఁ దదనికారియనుమతిని బొంది యు దాహరించి సందులను తుమింపుఁదము.

,,ఇప్పటి కేవలాంధ్రిభాషాపండితులగతి యెట్లున్నదో మనము చూచుచుంటిమి కాదా? గంపెఁడుపిల్లలలతోఁ గడు పులు మాఁడుచుండ మహాకష్టమునఁ గాలక్షేపమును జేయు

చున్నారే. వారినడుములకఁ జిన్నఁగులగావంచ లేమి? మీ నడుములకు "ప్లానలు" షరాయిలేమి? వారి కాఁపురములకఁ దాటాకుగుడిసె లేమి? మీకాపురములకు దివ్యభవనము లేమి? వారికి ఋణపత్రము లేమి? మీకుసర్కారు ధనపత్రిము లేమి? వారినెత్తిపైఁ బెద్దమ్మతొల్కులాట లేమి? మీనెత్తిపైఁ జిన్నమ్మ చిద్విలాసము లేమి? వారు మీకంటె నెట్లుతక్కువ? మీరు పదునాల్గు పరీక్షలలోఁ గృతార్థులయినసరే వారికంటె మీరేయంశములో నెక్కువయనుకొనుచున్నారు? యోగ్యతలో గౌరవములో విద్యాధికతలో వారు మీకఁ దీసిపోవువారా? అట్టిచో వారు శ్రీమదేవీపుత్రిలేమి? మీరు సంపత్కుమారు లేమి? ఏచినుఁగులగుడ్డలు కట్టుకొనినయో, యేగంజి త్రాగియో, యేపాత్రిసామగ్రి నముల్కొనియో వారప్రచ్ఛన్నముగ, భగవద్ధ్యానముఁజేసికొనుచు భాషాగ్రంథముల వ్రాసికొనుచుఁ బ్రాణయాత్రచేసికొనుచుండఁగా, మీరూరక వారినిజీవాటులా! శరపరంపరలుగ శాపములా! పుంఖానుపుంఖములుగ బూతులా! మీరాంగ్లేయభాషను నేర్చుకొనకుండ నాంధ్రిభాషాసేవయే చేసియుండినయెడల మీగతులుగూడ నింతే యయియుండును గాదా? ఇంక సందేహమా!" ఇఁక జాలును.

పాఠకులారా! ఈయుపోద్ఘాతవిమర్శనముతో మేమింక బాధపడఁజాలము. మీ కింక బాధ నీఁజాలము. ఇదివఱకే దీనివిమర్శనము దీర్ఘమైపది. మేము దీనిలోని సామాన్యాంశములనే పరిశీలించితిమి. కాని లేశలేశాంశములకుఁ బోనే

లేదు. ఇదివఱ కిచ్చినశక్తిమునకు మన్నించియింక విమర్శింపవలసిన దొకటిహాక్యముమాత్రమే యున్నది. కావున నీది గువఁ బదిపంక్తులనుగూడ దయతో నవలోకింపుఁడు.

"ఈగ్రంథమునకుఁ గలిగే జనాదరణ చూచుకుని రెండవభాగము అచ్చువేయిస్తాను" ఈమాటయే మామిత్రుల ముందుమాటకుఁ దుదిమాట. ఇది యెల్లగ్రంథకర్తలువ్రాయఁ దగినమాటయే. ఉచిత మగుమాటయే. అందులకు సందేహము లేదు. కాశీపాగారి యాంగ్లేయగ్రంథములఁ జదివి తెలిసికొనఁగల యాంగ్లేయభాషాజ్ఞానము గలవారి కీగ్రంథముతో నావశ్యకత్వ లేదు. ఆంధ్రిభాషాపాండిత్యముగల యేయాంధ్రుల కొఱకిది యుద్దేశింపఁబడెనో వారికిది బోధపడదు. అదిగాక "విమర్శాదర్శ" యనుపేరు చూచుటతోడనే "హరిఃఓం" అనుటలోనే యపశబ్దమేమిరా! యని యీగ్రంథమును నిరాకరింతురు. ఇఁక జనాదరణ మెట్టిదో? మిత్రమా! మీరేగ్రహింతురుగాక-ఆనఁడుమ విజయనగరమున ది॥ బ॥ వియ్యాపురపు అనంతరావు పంతులుగారి యధ్యక్షత కింద జరిగిన భాషావిషయికసభలో మీగ్రంథములోని "శుక పికకోకిలనఖశల్యపరీక్షా"ది మహాదోషములను మీవారేసహింపలేకపోవుటయు సట్టికప్పులతో "జోక్యము" మీకేకాని తమ సంఘమున కేమియు లేదనియు వారు కఠినముగ నెలవిచ్చుటయుఁ జూడఁగ మీగ్రంథముపై మీవారికే యెంతయాదరణ మున్నదో మీరు గ్రహింపలేరా? స్వజనాదరణమును

సంపాదించుకొనినఁమీఁదఁ గదా పరజనాదరణమునకై పాఁకు లాడుట!

"ముందుమాట" విమర్శన మింతవఱకుఁ జాలును. నాలుగుపుష్పములు గాఁమ్యశారదాపీఠమున వైచి మామిత్తుఁలగు మ. బుట్టా శేషగిరిరావుపంతులుగారు గ్రంథ రచనకారంభించిరి. ఆపుష్పములు గమగమ పరిమళించుచున్నవి. ధర్మార్థకామమోక్షసంఖ్యఁగల యీపుష్పములే కృతి పద్యములు. ఈపుష్పసౌరభముకంటె మామిత్తుఁల సుగుణసౌరభము హృద్యతరముగ నున్నది. వీరి మాతాపిత్రృభక్తికి మేము మహానంద మొందితిమి. పరోక్షభూలోకదేవతలగు తలిదండ్రుల సర్వదా పూజించి సేవించుపుత్త్రుఁడే పుణ్యాత్ముఁడు. ఈగ్రంథమును మామిత్రులు తమతండ్రిగారికిఁ గృతినొసఁగిరి. పితృఋణ మిట్టియనన్యసామాన్యకృతినిఁ దీర్చుకొనిన వీరు ధన్యులు. వీరి తల్లిదండ్రుల సద్గుణావళిచే నీపుష్పచయము మత్రింత సురభిళమగుచున్నది. పుష్పములు గుణములకు స్వల్పపరిమళ మిచ్చుట యాచారముగ నున్నదికాని గుణములే పుష్పముల కధిక సౌరభమిచ్చుట యాచారము లేదు అట్టివిలక్షణసన్నివేశ మిట నున్నది.

వీరితండ్రిగారు లబ్బిసమంత్రి గారు. వీరు విజయనగరపుఁ బూసపాటి మహారాజుగారి పోషణమున నుండువారని తోఁచుచున్నది. వీరు శ్రుతిస్మృతిపురాణముల పరిచయము కలవారనియుఁ, బుణ్యచారిత్రము కలవారనియు, వ్యాపక

ర్మము లెఱింగినవారనియు, సత్యబుషి యనియు మనకుఁ దెలి
యుచున్నది. వీరితల్లిగారు రామయాంబగారు. వీరు పతిపూ
జయు నతిథిపాలనము, సూర్యోపాసనము కలవారనియు, సద్వ్రి
తము లాచరించువారనియు, సభిమానధనులనియుఁ దెలియుచు
న్నది. సద్గుణమణిగణభూషణభూకిణులగు నీడంపతులు వీరి
పుత్త్రిలగు మామిత్త్రిలకువలె మాకుఁగూడ వందనీయులు.
కావున మేము వారికి నమస్కరించి మావిమర్శనము బారంభింతుము.

'Dedicatory' అను నింగ్లీషుపదమేల? కృతిపద్యము
లనినఁ గూడదా? ఇంగ్లీషుమాట నిట వీరు వాడుటకుఁ గారణ
మేదియో యూహయఁజాలకున్నాము. నరకృతులిచ్చిన మన
యాంధ్రకవులు కృత్యర్పణమున నొకవిమర్శాదనుసరించిరి.
వారియిష్టదేవుని ముందుఁ దలఁచి యట్టివేవుఁడు కృతిపతి కాయు
రారోగ్యముల నిచ్చునుగాక యని మొదటిపద్యమున వ్రాసి
తరువాత లక్ష్మీపార్వతీసరస్వతులను సభర్తృకముగా స్తుతించి
పూర్వసంస్కృతాంధ్రకవులకు మ్రొక్కి కుకవినిందఁ జేసి
విద్యాగురువులకు నమస్కారమర్పించి కృతిపతి సభాశాలను
వర్ణించి స్వకవితాస్తోత్రమును. గృతిపతిచేతఁ గొంతఁజేయించి
కృతినిమ్మని యాతనిచే సబహుమానముగ నడిగించి కృతిపతి
వంశావతారమభివర్ణించి యాతని కభ్యుదయపరంపరాభివృద్ధిగాఁ
గృతి నర్పింతుము. కృతిపద్యములని మొదట వ్రాసినయెడల
దీర్ఘము సనావశ్యకము నగు నీమర్యాదను యథావిధిగఁ

బాటింపవలసి వచ్చునేమోయని సందేహించి కాఁబోలు! మా మిత్రు లాంగ్లేయపద్ధతి ననుసరించి నాలుగుముక్కలలో నీకృతి ప్రశంసను దీర్పవలయునని యుద్దేశించి (Dedicatory) అని ముందు వ్రాసిరేమో! 'కృతిపద్యముల' ని ముందు వ్రాసిన నైనను వారి పూర్వమర్యాదను బాటింపకుండవచ్చును. గ్రంథ కర్తయిష్ట మెటులే యటులే జరిగింపవచ్చును. నన్నుఁ గొని యాడితివి కావేమని నన్నయభట్టు శాసించునా? ఆతని యాంధ్రవ్యాకరణశాసనమునుఁ దృణపాత్రయముగఁ దీసివైచిన మా మిత్రులకుఁ గృత్యర్పణమర్యాదను మీఱుటలో నింత సందేహ మేల యుండవలయును? సంధ్యావందనము సాగఁదోలిన బ్రాహ్మణునకు జలస్పర్శవేళ జన్నిదమున్ను మార్పవలయు నేమో యను సందేహ మేల?

కృతిపద్యములలో మొదటిపద్యము నీదిగువను వ్రాయు చున్నాము.

ఉ. ఆదిని శైశవంబునను యాంధ్రపురాణకథావినోదముల్
మోదముతోడ జోలలుగముచ్చట బాడుచునిద్రపుచ్చుచున్
బోధ లెరుంగ నాకథలజ్ఞానమె సువ్రతు జేయుసంచునన్
గాదిలిపట్టి తచ్ఛ్రవణకౌతుకు జేసిననాదుతండ్రికిన్

కృత్యాదిని 'ఆదిని' అనుశబ్దమును వీరు వ్రాయుట మిగుల సొగసుగ నున్నది. తండ్రిగారే పరమదైవ మగుటచేఁ గాఁబోలు వీరిట దైవధ్యానమును బ్రత్యేకముగఁ జేయలేదు.

పద్యరచననుండి యతిప్రాసములనే పాఱదోలిన పండితునితో బ్రబంధమపద్యారంభమున శ్రీకార మేల యుంపకపోయితిరని పోరాడుదుమా? స్వరమును విసర్జించి వేదపఠన మొసర్చు విప్రునితో మొదట 'ఓం' అనలే దేమని తగవులాటయా? ''ఆదిని'' యనఁగ 'గ్రంథకర్తగారిజన్మాదిని' అని యర్థము. ఎల్లరకు జన్మాదిని శైశవమె తిరుగ 'శైశవఁబునఁనె' యని చెప్పుట కేమికారణమో బోధపడదు. మనుజునిజన్మమున నప్పుడు తప్ప మఱియొకప్పుడు శైశవము కలుగునని వ్రాయుటకుఁ గలమాడకున్నది. కాని యత్యంతవార్ధకావస్థకు ద్వితీయ శైశవమని కొండఱుకవులు వర్ణించుటకలదు.

Last scene of all
That ends this strange eventful history
Is second childishness and mere oblivion
Sans teeth sans eyes sans taste sans everything.

చావునకుఁ బూర్వము సిద్ధించుశైశవ మంత్యశైశవ మనియుఁ బుట్టుకతరువాత్రఁ గలుగునది దాదిశైశవమనియు వీరి మనస్సునననుంటచే నిట్లు వ్రాసియుందురా! అటులైన నాదిశై శవమని వ్రాయవలయును గాని నడుమ 'ని' అనునక్షర మెం దులకు? కల్పాదిసంగతి యనియా! యుగాదిసంగతి యనియా! సృష్ట్యాదిస్థితి యనియా! ముప్పదియేండ్లకు లోపున జరిగిన మామిత్రుల జననవిషయమై యింతశబ్ద ముపయోగించుట యెందులకు? 'ఆదిని' అనఁగా విద్యాసంస్కారగ్రహణార్హాసమ యమందని యర్థమనియు మామిత్రుల కది శైశవమందే కలి

గెనియు మాలో నొకరు చెప్పిరికాని యది క్లిష్టముగ నున్నది.

ఆంధ్రపురాణకథావినోదములను వీరితండ్రిగారు పాడినారని చెలవిచ్చి యున్నారు. కథలు పద్యరీతిగనో పదరీతిగనో పాడుట కొంతయాచారమేకాని వినోదము లెట్లు పాడవలయునో వా రెట్లుపాడిరో తెలియదు. మోదముతోడ 'ముచ్చట' యని యేకార్థపదము లారచ్చరముల యెడమలోఁ దనతండ్రిగారిని గూర్చి మామిత్తుర్లు ప్రయోగించియున్నారు. రెండింటికి మొత్తముమీఁద వేడుకయనియే యర్థము. పురాణకథలు పాడుచున్నందువలనఁ దండ్రిగారికిఁ గలిగినమోద మొకటి, బిడ్డఁడు తనపాటల నానందమున నాలకించుచున్నాఁడను మోద మొకటి కలిసి వేడుకలు రెండయ్యెనేమో!

ఆంధ్రపురాణ కథావినోదములు జోలలుగ బాడినారని మామిత్తుర్లు వ్రాసిరి. సీతమ్మసమర్థ యని, బాలనాగమ్మ పాట యని జోల, లాలి, నలుఁగుపాట లని వాడుకగ నున్న పాట లన్నియు నొడలిమీఁది యలంకారములవలె స్త్రీధనమై యున్నవి కాని వానికై పురుషులపేక్షపడినట్లు వినియుండలేదు. తూర్పున నాచార మెట్లున్నదో కాని, యీమధ్యదేశమున నేమి, దక్షిణదేశమున నేమి, మగవాఁడు "హాయి హాయీ హాయి—ఆపదలు గాయి" యని పాడునాచారము లేదని యెఱుఁగుదుము. ఈకొత్తయాచార మేయింగ్లీషుగర్భమున నుండియైన మామిత్తుర్లు సంగ్రహించిరేమో యని యూహిం

పగ నాంగ్లేయులలో నైన 'Father's Lullaby' అని యున్న దని మే మెఱుంగము. పోరుపెట్టుచున్న పిల్లవానిని శాంతిపఱచుట తల్లిసొమ్మే కాని తండ్రిచే నైనపని కాదు. పిల్లవాని తొట్టియొద్దకఁబోయి, పదునాల్గు 'జావళీలు' తండ్రిపాడినన్నైన బిడ్డఁడు కన్నుమూయునా? తెఱచిననోరు తెఱచినట్లేయుండును. ఏడ్చినయేడ్పు లేడ్చినట్లే యుండును. తండ్రి కాంభోజివర్ణము నకు బిల్లవాని 'కారుక్కారు' రవముపాంగముగ నుండును. ఎంత పాడినను బండుకొనలే దనుకోపముచేఁ దండ్రి యొకపుడు పిల్ల వాని బుగ్గను గిల్లి పోవచ్చును. అనురాగపూర్ణము లగుతల్లి కన్నులనుండి వెడలిన యుస్వస్థతావారక మగువిమ్యచ్ఛక్తితో సర్భకుఁడు శాంతింపవలయును. సర్వదా పూర్ణపరిచయము కల తల్లి మృదులరవమున బయలువెడలిన 'పిల్లెమ్మకన్నులు బీర పువ్వులు' అనుగీతము చెవినిఁ బడినప్పుడే పిల్లవానికన్నులు మూఁతపడవలయును. ఈమాత్రపు గృహావ్యాపారస్థితి మా మిత్రుల కిప్పటికిఁ దెలిసియుండఁ దగినదే! అయిన నిట్లేల వ్రాసిరో తెలియదు. మాయెదుగురిలో నొక రీకృత్యఁ బై యంశమునకుఁ బూర్వపక్షము చెప్పిరి.

వీరితండ్రిగారు జోలలు పాడలేదు. జోలలుగఁ బాడి నారని గ్రంథకర్తగారు సెలవిచ్చియున్నారు. తల్లి జోల లెట్లు పాడునో తండ్రిగారు పురాణకథాగీతములను వీరియొద్దఁ బాడి రని యనుకొనవలయును గాని, వీరే జోలపాడిన శ్లాఘించఁదగదని వారక్షేపించిరి. అప్పుడు మఱియొకరు "ఆయర్థ మెంత

మాత్రము నా కగుట లేదు. జోల లనుశబ్ద మనుచితముగఁ దండ్రిగారి యెడలఁ బ్రియోగింపఁబడినది. సరే! తల్లిగారే జోలపాడిరి. తల్లిగారే నిద్రపుచ్చవలయును గాని తండ్రిగారు నిదర్పిపుచ్చినట్లు గ్రంథకర్తగారు "జోలలుగ ముచ్చట బాడుచు, నిదర్పిపుచ్చుచున్" అని వ్రాసిరేల? అని ప్రశ్న త్తర మిచ్చెను. అంతట—

మొదటి యధిక్షేపకుఁడు:—పురాణకథాగీతములు మాతృ మాపిల్లవానిని నిదురపుచ్చఁజాలవా? 'సంగీతము' చిత్తావేగము శాంతిపఱుపదా?

రెండవయాక్షేపకుఁడు:—చిత్తావేగమును శాంతిపఱచుటకు సనత్సుజాతీయ మెందులకు? శాంతిపర్వగాథ లెందులకు? నిర్ధకమగు మృదురవముతో నిదురింపవలసిన బాలుని గూర్చి భక్తిజ్ఞానవైరాగ్యబోధకము లగుపాట లెందులకు? ఈపాటలే తన్ను "బోధ లెఱుంగ నాకథలజ్ఞానమె సుప్రవర్తుజేయు" ననుపవితోద్దేశముతోఁ దండ్రిగారు పాడినట్లు మనమిత్రులు సెల విచ్చినారు కదా! జోలలవలనఁగాని నిదురింపని కేవల శిశువు నకు సుందరకాండగాథ యెందులకు? తనపాటలవలనఁ బుత్రుని చిత్తకమలము వికసింపవలయు నని యాతఁడు పాడెను గాని నేత్రపద్మములు ముకుళింపవలయు నని కాదు కదా! కేవల మంతచిన్నవయస్సు గలయజ్ఞున కని యేల? ఇన్నియేండ్లు వచ్చిన మనవైనను నిదురవచ్చుటకోఱకఁ బనికిమాలిన వార్తా

పత్రికను జూతుము కాని పదార్థసము వ్రాచుకొని బ్రహ్మ సూత్రపారాయణ మొనర్తుమా?

మొదటి:—మతియు నంత చిన్నవయస్సని యనుకొన నేల ? ఏడెనిమిదేండ్లవయసులో నున్నపుడు చిన్నచిన్న నీతి కథలను దండ్రిగారు చెప్పినా రని యనుకొనరాదా?

రెండవ:—అటులైన జోలలుగఁ బాడి రని చెప్పనేల? జోలలు బాడినఁగాని యేమపు మాన మెనిమిదేండ్లగ్రుడ్డును మాత్రము కన లేదు ; విన లేదు. ఉపనయనపుటీడు బాలుని నిద్రికై "ఉళ్ళఉళ్ళ" యనవలయు నేమి ? అటులైన నేను గూడ జేపు తొట్లోఁ బండుకొని 'క్యారు' మందును.

మాలో నంత నుత్తరప్రత్యుత్తరములు శాంతించినవి. "బోధ లెరుంగ నాకథలజ్ఞాన మె సుప్రతు జేయునంచునన్" అనునది మూఁడవపాదము. ఆకథలవలనఁ గలిగిన జ్ఞానమె నన్ను సువ్రతుని జేయునని తండ్రిగారి యభిప్రాయము. సరే. "బోధ లెరుంగ" దీని కర్థమేమో దేనితో దీని కన్వయమో బోధపడ లేదు. "బోధలెఱుఁగుట" కని యర్థమా?" "ఎఱుఁగఁగా" నని యర్థమా? ఏదియైనను దీనిని దేనితో ముడి వేయ వలసినది? బోధ లన నేమి? వానినెఱుఁగుట యన నేమి? బోధ లన జ్ఞానము కాదా? ఎఱుఁగుట యనఁగ జ్ఞానము కాదా? ఈ రెండుజ్ఞానములు కాక "నాకథలజ్ఞాన మని" మూడవజ్ఞాన మన నేమి? మూఁడుజ్ఞానము లిటఁ గూడినను జనులకర్థవిష

యమై యీ యజ్ఞాన మేమి? అగాధమగు కవిహృదయమున
నేమున్నదో యేమి లేదో మన కెట్లు తెలియును?

"బోధ లెరుగుట" యనగ "బుద్ధి వచ్చినతరువాత—
సదసద్వివేచనము గలిగినతరువాత" నని యర్థమని మాలో
నొకరు చెప్పిరి. బోధ యనగా బుద్ధి; జ్ఞానము. "బుద్ధివచ్చిన
తరువాత" ననికాని "జ్ఞానము వచ్చినతరువాత" ని కాని
"తెలివి కలిగినతరువాత" ననికాని వాడుక చేయవలయును
గాని బుద్ధి తెలిసినతరువాతనని కాని జ్ఞానము తెలిసినతరువాత
ననికాని యనరాదు. అట్లనుట తప్పు. ఇట్లే వీరు 10వ పేజీలో
యుక్తాయుక్తజ్ఞానము తెలుస్తుంది" అని ప్రయోగించినారు.
జ్ఞాన మనగనే తెలియుట యగునప్పుడు 'తెలియడం తెలు
స్తుంది' అని వ్రాయుట సాహేబుగారి దర్శనమును జూచినా
నని యనుటకంటె నసందర్భముగ నుండును. ఇట్లు పండితులు
కాని పామరులు కాని మాటలలో నెవ్వరును ప్రయోగింపరు.

"గాదిలిపట్టి తచ్ఛ్రీవణకౌతుకు జేసిననాదుతండ్రిక"
యనునది నాల్గవపాదము. అమావాస్యాంధకారముచే బాధ
పడుచుండ నాకాశము మేఘచ్ఛన్నముకూడ నైనయట్లు, లన
న్వయాదిదోషములచే నర్థము విడక కొట్టుకొనుచుండగా
నర్థానుస్వారరాహిత్యమున నంతయు నరణ్యప్రాయమై యు
న్నది. ప్రథమ యేదో ద్వితీయ యేదో తెలియనిబాధకూడ
వచ్చినది.

"క, ణ్వాదుల బోలు సత్యబుషి లచ్చసమంత్రి దలంచి చెప్పెదఁ" అనుసది యయిదవపాదము. కణ్వుఁడు బుషులలో సత్యంతప్రసిద్ధుఁడు కాఁడేమో? కణ్వుఁడు బ్రహ్మచర్యదీక్షఁ గలవాఁడని శాకుంతలములో నున్నది. అట్టిదీక్షకల యాబుషిని గృహస్థునితోఁ బోల్చుట యంతబాగుగ లేదేమో? యని యనుకొనుచున్నాము. ఏకపత్నివ్రతదీక్షయే బ్రహ్మచర్యవ్రతమువంటిదని పెద్దలు చెప్పిరి కావున వీరిట్లు వ్రాసిరేమో? సత్యబుషులని కొందఱు నసత్యబుషులని కొందఱు లోకమున నుండరుకాని వాడుకభాషలో మాత్రము "అతఁడు సత్యబుషి" యనఁగఁ బరమసాత్వికుఁడని యమాయకుఁడని యర్థమున్నది. 'మంత్రి' యనుటచే వీరునియోగులనుటస్పష్టము. "చెప్పెదఁ" అనఁగాఁ గృతినని యధ్యాహారము కాఁబోలు.

నిదర్శిపుచ్చుట యని, జోలలుగఁ బాడుట యని వీరు కవితాచమత్కృతి యను భ్రాంతిచే ననిరికాని వీరి స్పష్టమైన యభిప్రాయమిది.

"నాకు రవంతజ్ఞానము వచ్చినది మొదలుకొని యాంధ్ర పురాణగాథలను నే నుత్సాహమున వినునట్లుగా నేను నిదర్శింపవలయునని మాతండ్రిగారు చెప్పుచుండెడివారు. నేనాకథలలోని నీతులను గ్రహించి మంచిపరివర్తనము కలవాఁడనై యుండవలయునని ముద్దుబిడ్డఁడనైన నాకొఱకు వారింత శ్రమపడిరి. అట్టి పరమసాత్వికాగ్రగణ్యుఁడగు మాతండ్రిగారిని స్మరించి యీకృతి నారంభించుచున్నాను."

లోకమున నిట్టితండ్రి లరుదుకదా! ''నాయనా! నక్క
ద్రాక్షపండ్లపాఠము చదువకయే నిద్రపోవుదువా'' అనునట్టి
తండ్రులే కాని ''నాయనా! రామమూర్తియే యడవికిఁ బోవ
లసియుండ, సవత్రితమ్ముఁడైన సౌమిత్రి తన్నుఁగూడఁ దీసి
కొనిపొమ్మని యెంత ప్రార్థించుచున్నాఁడో వింటివా? ఇదిగో!
ఈపద్యమును వినుము. భార్యాస్నేహమున నిట్టు లుండవల
యును జుమా తండ్రీ'' యనిబోధించుతండ్రు లిప్పుడు లోక
మున నెంతవిరళముగ నున్నారు! ఆహా! లచ్చన్నమంత్రిగారి
యీయత్యుత్తమగుణమును దలఁచుకొన నిజముగ మాకు
మహానందమగుచున్నది. దీనివలననే వీరి పూర్వాచారపరా
యణత, పురాణాదిగ్రంథపఠనాసక్తి నీతివర్తనమందు నిశ్చల
మైన నియమము మొదలగుసద్గుణములు తెలియుచున్నవి. వీరు
భాగవతభారతాదిగ్రంథముల నెన్నినూఱులు చదివి యెంతగ
నానందించిరో? గాంధికభాషయందు వీరి కెంతయాదరమో!
తండ్రియగువాఁడు తనకంటెఁ దనకొడుకు యోగ్యతరుఁడుగ
నుండవలయునని కోరుకొనుచుండును. మనమిత్రులు కూడ
సన్నివర్తనముగలవారని విని సంతసించుచున్నాము. తండ్రి
గారిబోధము ఫలింపకపోలేదు కాని తండ్రిగా రేభాషయందు
మహాదరము కలవారై యుండిరో యేభాషలోఁ బాండిత్యము
కావలయునని బాల్యమునుండియు మామిత్రులకు నిరంతర
దీక్షతో బోధించిరో యాగాంధికభాషయందు వీరికి వైరా
గ్యము కలుగుటయేకాక కేవలమగ్రాంధికభాషయం దాదర

ణము కలుగుటమాత్రము మాకు—నిజము చెప్పవలదా?—
విచారకరముగ నున్నది. అట్టిగ్రాంథిక భాషాపాండితీపరాయ
ణున కీగ్రామ్యగ్రంథమును గృతియిచ్చుట యంతబాగుగ
లేదేమో యని సంకోచించుచుఁ జెప్పవలసివచ్చినది. ''మీరు
చేసిశ్రమము ఫలించినది కాదని'' తండ్రిగారికిట్లు జ్ఞప్తికిఁ
దెచ్చుట యెత్తిపొడుపుగ నుంటచే బొత్తిగ బాగులేదని మా
యభిప్రాయము. చేయుచున్న శ్రమము ఫలింపదని యెఱిఁగి
యున్న ''విదితప్రాశ్నికమమున్మత్తుఁడై'న తండ్రిగారిశ్రమ మేల
చేసిరో మాకు బోధపడలేదు.

విశేషాభిప్రాయమ్ము లేని యీపద్యమును బంచపాదిగఁ
జెప్పనేల యని మాలో నొక్కరు శంకించిరి. విమర్శించి
విధ్వంసము చేయుటకు మన కయిచ్ఛగుచ కైదును జెప్పినారని
మఱియొకరు నవ్వుచుఁ బ్రత్యుత్తరమిచ్చిరి. ఇఁక ముందు
పద్యమునకుఁ బోవుదము. ఇప్పటి కేపద్యమున కాపద్యమే
విమర్శించి పిదప నీపద్యములోని సామాన్య గుణలోపము
లన్నియు సంగ్రహాముగఁ జెప్పెదము. తరువాతిపద్యము

''మానవసేవయు స్మృతిపాలనమున్ పతిపూజయున్ సదా
భానుడె దైవమంచు దృఢభక్తియు మేలగుచిహ్నలాట నా
భానుమతీశచీమణులమాదిరి సువ్రత సత్యకామ స
న్మానిని రామయాంబ మది మజ్జనకున్ దలతున్ శుభార్థినై''

ఈపద్యమున మాగ్రంథకర్తగారి తల్లిగా రఘురామ
యాంబగారి సుగుణసంపద వర్ణింపఁబడినది. మానవసేవయం

దత్తిథిసత్కార్య మనిపించుచున్నది. మానవసేవ యనగ మాకు బాగుగ బోధపడలేదు. అతిథిసత్కారమే కాంతామణులు సేయుమానవసేవ కాదా? దానికంటె సతులు చేయుమానవ సేవ యే మున్నది? బంధుమిత్రగణసేవ యయియుండునా? బంధువు లందఱు మానవు లగుదురు. కాని మానవులందఱు బంధువులు కారు. బంధుమిత్రసేవ యనక సాధారణమైన మానవశబ్దమును ఏ రీతిప్రయోగించిరో స్పష్టపడలేదు. ఒక వేళ దటూకాదిపత్రిష్ఠలు చేసి వీరు మానవసేవ చేసిరేమో? ఎవ రెఱుఁగుదురు? తల్లిగారు చేసినపనులనుబట్టి తనయుఁడు వాడినపలుకుల కర్థము తెలియవలయును గాని వీరిమాటలను బట్టి వారుచేసిన సత్కార్యము లేవిటో తెలిసికొనుటకు వీలు లేకున్నది. గ్రంథకర్తగారి నడిగి తెలిసికొనవలయును గాని యంతకంటె వేఱుమార్గ మేమున్నది? 'మానవసేవ' యనఁగ లక్ష్మీసేవని గూర్చి నూతనమగుసేవ యని (మా+నవ+సేవ) యర్థ మేమో యని మాలో నొక్కరు పలికిరి. కుంటికాలిపైఁ గుఱుపుకూడ వైచిన ట్లీయన న్యాయాదిదోషబాధలలో నేకా కురపరిహాగబాధకుండనా యని మఱియొకరు పరిహసించిరి.

తల్లిగారిహృదయ మిదారమని యిటఁ గవి వర్ణించినట్లు క్లుంత గోచరించుచున్నది. 'చతుర్ల్లోకేస పండితః' యనున ట్లీనాల్గుపద్యములతోడనే మనమిత్రులు కవి యయిరాయని మాలో నొకరు పలికిరి. ఈమెహృదయానురాగము సోదర భావమున సర్వసాధారణముగ నందఱయందును వ్యాపించి

యున్నది. అతిథులయందుమాత్రి మీామెయనురాగము హెచ్చు. అనురాగవ్యాపనమునకు వైశాల్యము తగ్గినకొలఁది నామె పేమ గంభీర మగుచున్నది ఇదియే యతిథిపాలనము. భర్త కంటెఁ బతివ్రతకుఁ బేమావధిస్థానము లేదు ఇచ్చట సనురాగమునకు వైశాల్య మంతయుఁ దగ్గినది. అంతయుఁ బ్రిపూర్ణముగ భర్తయం దుంచఁబడినది. ఇదియే పతిపూజ. ఇచ్చటఁ 'బూజా' శబ్ద ముచితముగ నున్నది. ఐహికప్రేమ ముతో భక్తిమేళన మున్నట్లు కవి కనఁబఱచినాఁడు. దీనిపైది పైవభక్తి. ఇది యాముష్మికవస్తుప్రేమము కావునఁ బత్రిప్రేమ కంటె హెచ్చు. ఇచ్చట సనురాగమును నిచ్చెనమెట్లపై నెక్కించిన ట్లున్నది. ఇట్లుచేయుట కవియభిప్రాయమే యగు నెడల నట్టియభిప్రాయ ముచితవాక్యములతో వెల్లడింపలేక పోయెను. ఈనాల్గుగుణములు కాంతలకు మేలగుచిహ్నము లగుటచేతఁ దనతల్లిగారు భానుమతీశచీమణులవలె &c. &c. అని కవి చెప్పినాఁడు.

భానుమతి యెవ్వరు? దుర్యోధనునిభార్య భానుమతి యని భారతమందుఁ జెప్పఁబడి యున్నది. ద్రౌపదీగాంధారీ నామములవలె నీమెపే రచ్చట సంతగ పినరా దయ్యో అందుచే నీమె స్వరూపస్వభావములు బాగుగాఁ దె ఈమెపే రైనను లోకు లెఱుఁగసంతమాసవత్రియ ముస నొకచిన్నసామెత యున్నది. అదిగ వాస్తవ్య లగుశ్రీభాగవతుల రామమూర్తిశా

చిన వికిమార్క-చరితమున నొక భానుమతి యున్నది. అహం యాతిభార్యయుఁ గార్తవీర్యార్జునునిచెల్లెలు నగునొక భానుమతి యున్నది. కృష్ణుని పినతండియగు భానునికూఁతురును సహదేవునిభార్యయు నగునొక భానుమతి యున్నది. ఇందఱు భానుమతులలో—నేభానుమతిని మాఱుమిత్రులుద్దేశించిరో? ఎట్లు తెలియవచ్చును? అసందిగ్ధనామ లగుమహాపతివ్రత లనేకలుండ నీమెనే వీరేల గ్రహించిరో తెలియదు. ఐనను మొదటి పద్యమున "మోదముతోడ జోలలుగ" నని యున్న హేతువు చేత సుప్రసిద్ధ మగుభారతమందలి భానుమతినే కవి యుద్దేశించెనని యనుకొనఁదగునేమో? 'శచి' యనునది దేవేంద్రుని భార్య యని యంద ఱెఱుఁగుదురుకదా! భానుమతీశచీమణు లని సమాసమును గూర్చినారు. శచీభానుమతు లని యుండిన బాగుగ నుండునేమో? మణిశబ్దము జాతివాచకముగాఁ బ్రయోగింపఁ దగునుగాని యట్లు ప్రయోగింపవచ్చునా? కాంతామణి యనవచ్చును గాని కుంతీమణి యనఁదగదు. అబలామణి యనఁదగునుగాని యచ్చమ్మమణి యనఁదగదు. పైనిఁ జెప్పఁబడిన నాల్గుగుణములు మేలైన చిహ్నములగుట చేత, 'భానుమతీశచీమణులమాదిరి etc.' అని చెప్పుటవలన నీనాల్గుగుణములు 'భానుమతీశచీమణుల' కుండవలదా? భానుమతికి మానవసేవయు, నతిథిపాలనము, పతిపూజయు నున్నవి కుంతియే చెప్పదము. నిత్యము నీమె సూర్యోపాసనముఁ జేయునని వీరి కెట్లు తెలిసెనో మేము తెలియఁజాలము. భారత భా

మం దీయభిప్రాయ ముస్నట్లు మే మెఱుఁగము. కాని వేణీ సంహారనాటకమున భానుమతి సూర్య నొకమాఱుపాసనముఁ జేసిన ట్లున్నది. నకుల మొకటి నూఱుపాములను జంపివై చె సని యామె కలఁ గనుటచేఁ దత్స్వప్న దోషనివారణార్థముగ సూర్యోపాసనమును జేసెను. కల మెంతకల్లయో యుపాస నముకూడ నంత యుత్తది. కెండును గవికల్పితములే! దీని నాధారమును జేసికొని భానుమతికి సూర్యోపాసన ముస్నట్లు కవి స్థిరపఱచినట్లు తోఁచుచున్నది. ఒకవేళ భానునిఁ గలది (బుద్ధిమ్మతి, గుణవతి &c. వలెను) కావున భానుమతి యనికాని భానునిమతియందుఁ గలది కావున భానుమతి యనికాని వీరు విపరీతార్థమును జేసికొని, యామెకు సూర్యోపాసన ముస్నట్లు స్థిరపఱచి రేమో? కాక మఱి యేమియాధారమున్న దోమాకుఁ దెలియదు. ఇఁక శచీదేవి కీనాల్గుగుణము లేమాత్రి మున్నవో చూతము. 'మానవసేవ' ఇది మంచుసకైన లేదు. ఆమె మనుజుల నేల సేసించును? 'మానవసేవ' యనఁగ మానవులు చేయుసేవ యని యర్థము చేయరాదా? యని మాలో నొకరు శంకించిరి. మానవు లామెను సేవించిన స్మృగ్రంథమం దున్నదో మే మెఱుఁగము. జీవు లీలోకమున నున్నంతవఱకే మానవులు. వీరు దేహమును బాసి దేవలోకమునకుఁ బోయి యామెను సేవింతురని యెవ్వరివలనసైన వినియు నుండలేదు. వీరి కెట్లు తెలిసెనో? 'సతిథిపాలన మ' ని పోతనామాత్యుని వెక్కి రించిరో? గణము కుదరక కక్కుఱితియే పడిరో? మానవ

సేవ శచి కుండదుకాని యతిథిపాలనము, పతిపూజయు నుండ వచ్చును. అతిథిపాలన మనుశబ్దము రసవంతముగ లేదు. అతిథులను గృహస్థులు పూజింతురు. వారిసేవ తమకుఁ దరణో పాయముగ నూహింతురు. అట్టిచోఁ బాలన మనుట బాగుగ లేదు. నాలుగవది యగ్నుసూర్యోపాసనముకూడ శచి కుండదు. ఉండు ననుట తప్పు.

"మానవసేవాదిగుణములు భానుమతీశచీమణుల కుండ నక్కఱలేదు. వారివలెనే రామయాంబగారు 'సువ్రత, సత్య కామ' యగుదు రని ముందున కన్వయము" ని మాలో నొకరు పలికిరి. వెనుకనో ముందుననో, కిందికో మీఁదికో, యెటులో యన్వయము కుదిరినఁ జాలునని మిగిలినవా రనిరి. కావున సువ్రితత్వసత్యకామత్వములు భానుమతీశచీమణులకుండవలదా శచీమణి గోపద్మవ్రితము చేసినదని చెప్పుదురా? బుషిపంచమి నోఁచినదని చెప్పుదురా? సత్యకామశబ్దమున కర్థము సందిగ్ధ ముగ నున్నది. "భారూప స్సత్యకామ స్సత్యసంకల్పః" యను నుపనిషద్వాక్యమున సత్యకామశబ్దము భగవత్పరముగా నుపయోగింపఁబడి యున్నది. దీని నిచ్చట నుపయోగించుట సమంజసముగ లేదని మేము విన్నవించుచున్నాము. 'సతి + అకామ' అని పదచ్ఛేదము చేసినను సందర్భముగ నుండలేదు. రామయాంబకు, మజ్జనికి, మధ్యమున 'మది' యడ్డువచ్చి నది. "మజ్జని" కేవల గ్రాంథికపరియోగము. "నిష్ప్ర యోజనముగఁ గేవల గ్రాంథస్థములై వాడుకలో లేని పదములు

నుపయోగించ లేదని నానమ్మిక" యని వ్రాసిన మాయిత్రులు దీసి నేల యుపయోగించినారు? 'మత్' అనునది నిష్ప్రయోజనము కానా? 'నాజననిన్' అనఁగూడదా? 'మత్' అని యతి కొఱకు వైచిరేమో యని మాలో నొకరు శంకించిరి. యతి నియమమును బాటింపనివారి కాసందేహముతోఁ బని లేదని మఱియొకరు పలికిరి. అదిగాక 'నా' యస్మను యతిపోదు. కాని 'మాతల్లి' యందురు కాని 'నాతల్లి' యనుట వాడుకలో లేదు. అటులైన 'మాజననిన్' యనవచ్చును గాదా? లక్షణముతోఁ గాని, మాకు మాటలతో పనిలేద" ను విశేష వాక్యములచే నిట్లు వ్రాసి రేమొ? "తలతున్" అనఁగా స్మరియింతును.

తరువాతి పద్యమును విమర్శింతము.

"సారస్వతపరిపంచ ము
దారత్వము చూపుసరణి దా మరువంగా
సరసమగు గద్యకావ్యము
సరసత నీరసత జూప సరవి రచింతున్."

దీని మొదటి రెండుపాదములయర్థము మాలో మువ్వురకు దురోభధ్మమైయుండెను. 'తా' అనుశబ్దమున కొకరు పాఠకుఁడని యర్థము చెప్పిరి. మఱియొకరు గ్రంథకర్తయని యర్థమును జెప్పిరి. ఈపాదద్వయమున కీక నర్థము కుదుర దని వారిర్వురును నిరాశను జెందియుండగా మూఁడవవారు 'తా' అనుదానికి 'సారస్వత పరిపంచమనియే' యర్థమునుచు

సారస్వతపరిపంచ. ముదారత్వమును జూపుసరణిని 'తాను' అ
నఁగా సారస్వతపరిపంచమే మఱచిపోఁగా నని యభిప్రాయ
మనియుఁ జెప్పిరి. ఇది యాంగ్లేయవాక్యపు బందుకట్టుసకొక
మాదిరి యాంధ్రీకరణ మగుటచే దీనియర్థ మింతదుస్సాధ్య
మగుటకుఁ గారణమైనదనియుఁ జెప్పిరి. అదిగాఁక యిదియే
గ్రంథకర్త యభిప్రాయ మయియుండునని స్పష్టపఱచుటకుఁ
గాను వాఁ రేయిట్లు తిరుగఁబలికిరి. ''కవిత్రయము వారికాలము
లోను వారికిఁ జేరువనున్న వారికాలములోను గలిగినసారస్వత
మభిప్రాయాదార్యపరిధానమైయుండెను. వారితరువాతఁగొంత
కాలమునకు గ్రంథరచన చేసిన పరిబంధకవు లీయభిప్రాయ
గాంభీర్యమును విశేషముగఁ బాటింపరైరి. శబ్దయమకములు,
శబ్దశ్లేషలు, నేకాక్షరదవ్యక్షరపద్యరచనలు, నర్థద్వ్యాద్యర్థ
త్రయార్థచతుష్టయసహితప్రబంధనిర్మాణములు; బంధనిర్బంధ
ములు, ననులోమవిలోమకవిమపద్యసృష్టులు, భాషాద్వయ
సాంకర్యసహితపద్యకల్పనలు, మొదలగు నసాధారణపరిక్రి
యలు వీరిప్రబంధములయందుఁ దఱచుగఁ గానవచ్చుచున్నవి.
పరిబంధవర్ణన లన్నియు లెక్కపరికార మొక్కటితరువాత
నొక్కటి కవిమముగాఁ దమపరిబంధములఁ బరివేశపెట్టుటయే
కొంత పరిధానకార్యమని వీరు యోజించినట్లు కానఁబడుచు
నన్నది. ఈయిరువదిరెండువర్ణనలలో దేనినైన వదలివైచిన
యెడలఁ దాము రచించినది పరిబంధము కాదని లోకులు బరి
హసింతురను భయముచేఁ గథకు సంబంధించిన సరే, సంబం

భింపకున్నచో, కథ సహజముగ మార్చియైన నావర్ణనలన్ని యుఁ దప్పకుండఁ దమ్రప్రబంధముల వాసిసియే తీతినట్లు తోచు చున్నది. కథావిషయమునుబట్టి వర్ణనలుండవలసియుండఁగా వర్ణనలనుబట్టి కథావిషయముండునట్లు చూచుకొనిరి. అదిగాక మొత్తముమీఁద నన్నిపరిబంధములకుఁ గూడఁ గొంచెము హెచ్చుతెగ్గుగ నొక్కటియే కథ. ఒకరాజు సభలో మంత్రిపురోహితాదివర్గముతోఁ గూరుచుండుట, జానపదులు వచ్చి మృగబాధ యేదో తమకు సిద్ధించినదని మొఱపెట్టుకొనుట, రాజు వేఁటకుఁ బోవుట, యడవిలో నెచ్చటనో యొకకన్యకా మణిని గాంచుట, యామెకొఱ కీతఁడు నీతనికొఱ కామెయు విరహబాధచే విలపించి పాపము పుణ్య మెఱుఁగని భ్రిమరా దులను బడఁదిట్టుట, విదూషకసంధానమున వారు తిరుగఁ గలిసి వివాహమాడుట, వీలు కలిగిన యెడలఁగాని విఘిలేకగాని పుత్త్రిని గనుట, శ్రీమొద లితిశ్రీవఱకుఁ గొంచెము మార్పు లతో నిదియే కథ.

ఒకప్రబంధమును జదివినయాత్రఁడు రెండవదానినిజదువ నక్కఱలేదు. ఎంతసేపు శబ్దములతోఁ గుస్తిపట్టులలోనే కాని యర్థములకూర్పులోఁ బట్టుదలలేదు. పద్యములు గలగలమన్న జాలును. గట్టుమన్నఁ జాలు! చెవులకొఱకేకాని చిత్తము కొఱకుఁ జెప్పినకవిత్వమువలెఁ గానఁబడదు. ఇది యాకాశము వలె శబ్దగుణప్రిధానమే! బాణుర దీపావళివేడుకవలె సర్థనాశక శబ్దాడంబరసహితమై యున్నది. నూఱునూటయేఁబదిసంవత్స

రములలోపున నున్నపరిబంధకారకుల యీవెట్టికి గురుఁడేకా
దశమున నుండెను. ఈపరిబంధకారకులు తత్పూర్వపరిబంధ
కర్తలలో నెవ్వరినో పరిబలాదర్శముగఁ బరిగ్రహించి వారు
చెప్పినన్ని యాశ్వాసములే రమారమిగ వారు చెప్పిననన్ని పద్య
ములే, వా రొనర్చిన కల్పనలతోడనే, గీతమునకు గీతము,
సీసమునకు సీసమును రగడకు రగడను జెప్పఁదొడఁగిరి. వీరి
కాలములోనే పిల్లవసుచరిత్రలు, పిల్లపిల్లవసుచరిత్రలు, కుప్ప
తిప్పలుగ బయలుదేఱినవి. అన్నిపరిబంధముల కొక్కటే
విషయము. ఒక్కటే కల్పనము. ఒక్కటేమార్గము. తూఁచిన
యెడలఁ గొంచెము హెచ్చుతగ్గుగ నొక్కటేయెత్తు! మూఁడవ
పత్రికనఁ బురవర్ణనము నేడవపత్రికనఁ బుష్పలావికావర్ణ
నము నిరువదితొమ్మిదవ పత్రికున వేఁటవర్ణనము ముప్పది
మూఁడవపత్రికునఁ జంద్రోపాలంభనము నని కూడ మనము
చెప్పఁదగినంత సాకారతతో సర్వప్రబంధములను సమకూర్చిరి.
టంకసాలలోని నాణెములు. ముద్రాశాలలోని ప్రతులు. ఇట్లీ
గ్రంథకర్త లభిప్రాయాదార్యమును బాటింపక యాలాప
చమత్కృతినే గణించుటచే ''సారస్వతప్రపంచముదారత్వమును
జూపుసరణిఁయే మఱచిపోయినద''ని మనమిత్రులు పలుకవలసి
వచ్చినదవి నే ననుకొందున''ని వారు చెప్పినారు.

ఈయభిప్రాయమే కవియభిప్రాయము కాఁదగుననిమేము
నిశ్చయపఱచుకొంటిమి. సారస్వతప్రపంచ మనఁగ నన్ని
దేశములలో నన్ని కాలములలో నన్ని జాతులలో నిప్పటివఱ

కున్న నాజ్ఞ్యయ మనియర్థము. కవిహృదయ మిది కాదు. కాని శబ్దశక్తిమాత్రమిది! వీరియభిప్రాయ మాంధ్రసారస్వతప్రపంచ మనియే! ఈయభిప్రాయమైన స్థిరమగునెడల సంతోషమే! ఆంధ్రసారస్వతప్రపంచ ముదారతావిహీనముగా నున్నదని మనకవిగారు చెప్పినారా? నన్నయమొద లింతవఱకు నుదార కవి యెవఁడు లేఁడని వీరియభిప్రాయమా? బాగుగ నేయున్నది. గోదావరియంతయు నిసుకయెడారియే యనినయెడల నింతకంటె బాగుగ నుండునేమో? కాని వీరు 2వ పత్రములో ''భారత మంటే యుద్ధపంచకము చదివినప్పుడు కలిగే అనుభవము వేరు. శాంతిపర్వము చదివితే కలిగే అనుభవము వేరు. ఇట్లు కావ్యములు మన అనుభవములను అనేకవిధములుగా మార్చుతవి. కావ్యము నిర్జీవమైనప్పుడు అది మనస్సుల ఆకర్షింపలేద'' ని వ్రాసిరి. ఇందువలన భారత మిప్పటికి బ్రిదికియున్నట్లును, భార తకవితభావగాంభీర్యము కలదనియు వీ రంగీకరించినట్లును గన బడుచున్నది. మూఁడవపేజీలో ''తిక్కనసోమయాజినిగురించి కాని అతని సమకాలికుల గురించికాని మనకు అంతగా తెలి యకపోయినా విరాటపర్వము మొదలగుపర్వములు హృద్య ములు కాకపోవు. ఇం తెందుకు? ఊర్మిళాదేవినిద్ర ఎవరు చెప్పిరో ఎవరి కెరుక. ఆపాట విన్నప్పుడు ఎవరికి మనసు కర గదు. కావ్యమునకు అనన్యాశ్రయమైన సహజపరిభ కలదంటే ఇంతే!'' అని మనమిత్రులు వ్రాసినారు. ఉత్తమోత్తమాంధ్ర గ్రంథరాజము నూర్మిళాదేవినిద్రతోనైన జోడించి, దాని

యసన్యాశ్రియమైన సహజప్రతిభకంగీకరించినారు. సంతో షమే! మొత్తముమీాదఁ గవిత్రియమునాఁటి కవులకుఁ గాసంత గౌరవమును వీరు కటాక్షించినారు. కావున వీరికాలపుసారస్వత మూాదార్యమును మఱువలేదనియే వీరియభిప్రాయ మనవలసి వచ్చుచున్నది. అదిగాక సారస్వతపరిపంచ ముదారత్వమును మఱచినదని వీరు చెప్పటచేతనే యది యూాదార్యమును మఱువనికాలము కొంత యున్నదని యూహింపవచ్చును. ఆ కొంతకాలమే కవిత్రియకాలమని వీరి యాశయముగా మనము గ్రహింపవచ్చును. అటులైనచో సారస్వతపరిపంచము (అనఁగ సర్వవాఙ్మయము) విస్మృతౌదార్యమైయున్నదని వీరేల యూా పద్యమునఁ జెప్పిరి? కృతిపద్యములలోని వాక్యములకు గ్రంథము లోని వాక్యములకు సంబంధ ముండనక్కఱలేదా? దేనికి దానికే ,,యసన్యాశ్రియమైన జీవితమా?'' ముందుమాటచే చెనుక మాట సందుగొట్టుటా? ,,శ్రీరస్తు చిరంజీవులగు మూాఅన్నగారిక''ని ,,చిఱునామా'' వ్రాయవచ్చునా? ,,గంగాభాగీరథీ సమానురాలగు మీాభావమఱఁది అనేకసలాము''ల''ని తరువాతి గ్రంథము వ్రాయఁదగునా? ఇట్లెవ్వరైన వ్రాసినచో మా మిత్రులు వారి నేమందురు?

సరే! తగవేల? కవిత్రియసారస్వతమును మనమిత్రుల ,,సారస్వతపరిపంచము''నుండి తీసివై చెదము. అవశిష్టమంతయు నుదారాభిప్రాయశూన్యమనియే వీరి యభిప్రాయమా? రెండవ పుటలో నే,,వసూధినీప్రవరాఖ్యులు,గిరికావసురాజులు తెలుఁగు

వారిహృదయమందు నేటికిన్నీ జీవించియున్నారు. వీరు చిరంజీవు
లనడానకు సందేహ మేమి? " అని మామిత్రులు వ్రాసి
యున్నారు. ఇందువలన బ్రబంధకారులలో వీ రైన భావ
గాంభీర్యమును బాటించినట్లు స్పష్టము. ఇదిగాక 11వ పుటలో
"పూర్వులు త్రొక్కినదారే తొక్కినా చేమకూరవెంకటకవి
తనగ్రంథములలో మనకు కలిగే అనుభవములు ఎన్నో సరస
ముగా చెప్పినాడు" అని వ్రాసినారు. ఇక్కడకు విజయవిలాస
సారంగధర చరిత్రములుకూడ నభిపాయాస్పత్యమును మఱ
వని గ్రంథములేయని మామిత్రులు యభిపాయమని యెంచ
వలసియున్నది. ఇదిగాక వారు 11వ పుటలోనే "మహాకవు
లకు స్వతంత్రబుద్ధి ఎక్కువ అంటారు నిజమే. కాని వారు
అందుకోసము తాపత్రయపడరు. పెద్దన్న, రామరాజభూష
ణుడు, ముక్కుతిమ్మన్న మొదలగు మహాకవు లేమిచేసినారు
అదివరకు మనతెలుగువా రంతా విని ఆనందించే కథలే వా
రెత్తుకొన్నవి. ఆరాళ్లు ఆరప్పలే యెత్తుకొని ఆపూర్వులు
త్రివ్విన పునాదులపైనే వారు కట్టినారు త్రిలోకసుందరమైన
దివ్యభవనములు." అని వ్రాసినాము. పెద్దన మొదలగు మహా
కవులని సెలవిచ్చుటచే 'పెద్దనాదు ల'నునాకృతిగణ మొకటి
మామిత్రులు కల్పించిరి. ఈగణమునఁ జేర్పఁదగినవా రింక
నెందఱుందురో! కావునఁ గొంచెము హెచ్చుతగ్గుగఁ బూర్వ
పరిబంధకర్త లందఱు భావగాంభీర్యమును బాటించినట్లే
స్పష్టము. కావున నీగ్రంథకర్తలు రచియించిన సారస్వతము

కూడ మామిత్రులు చెప్పిన సారస్వతపరిపంచమునుండి తీసి వేయవలసివచ్చినది. ఇదివఱ కొకసారి కవిత్రయకాలసారస్వత మును దీసివైచితిమి. ఇప్పు డీపరిబంధకారుల సారస్వతమును దీసివైచితిమి. ఈరెండు తీసివేతలుపోగా శేషించిన సార స్వతమే మనమిత్రుల పద్యసంగ్రహంలోని ''సారస్వతప్రపంచము.'' పంచపాండవు లిప్పటికి మగ్గురలోనే బడినారు. నూఱుపాము లఱువదిలోనే బడినవి. పాటు సముద్రము జంకినట్లు పరీక్షచే సారస్వతపరిపంచము సడలుచున్నది.

కావున బూర్వపరిబంధకర్తల ననుకరింపవయునని మాత్రమే ప్రబంధములను నొరవడి వ్రాసినట్లువ్రాసి యనంతర పరిబంధకర్తలు మొద లాధునికకవులవఱ కున్న సారస్వతమే యుదారాభిపాయమూల మని నిర్ణయింతము. 10 వ పుటలో ''మంచికో చెడ్డకో సారస్వతము లో (సంఘాభివృద్ధికి అనువైనవి అట్టిఅభివృద్ధిని సూచించేవి) మార్పులు రాక తప్పదు—'', ''ఇట్టిపరిణము లాంధ్రిసారస్వతచరిత్రమందు మూడుపర్యాయములు కలిగినవి. మొదటిసారి కవిత్రయమువారి కాలమందలిది. రెండవసారి కృష్ణదేవరాయలకాలమందలిది. మూడవసారి రా. బ. కం. వీ. పంతులవారు వచనరచనకు దిగినవెనుకటిది.'' అని మామిత్రులు వ్రాసియున్నారు. కావున నిది పరిబంధకర్తలశకము కాదు. దానికంటె భిన్నమైనదని వీరియభిపాయము కాదా? ఇట్టిమార్పు కాలవశముచే గలిగినదనియు నిది సంఘాభివృద్ధి కనువైనదనియు, నట్టియభివృద్ధిని సూచిం

చున్నదనియు వీరి యభిప్రాయము కాదా? నిజమే! ఇప్పటివారి కెవ్వరికిఁ గేవలపూర్వప్రబంధానుకరణమే పరిధానముగనున్న పరిబంధములం దాదరము లేదు. ఆపరిబంధకర్తలు మహా విద్వాంసులనుటకు సందియము లేదు. వారిశైలి యసాధారణ మాధుర్యోక్తి యనుటకు సందియము లేదు. కర్ణపేశలము లయి, మకరందబిందుసందోహాసన్నిభము లై సుధావర్షణపరీ ణము లైనశబ్దజాలములఁ గూర్చుటయందే వా రెంతపరియ త్నమైనఁ జేసిరి. శబ్దమాధుర్యమే పరిధానము. శబ్దమంజు లత్వమే పరిధానము శబ్దపరిధాన మైనకవిత్వమున కర్థము నశింపదా? రొట్ట పెంచినతీగ పూయునా? చిగిర్చిన రసాలము కాయునా? శబ్దపరిధానమగు కవిత స్వరపరిధాన మగుగానము లోనికి దిగెను. అంతట గానములోని విఱుపులు, సంధులు, నారోహణము, లవరోహణములు, తానపుబజాయింపులు, ముక్తాయింపులు, గలగలలు, రవరవలు కవితలోఁ గూడఁ బరివేశించినవి. వసుచరిత్రములోని పద్యముల నన్నిటి నిప్పటికి రాగతాళములతో గీతములవలెఁ బాడువా రనేకు లున్నారు. కవితాగానములందు రామరాజభూషణుఁడసాధారణపరిజ్ఞ కలవాఁడు కావున నా రెంటిని దనగ్రంథములో మేళవించి వాని కనోజ్ఞసౌందర్యమును సమకూర్చినాఁడు. అన్యుల కట్లు సేయఁ దరమా? తరము కాదని నరు లూరకుందురా? వసు చరిత్రకు మేనమామపోలికలు దింపుటకు సమకట్టిరి. ఇట్టి వీరి పరియత్నములు హాస్యాస్పదము లని చెప్పవచ్చును.

Alexander Pope అను కవి ననుకరింపవలయు నని తరువాతి వారు కొంద ఆంగ్లేయకవిత్వమును గజముబద్ద కంపసు కొలతలోనికి దింపలేదా యని "మెకాలే" వ్రాయ లేదా? అటులే మనవారు కొందఱు రామరాజభూషణ ననుకరించి యాంధ్రకవిత్వమును దవ్వతక్కెడ వ్యవహారములోనికి దిగ లాగిరి. శారదాపీఠ మిక్కడకుఁ గోమటిదుకాణ మైనది. కాని యాకవు లట్లువ్రాయుటకుఁ గారణమేమో మాంత్రికులు నొకరిట్లు పలికిరి :—

"వారు స్వతంత్రులు కారు. అందఱవలెనే వారుకూడ దేశకాలపాత్రికబద్ధులు. అదిగాక వారందఱు రాజపోషణమున నుండెడివారు. ఆకాలపుమహారాజులు వ్రాసినదవయాస్థానమల కలంకారములుగఁ జేసికొనిరి. కృష్ణదేవరాయ లేలినవిద్యానగర సంస్థాన మార్యావర్తమునకు దక్షిణభాగమునుమాత్రమే రమా రమిగ నాక్రమించి యిప్పటికి వారియేనుఁగులశాలయంతలోనికి జంకెనుగాని కృష్ణదేవరాయలపూలమునఁ బెద్దనకీర్తి, పెద్దన పూలమునఁ గృష్ణదేవరాయల కీర్తియు నష్టదిగ్గజములవఱకు వ్యాపించియున్నవి. ఆకాలమున నన్నిటికిఁబ్రభుఁడే ప్రమాణము. ప్రభునికవితారుచినిబట్టి కవికవితారుచికూడ నుండును. ప్రభుఁడెవ్వఁడైన శ్లేషకవిత్వము విని తలనూఁపినయెడలఁ దలఁ బగులఁ గొట్టికొనినైన నాస్థానకవి శ్లేషకవిత్వము చెప్పవలసినదే. రాజు బంధకవిత్వమును విని మందహాసము నేసిన యెడల నేడ్చుచునైనఁ గవి ఖడ్గబంధమో గోమూత్రికాబంధమో

చెప్పి తీరవలసినదే. ఆకాలసాంప్రదాయమది. ప్రభుసాంప్రదాయ మది. కవిసాంప్రదాయ మది. ఒక్క మనదేశమునకే యీసన్నివేశమా? ఆంగ్లేయదేశమున రెండవ ''చార్లెసు'' రాజుగా నున్నప్పు డేమైనది? రాజభవనములందు, దైవ నిలయములందు, గృహస్థులగృహాములందు, ధర్మశాలలయందుఁ బణ్యప్రదేశములందుఁ, బూర్వమునఁ దిరిగిన పరిశుద్ధకవితసాని వీథులలో నోడలు బయలుసేయుననర్హావస్త్రములతోఁ దిరుగ లేదా? చేతబాఁదిబుడ్డి పట్టుకొని తెయితక్క లాడలేదా? సంసారిగృహాములలో మంచముకిందఁ దాఁగలేదా? గట్టిగ నోరెత్తినప్పుడు కాలితాఁపులఁ బడలేదా? ఆకాలపు నాటక కవులు భర్తలపరువులు తీసిపైవ లేదా? సంసారిణుల సానులఁ జేయలేదా? గృహచ్ఛిద్రముల వీథిసి బెట్టలేదా? ఉదరాది పరాయణు లగుపందలను నాటక ప్రధానపురుషులుగఁ జేయ లేదా? పాతివ్రత్యము, నీతి పనికిరానివని వానిని నాటకరంగము నుండి బహిష్కరింపలేదా? మగఁడు దేవానాంప్రియుఁడు. భార్య పరమదౌర్భాగ్యశిరోమణి యగునెఱజాణ; ఉపపతి సర్వలక్షణ సర్వకళాసర్వసౌభాగ్యసంపన్నుఁడు. ఇరుగో! వీరు పాత్రములు. వీరి కుపపాత్రములు ప్రాగుఁబోఁతులు; తార్పుడుకాండ్రు. కల్లుదుకాణమో, 'కాఫీ' సత్రమో, దేవాలయమో రంగము. అంకుపురాణమే యితివృత్తము. భర్తృపరాభమే భరతవాక్యము. నీతిసంహారమే నీతిబోధము. మూఁడువందల సంవత్సరములకిందట నాంగ్లేయకవిత్వపురంగిది. కవులు తెల్వి

తక్కువవారా? Sheridan వంటివాఁ డిట్టిగ్రంథములు వ్రాసి నాఁడు. Sterne వంటివాఁ డిట్టిగ్రంథములు వ్రాసినాఁడు. కారణము సింహాసనస్థుఁడగు కాంతాలోలునిలో నున్నది. ఈ సన్నివేశమును జూచి చెడినకాలములోనైన మనకవిత యింత చెడియుండలేదని సంతోషింపవలసియున్నది. గ్రంథములలో రసపోషణ లేకపోయినఁ బోనిండు; దాక్షారసనేవ లేదు. అభిప్రాయాచారాన్యము లేకపోయినఁ బోనిండు; వ్యభిచారాది పరిచారము లేదు. శబ్దములతోఁ బోట్లాటయయినఁ బోనిండు; వింతషడ్డకునితోఁ బోరాడి చెప్పదెబ్బలు తినుటలేదు. నీతి లేకపోయినఁ బోనిండు; దుర్నీతి లేదు. మొత్తముమీఁదఁ బ్రభుఁడే కొంతకారణమని నేననుకొంటి"నని వారు చెప్పిరి. అంతట మాలో నొకరిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి. "ఇతరదేశ సాంప్రదాయ మెట్లున్నదో నే నెఱుఁగను. కాని మన వేశమునమట్టునకుఁ బ్రభువుల కవితాభిరుచివై ఖరినిబట్టి ప్రబంధములు పుట్టియుండలేదు. ప్రభువులు కృతిస్వీకరణమును పవిత్రకార్యముగ నెంచిరి. కృతి సప్తసంతానములలో నత్యుత్తమమైనదనియు, దానిని గ్రహించునెడలఁ దమవంశము వారు తరింతురనియు, మతవిషయకవిశ్వాసమును గలిగియుండిరి. ఇప్పటివఱకు నట్టివిశ్వాసము కొంతబలహీనమయ్యును మిగిలి యున్నదికాని నామావశిష్టముగ నశింపలేదు. తాము గ్రహించినకృతి ధరణియందు నిలిచియున్నంతకాలము తమ కుత్తమగతులుండుననిపూర్ణవిశ్వాసమున్న భూనాథులు తమకుఁ

దాతాకలికముగనున్న కవితాభిరుచులఁ బట్టి గ్రంథము
లొనర్పుమని కవుల కెన్నఁడు నాజ్ఞాపించియుండరు. ఆశ్రీతు
లయ్యెను గవులను బ్రిభువులు విశేషగౌరవముతోఁ జూచు
చుండిరి. వారియెడల వారు గురుమర్యాదను జూపియుండిరి;
కాని సేవకానాదరణమును గనఁబఱచి యుండలేదు. ఎక్కడ
నైన నొక్కగొప్పకవి యుండెనని వారికిఁ దెలియుటతోడనే
వానిని బ్రార్థించి తమయాస్థానముల కలంకారములుగఁ జేసి
కొనుచుండెడివారు. కవితాసంపత్తిచే స్థిరజీవులగు కవుల
సంబంధమునఁ దామునూడ స్థిరజీవులగుటకై ప్రభువు లెంత
యైనఁ బ్రియత్నించిరి. వారు నారియుత్సాహమునకై రత్న
హారము లిచ్చిరి. దాసదాసీవార మిచ్చిరి. అగ్రహారములిచ్చిరి.
తమతో నేనుఁగులపైఁ గూర్చుండఁ బెట్టుకొనిరి. అర్ధసింహాస
మునఁ దమతో సమముగఁ గూరుచుండఁ బెట్టుకొనిరి. బావ
యసి యల్లుఁడని వరుసలత్రో వారిని బిలుచుకొనుచుండిరి.
పూర్వప్రబంధకవుల కేకాక తరువాతి ప్రబంధకవులకుఁ గూడ
నాయాకాలపుభూపులవలనఁ గొంచెము హెచ్చుతగ్గుగ నిట్టి
గౌరవము చూపఁబడెను. స్వబంధువులవలెఁ బ్రాణమిత్రుల
వలె వారిని ప్రభువు లాదరించిరేకాని తమ వెట్టి వెట్టిరుచులను
బరిపోషించిసపాచకులుగ నొనర్పలేదు. అసర్వాకవితాసంధాన
మున దాప్పుడుకాండ్రుగ నెంచలేదు. కవితాశైలినిగూర్చి
యిట్టులట్టులని యెన్నఁడును వారికిఁ బ్రభువులు సూచించి
యుండలేదు. గ్రంథవిషయములఁ గూర్చికూడఁ దటుచుగఁ

జెప్పియున్న ట్లగపడదు. ప్రబంధనిర్మాణమునఁ బరిపూర్ణ స్వేచ్ఛను గవుల కొసఁగిరి. వారిస్వేచ్ఛ కభ్యంతరము కలిగించినయెడల గ్రంథము చిరకాలము ధరణిలో నిలువదేమో, యనువలనఁ దమకు దీర్ఘమగు నుత్తమగతి యుండదేమో యను పెద్దభయము వారి కుంటచేతనే వా రట్లాచరించిరి. కవులు సాధారణముగా స్వతంత్రులు. వారిరుచినే వారు మన్నించువారుకాని యొరులరుచిని గణించువారు కారు. మఱి యొకకవితామతము మంచిదని నచ్చఁజెప్పినను మనసున కెక్కనంతతిక్కగలవారు కూడను. తమయుత్సాహముకొలఁఁదిగాని తప్పెఱుఁగుబియ్యపుఁబొట్లకొలఁదిఁ గవిత్వము చెప్పినవారు కారు. అదిగాక యెవరిధోరణి వారిదే! తత్త్వమునుబట్టి వచ్చినధారనెవఁడు మార్పఁగలఁడు? కవితకుఁ గవులు వశ్యులని చెప్పినదియత్తిశయోక్తి కాదు. మార్చుకొనఁదలఁచిసను మాఱఁజాలని కవులు, పూర్ణస్వేచ్ఛను దమపరిభువులు తమకుఁ బరిపాదించి నప్పుడేల మార్చుకొనఁ బ్రయత్నింతురు? తమరుచి ననుసరించి వాగ్విధేయుఁడని కవులకుఁ బరిభువు లాజ్ఞాపింపను లేదు. పరిభు పోషణమునఁ గట్టువడి కవులు కక్కుఁగతివాగ్రీతల వాగ్విధేయను లేదు. గ్రంథవృద్ధికిఁ దోడుపడిన పరిభువులను నిందింపవలసిన పని లేదని" మఱియొకరు పరిత్యుత్తర మిచ్చిరి.

"అట్లయిన నాకాలపుజనుల కవితాభిరుచినిబట్టి కవులట్లు వాగ్విధేయులుండిరేమో" యని మొదటివారే శంకించిరి.

"అదియునుగాదు. అచ్చుయంత్రములు లేనికాలములో కాక మిక్కిలి యరుదగుకాలములో సంవత్సరములకొలఁదిఁ గవుల నాశ్రయించి వారియిండ్లనివసించి తాళపత్రగ్రంథములకు నకళ్ళను జనులు వ్రాసికొనవలసినదినములలోఁ బుస్తకములు కఱవగుదినములలో జనులకవితాభిరుచి యేమి? పభుకవితాభిరుచి యణుమాత్రమైనఁ గారణ మగునేమో కాని పజాకవితాభిరుచి యేమాత్రమును గాదు. కవులే తమయిష్టానుసారముగ, దమయభిరుచి ననుసరించి యట్లు వ్రాసినారు. వారి సారస్వతములో నౌదార్యము లేకపోవుటయే నిజమగునెడల నట్టిలోపము కవులదని చెప్పవలయును. అదిగాక వారికాలపు సారస్వతమంతయు నుదారాభిప్రాయశూన్యమని కూడ నిస్సందేహముగఁ జెప్పవీలులేదు. సారస్వతప్రపంచ ముదారత్వమును మఱచిన దను మనమితుల్రిలమాట దేనికైనను జెల్లినయెడల నీతరువాతి పరిబంధకర్తల పరిబంధములలోఁ గొలఁది సంఖ్యకుఁ జెల్లవచ్చును. కాని యాకవులు గతించినారు. ఆపరిభువులు గతించినారు. ఇదియొక క్రొత్తశకము. పరిష్కృతాంధ్రసారదా స్థితిని మాసామాజికులలో నొక్కరగుబ్రహ్మశ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగా రాంధ్రపరిషత్పత్రికలో నిట్లు వ్రాసిరి. దాని నిట నుదాహరింతుము.

"నలుబది యేఁబదిసంవత్సరములనుండి మఱింత నీరోగస్థితిచే విరాజిల్లుచున్నదే. దేహదార్ఢ్యము కలిగి హృదయోల్లాసము కలిగి చకచకలాడుచు నెక్కడఁ జూచినఁ దానయ్యె

ప్రకాశించుచున్నది కదా! మునుపటి తట్టరాగిడులతో బుట్ట కొప్పులతో వెట్టిగ సింగారించుకొనుట మాని నూతననాగరకత కర్షము లైనయొకటిరెండుభూషణములు మాత్రమే ధరించి ముసిముసినగవుల మిసమిసలతో బుగ్గగులాబుల బుగబుగలతో గన్నులపండువు సేయుచున్నదే! పరిస్తుత కాలానుసారముగ బరిస్తుత జనచిత్తరంజకముగ బాఠీన బడబడాయమానశబ్దాడంబరములు, సందిగ్ధసంభాషణములు, వివిధాభిప్రాయప్రకాశక వచోవైఖరులు నాంతరంగకాఠిన్యమును వడలుకొని పువ్వులవలె నవ్వులవలె మృదులములైన లలితము లైనమృద్దుమృద్దు బలుకులతో, స్పష్టములైన స్వచ్ఛములైన, దాపటికము లేని విడివిడిపలుకులతో—నేకాభిప్రాయబోధకములగు టక్కుటక్కు మను సూటిపలుకులతో—ననఁటిపండొలిచిచేతఁ బెట్టినట్లు కులుకుచుఁ గులుకుచుఁ బలుకుచున్నదికదా! కొందఱను దనచుట్టుఁ గూర్చుండఁ బెట్టికొని వారికిఁ జిత్రచిత్రికల్పనలుగల స్వకపోల కల్పితకథలను—నేవేని పరభాషాకథలను—సరసముగ; సమంజసముగ, సందర్భముగఁ జెప్పి హృదయరంజన మొనర్చుచున్నదే! మఱియొకచోట నాటకరంగములఁ జేరి బంగరు గజ్జెలు గట్టుకొని తాండవమాడుచు దర్శకులనుగూడ తెయి త్తకలాడించుచున్నదే! మునుపటికెక్కు మునుపటిబిగింపు మునుపటి ''నవ్వనొట్టుకొనకుందనము'' విడిచి యాంగ్లేయ భాషలోనున్న ప్రకృత్యాదిశాస్త్రములలోని విలువఁగల పదార్థముల నొడిలోవైచితెచ్చి మనకుఁగాసంతకాసంతగ గోరుముద్దల

క్రిందఁ బెట్టి నోరూరఁ జేయుచున్నదే—ఎక్కడఁ జూచిన దానయై, సభాముఖముల నీతినిగూర్చి, రాజభక్తినిగూర్చి, తన సేవనుగూర్చి, సింహాఘోషమున నుపన్యసించుచున్నదే! లోక వార్తాబోధసమున జనులకు లౌకికజ్ఞానసంపద నీయఁగలఁచి యిటు బ్రిహ్మపురము మొదలుకొని యటు బొంబాయివఱకు నొక్కటే మోక్షితఁగ బ్రితిధ్వను లిచ్చినట్లు పలుకుచున్నది కదా!—"

ఇప్పటివఱ కింతయేచాలును. నరసింహారావుపంతులు గారు కవిత్వము చెప్పనలవా టున్నవా రగుటచే దీనిలో స్వల్పముగ నతిశయోక్తి యుండునేమో కాని యిప్పటికవిత చాలమట్టునకు భావపరిధాన మైనదనియే మనమునిశ్చయముగఁ జెప్పవచ్చును. ఇప్పటివారియభిప్రాయము లుదారముగ లేవని మామిత్రు లధిక్షేపింపవచ్చును. లేవనికూడనొక్కటేతుడుపుగఁ జెప్పవీలు లేదు. కొందఱవాక్యాతలలో నుండవచ్చును. మఱి కొందఱవాక్యాతలలో లేకపోవచ్చును. కాని యభిప్రాయాదార్య ముండవలయుననియే యందఱు వాయుచున్నారనుటస్పష్టము. పూర్వపువాక్యాతలలోనైన నన్నివాక్యాతలలో నది యున్న దని మనము నిర్ధారణము సేయఁగలమా? అదికవులఁబట్టియుండును గాని కాలమునుబట్టి యుండునా? తలలఁబట్టి యుండును గాని కలములఁబట్టి యుండునా? మొత్తముమీఁద శబ్దశక్తి మస్తమించినది. భావశక్తి ముదయించినది. ఇంకను మంచువిడినది కాదేమి వేఁడిమి బాగుగఁ బుట్టినది కాదేమి యని తొందర

పడుట న్యాయమా? నాల్గుగడియలపొ ద్దెక్కనిండు. దీనిపస గనఁబడును. పర్యవసానముఁ జెప్పిన దేమనఁగ నీశకమందలి సారస్వత మభిప్రాయాదార్యమును మనసునఁ బూర్ణముగ నుంచుకొనియున్నది కాని దాని మఱచిపదిమాత్ర మెంత మాత్రము కాదు. కావున మామిత్రులు సెలవిచ్చిన ''సారస్వత ప్రపంచము'' నుండి యిది కూడఁ దీసివేయఁబడవలయును. వీరి సారస్వతప్రపంచమునుండి యిది మూఁడవవంతిసివేఁత. ఈయఱుగుఁ దీఁతలతోఁ దాటికాయయంతవస్తువు తాడికాయయంతయైనది. కావలసిన దెంతయో మొదటనే చూచుకొనరాదా? అంతయే చెప్పరాదా? గొంతు దిగనిమాత్రను ప్రింగఁబూను టెందులకు? బాలురు గోలికాయలతో నాడుకొన్నచుండ మన కవి కొండల తో నాడుకొనుచున్నారని చెప్పుదురు కాఁబోలు. ఆంధ్ర సారస్వతములో నేదికైనా స్వల్పభాగము భావాదార్యరహిత్రమై యుండ సారస్వతప్రపంచమునంతను దిట్టుట న్యాయమా? గ్రామపద్ధతులలో నొక్కని దిట్టఁదలఁచి గ్రామములోనందఱను శివకేశవులతోఁగూడఁ జెడఁదిట్టువా రెట్టివారో? దొడ్డిలోని పెంటకు నిప్పంటింపఁదలఁచి యింటికప్పు నంటించువా రెట్టి వారో? భూషించునప్పుడు పదుగురు జనులతోఁ బాటు మతి యిద్దఱను జేర్చవచ్చునుగాని తిట్టునప్పుడుమాత్రముపదుగురతో బదునొకండవవానిని జేర్చిన మెడలఁ బ్రిమాదమున్నదికాదా? ఇట్టియనుచితకార్య మొనర్చుట వీరి కిది ప్రథమపర్యాయము కాదు. కొందఱుపండితులుఁ దిట్టఁదలఁచి పండితలోకమునంతను

'ముందుమాట' లో' దొందఱుమాట లాడినారు. 'ఆంధ్ర సాహిత్యముతో పరిచయము కలత్రదిత్రరులకున్నూ ఉపయోగించే నిమిత్తము' వీరు వ్రాసినయీ వ్రాత్రలు పర్రిజాబాధకములుగ నున్నవికాని పర్రిజాబోధకములుగ లేవని చెప్పుటకై విచారించు చున్నాము.

సరే! ఏదో యొక సారస్వత ముదారతను మఱచినది. అట్లది మఱచుటచేత 'సరసత' యేదో 'నీరసత' యేదో చూపుటకై యొక సరసమైన గద్యకావ్యము నేనురచియింతునని మామిత్రులు మిగిలిన రెండుపాదములలో' జెప్పినారు. అనఁగాఁ దాను రచియించుసర్ద్రస మగుగద్యకావ్యమును జదివి 'సరసత' యేదో 'నీరసత' యేకో గర్రిహించి, యందువలనఁ గలుగు జ్ఞానముచే గర్రింథములను జనులు వ్రాయునెడల నింతటినుండి కలుగఁబోవుసారస్వత మైనను మఱచిపోయిన యౌదార్యమును జ్ఞప్తి కిఁ దెచ్చికొని దానిని గర్రింథములందుఁ జూపించును. ఇట్టి యభిర్రాయమునే యుపోద్ఘాతమున 'ఈధర్మములను మనసులో పెట్టుకొని క్రొత్తగ్రంథములు తెలుగులో వ్రాసేవారు తెలుగు వారికి మహోపకారము చేసినవా రగుదురు.' అని మామి తుర్రిలు వెల్లడించినారు. ఆంధ్రసారస్వతలోక మౌదార్యమును జూపుటకు వీరిగర్రింథమే తఱువాయిగ నున్నదని వీరియాశయ ము. ఈమాట లెట్టివో మాపాఠకులు గర్రిహించుకొనవలసినదే కాని మేము చెప్పనలసిన దేమున్నది? ఇదివఱ కుపోద్ఘాతము లోని 'సరసత' ను 'నీరసత' ను జూచినాము. ఇప్పుడు కృతి

పద్యములలోని ‘సరసత’ ను ‘నీరసత’ ను జూచుచున్నాము. ఇంక ముందు ‘సరస మగు’ నీగద్యకావ్యములోనివి చూడనై యున్నాము. ‘‘అపరితోషాద్విదుషాం &c., ’’ అనుశ్లోకమును వీరు జ్ఞప్తికిఁ దెచ్చుకొన్న బాగుగ నుండును. ఇంక నీపద్య విమర్శనమును గట్టిపెట్టి ముందుపద్యమునకుఁ బోవుదము.

‘‘అవధారు లక్ష్మణార్యా!
పరిచితశ్రుతిస్మృతిపురాణపుణ్యచరితార్!
విదితజ్యోతిషమర్మా!
విజయపురీ ప్రాసపాటిభూపవిధేయా!’’

కృతిచతుశ్లోకి కిది తోఁక. పద్యముల కుండఁదగిన మర్యాద లన్నియు భగ్నమగుటచే నిది నిండుఁదోఁక కాదు. మొండితోఁక. వెనుకటి మూఁడుపద్యములలో నచ్చటచ్చట యతిప్రాసముల మర్యాద పాటింపఁబడినది కానియీపద్యములో యతులు లేవు. ప్రాసములు లేవు. గణనియమము లేదు. పోస్! వచన మందుమా? అది కాదు. ఇది యేదైనట్లు? నాడి లేదు. వేడి లేదు. చలనము లేదు. అంత్యావస్థ కాదు. ఏదో చెప్పుఁడి! మాలో నొక్కరు రవ్వంత యాశుధారాకవితను జెప్పుఁగలవా రున్నారు. ఆయన యీదిగువపద్యము గొంచెము నట్టుకొనుచుఁ జదివెను.

‘‘బుధులు నుతియించు యతులను ♦ బొడిచె నేది?
శేముషిని ప్రాసములను భం ♦ జించు నేది

కడను గణమైసలేనిభా ♦ గవత మేది
మూఁడుకాళ్ళకుఁ దలయేదో ♦ చూడు పైకి.''

ఈపద్యమును జదివి యాకట్టుకథను భేదింపుఁడని పలికెను. అయిదునిమిసములవఱకు మిగిలినవా రాలోచించుచు మిన్నకుండిరి. తుదకు వారిలోఁ నొక్కరు కిటుకు దొరకినదని చిటుకవై చిరి. ''మూఁడుకాళ్ళనఁగ మూఁడుపాదములు. వాని మొదలనఁగ మొదటియక్షరములు. అవి 'బు—శే—క' అయి యున్నవి. యతిపాఠిసగణశూన్యమైనది 'బు. శే. క.' అనఁగా బుట్టా శేషగిరిరావుగారికవిత్వము'' అని చెప్పెను. ఈయర్థము స్ఫురింపనిమువ్వురుకూడఁ బద్యము బాగుగ లేదనియు గూఢముగ నున్నదనియుఁ బంచాయితికవి నభిప్రాయపించిరి. ''బాగుగ గూడఁ గానివట్టి పెంటకంపె నయముకాదా?'' యని యాత్రఁడు ప్రత్యుత్తర మిచ్చెను.

'అవధారు' అనఁగఁ జిత్తగింపుము. ఇది యసాధారణ శబ్దము. ఇది వాడుకలో నున్నది కాదు. విశేషముగ గ్రాంథస్థ మగుశబ్దముకూడఁ గాదు. ఆంధ్రకవులు రమారమిగ నందఱు నిట్టిసమయమున ''నవధరింపుమ'' ని వ్రాసియున్నారు కాని 'యవధారు' అని వ్రాసి యుండలేదు.

లక్ష్మణార్యునకు నాల్గువిశేషణము లీపద్యమున నుప యోగింపఁబడినవి. మొదటిది ''పరిచితశ్రుతిస్మృతిపురాణ'', ఇది మిగుల సొగసగువిశేషణము. అత్యద్భుతస్వభావము కలది.

ఇది సరిగాఁ జదివినయెడలఁ దప్పు. తప్పుగాఁ జదిసిన యెడల సరి. లక్షణయుక్తముగాఁ జదువునెడల లక్షణభంగము. విలక్షణముగాఁ జదివిన యెడల సలక్షణము. దీనిని బండితులొప్పుగాఁ జదువవలయునా? తప్పుగాఁ జదువవలయునా? శబ్దజాలములో నిది రెండు తలలపామువలె నున్నది. ఏవైపు తలయో నిర్ధారణము సేయు నెట్లు? ఏలక్షణమును బాటింప వలయునో యెవరి కెఱుక? శబ్దలక్షణమునుబట్టి పలుకవలసిన యెడల గణలక్షణము ధ్వంసమగును. గణలక్షణమును బట్టి పలుకవలసిన యెడల శబ్దలక్షణము ధ్వంస మగును. మాలో నొకవైయాకరణులు దీనిని యథావిధిగా—ననఁగ ''బరిచిత్ర'' లో ''త'' వర్ణమును 'శ్రుతి' లోని ''త'' వర్ణమును గురువులగు నట్లుపలుకఁగ ''నయ్యయ్యో! కందము గాడిదవాలక మైనద'' ని యడ్డుపెట్టిరి. పాణిని భర్తృహరి యడగుటకంటె మేలుకాదాయని వారు పరిత్యుత్తర మిచ్చిరి. సంయుక్తాక్షరసమన్వితము లగు నన్నిసమాసములవలె నిది యూఁది పలుకఁదగినది కాదు. వదలుగాఁ బలుకఁదగినది. అంతట మాలో నొకరు కందమును గాపాడుటకై పుస--పుస, తుసు--తుసు, సమరవసంపర్శదాయమునఁ జదువనారంభించి రవంత బోసినోటిసందర్భముచేఁ జదువలేక కిచకిచలాడిరి. అందఱునుగూడ నవ్విరి. ఇది సురసురలాడు 'సిసిందిరి' పసందునఁ జదువవలయును. ''బాపనపిత్తి'' పరిపాకము గలదీనిని గురులఘుమర్యాదలతోఁ జదువుఁడు!

మామిత్రు లాంధ్రులు. ఆంధ్రభాపాజ్ఞానముకలవారు. ఆంధ్రగ్రంథములు వ్రాయుచున్నారు. ఆంధ్రుల యుపయోగమునకై వ్రాయుచున్నారు. కొన్ననాటకములుగూడ వ్రాసినట్లు వినుచున్నాము. ఆంధ్రవ్యాకరణమును హతముచేయ సంకల్పించుకొనినారు. అట్టివీరు సంస్కృతశబ్దమర్యాదలకుఁ గూడ నిప్పంటించు టెందులకు? పని లేకయా? పట్టుదలనా? పండితులు మమ్మేమిచేయఁగల రనునిర్భయముననా? భాషా సంస్కారమునకు మేమే యర్హులమను తలత్రిరుగుడుచేతనా? పెద్ద లెవ్వరయిన విన నవ్వుదురేమో యనుసందేహమైన లేకపోవుటచేతనా? మనకంటె పెద్ద లెవరనుకొనవెట్టిచేతనా? ఎందుల కిట్లువ్రాయవేలయును? తోఁచకపోయినప్పుడు చేసి కొనుట కెన్ని పనులులేవు? కళావరురాణిని నేల నడఁగఁగొట్ట వచ్చునే! గ్రాంథికవాణి నిట్లు తలపగులఁగొట్టినఁగాని కాలము గడవదా? మనవ్యాకరణమును మట్టికోఁ గలిపి, మనపద్య మర్యాదను మంటఁ బెట్టిరి. ఇది చాలదా? పరమపవిత్రగీర్వాణ భాషాశబ్దభవనమునకుఁ గూడ నాల్గుచూరు లంటించి పరశు రామప్రీతి చేయుపాపముకూడ నేల? ఇప్పుడు కాదు. ఈపద్య విమర్శన మైనపిదప నీనియమశూన్యతఁగూర్చి సంక్షేపముగ ముచ్చటింతము. ఈసమాసముచే మామిత్రులు గణనియమమును ద్రోసివైచినాము. యతిప్రాసముల నిదివఱకుఁ ద్రోసిరాజనలేదా? దానికిఁ దోడిది.

"పరిచిత్రశ్రుతి స్మృతిపురాణ" యని శిష్టులగుతండ్రిగారికిది సంబోధసము. శ్రుతి స్మృతిపురాణములందు వీరికిఁ బరిచ

యము కలదనిమాత్రమే మామిత్రులు వ్రాసినారు. శ్రుతి స్మృతి పురాణములు విధ్యుక్తముగా వీ రధ్యయనముచేసి లోఁదైన జ్ఞానమును సంపాదింపలేదని ,,పరిచిత'' శబ్దమే చెప్పుచున్నది. వా రధ్యయనము చేసియుండినట్లయిన ,,నధీత'' శబ్దమే యుప యోగించి యుందురు. పాణినీయమమును వదలుకొనినప్పుడు బాధ యేమున్నది? పరిచయ మనఁగా గలఁతకొట్టు జ్ఞానము పిట్టతలపాండిత్య మని యర్థముకాని విశేషజ్ఞానమని యర్థము లేదని మాలో నొకరు చెప్పిరి. ఇట్టి ,,గాదిలిపట్టి'' యేతండ్రి గారిజ్ఞానమును ,,బరిచయ'' మని సెలవిచ్చినప్పుడు మనము దాని నెంతమట్టునకు గ్రహింపవలయునో? కాని మొదటి పద్యములో ,,ఆంధ్రపురాణకథావినోదముల్ మోదముతోడ జోలలుగ ముచ్చట బాడి'' యని తండ్రిగారినిగూర్చి వీరు వ్రాసిరి కాదా? ఆంధ్రపురాణగాథలు వాగ్విధేయములై పాటలక్రిందఁ గూడఁ బరిణమించినవని వీరి పురాణజ్ఞానము నచ్చట నధికముగా వర్ణించి, యిచ్చటఁ బురాణపరిచయము కలవారనిమాత్రమే చెప్పినారేమో? శ్రుతి స్మృతులను దీసి పాఱవైచినను వీరి పురాణజ్ఞానమైన పైమాటప్రకార మధికమా? అడుగుమాటపరికారము సామాన్యమా? మా మిత్రులయా వాక్యము నిజమా? ఈవాక్యము నిజమా? ,,ఆదినిశైశవంబునన'' కేవలము మనమిత్రులు తెలియని స్థితిలోఁ గాని తెలిసియుఁ దెలియనిస్థితిలోఁగాని యుండుట చేతను దండ్రిగారు పాటకు నోరుతెఱచుట యీయననిదగ్గుఁ

గిన్న మూయుట ప్రమాదమిగ నొక్కకాలమందే సిద్ధించుట చేతను వారిపాండిత్య మధికమని యనుకొనినారేమో? ఏమో యనవలసినదే కాని యితమిత్థమన్ననిచెప్పుట యెవ్వనితరమగును? ఒకనియమము, సందర్భము, పద్ధతి, యున్న యెడల నర్థము స్పష్టమగునుగాని తలవెండ్రికల చిక్కుకు దుదమొదలెట్లు తెలియును?

తరువాత 'పుణ్యాచరిత్రా' యనుసంబోధనము. అర్థము స్పష్టము. మాలో నొక్కరు 'అతఏవ' అని దీనికిఁబూర్వమున సధ్యాహారమును జేసికొనవలయునని చెప్పినారు. 'పరిచితశ్రుతి స్మృతిపురాణులు కావునే 'పుణ్యచరితులు'ని యభిప్రాయము. అట్లు చేసికొన్నను మంచిదే! చేసికొనకున్నను మంచిదే! 'పరిచిత' శబ్దమును 'పుణ్యచరితా'యనుదానితోఁ గూడ ననన్వయించి పరిచిత మగుపుణ్యాత్మలచరిత్రములు గలవారని యర్థము సిద్ధించునట్లుగా నేకసమాసము చేసిఁ జేయవచ్చునని మాలో నొక్కరనిరి. అట్లు చేయుట సొగసుగ నుండదని వే ఱొకరు చెప్పిరి. సొగసునకై యిచ్చటకు రానేలయని మొదటి వారు పలికిరి. "విదితజ్యోతిషమార్య!" యనునది యనంతర సంబోధనము. జ్యోతిషశాస్త్రమర్మము లెఱిఁగినవారనియర్థము. ఈశాస్త్రమును వీరితండ్రిగారు బాగుగ నధ్యయనము చేసినట్లు స్పష్టము. అత్యంతాధ్యయనమునఁగాని యీయంతరరహస్యములు చిక్కవు.

'విజయఃపురీపూసపాటిభూపవిధేయా!' యనునదియంత్య సంబోధనము. వీరితండ్రిగారు విజయనగరపుఁ బూసపాటిమహా రాజుగారిపోషణమున నుండువారని దీనివలన స్పష్టము. మహా రాజవిధేయతయనుగుణము వీరి కున్నదని మాచమిత్రులు నెల విచ్చుచున్నారు. అదిగాక యిది మహోత్కృష్టగుణముగా నెంచి దీనిని మనమిత్రులు పర్యాగ్రిమునఁ జెప్పినారు. రాజ విధేయత మంచిదే యగును. కాని యాగుణమున్నచో భృత్యుని మాత్రము పొగడవలసినపని లేదు. పరిధానుఁడు మొదలు బానిసవఱకు రాజున కందఱు విధేయులే. పనులలో భేద ముండవచ్చును పరిత్రిఫలములలో భేద ముండవచ్చును; గాని పరిభవిధేయతలోమాత్ర మొకని కొకనికి భేద మెంతమాత్ర మును లేదు. విధేయతకలవాఁడు కావుననే వీరందఱు పరిభుని కోటలో నుండఁగలిగిరికాని యది లేనియెడల వీథిలోనుండవలసిన వారే కారా? రాజునెడల విధేయతలో వెనుకడుగువడుటయేమి? రాజదౌవ్వారమున భృత్యునకుముందడుగు పడకపోవుట యేమి? అవి రెండును యుగపభ్భవములే. జీవనోపాధి పోవుననుభయము చేతనో, పొలములకు నీరీయరనుచింతచేతనో, పిల్లలకు బ్రదుకఁ డెరు వుండదనుభయముచేతనో, రాజాగ్రిహపాత్రుని జనులు లఘువుగఁ జూతురను సందేహముచేతనో, రాజదయాపాత్రులుగ నున్నయెడల నెప్పటికైనను లాభించునను నాశచేతనో, బల వంతులతోఁ బట్టెందులకను నూహముచేతనో, మఱెందులకో యెల్లజనులు—రాజగ్రిమమున నున్న యెల్లజనులు—కేవల

భృత్యులైన నరే కానివారైన నరే రాజాజ్ఞకు విధేయులై యుండకతీఱను. అది నిర్బంధమే! తప్పనిసరియే. మామామ Central jail లో నున్న యేడుసంవత్సరములుగూడ స్త్రీమొగ మెఱుంగడని చెప్పినయెడల గారాబద్ధున కిది యేమి ఘన తయా? పంతులుగారు ప్రార్థనామందిరములోఁ గూరుచుండిసం తసేపును జుట్ట గాల్పరని చెప్పినయెడల బంతులుగారి కదిగౌరవ కారణమా? పిత్రృవిధేయత చూపనివాఁడైనను రాజవిధేయతను జూపక తప్పదు. అవిధేయుఁడగు పుత్త్రుని దండ్రి దండించునా? ఇంటినుండి తఱిమివేయునా? జీవనాధారభంగము సేయఁ గలఁడా? ఆస్తికి భాగస్వామి కాఁడని బహిష్కరింపఁగలఁడా? నోటికసిదీఱఁ దిట్టనైనఁ దిట్టఁగలఁడా? మనస్సులోనైనఁ గోప తీవ్రత నందఁగలఁడా? అతఁడు చెడిపోవలయునని స్వప్నమం దైనఁ గోరుకొనునా? అవిధేయుఁడైనను నరే. అసనార్హుఁడైన నరే; ఎక్కడనైనఁ బ్రిదికి బాగుపడవలయుననియే కోరుకొనును గాదా? తిట్టినకొడుకులను దీవించిన తండ్రులెందఱు! అట్టితండ్రి యెడల విధేయుఁడై యుండుటవంటిదా రాజునెడల విధేయుఁడై యుండుట? తండ్రియెడల విధేయుఁడై యుండనియెడల రాఁదగిన పరిస్తుతపర్యవాయ మేమియు లేదు. కాని రాజునెడల నవిధేయత యట్టిదా? భృత్యునినోటిచివర కవిధేయపుమాట వచ్చుసరికి రాజుకలము చివరకు జీవనహానిమాట రాదా? పిత్రృ విధేయత సద్గుణము. రాజవిధేయత సద్వృత్తి. చేసినయెడల

ఘనతగల్గు కార్యములకుఁ జేయకపోయినయెడల బాధవచ్చు కార్యములకు భేదము లేదా?

దైవవిధేయతకంటె నత్తమగుణ మిటలేకుండా? అది లేనివాఁడైనను రాజవిధేయుఁడు కాక తప్పను. నిత్యప్రార్థన మింటియొద్దఁ జేయనివానికిఁ బ్రస్తుతశిక్ష యేమున్నది? సంఘ ప్రార్థనము, దైవప్రార్థనమును జేయనివానికిఁ బ్రకృతదండన మేమున్నది? చేసినవాఁడు చెడియుఁ బోవుచున్నాఁడు; చేయనివాఁడు వృద్ధిపొందుచుఁ గూడ నున్నాఁడు. పరలోకమునఁ గాని యీపనులపన తెలియదు. అంతదూరదృష్టిగలవా రెంద ఱున్నారు? నూటికిఁ దొంబదుగు "రెమటఁ బడినసుఖమును జూచుకొందము; ముందుమాట దేవుఁడెఱుఁగునని" యనువారే కారా? రాజవిధేయత యట్టిదా? ముందు సంవత్సరమువఱకుఁ గాని, ముందుదినమువఱకుఁ గానియెందులకు? అవిధేయవాక్య ఫల మప్పుడే కనఁబడును గాదా? భృత్యుఁడు తల నడ్డముగ నూఁపుట యేమి, రా జతనిపేరుపై నడ్డముగ గీత పెట్టుట యేమి. భృత్యుఁడు రాజుమాట కడ్డము చెప్పుటయేమి? రాజు భృత్యునకు 'దేవిడిమనా' చెప్పుట యేమి?

ఇన్ని యేల "పాణిని" కంటె 'మెకాలే' యెక్కువవాఁడు కాఁడు కదా? 'మెకాలే' వ్రాసిన శిక్షాశాసనమునందు మా మిత్రుల కంత యాదర మేమి? పాణినివ్రాసినశిక్షాశాసనమం దింత యనాదరణ మేమి? దానిని వ్యతిరేకించి Nuisance నేర మైనఁ జేయుటకు జంకేమి? దీనిని వ్యతిరేకించి 'విమర్శాదర్శ'

వంటి పెక్కు-తప్పులను బుద్ధిపూర్వకముగఁ జేయుటకు జంకు లేకపోవుట యేమి? ఏమున్నది? పరిభూదోష్యగులవలన నందుల కై బాధయున్నది. పండితులవలన నిందులకై భయమైన లేదు. Penal code ను మీఱుకపోవుటలో మామిత్రులకు గొప్ప యేమియు లేదు. పాణినిని మీఱుకపోవుటలోఁ బ్రయోజకత యున్నది. చేయకపోయినందువలన బాధవచ్చు పనులఁ జేసినందువలన ఘనత యెంతమాత్రమును లేదు. అట్టిపనులు చేసినందులకు మాత్రము మనుజునిస్తుతింపఁ దగదు. ‘‘బిడ్డలఁ బోషించునట్టి పిత్రు శేఖరుఁడా!’’ యని యొకనిని స్తుతింపనక్కఱ లేదు. చేసిన యెడల గౌరవమే కాని చేయకుండిన యెడలఁ దప్పు లేనిపనులఁ జేసినవాఁడు స్తుత్యుఁడు. ‘‘దిక్కు-ను దెసయును గలుగని పెక్కు-రుబిడ్డలను బోఁచుప్రేమాంబునిధీ!’’ యని నుతియింపఁదగిన మహాపురుషుని నుతియించుట వలన లోకము మెచ్చును. లోకనాథుఁడు మెచ్చును. అంతే కాని ‘‘కరణము భగవంతయ! కలకటరువిధేయా!’’ యని కుంటికాలి కవిత్వముతో ‘‘కులకర్ణిని’’ గొనియాడుట పరిజ్ఞాలక్షణమా? పరిపంచజ్ఞానలక్షణమా? కవిత్వలక్షమా? ఈకవిత్వమును విని కలక్టరుగాము, జనులు గాము. గ్రంథనాథుఁడైన కరణమైన మెచ్చుకొనునా? ‘‘విజయపురీపూసపాటిభూపవిధేయా!’’ అను నది యట్టిపాదమే కాదా! ఇన్ని పరీక్షలలోఁ గృతార్థులై యీ మాత్రపుటున్నతస్థితిలోనున్నవీరు “Virtue” యేదో ‘Duty’ యేదో యెఱుఁగకపోయి రని చెప్పవలసివచ్చినందులకు విచార

పడుచున్నాము. ఇట్టిస్వల్పాంశమునుగూర్చి యింతసేపు పలుక వలసివచ్చినందులకు లజ్జపడుచున్నాము.

అంత మాలో నొక రిట్లుపలికిరి. విజయపుర్యాది సమాసమునకు మనమిత్రు లుద్దేశించినయర్థము వేఱని నే ననుకొందును. పూసపాటిరాజుగారి కీయన తండ్రిగారు విధేయుఁడని యర్థము కాదు. "పూసపాటిరాజు విధేయుఁ డెవనికో యట్టివాఁడ" ని సమాససమన్వయమును మన మిత్రులు చేయుదు రనుకొందును. అందువలనఁ బూసపాటిమహారాజుగారే లచ్చన్నగారికి విధేయులని యర్థము చెప్పవలసి యున్నది. సాపుగ నున్న సరళముగ నున్న సర్వత్రిసామాన్య మైన యర్థమును బరిత్యజించి తిరుగుడుగ నున్న కిష్టముగ నున్న యసాధారణ మైనయాయర్థమును బరిగ్రహించుట తగదని మతియొకరు పూర్వపక్ష మొనర్చిరి. అదిగాక వ్యాకరణ మర్యాదచే నీవిపరీతార్థము సిద్ధమైనను బ్రకృతిమర్యాదచే సిద్ధమెంతమాత్రిము కాదు. శబ్దశక్తి యొప్పుకొనినంత మాత్ర మున సహజవిరుద్ధార్థము సాధింపఁ దగదు. బాహాటముగ నున్న తత్పురుషసమాసమునే వా రుద్దేశించి యుందురుకాని, పండితసాధ్య మైనయాబహువ్రీహిసమాసము వారితల కెక్కి యుండదు; "గురువిధేయా" యని శిష్యుని గూర్చిపలుకునప్పుడు "గురుఁడు విధేయుఁడుగాఁగలశిష్యుఁడా" యని యర్థము చెప్పుట యసమంజసము. శబ్దప్రపంచమున నొప్పయినను లౌకిక ప్రపంచమునఁ దప్పు. అదిగాక సూత్రిముపట్టినట్లు సూటి

యగుసర్థము కనఁబడుచుండ సంస్కృతగ్రంథములలోని వంకరటింకర యర్థమును గ్రహింపనేల? 'దేవవిధేయ' యనఁగా దేవుఁడే విధేయుఁడుగాఁ గలవాఁడని చెప్పుట యెట్లుండును? తప్పు లేనప్పు డేల చెప్పఁగూడ దందురేమో? అర్థములకొఱకు శబ్ద ప్రయోగములు కాని శబ్దప్రయోగములను బట్టి యర్థములు కావు. ఇట్టిప్రయోగములు లేవా యని శంకింతురేమో? లే కేమి? బహువిరళముగ నున్నవి. పండితశిఖామణులు చేసినవి. "అనుత్తమము" అని వాల్మీకిప్రయోగ మున్నది. దాని నిప్పటివా రుపయోగించునెడల మధ్యమమో, యధమమో యనియర్థమును జెప్పుదుము. వాల్మీకిమాత్రమునసాధారణార్థమున దానిఁ బ్రయోగించి యుండలేదు. "దేనికంటె నుత్తమము లేదో" అది యనుత్తమ మని యీమహర్షి యభిప్రాయము. అత్యుత్తమ యని యర్థము. ఆయర్థమున మన మిప్పు డా శబ్దమును బ్రయోగించునెడల హాస్యాస్పదముగ నుండును. ఇట్టిప్రయోగములే యచ్చటచ్చట కొలఁది సంఖ్యగలవి మై యున్నవి. అట్టిప్రయోగములలో నిది కూడ నొక్కటి యేల కాఁగూడదని శంకింతురేమో? నిరభ్యంతరముగఁ రావచ్చును. భూపునకు భృత్యుఁడు విధేయుఁడుగ నుండుట లోకాచారము. వస్తుతత్త్వమున భూపుఁడు భృత్యుఁడు నొక్కటే. ఆజ్ఞాపకుఁ డాయన. ఆజ్ఞప్తులము మనము. ఆజ్ఞలిచ్చువాఁడు కావుననే యాతఁడు భూపుఁ డయ్యెను. వానిని గ్రహించువాగము కావుననే మనము భృత్యుల మైతిమి. విధేయతను జూపువారు

భృత్యులు. విధేయతను గ్రహించువాఁడు భూపుఁడు. ఈసరళ మైనయర్థమునే మనమిత్రులు ''విజయపురీపూసపాటి భూపవిధే యా'' యని సమాసమున సమకూర్చిరి. ఇది సర్వజనసమ్మత మైనసహజార్థము. భూపవిధేయత విశిష్టకాని సుగుణసంపత్తి యు స్తుతిపాత్రస్థానము కాదని యీయర్థమును మేము వెనుక నధి క్షేపించితిమి. కాని యది పరమార్థ మైనయర్థము కాదని మేము దానిని నిరాకరించి యుండలేదు. కరతలామలకమునకై గన్నులఁ గట్టినట్లున్న యీయర్థమును నిరాకరించి మఱియొక యర్థమును స్వీకరింపఁ దలఁచినయెడల ద్వితీయార్థము పరి ణామార్థముకంటె సరసముగను స్పష్టముగను, సహేతుకముగను, సహజముగ నుండవలసినదే కద! అట్లు కాకుండునెడలఁ బూర్వార్థమును బూర్వపక్షమును జేయుబుద్ధి యేలకలుగ వలయును? రాజే భృత్యునకు విధేయుఁడుగ నున్నాఁడనఁగ సరసముగ నున్నదా? శ్రవణకఠోరముగ నున్నది కాదా? స్పష్టముగ నున్నదా? క్లిష్టముగ నుండలేదా? సహేతుకముగ నున్నదా? నిరంకుశముగ నుండలేదా? సహజముగ నున్నదా? లోకవిరుద్ధముగ లేదా? ఇట్లు చెప్పుటవలన భృత్యున కేమైన ఘనతయున్నదని కవి యూహించియుండునా? రాజునాధిక్యము తగ్గించుటదక్క సంతకంటె నీయర్థమునకు వినియోగ మే మున్నది?'' ఇట్టిపరియోగమును జేసినకవిపై రాజున కెట్టి యంతఃకరణవృత్తి యుండును?

భర్తల నేలుచాకచక్యము గలవనితలు కొందఱున్నారు. వారైనను భర్తమాట కడ్డుగుదాఁటనట్లు కనఁబడుదురు. అట్టి వనితలలో నెవ్వతెనైన ‘మగనిని జేతితో బొమ్మవలె నాడించు చున్నావు. నీశక్తియెంతయో చెప్పవచ్చునా?’ యని పొరుగింటి యిల్లా లెవ్వతెయైన స్తుతింప నీయిల్లాలు కన్నులెట్టగఁజేసి యామెను దూఱఁబట్టుకొనదా? మగని నేలుట తప్పని యామె యెఱిఁగియుంటచెత్తనో, యట్లు లోకు లనుకొనుట తనకు మఱింతతప్పని యనుకొనుటచేతనో, మగఁడు తనకంటికే గంగ గోవుగ నుండనలయునని కాని, యితరు లాతని నట్లెంచుట తగదని తా ననుకొనుటచేతనో కాని, యామె తిరుగఁబడి స్తుతియించినదానిని దిట్టనారంభించును. మగఁడు మందుఁ డను మాట. కాంత గయ్యాళి యన్నమాట. నుతియించి తిట్లుదిన్న తెఱువ తెట్టనోటి దన్న మాట. అసందర్భ మగునీస్తోత్రమువలన నిందఱపుట్టి మునిఁగినది. కాని రాజభృత్యసంబంధము భర్తృ భార్యాసంబంధము వంటిది కాదే! అవిధేయురా లగుభార్యను భర్త సహించునుగాని యవిధేయుఁ డగుభృత్యుని రాజేల సహించును? అంతేకాక రాజు భృత్యునకు విధేయుఁ డగుట యెన్నఁడును జరుగదు. అది యసహజము. కావున నీయనుచి తార్థము నీవాక్యమునకుఁ జెప్పఁదగదు.

విజయనగరమున నిప్పు డున్న పరిభువునకుఁ బూర్వ పరిభువు లగుశ్రీమదానందగజపతిమహారాజుగా రనేక భాషా పండితులు. లలితస్వభావులు. గర్వశూన్యులు. మృదుమధుర

భాషాప్రియులు. విశేషించి గానకళాకోవిదు లని మనమందఱి మెఱుఁగుదుము. ఆస్థానపండితు లేమి, యితరపండితు లేమి యీమహారాజును ‘పండితప్రభూ!’ యని సంబోధించువాడుక గలదు. ఒకసారి యొకమహావిద్వాంసుఁ డెటనుండియో వచ్చి మహారాజును ‘పండితప్రభూ’ యని సంబోధించుచు నొకశ్లోక మును జెప్పెను. ఆమహారా జాశ్లోకమును విని సంతసించి ‘‘పండితప్రభూ’’ యనుదానిని దత్పురుషసమాసముగఁ జెప్పుట కంటె బహువ్రీహిసమాసముగఁ జెప్పుట యెక్కువరసవంతము గ నుండునని యీపండితవర్యునితో సరసముగఁ బలికెనఁట! చూచితిరా! ఆయనరసజ్ఞత. గర్వశూన్యత. మాకుఁ బండి తులే ప్రభువులని యీయన చమత్కారముగ సెలవిచ్చినారు. ఆమాట యీయననోట వెడలుటచే నంతసొగసుగ నున్నది. ఆమాటను దొరకఁబుచ్చుకొని మాతండ్రిగారికిఁ బూసపాటి ప్రభువులు విధేయులని యెవ్వరైన ననవచ్చునా? అనుటలో నూరకుండక యట్టివాక్యము నచ్చనేయింపవచ్చునా? ఒకవేళ లక్ష్మణామంత్రిగారు పూసపాటివారికి మతగురువు లేమో, యందుచే నాప్రభు వీయనకు విధేయుఁ డని మామిత్రులు చెప్పుచున్నా రేమో యనియనుకొందమన్న వీరుపూసపాటివారి మతగురువు లని మేను వినియుండలేదు. ఒకవేళ వీరు వారికి విద్యాగురువులేమోయని, యనుకొందుమన్న యట్టిప్రజ్ఞాప్రదాన పవిత్రానుబంధమును బాహాటముగ, బహిరంగముగఁ జెప్ప వలసినది కాని బహువ్రీహిపాము మెలికలలో దూరముగ

సూచింపవలసిన యావశ్యకత యేమున్నది? కావున విధేయశబ్ద మెటుచూచిన నిరర్థకముగనే కాన్పించుచున్నది.

మాల్లో నొక్కరీసందర్భమున నొకచిన్నకథను జెప్పిరి. ఆకథయీవిమర్శమునకు సంబన్ధించినది కాదు. కాని మే మీవిజయపుర్యాది సమాసవిమర్శమునం బలుమాఱు విధేయ శబ్ద ముపయోగించుటచేత వారి కాకథ జ్ఞాపికి వచ్చినదఁట. పుండరీకాక్షుఁడుగా రనునొక సంపన్నగృహస్థుఁ డీ జిల్లాలో వెనుక నుండిరి. ఆయనయొద్ద కొకనీళ్లబ్రాహ్మణుఁడో వంట యాత్రఁడో పోయి సూర్భవలె నట్టి యావేశించిన కొన వెట్టి కవిత్వముతో 'పుండరీకాక్షునామధేయా! సుజనవిధేయా! నీకొడుకులకుధేయా! నీకూఁతులకు ధేయా! నీకు ధేయా! నాకు ధేయా!" యని పలికెనఁట. ఈతని 'ధేయ' కు మా మిత్రుల 'విధేయ' కు శబ్దరూపములో "వి" భేదమేకాని యర్థ శూన్యతలో విభేదము లేదు.

ఇకొడకఁ గృతిపద్యవిమర్శన మైనది. ఈపద్యములఁ గూర్చి సామాన్యముగఁ జెప్పవలసినయంశములను సంకుచిత ముగఁ జెప్పెదము. వ్యావహారికభాష యెట్లునియమశూన్యమో పండితులప్రయోగము లనివారు చెప్పినవి యెట్టినియమశూన్య ములో మాయిత్రుల పద్యరచన యట్టినియమశూన్య మయి యున్నది. వ్యావహారికభాషలో గ్రంథములు వ్రాయవలయు ననియే మాతూర్పుసోదరులయభిప్రాయమై యున్నది. అందుచే గద్యగ్రంథము లేమి పద్యగ్రంథము లేమి వ్యావహారికభాషలో

నుండఁదగినవే. అటులే గ్రామ్యవాదులలో నొక్కరగు శ్రీ
సెట్టి లక్ష్మీనరసింహముగారు వ్రాసినారు. వీరు రచియించిన
బొప్పడుపాటయను ''స్తా'' పాసమున్న చిన్నగ్రంథమును
గ్రామ్యమున వ్రాసినారు. కాని మామిత్రులు రచియించిన
గద్యగ్రంథమును గ్రామ్యభాషలో వ్రాసి పద్యగ్రంథమును
మాత్రము కేవలగ్రాంథికభాషలోనే వ్రాసినారు. పద్యరచనలో
నాగ్రామ్యవాదివ్యవహారికభాష నుపయోగింపఁగ నీగ్రామ్య
వాది గ్రాంథికభాషనే పట్టుదలగ నేల యుపయోగించెనో! ఈ
గృహచ్ఛిద్రమునకుఁ గారణమేమియో తెలియఁజాలకున్నాము.
లక్ష్మీనరసింహముగారు పూర్ణగ్రామ్యవాదియు నూగ్రంథక ర్త
యర్ధగ్రామ్యవాదియై యుందురా? ఈయనపక్షాంతరమున
నభివృద్ధిచెంది యాయనవలెఁ బూర్ణులగుదురా? కాక పరార్ధ
శూన్యులై యిటులే యుందురా? కాక లక్ష్మీనరసింహము
గారు కాలక్రమమున సంకుచితులై మామిత్రులవలె నర్ధ
గ్రామ్యమునఁ బడుదురా? కాక వారిమట్టునకువారు నెఱసున్న
వలె, వీరఱసున్నవలె స్థిరముగ శబ్దపరిపంచమున నుందురా?
కాని మొత్తముమీఁద గ్రామ్యభాషాపద్యముల వ్రాసిన లక్ష్మీ
నరసింహముగారికంటె గ్రాంథికభాషాపద్యములను వ్రాసిన
మామిత్రులే కొంతశ్లాఘనీయులని యూహింపవలసి యున్నది.
కాని యొకచిక్కు వచ్చినది. గ్రామ్యభాషలో వ్రాసినను
బద్యరచన కుండఁదగినగణయతి పాసనియమములను లక్ష్మీ
నరసింహముగారు పాటించిరి. గ్రాంథికభాషలో వ్రాసినను

మామిత్రులు కృతిపద్యములలోఁ బద్యనియమమును బాటింప లేదు. అందులకు సంతసింపమా? ఇందులకు విచారింపమా? ఏగ్రంథము వ్రాసిసను వ్యావహారిక భాషలోనే వ్రాయఁదగిన దని గ్రామ్యవాదుల యాశయమేకాని యత్రిప్రాసములభంజించు నుద్దేశము వారికి లేదు. కాని యీగ్రామ్యవాదిగారు పద్యగ్రంథమును మాత్రము గ్రాంథిక భాషలోనే వ్రాయఁదగు ననియు వానిని యత్రిప్రాసనియమశూన్యములుగ వ్రాయవచ్చు ననియు, నూహాము కలవారైయున్నారు. కావున మామిత్రులు గ్రాంథికవాదులలో నుండి జాఱినారు. గ్రామ్యవాదులలోఁ జేరలేదు. వీరు వారుకారు. వీరును గారు. వీరర్ధగ్రామ్యార్ధ గ్రాంథికగణ విభంజకగణములోనివారుగ నున్నారు. ఇది యిప్పటివఱ కాకృతిగణము కాదు. గణములో నున్నవారుకూడ నొక్కరే!

గ్రాంథికభాషను వదలుకొనుటలోనే గ్రామ్యవాదుల కందఱ కైక్యము కాని మిగిలినయంశములలో నైక్యము లేదు. వ్యవహారభాషాసార్వచన మిప్పటికిఁ జేర్ప లేదు. ఎవరి యిష్టమువచ్చినట్లు వారు వ్రాయుచున్నారు. కొందఱు పద్య రచనకు మాత్రము వ్యవహారభాష పనికిరాదనుచున్నారు. పనికిరాకపోవుట యేమి? పనికిరానిదానినే పనికివచ్చినట్లు చేసికొనవలయునని కొంద ఱనుచున్నారు. భాష మార్చినను బద్యలక్షణములను మార్పు చేయఁగూడదని కొందఱుబోధించు చున్నారు. దాని ముద్దేమిముక్కలైనది దానిని గూడఁ

దోర్శిసివై వవచ్చునని కొంద అనుచున్నారు. మనము ప్రయో గించుచున్న శబ్దములతప్పొప్పులను నిర్ణయించునదేదియనికొంద అడుగుచున్నారు. మనచిత్తమే యని కొంద అనుచున్నారు. శిష్టోచ్చరితత్వమే యని మఱికొంద అనుచున్నారు. వాగ్యుద్ బడనివ్యాకరణమని మఱికొంద అనుచున్నారు. ఒకనిమాట మఱియొకనికి నచ్చదు. ఉన్న వారందఱుగూడ దొమ్మండుగ్రీ కాబోలు. నియమమువంటివస్తు వున్నదా? ప్రపంచతంత్రమున కదియే ప్రధానము. భాషాతంత్రమునకు వ్యాకరణమే ప్రధా నము. దానికి లోపము గలిగిన పిమ్మట నట్టియసందర్భములకు లోప మేమి?

అట్టియసందర్భములకు లోనయిన్నదే మాఘమిత్రుల పద్య చతుష్టయము. భాషగ్రాంథికము. పద్యరచన ఛందశ్శాస్త్రము. ఒడలఁ గట్టినది మడిబట్ట! నోటఁజెట్టినది పొగచుట్ట! పిత్రా దేవతలకు యథావిధిగఁ దర్పణ మీయఁదలచినవారు జన్నిద ములఁ దీసివైతురా? జన్నిదము లెట్లో ధరించినను బ్రహ్మ ముళ్ళు పనికిరావని వానిఁ గత్తిరింపఁదగునా?

మాఘమిత్రు లీపద్యరచనయందు యతిప్రాసాదినియమ మును బాటింపలేదు. పాటింపలే దనుటకును వీలు కనఁబడదు. పాటించి రనుటకును ధైర్యము తాళదు. కొన్నిపద్యములలోఁ బ్రాసములు వైచినారు. కొన్నిపద్యములలోఁ దప్పుప్రాసములు వైచినారు. ఒకపద్యములో వేయలేదు. కొన్నిటిలో యతులను వైచినారు. కొన్నిటిలోఁ దప్పుయతులు వైచినారు. కొన్ని

పద్యములలోఁ బూర్ణముగఁ మానివైచినారు. ఒక పద్యములో గణనియమమును గూడ నిరాకరించినారు. మానఁ దలఁచిన వారు మానవచ్చును. వేయఁదలఁచినవారు వేయవచ్చును. మానుట వైచుటకూడ నెందులకు? ఒకదినమున నిండుదుస్తులతో వీధులలోఁ దిరిగి రెండవదినమున శిరోవేష్టమును దీసివైచి కట్టుబట్టలతోమాత్రమే తిరిగి మూఁడవదినమునఁ గట్టుబట్ట నూడ్చి శిరోవేష్టముతో మాత్రమే తిరిగి, నాల్గవదినమున దిగంబరుఁడై మోకాళ్ళమీఁద దేఁకుట నరునకు హాస్యస్థానము కాదా!

దీనిలోఁ గూడ మ్లాంమిత్రి లాంగ్లేయకవితా పద్ధతినే యాదర్శముగ గ్రహించియుందురా? Iambic Pentametre కల పాదమునకు మొదట Trochee యుండవచ్చు నసియు దానిలోనేయొకప్పుడు పదునొకండవ Syllable (ఏకాచ్చకము) Hypermetrical గా నుండవచ్చునసియు నాంగ్లేయకవితా లక్షణము పరిపాదించుచున్నది. ఒక్కటే నడకగల పాదములనేకములు వాయవలసివచ్చినప్పుడు చెవికి విసుగు గలుగకుండును ట్లొకవులు వింతకై కొంతయట్టినియమమును జేసికొని యుందురు. వారివృత్తి సంఖ్యకొలఁదికాని మనవృత్తిసంఖ్య యనంతము కాదా? చెవికి విసుగురాకుండ వేలకొలఁది వేఱు వేఱువృత్తములను మనము వ్రాయవచ్చును. వీరు వ్రాసిన వన్నియు నాల్గుపద్యములు. వానిలో రెండుత్పలమాలలు; రెండు కందములు. ఈపదునాఱుపద్యములే పాఠకులచెవు

బాడిసదేపాట యన్నట్లు విసుగును గలిగించునని వీ రూహించి యట్టిమార్పులు చేసియుందురా? రెండుపద్యములైన హృద్యముగ వ్రాయలేనేమో యను సధైర్యముస్న వీరువ్రాయుట యెందులకు? వ్రాసి యెవరిని సంతోషపెట్టవలయును?

మానవమాత్రులాంగ్లేయకవులపద్ధతినిగూడ నవలంబించినట్లు కనఁబడదు. ఛందోనియమములను వీరు తృణపాయముగ వర్జించుటకే సాహసించిరి. ఇంత సాహసకృత్యమునకుఁ గారణమేమైయుండును? యతిపాసములు వైచి పద్యములు చెప్పుట కష్టమని వా రూహించిరేమో? అటులైన నీయాపద నేల మీఁదఁబడవైచుకొనవలయును? వీరిని నాదర్శముగ గ్రహించి గద్యమును గద్యకర్మకీయులతో వ్రాయఁజాలనిమతీయొకఁడు జేపు కిరియ లేకుండ వాక్యరచనను జేయవచ్చునేమో? అట్టి వానికివీరు మార్గదర్శకులై యుండరా? యతిపాసము లనావశ్యకనియమము లని మనమిత్రులెంచి వానిని విసర్జించిరేమో! గద్యముకంటెఁ బద్యము విలక్షణనియమములు గలిగి యుండుపారిభాషిక మొక మనభాషలోనేనా? చేతవాతఁగాని పూర్వకవు లన్ని భాషలలో నీబాధలు పడుచు బ్రిదుకులు తెల్ల వార్చుకొనిరా? ఆనియమము లావశ్యకములని వా రెంచుట చేతనే యట్లు చేసియుందురు కాదా? సృష్ట్యాదినుండి యిప్పటి వఱ కన్నయందఱ కానియమము లావశ్యకము లై మన మిత్రుల కొక్కర కనావశ్యకము లయ్యెనా? పద్యములు కొంచెము హెచ్చుతగ్గుగఁ బాటలవంటివి. పాటలను శ్రుతిలయ

విహీనముగఁ బాడవచ్చునా ? పాడిన నవి పాట లనిపించు
నొనునా ? అటులే ఛందోనియమశూన్యము లగుపద్యములను
వ్రాయవచ్చునా? వ్రాసిన నవి పద్యము లగునా? మామిత్రు
లిందుల కేలసాహసించిరో బోధపడదు.

కావున మామిత్రు లీనియమముల నిరుపయోగములని
యెంచిన మ్లేంచుట తప్ప వేఱుగ నెంచుట కవకాశ మేమియు
లేదు. వీరియభిప్రాయ మదియే యైయుండును గాని యీ
గ్రంథములో నైదవపుటలో ,,ఛందస్సులు, వృత్తనియమ
ములు గతులు, పిచ్చినిర్బంధములు కావు. రసప్రదీపమునకు
సాధనములు'' అని వీరు వ్రాసినారు. ఏమి యీవిరుద్ధము! ఏమి
యీఅసందర్భము! పిచ్చినిర్బంధములు కానియెడల నా నేల
వదలుకొనవలయును ? ఈనిర్బంధములు మనకు, స్వేచ్ఛ తనకు
నా? ఈనిర్బంధముల వదలుకొనినతా నేనోటితో నీమాటలను
బలుకఁగలిగెనో తెలియఁజాలకున్నాము. శిష్యులకేనా బ్రహ్మ
చర్యవ్రతము ! మామిత్రు లూరక బోధించువా రేకాని య
ట్లాచరించువారు కారా? అట్టిచో ,,పండితులబోధలకూ నడత
లకూ యెట్లుసమన్వయము లేదో'' యని వీరు పండితుల నేల
యధిక్షేపించినారు? వీరు చేసినయీబోధమునకుఁ, జూపినయీ
నడతకు, సమన్వయ మెట్లు చెప్పఁగలరో? నేను బండితుఁడను
గానని తప్పుకొనఁదలఁచి రేమో ? తాతాచార్యులగారిమూర్ఖ
భుజముతప్పినను వీఁపు తప్పునా ? ఆంధ్రమునఁ గాకపోయిన
నాంగ్లేయమునైన వీరు పండితులు కారా? అదిగాక

యాంధ్రీమునమాత్రము వీరు పండితు లనునమ్మకము వీరికి లేదా? అట్లే లేనియెడల ''ఈవ్యాసములు మనకాలేజీలలో విద్యార్థులకున్న ఆంధ్రీసాహిత్యముతో పరిచయము గలత్రదిగ రులకున్నూ ఉపయోగించేనిమి త్తము వ్రాసినాను.'' అని వీరు గ్రంథాదియందే ఫలశ్రుతిని వ్రాయనేల? విద్యార్థులకుబోధించు వారు పండితులుగాక మఱెవ్వరు? సాహిత్యమంతులు కవ యోగించునట్లు వ్రాయఁగలవారు సాహిత్యవంతులుకాక మఱెవ్వరు? కావున వీరు పండితు లనియే వీరినిశ్చయము. కామసి యిప్పుడు తప్పించుకొన వీలులేదు. పండితు లగుటచే నందఱి పండితులకుఁ గలిగినదనివారు చెప్పినయసందర్భము వీరికిఁగూడ గలిగినది.

ఈపద్యములు మొత్తముమీఁద నేమియు బాగుగ నున్నవికావు. శబ్దములు హృద్యములుగ లేవు. అభిప్రాయము లుదారములుగ లేవు. 'సరసత నీరసత' మూప రచింతునని వీరు వ్రాసిరే కాని 'నీరసత' యేదో మూపుటకై మాత్రమే వ్రాసినట్లు కనఁబడుచున్నది. ఛందస్సు సహ్యుడు నేర్చెఁను చున్నయైదాఱుతరగతులపోనిమా 'కాలేజి' బాలుఁడు వ్రాసిన ట్లయిన వీరు వ్రాయలేకపోయిరి. అందుచేత వీరు కవితాధార కలవారుకారని చెప్పవలసివచ్చినది. అట్టివీరు కవిత్వమున కెన్నఁడుఁ బ్రియత్నింపఁ దగదు. ''కవిత తెచ్చిపెట్టుకొందా మంటే వచ్చేదికాదు. తనంతట తానే పుట్టుకొని వస్తుంది'' అని వీరు యేడవపుటలో పరమార్థమునే సెలవిచ్చినారు. కాని

కొంత దానిని బలాత్కరింపవలయునని కాబోలు నీకితిగా గకుక-ఱితిపడినాము. తిరుగ నెనిమిదవపుటలో ,,ఉత్సాహము ఉప్పొంగి కావ్యము చెప్పెనప్పుడు చూచి ఆనందించేవారు కలరా? లేరా? అనే ప్రశ్న కలగనే కలగదు.———— విషాదముచేతనో, చెప్పలేని యానందముచేతనో తెలివితప్పి కవి తననేప్పుకొద్దీ వెట్టిమొట్టికూతలు పెడతాడు.'' అని లేని పెరవంటివాక్యము నొకదానిని మామిత్రులు వ్రాసినారు. కాని ప్రస్తుతమున బరమార్థ మాలోచింపగ నతకిచ్చ నపరియోజకతచేగవి వెట్టిమొట్టిగ వ్రాయవలయునుగాని యత్యానందముచే వెట్టిమొట్టికూతలు బెట్టడని తోచు చున్నది. ,,కవివిషయమై కావ్యము తెలుప గలమొనటి అంశము అతినిబుద్ధిపరిభావము, అతినిపాండిత్యము.'' అని నేన వాక్యమువంటివాక్యము నొకదానిని మామిత్రులు 17 ని పుటలో వ్రాసినారు. తన్నుగూర్చికూడ దా నీవాక్యములో వారు చెప్పుకొనియే యున్నారు కావున మేము వేఱుగ జెప్పము. విమర్శసమతో మేము విసుగుజెంది యున్నాము. ఎంతసేపును దప్పులు జూపెంచుటతోడనే సరిపోవుచున్నది. మెప్పుపడ కర్హమగునొప్పు కనబడునేమో దాని నాత్రిమత్ర గ్రహించి మామిత్రుల నొక్కసారి నోరార స్తుతింతమని మే మెంచితిమి కాని మా కాయూనందము లేదు. వారి కట్టి యదృష్టము లేదు.

నిజముగా మామిత్రులతో మా కేమియుఁ దగవు లేదు. వారియెడల గౌరవము కలవారము. ఆంధ్రుల కాంధ్ర భాషయం దధికాదరము లేనియాకాలములో మామిత్రు లాంధ్రమంచుఁ గొంతపరిశ్రమ మొనర్చినందులకు సంతసించు చున్నాము. అంచులో నాంగ్లేయభాషలో మహోన్నతపరీక్ష లోఁ గృతార్థతఁ బొందుటకుఁ దగినవిశేషశ్రమ మొనర్చుఁ గూడ నాంధ్రభాషలో నీమాత్రమైన ‘పరిచితి’ని సంపాదించి కొనినందులకు వీరి నెంతయైనఁ గొనియాడుచున్నాము. అంత టితో నూరకుండక తమకుఁ దెలిసినయాంగ్లగ్రంథములలోని యమూల్యాభిప్రాయములను దేశీయసోదరులకు బోధింపనెంచి గ్రంథరచన చేయుచున్నందులకు వీరి సర్వాముగ స్తుతించుటకే మేము శక్తిగలవారము కాము. బుద్ధి మంచిది. అభిప్రాయము మంచిది. ప్రయత్నము మంచిది. కాని గిందపుగిన్నెలో కస్తూరి యత్తరువునకు బదులుగా ‘కిరసనాయిలు’ పడినది. గ్రామ్య భాషలో దీనిని ప్రాయుపట్టుదలయే యీగ్రంథమున కింత యనర్థము తెచ్చినది. గ్రాంథికభాషలోనే యీగ్రంథమును వీరు ప్రాసియుండినయెడల నిన్నితప్పులు ప్రాయజాలియుండరు. ఇన్ని యసందర్భములకు లోనై యుండరు. గ్రామ్యభాష నను సరించుటచేతనే, దానికొఅకేకూడ మామిత్రులిన్ని దోషము లను వాసినారు.

వీరిగ్రామ్యపక్షపాతమునకై మే మెంతయైన విచారించు చున్నాము; విచారింపఁ దగదా? వీరు చిన్నవారు. బుద్ధిమం

తులు. ఆంగ్లేయభాషాజ్ఞానము కలవారు దేశీయులయజ్ఞానమును బోఁగొట్టవలయు ననుసదుద్దేశము కలవారు. అట్టివీరు అట్టిమా మిత్రులు ,,మనిషినిబట్టినీన్న విషయమునుబట్టినీన్న, మాదుగట్టి నీన్న సంభాషణభాష కాకపోయినా, దానికి దగ్గరగా ఉన్న ట్టినీన్న గ్రాంథికశబ్దము లొకప్పుడు విశేషముగా దూరి గ్రాంథిక భాషలా ఉన్నట్టినీన్న, మరొకప్పుడు సంభాషణభాషలా ఉన్న ట్టినీన్న ముండా ముత్తయిదువా కానట్టినీన్న'' రా. సా. గి. రా. పంతులుగారు చెప్పియుఁ జెప్పఁజాలనట్టినీన్న, జెట్టికంటెనెక్కువ కాళ్లున్నట్టినీన్న శేషునికంటె నెక్కువనోళ్ళున్నట్టినీన్న యెవ్వరుఁ గూడ జెప్పుటకు శక్తిచాలనట్టినీన్న, చెప్పదగినది కానట్టినీన్న యసాధ్యానిర్వచన స్వరూపముగల వ్యావహారికభాషలో నీ గ్రంథమును వ్రాసి శ్రమమంతయు నిష్ఫలము చేసికొనుటయే గాక గ్రంథము హాస్యాస్పదముగఁ గూడఁ జేసికొనినందులకై మేమెంత చింతించుచున్నామో మామనస్సులకే యెఱుక! ఈపనికిమాలిన ప్రయత్నము నింతటినుండి వీరు వదలుకొని, పరిపంచజ్ఞానము నింకను సంపాదించికొని, కొన్నిసంవత్సర ములు దాఁటినపిమ్మట గ్రాంథికభాషలోనే గద్యగ్రంథముల వ్రాయఁగోరుచున్నాము. భావములు, కల్పనము లెటున్నను భాషయైన బాగుగనుండును. అదికూడ నాఱుమూఁడైన యెడల నాంధ్రులు మఱింతవిచారింపరా? ఆంధ్రులజోలికూడ మామితుల్రి కక్కఱలేదు. ఏగ్రాంథికభాషలో ,గాదిలిపట్టి' యైన వీరి కభిమానము పాండిత్యము గలుగఁజేయుటకై వీరి

చిన్నతనమునుండి తండ్రిగారంతగాఁ దాపత్రియపడిరో యీ భాషనే వీరు వర్జించుట తండ్రిగారి కెంతసంతాపకరముగ నుండునో? తండ్రిగారికిచ్చిన కృతి తండ్రిగారినైన సంతోష పెట్టవలదా?

సాధకబాధకములను దూర మాలోచించుకొని గ్రామ్య వాదమును వీరు త్యజింపవలయును. వ్యావహారిక భాషగాఁగ్రంథిక భాషకంటె సర్వాంధ్రజనసుగ్రహ మనుట వెట్టియూహము. మాసనూజపు రెండవకరపత్రికములోనియనుబంధముచూచిన యెడల మామాట వాస్తవమో కాదో చదువరులకుఁ దెలియును. మఱికొన్ని నిజాముర్రాష్ట్రపు టుత్తమజాత్రివ్యావహారికాంధ్రభాషాపదములును రెండుత్తరములును సంపాదించి దీనికనుబంధములుగాఁ జేర్చితిమి. సంశయము లేమైన మిగిలియున్న నవి వానివలన నిశ్శేషముగఁ దీఱునని మాదృష్టాభిప్రాయము.

గ్రామ్యవాదమును నిరసించుకోరిక చేతనే మామిత్రుల బోధముల నిన్నిటిని వెల్లడింపవలసివచ్చినది. ఇందులకుమమ్ము మామిత్రులు క్షమియింతురుగాక!

శ్రీవిమర్శాదర్శవిమర్శాదర్శమున కేర్పడిన మా ,,పంచాయత్తి'' సభ్యులలోఁగొందఱు కొలఁదికాలమునుండి గ్రామాంతరములనుండినవా రగుటచేతఁ దరువాతి విమర్శగ్రంథమింతదనుక బయలు వెడలలేదు. అదిగాక యీనడుమ గ్రామ్యభాషావాదవిమర్శనమందు మాసభ్యులుపేక్షాభావమునఁగూడ

నున్నారు. దానియం దీమాత్రిపుగౌరవమైన గాంధికు లెవ్వ
రైన నిదివఱకుఁ గనఁబఱచి యుండిరా? దాని కీనడుమ
సర్కారువారి పారిపుకలిగినది. పరిపాలకులఁబట్టి దాని సంతగఁ
బరామర్శింపవలసి వచ్చినది. అంతేకాని దానియందు లక్ష్య
మెవరికి? అపరియోజకము, సనావశ్యకము, నసందర్భము నగు
నావాదముతో గాంధికు లఘుమూల్యమగు తమకాలమును వ్యర్థ
పఱచుకొని యుందురా? చవుటిమట్టితో నిటుకలు పట్టవచ్చునా
లేదా యను మీమాంస మొన్నఁడైనఁ గలిగెనా? కొబ్బరమట్టల
దూలములతోడను గోఁగుపుల్లలవాసములతోడను గృహనిర్మాణ
మెసరుపవచ్చునా లేదా న్యని పూర్వపక్షసిద్ధాంతము లొన్నఁ
డైన గలిగెనా? నోటిబుడగలతో ముత్యాలదండలను గూర్ప
వచ్చునా లేదా యనువాదప్రతివాదము లెప్పుడైనఁ గలిగినవా?
అశాస్త్రీయభాష యెక్కడ? మధురగ్రంథరచన యెక్కడ?
కడుగుతో బరమాన్నమా? తరవాణితోఁ బంచామృతమా?
చొప్పదంటుతోఁ జెఱుకుపానకమా? ఆ! మనశబ్దార్థగ్రహణ
శక్తు లట్లు చల్లారిపోవుచున్నవి. మనకల్పనావల్లిక లట్లు పిట్ట
తలలు వైచుచున్నవి. మనబుద్ధు లట్లు కుక్కమూతిపిందెలఁ
గాయుచున్నవి. మనకవితాపరిపాకము లట్లు లెండి యెండి
వఱుగై పోవుచున్నవి. పూర్వులలోఁ గొందఱశబ్దపాటవము నలం
కారవైభవము కల్పనావైశద్యము రసపోషణము నర్థగాంభీర్య
ము వ్యంగ్యచమత్కృతి మనకవితలలో నెక్కడివి? మనసోటి
కట్టిధాటి లేదు. మనబుద్ధి కట్టిజల లేదు. పోనిండు. ఏదో యొక

రీతిని మనబుద్ధుల కనువగునట్లు సులభోక్తులతో స్వభావమును మించకుండ వ్యాకరణమును బుద్ధిపూర్వకముగఁ జంపకుండఁ గొబ్బరాకులతోఁ జిలుకల నల్లినట్లు, చిత్తుకాగితములతోఁ బువ్వులఁ జేసినట్లు మనము సరసము కాకుండ నీరసముకాకుండ యథోచితముగఁ గవితావ్యాపారమును నిర్వహించుకొనుచుండఁగా ‘‘ముసలాడు పెళ్ళాన్ని ముద్దెట్టుకొంటేను—ముక్కూఁ లాగేసి బుట్టిమట్టింది’’ అని సరసముగ, సహజముగ, సర్వజన సుబోధముగఁగవిత్వము చెప్పినగాని పనికిరాదని మనగ్రామ్య వాదిమిత్రులు మనల బాధించుచుండ మనమేమిచేయవలసినది? పంచభక్ష్యపరమాన్నములతోఁ గూడినషడ్రసోపేతభోజనము మిగుల బలాహారము గావున దానిని వర్జించి దనియాలపొడి మిరియాలచేరుతోఁ దడిపొడిగఁ దినుచుండఁగ నదియుమాని పెంటపైఁ బాఱవైచినపులియాకులు నాకఁడని బుద్ధిమంతులు బోధింప నిఁక జేయవలసిన దేమి! అక్కట్లు చేయవలయు నన: పామరులగు పట్టనపుసోమరు లంద ఱదియే చేయుచున్నారు. పాకశ్రిమ మక్కఱలేదు. అది మిగుల సులభము. ఇదిజ్ఞానమా? అజ్ఞానమా? అన్యథాజ్ఞానమా?

మాతూర్పుసోదరు లెన్నగాగ్రామ్యభాషాగ్రంథములను వ్రాసినను గ్రాంథికభాషచెడునది కాదు. రా. సా. గి. రా. పంతులు గారు గ్రామ్యరామాయణము వ్రాసిన నేమి? గు. అప్పారావు పంతులవారు వ్యావహారికభాషాభారతమును వ్రాసిన నేమి? వు. శే. పంతులవారు శేషధర్మములు చెప్పిన నేమి? గ్రాంథికభాష

సంకరపడునా? గిడిగువారి నూతనసంప్రదాయమున వాగను శాసనునిపురాతనసంప్రదాయము సంహతమగునా? గోలెము ల కొలఁది నుప్పు ద్రిమ్మరించిననైన గోదావరితీర్థము క్షారమగునా? ఇట్టియశాస్త్రీయగ్రంథములు భాషలో నెన్నియున్న నేమగును? వానిని గణించువా రెవ్వరు? చూచువా రెవ్వరు? తలపెట్టువా రెవ్వరు? కుక్కమూతిపిందెలవలె, దయ్యపుఁకొబ్బెరకాయల వలె భాషావనమున నవి యచ్చటచ్చటఁ గప్పులకుఁ గాకులకుఁ గూడ నుపయోగింపకుండ నుండిన నుండుఁగాక! కాని వానినే తినవలయు ననియు, నవియే బాలుర కారోగ్యప్రద మనియు నూతనవస్తుగుణదీపికను, నూతనవైద్యశాస్త్రమును బనిలేక మాతూర్పుసోదరులు కల్పించి వానిపై సర్కారువారిముద్రను వేయించి ప్రాణసంకట మగుసట్లు వర్తించినకారణమున వారి తో గ్రాంథికుల మగుమా కింతవిశిలేనివాదము సంభవించినది. భాషాపరిరక్షకై మేమింత పాటుపడవలసివచ్చినది. వారివెట్టి కాని, నాలుగుసత్తుసూపాయలు నాలుగువేలమంచిసూపాయల రాశిలోఁ బోసి కనుచాటుగఁ దొందరలో నెటులో "చలా మణీ" చేయవచ్చును గాని "సత్తే వెండికంటె మంచిది; సత్తు సకున్నమార్దనము రజతమునకు లేదు; అది గాక జనసామాన్యోప యుక్తమగునది సత్తుకాని వెండి కాదు; సత్తుగిన్నెలు, సత్తు కంచములు, సత్తుపాత్రములు, సత్తుగరిటెలు, సత్తుతప్పెలలు, సత్తుబుడ్లు మొదలగునవి నిత్యము మన ముపయోగించుకొను చున్నాము; అవి లేకుండ మనకుఁ బొయ్యి మండదు; కడుపు

నిండదు ; జీవన ముండదు; కావున సత్తే సర్వశ్రేష్టము ; వేదాంతశాస్త్రమైనను సత్తే యుత్తమ మని యుద్ఘోషించు చున్న " దని నత్తు నాణెములగోతములను బుజములమీఁదనై చు కొని యూరూర నోరార నుపన్యసించినయెడల నొక్కసత్తు గూపాయయైన మాఱునా? కారాగృహబాధ లేకుండఁదీరునా? శిష్టులనోటికో యశిష్టులనోటికో యెవరినోటికో వచ్చినట్లు గ్రంథములువ్రాయఁ గంకణము గట్టికొన్నమాగ్రామ్యవాది సోదరు లట్లే స్వచ్ఛందముగఁ జేసి యూరకుండవలయును గాని నోటితుంపర కున్నరసపుష్టి యెంతగంభీరమైనది. దగ్గుశకున్న స్వరసౌష్ఠవ మెంతస్తుతిపాత్రమైనది. కప్పగంతులలో నున్న లఘిమవిజృంభణ మెంతసమంజసమైనది. నియమశూన్యతలో నున్న సౌఖ్య మెంతయనిర్వాచ్యమైనదని పలుకుచు నిర్గ్రంథిక నీరసనిరాశ్రయపువట్టిగడ్డికావళ్ళను బుజమునఁ దగిలిచికొని యూరూర నీదిక్కుమాలిన పెంటసర్దిదర్శన మొనర్చుచు నూరెగిరిపోవ నుపన్యసించిసందువలన నేమియాశ్చర్యమున్నది? గ్రామ్యభాష తిన్నఁబడునా? గ్రాంథికభాషవన్నె చెడునా? అదిగాక కబళించుటకే కాని గ్రంథరచన కెవరినోరు వారికిఁ బ్రమాణమా? ఆర్యుల మగుమనలో ,నోటికివచ్చినట్లల్ల మాటలాడెదవా?' యనునది తిట్టులలో నొకగొప్పతిట్టు. నోటికి వచ్చినట్లల్ల మాటలాడుటయే నూష్యమగునప్పుడు నోటికివచ్చినట్లల్ల వా యుట గ్రంథరచన యగునా? కవిత్వ మగునా? పాండిత్యమగునా? ప్రతిభ యగునా?

ఏదియైన నేమి? కాకున్న నేమి? పూడినగోతిని ద్రవ్వుట యెందులకు? గవర్న మెంటువారికరుణావిశేషమున నీమహో త్సాహము తప్పినది కాదా? శబ్దగుణప్రధాన మగుగ్రాంథికా కాశమునఁ గారుమబ్బులు పటాపంచ లైనవి. తూర్పుగాలి విస రుఁ చప్పబడినవి. ఉపన్యాసపుటురుములు శాంతించినవి. గొడుగులు గిడుగులుఁగూడ మూలఁబడినవి. ఆకాశము నిర్మల మై ప్రకాశించుచున్నది. దుర్దినములు గడచినవి. గ్రాంథిక భాషాపతాకము సూర్యతేజమున బంగరుగంటలతో మోఁగు ఘఁ గాలుచున్నది.

మనకీమహానందము మదరాజధానీపరిపాలకు లగు శ్రీ గవర్నరువారి దేశభాషాపోషణాత్మణదీక్షానిక్షేపముచే సంభ వించినది. గ్రామ్యవాదులకారణాభాసములను యథార్థకార ణములని నమ్మి విద్యాధికారులు మొదట గ్రామ్యవాదులయభి సంధినే మన్నించి పాఠశాలలలో దానికిఁ గొంత తా విచ్చిరి. ఈకీర్తిగ సర్కారువారిప్రాపు వారికిఁ గలిగినది. ఈప్రాపుబలి మిచేఁ గొంతకాలము వారు ప్రబలిరి. విజృంభించిరి. ఉదే కించిరి. భాషను దిట్టిరి. పండితులఁ బరాభవించిరి. శబ్దశాస్త్ర ములుగొంతు నులిమిరి. పద్యలక్షణమును భగ్నముచేసిరి. నూతన లక్షణోత్పాదనమునకై ప్రయత్నించిరి. గ్రాంథికసరస్వతిని బర బర సింహాసనమునుండి యీడ్చి గ్రామ్యశారద నెక్కించిరి. ఆంధ్రసాహిత్యసంఘ మనునూతనమండపమును గట్టించిరి. ఆమె సన్నిధిని యావనపురాణము (Greek myths) లొకరు

పఱించిరి. గాంభీర్యవేదపరిశ్నముల నొకరు వల్లెవేసిరి. నూతన సంపాదాయమున «మనోదండి» సూక్తపరికారముగ నామెకుఁ బూజావిధాన మొకరు నెఱవేర్చిరి. ముఖవీక్షణమునకై విమర్శాదర్శ మొకరెమటఁ బెట్టిరి. జోలకిందఁ బొప్పడుపాట నొకరుపాడిరి. దేవతాభక్తిచేఁ జెలరేఁగిరి బాలున నామెకు మొక్కిక్కించిరి. ఆంధ్రిదేశమును గడగడలాడించిరి. తహతహ లాడించిరి. ఆడింపరా? వారివిశేష మేమున్నది? వారికిఁ బ్రాప్తస్నశక్తి వారి నట్లు చేయించినది. గాలిబలముచేఁ గాగితపుఁ బటము మేఘమండలము నంటదా? వైశ్వానరస్పర్శమునఁ బేక జువ్వ నింగిముట్టదా? «డిల్లీశ్వరోవా? జగదీశ్వరోవా?» యను నట్లు డిల్లీశ్వరుఁ డగుజార్జిగారికటాక్షమున్నఁ జేయలేనిదేది? అటులే యల్పసంఖ్యాకులయ్యును, దేశభాషలో నెట్టిసాహిత్యము లేనివారయ్యును సర్కారువారి విద్యాశాఖాధికారుల తోడ్పాటుచే గాంభీర్యవాదు లింతవఱకుఁ జేయసాగిరి. గ్రాంథికులప్రార్థనలు కరుణాస్వరూపు లగుగవర్నరుగారు మన్నించి గాంభీర్యసరస్వతిని సింహాసనభ్రంశము నొందఁజేసిరి. నీచభంగ రాజయోగమునవలె నామె నాల్గుసంవత్సరములు రెపరెపలాడి మిన్నుముట్టి «అలా గామానుజా» యని తుదకు నేలఁగూలెను. మాకాకినాడపురమున కుపన్యాసపరిదానమునకై నాల్గుకావిళ్ళ ప్రాతతాటాకుతుక్కుతో వేంచేసిన రా. సా. గి. రా. పంతులు గారిసర్కారువారియుత్తరువును వినియో, కాక వారికేమైనఁ దూర్పునఁ దొందరపనియుండియో మేము చెప్పఁజాలము కాని

తెచ్చినతుక్క సంకినంతవట్టునకు జంకను బెట్టికొని కిక్కురు మనకుండ-వెనుకకుఁ జూడకుండ వారొక్కటే పోక. ఏమియును లేదు. G. O ను జూచుటతోడనే—"ఇఁక గంజాముజిల్లాకు 'Go'" అని సర్కారువారు తనకుఁ బ్రత్యేకముగఁ జేసిన యుత్తరు వేమో యనుసట్లుగా శ్రీరామమూర్తిగారు వెళ్ళినారు. వారెక్కడ నున్నారో యేమిచేయుచున్నారో యేమియుఁ దెలియదు. మిగిలినవారిజాడయుఁ దెలియుటలేదు. "చాలుచాలును లంగరెత్తుము" అని కొలఁదిమాసముల క్రిందట నప్పారావుగారు పాడిన యొప్పగింతలపాట తప్ప గ్రామ్య భాషాసేవాసూచక మగునట్టిరముగాని ధ్వనిగాని కనఁబడ లేదు; వినఁబడలేదు. కలములపటపటలు, నాలుకల ఝణఝణలు చప్పఁబడినవి. పరిపాలకగౌరవము గ్రామ్యసరస్వతికి వదలినతరువాత నామె నింకఁ జూచువా రెవ్వరు? ఆమె నాదరించువా రెవ్వరు? ఆమెవార మనిగట్టిగ నిప్పుడు చెప్పుకొనువా రెవ్వరు? ఇట్టిసన్నివేశము నొకయాంగ్లేయకవి వర్ణించినాఁడు. దాని నీక్రింద నుదాహరింతుము.

At length his sovereign frowns—the train of state
Mark the keen glance and watch the sign to hate,
Where' he turns, he meets a stranger's eye,
His suppliants scorn him, and his followers fly;
Now drops at once the pride of awful state,
The golden canopy, tho glittering plate,
The regal palace, the luxurious board,
The liveried army and the menial dlor.

With age, with cares, with maladies oppressed
He seeks the refuge of monastic rest;
Grief aids disease, remembered folly stings,
And his last sighs reproach the faith of kings''
Johnson's Vanity of human wishes.''

పర్యవసానమునఁ జెప్పిన దేమనఁగ సర్కారువారు పడిపోయినభాష నుద్ధరించినారు. అంధులకు వారిట్లు చేసిన మహోపకార మాకసమువలె ననంతమైనది. సత్యమువలె ననూన్యమైనది. ఈయుపకృతికై యిప్పటికి సజీవులైయున్న యాంధులందఱునూత్రిమే సంతోషించుచున్నారా? కాదు. కవితాస్వారూపు లగుకవిత్రియమహాపురుషులయాత్మలు--పెద్ద నాదన్నపట్టిగ్గజముల యాత్మలు—భక్తశిఖామణులై కవితామక రందవర్షమును గురియించినపోతరాజాదుల యాత్మలు-కీర్తిశేషు లగుసితరాంధ్రికవుల యాత్మలు...ఆంధ్రభారతసృష్టిప్రోత్సాహ కారకుఁడగుశ్రీరాజరాజనరేందునియాత్మ—భాషనానేకవిధ ముల భదర్పిపఱచి బహుకృతు లందినశ్రీకృష్ణదేవరాయాదుల యాత్మలు ,,మాపేర్మిమహీతలమున మాకళింగదేశస్థులమూల మున మాసిపోకుండ మమ్మ్ర గాపాడినారు మహాప్రభూ ! ,, యని దివ్యవాక్కులతో స్తుతియించి యానందించు చున్నవి. ఆంధులగువారికి—ఆంధ్రభాషాభిమానము నిశ్చలముగఁ గల యాంధులందఱకు—నీయశరీరవాణీవిరావము వినఁబడి తీరవల సినదే! ఆంధ్రదేశ మున్నంతకాలము—ఆంధ్రభాష మాటాడఁ బడుచున్నంతకాలము—ఆంధ్రులంద ఱీమహోపకారమున కై

సర్కారువారికిఁ దమకృతజ్ఞతాభివందనము లర్పించుకొనుచుండ వలయు నని చెప్పవలయునా ?

ఆంగ్లేయప్రభువులు మనదేశీయుల నెన్నిన్నియుత్పాతము లనుండి కాపాడియుండలేదు! దేశమున క్షామదేవత ప్రవేశించి జనులఁ బీల్చి పిప్పిచేయుచుండ నన్నసత్రములు గల్పించి కూలి విరివిగ దొరకునటులు వివిధము లగుపనులఁ గల్పించి ధనధాన్యములు గలవారిని బోత్సాహపెట్టి యశనశూన్యుల కనేక విధముల సాహాయ్యము చేయించి దేశజనుల నామహోపద్రవమునుండి కాపాడినవా రెవ్వరు? మనసర్కారువారు. విసూచి, స్ఫోటకము, మహామారి మొదలగుమహావ్యాధులు దేశమునందు విజృంభించి విశేషజీవనాశనము చేయుటకు సిద్ధపడఁగ నుదక పవనాంతఃకీటజాలసంహరణమున కై యనేక సాధనములఁ గల్పించి, వివిధౌషధములు విరివిగఁ బంచిపెట్టించి. వైద్యుల సంఖ్య నభివృద్ధిచేసి, రోగవ్యాప్తి ప్రాణినాశనమును దగ్గించి దేశీయులను దల్లిదండ్రులకంటె నెక్కుడుగఁ గాపాడినవా రెవ్వరు? మనసర్కారువారు. అటులే దేశము నిప్పు డీభాషోత్పాతమునుండి సంరక్షించినవారు సర్కారువారే వారి కంటె నందులకు సమర్థు లెవ్వరు? మనకంటెఁ బాతుర్లెవ్వరు? క్షామాద్యుత్పాతములు పిల్లలను బెద్దలను సముగ బాధించుచుండ గ్రామ్యభాషోత్పాతము బాలచిహ్నవలె బిల్లలకఁ బ్రాణసంకటమై వ్యాపించుటచే నిది భవిష్యద్భాషాజీవనబీజనాశనమునే చేయును గాఁబోలు నని—క్షామాదిబాధలకంటె

నీబాధయే భయంకరతరమని యాంధ్రులందఱు తపించినమాట సత్యము. ఏమైన నేమి? మంటవలె వ్యాపించి మంచువలె విడిపోయినది.

కాని, భాషావాదమున మేము జయించితి మని లేశమైనను గర్వము నొందువారము కాము. మాసోదరుల నిప్పుడు మఱింతగౌరవముతో నాదరించువారము. ద్విగుణితభక్తివిశ్వాసములతో వారియెడల బ్రవర్తించువారము. ఇంతవఱకు వచ్చునని యెఱుఁగకయే యీమార్గమున వారు ప్రవేశించిరి. భాషాభివృద్ధియే వారియభిప్రాయ మనునది నిస్సందిగ్ధాంశము గాని సదభిప్రాయములతోడనే సత్కార్యములు కాని కలికాల మగుటచే వారితలఁపులు ఫలింపలేదు. సదభిప్రాయములకు సత్ప్రయత్నములు తోడుపడవలయును. వారి ప్రయత్న మసత్ప్రయత్నము. వారిమార్గ మసన్మార్గము. గ్రామ్యభాష నాలుకపైఁ గాలోచితముగ నాడఁదగినదే కాని కాగితము మీఁదికి శాశ్వతముగ రాఁదగినది కాదు. అది సహసముఖి. జిహ్వ కొకరుచియనినట్లు జిహ్వకొకభాష యనినఁగూడ నతిశయోక్తి కాదు. దానిమాయాతత్త్వమెఱుఁగలేక మామిత్రులు మోసపోయినారు. ఏది యెట్లయినను వారియభిప్రాయసమంజసత్వమును మేము శ్లాఘించుచున్నాము. అయినదేదో యైనది. వ్యర్థిందునుగూర్చి విచారింపనక్కఱలేదు. మహోపద్రవము తప్పిన దనియే మేము సంతోషించుచున్నాము. కాని మాకు మునుపటికంటె నదనముగ నిప్పుడు గలిగినలాభమును లేదు.

మామిత్రులకు నూతనముగఁ గలిగినసష్టమును లేదు. ఇంకను బోలేదేమి పోలేదేమి యని వారాత్రిపడిన గ్రాంథికభాష వారికి నిలువఁబడినది. ఇంకఁ బోవునేమో పోవునేమో యని మేము జడిసిన గ్రాంథికభాష మాకును నిలువఁబడినది. వారును మేమును యథాస్థానమునఁనే యున్నాము. వారు మమ్మభినందింపనక్కఱలేదు; మేమువారిని బరామర్శింప నక్కఱలేదు. అది గాక వారెవరు మేమెవరము? సోదరులము కామా? కాని యాఱేడాఱుసంవత్సరములు భాషాభివృద్ధి యూఁగిపోయినది. భాషాగ్రంథములు పరిశస్తములైనవి జన్మించుట కవకాశము లేకపోయెను. ఊరక వాదగ్రంథములే వృద్ధియైనవి కాని యుపజ్ఞాసహిత మగుగ్రంథ మొక్కటియైనఁ గలుగసందులకు విచారింపవలసియున్నది. ఇంతేకాక గొంగళిపురుగు గాని, గోఁకలి బండగాని మీఁదఁ బాఁకినయెడల మనయొడ లెట్లు జలదరించునో మనసున కట్టిజలదరింపు గలిగించు పనికిమాలినగ్రంథములు వ్యావహారికభాషలో నుద్భవించినవి. ఇందులకై మఱింత విచారపడవలసి యున్నది. వాద మంతయుఁ బరిసమాప్తి చెందినది గావున, వేఁడిమి యంతయుఁ జల్లారినది గావున నిప్పుడా గ్రంథములను బక్షపాతాభావభావములతో మాసోదరులు తెరుగఁ జూచుకొనినయెడల వారుమాత్రిము మావలెనే—మావలెనే మాత్రిమే కాదు—మాకంటె నెక్కుడుగ విచారింపరా? ఇంతటినుండి మేమువారును గలిసి భాషాభివృద్ధికరములగుసద్గ్రంథముల రచియింపవలసి యున్నది. కావున మేమును

వారును జేతులు చేతులుకలుపుకొని, హృదయములను గలుపు కొని, బుద్ధులను గలుపుకొని—వారి కిష్టమున్న యెడలనే—వారును మేము నొకరికొకరు సాయపడి యీవ్యావహారిక భాషా గ్రంథము లన్నియుఁ గట్టుకట్టి—వారికి మాకు సమీపమున నున్న బంగాళాఖాతములో ముందుగాఁ బడవైతము. చంటి పిల్ల చచ్చినతరువాతఁ బిక్కపొత్తు లెందుకు? పాలవత్తు లెందులకు?

ఇఁక ముందు ‘‘విమర్శాదర్శ’’ విమర్శింపవలయునా లేదా యనుప్రశ్నము మాపంచాయతిలోఁ గలిగెను. ‘‘మీరు పెద్దలు! మీరు పెద్దలు! మీరే ముందు సెలవీయవలయు’’నని యన్యోన్యమును మాసభ్యులు పండితత్తాంబూలమునకువలెఁ దగవులాడఁ జొచ్చిరి. అంత వారిమొగమును వీరు, వీరిమొగమును వారు వీక్షించుచుఁ గొందఱు పెదవులు విఱుచుచుఁ దలలఁ బంకించుచుండ నింతలోఁ బంచాయతికవి పొడుముముడబ్బి కోఱకు వెదకుకొనుచు నిట్లు చదివెను.

రెండు—సత్యసిద్ధాంతమై ♦ యుండు ననుచు
జనులు వచియింప నొక్కటి ♦ వినఁగఁబడియె;
నందుపై రెండు సశియించె; ♦ నందుమీఁద
నొక్కటియె శాశ్వతం బయి ♦ యొప్పె సహహా!

ఇట్లు చదివి యూరకుండెను. మాకవికిఁ దత్వబోధకము లగుపదములను బద్యములను బాడుటయందుఁ బ్రీతి హెచ్చు. ద్వైతమతవ్యావహారికసత్యసిద్ధాంతమును గూర్చియుఁ, బర

మార్థమున సద్వైతమతసత్వపరమసిద్ధాంతమును గూర్చియు బోధించునీపద్య మిప్పుడేల యని కాఁబోలు మిగిలినవారు నవ్విరి. నవ్వరా? చాకిరేవుబల్లపై ''సహస్రశీర్షాపురుషః'' యని యస వచ్చునా? కవికిఁ బ్రపంచజ్ఞానము కొంతతక్కువయే కాని యెడల మందిచ్చువేళ మంగళపుటారతి యేల యని కొంతవినఁ బడియు వినఁబడనట్లుగ మాలో సిద్ధము మాటలాడుకొనిరి.

అంతట మఱియొక రిట్లు పలికిరి. ''మిత్రులారా! కవి నధిక్షేపించవలసిన పనిలేదు. ఆయన యథార్థమే పలికినారు. ''రెండు—సత్యసిద్ధాంతమైయుండు ననుచు జనులువచియింప'' ననఁగా ''విమర్శాదర్శవిమర్శాదర్శపు రెండుభాగములే గ్రామ్య వాదఖండనమును గూర్చి యథార్థసిద్ధాంతమును బోధించు చున్న వని జనులు పలుకఁగా'' నని యర్థము. ''ఒక్కటి వినఁ గఁబడియె'' ననఁగా ''గ్రామ్యభాషానిగనక మగుసర్కారువారి యుత్తరువొక్కటి రాజధానీస్థానమునన్నుండి వినఁబడెన'' ని యర్థము. మీకు జ్ఞప్తి యున్నదో లేదో కాని యీ రెండుభాగ ములు వెలువడినవెంటనే యీ G. O. సర్వజనశ్రవణసౌఖ్యావ హముగ బయలువెడలెను. విమర్శాదర్శవిమర్శమునకుఁ బెంట్లాం డుప్రభువువా రియుత్తరవునకుఁ గారణకార్యసంబంధ మున్నదని నేననువాఁడను గాను. కాని కాకివాలినవెంటనే తాడిపండు రాలినది. బట్టతలవానిబుట్ట పగిలినది. ఇంతవఱకు సిద్ధాంతము. తరువాత ''అందుపై రెండుసగియించె'' ననఁగా G. O. మీఁద కైరక్టరుగారు స్వతంత్రించి యదివఱ కిచ్చిన రెండు '' సర్కార్య

ల్లర్లు తీసివేయఁబడినవి.'' యని యర్థము. ''అంచుమీఁద నొక్కటిమె శాశ్వతఁబయియెఁ బ్పె'' ననఁగాగ్రాంథికాంధ్రమని గ్రామ్యాంధ్రిమని యాంధ్రిమున నున్న భేదములు రెండును నశించినవి. తుదకు గ్రాంథికాంధ్రిమే స్థిరముగ నిల్చినది. ''అహహా!'' యనఁగ ''నిదియాంధ్రుల కెంతసంతోషకర వార్త యో'' యని యర్థము. ''మనకవి కాషాయవస్త్రము లలో భాషాచరిత్రిమును గప్పినారు.''

అంతట నీయర్థము స్ఫురియింపనికొందఱు ''సాపుగ లేదు. క్లిష్టముగ నున్నది. పరతత్వార్థ మగునంతధారాళముగ భాషాతత్వార్థ మగుట లేదు. ''అది గాక మొదటి రెండునకుఁ బుస్తకవిభాగములని యర్థము. మొదటి యొకటికి G. O యని యర్థము. రెండవ రెంటికి ''సర్క్యులర్లు''ని యర్థము. రెండవ యొకటికి గ్రాంథికభాషయని యర్థము. నిరంకుశముగ నున్నది. పూర్వోత్తరసందర్భశుద్ధి కొంచెము తక్కువగ నున్నది.''యని యభిప్రాయపించిరి. ''విమర్శాదర్శ'' లోనిమహానిరంకుశ పూర్వోత్తరసందర్భశూన్యతలకు సహించినఁటుమా గుణపరిపూర్ణులైన మీ కీమాత్రిపునిరంకుశత్వాదులు లెక్క యేమి?'' యని కవి పరిత్యుత్తరమిచ్చెను. ''ఇప్పు డీపద్యమును జదువ్రటులో మీ భావ మేమి?'' యని కవిని వారు తిరుగఁ బ్రశ్నింప నాతఁ డిట్లనియెను.

''విమర్శాదర్శ'' నింక విమర్శింపవలయునా లేదాయను ప్రశ్నము మనపంచాయతిలోఁ గలిగెను. దాని కెవ్వరు మత్త

రము చెప్పఁ బోయిరి. నేను బద్యగ్రూపముగఁ జెప్పితిని. గ్రామ్య భాషానిరాకర్ష్ణు లగుగవర్న మెంటువారియుత్తరువు రాకపూర్వము మనరెండుభాగములవిమర్శమును వెలువడినది. దానిపై డైరెక్టరుగారి ''సర్క్యులర్లు'' రద్దు చేయఁబడినవి. అందువలనఁ బాఠశాలలలో గ్రామ్యగ్రాంథికభేదము నశించినది. అందుపై గ్రాంథికభాషయే స్థిరముగ నిలిచినది. మనకుఁ గావలసినపని యేదియో యది గవర్న మెంటువారికరుణావిశేషమున నైనది. విమర్శాదర్శవిమర్శనపరిధానోద్దేశము గ్రామ్యభాషావాదఖండనమని మనము విమర్శములోఁ బలుమాఱు చెప్పియుంటిమి. విమర్శోద్దేశ మేదియో యది రెండుభాగము లగువెంటనే సిద్ధించినప్పుడు నింక విమర్శ మెందులకు? అది యనావశ్యకము జెలపడినతరువాతఁ గూడ మాయిదర్పువ్వట యెందులకు?'' అని చెప్పెను. కవియభిప్రాయమునే మఱియిద్ది వాఁమోదించిరి. విమర్శమక్కఱలేదనువారు మఁగ్గురైరి. అందువలన విమర్శమును మానవలసినట్లు కనఁబడఁగా మాలోమఱి యొక రిట్లు వెలవిచ్చిరి. ''మనసంఘకార్యదర్శ్మ లగువారు. పరిథమభాగమునకు వ్రాసినయుపోద్ఘాతమలో ''We propose for public convenience to publish our review in parts and make this the first'' అని వ్రాసియున్నారు. గ్రంథమంతయువిమర్శింతుమన్న యంశ విధాయాంగ్లేయవాక్యమునఁ బ్రత్యక్షముగఁ జెప్పఁబడక పోయినను దానియభిప్రాయముమాత్రము గ్రంథ మంతయు విమర్శింతు మనియే కాని మఱియొకటి కాదు.

అది కాక మన మిదివఱకు విమర్శించినదిమాత్ర మే మున్నది? అట్టపైని రెండుపంక్తులు, ముందుమాటలోని కొన్ని పంక్తులు, కృతిపద్యములు నాల్గు—ఇంతే కాదా? గ్రంథస్కంధమంతయు మిగిలి యే యున్నది. దానిలో నే మున్నదో విమర్శింపనక్కఱ లేదా? గ్రంథవిమర్శమునకుఁ బై నట్టతోడనే పరిసమాప్తియా? పాణిగ్రాహులు పుచ్చుకొనినవెంటనే యుత్తరాపోశన మా? చింతచిగురు రవంత దూసి చెట్టు కొట్టితిమని చెప్పవచ్చునా? ముప్పదియెనిమిదిపత్రికలగ్రంథములో నొక్కపత్రికమాత్ర మే విమర్శించి విమర్శమునకు శాంతి చెప్పవచ్చునా? కాకినాడ నుండి కాశికిఁ బోఁదలఁచి పాదగయాక్షేత్రమువఱకు వెళ్లి తీర్థ యాత్ర పరిపూర్తియైనదని తిరుగుబండి నెక్కవచ్చునా? ఇటు లెన్నఁడైన జరిగి యుండినయెడల మనపును జేయవచ్చును. గ్రామ్యవాదఖండనమే మనముఖ్యోద్దేశము. పరిపాలకులదయ వలన గ్రామ్యభాషాపఠనము పాఠశాలలనుండి బహిష్కరింపఁ బడినది. మనయిష్ట మిట్లు పూర్తియైనది. గ్రంథ మింకను విమర్శించునెడల సర్కారువారియుత్తరు వేమి యడ్డురా గలదు? అదిగాక గ్రంథమును విమర్శింతు మని యుపోద్ఘాత ములో మనసభ్యులు వ్రాసి యున్నారు. అనినమాటపరికారమే యడుగు దాఁట కుండ నడువ వలసి యుడఁగా వ్రాసినవ్రాత పరికారమైన పర్తింపవలదా? ఇంక విమర్శించుట యనావశ్యక మని కవి చెప్పినారు. ఆడి తప్ప కుండుట యనావశ్యక మని నే నిదివఱకు విని యుండ లేదు. వ్రాసినవ్రాత ననుసరించి

వర్ణించుట యనావశ్యక మని నూతనముగ వింటిని. సర్కారు వారియుత్తరు వీనడుమ ననుకూలముగ వచ్చుటచేత మనము సత్యదూరుల మనిపించుకొనుట యెందులకు ? వారియుత్తరు వనుకూలముగ నుండ నీ! ప్రతికూలముగ నుండనీ! మనమాట మనము నెఱవేర్చుకొనుటకు వచ్చినయుపరోధ మేమున్నది? ఉపరోధ మున్న నైన నేమి? సత్యము ననుసరించియే నడువ వలయును." అందుపై బంచాయతి యొక్కనిమేషము చిత్తపువలె నుండెను. అంతటఁ బైని బలికినవా రే తిరుగ నిట్లు పలికిరి. "జెలపడినతరువాతఁ గూడ నూయిఁ దవ్వివ్వవాఁడుం మనా?" యని కవి చెప్పినారు. జెల పడుటయే నూయిదవ్వివ్వటకు ముఖ్యోద్దేశము గావున నట్లు చేయువాఁడుండఁడు. అట్లే సర్కారువారి యుత్తరువును సంపాదించుకొనుటయే మనవిమర్శ సమునకు ముఖ్యోద్దేశ మని మనము చెప్పి యుండినయెడల విమర్శన మింతటితో మాన వచ్చును. గాఢ్యవాదఖండనము మాపఠితానోద్దేశ మని చెప్పి యుంటిమి కాని యట్లు చెప్పి యుండ లేదు. గవర్న మెంటువారి యుత్తరువునలన గాఢ్యవాదము ఖండింపఁబడ లేదా యని యందు రే మో ! అట్లు ఖండింపఁబడ లేదు. ఖండింపఁ బడదు. గాఢ్యగ్రంథములను గవర్న మెంటువారు మొదటఁ బాఠశాలలలోఁ బ్రవేశ పెట్టి నంతమాత్రమున గ్రాంథికవాదము ఖండిపఁబడిన దనవచ్చునా? ఇప్పటివారి యుత్తరువువలన గాఢ్యవాదము ఖండింపఁబడిన దన వచ్చునా? గాఢ్యవాదమును ఖండింప వలసినవా రాం

భుక్తులు గాని యాంగ్లేయులు గారు. కావున వారియు త్తరువు చేతనే గార్గ్యవాదము ఖండింపఁబడిన దనుట సహేతుకము కాదు. ఇదివఱకు మనము పరిచురించిన రెండుభాగములలో గార్గ్యవాదమును సాధ్యమైనంతవఱకు ఖండించి యుంటిమి. ఇఁక ముందటిగ్రంథవిమర్శనములో గార్గ్యవాదఖండనమున కిం కే మేమికారణము లగపడునో వానిని గూడఁ బరిశీలించి విమర్శనమును బరిసమాప్తి చేయవలయు నని నాయభిప్రాయము.'' అంతట నిదివఱకు విమర్శనము వల దనిన మువ్వురుఁ గూడ ''సరే! విమర్శింపనే వచ్చు'' నని సాగుడుగ నెలవిచ్చిరి. ''కాని—కాని'' యనుచు వారిలో నొక్కఁ డారంభించి యిట్లు చెప్పిరి. ''ఒకపత్రికపై నిదివఱకుఁ జేసిన విమర్శను దాదాపుగ నిన్నూఱుపుటలగ్రంథమైనది. ఇఁక మిగిలి యున్న ముప్పదియెనిమిదిపుటల పైఁ జేయ వలసినవిమర్శన మీరాయెరవడిని జూడ దాదాపుగ నాల్గువేలపుటలగ్రంథమైనఁ గా వలసినట్లు కనఁబడు చున్నది. గ్రంథము లొడితెఁడు ఫలశ్రుతి బాఁతెఁడునా? అల్పాయుష్యము గలకలియుగపురుషులలో నంత గ్రంథము వ్రాయువా రెవ్వరు? వ్రాసినను జదువువా రెవ్వరు? కృతయుగచర్య లిప్పుడు మన కేల? అదిగాక యీషధ మీవ గింజంత యనుపాన మఱసేరునా?'' ఇట్లీయన పలికి యూర కుండుటకుఁ బూర్వమే మఱియొకరు కొంత సందేహించుచు నిట్లనిరి. ''అట్టిసందేహ మక్కఱ లే దనుకొందును. ఇదివఱకు మనము విమర్శించినవి గార్గ్యవాదుల సిద్ధాంతము లగుటచే

వానిని బూర్వపక్ష మొనర్చుట కంత దీర్ఘవిమర్శనము కావలసి వచ్చినది. ముందుగ్రంథములో మనమిత్రు లగుబుట్టా శేషగిరి రావుపంతులుగారిగ్రామ్యవాదసిద్ధాంతము లుండవు. దానిలోనివి "కాశిపా" గారిసిద్ధాంతములు. ఆంగ్లేయభాషలో "గాశిపా" గా రాంధ్రమున శేషగిరిరావుగారితరగతిలోనివారు కారు. అది గాక "కాశిపా" గారి సిద్ధాంతముల బలాబలముల విచారింప వలసిన యావశ్యకత మన కేమియు లేదు. వానితో శేషగిరి రావుపంతులుగారికే సంబంధము లేనప్పుడు మన కేటి సంబంధము? వీరియాంధ్రీకరణము మాత్రక ననుసరించి యున్నదో లేక దానిలోనియభిప్రాయములను వీరు సరిగ గ్రహింపక పోవుటచే భిన్నముగ నున్నదో చూచుటయు నాంధ్రలోక మిదివఱ కెఱుగనినూతనాభిప్రాయములను నవనవాదర్శముల నాంగ్లేయ భాషాపరిచయశూన్యులగునాంధ్రుల కెంతబాగుగ వెల్లడించిరో చూచుటయు మొద లయినసంగతులుమాత్రమే మనము కని పెట్టదగినవి. ఈమాత్రపువిమర్శనము దీర్ఘమై యుండ దని నే ననుకొందును." అందుపై మఱియొకరు "ఆమాత్రపువిమర్శన మైన సమగ్రముగఁ జేసినయెడల దీర్ఘము కాక మానదు. దీర్ఘవిమర్శనమును ప్రాయుటలో మనపర్యోజకత్వ మేదో యున్నదని గర్వపడుట తప్పు. అట్టిరాట్టరమునకు నట్టియవ కాశముల ననేకములఁ గల్పించి వాసిన శేషగిరిరావుపంతులు గారి పర్యోజకతను గొనియాడ వలయును. ఈవిషయ మై మాత్రము వారిశక్తి యద్వితీయము. విమర్శనము దీర్ఘము

కాక తప్ప దనుకొంచును. ఏనుఁగుచర్మమును సాపుచేయుట కెన్ని యిసుకకాగితములు కావలయును?'' అని పలికిరి. ఎటు లైనను సంక్షేపముగనే విమర్శింతము. స్థాళీపులాకన్యాయముగ నొకటి రెండంశములుమాత్రిమే విమర్శించి వీథిని బాఱి వైతము. బట్టనూలు నూఁతో నూటయేఁబదియో తెలిసికొను టకుఁ బదునాఱు మూళ్లుగూడఁ బరీక్షింప వలయునా? నడిమి వెలితి యున్న దేమో యడుగుకమ్మి సరిగ నున్నదో లేదో చూచి విడువఁ గూడదా? తీర విమర్శింతు మని యంటిమి కాన మూఁడునాల్గుముఖ్యాంశములను విమర్శించి మొక్కతీర్చుకొందము.' అని మఱియొకరు పలికిరి. ''సరే'' యని యందఱు సమ్మతించిరి.

కవినిగూర్చియుఁ, గవిజీవితమునుగూర్చియుఁ, గవికాలమునుగూర్చియుఁ, గవి పుట్టినశాఖనుగూర్చియుఁ, గవియొక్క జాతిని గూర్చియు, సామాన్యముగ మనుష్యత్వమునుగూర్చియుఁ గొన్ని ముఖ్యాంశములను గవి రచియించిన కావ్యమునుబట్టి తెలిసి కొనవచ్చు నని కాశిపాగారిసిద్ధాంతము. కావ్యమందలి కేవల శబ్దార్థములనే గ్రహించి యామోదించి యూరకుండుటకంటెఁ బైనిచెప్పిన ముఖ్యాంశములను సాధ్య మైనంతమట్టునకు గ్రహించుట యుత్తమ మైనచదు వని వారియభిప్రాయము. కావ్యముతోఁ గవికిఁ గాలమునకు, శాఖకు, జాతికి, మనుష్యత్వమున కున్న సంబంధములను, సంబంధసంబంధములను సందువలనఁ దెలియఁ దగినముఖ్యాంశములఁ దెలిసికొనుటకుఁ దగిన

కొన్ని సాధనములఁగూడ వారి "Literary Interpretation of Life" అనుగ్రంథమునఁ ''గాఁక్షా'' గారు విపులముగఁ జర్చించిరి. ఇట్టిసంబంధము వారు కొఁత్తఁగఁ గనిపెట్టినదికాదు. దానినిగూర్చి వారు కొఁత్తఁగఁ జెప్పినదికూడ నేదియు లేదు. ఈసంగతినే వారు వారిగ్రంథోపోద్ఘాతమున నిట్లు వాఁకొసిరి.

"It is no new proposition that literature is a revealer and interpreter of human life. Nor at this day is it likely that anything very original can be said about it''

ఇది విశిష్టాద్వైతమతసంప్రదాయానుసారముగఁ గేవలనైచ్యాను సంధానపఱిపాదక మగుమాట కాదు. అటు లైన నీగ్రంథ మును వా రేల వాఁకొయ వలసివచ్చిన దని మాపాఠకులు పఱి శ్నింప వచ్చును. ఆప్రశ్నకుత్తరమును వా రే యిట్లు సెలవిచ్చిరి.

"There is perhaps room, however for an orderly and comprehensive statement of the principles involved and for some practical suggestions as to how we may discover man in that which he has written.'' ఈయుద్దే శముతోడనే వా రీగ్రంథమును రచియించిరి. ఈగ్రంథమును వా రెనిమిదిముఖ్యభాగములుగఁ జేసిరి. వానిని విషయసూచిక నుండి యూదిగువ నుదాహరింతుము.

1. The Book and the Man.
2. Literature as an outgrowth of life.
3. Literature as a revelation of life.
4. Literature and Personality.

5. Literature and the age
6. Literature and the Race.
7. Literature and Nationality.
8. Literature and Humanity.

ఈ "యాట్ పాల్గీబంగాళా" నే యాంధ్రివస్తుసామగ్రి తోనిట్లు బు. శే. గారు తిరుగ నిర్మించినారు. దానిపట మీ దిగువను వ్రాయు చున్నాము.

I కవికావ్యపరస్పరసంబంధము.
II కావ్యము—మానుషజీవితము.
III కావ్యము—జీవిత ప్రతిబింబనము.
IV కావ్యము—కవిబ్రహ్మ
V కావ్యము—అది పుట్టినకాలము.
VI కావ్యము (a) మానవకుటుంబమందలిశాఖాభేదములు
(b) జాతీయతత్వము.
(c) మానుషత్వము.

మాత్కకలోని "Outgrowth, Revelation, Personality" అను నాంగ్లేయపదములకు సరియగునాంధ్రిపదములు మనమిత్తుల్రికు లభింప లేదు. "Outgrowth of life" కు "మానుషజీవిత" మని యర్థము వ్రాసినారు. ఇది సరిగ లేదు. "Revelation" కుం బ్రతిబింబన" మని వ్రాసినారు. "Reflection" కుం "బ్రతిబింబన" మని యర్థ మున్నది. కాని యీశబ్దమునకే లక్షణచే Revelationకున్న యర్థము చెప్పెద

మని మనమిత్తి లంను రే మో? ఎటు లైనను స్పష్టముగను సుబోధముగను లేదు.

ఇక మొదటియధ్యాయములో సచ్చటచ్చట విమర్శిం తుము.అది కవికావ్యపరస్పరసంబంధమునుగూర్చినది. 'క్రాషా' గారిగ్రంథములోనిపరిథమాధ్యాయమునందలి యారంభ పంక్తు లనుగొన్ని యిచ్చట నుదాహరించు చున్నాము.

Our first and most natural interest in a work of art depends upon its own intrinsic beauty and power. Before the Venus of Milo or the Elgin marbles, we bow ourselves in wonder and admiration at the divine beauty of the human form made perfect in stone. Contemplating some affecting picture of the crucifixion, we are lost in a rapture of love and pity as we gaze upon the supreme agony of the Son of God. Entering a great Gothic cathedral, we feel the influence of its mysterious gloom, are charmed by the potent spell of its mingled majesty and beauty, yield ourselves instinctively to the deep emotions of religious awe. Listening to a sweet or solemn music, we can oly "consider and bow the head". In the first moments of such an experience, we are possessed by the work itself. Not until afterwards do we stop to consider the inspired genius, the religious favour, the deep life resources from which such creations are sprung.

పైపంక్తులయందలియభిప్రాయము సంతయుఁ దొమ్మిది పంక్తులలో శ్రీపంతులుగారు సంక్షేపముగ వ్రాసినారు. సంక్షేపమున కై మేము విచారించువారము కాము. దాని నీదిగువ నుదాహరింతుము.

"భగీరథునిప్రార్థన మన్నించి ఆకాశగంగ తలమోఁద దింపడమునకు సిద్ధపడ్డశివునిపటములో కనబడేగాంభీర్యము, ప్రాచీనదేవాలయములోపలికి పోయినప్పుడు కలిగేభక్తి, త్యాగరాయలగీతములు విన్నప్పుడు మనస్సును ముంచివేసే ఆనందము మనకు అనుభవమే. ఈఅనుభవము విమర్శించితే రెండువిధములుగా ఉంటుంది. మొట్టమొదట ఈపటము ఈదేవాలయము ఈగీతము మాత్రమే మనస్సును ఆకర్షిస్తవి. వీటిలో లయమై మనస్సునకు కొంత తనివితీరితే పటము సంకల్పించి సృజించిన బుద్ధిప్రభావము దేవాలయము కట్టినశిల్పకౌశలము కృతిలోఁ ఉన్న గానకళాప్రవీణత మనస్సునకు స్ఫురిస్తవి."

జీవకళ లుట్టిపడురాతివిగ్రహము గాని, చిత్రపటముగాని పురాతనదేవాలయము గాని మనము చూచినప్పుడు నుత్తమ మగుగానమును వినినప్పుడును వెంటనే తత్తదుచితచిత్తావస్థరస గ్రహణశక్తి యున్నమనుష్యమాత్రునకెల్లఁ గలుగును. ఈ యభిప్రాయమును శేషగిరిరావుపంతులుగా రెట్లు చెప్పిరో చూతము! "శివునిపటములో కనపడేగాంభీర్యము ప్రాచీనదేవాలయములోపలికి పోయినపుడు కలిగేభక్తి త్యాగరాయగీతములు విన్నప్పుడు మనస్సు ముంచివేసే ఆనందము మనకు అను

భవమే.'' అని చెప్పినారు. గీతములు వినినప్పుడు డానందము మనలోఁ గలిగినది. దేవాలయదర్శనమున భక్తి మనలో గలిగినది. శివునిపటములోఁ గనఁబడేగాంభీర్యము! ఎవరిలోఁ గలిగినది? మనలోఁ గలుగ లేదా? మనలోఁ గలుగనియెడల మన కనుభవమేయని యేల చెప్పిరి? మనలోఁ గలిగినయెడలఁ బటములోఁ గనఁబడ నేల? పటములోను మనసులోను గూడఁ గలిగెనా? అటులే ప్రాచీనదేవాలయములోను మనలోను గూడ భక్తి కలిగెనా? సరే? ఎక్కడనో యొక్కచోటఁ గలిగినది—కలుగ లేదు. కలిగినంత కలిగినది. ప్రాప్తము లేనిది కలుగ లేదు. కలుగదు. దీనిని గూర్చి తగ వెందులకుఁ గాని ''గాంభీర్యము'' న సర్థ మేమి? లోతుఁ కాదా? పటములోఁ గానఁబడినది దేని లోఁతు? ఏదో యొకదాని లోఁత్తై యుండ వలయును గాని వట్టి లోఁత్తై యుండదు గదా? దిగఁబోవు చున్న గంగలోని నీరు లోఁతా? మోయఁ దలఁచిన శివునిదయ లోఁతా? గాంభీర్యమున కేమియు నర్థము లే దనుకొందుము. ఏదో విశేషార్థ మున్నట్లు పైకిఁ గనఁబడెనే? అదే మేఁకపోతు గాంభీర్యము!

తరువాతిపంక్తి లోనే ''ఈఅనుభవము విమర్శించితే రెండువిధములుగా ఉంటుంది.'' అని మనమిత్రులు వ్రాసినారు. ఏయనుభవము? దేవాలయాదిదర్శన సంభూత భక్త్యాద్యనుభవము. ఇది రెండువిధములుగా నెట్లుండునో మాకు బోధపడ లేదు. ఈయనుభవము దీనిమట్టున కిది యొక్క-టియే. దీనితరువాత మఱియొక యనుభవము కలుగనై యున్నది. ఈయనుభ

వమున కాయనుభవమునకు భేద మున్నది. ఇది పాంచాలికాది వస్తుతాత్కాలికదర్శనమునను కలుగును.అది యట్లు కలుగునది కాదు.కానియీయాయభిప్రాయము నేమనమిత్రులు ,,మొట్టమొదట ఈపటము ఈదేవాలయము ఈగీతము మాత్రమే మనస్సును ఆకర్షిస్తవి.వీటిలో లయమై మనస్సుకు నొంతతనివితీరితే పటము సంకల్పించి సృజించినబుద్ధిపరిభావము, దేవాలయము కట్టినశిల్ప కౌశలము, కృతిలో ఉన్నగానకళాపరిపీణత మనస్సుకు స్ఫురిస్తవి. అని వాక్రిసినారు. ఇవి తమయంతఁదామ భక్త్యానందాదులవలె స్ఫురింపనవి కావు. రసగ్రహణశక్తి యున్నజనులందఱకు నానందాద్యనుభవ మప్రయత్నముగ సిద్ధించును.అప్రయత్నముగనే కాదు. ఆయనుభవ మాఁపుకొనిన నైన నాఁగదు. కల్లలోహితాస్యునకుఁ గాగితపుఁబొమ్ము గఱచిన నైన మనసు మెత్తనివాఁడు కనులొత్తుకొనక తీరఁడు.కాని రెండవయనుభవ మట్టిది గాదు. అది రసగ్రహణశక్తితోఁ గాక విమర్శనశక్తితో సంబంధించినది.త్యాగరాయల ,,తనవారితనము లేదా,, యను కృతివిని కళ్లెపిరాంపిళ్ళగారు చెప్పినట్లు ,తనతత్వ'మును మఱచిన జనులలో బేగడకు రాగస్వర మేమి? అది యేమేళకర్తలోనిది? దానిగతి యెట్టి దనువిమర్శనమునకు లోనై కృతిలోనిగానకళా ప్రవీణతను గనిపెట్టువారు రూపాయ కొకపై సయొరవడి నుందురేమో? మొదట ,,మనస్సును ముంచివేసినఆనందము,,నశించిన తరువాతఁ గాని యీవిమర్శనము కలుగదు. అందుచే రెండవ యనుభవము ప్రయత్నపూర్వకముగఁగాని రాదుఆయభిప్రాయ

మును వెల్లడిచేయుటకే ''కాశిపా'' గారు In the first moments of such an exeperience, we are possessed by the work itself. Not until afterwards do we stop to consider the inspired genius, the religious fervour అని వాశిసినారు. మొదటియనుభవముపిషయ మై We are possessed by the work itself అని చెప్పినారు. అక్కడ మన యత్నము లేదు. రెండవయనుభవపిషయమై not until afterwards do we *stop* to consider &c. అనిప్రాసినారు.ఇక్కడ బియత్న మావశ్యకము. కాలుదొశిక్కుకొని నిలువఁబడి మన సున కదివఱకుఁ దగిలినయూఁపులాటల నాఁపుకొని బుద్ధిని బేశికేచి పశియత్నింప వలయును. ఇది సామాన్యపశియత్నము కాదు. సామాన్యజనులకు లొంగునదియుఁ గాదు. కావున ''మనస్సుకు స్ఫురిస్తవి'' యని మనమితుశిలు వ్యాకరణమును భారాళముగ వదలిపెట్టినట్లే వదలిపెట్టుఁదగదు. అంతయే కాక ''ఈయనుభవము విమర్శిస్తే రెండువిధములుగా ఉంటుంది.'' యనుట సరిపడదు. ఈయనుభవ మెప్పుడు నొక్కవిధముగానే యుఁడును. కొందఱజనులకు రెండవయనుభవము కలుగనే కలుగదు. ఇచ్చట ననుభవములు రెండు; దేని కది వేఱు. రెండు నొక్కకాలమునఁ గలుగునవి కావు. ''అనుభవ మొక్కటి. అదే రెండువిధములుగా ఉంటుంది'' యని చెప్పుట యొప్పని చెప్పుటకు మన సొప్పకున్నది.

తరువాత నొకచిత్రశైలయూంత్రీకరణపద్ధతి యిదిగో— "From this point of view" అనుమాటలకు ''దీనిదృష్టికి''

నని మామిత్రులు తెలిఁగించినారు. "Foreword" కు ముందు మాట యని వెనుక వ్రాసిరి. దీని కిప్పు డిట్లు వ్రాసిరి. వీరి యాంధ్రీకరణపద్ధతి నే మన వచ్చును ? ఈపద్ధతిసిగూర్చి పూర్వభాగములో విపులముగ విమర్శించియుంటిమి. కావున నిచ్చట సంక్షేపముగ నాల్గుమాటలు మాత్రమే చెప్పుదుము. ఈయవకతవక యాంధ్రీకరణమునుగూర్చి యెంత చెప్పినను జెప్పఁదగినదే. ఎన్ని మాఱులు చెప్పినను జెప్పఁదగినదే. "The bar is full in Coconada" యనఁగఁ "గాకినాడలోఁ గల్లు పూర్తిగ నున్న" దని వ్రాయువాఁడు మొదఁ డున్నవాఁ డన వచ్చునా ? "They headlong rushed into the field" అనఁగ "వారు పొలములోనికిఁ దలపొడుంగుగఁ బరుగెత్తిరి" అని వ్రాయునాతని తల మట్టితల యనుట కే మైనసందేహ మున్నదా? "The bride and the bridegroom are enjoying their honey moon" అనఁగ "పెండ్లికూఁతురు తనసేవకునితోఁ దేనెచంద్రు ననుభవించు చున్న" దని వ్రాయునాతఁ డెట్టియాతఁ డని చెప్పఁగలము ! "Pen-man" అనఁగఁ "గలము మనిషి" యని "Post master" అనఁగ "స్తంభగురువుగా" రని వ్రాయఁ దగునా? "The long and the short of the story" అనఁగఁ గథ పొట్టిపొడుగు లని వ్రాయఁదగునా? "They made both ends meet" అనఁగ "వారు కొసలు రెంటిని గలియఁజేసి" రనవచ్చునా!

కవి యంతటఁ బొడుముడబ్బి పై ముమ్మాఱు టొకా యించి యీదిగువపద్యమును జదివెను.

మగఁడుమనిషి యాతఁడు తన ♦ మనువుగొట్టి
మురళి వెలిఁగించె దుమికెను ♦ బొగలు పైకి
మెయిలుమాసికను బటాణి ♦ పుంజు గాంచి
యవనిభవదుస్తులో బోగ ♦ మాటలాడె.

ఇట్లు చదివి దీనికర్థ మేమని యడిగెను. ఈపద్యమును మఱియొకసారి చదువుఁడని సభవా రాతని గోరిరి. ఆయన తిరిగి చదివిరి. ఎవ్వరికిని దీనియర్థము స్ఫురింపలేదు. వృథగ శ్రమ మొంద నేల యని "దీన్నియర్థ" మేమని కవినే సభవా రడిగిరి. అంతటఁ గవి యిట్లు చెప్పెను. నేను Matriculation classలోఁ జదువుకొను చుండఁగా నాంగ్లేయభాషలోఁ గవితను జెప్ప వలయు నని మిక్కిలికోరికతో నుండువాఁడను. ఆభాషలోని ఛందస్సు నటు నిటు కొంత నేర్చికొని వచ్చియు రానిమూట లతో ని ట్లొకపద్యమును జెప్పితిని.

The husbandman he struck his match
And lit his pipe. Up jumps the smoke
Tbe peacock, seeing the cloudy patch
Dances in his majestic cloak.

మనమిత్రుల విపరీతభాషాంతరీకరణపద్ధతి నిప్పుడు దీనిని దెలిఁగించితిని. అనిచెప్పి యూరకుండెను. మాత్సర్యకుఁ దగినట్లే యాంధ్రీకరణ మున్న దని మిగిలినవారు నవ్విరి.

నీబాధయే భయంకరతరమని యాంధ్రులందఱు తపించినమాట సత్యము. ఏమైన నేమి? మంటవలె వ్యాపించి మంచువలె విడిపోయినది.

కాని, భాషావాదమున మేము జయించితి మని లేశమైనను గర్వము నొందువారము కాము. మాసోదరుల నిప్పుడు మఱింతగౌరవముతో నాదరించువారము. ద్విగుణితభక్తివిశ్వాసములతో వారియెడల బ్రవర్తించువారము. ఇంతవఱకు వచ్చునని యెఱుఁగకయే యీమార్గమున వారు ప్రవేశించిరి. భాషాభివృద్ధియే వారియభిప్రాయ మనునది నిస్సందిగ్ధాంశము గాని సదభిప్రాయములతోడనే సత్కార్యములు కాని కలికాల మగుటచే వారితలఁపులు ఫలింపలేదు. సదభిప్రాయములకు సత్ప్రయత్నములు తోడుపడవలయును. వారి ప్రయత్న మసత్ప్రయత్నము. వారిమార్గ మసన్మార్గము. గ్రామ్యభాష నాలుకపైఁ గాలోచితముగ నాడఁదగినదే కాని కాగితము మీఁదికి శాశ్వతముగ రాఁదగినది కాదు. అది సహసమ్ముఖి. జిహ్వ కొకరుచియనినట్లు జిహ్వకొకభాష యనినఁగూడ నతిశయోక్తి కాదు. దానిమాయాతత్త్వమెఱుఁగలేక మామిత్రులు మోసపోయినారు. ఏది యెట్లయినను వారియభిప్రాయసమంజసత్వమును మేము శ్లాఘించుచున్నాము. అయినదేదో యైనది. వారిందునుగూర్చి విచారింపనక్కఱలేదు. మహోపదర్శివము తప్పిన దనియే మేము సంతోషించుచున్నాము. కాని మాకు మునుపటికంటె నదనముగ నిప్పుడు గలిగినలాభమును లేదు.

మామిత్రులకు నూతనముగఁ గలిగిననష్టమును లేదు. ఇంకను బోలేదేమి పోలేదేమి యని వారాత్రిపడిన గ్రాంథికభాష వారికి నిలువఁబడినది. ఇంకఁ బోవునేమో పోవునేమో యని మేము జడిసిన గ్రాంథికభాష మాకును నిలువఁబడినది. వారును మేమును యథాస్థానమునే యున్నాము. వారు మమ్మభినందింపనక్కఱలేదు; మేమువారిని బరామర్శింప నక్కఱలేదు. అది గాక వారెవరు మేమెవరము? సోదరులము కామా? కాని యిరువైదాఱుసంవత్సరములు భాషాభివృద్ధి యూఁగిపోయినది. భాషాగ్రంథములు పరిశస్తములైనవి జన్మించుట కవకాశము లేకపోయెను. ఊరక వాడ్డగ్రంథములే వృద్ధియైనవి కాని యుపజ్ఞాసహిత మగుగ్రంథ మొక్కటియైనఁ గలుగసందులకు విచారింపవలసియున్నది. ఇంతేకాక గొంగళిపురుగు గాని, రోఁకలి బండగాని మోఁదఁ బాఁకినయెడల మనయొడ లెట్లు జలదరించునో మనసున కట్టిజలదరింపు గలిగించు పనికిమాలినగ్రంథములు వ్యావహారికభాషలో నుద్భవించినవి. ఇందులకై మఱింత విచారపడవలసి యున్నది. వాద మంతయుఁ బరిసమాప్తిఁ జెందినది గావున, వేఁడిమి యంతయుఁ జల్లారినది గావున నిప్పుడా గ్రంథములను బక్షపాతాభావభావములతో మాసోదరులు తిరుగఁ జూచుకొనినయెడల వారుమాత్రము మావలెనే—మావలెనే మాత్రమే కాదు—మాకంటె నెక్కుడుగ విచారింపరా? ఇంతటినుండి మేమువారును గలిసి భాషాభివృద్ధికరములగుసద్గ్రంథముల రచియింపవలసి యున్నది. కావున మేమును

వారును జేతులు చేతులుకలుపుకొని, హృదయములను గలుపు కొని, బుద్ధులను గలుపుకొని—వారి కిష్టమున్న యెడలనే—వారును మేము నొకరికొకరు సాయపడి యీవ్యావహారిక భాషా గ్రంథము లన్నియుఁ గట్టుకట్టి—వారికి మాకు సమీపమున నున్న బంగాళాఖాతములో ముందుగాఁ బడవైతము. చంటి పిల్ల చచ్చినతెరువాతఁ బిక్కపొత్తు లెందుకు? పాలవత్తు లెందులకు?

ఇఁక ముందు ‘‘విమర్శాదర్శ’’ విమర్శింపవలయునా లేదా యనుప్రశ్నము మాపంచాయతిలోఁ గలిగెను. ‘‘మీరు పెద్దలు! మీరు పెద్దలు! మీరే ముందు సెలవీయవలయు’’నని యన్యోన్యమును మాసభ్యులు పండితతాంబూలమునకువలెఁ దగవులాడఁ జొచ్చిరి. అంత వారిమొగమును వీరు, వీరిమొగమును వారు వీక్షించుచుఁ గొందఱు పెదవులు విఱుచుచుఁ దలలఁ బంకించుచుండ నింతలోఁ బంచాయతికవి పొడుముముడబ్బి కొఱకు వెదకుకొనుచు నిట్లు చదివెను.

రెండు—సత్యసిద్ధాంతమై ♦ యుండు ననుచు
జనులు వచియింప నొక్కటి ♦ వినఁగఁబడియె;
నందుపై రెండు నశియించె; ♦ నందుమీఁద
నొక్కటియె శాశ్వతం బయి ♦ యొప్పె సహహా!

ఇట్లు చదివి యూరకుండెను. మాకవికిఁ దత్వబోధకము లగుపదములను బద్యములను బాడుటయందుఁ బ్రీతి హెచ్చు. ద్వైతమత వ్యావహారికసత్యసిద్ధాంతమును గూర్చియుఁ, బర

మార్థమున సద్వైతమతసత్వపరమసిద్ధాంతమును గూర్చియు బోధించునీపద్య మిప్పుడేల యని కాఁబోలు మిగిలినవారు నవ్విరి. నవ్వరా? చాకిరేవుబల్లపై ,,సహస్రశీర్షాపురుషః'' యని యన వచ్చునా? కవికిఁ బ్రపంచజ్ఞానము కొంతతక్కువయే కాని యెడల మందిచ్చువేళ మంగళపుటారతి యేల యని కొంతవినఁ బడియు వినఁబడనట్లుగ మాలో సిద్ధము మాటలాడుకొనిరి.

అంతట మఱియొక రిట్లు పలికిరి. ,,మిత్రులారా! కవి నధిక్షేపించవలసిన పనిలేదు. ఆయన యథార్థమే పలికినారు. ,,రెండు—సత్యసిద్ధాంతమైయుండు సనుచు జనులువచియింప'' సనఁగా ,,విమర్శాదర్శవిమర్శాదర్శపు రెండుభాగములే గ్రామ్య వాదఖండనమును గూర్చి యథార్థసిద్ధాంతమును బోధించు చున్న వని జనులు పలుకఁగా'' నని యర్థము. ,,ఒక్కటి వినఁగఁబడియె'' సనఁగా ,,గ్రామ్యభాషానిగసక మగుసర్కారువారి యుత్తరువొక్కటి రాజధానీస్థానమునన్నుండి వినఁబడెన'' ని యర్థము. మీకు జ్ఞప్తి యున్నదో లేదో కాని యీ రెండుభాగ ములు వెలువడినవెంటనే యీ G. O. సర్వజనశ్రవణసౌఖ్యావ హముగ బయలువెడలెను. విమర్శాదర్శవిమర్శమునకుఁ బెంట్లాం డుప్రభువువా రియుత్తరవునకుఁ గారణకార్యసంబంధ మున్నదని నేననువాఁడను గాను. కాని కాకివాలినవెంటనే తాడిపండు రాలినది. బట్టతలవానిబుట్ట పగిలినది. ఇంతవఱకు సిద్ధాంతము. తరువాత ,,అందుపై రెండునశియించె'' నఁగా G. O. మీఁద కైరక్టరుగారు స్వతంత్రించి యదివఱ కిచ్చిన రెండు ,, సర్కార్య

ల్లర్లు తీసివేయఁబడినవి.'' యని యర్థము. ''అంచుమీఁద నొక్కటిమె శాశ్వతఁబయియెప్పె'' ననఁగాగ్రాంథికాంధ్రమని గాగ్రామ్యాంధ్రిమని యాంధ్రిమున నున్న భేదములు రెండును నశించినవి. తుదకు గాగ్రింథికాంధ్రిమే స్థిరముగ నిల్చినది. ''అహహా!'' యనఁగ ''నిదియాంధ్రుల కెంతసంతోషకర వార్త యో'' యని యర్థము. ''మనకవి కాషాయవస్త్రము లలో భాషాచరిత్రిమును గప్పినారు.''

అంతట నీయర్థము స్ఫురియింపనికొందఱు ''సాపుగ లేదు. క్లిష్టముగ నున్నది. పరతత్వార్థ మగునంతధారాళముగ భాషాతత్వార్థ మగుట లేదు. ''అది గాక మొదటి రెండునకుఁ బుస్తకవిభాగములని యర్థము. మొదటి యొకటికి G. O యని యర్థము. రెండవ రెంటికి ''సర్క్యులర్లు''ని యర్థము. రెండవ యొకటికి గాగ్రింథిక భాషయని యర్థము. నిరంకుశముగ నున్నది. పూర్వోత్తరసందర్భశుద్ధి కొంచెము తక్కువగ నున్నది.''యని యభిప్రాయపడిరి. ''విమర్శాదర్శ'' లోనిమహానిరంకుశ పూర్వోత్తరసందర్భశూన్యతలకు సహించినట్లుమా గుణపరిపూర్ణులైన మీ కీమాత్రిపునిరంకుశత్వాదులు లెక్క యేమి?'' యని కవి ప్రత్యుత్తరమిచ్చెను. ''ఇప్పు డీపద్యమును జదువుటలో మీ భావ మేమిరి'' యని కవిని వారు తిరుగఁ బ్రశ్నింప నాతఁ డిట్లనియెను.

''విమర్శాదర్శ'' నింక విమర్శింపవలయునా లేదాయను ప్రశ్నము మనపంచాయతిలోఁ గలిగెను. దాని కెవ్వరు మత్త

రము చెప్పఁ బోయిరి. నేను బద్యరూపముగఁ జెప్పితిని. గ్రామ్య భాషానిరాకర్షు లగుగవర్న మెంటువారియుత్తరువు రాకపూర్వము మనరెండుభాగములవిమర్శమును వెలువడినది. దానిపై డైరెక్టరుగారి ''సర్క్యులర్లు'' రద్దు చేయఁబడినవి. అందువలనఁ బాఠశాలలలో గ్రామ్యగ్రాంథికభేదము నశించినది. అందుపై గ్రాంథికభాషయే స్థిరముగ నిలిచినది. మనకుఁ గావలసినపని యేదియో యది గవర్న మెంటువారికరుణావిశేషమున నైనది. విమర్శాదర్శవిమర్శనపరిధానోద్దేశము గ్రామ్యభాషావాదఖండనమని మనము విమర్శములోఁ బలుమాఱు చెప్పియుంటిమి. విమర్శోద్దేశ మేదియో యది రెండుభాగము లగువెంటనే సిద్ధించినప్పుడు నింక విమర్శ మెందులకు? అది యనావశ్యకము జెలపడినతరువాతఁ గూడ నాయిదవ్వుట యెందులకు?'' అని చెప్పెను. కవియభిప్రాయమునే మఱియిద్ది వా మోదించిరి. విమర్శమక్కఱలేదనువారు మఁగ్గురైరి. అందువలన విమర్శమును మానవలసినట్లు కనఁబడఁగా మాలోమఱి యొక రిట్లు సెలవిచ్చిరి. ''మనసంఘకార్యదర్శ్ని లగువారు. పరిథమభాగమునకు వ్రాసినయుపోద్ఘాతమలో ''We propose for public convenience to publish our review in parts and make this the first'' అని వ్రాసియున్నారు. గ్రంథమంతయువిమర్శింతుమన్న యంశ మిపుడాంగ్లేయవాక్యమునఁ బ్రత్యక్షముగఁ జెప్పఁబడక పోయినను దానియభిప్రాయమువ్యక్తమగ్రంథ మంతయు విమర్శింతు మనియే కాని మఱియొకటి కాదు.

అది కాక మన మిదివఱకు విమర్శించినదిమాత్ర మే మున్నది? అట్టపైని రెండుపంక్తులు, ముందుమాటలోని కొన్ని పంక్తులు, కృతిపద్యములు నాల్గు—ఇంతే కాదా? గ్రంథస్కంధమంతయు మిగిలి యే యున్నది. దానిలో నే మున్నదో విమర్శింపనక్కఱ లేదా? గ్రంథవిమర్శమునకుఁ బై నట్టితోడనే పరిసమాప్తియా? పాణిగ్రాహులు పుచ్చుకొనినవెంటనే యుత్తరాపోశన మా? చింతచిగురు రవంత దూసి చెట్టు కొట్టితి మని చెప్పవచ్చునా? ముప్పదియెనిమిదిపత్రికలగ్రంథములో నొక్కపత్రముమాత్ర మే విమర్శించి విమర్శమునకు శాంతి చెప్పవచ్చునా? కాకినాడ నుండి కాశికిఁ బోఁదలఁచి పాదగయాక్షేత్రమువఱకు వెళ్లి తీర్థ యాత్ర పరిపూర్తి యైనదని తిరుగుబండినెక్కవచ్చునా? ఇటు లెన్నఁడైన జరిగి యుండినయెడల మనము ను జేయ వచ్చును. గ్రామ్యవాదఖండనమే మనముఖ్యోద్దేశము. పరిపాలకులదయ వలన గ్రామ్యభాషాపఠనము పాఠశాలలనుండి బహిష్కరింపఁ బడినది. మనయిష్ట మిట్లు పూర్తి యైనది. గ్రంథ మింకను విమర్శించునెడల సర్కారువారియుత్తరు వేమి యడ్డు రాఁ గలదు? అదిగాక గ్రంథమును విమర్శింతు మని యుపోద్ఘాత ములో మనసభ్యులు వ్రాసి యున్నారు. అనినమాటపరికారమే యడుగు దాఁట కుండ నడువ వలసి యుడఁగా వ్రాసినవాక్య పరికార మైన పర్తింపవలదా? ఇంక విమర్శించుట యనావశ్యక మని కవి చెప్పినారు. ఆడి తప్ప కుండుట యనావశ్యక మని నే నిదివఱకు విని యుండ లేదు. వ్రాసినవాక్యత ననుసరించి

వర్తించుట యనావశ్యక మని నూతనముగ వింటిని. సర్కారు వారియుత్తరు వీనడుమ ననుకూలముగ వచ్చుటచేత మనము సత్యదూరుల మనిపించుకొనుట యెందులకు ? వారియుత్తరు వనుకూలముగ నుండ నీ! ప్రతికూలముగ నుండనీ! మనమాట మనము నెఱవేర్చుకొనుటకు వచ్చినయుపరోధ మేమున్నది? ఉపరోధ మున్న నైన నేమి? సత్యము ననుసరించియే నడువ వలయును." అందుపై బంచాయతి యొక్కనిమేషము చిత్తరువువలె నుండెను. అంతటఁ బైని బలికినవా రే తిరుగ నిట్లు పలికిరి. "జెలపడినతరువాతఁ గూడ నూయిఁ దవ్వివ్వవాఁడుం మనా?" యని కవి చెప్పినారు. జెల పడుటయే నూయిదవ్వుటకు ముఖ్యోద్దేశము గావున నట్లు చేయువాఁడుండఁడు. అట్లే సర్కారువారి యుత్తరువును సంపాదించుకొనుటయే మనవిమర్శ సమునకు ముఖ్యోద్దేశ మని మనము చెప్పి యుండినయెడల విమర్శన మింతటితో మాన వచ్చును. గాగ్మ్యవాదఖండనము మాపరిధానోద్దేశ మని చెప్పి యుంటిమి కాని యట్లు చెప్పి యుండ లేదు. గవర్న మెంటువారి యుత్తరువులన గాగ్మ్య వాదము ఖండింపఁబడ లే దా యని యందు రే మో ! అట్లు ఖండింపఁబడ లేదు. ఖండింపఁ బడదు. గాగ్మ్యగ్రంథములను గవర్న మెంటువారు మొదటఁ బాఠశాలలలోఁ బ్రవేశ పెట్టి నంతమాత్రమున గ్రాంథికవాదము ఖండిపఁబడిన దనవచ్చునా? ఇప్పటివారి యుత్తరువులన గాగ్మ్యవాదము ఖండింపఁబడిన దన వచ్చునా? గాగ్మ్యవాదమును ఖండింప వలసినవా రాం

ధుర్లు గాని యాంగ్లేయులు గారు. కావున వారియు త్తరువు చేతనే గార్గ్యవాదము ఖండింపఁబడిన దనుట సహేతుకము కాదు. ఇదివఱకు మనము పరిచురించిన రెండుభాగములలో గార్గ్యవాదమును సాధ్యమైనంతవఱకు ఖండించి యుంటిమి. ఇక ముందటిగ్రంథవిమర్శనములో గార్గ్యవాదఖండనమునకిం కే మేమికారణము లగపడునో వానిని గూడఁ బరిశీలించి విమర్శనమును బరిసమాప్తి చేయవలయు నని నాయభిప్రాయము.'' అంతట నిదివఱకు విమర్శనము వల దనిన మువ్వురుఁ గూడ ''సరే! విమర్శింపనే వచ్చు'' నని సాగుడుగ సెలవిచ్చిరి. ''కాని—కాని'' యనుచు వారిలో నొక్కఁ డారంభించి యిట్లు చెప్పెరి. ''ఒకపత్రికపై నిదివఱకుఁ జేసిన విమర్శను దాదాపుగ నిన్నూఱుపుటలగ్రంథ మైనది. ఇఁక మిగిలి యున్న ముప్పదియెనిమిదిపుటల పైఁ జేయ వలసినవిమర్శన మీయొరవడిని జూడ దాదాపుగ నాల్గువేలపుటలగ్రంథ మైనఁ గా వలసినట్లు కనఁబడు చున్నది. గ్రంథము లొడితెఁడు ఫలశ్రుతి బారెఁడునా? అల్పాయుష్యము గలకలియుగపురుషులలో నంత గ్రంథము గ్రాయువా రెవ్వరు? గ్రాసినను జదువువా రెవ్వరు? కృతయుగచర్య లిప్పుడు మన కేల? అదిగాక యీషధ మీవ గింజంత యనుపాన మజీరునా?'' ఇట్లీయన పలికి యూర కుండుటకుఁ బూర్వమే మఱియొకరు కొంత సందేహించుచు నిట్లనిరి. ''అట్టిసందేహ మక్కఱ లే దనుకొందును. ఇదివఱకు మనము విమర్శించినవి గార్గ్యవాదుల సిద్ధాంతము లగుటచే

వానిని బూర్వపక్ష మొనర్చుట కంత దీర్ఘవిమర్శనము కావలసి
వచ్చినది. ముందుగ్రంథములో మనమిత్రు లగుబుట్టా శేషగిరి
రావుపంతులుగారిగ్రామ్యవాదసిద్ధాంతము లుండవు. దానిలోనివి
"కాశీపా" గారిసిద్ధాంతములు. ఆంగ్లేయభాషలోఁ "గాశీపా"
గా రాంధ్రమున శేషగిరిరావుగారితరగతిలోనివారు కారు. అది
గాక "కాశీపా" గారి సిద్ధాంతముల బలాబలముల విచారింప
వలసిన యావశ్యకత మన కేమియు లేదు. వానితో శేషగిరి
రావుపంతులుగారికే సంబంధము లేనప్పుడు మన కేటి సంబం
ధము? వీరియాంధ్రీకరణము మాత్రమే ననుసరించి యున్నదో
లేక దానిలోనియభిప్రాయములను వీరు సరిగ గ్రహింపక పోవు
టచే భిన్నముగ నున్నదో చూచుటయు నాంధ్రలోక మిదివఱ
కెఱుఁగనినూతనాభిప్రాయములను నవనవాదర్శముల నాంగ్లేయ
భాషాపరిచయశూన్యులగునాంధ్రుల కెంతబాగుగ వెల్లడించిరో
చూచుటయు మొద లయినసంగతులుమాత్రమే మనము కని
పెట్టఁదగినవి. ఈమాత్రపువిమర్శనము దీర్ఘమై యుండ దని నే
ననుకొందును." అందుపై మఱియొకరు "ఆమాత్రపువిమర్శన
మైన సమగ్రముగఁ జేసినయెడల దీర్ఘము కాక మానదు.
దీర్ఘవిమర్శనమును వ్రాయుటలో మనపరిశ్రమోజకత్త యేదో
యున్నదని గర్వపడుట తప్పు. అక్షరాక్షరమునకు నట్టియవ
కాశముల ననేకములఁ గల్పించి వ్రాసిన శేషగిరిరావుపంతులు
గారి పరిశ్రమోజకత్తను గొనియాడ వలయును. ఈవిషయ మై
మాత్రము వారిశక్తి యద్వితీయము. విమర్శనము దీర్ఘము

కాక తప్ప దనుకొందును. ఏనుఁగుచర్మమును సాపుచేయుట కెన్ని యిసుకకాగితములు కావలయును?'' అని పలికిరి. ఎటు లైనను సంక్షేపముగనే విమర్శింతము. స్థాళీపులాకన్యాయముగ నొకటి రెండంశములుమాత్రిమే విమర్శించి వీథిని బాఱ వైతము. బట్టనూలు నూఁలో నూటయేఁబదియో తెలిసికొను టకుఁ బదునాఱు మూళ్లుగూడఁ బరీక్షింప వలయునా? నడిమి వెలితి యున్న దేమో యడుగుకమ్మ్రి సరిగ నున్నదో లేదో చూచి విడువఁ గూడదా? తీర విమర్శింతు మని యంటిమి కాన మూఁడునాల్గుముఖ్యాంశములను విమర్శించి మొక్కఁ తీర్చుకొందము.' అని మఱియొకరు పలికిరి. ''సరే'' యని యందఱు సమ్మతించిరి.

కవినిగూర్చియుఁ, గవిజీవితమునుగూర్చియుఁ, గవికాల మునుగూర్చియుఁ, గవి పుట్టినశాఖనుగూర్చియుఁ, గవియొక్క జాతిని గూర్చియు, సామాన్యముగ మనుష్యత్వమునుగూర్చియుఁ గొన్ని ముఖ్యాంశములను గవి రచియించినకావ్యమునుబట్టి తెలిసి కొనవచ్చు నని కాశిపాగారిసిద్ధాంతము. కావ్యమందలి కేవల శబ్దార్థములనే గ్రహించి యామోదించి యూరకుండుటకంటెఁ బైనిచెప్పిన ముఖ్యాంశములను సాధ్య మైనంతమట్టునకు గ్రహించుట యుత్తమ మైనచదు పని వారియభిప్రాయము. కావ్యముతోఁ గవికిఁ గాలమునకు, శాఖకు, జాతికి, మనుష్య త్వమున కున్నసంబంధములను, సంబంధసంబంధములను సందు వలనఁ దెలియఁ దగినముఖ్యాంశములఁ దెలిసికొనుటకుఁ దగిన

కొన్ని సాధనములఁగూడ వారి "Literary Interpretation of Life" అనుగ్రంథమునఁ ''గాల్‌షా'' గారు విపులముగఁ జర్చించిరి. ఇట్టిసంబంధము వారు కొత్తగఁ గనిపెట్టినదికాదు. దానినిగూర్చి వారు కొత్తగఁ జెప్పునదికూడ నేదియు లేదు. ఈసంగతినే వారు వారిగ్రంథోపోద్ఘాతమున నిట్లు వ్రాసిరి.

"It is no new proposition that literature is a revealer and interpreter of human life. Nor at this day is it likely that anything very original can be said about it" ఇది విశిష్టాద్వైతమతసంప్రదాయానుసారముగఁ గేవలనైచ్యాను సంధానపద్ధతిపాదక మగుమాట కాదు. అటు లైన నీగ్రంథ మును వా రేల వ్రాయ వలసివచ్చిన దని మాపాఠకులు ప్ర శ్నింపవచ్చును. ఆప్రశ్నకుత్తరమును వా రే యిట్లు సెలవిచ్చిరి.

"There is perhaps room, however for an orderly and comprehensive statement of the principles involved and for some practical suggestions as to how we may discover man in that which he has written." ఈయుద్దే శముతోడనే వా రీగ్రంథమును రచియించిరి. ఈగ్రంథమును వా రెనిమిదిముఖ్యభాగములుగఁ జేసిరి. వానిని విషయసూచిక నుండి యూదిగువ నుదాహరింతుము.

1. The Book and the Man.
2. Literature as an outgrowth of life.
3. Literature as a revelation of life.
4. Literature and Personality.

5. Literature and the age
6. Literature and the Race.
7. Literature and Nationality.
8. Literature and Humanity.

ఈ "యాట్ పాళీబంగాళా" నే యాంధ్రీవస్తుసామగ్రి తోనిట్లు బు. శే. గారు తిరుగ నిర్మించినారు. దానిపట మీ దిగువను వ్రాయు చున్నాము.

I కవికావ్యపరస్పరసంబంధము.
II కావ్యము—మానుషజీవితము.
III కావ్యము—జీవిత ప్రతిబింబనము.
IV కావ్యము—కవిబ్రీహ్మ
V కావ్యము—అది పుట్టినకాలము.
VI కావ్యము (a) మానవకుటుంబమందలిశాఖాభేదములు
(b) జాతీయతత్వము.
(c) మానుషత్వము.

మాత్యకలోని "Outgrowth, Revelation, Personality" అను నాంగ్లేయపదములకు సరియగునాంధ్రీపదములు మనమిత్రులకు లభింప లేదు. "Outgrowth of life" కు "మానుషజీవిత" మని యర్థము వ్రాసినారు. ఇది సరిగ లేదు. "Revelation" కుఁ బ్రతిబింబన" మని వ్రాసినారు. "Reflection" కుఁ "బ్రతిబింబన" మని యర్థ మున్నది. కాని యాశబ్దమునకే లక్షణచే Revelationకున్న యర్థము చెప్పెద

మని మనమిత్తు రి లంను రే మో? ఎటు లైనను స్పష్టముగను సుబోధముగను లేదు.

ఇక మొదటియధ్యాయములో సచ్చటచ్చట విమర్శిం తుము. అది కవికావ్యపరస్పరసంబంధమునుగూర్చినది. 'క్రాపా' గారిగ్రంథములోనిపరిథమాధ్యాయమునందలి యారంభపంక్తు లనుగొన్ని యిచ్చట నుదాహరించు చున్నాము.

Our first and most natural interest in a work of art depends upon its own intrinsic beauty and power. Before the Venus of Milo or the Elgin marbles, we bow ourselves in wonder and admiration at the divine beauty of the human form made perfect in stone. Contemplating some affecting picture of the crucifixion, we are lost in a rapture of love and pity as we gaze upon the supreme agony of the Son of God. Entering a great Gothic cathedral, we feel the influence of its mysterious gloom, are charmed by the potent spell of its mingled majesty and beauty, yield ourselves instinctively to the deep emotions of religious awe. Listening to a sweet or solemn music, we can oly "consider and bow the head". In the first moments of such an experience, we are possessed by the work itself. Not until afterwards do we stop to consider the inspired genius, the religious favour, the deep life resources from which such creations are sprung.

పైపంక్తులయందలియభిప్రాయము సంతయుఁ దొమ్మిది పంక్తులలో శ్రీపంతులుగారు సంక్షేపముగ వ్రాసినారు. సంక్షేపమున కై మేము విచారించువారము కాము. దాని నీదిగువ నుదాహరింతుము.

"భగీరథునిప్రార్థన మన్నించి ఆకాశగంగ తలమోఁద దింపడమునకు సిద్ధపడ్డశివునిపటములో కనబడేగాంభీర్యము, ప్రాచీనదేవాలయములోపలికి పోయినప్పుడు కలిగేభక్తి, త్యాగరాయలగీతములు విన్నప్పుడు మనస్సును ముంచివేసే ఆనందము మనకు అనుభవమే. ఈఅనుభవము విమర్శించితే రెండువిధములుగా ఉంటుంది. మొట్టమొదట ఈపటము ఈదేవాలయము ఈగీతము మాత్రమే మనస్సును ఆకర్షిస్తవి. వీటిలో లయమై మనస్సునకు కొంత తనివితీరితే పటము సంకల్పించి సృజించిన బుద్ధిపరిభావము దేవాలయము కట్టినశిల్పకౌశలము కృతిలోఁ ఉన్న గానకళాపరిపూర్ణత మనస్సుకు స్ఫురిస్తవి."

జీవకళ లుట్టిపడురాతివిగ్రహము గాని, చిత్రపటముగాని పురాతనదేవాలయము గాని మనము చూచినప్పుడు నుత్తమ మగుగానమును వినినప్పుడును వెంటనే తత్తదుచితచిత్తావస్థరస గ్రహణశక్తి యున్న మనుష్యమాత్రునకెల్లఁ గలుగును. ఈ యభిప్రాయమును శేషగిరిరావుపంతులుగా రెట్లు చెప్పిరో చూతము! "శివునిపటములో కనపడేగాంభీర్యము ప్రాచీనదేవాలయములోపలికి పోయినపుడు కలిగేభక్తి త్యాగరాయగీతములు విన్నప్పుడు మనస్సు ముంచివేసే ఆనందము మనకు అను

భవమే.'' అని చెప్పినారు. గీతములు వినినప్పుడు డానందము మనలోఁ గలిగినది. దేవాలయదర్శనమున భక్తి మనలో గలిగినది. శివునిపటములోఁ గనఁబడేగాంభీర్యము! ఎవరిలోఁ గలిగినది? మనలోఁ గలుగ లేదా? మనలోఁ గలుగనియెడల మన కనుభవమేయని యేల చెప్పిరి? మనలోఁ గలిగినయెడలఁ బటములోఁ గనఁబడ నేల? పటములోను మనసులోనుగూడఁ గలిగెనా? అటులే పూర్వీనదేవాలయములోను మనలోను గూడ భక్తి కలిగెనా? సరే? ఎక్కడనో యొక్కచోటఁ గలిగినది—కలుగ లేదు. కలిగినంత కలిగినది. పూర్ణము లేనిది కలుగ లేదు. కలుగదు. దీనిని గూర్చి తగ వెదుకుఁ గాని ''గాంభీర్య మ'' న నర్థ మేమి? లోతుఁ కాదా? పటములోఁ గానఁబడినది దేని లోఁతు? ఏదో యొకదాని లోఁతై యుండ వలయును గాని వట్టి లోఁతై యుండదు గదా? దిగఁబోవు చున్న గంగలోని నీరు లోఁతా? మోయఁ దలఁచిన శివునిదయ లోఁతా? గాంభీర్యమున కేమియు నర్థము లే దనుకొందుము. ఏదో విశేషార్థ మున్నట్లు పైకిఁ గనఁబడెనే? అదే మేఁకపోతు గాంభీర్యము!

తరువాతిపంక్తి లోనే ''ఈఅనుభవము విమర్శించితే రెండువిధములుగా ఉంటుంది.'' అని మనమిత్రులు వ్రాసినారు. ఏయనుభవము? దేవాలయాదిదర్శన సంభూత భక్త్యాద్యనుభవము. ఇది రెండువిధములుగా నెట్లుండునో మాకు బోధపడ లేదు. ఈయనుభవము దీనిమట్టున కిది యొక్కటియే. దీనితరువాత మఱియొక యనుభవము కలుగనై యున్నది. ఈయనుభ

వమున కాయనుభవమునకు భేద మున్నది. ఇది పాంచాలికాది వస్తుతాత్కాలికదర్శనమునసే కలుగును.అది యట్లు కలుగునది కాదు.కానియీయాయభిప్రాయము నేమనమిత్రులు ,,మొట్టమొదట ఈపటము ఈదేవాలయము ఈగీతము మాత్రమే మనస్సును ఆకర్షిస్తవి.వీటిలో లయమై మనస్సుకు గొంతతనివితీరితే పటము సంకల్పించి సృజించినబుద్ధిపరిభావము, దేవాలయము కట్టినశిల్ప కౌశలము, కృతిలో ఉన్నగానకళాప్రవీణత మనస్సుకు స్ఫురిస్తవి. అని వ్రాసినారు. ఇవి తమయంతఁదామ భక్త్యానందాదులవలె స్ఫురించనవి కావు. రసగ్రహణశక్తి యున్నజనులందఱకు నానందాద్యనుభవ మప్రయత్నముగ సిద్ధించును.అప్రయత్నముగనే కాదు. ఆయనుభవ మాఁపుకొనిన నైన నాఁగదు. కల్లలోహితాస్యునకుఁ గాగితపుఁబామ గఱచిన నైన మనసు మెత్తనివాఁడు కనులొత్తుకొనక తీరఁడు.కాని రెండవయనుభవ మట్టిది గాదు. అది రసగ్రహణశక్తితోఁ గాక విమర్శనశక్తితో సంబంధించినది.త్యాగరాయల ,,తనవారితనము లేదా,, యను కృతివిని కళ్లెపిరాంపిళ్ళగారు చెప్పినట్లు ,తనత్వ'మును మఱచిన జనులలో బేగడకు రాగస్వర మేమి? అది యేమేళకర్తలోనిది? దానిగతి యెట్టి దనువిమర్శనమునకు లోనై కృతిలోనిగానకళా ప్రవీణతను గనిపెట్టువారు రూపాయ కొకపై సయొరవడి నుందురేమో? మొదట ,,మనస్సును ముంచివేసినఆనందము,,నశించిన తరువాతఁ గాని యీవిమర్శనము కలుగదు. అందుచే రెండవ యనుభవము ప్రయత్నపూర్వకముగఁగాని రాదు.ఆయభిప్రాయ

మును వెల్లడిచేయుటకే ,,కాశిపా'' గారు In the first moments of such an exeperience, we are possessed by the work itself. Not until afterwards do we stop to consider the inspired genius, the religious fervour అని వాశిసినారు. మొదటీయనుభవముపిషయ మై We are possessed by the work itself అని చెప్పినారు. అక్కడ మన యత్నము లేదు. రెండవయనుభవపిషయమై not until afterwards do we *stop* to consider &c. అనిప్రాసినారు.ఇక్కడ బ్రియత్న మావశ్యకము. కాలుదొక్కుకొని నిలువఁబడి మనసున కదివఱకుఁ దగిలినయూఁపులాటల నాఁపుకొని బుద్ధిని బ్రేరేచి ప్రియత్నింప వలయును. ఇది సామాన్యప్రియత్నము కాదు. సామాన్యజనులకు లొంగునదియుఁ గాదు. కావున ,,మనస్సుకు స్ఫురి స్తవి'' యని మనమితుర్రిలు వ్యాకరణమును ధారాళముగ వదలిపెట్టినట్లే వదలిపెట్టుఁదగదు. అంతయే కాక ,,ఈయనుభవము విమర్శి స్తే రెండువిధములుగా ఉంటుంది.'' యనుట సరిపడదు. ఈయనుభవ మెప్పుడు నొక్కవిధముగానే యుండును. కొందఱజనులకు రెండవయనుభవము కలుగనే కలుగదు. ఇచ్చట సనుభవములు రెండుఁ దేని కది వేఱు. రెండు నొక్కకాలమునఁ గలుగునవి కావు. ,,అనుభవ మొక్కటి. అదే రెండువిధములుగా ఉంటుంది'' యని చెప్పుట యొప్పని చెప్పుటకు మన సొప్పకున్నది.

తరువాత నొకచిత్ర మైసయూంధ్రీకరణపద్ధతి యిదిగో "From this point of view'' అనుమాటలకు ,,దీనిదృష్టికి''

నని మామిత్కులు తెలిఁగించినారు. "Foreword" కు ముందు మాట యని వెనుక వాక్సిరి. దీని కిప్పు డిట్లు వాక్సిరి. వీరి యాంధ్రీకరణపద్ధతి నే మన వచ్చును ? ఈపద్ధతినిగూర్చి పరిథమభాగములో విపులముగ విమర్శించియుంటిమి. కావున నిచ్చట సంక్షేపముగ నాల్గుమాటలు మాత్రమే చెప్పుదుము. ఈయవకతవక యాంధ్రీకరణమునుగూర్చి యెంత చెప్పినను జెప్పఁదగినదే. ఎన్నిమాఱులు చెప్పినను జెప్పఁదగినదే. "The bar is full in Coconada" అనఁగఁ "గాకినాడలోఁ గట్టి పూర్తిగ నున్న" దని వాక్యువాఁడు మెదఁడున్నవాఁడన వచ్చునా ? "They headlong rushed into the field" అనఁగ "వారు పొలములోనికిఁ దలపొడుంగుగఁ బరుగెత్తిరి" అని వ్రాయునాతని తల మట్టితల యనుట కే మైనసందేహ మున్నదా? "The bride and the bridegroom are enjoying their honey moon" అనఁగ "పెండ్లికూఁతురు తనసేవకునితోఁ దేనెచంద్రు ననుభవించు చున్న" దని వాక్యునాతఁ డెట్టియాతఁ డని చెప్పఁగలము ! "Pen-man" అనఁగఁ "గలము మనిషి" యని "Post master" అనఁగ "స్తంభగురువుగా" రని వాక్యుఁదగునా? "The long and the short of the story" అనఁగఁ గథ పొట్టిపొడుగు లని వ్రాయఁదగునా? "They made both ends meet" అనఁగ "వారు కొసలు రెంటిని గలియఁజేసి" రనవచ్చునా!

కవి యంతటఁ బొడుముడబ్బి పై ముమ్మాఱు టొకా
యించి యీదిగువపద్యమును జదివెను.

మగఁడుమనిషి యాతఁడు తన ♦ మనువుగొట్టి
మురళి వెలిఁగించె దుమికెను ♦ బొగలు పైకి
మొయిలుమాసికను బటాణి ♦ పుంజు గాంచి
యవనిభవదుస్తులో బోగ ♦ మాటలాడె.

ఇట్లు చదివి దీనికర్థ మేమని యడిగెను. ఈపద్యమును మఱియొకసారి చదువుఁడని సభవా రాతని గోరిరి. ఆయన తిరిగి చదివిరి. ఎవ్వరికిని దీనియర్థము స్ఫురింపలేదు. వృథగ శ్రమ మొంద నేల యని "దీనియర్థ" మేమని కవినే సభవా రడిగిరి. అంతటఁ గవి యిట్లు చెప్పెను. నేను Matriculation classలోఁ జదువుకొను చుండఁగా నాంగ్లేయభాషలోఁ గవితను జెప్ప వలయు నని మిక్కిలికోరికతో నుండువాఁడను. ఆభాషలోనీ ఛందస్సు నటు నిటు కొంత సేర్చికొని వచ్చియు రానిమూట లతో ని ట్లొకపద్యమును జెప్పితిని.

The husbandman he struck his match
And lit his pipe. Up jumps the smoke
Tbe peacock, seeing the cloudy patch
Dances in his majestic cloak.

మనమిత్రులు విపరీతభాషాంతరీకరణపద్ధతి నిప్పుడు దీనిని దెలిఁగించితిని. అని చెప్పి యూరకుండెను. మాత్మకఁ దగినట్లే యాంధ్రీకరణ మున్న దని మిగిలినవారు నవ్విరి.

"అతనిఊహాపోహలే తనగతికి మార్గము లై యున్నం దున కావ్యకన్యకకు తండ్రిపోలికలు ఉండడము సహజము" అని మనమిత్రులు వ్రాసినారు. "ఊహాపోహలు" దీని కర్థ మేమి? ఇది ప్రత్యేకశబ్దమా? సమాసమా? ఊహాపోహ లన నే మని మాలో నొక్కరు కవి నడిగిరి. ఉచ్ఛ్వాసనిశ్వాసము లని యాతడు పరిహాసముగ బలికెను. మాసభలో విసరు చున్న మోఘ్రదేశపుమంగలి యామాటలను విని "కవిగారు చెప్పినది సరి కాదు. ఊహాపోహ లనగా నుత్తరదక్షిణా" లని చెప్పెను. అందఱు తెల్లబోయిరి. "నీ కెట్లు తెలియు" నని మాలో నొక్కరు మంగలి నడిగిరి. వా డీకథను జెప్పెను.

"మామేన త్తకు బిమూచిజాడ్యము. వొచ్చినప్పుడు ఘూటం నిల దని మామేనమామ రొఘునాథబెహరా నేను కిందకి దింపేస్తూ నేను తూర్పుపడమరగా నామెను పెట్టబోగా "అరే! ఊహాపోహ లకక్కరలేదట్రా" యని బిగ్గరగ నామేన మామ కేకవేసెను. అప్పు డుత్తరదక్షిణాలకు పండబెట్టితిమి. అప్పణించీ ఆమాట నాచెవిలో ఆమతోనే వుంది."

ఈకథను విని కొందఱు నవ్విరి. మిత్రమా! సాహిత్య సామగ్రి లేకుండ గ్రంథము వ్రాయనేల? ఏనలితొలిపదములనో కూర్చి వ్రాసికొనక సంస్కృతపదములఁగూడ దానిలోఁ దగులఁ బెట్ట నేల? విమర్శకులచేత నిందల నొంద నేల? పడినది కాయ కష్టము—చేసినది శబ్దహత్య—అనుభవించిన దల్లరి. ఎందుల

కోక్షోభము ? ఆమ్నాయర్షులుమొదలుకొని యీఖనికులవఱకు ''నూహాపోహా''లని యెవఁడైన నెచ్చటనైనఁ బ్రయోగించెనా? ఎవ్వనికి లేనిపాండిత్యము మీ కెందులకు ? సంస్కృతవ్యాకరణము కూడ సంహరింపఁబూను కెందులకు? ఎటువచ్చినను నే పాణ్డిత్యుఁడో యేయపాణ్డిత్యుఁడో మఱెవఁడో యేతొందరచేతనో యే తెలివిలేమిచేతనో యెప్పుడో ''ఊహాపోహా'' యనినాఁడనియా? అదియా మీ కున్నయాధారము? మఱియొకయప్రాజ్ఞుఁడో యపాణ్డిత్యురాలో ''ఊహోపోహా'' లనఁగ నది మఱియొకనికి నాధార మగునా? ఇది తప్పనుటకుఁ గాని యది తప్పనుటకుఁ గాని మీ కేమిప్రమాణము? ఈయసంబద్ధతనుగూర్చి మొదటిభాగములో విపులముగ విమర్శించియుంటిమి కాన నిట నింతటితో విరమింతుము. కాని ''అతని ఊహాపోహాలే తన గతికి మార్గము లైనందున &c.'' అనువాక్యమునకుఁ గాణాదగారిమాత్మక యెట్లున్నదో చూతము. Quickened with the life and informed with the spirit of its creator it can never lose the significance of its heredity, అని యీయన వ్రాసినారు. ఈవాక్యములో నూహాపోహార్థ మిచ్చుశబ్దము లేవి? ఆంగ్లేయవాక్య మెంతసొగసుగ నున్నది! ఆంధ్రీవాక్యములో Life, informed, spirit అను మూఁడుమాటలకు గలసారస్యమంతయుఁ జచ్చినది. ఆంధ్రీములో నెట్లున్న నాంగ్లేయమునఁ బండితు లనిపించుకొనిన మామిత్రుల కీయసందర్భమేలకలిగెనో చెప్పఁజాలకున్నాము.

"కవి తనమూలధనంగా ఎంచేఅభిప్రాయములూ, ఆశయములూ, కృతిలో ఇమిడ్చిఉన్నా ఈకృతిమాత్రము, ఆచందార్కముగా నిలిచిఉండి కోటానకోటులను సంతోషపెట్టడానకు చేసినదికాని కవితోనే అంతరించిపోవుటకు ఉద్దేశించినది కాదు" అని మామిత్రులు వ్రాసినారు. శేషగిరిరావుపంతులు గారి యభిప్రాయములు నాశయములు చూడగా రా. సా. గి. రా. పంతులుగారి "నక్కా—గాడిదా" జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఈదీర్ఘను లీప్లుతము లెందులకు? "పిల్లిని వర్ణించి వ్రాసేవ్యాసములకు నీవ్యాసములకు భేద ముండక తప్ప" దని మామిత్రులు ముందుమాటలో వ్రాసిరి. కాని యీవ్యాసములో నింతింతతోడక లుండుటచేత బిల్లివ్యాసముక్కంటె నిది భిన్నముగ నగపడుట లేదు. ఈస్వల్పాంశమున కేమిగాని యిదియేమి? "కవి తనమూలధనంగా ఎంచేఅభిప్రాయములూ, ఆశయములూ కృతిలో ఇమిడ్చిఉన్నా కృతిమాత్రము——— కవితో అంతరించిపోవునది కాదు." అనివ్రాసిరేల? "ఉన్నా" అనగ "నున్నప్పటికి" అని యర్థము. కావున "ఉన్నా"యను దానితరువాత వచ్చువాక్యభాగము "ఉన్నా"కు బూర్వమున నున్నవాక్యభాగమునకు వ్యతిరేకముగా నుండవలయునుగాదా "ఆతడు తిట్లుతినుచున్నా బాగుపడ్డాడు కాడు.," "ఆతడు డెంత ముందుపుచ్చుకున్నా అతనికి రోగంకుదరలేదు.," అను నీరెండు వాక్యములలో బూర్వాపరవాక్యభాగాన్యోన్యవ్యతిరేకము స్పష్టముగ గనిపించుచున్నది కాదా? కావున మనమిత్రుల

వాక్యములోఁ గూడ నట్టివ్యతిరేక ముండవలయును గాదా? ,,ఇమిడ్చి ఉన్నా, అంతరించిపోవునది కాదు,, అనుటలో నేమివ్యతిరేకము కలదు? ఉన్నట్లు కనఁబడుట లేదు. అయినను దొందర యేల? దీనికి మాత్సర్యములో నేమున్నదో చూతము.

"Truly, a good book is the precious life blood of a master spirit, but in the book this life blood of the master spirit is embalmed and treasured upon purpose to a life beyond life,, అని కాళిపాగారు వ్రాసినారు. ఈ వాక్యములోని ముఖ్యము లైనమాట లైనను గాళిపాగారివి కావు. వానిని వారు మఱియొక చోటనుండి యిట సంగ్రహించి నారు. ఎటులైనను హారియభిప్రాయ మిది. ఉత్తమగ్రంథము Master spirit యొక్క Precious life blood అయియున్నది. కాని పాఠకులారా! కొంచెమాలోచింపుఁడు. ,కాని' యనునది కాళిపాగా రిచ్చటఁ బ్రయోగించినారు. ఇచ్చట నేల ప్రయోగింపవలయు ననఁగా:—ఉద్గ్రంథమును Precious life blood అని చెప్పియున్నారు. కాని యా Life blood అనునది Master spirit తో సంతరించిపోవునది. కాని యొక్కనిమేషమైనను నిలువయుండునది గాదు. అట్టిస్వభావము కలదిగావుననే యది book లో Embalm చేయఁబడి life beyond life కు నిలువ యుంపఁబడినదని కాళిపాగారు వ్రాసినారు. ఈస్థలమున నుంచిన ,కాని' ని మాయాంధ్రకవిగారు embalmed అనుచోటి కీడ్చి వేసినారు. అందుచేతనే ,,ఇమిడ్చిఉన్నా" అని వ్రాసినారు. ఇది

తప్పని చెప్పక తప్పనిదగుటచే జెప్పవలసివచ్చినది. ఆంగ్లేయ వాక్యములో నొకచోట Precious అని మఱియొకచో "treasured up" అని యుండుటచేత "మూలధనంగా" అని మకిక్కి మకిక్కిగా నాంధ్రీమున వ్రాసినారు. కాని వాక్యాభిప్రాయమును వారు బాగుగా నెఱిఁగి వ్రాసిన ట్లగపడదు. మనుష్యుఁడు మరణించినతరువాత మూలధన మంతరించుట యెచ్చటనున్నదని మామిత్రులు చెప్పఁగలరు? మనుష్యుఁడు మరణించినపిమ్మట మనుష్యుఁడు కాలుట యాచారముగ నున్నదిగాని యాతనియిల్లు గాలుట యాచారముగ నున్నదా?

తరువాత:—"సారస్వతమునకు అనన్యాశ్రయ మైన జీవితము కలదు అంటే మనఆశయములకున్నూ, అభిప్రాయములకున్నూ అభిలాషలకున్నూ నిత్యజీవనము కలదు అన్నమాట,, అని మామిత్రులు వ్రాసినారు. ఇచ్చట "ఆశయములకునూనూ, అభిప్రాయములకునూనూ, అభిలాషలకునూనూ,, అని పూర్వసంప్రదాయానుసారముగ వ్రాయక యీయేకార్థక మగునకారాది శబ్దత్రయమును కవనీనాథు లశ్వములకువలెఁ దోఁకలు గోసినారు. అక్కడఁ బెంచుట యేల? ఇక్కడఁ ద్రెంచుట యేల? ఆక్కడ మండన మేమి? ఇక్కడ ముండన మేమి?

తరువాత:—"ఇట్లేప్రతివాక్యములోనూ ఏదో ఒకఅభిప్రాయమో అభిలాషో ఆదర్శమో ఉండి ఎల్లప్పుడూ హృదయములను ఆకర్షిస్తూ కావ్యమునకు అవిచ్ఛిన్నమైనపరివృత్తి సమకూర్చుతుంది. కేవలము బుద్ధిపరిభావమువల్ల ఊహించి కల్పిం

చినపాత్రలు మనలో అనేకులకన్న ఎక్కువకాలము జీవించు తవి.'' అని మామిత్రులు వ్రాసినారు. ఈవాక్యములే యాం గ్లేయమున నిట్లున్నవి. "In the book some potent idea or affecting emotion maintains an active force; some creature of the imagination lives a life more lasting and scarcely less real than the actual life of man" అని కాళిపాగారు వ్రాసియున్నారు. ఈవాక్యములకు మామిత్రులు చేసినయాంధ్రీకరణము సమంజసముగ నున్నదని సంతసించు చున్నారము. కాని వారిగ్రంథమున నీయాంగ్లేయ వాక్యములకుదిగువనున్న వాక్యములనుఁ గూడ సరిగఁ దెలిఁగింపక మామిత్రులు తమసాహిత్య పరికర్షమును గనఁబఱుచుటకుఁ గొంతపరియత్నించినారు. ఈవ్రాఁత సందర్భముగ నున్నయెడల సంతోషింపవలసినదే. అట్లు లేదని చెప్పుటకు మాత్రము విచారింపవలసివచ్చుచున్నది. ఎట్లున్నదో చెప్పుటకు మాపాఠకులనే మధ్యస్థులుగ మేము కోరుకొనెదము. ఆవాక్యముల నీకిందనుదాహరింతుము.

''వసుధినీపరివరాఖ్యులు గిరికావసురాజులు తెలుఁగు వారిహృదయపరిపంచమందు నేటికిన్ని జీవించి ఉన్నారు. వీరు చిరంజీవు లనడానకు సందేహ మేమి? ఆపాత్రలు ఆయాకవులు కల్పించినదివ్యమైనవాక్కాయములలో అవతరించి తమతమ భిన్నస్వరూపములచేతను భిన్నస్వభావములచేతను తాము చరించిన కావ్యపరిపంచమునకు భిన్నత్వము కలిగించినవి.వసుచరిత్ర

కొంతవఱకు మనుచరిత్రను పోలినదే అయినా వసుచరిత్ర చదివి మనుచరిత్ర అని ఎవ్వరునూ భ్రమపడరు. సాదృశ్యముండిన్ని త్వమును పోగొట్టదు. మనిషిని పోలినమనుష్యులు లేరా? అట్లే గిరికావనాధినులకు కొంతపోలిక ఉన్నా గిరిక గిరికే వనాధిని వనాధినే. వీరికి జీవము ఉన్నంతకాలము మనస్సులను వశము చేసుకొందురు. చిత్తవృత్తులను పురికొల్పుదురు. నడతలను అనుభవములను మార్తురు. మనుచరిత్ర చదివేటప్పుడు కలిగే అనుభవము వేరు. భారతమందే యుద్ధపంచకము చదివేటప్పుడు కలిగేఅనుభవము వేరు. శాంతిపర్వము చదివితే కలిగేఅనుభవము వేరు. సారంగధరనాటకము చూచినప్పుడు పొందే అనుభవము వంటిది ప్రహ్లాదనాటకము చూచినప్పుడు పొందేది కాదుగదా. ఇట్లు కావ్యములు మనఅనుభవములను అనేకవిధములుగా మార్చుతవి.''

ఇది! ఇది విద్వదుపన్యాసము! రసగ్రహణపాండితీబడబడ! సారస్వతస్వర్ణనూపురఝుణఝుణ! సెబాస్! ఈమాటలు వినగనే మాలో నొక్కరు తుళ్ళిపడి యొక్కత్తటికాలము సభాసదులవంక దేఱిపాఱజూచి యిట్లనిరి. ''సరిగ నిట్టిముపన్యాసమే నే నొకచోట వింటిని. జ్ఞప్తికి తెచ్చుకొని యిప్పుడే చెప్పెద'' నని యిట్లు చెప్పిరి.

''నేనీసదుమ గాథామాంతరమునకు బోవుట మీరందఱకు తెలిఁగినదియే. అచ్చట నొకసతీమునఁ గారణాంతరమున నొకబాలబ్రాహ్మణసంతర్పణ మయ్యెను. అట భోజనసామగ్రిని

వంటవారి కిచ్చి లెక్క ప్రాసికొనునుద్యోగియొద్ద నేనుండునింటి తాళముంటచే నేనెటనుండియో యట కాతాళముకొఱకు వచ్చితిని. అచ్చటఁ గ్రొత్తగవైచినపందిరిక్రింద నంగవస్త్రము పైని సుఖాసీనుఁడైనబ్రాహ్మణుఁడొకఁడు నాసికామూర్ణనిర్ణిద్రోపదేశముద్రాభదుర్దినై యిట్లు చెప్పుచుండెను. అదివఱ కేమిచెప్పెనో నేనెఱుఁగనుగాని నేను లోపలికి వెళ్ళఁగనే యిట్లనుచుండెను. ‘‘లెక్కను కిందుమూదుచేసింది పాకశాస్త్రమే. తొమ్మిదికంటె ఆరెక్కువనిపించింది పాకశాస్త్రమే. కలము కంటె గరిటెక్కువనిపించింది పాకశాస్త్రమే. మన ఆఱురస ములూ అచ్చాచిలుకులు. ప్రత్యక్షరసాలన్న యివే. ఆంధ్రద్రావిడ కర్ణాటమహారాష్ట్రములేయాళాదులహృదయములలో నేటికిన్ని నలభీములు జీవించి ఉన్నారు. వీరు చిరంజీవు లనడానకు సందేహ మేమి? వారి హస్తవిశేషములతో నమృతఘుటిక లైపోయిన తోటకూరబచ్చలకాడలు శాకరాజము లనడానకు సంకోచ మేమి? కాడత్వంలో తోటకూరకాడ బచ్చలకాడలాగే ఉన్నా తోటకూరకాడ బచ్చలకాడని యెవ్వరున్నూ భ్రమపడరు. సమానత్వంచేత భేదతనం పోయేది కాదు. కూరనుబోలిన కూరలు కొట్లుండవచ్చును. అట్లే తోటకూర బచ్చలకాడదన్న యమునకు ఎంతపోలిక ఉన్నా తోటకూరతోటకూరే. బచ్చల కాడ బచ్చలకాడే. ఇవి లేతముదురు మధ్యావస్థలలో కవిద్వయం వారిపాకంవంటి పాకంలో పడితేమాత్రం నాలుకలు నుఱ్ఱూట లూరిన్నవి. ఉదయపర్వతులకు పోర్తిన్నహిన్నవి. మందాగ్ని

వత్తి నెగసనదోస్తవి. బచ్చలకాడ వడేసి సములుతూంటే కలిగేమజా వేరు. పప్పేసినపనసకాయకూరమజా వేరు. ఈపనస కాయే ఆవపెట్టితే అదోతమాషా. కాకరకాయరుచి దోసకాయకు రాదు. ఇట్లేరుచులనేకములు. వేరుకూరలు వేరురుచుల గలిగించును. నాలికమాత్రం వకటి. నాలికకున్న జబరదస్తి బుద్ధికిలేదు. ఎందుచేతనంటే నాలిక రేగినచోటమాత్రం బుద్ధి తొంగిచూడడానికైనా సావకాశంలేదు. అందుచేతనే కాదా ఆదిక్కుమాలినవాడిమాటలు నమ్మి ఆరువేలరూపాయలు వాడియెదాన్ని పెట్టానుబాబో—" ఇట్లనుచు నాతడు డాకసిక్కమగ నేడ్చెను. ఈతడే డెవడని నేను నామిత్రుని నడిగితిని. ఇతడు వంటవృత్తిలో సంపాదించిన యాఱువేలును "ఆర్బత్ నట్" లో బోగొట్టుకొనినప్పటినుండి పాప మాలాగైపోయినాడని యాతడు చెప్పెను." అని మాసభ్యులలో నొకడు పలికి యూరకుండెను.

ఎట్లు? "వసుచరిత్ర కొంతవరకు మనుచరిత్రను పోలినదే అయినా మనుచరిత్రను చదివి వసుచరిత్ర అని ఎవ్వరునూ భ్రమపడరు." సెబాస్! వసుచరిత్ర మనుచరిత్రను దేనిలోబోలి యున్నది? కల్పనలోనా? కావ్యశైలిలోనా? గ్రంథవిషయములోనా? ఆకొంతవఱకెంతవఱకో? ఈచీకటిలో బెడ్డవిసరు లెందులకు? 'కొంత' యెంతో చెప్పరా దా? అంత మాలో నొక రిట్లు పలికిరి. 'మనుచరిత్ర యే దో వసుచరిత్ర యే దో యట్టయిన నున్న పేరునుబట్టియే చెప్పవచ్చును. భ్రమమున

కవకాశ ముండదే. అట్టిచో, జదివినతరువాతఁగూడ భ్రిమ ముండునా? ఎవ్వరును భ్రిమపడరు. అని కాంతోక్తగ మన మిత్రు లేల చెప్పవలయును? ఈమాటలపై మఱియొకరు ‘పోలికనుబట్టి భ్రిమపడుట యచ్చటచ్చట నున్నది లెండు. అది బుద్ధినిబట్టికూడ నుండును. న న్నొకసారి చామర్లకోటలో మాకాకినాడన్యాయవాదిగా రే చూచి మాతమ్ముఁడు నన్నుఁ బోలి యుండుటచేతఁ గాఁబోలు ‘మీరు వికారేనా మీయన్న గారా’ యని లోకాతీత మగుప్రశ్నమును నాకుఁ గటాక్షిం చిరి. అందుచే భ్రిమమున కవకాశ ముండవచ్చునేమో’’యని చెప్పినవెంటనే మఱియొకరు నొంతతీవ్రతతో ‘‘ఉండునా? ఉండితీరునా? మనపిల్ల లదృష్టవంతు లై పోయిరి కాని యీపనికి మాలినగ్రిమ్యవాద మే జయించి యుండినయెడల మనబాలు రింకఁబదియేండ్లలో వసుచరిత్రిను జదివి మనుచరిత్రి యని భ్రిమపడియే తీరుదురు. గండము గవర్న మెంటువారికరుణచేఁ గడిచి పోయినది కాని యందుల కింకసందేహమా?’’ యని పలికిరి. తరువాత నెట్లు? సాదృశ్యము భిన్నత్వమును పోగొట్ట’’ దనియా? సెబాస్! శేషసూత్రిములు! పరిపంచజ్ఞానసారపాత్ర ములు! తరువాత? ‘‘మనిషినిపోలినమనుష్యులు లే రా?’’బలే! ఏమివాక్యరత్నములు! ఆణిముత్తెములు! అమృతఘుటికలు! తరువాత? ‘‘వరూధిని వరూధినే; గిరికగిరికే!’’ అఖిలలోకజన శిరఃకంపనకారణశబ్దార్థరసఘాటీ పరిపాటీపాటవ మగునీవింశ శతాబ్దవేదబుక్కు నెట్లుకొనియాడ వలయునో మాకుఁ దెలియ

కున్నది. త్వమేవాహ మ్మనునద్వైతసిద్ధాంతమును శిరశ్ఛేదన మొనర్చి నీవు నీ వే, నేను నే నే, దూడ దూడే, పేడ పేడే, యను ద్వైతమతసిద్ధాంతమును దిరుగ నిలువఁ బెట్టిన దీశేష శ్రుతియే!

కాని యెందుల కీగొడవ యంతయు మామిత్రులు చెప్పవలయును? ఈయూఁకదంపున కుద్దేశ మేమి? సావకాశ ముగ నాలోచింతము. ఈమాట లేవియుఁ గాశీనాగారు వ్రాసి యుండలే దని యిదివఱకుఁ జెప్పి యుంటిమి. ఇవి మామిత్రుల రసనారంగమున స్వయంభువుగ సంభవించినవి. ఈవచనవిభాగ మందలి ముఖ్యాభిప్రాయ మిది. ఉత్తమమైనకావ్యము చవివి నప్పు డెల్లఁ దత్పాత్రములు సత్యములు కానీ కల్పితములు కానీ పాఠకుని హృదయమందు విలక్షణ మగురసోదయ మగును. ఈకావ్యము లనేకము లగుటచే వివిధము లగురసము లుదయించును. ఇంతయే యభిప్రాయము. కావ్యపరిజ్ఞానమును గసఁబఱచుట కై మామిత్రులు కొన్ని కావ్యముల పేళ్ళు చెప్పిరి. అది దీనిలా గనిరి. ఇది దానిలా గనిరి. అది యదే యనిరి. ఇది ఇదే అనిరి. ఇదివే అనిరి. అది వే అనిరి. ఆవేఱున కీవేఱు వేఱనిరి. సమత్వమని భిన్నత్వ మని యిక్కడఁ జెప్పుట కేమికారణము? కావ్యము లెన్నైయేన మనకేమి? రసము లెన్నైయేన మనకేమి? కావలసినముఖ్యాంశ మే దనఁగ నుత్తమ మగుపక్షి కావ్యమందు విలక్షణశక్తి యేదియో యొక్కటి యుండ వలయును. అది జనుల హృదయముల నల్లలనాడించును. ఇంత

వట్టున కే కాశిపాగారి యభిప్రాయము. వేఱు వేఱు కావ్యములు వేఱు వేఱు రసము లుదయింపఁ జేయు నని మామిత్రులు చెప్పఁ దలఁచి యీ గందరగోళమంతయుఁ జేసినారు. పోనిండు చెప్పఁ దలఁచిన యీ యాయంశమును బర్యవసానమున సరిగఁ జెప్పిరే మో చూతము. "ఇట్లు కావ్యములు మనఅనుభవములను అనేక విధములుగా మార్చుతవి." అని వ్రాసినారు. ఈ "మార్చుతవి" యనుశబ్దముతోడ మాకఁ దగవున్నది. వివిధము లగుకావ్యములు వేఱు వేఱు రసానుభవములఁ గలిగించును గాని యొక కావ్య మిచ్చినయనుభవమును వేఱొక కావ్యము వేఱొకయనుభవముగా మార్చదు. మొన్నఁ దిన్న కాకరకాయచేదురుచి యనుభవమును నిన్నను దిన్నకమరక కాయపుల్లరుచియనుభవముగా మార్చదు. ఆరుచియనుభవ ముండును. ఈరుచియనుభవ ముండును. కాని యది యిదిగా మాఱు లేదు. వంట బ్రాహ్మణుఁడు తనతలతిక్కయుపన్యాసమందైన వేఱుకూరలు వేఱురుచులఁ గలిగించు నని చెప్పినాఁడు కాని మనరుచులను మార్చు నని చెప్ప లేదు. బ్రహ్మసూత్రిభాష్యము చదువు చుండ నొకవింత యైనయనుభవము మనసునకుఁ గలుగును. తారాశశాంకవిజయముఁ జదువఁగ వేఱొక యనుభవము మనసునకుఁ గలుగును. కాని యిది పూర్వపు రాగ్యానుభవము మార్చి శృంగారములోనికి దింపిన దని చెప్పఁదగదు. అన్ని యనుభవములు మనసునందు నిలిచి యుండును గాని యీ యాయనుభవము దాసిని మార్చుటచేత నాయనుభవము దీనిని మార్చు

టచేతఁ దుట్టతుద కేయనుభవము లే కుండ మన సుండదు.

"అయ్యా! సొంటి, దయాలు, లవంగాలు కూడ ననుపాన మించితి రేల? ఒక్కసొంటి చాలదా?" యని యొకయను మానపురోగి యొకసంచికట్టువైద్య నడిగెను. "సొంటి కాక చేస్తుందండి. ఆకాక కొట్టియడానికి దనియాలు పెట్టాసండి" యని వైద్యుఁడుత్తరము చెప్పెను. "సరేకాని లవంగాలెందుల" కని తిరుగ రోగి యడిగెను. "దనియాలలో కొంచెము శ్లేష్మ వృద్ధిగుణ ముంది. దాన్ని కొట్టియడానికి లవంగాలు తగిలించాను." అని వైద్యుఁడు చెప్పెను. "మఱి లవంగాలలోఁడుండే పైత్యమునూట యేమి చెప్పారు" అని రోగి తిరుగఁ బ్రశ్నించెను. "ఆమాట వేఱే చెప్పనక్కఱ లేదు. ఆపైత్య మేదో దనియా లే కొట్టేస్తుంది." అని వైద్యుఁడు బదులుచెప్పెను. "దీని దది కొట్టేసి దాని దిది కొట్టేసి ఈరెంటిది మరొహాటి కొట్టేసి మరొహాదాని దీరెండు కలిసి కొట్టేసినప్పుడు ఇఁక మిగిలిం దేది? నాకేమందువ" ద్దని రోగి తనదారిని దాఁ బోయెనఁట.

తరువాత—"కావ్యము నిర్జీవమైనప్పుడు అనగా సహజ మైనకవితాపటిమ అందులో లేనప్పుడు అది మనస్సును ఆకర్షింప లేదు. అట్టిఅవస్థ పట్టినప్పుడు దానికిచిరునామా వ్రాసి బీరు వాలో అట్టడుగున పెట్టవలసినదే—కాని మహాకావ్యములకు ఉద్గ్రంథములకు అట్టిఅవస్థ పట్టదు. అవి నిర్జీవము లవు నని భ్రమపడడము వట్టిభ్రమ." అని మామిత్రులు వ్రాసినారు.

ఈవాక్యములను మొదటిభాగముననే యక్కడిసందర్భమున విమర్శించితిమి. కావున నిట వీని విమర్శింప బని లేదు. కాని యిటు పై విమర్శింపవలసిన వీనిముందటివాక్యములయర్థ మిూ వాక్యముల సాహాయ్యమున మాపాఠకులకుఁ గొంత గోచరించు నే మో యనునాసచే మేమిూవాక్యములఁ దిరుగ నుదాహరింపవలసి వచ్చినది.

తరువాతివాక్యములు:—"ఉద్గ్రంథమునకుబోధజీవము మాధుర్యము సౌందర్యము. బోధకునూ్న కావ్యమునకునూ్న గలసంబంధము పాటకునూ్న గాిమాఫోనుకున్నట్టిది కాదు. శరీరముకున్న ఆత్మకునూ్న ఉన్నట్టిసంబంధమువంటిది." అని మిత్రులు వాిసి యున్నారు. ఈవాక్యముల కర్థము మాకుఁ గ్రాపాగారి గ్రంథసాహాయ్యమునఁగాని విడ లేదు. మన కేదో యామాత్రపుటూహార మున్నది కావున మనము కృతార్థులము కాఁ గలిగితిమి కాని కేవలాంధ్రిసాహిత్యము గలపండితుల కము ప్పెట్లు గడచును? ముందుమాటలో మొదటివాక్యములో "ఈవ్యాసములు మనకాలేజీలలో విద్యార్థులకునూ్న ఆంధ్రి సాహిత్యముతో పరిచయము కలతదితరులకునూ్న ఉపయోగించే నిమి త్తము వాిసినా" నని మూమిత్రులు సెల విచ్చినా రే. ఇత్యాదులలోఁ బడవై చినయీతదితర 'గాంధ్ర' పై నింతపీతి లేకపోవుట యేల? ఏభాషనుండి తెలిఁగించినను వ్రాసినతెలుఁగు గ్రంథము 'తెలుఁగుల'కుఁ దెలియ వలయును గదా! తెలియుట కొఱకే వాిసితి నని చెప్పునప్పుడు మఱింత తెలియ వలయును

గదా ! ఆంగ్లేయమాత్మకయం డే మున్నదో చూతమా ?

"A literary work therefore manifests its vitality by an appeal to men that is direct and immediate in its character. It delights them by its own inherent charm or causes them to thrill with a quick and direct response to its message. The very suggestion of a message may seem to imply that the work of literary art is, after all, only a medium through which, we may come into contact with the human soul behind it. It is that, to be sure, but it is not that alone. The message is not delivered as it were, into a phonograph to be repeated with mechanical iteration. It has been incarnated in a living organism of which it has become the informing soul.'' క్రొపాగా రట్లు వ్రాసిరి. ఇంత వ్రాసిరి. ఫోనోగ్రాపునుగూర్చి వ్రాసినయంశమునకుఁ బూర్వ మన్నియంశములు వ్రాసినగాని యిది బోధపడదు. బోధపడదని వాకైఁగియుండి యే వా రట్లు వ్రాసిరి. వ్రాయు చున్నయంశమేదియో యెఱిఁగియుండి కాపాగారు వ్రాసిరి. కాపాగారు వ్రాసిరి కదా యని శేషగిరిరావుగారు వ్రాసిరి. వారికి వీరికినున్న తారతమ్య మది. అదిగాక 'repeating with machanical iteration' అనుదోషము ఫోనోగ్రాఫునం దుండుటచేత దాని వంటిది కా దని కాపాగారు చెప్పినారు. అవి యన్నియు పదలి వైచి బోధ జీవము, మాధుర్యము సౌందర్యము పాటకునూ్నా

గ్రీమాఫోనునకున్న సంబంధమువంటిది కాదని తంత్రీవార్త బిగింపుతో వాసినయెడల నెవరి కర్థము కాఁగలదు? ఆంధ్రీకరింపవలసినగ్రంథము నామూలాగ్రముగ ననేకపర్యాయము లధ్యయనము సేసి తెలియనియంశములను—తప్పు లేదు—ఎవరిచేతనైనఁ జెప్పించుకొని గ్రంథభావ మంతయు మనసున బెట్టుకొని యది యేవరునను జెప్పినయెడలఁ దనదేశీయులకు బోధపడునో యావరున ననుసరించి తాను స్వకల్పితగ్రంథమును వ్రాయు చున్నా నని నిశ్చయపఱచుకొని వ్రాయ వలయును. అంతే కాని మిడిమిడిజ్ఞానముతో మక్కికి మక్కిగ నాంధ్రీకరించి ‘ఇది కేవల మాంధ్రీకరణము కా’ దని యుపోద్ఘాతములో వ్రాసినవ్రాఁతను నిల్పుకొనుట కై సొంతతుక్కును గొంత నెడ పెడగ నడుమ క్రింద మీఁద గుదిగుచ్చి ప్రాయశ్చిత్తమునకై చేసినపంచగవ్యములాగున నోట నూఁదుసరికి ‘ఛీ’ యను నట్లుగా గ్రంథ మొనర్ప వచ్చునా?

దీనితరువాతివాక్యములు:—‘మనము ఒకసొగసైనపురుషుని చూచి ఆనందించమా? ఆతనిముఖవిలాసములు, శరీరకాంతి, కన్నులలోనిజీవకళ, మిసిమిసినవ్వులు, ఆజానుబాహువులు చూచినకొద్ది చూడవలెననే ఉండును.’’ ఈమాటలు కొంచెము స్త్రీజనసామాన్యము లైనవి. ‘పురుషుని’ యనుటకు బదులుగా నాజానుబాహువులు తీసివైచి ‘‘స్త్రీ’’ నని వ్రాసిన యెడలఁ గడమయంశము లెటు లున్నను మగవానిపరు వైనఁ దక్కి యుండును. అదిగాక కావ్యకన్యక స్త్రీ యే కావున ‘పురు

షుని' బదులుగ ''కాంతను'' అని వాక్రిసిన సమంజసముగనే
యుండును. ఇప్పటికాంతలు తఱచుగ విద్యావతులై యున్నారు.
స్త్రీపురుషస్వభావములను బాగుగ నెఱిఁగి యున్నారు. గ్రంథ
రచన చేయుచున్నారు. పురుషుల నధిక్షేపించుట కవకాశమున
కై వేచి యున్నారు. అట్టిమనసోదరీమణులు ''పురుషులకుఁ
గూడ నీపోఁగాలము కాఁబోలు! అటులైన నీపాటికి వారు రవిక
లను సింగారించుకొని గిరికెలను ధరించి ప్రొయ్యియొద్దఁ గూరు
చుండిన బాగుగ నుండు'' నని వారు మనల నధిక్షేపింప కుండ
నీతప్పను మనమిత్రులు దిద్దుకొనినయెడల సంగరమర్యాదయుఁ
గూడ నిలువఁబడు నేమో? అది గాక మామిత్రులు వాక్రిసిన
యంశములుమాత్ర మేమంతసహజముగ నున్నది? ఎంత
సుందరుఁడగపడిన నైన ''నీతఁ డెవఁడు?ఏపాటిబుద్ధిమంతుఁడు?
ఏఘనకార్యములు చేసినాఁడు?'' అని యెవ్వరి నైన నడిగి తెలిసి
కొనుట యాచార మై యున్నది కాని ''ఈతనితను వెంతతళ
తళలాడుచున్నదో! ఆహా! ఈతనిముక్కు మొద్దుల మూటగట్టు
చున్న దే. ఓహోహో! చెంపకుఁజేరెఁడేసి యేమికన్నులయ్యా!
పండ్లు కనఁబడికనఁబడనట్లు విడివిడనట్లు—ఏమి ''మిసిమిసి,,
సవ్వులయ్యా! అన్నిటిని మించిన యామిసాలు తుమ్మెద
ఱెక్క-లలాగున నింద్రనీలములలాగునఁ జూచునప్పటికిఁ బ్రాణము
లేచి వచ్చు చున్న'' దని తనలోఁ దా ననుకొని, స్తుతించి,
మురిసి, పులకరించి—జలదరించు స్వభావము గలవాఁడు
''ఖోజా'' లలో నైన నుండఁ డని మానమ్మకము. స్త్రీసౌంద

ర్యము స్త్రీకి నచ్చినట్లే పురుషునిసౌందర్యము పురుషునికి నచ్చదు.

తరువాత:—మనమిత్రులకు మనుచరిత్ర యనఁగ మిగుల నిష్ట మైనట్లు కనఁబడు చున్నది. అన్నిగ్రంథములందు నుగూడ నభిమాన మే యై యుండును. గాని పెద్దనగారిగ్రంథ మునందు మహాదరణ మని తోఁచు చున్నది. పెద్దనయందు మామిత్రులు కధికాదర మని చెప్పుట కీయొక్కవాక్యమే చా లును. ,,పెద్దనవంటి మహాకవి ఈనాఁడు ఉండెనా ఈపాటి మన ఊహలు ఆశలూ తెలిపేనాటకము వాగ్దేవుండును.'' అని మామిత్రులు వ్రాసినారు. ఇట్టివాక్యము లనేకము లున్నవి. ఆగ్రంథమం దెంత యాదరణ మున్నను సది యత్యాదరణము మాత్రము కాదు. ఆగ్రంథమును వా రనేకపర్యాయములు చదివి యానందించి యుండ వలయును గాని యిదియేమి? ,,ప్రవ రాఖ్యుఁ డనే బాహ్మణుఁడు వరణావత మనే పట్టణము వసూ ధిని అనేకన్యక కేవలము ఇచ్ఛామాత్రకము లేఅయినా&c.&c'' అని మనమిత్రులు పలవిచ్చినా రేమి? ప్రవరాఖ్యునిగూర్చి, వసూధినిఁగూర్చి మా కేమియు నభిక్షేపణము లేదు కాని ,,వర ణావత'' మేమి? ,,వరణాద్వీపవతీతటాంచలమున'' అని పెద్ద నగారు వ్రాసినారు గదా! అందుచే దానిపేరు ,,వరణావత'' మని మనమిత్రులు వాగ్దేవిరా? దానిపేరు అరుణాస్పదము ,,అరుణాస్పద'' మని పెద్దన్నగారి ,, యిచ్ఛామాత్రక '' మై యుండ ,,వరణావత'' మని శేషగిరిరావు గారి యిచ్ఛామాత్ర

కమా? మనుచరిత్రిను బాగుగఁ జదివి యున్నవారి కీపొరపా
టేమి? అర్థమునఁ బొరపా టుండ వచ్చును; లేక యలంకార
ములోఁ బొరపా టుండ వచ్చును గాని పేరిలోఁ బొరపా టేల
కలిగెనో యని మాలో మే మనుకొను చుండఁగా నొకరుఁ పేరి
లో మాత్రిము పొరపా టుండఁ గూడదా? పేరు తప్పినంత
మాత్రిమునఁ బెద్దన్నగారిపేరికి లోపమా? శేషగిరిరావుగారి
పేరికి లోపమా? మాగాత్రిమమునఁ గొన్ని సంవత్సరములకిం
దట Theistic Conference లోఁ బండిత శివనాథశాస్త్రిగారు
ధారాళముగఁ గొంతసే పుపన్యసించి యూరకుండిరి. అంత
వారిని స్తుతించుట కై కొంద ఱుపన్యాసకీర మెక్కి వారికిఁ
దోఁచినమాటలను శాస్త్రులవారి యాశిక్యమునుగూర్చి చెప్పు
చుండఁగ విశాఖపట్టణమునుండి విచ్చేసిన యొకశూద్రుఁడు,
తానుఁగూడ గొంత చెప్పవలయు నని పీఠ మెక్కెను. ఈయన
చిరకాలము రాజమహేంద్రివరమున నున్న వారు మొట్టమొదట
నసఁగా దాదాపుగ 40 సంవత్సరములక్రిందటఁ బండితశివనాథ
శాస్త్రులుగారియుపన్యాసములను విన్న వారు.వినినవెంటనే తమ
మతమును వదలి బ్రిహ్మమతమును గొన్న వారు. అప్పటినుండి
యు నామతమునసే ప్రిఖ్యాతిఁ గన్న వారు. ఉద్యోగవశమున
విశాఖపట్టణమునకుఁ జన్న వారు. ఆహ్వానమునఁ గాకినాడకు
దయచేసి యున్న వారు. అట్టివా రగువీరు తమయాదిగురువు
గారిని గొనియాడుటకుఁ బీఠమెక్కిరి. ఇట్లు సెలవిచ్చిరి. ‘‘సత్య
మందు బుద్ధి యేమహానుభావునికో—దైవమందు నిశ్చల మైన

భక్తి యేమహాత్మ్యనికో — యే మహానుభావునికస్మదాదులు శిష్యులో — ఏమహానుభావుని నామము లోకప్రసిద్ధమో — అట్టి — అట్టి — ఊ — అని నిమేషమాత్ర మూరకుండి శంకరభట్టని. గోవిందపండితుఁ డని కొత్తక్రొత్త పేళ్లయేటివడిలోఁ గొట్టికొని పోవు చుండఁగాఁ దత్తారకసాధనముగ రా.బా. వీరే శలింగముపంతులుగారు కాఁబోలుఁ బండితశివనాథశాస్త్రినామము నందించిరి. అందుచే నిట్టియిట్టిసందర్భములో, యసందర్భములో, యచ్చటచ్చట నున్నవి కావున నీయంశమును వదలి ముందుసంగతిని విమర్శించిన మంచి దని మందలించిరి.

తరువాత: — ‘‘మనుష్యులవేషభాషలు చూచి మంచి చెడ్డలు ఊహించి కాలము గడుపుకొనేవారే అనేకమంది.’’ అని మా మిత్రులు వ్రాసినారు. ‘‘అనేకమంది.’’ యనిన నేమని మాలోనిశాస్త్రులవారి నడుగఁగ నాయన యున్మత్తశాల (Lunatic Asylum) అని యర్థము చెప్పిరి. అనేకు లగుమందులు దీనియందుఁ గాఁ గా నిది ‘ యనేకమంది ’ యని యింకే మే మో సంస్కృతముసఁ జెప్పిరి. ఇట్టి యసాధ్యప్రయోగము లింక మనమిత్రునిగ్రంథమం దనేకము లున్నవి. ‘స్వల్ప వెల’ అనేక తెగలు, భార్యాబిడ్డలు, ఆదరఅనాదరణలు, ఉనికి తములు ’ మొదలగునవి. ఈయసందర్భప్రయోగముల నిదివఱ కచ్చటచ్చట నసిక్షేపించితిమి కాన నిప్పుడు సంకుచితముగఁ జెప్పెదము. ఇట్టిప్రయోగము లాభునికులపద్యములలో నచ్చటచ్చటనున్న వని కవి యీదిగువపద్యమును జదివెను.

గాత్రిసత్త్వ బహుచాల ♦ గడసఁజేయ
దలచియుంటేని మహిషపా ♦ ల్ద్రివ దగునె?
వాసగృహ బాగుశుద్ధుల ♦ వలచి తేని
అశ్వపేడోపయోగాన ♦ నద్ది యగునె?

ఈపద్య మెక్కడి దని కవి నడుగఁగా ‘అళహసింగరు పిళ్ళ ఆరోగ్యసలహా’ లోని దని చెప్పెను. అంత మాశాస్త్రి లుగా రిట్లు పలికిరి. ఈనడుమ ‘జరుగనీయము-లు’ అను విచిత్ర ప్రయోగమును జూచితిని. “ఈవ్యవహారములోన మన మేర్పాటుచేసికొన్న షరతులు మూఁడు సంవత్సరములవఱకు జరుగనీయములు” అనఁగా జరుగఁదగిన వని యర్థము. ఇవి ‘దర్శనీయ వర్ణనీయా’ దిశాగ్దూలములఁ జూచి వాఁతలు వేసి కొన్న తెలుఁగునకక్కఱు. తలిదండ్రిదులు, మహాయిల్లాలు, మిధున విడియములు, కర్పూరకాటుక, పుష్పతోట, దేశము సురు,ఁనూతన పాటలు, గతనెల, దక్షిణహిందూ ఇనుపదారి, అశోకకేశనూనె, నేత్రచుక్కలు (Eyedrops) అనవసరవెం టుర్తికసంహారి, సుఖక్షవరక త్తి (Safety Razor) మొద లగు దిక్కుమాలినపదము లేయంగడులలోనో యే పెంటలమీఁదనో యున్నవి కాని పవిత్రిమగు శారదానిలయమున నున్నవా? శాశ్వతముగ నుండ వలసిన గ్రింథములనుగూడఁ గుక్కగొడు గులవలెఁ బెంటుల కర్పాము లగునట్లే చేయఁ దలఁచినయెడల మాశేషగిరిరావుగారి విమర్శాదర్శగ్రింథమునకును, సింహం

గారి సుగంధవక్కపొడి గ్రంథమునకును భేద మే మంత యుం
డును ? ఆడబ్బినిూదిమాట లివిగో:

సింహాంసుగంధవక్కపొడి.

ఈమేలైనవక్క-పొడి మిక్కిలి సువాసనగాను, నిండారుచి
కరముగాను గ్రదేహమునకు ఆరోగ్యమును బుద్ధిచాతుర్యమును
కలుగచేయును. అదియునుగాక గొంతుకమ్మడము జలుబు
గొంతుయందు చేరుగళ్ళలు వీటినంతయు పోగొట్టును. దీని
గుణాతిశయమును పరీక్షించి చూచిన తెలుసును. దీనిని సకల
రున్నూ వుపయోగపరుచుటకై నిండా స్వల్పక్రయమునకు
యివ్వబడును.

అరరత్తిడబ్బి 1 కి రు 0—8—0.

పి. యన్. సింహాం అండు కంపెనీ,

ఆదియప్పనాయనివీధి, మదాసు.

తరువాత:—"కావ్యమునకున్ను మానవజీనితమునకు
న్ను సహజసంబంధం కల దని ఇప్పటిపండితుల సిద్ధాంతము."
అని మనమిత్రులు వ్రాసినారు. మనపూర్వపండితుల సిద్ధాం
తము గూడ నిదియే. దీనినిగూర్చి పూర్వపక్షము లే కుంటచే
నీయంశము సిద్ధాంతము కాకపోయి యుండ వచ్చును ; గాని
యీమాత్రపుటంశము మనవా రెఱుఁగనిది కాదు. పూర్వపక్ష
మేమాత్రమైన నుండఁ దగసంతవిస్పష్ట మగుసంశము కావునచే
పూర్వపక్షము లేక పోయెను. తలకుఁ దలవెండ్రుకకు సంబంధ
మున్న దని సిద్ధాంత మొనర్చు టెందులకు? అది గాక కవిరచి

యించినది కావ్య మని మనవారు చెప్పినారు. కవి రచియించిన దానిపేరుకూడఁ గవిశబ్దమునుండి యే తీసినారు. దీనినిబట్టి కవి యభిప్రాయ మంతయుఁ గావ్యమం దుండు నని సిద్ధాంతము కాదా? అది గాక యెల్లయంశములు దేశకాలపాత్రిబద్ధములై యుండక తీర దని మనవారు శాసించినారు. Time, space & causation అనువీనికి లోనుగాని దే మైన నీజగత్తునఁ గలదా? అది గాక రవంతపరమార్థ మైనమాట. "Man" అని "Life" అని, 'Race' అని, 'Nationality' అని, 'Humanity' అని వేఱువేఱుగ నున్నను వీనితోఁ గవికి సంబంధ మున్న దని యిప్పటి పాశ్చాత్యపండితులు చెప్పుచున్నారు, కాని యాధ్యాత్మిక వస్తువిమర్శకాగ్రిగణ్య లగుమనయార్యులు "వేఱువేఱుగాఁ గనఁబడు చున్నవనుకొనుట వెట్టి కాని యున్న దొక్కటే వస్తువని కీర్తిస్తుపుట్టుటకుఁ బూర్వమే చెప్పి యున్నారు. ఈయంశములోమట్టునకు మనయార్యజాతి యాంగ్లేయులవలనఁ గాని మ రెవ్వరివలనఁ గాని నేర్చుకోఁదగిన దేదియు లేదు. సముద్రిమంతయు నెగఁబీల్చినయగస్త్యుని కాచమనకిర్యు నేర్పువా రెవ్వరు? అందుచే "నిప్పటిపండితులసిద్ధాంత" మని మన మిత్రులు మనపూర్వులను దెప్పి పొడుచు వలసినపని లేదు.

తరువాత :—పాఠకులారా! ఆంగ్లేయదేశమున నొక యాంగ్లేయుఁ డుండెననుకొనుఁడు. ఆతఁ డింగ్లాండులోనే పుట్టి పెరిగి యాంగ్లేయవిద్య నభ్యసించె ననుకొనుఁడు. ఆతఁడు కొంత

చిన్నవయసుసండే కవిత్వము నభ్యసించె ననుకొనుఁడు. ఇదిగో! ఆతఁడు రచియించిన యీపద్యమును వినుఁడు.

"The trees that grow on forest land,
The creepers that entwine the trees,
The blossoms that on creepers blow,
The honey sweet that fills the flowers,
The bees that honey drink and hum
The parrots, *philomels* and *nightingales*"
&c. &c. &c..

వింటిరా? ఇది యాతనికవిత్వము. ఆంగ్లేయు లీకవితాశైలిని గూర్చి యామోదింతురా? Philomels ఏమి? నీ మొగము! Nightingales ఏమి? రెండు నొక్కటియే కా దా యని నవ్వరా? ఇట్టియాతనిని గవిగ వారు గణింతురా? శబ్దజ్ఞానసంపన్నుడుగ నెంతురా? అనుదినమును జూచుచున్నపక్షులలో నైన భేదము తెలియని యీతనిని బహుపంచజ్ఞానయుక్తునిగ భావింతురా? ఈతనిపాండిత్యమును బరిగణించి యీతనిని బాఠశాలలో భాషోద్ధగ నియమింతురా? భాషాభాగ్యము కొంతవఱ కైన నాతనిచేత్రిలో నుండునంతటియుదారపదవి నాతని కొసఁగుదురా? ఎందుల కట్లు చేయుదురు? వా రటులే చేయువా రగునెడల వారిభాష యింతయభివృద్ధిదశలో నుండఁగలదా? ఎంతస్వల్పజీవితము గలభాష యెంతప్రపంచము నెంతబలముగ నావరించి యున్నది! వారు భాషాభిమానసంపూర్ణులు. భాషాభివృద్ధి సర్వసాధనపరిజ్ఞానపరిపూర్ణులు. గ్రంథ మనఁగ నేమో

గ్రంథరచన యసఁగ నెట్టి దో, యది యెంతప్రాచీతోఁ జేరిన కార్యమో, యది యెంతలోకజ్ఞాని చేయ వలయునో, దాని మంచిచెడ్డలవలన లోకుల కేమిలాభనష్టములో, సద్గ్రంథము నె ట్లాదరింపవలయునో, దుర్గ్రంథము నెట్లు బహిష్క-రింప వల యు నో, వారికిఁ బూర్ణముగ దెలియును. బాలకవులు, పాల దంతపుఁగవులు, పిల్లజట్టుకవులు, పిల్లకవులు, చంటిపిల్లకవులు! అక్కడ నే రీ! చదువు లేనికవులు, సంతక మైనరానికవులు--- అక్కడ నే రీ! అంగవంగకళింగ యని బుడబుడక్కులధోరణిగఁ జదువుటయే కాని కాకినాడదాఁటి కడియమువఱ కైనఁ గాలుఁ గదపనికవు లక్కడ నే రీ! ఏబుతువున నేపుష్పము లుండు నో తెలియనికవు లక్కడ నేరీ! ఏలాలుంగమాతులుంగలవంగ యని యే మే మో వల్లెవేసినరీతిగ నొప్పఁజెప్పుట యే కాక--దూల గొండియాకేదో గాడిదగడపా కేదో తెలియనికవులు! అక్కడ నేరీ! ఎందునకుఁ బనికిరాకపోవుటచేఁ గవిత్వములోఁబడినకవులు అక్కడ నేరీ? మనకంటె వారియెక్కువ యే మని వారి నోడించుటకై కవిత్వము, తెచ్చుకొన్నకవులు! అక్కడ నేరి? ఏలమువెట్టిగఁ గవిత్వము చెప్పినకవులు! అక్కడ నేరీ! కవిత్వ మన నేమో తెలియని కవులు! అక్కడ నేరీ? పాతోచిత్వ మెఱుఁగనికవులు! అక్కడనేరీ? అది యాంగ్లేయుల మహా దృష్టము! వారు చేసికొనిన పూర్వపుణ్యము! చిత్తవికాసము లేకయే, లోకజ్ఞానము లేకయే కవితాసృష్టికిఁ బ్రియత్నించుట మనదేశీయులలోఁ దఱచుగ నున్నది. ధనము మొదట నేక

రించినతరువాత గదా త్యాగి యై జనుల సంతోషపెట్టుట! జ్ఞానవిజ్ఞానములను మొదట గడించినతరువాతఁ గదా కవి యై లోకమును గృతార్థమును జేయుట! అనుభవించుటకుఁ దనకే లేనప్పు డొకనికిచ్చునే దేమున్నది? జనుపాంధుఁడు వర్ణవ్యత్యాసబోధనమా?

పాఠకులారా! ఆంగ్లేయదేశమునకుఁ బోయి యొకయాంగ్లేయునికవితను వినుమని మిమ్మ్ము బ్రార్థించితిమి. శ్రమయిచ్చి నందులకు మన్నించి యాంగ్లేయదేశ మే యాయాంధ్రిదేశ మనుకొనుఁడు. సత్య మదియే కదా! ఆయాంగ్లేయుఁ డే యొక యాంధ్రుఁ డనుకొనుఁడు. ఆయన యే మనమిత్రు లగుశేషగిరి రావుపంతులుగా రనుకొనుఁడు. ఆయన వచనరచనాక్షీణవిచక్షణతను గాంచుఁడు. కర్ణములార మనమిత్రులగద్యకవితానవద్య శబ్దసన్నిపాతమును వినుఁడు. ''కావ్యమునకున్నా మానవజీవితమునకున్నా సహజసంబంధము కలదని ఇప్పటిపండితులసిద్ధాంతము. ఇందుకు ఒక చిన్నఉదాహరణ. ఒకవనస్థలియందు పెరిగే వృక్షములు, వృక్షములను ఆశ్రయించి ప్రాకేలతలు, లతల నలంకరించేపుష్పములు, పుష్పములలోనిమకరందము, మకరందము గ్రోలేతుమ్మెదలు, తుమ్మెదలు చేసేరొదలు, వాటికను గుణముగా కూసేకుకిలికిలలు &c. &c.,, అని మనమిత్రులు వ్రాసినారు. ''ముక్తపదగ్రిస్తాలంకారమండోయి,, యని పంచాయతికవి యొకకేక వైచెను.ముక్తగ్రిస్తమగుపదమునకు ముక్తమగుపదముకంటె విలక్షణమగునర్థము గలుగునట్లుచేసిన

యెడలఁ నాయలంకారము సొగసుగ నుండమను గాని ,,ముల్లుకు కత్తి, కత్తికి కంప, కంపకి రొట్టె, రొట్టెకి కుండ,కుండకి దండ. దండకి ముండ, ముండకి డోలు, డోలుబజా,,యని బ్రి. శి. బు లును పాపయ్యశాస్త్రిగారి Folk-tales లోఁ జెప్పినట్లు చెప్పిన యెడల ముక్తపదగ్రిస్తాలంకార మగునా? ఏక్తపదభ్రిష్టాలంకా రమగునా? అయిన నీయశాస్త్రియగ్రింథములో నలంకారపుఁ దగవెందులకు? రాక్షసవివాహంలో సప్తపాదతంత్రిచింత్రనయేల కాని యిదియేమి?,,,,పికఃకోకిలఇక్యసి,, అని యమయుఁడుద్రావి యుండఁగా శుకపికకోకిల లన నేమి? పికము కానట్టికోకిల గాని కోకిలకానట్టిపికము గాని యున్న దని మనమిత్రులయభిపాయ ముకాఁబోలు! పికకోకిలలు వేఱువేఱుపక్షులనిసి వారిసిద్ధాంతము కాఁబోలు! హరిహరీ! ఎంతమాట! ఎంతదారుణసమాసము! ఇది సర్వాంధ్రిసారస్వతమున కెంతమచ్చయో! గ్రాంథిక భాషను వదలి, వ్యావహారిక ప్రియోగములను వదలి, పద్యలక్షణమును వదలి, తుట్టతుదకు సృష్టిసత్యమునుగూడ వదలివై చినప్పు డింక నేమనిచెప్పవలయును? మాకీదుష్టసమాసముతో మనస్సు చెదరి నది. పాపము శాంతించునుగాక యని చెవులు మూసికొంటిమి! ఈగ్రంథమును జూడకుండఁ దనువులు గడతేర్చుకొనినపూర్వాం ధ్రులే మహాదృష్టవంతు లని వారికి మనసులో ప్రొక్కుకొని చేతులు జోడించుకొంటిమి. ఆహా! శుకపికకోకిలలే! ,,విమర్శా దర్శ,, ను విమర్శించుటకుఁ బూనుకొనినప్పు డిది యింతగ్రింథ మని మే మనుకొన లేదు. సామాన్యగ్రామ్యగ్రంథము కదా

కొన్నిశబ్దదోషముల నెత్తి చూపి యర్థవైశద్యమునకు సంతో షింపఁ దలఁచితిమి. పూర్వలాక్షణికు లందఱు శబ్దార్థదోషము లను వివరించునప్పుడు మనుష్యుఁ డగువాఁడు బుద్ధిహీనతచే విద్యాశూన్యతచేఁ బ్రమాదముచేఁ జేయఁ దగినయన్ని దోష ములను విశేషబుద్ధిశ్రమ మొసర్చి గణించి నిర్వచించిరి. అట్టి మహా దోషముల నన్నిఁటిని మామిత్రులు దృణప్రాయముగ నొనర్చి మహాబుద్ధిమంతు లగు పూర్వులు చెప్ప లేనిదోషము లను గూడఁ జేసి తీరిరి. ఆహా! వీరిబుద్ధికిఁ బరిమితి యున్న దని చెప్పుట కెవరిగుండె తాళును! అపశబ్దశేషావతారము! ఎట్టులైన నేమి? ఈయొక్క సమాస మీయనను శాశ్వత జీవుని జేసినది. ఈయన యింక. "జిరంజీవు లనడానకు సందే హ మేమి?" "ఇత్యపులు గూయఁగా గోనంగుఁ డేయఁగా అప్యేకదంతుండు ఆడె నహహా!" యని యెవఁడు చెప్పెనో యాపద్య మిప్పటికి నిలిచి యున్నది. ఆయనామక మహాను భావుఁ డిప్పటికి జనుల జిహ్వాగ్రమున నాఁడు చున్నాఁడు. ఇంక నిరువదిశతాబ్దములు దాఁటిన నైన సరే "శుకపికకోకిల" లాంధ్రలోకమున నిల్చును. శేషగిరిరావుగారు సూదితో దార ము, తిరుమలపర్వతము, నరమనుష్యులు, అగ్గినిప్పు, కట్టె పుల్లలు, చావుమరణము, సింహాచల కొండ మొద లగు దిక్కు మాలినశబ్దముల నుచ్చరించినవారిని బనికిమాలినవారు గ మన ము భావించు చుండ నిట్లు ద్రవాసినవారి నే మన వలయునో? వీనిని మించినదోషము మనుష్యమాత్రుఁ డింకఁ జెప్పఁ జాల

డని మనకుఁ దోఁచును గాని మనమిత్తి లే దీనితలఁ దన్నిన దోషమును జెప్పి చూపించిరి. అదే సప్తాశ్వరి; నఖశల్యపరీక్ష దానిని ముందు విమర్శించునప్పు డావిశేషమును గనిపెట్టె దము. కాని యంతకుఁబూర్వము మఱికొన్ని యంశములను విమర్శింప వలసి యున్నది. వానిలో మొదటియంశమును బాగుగఁ దెలిసికొనుటకుఁ గొంతపూర్వవచనరచనాసందర్భ మనావశ్యకము కాదు. కావున శుకపికకోకిలసమాసానంతర వచన విభాము నీక్రింద నుదాహరింతును.

" (శుకపికకోకిలలు), వాటికూజితములకు మనస్సులు పొంగేనాయికానాయకులు, వారిఉద్రేకములకుతోడుపడేమంద మారుతములు, వీటికి సహకారములుగా ప్రకాశించేచంద్రికలు, చందికికలందు ధగధగలాడే కొలఁకులు, వేటికవి రమణీయములే అయినా అన్యోన్యాశ్రయముఁవల్ల వసన్తలికి శోభ కలిగించుతవి. అట్లే ఒకకాలములో పేరుప్రతిష్ఠలు పొందినరాజులు వారి నాశ్రయించి ప్రోత్సాహపరిచి మహత్కార్యములుచేయించిన మహనీయులు వారిధైర్యసాహసములవల్ల నెరవేరినఘనకార్యములు, వాటిని మెచ్చి వర్ణించినమహాకవులు, నారికవితాప్రభావములు సూచించేమహాకావ్యములు, వేటికవి రమణీయములే అయినా పరస్పరబంధమువల్ల ఆయాకాలములకు వన్నె తెచ్చుతవి. కనుక ఇట్టిపరస్పరసంబంధములు గ్రహించడము ముఖ్యమైనపని. అందువల్ల కావ్యమందు ప్రతిఫలించి ఉన్నమానుష

జీవితము తేటపడి కావ్యమందు మనకు కొత్తగౌరవము కలుగు తుంది.'' కాని పైమాట లేవియుఁ గాశీపాగారివి కావు.

తరువాత:—ఈదిగువను గ్రాపాగారు వారి "Literary Interpretation of life" అనుగ్రంథమున 8 పుటలో వ్రాసిన కొన్ని పంక్తుల నుదాహరింతుము. The study of the independent work is moreover the most appropriate and suggestive introduction to the study which seeks to understand the work in its relation to life. To appreciate the larger magnificence of a work, we need to appreciate those things which make up its separate existence. కాశీపాగారి యీమాటలు నేమియు ముట్ట కుండనే మనమితుర్లు వినితరువాతి యాంగ్లేయవాక్యము నాంధ్రీకరించి నారు. అది యిట్లున్నది. "The very form of literature is often significant of what lies deeper than the surface. దీనికిఁ దెలుఁగిది:— ''కావ్యముయొక్క స్వరూపమే యంతర్భావమును సూచించుతుంది.'' పైవాక్యమున కిది కొంచెము హెచ్చుతగ్గుగ సరి యైనయాంధ్రీకరణ మే యగును. కాని యీయాంగ్లేయవాక్యములోనియభిప్రాయ మేమి? మా కది బోధపడ లేదు. దానికిందివాక్యమునుబట్టి తెలిసికొంద మని యూహించితిమి. కాని యది "The study of style may teach us much as to the capabilities &c., of human language and the varying modes of human thought'' అని యున్నది. ఇది శైలినిగూర్చినవాక్య మగుటచేతఁ బూర్వ

వాక్యార్థభేదనమున కంత తోడుపడినది కాదు. ''కావ్యము యొక్కస్వరూప మే అంతర్భావమును సూచించుతుంది.'' ఎట్లు సూచించును? ఈవాక్యార్థమును మామి తు లెట్లుగ్రహించి రో చూతము. ఈవాక్యమునకు దిగువనే వారికి బోధపడిన యర్థమును వా రిట్లు వెల్లడించిరి. ''కథయెత్తుబడిలోనే భాగవతమునకునూ నైషధమునకునూ భేదము స్ఫురించుతుంది.'' అని మామిత్రులు వ్రాసినారు. శేషగిరిరావుగారి దీయర్థము కాని కాశీపాగారి దీయర్థమని మేము విశ్వసింపఁ గలమా? వారిబుద్ధినిగూర్చి యంతతక్కువగ నూహింప నచ్చునా? ఇంతపుస్తకమును సహేతుకముగ వ్రాసినవా రింత పొల్లు మాట నాడుదు రని యనుకొన వచ్చునా? ''ఎత్తుబడిలో నే Milton కున్న Spenser కున్న భేదము స్ఫురిస్తుం'' దని యెవ్వ రైనఁ జెప్పఁగలరా? అట్లు చెప్పినవా రాలోచించి చెప్పి నా రని యన వచ్చునా? మనకుఁ బ్రత్యక్ష మే ప్రమా ణము. అ ట్లైక్కడ నైన స్ఫురించు చున్నదా? ''ఎత్తుబడిలో నే భాగవతమునకునూ నైషధమునకునూ భేదము స్ఫురిం చునా? ఎట్లు స్ఫురించును? ఏమియు బోధపడ లేదు. ఒక్క భాగవతనైషధభేద మే నా యిట్లు స్ఫురించునది? మఱి యే గ్రంథములభేద మైన స్ఫురించునా? '' శ్రీవక్షోజకురంగనాభ మెద పైఁ ♦ జెన్నొంద విశ్వంభరాదేవి &c.'' అనియు, '' శ్రీభూపుత్రీవివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్వలీలాభివ్యక్తి &c.'' అనియు నుపక్రమించిన వెంటనే మనుచరిత్ర వసుచరి

త్రల భేద మెవ్వరి కైన స్ఫురించినదా? ఎత్తుబడిలోనే గ్రంథ భేదములు స్ఫురించునట్లయిన గ్రంథములను జదివి వానిని బోల్చి చేయువిమర్శనము లెందులకు ? శ్రీలఁజెలంగుసత్వగుణ శీలతనిర్మలమూ ర్తివయ్య & c.' అనియు, ''శ్రీకాంతామణిఁ గనొ మ్రఅంగి మది భ్రాంతి న్మ్రంచిన & c.'' అనియు, నారం భించినవెంటనే భానుమతీపరిణయ పాండురంగమాహాత్మ్యము లభేదము మీ కెవ్వరి కైన స్ఫురించునా ?

అంత మాలో నొక్కరుఁ, ''గ్రంథాదిపద్యములను మీరు చదివి చూపు చున్నారు. మనమిత్రులు ''కథయెత్తుబడిలోన్నే'' యని సెల విచ్చటచేత్ర్ కథారంభపద్యమును జూడ వలయు నే మో?'' యని యూరకుండిరి.

సరే ! పోనిండు. శ్రీరమణీరమణీయమ। హోరస్థలుఁ డచ్యుతుఁడు సముజ్జ్వలమహిమ్న। ద్వారక నుండఁ గ నొకనా డారూఢాదరత నింద్రుఁ డవ్విభుకడకున్ '' అనియును, ''ఆసరి దగ్రిణికడఁ బెం। పై సప్తశతోర్ధ్వశిఖిధరామరనివహా। వా సంబుమంగగుడి యన। భూసురపుర మొకటి వెలయు భూసుర పురమై'' అనియుఁ జదువువెంటనే ప్రభావతీప్రద్యుమ్నవైజయం తీవిలాసముల కున్న భేదము స్ఫురించు చున్నదా? భాగవతము పురాణము, నైషధము ప్రబంధము. పురాణప్రబంధభేదము వానియెత్తుబడిలోనే స్ఫురించు నని వారి యభిప్రాయ మై యుండునా ? ''శౌనకాదిమహామునులకు సూతుం డి ట్లనియె'' నని మొదట నుండు గ్రంథము పురాణ మనియు, నేదో పుర

వర్ణనము మొదటనుండుగ్రంథము ప్రబంధ మనియు వారియభి ప్రాయ మై యుండునా ' ఇది పురాణ మనియు నది పరిబంధ మనియుఁ దెలియఁ గలదు కాని దానికి దీని కున్న భేద మెట్లు స్ఫురించును ? ఈవాక్యము వట్టియడవివలెనున్నది.

అంతట మఱియొకరు,,కథ యెత్తుబడిలోనే''యని మన మిత్రులు వ్రాయుట సరికాదని తోఁచుచున్నది. ఆంగ్లేయమున "The very from of Literature" అని యున్నది. దానియభి ప్రాయము ,,కథ యెత్తుబడిలోనే'' యని కాదు. కేవలము సారస్వతస్వరూపమే ,,అని దానియభిప్రాయము.''అని యూహ కుండిరి. అందుపై మఱియొకరు సారస్వతస్వరూప మన నేమి? దానికి రూప మే మున్న''దని పరిహ్నంచిరి.అంతట మఱియొక రిట్లు పలికిరి. సారస్వతమునకు రూపము లే కేమి? ఒక రూపమా? దాని కనేకరూపము లున్నవి. శిల్పపరిబంధ రూపము, దృశ్యపరిబంధరూపము, నవలరూపము, యక్షగాన రూపము, చరిత్రరూపము, శతకరూపము మొదలగురూపము లనేకము లున్నవి. ,,సారస్వతసంబంధము లగునీరూపము లే సారస్వతాంతర్భావమును దఱచుగ సూచింపఁగల'' వని కాపిషాగారిమతము. కనుబొమలు ముడిచి, నోటిమూలలు దిగువకు వంచి ధుమధుమలాడు చున్నమనుజునిరూప మాంతర చింతనో కోపమునో సూచించును గా దా? ఇట్లు చెప్పుట వలనఁ గాపిషాగారిమత మేదియో మనము బాగుగ గ్రహిం తము. పరితిగ్రంథమును రెండువిధములుగాఁ జదువ వచ్చును.

శబ్దార్థములను విమర్శించి, యలంకార సౌందర్యములను గ్రహించి, రసపరిపాకముల గుర్తెఱిగి, వ్యంగ్యాదిచమత్కృతులఁ బరిశీలించుట యొకచదువు. ఇట్లుచేసి యింతటితో మాత్ర మూరకుండక గ్రంథాంశములతోఁ, గవికిఁ గవికాల మునకుఁ, గవిశాఖాజాత్యాదితత్త్వములకు, సామాన్యమనుష్యతత్త్వ మునకుఁ గలసంబంధములు గూడ గ్రహించుట రెండవచదువు. సామాన్యముగ జనులు మొదటినిద్ద మగుచదువుతోడనే సంతుష్టిఁ జెందుదురు. కాని యది యసంపూర్ణ మగుచదువు. మనుష్యనిర్గంథములలో మానుషతత్త్వరహస్యములను గనిపెట్టు టే యుత్తమ మగుచదువు. ప్రత్యుత్తమగ్రంథపఠనము గూడఁ దదంతర్భావము లగుజీవితాదితత్త్వవిశేషములఁ దెలియఁజే యును. ఇక్కడఁ గ్రాపాగా రొక్కపెద్దయంజ వేసిరి. గ్రంథ పఠనమే కాదు; గ్రంథస్వరూపము గూడఁ దదంతర్భావము లగు జీవితాదితత్త్వములఁ గొంతవఱకుఁ దెలియజేయు నని వారు నిశ్శంకముగఁ జెప్పినారు. అది యెట్లు? సారస్వతస్వరూప ములు యక్షగానాద్యనేకము లున్న వని చెప్పెదిని. రూపములే యాంతరభావముల సూచించుట యెట్లు? ఎటులో చూతము. నన్నయభట్టు, నెఱ్ఱాప్రెగ్గడఁ, దిక్కనయు నాంధ్ర భారతమును వ్రాసిరి. ఆథర్వణుఁడు భారతము వ్రాసెను. నాచనసోముఁ డుత్తరహరివంశమును, శంభుదాసుఁడు హరివంశమును ప్రాసిరి. భాస్కరుఁడు, రంగనాథుఁడు, విఠలరాజు రామాయణమును వ్రాసిరి. మారన మార్కండేయపురాణమును వ్రాసెను. ఇట్లే

పూర్వకవు లందఱుఁ బురాణములలోనియభిప్రాయములను దెలుఁగుకబ్బముల వెల్లడించిరి. ఈకవు లందఱు మహాధీమంతు లే. అనర్గళకవితాధారాపారీణు లే. అనల్పకల్పనాకల్పు లే. అట్టి వీరు స్వతంత్రగ్రంథములను నిరంకుశముగ ప్రాయక పూర్వపురాణార్థములనే యేల యప్పటియాంధ్రులకు విశదీకరించిరి? నిర్వచనోత్తరరామాయణము, కేయూరబాహుచరిత్రము మొదలగు రెండుమూఁడుస్వకల్పితగ్రంథములుమాత్రమే 11 మొదలుకొని 14 వ శతాబ్దములోపున బయలుదెడలినవి. ఇవి యైనను బురాణగాథలనే విపులముగఁ బరిపోషించెను. ఈకాలమునాఁటి సారస్వతమంతయుఁ బూర్వేతిహాసస్వరూప మై యున్న దని చెప్ప వచ్చును. ఈసారస్వతరూప మేమియాంతరభావమును సూచించు చున్నది? ఆకాలపుటాంధ్రజాతి యంతయు శూర పూజాభిలాష మై యుద్ధగాథాకర్ణననిర్ణిద్రవీరావేశభాసుర మై సత్యశౌర్యపాతివ్రత్యాదిదృఢసద్గుణగణగణనీయ మై, పూర్వ వస్తుమాత్రనిక్షిప్తగౌరవభార మై సంస్కారక్రియాసంశయా త్మక మై యుండె ననుట కొంచెము స్పష్టముగ సూచించు చున్నది. అది గాక యీమహాకవులతరువాతివారు కూడ బురాణగ్రంథములం దాసక్తి కలవా రే. పినవీరన జైమిని భారతమును వ్రాసెను. సింగన వసిష్ఠరామాయణమును వ్రాసెను. పోతన భాగవతమును వ్రాసెను. సోమనాధుఁడు బసవపురాణమును వ్రాసెను. మల్లయ్య వరాహపురాణమును వ్రాసెను. ఇట్లే మఱికొందఱు కొన్నిపురాణములఁ దెలుఁగున

వాసిరి. కాని పూర్వకవికాలముకంటె నీకవులకాలములో భోజరాజీయము, విక్రమార్కచరిత్రము, ఏకాదశీమాహాత్మ్యము, శృంగారశాకుంతలము, హరవిలాసము మొద లగు ననేకగ్రంథములు పురాణేతివృత్తములయాధాగమునసే స్వకల్పితగ్రంథములవలెనే విరివిగ వ్రాయఁబడిన వనుట స్పష్టము. విష్ణునియాధిక్యమునుగూర్చి యెన్నిగ్రంథము లీకాలమున బయలువెడలెనో, శివాధిక్యప్రతిపాదకము లగుగ్రంథములు దాదాపుగ నన్ని బయలుదేఱి యుండెను. ఈసారస్వతరూప మేమి సూచించు చున్న దనఁగ నాంధ్రులకు స్వకల్పితకథ లను వినుటయం దాదరము కొంత హెచ్చినది. పూర్వవస్తువు కంటె భిన్న మైనదానిని ద్యోజింప వలయు ననుపట్టుదల కొంచెము విడినట్లు కనఁబడు చున్నది. కొందఱుశివపూజా పురంధరు లైరి; కొందఱు హరిభక్తాగ్రగణ్యు లైరి. వారికి వీరికిఁ గూడఁ గొంచెము మాత్సర్య మారంభ మైనట్లు కనఁబడు చున్నది. ఇష్టదేవతాభక్తి, యనిష్టదేవతానిరసనము జనకోటికిఁ బ్రధానగుణములుగఁ గనఁబడు చున్నవి. ఈసార స్వత మీయంతర్భావములను సూచించు చున్నది. ఇట్లే యాధునికకవులవఱకు మనము పరిశీలించి కేవలసారస్వతస్వరూపమే మానుషికతత్వాదివిశేషములను గొంతవఱకు సూచించు నని సోదాహరణముగ నిశ్చయపఱుపవచ్చును. కాని యది సారస్వత చరిత్రికారకునిపని; మనపని కాదు. అట్టిసారస్వత చరిత్రమును వ్రాయింపనుద్దేశించిన మనయాంధ్రపరిషత్తున

కమహాకార్యమును విడిచి మనపర్యిస్తుతకార్య మేదియో యో జించుకొంచము.

పర్యవసానమేమనఁగ:—"The very form of literature is often significant of what lies deeper than the surface" అని చెప్పిన కాళిపాగారిమాటలు యథార్థములు. అన్ని సారస్యతములకుఁ గూడ నవి యథార్థము లే. ఆంగ్లేయ సారస్యతమును బరిశీలించుట మనకనావశ్యకము. అంతే కాని శేషగిరిరావుపంతులుగారు చెప్పిన "కథయెత్తుబడిలోనే భాగవతమునకునూ నైషధమునకునూ భేదము స్ఫురించుతుంది:" అను మాటలు కేవలము నిరర్థకములు; నిస్సారములు; నిష్ప్రమాణములు."

ఇట్లు వీరు పలికినతోడనే మఱియొకరు "సమర్థనము బాగుగనే యున్నది గాని కాళిపాగారియభిప్రాయ మిది యని మన మెట్లు చెప్పఁగలము?" అని సందేహించుచుఁ బలికిరి. అంత మఱియొక్కరు "కాళిపాగారియభిప్రాయమును దామే యిచ్చట వెల్లడించినారు. ఇదిగో! వారి "Literary Interpretatiou of life" అనుగ్రంథమున 249 వ పుటలో నున్నది. Humanity is revealed through the work and the personality of individual writers. But it is also revealed in somewhat more general way by the quality & the character of literature. Such a revedlation may be less specific and definite, but it is not less significant and important. The different kinds of literature

produced in different times and by different portions of humanity will do much to reveal the characteristic peculiarities of different classes of mankind as well as to emphasise the qualities which they possess in common. The tone and spirit of literature will teach us as much concerning human life as we can learn from the definite expression of emotion or the specific portrayal of character. In brief, what we might call the general character of literature is typical of the general character of humanity.

మాలో నొక రిట్లు పలికిరి. ''సంక్షేపముగ స్థాళీపులాకన్యాయముగ మనమిత్రులగ్రంథమును విమర్శింతుమని మొదట నేర్పాటుచేసికొని యుంటిమి. అందులకు భిన్నముగ నడచుచుంటిమే మో యని జడియు చున్నాను. మన మీసరికి వారి గ్రంథములలో నైదుపుటలు విమర్శించితిమి. వానిపై మన విమర్శనమే దాదాపుగ 70 పుటలవఱకు నైనది. ఈతీరుననే విమర్శించునెడల మనవిమర్శన మింక 532 పుటలకుఁ దక్కువ కాదు. అంతదీర్ఘవిమర్శన మనావశ్యకము. అది గాక యిదియే మనకున్న పనియా? అమూల్య మగుకాలమును వృథగ వ్యయపఱచుకొని యీస్ఫోటకపుఁబొక్కులలెక్క మనకేల? జ్వరపడి లేచినవానితలలోనిపేల కైన లెక్క గలదు కాని మనపంతులుగారి గార్హస్థ్యపుఁదడకలోనితప్పుటల్లికలకు లెక్క గలదా? మేడికాయలోనిపురుగులు! బొమ్మచెముడునందలిమండ్లు! మన

మిత్రులశబ్దార్థజ్ఞాన మెట్టిదో యాంధ్రీకరణనిపుణత యెట్టిదో యాంగ్లేయవాక్యార్థగ్రహణపారీణత యెట్టిదో పూర్వోత్తర సందర్భపరిజ్ఞత యెట్టిదో లోకము గ్రహించుట కీమాత్రపు విమర్శనము చాలదా? గ్రామ్యభాషాసేవ నింక గట్టిపెట్టి, గ్రాంథికమార్గమునకు దిరుగ దయచేసి, తగినగురువులయొద్ద భాషాగ్రంథముల బాగుగ బఠించి, సాహిత్యము నభివృద్ధి పఱచుకొని దేశాటనమున గొంతలోకజ్ఞానమును సంపాదించు కొని యప్పటికి జేతనగు నని తోచినయెడల వచనగ్రంథ రచన కారంభించి జనారదణమున కై చూడవచ్చును గాని యీలోపునమాత్ర మట్టిచింతల కన్నిటికి శాంతి జెప్పి వలసిన దని తేజస్వంతము లగునక్షరములతో మనమిత్రులకు బోధించుటకు—మనమిత్రులు దూరాలోచనము గలవా రగు నెడల, ముందుమాటలో వా రనిసట్లు యథార్థముగ జనాదర ణమున కై చూచువా రగునెడల, మృదులాంతఃకరణముగలవా రగునెడల, మిత్రివాక్యమందు విశ్వాసమున్నవా రగునెడల. భూషించువాఁడు పరుఁడు, దూషించువాఁడు బంధుఁడు నను పరమార్థమును గ్రహించినవా రగునెడల నీమాత్రపువిమర్శ నము చాలదా? ఇంతవఱకు వారికిఁ జాలును; మనకుఁ జాలును; లోకులకుఁ జాలును. కావున నింతటితో విమర్శనమును గట్టి పెట్ట వలయును; గాదేని బహుసంక్షేపముగ నొనర్ప వలయును?' ఇట్లు వీరు పలికినతోడనే మఱియొకరు ''నేనుమామిత్రునితో నేకీభవించు చున్నాను. కట్టిపెట్టినయెడల నీదినమునఁ

గ్రామాంతరము పోయెదను. సంక్షేపముగఁ జేయునెడల కేపు పోయెదను. నాకుఁ బనితొందర యున్న'' దని చెప్పెను.

సంక్షేపాపేక్షతోఁక లాగు చున్నప్పుడు గ్రింథము నకుఁ గాలు సాగునా? అయినను గ్రిపాగారియభిప్రియము లను విమర్శింపఁ బని లే దని యిదివఱకే చెప్పియుంటిమి. కాని యీయభిప్రియములు పంట్లము వదలి తూర్పుపంచెకట్టులోఁ బడినప్పు డే మైన వికృతరూపము లండిన వే మో చూడ వల యును. తనకుడివైపుపన్ను లాగివేయు మని చెప్పినరోగి మాటల ననుసరించి తనకుడివైపుపన్ను లాగుటకు సిద్ధపడిన వైద్యునిశల్యతంత్రినిపుణతవలెను, నుడికి మెత్తఁబడినకూరపైఁ బోపువేయు మని చెప్పిన యిల్లాలిమాటల ననుసరించి కూర తప్పెలనుూతగ నున్నసిబ్బి పైఁ బోపును బ్రిసాదించునూతన పాచకునిగరిపెపాండిత్యమువలెను మామిత్రిలయాంధ్రీకరణ సౌష్ఠవ మున్నది. మాతృకలోనిముక్కకు ముక్క సాధ్య మైనంతవఱకు మన కెక్కడనో యొక్కయెడను ముట్టఁజెప్పుచు వచ్చుచునే యున్నారు. కాని మనలఁ గా దని తాను హరించి బాగుపడినదియు లేదు. అయినను నేమి? చెవియొద్ద జుట్టు; చెంపపైని బొట్టు. ఈయవ్యవస్థకుఁ బాడుభాష తో డొకటి! మూతివంకరలతో నత్రి సౌభాగ్యము!

ఈ రెండవయధ్యాయము— ''కావ్యము—మానుష జీవితము'' అనుదానినికూర్చినదై యున్నది. 'ఉత్సాహము ఉప్పొంగి కావ్యము చెప్పేటప్పుడు చూచి ఆనందించేవారు

కలరా లేరా అనేపర్శ్న కలగనే కలగదు. ''కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ'' అన్నాడు భవభూతిమహాకవి.'' అని మనమిత్రులు సెల విచ్చి యున్నారు. ఇది యాతనిశ్లోక మునకుఁ జతుర్థపాదము.

''యేనామ కేచి దిహ నఃప్రథయం త్యవజ్ఞాం
జానంతు తే కిమపి తాం ప్రతి నైష యత్నః
ఉత్పత్స్యతే మమతు కోపి సమానధర్మా
కాలో హ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ.

యనునది సంపూర్ణశ్లోకము. ఇది మాలతీమాధవీయ ములో వ్రాయఁబడిన దని యెల్ల రెఱిఁగినయంశమే.

ఈకవి గర్వ మైనట్లును దనకవిత్వమును మెచ్చనివాఁ రసరసు లని నిందించుటకు వెనుదీయనివాఁడు నైనట్లును నీశ్లోక మేఁజెప్పు చున్నది. జనులు కవిని దిట్టినప్పుడు కవి తిరుగఁబడి జనులను దిట్ట కుంటకు హాదిము ద్దేమునుక్క లైనది? కవులకు గర్వము, నసూయ, యాత్మశ్లాఘ్యిము, పరిహాళనము సర్వ సాధారణము లగునవగుణములు. కవుల కున్న గర్వము రణ శూరులకు లేదు, కితధారులకు లేదు. వారి కున్న యసూయ జారులకు లేదు; జ్ఞాతులకు లేదు. వారి కున్న స్వశ్లాఘ్యిపర నిందలు పడుచుసానులకు లేవు; చెడిబ్రిదికినవారికి లేవు; తిట్లు తిట్టుటలో నింతవారు లేరు. తిట్లు తినుటలో నింతవారు లేరు. అనూనదానప్రతిగ్రహణప్రవీణులుం స్వకవితానిందను విని విని కడు పుడికియుడికి, యొడలు కాలికాలి యుంటచే నాతఁ డీశ్లోక

మును జెప్పినాఁడు. ఆశ్లోకార్థ మిది. ''ఎవ రైన మాతిస్కార మును బ్రికటింతురు గాక! వారుగూడ నేదియో కొంచెము తెలిసినవా రే యగుదురు. అట్టివారికొఱకు నే నీరూపకమును వ్రాయ లేదు. కాల మంతము లేనిది యగుటచేతను, భూమి విపుల మైన దగుటచేతను నెప్పుడైన నెక్కడ నైన నావంటి బుద్ధిధర్మము గలవాఁ డుదయింపఁ గలఁడు.'' దీనిభావ మే మనఁగా:—''నాకవిత్వము సారవంత మైనది. దానిలోనిరస మును గ్రహించుట కీకాలపువారు సమర్థులు గారు. దివాంధము తననేత్రిపాటవశూన్యతను నిందించుకొనక సూర్యతేజమును నిందించునట్లు లీయసమర్థులు తమయరసికతను నిందించుకొనక నాకవిత్వమును దూఱుచున్నారు. ఇట్టి యసరసనిర్భాగ్యులను మెప్పించుటకొఱఁ గవిత్వము చెప్పినాఁడను గాను. నేను నాకవిత్వము నెంతబుద్ధి చాకచక్యముచే బ్రావీణ్యినో యంత బుద్ధి చాకచక్యము కలవాఁడు ముం దెప్పు డైన నెక్కడ నైన బయలుదేఱునప్పుడు వాఁడే దానిరసమును గ్రహించి సంతసించును గాక! వానికొఱకు యిప్పు డీకవిత్వమును జెప్పు చున్నాను. అట్టివాఁ డుద్భవింపఁగలఁ డనునిశ్చయ మేమి గల దందు రే మో? ధరామండలము మిక్కిలి విశాల మైనది. కాలము పరిమితిశూన్య మైనది. ఎందునకుఁ బుట్టఁగూడదు?'' ఇవియేమి సామాన్యపుమాటలా? ఎంతయాత్మగౌరవ మున్న వా డిట్లు పలుక వలయును? ఎట్టిపాండిత్యమదమత్తుఁ డిట్లు పలుక వలయును! లోకులచే నెన్నిత్రిట్లు తిన్నవాఁ డిట్లు పలుక వల

యును? జనులయం దెంతయసహ్యత యున్నవాఁ డిట్లు పలుక వలయును? జనాదరణవిషయమున నెన్ని విధముల నెంతపూర్తిగ బ్రౌణము విసిగినవాఁ డిట్లు పలుక వలయును? ఎంతబుద్ధిశాలి ఎంతకవితాసంపన్నుఁడు— ఎంతయెముకలు చిట్లెముకట్టక పో యినయెడల నింతలాఘవముగ మాటలాడునా? ఎంతరసస్ఫూర్తిగలవాఁడు—ఎంతపాతౌర్చిత్య మెఱిఁగినవాఁడు— ఎంత పరికృతిజ్ఞానసంపన్నుఁడు—ఎంతబాధపడ కుండినయెడల నిట్టి మాటలు పలుకఁగలఁడు? ఇది జనులెత్తించినవెట్టి—యని యిం కేమేమో మాలో మేమనుకొను చుండఁగా నంతవఱకు మాటలాడక మిన్నకుండిన కవి దీర్ఘనిశ్వాసపురస్సరముగ నిట్లు సాగుడుగ నారంభించెను.

“ మెచ్చరు—మెచ్చరు—చచ్చిననైన మెచ్చరు— దిక్కుమాలినలోకులు—తలఁ గొట్టుకొనిన సరే— మెదడుఁ జింపుకొనిన సరే—ఊహ—వల్లకాటిసమకాలికులలో నీపోఁ గాలము సృష్ట్యాదినుండియు నున్నది. ఇప్పుడే యీపాఱ్భము కాదు. వెనుక యెట్లుండెనో మనకుఁ దెలియదు గాని—ఇప్పు డుమాత్రము—గ్రంథము మనసునఁ బెట్ట కుండఁ, జేతఁ బట్ట కుండ—“అబ్బే? వట్టితుక్కంసె— వట్టిపెంట— నిరర్థకపుఁ జెత్త—చదువవలయు ననియే యూహాతీతము. ఏ దీ? ఒక్క పుట బలాత్కారముగఁ జదువుసరికి వమన మగునంతటి వికార మారంభమై పుస్తక మవలఁ బాఱవైచువఱకుఁ దోఁచనియెడల నిఁకఁ జేయ వలసినదేది ? ఆకవుల్నపై రామ రామ! మా

కేమియు నసూయ లేదు. మాపాండిత్యమందు విమర్శనశ క్తి యందు వారికి గౌరవమే. వారి యౌగ్యతయందు మాకును గౌరవమే. కాని పుస్తకము దెఱవ నైన బుద్ధిపుట్టనప్పు డిఁకఁ జేయున దేది ? బాణునితరువాత సిగ్గుబిడియము లున్న వాఁడు కలము చేతఁ బట్టవలసినదా ? " యను మహానుభావులు స్వ చ్ఛందరసను లై ప్రకాశించు చున్నారు. ఇట్లధిక్షేపించువారి లోఁ బండితపామరభేదము లేదు. "బండితాయస నెద్దుబండి యా పోతులబండియా " యనెడు మొద్దుమొదలుకొని కుండ లాలవిద్వచ్ఛిఖామణివఱకు నొకటే వైఖరి. జనుల సంతోష పెట్టఁ దలఁచి తా నేడ్చెదువాఁ డొకఁడైవియే. పుణ్యమునకుఁ బోయి బూతులు దినువాఁ డొకఁడైవియే. భవభూతివంటివాని బ్రిదుకే తెల్లవాఱనప్పు డిప్పటివారిమాట చెప్పవలయునా ? కాళిదాసుమాత్రము జనులతిట్టగుటకి దాఁటి పోఁ గలిగెనా? ఆతనికవిత్వములో బింకము తక్కువ యనియుఁ, బంటికిఁది కాఁగునంతటిపటిమ కలది కాదనియు, నతఁడు యమకకవిత్వము జెప్పఁజాలఁ డనియు నెంతసేపు నుపమాలంకారమునే కాని యిత రాలంకారముల నుపయోగించుట యెఱుఁగఁడనియు నింక నే మే మో యనియు నాతనిని నోటికి వచ్చిన ట్లెల్లఁదత్సమకాలికులు తూలనాడినట్లు మనము విను చుంటిమి కదా! కాళిదాసునికంటె భవభూతి యెక్కువతిట్లు తిని యుండఁడు. కాళిదాసుఁడు గంభీరుఁడు ; భవభూతి బేలగుండెఁ గలవాఁడు. కవులు గడుసు కవు లని తెల్లకవు లని రెండు తెగలు. ఆత్మస్తోత్రము చేసి

కొనినట్లు కనుపడ కుండఁ జేసికొనుచుఁ బరులను దిట్టినట్లు కను పడ కుండ దిట్టువారు గడుసుకవులు. తనకవిత్వమును బ్రత్య క్షముగ శ్లాఘించుకొనుచు నొరులకవిత్వమును బహిరంగముగ నిరసించువారు తెల్లకవులు. కాళిదాసుఁడు గడుసుకవి. ఈత్రఁ డెన్నితిట్లు తినినను దనశాకుంతలములోనినాందిలో ,, ఆపరి తోషాద్విదుషాంనసాధుమన్యేపరియోగవిజ్ఞానం ,, అని వ్రాసి నాఁడు. ఇది యెంతలాకికపుబ్రాఁతయో కనుగొనుఁడు. తిట్టు చున్నవారిని విద్వాంసులని శ్లాఘించు చున్నాఁడు, వారిపరి తోషమే కా వనయు ననుచున్నాఁడు. అది లేనియెడలఁ దన గ్రంథ మసాధు వే యను చున్నాఁడు. ఆత్మవిశ్వాసము లేని వాఁడ ననుచున్నాఁడు. పరితోషపూర్వక మగు పండితులశిరఃకంపనమే తనగ్రంథమునకు జీవన మను చున్నాఁడు. తిట్టువా రినోటిధాటికింతకంటెఁ గట్టుమంత్రి మే మున్నది? తిట్లు స్తో త్రములవలననే యడఁగును గాని తిట్లవలనఁ బోవునా? ఈమా తృపుఁబ్రకృతి రహస్యమును గ్రహింప లేక గ్రహించినను దెలితనమును గ్రమ్మ్రోన లేక భవభూతి తెగిపడి తిట్ట నారం భించినాఁడు, ఉత్తమకవుల పారిశ్రత్యమును సమకాలికు లే కాదు—కొంచెము తరువాతివారుగూడ గ్రహింప లేరు. ఆంగ్లే యశారదాకిరీటమధ్యమునఁ గోటికోహినూరులతేజముతోఁ బ్ర కాశించు చున్న షేక్సుపియరు కవిశిఖామణి తనకాలములో వట్టి మసిబొగ్గు. Bacon వంటివాఁ డాతనిబుద్ధిని గ్రహింప లేక పో యినాఁడు. తరువారివారిలో నాంగ్లేయసారస్వతతిమింగిల మని

మక్కి-కి మక్కి-గఁ బిలువఁబడు Johnson అనునాతఁడు Shakespeare ను బహుసామాన్యకవిగఁ బరిగణించినాఁడు. అతని కంటె Pope అనువాఁడే ఘనుఁడని సూచించినాఁడు. వైకొంతమును బ్రహ్మజాతివజ్రిమనుకొనుట యంతకంటె మంచిదికా దా? Wordsworth ఎక్కడ! Shakespeare ఎక్కడ! సుద్దకొండయెక్కడ—రజత పర్వత మెక్కడ! కాని, If I have a mind, I can write like Shakespeare'' అని యొతఁ డొకమిత్రునితో ననెను. ''If you have a mind,—but you have not'' అని యాతని మిత్రుఁడు తిరుగఁ జెప్పెను. ఎల్లదేశములలో నెల్లజాతులలో నెల్లకాలములలో జనులుత్తమకవులను గ్రహింప లేక వారిని నిందించుట నిత్యవిధిగ జరుగుచున్నదే కాని కొత్తది కాదు.

''క్షితిపయి వట్టిమాకులు చి♦గిర్వవసంతుఁడుదారసోపగుం।
భితపదవాసనల్ నెఱప♦మెచ్చకచందుఁడుమిన్నునభ్రబస।
న్నతయును సౌకుమార్యము గ♦నంబడఁ బాల్గరగంగఁజేసెనే॥
గతిరచియించి రేని సమ♦కాలమువారలు మెచ్చరే కదా!''

యని యొక రీసన్నివేశమునే తలపోసికొని చిన్నకూను రాగమును దీసినాఁడు. పూచునంతకాలము తీఁగెకు గిల్లులు తప్పవు. ఫలించునంతకాలము చెట్లకు దెబ్బలు తప్పవు. ఇచ్చుచున్నంతకాలము దాతకు దెప్పులు తప్పవు. వ్రాయుట మానుకొనినతరువాతఁ గూడఁ గవికిఁ దిట్లు తప్పవు. ఆధునికులలో మఱియొకరు తమనాటకమునందలి నాందీప్రస్తా

వనములలో నీబాధనే విలక్షణముగ విచిత్రవైఖరిగ వెల్లడించి నారు. వారిపుస్తకము మాకు లభింపక పోవుటచే వారిమాట లనే నేనుదాహరింపఁజాలను. ''ఆధునికకవి యగునీతనినాటక మేల యాడ వలయును?'' అని నటి సూత్రధారుని బ్రశ్నింపఁగ ''నీతఁడు విద్వాంసుఁడు. అనర్గళకవితాధార కలవాఁడు పరిపంచజ్ఞానసంపన్నుఁడు కాని'' యని యూరకుండెను. ''కాని తరువాతి దే మో చెప్ప రేల?'' యని నటి తిరుగ నాతని బ్రశ్నించెను. ''ఈతని కొక్కలోప మున్నది'' అని యాతఁడు పరిత్యుత్తర మిచ్చెను. ''ఎలోప మది?'' యని నటి పరిశ్నిం పఁగ ''నీతఁడు చావక బ్రతికియుండుటయే లోప మని'' సూత్రధారుఁడు పరిత్యుత్తర మొసఁగెను. చచ్చి సనాతను లలోఁ జేరినప్పుడు గాని సమకాలికులబాధ తప్పదు గదాయను కడుపుమంటచేఁ గవి యభముశుభ మెఱుఁగ కుండఁ బలికిన పలుకు లివి. పైది కూను రాగమే కాని యారాగము గొం తెత్తి పాడినని రాఘూటరాగము. జనులతిట్లు శీఘ్రిమరణమును వాంఛింపఁ జేయు చున్నవి గాఁబోలు! కాని సమకాలికులు కవిని మెచ్చుకొన కుండుటకుఁ గారణ మేమియో'' యని పరిశ్నించి కవి సాలోచనముగ నూరకుండెను. ''మి మ్మ్రో జనులు తిట్టు చున్నారో మిాకంటె మా కెక్కువ తెలియునా?'' యని మాలోఁ గొందఱు కవిని గాంచి నవ్విరి. కవి కొంత సిగ్గుపడి ''నాకుఁ దెలిసినయెడల నే నడిగి యుందునా? మిాకుఁ దెలిసిన యెడలఁ జెప్పఁ గూడదా?'' యని వేలతనముతో ననియెను.

"ఆకారణము లన్నియుఁ దెలిసికొన నిది సమయము కాదు. అపక్వకృతిపరీక్ష యిప్పుడు మనకేల? అది మనవిమర్శనముతో సంబంధించినయంశము కాదు. మఱియొకప్పుడు దానిగూర్చి మాటలాడుకొనవచ్చును. విమర్శము ననావశ్యకము లగునంశములతో దీర్ఘ మొనర్చుట తగ" దని మఱియొకరు చెప్పఁగ మఱికొంద ఱాయనతో నేకీభవించిరి.

కోప మాఁపుకొన లేనికవులందఱనలెనే భవభూతియుఁ దనపక్వోజకతఁగూర్చియు సమకాలికజనాదరణరాహిత్యమును గూర్చియుఁ గణినముగ నీశ్లోకమును జెప్పెనే కాని మఱియొకటి కాదు. కాని మనమిత్రు లగుశేషగిరిరావుపంతులుగా రీశ్లోకము నుదాహరించుటలో భిన్నాభిప్రాయు లైయున్నట్లు కనఁబడుచున్నది. ఆయనమాటలనే కిందనుదాహరింతుము. "ఉత్సాహము ఉప్పొంగి కావ్యము చెప్పినప్పుడు చూచి ఆనందించేవారు కలరా లేరా అనేపక్షమ కలగనే కలగదు. "కాలోహ్యయం నిరవధిర్విజులాచపృథ్వీ"యన్నాడు భవభూతిమహాకవి. విషాదముచేతనో, చెప్పలేనిఆనందము చేతనో తెలివితప్పి కవి తననేర్పుఁగొద్ది వెఱ్ఱిమొఱ్ఱికూతలు పెడతాడు. అవి వినేవారు ఉన్నాసరే లేకున్నాసరే—ఆకూతలతో మనసులో ఉన్నభారము కొంత తగ్గుతుంది. సముద్రతీరమున నిలిచి కనుచూపు మేరను ఏదో అనన్యసామాన్యరూపలావణ్యమును చూస్తాడు చిత్రకారుఁడు. అత డక్కడ నిలిచినంతసేపున్నూ ఆరూపము అతనిమనసున అంటే ఉం

టుంది. వదలించుకొందా మన్నా వదలదు. చప్పన ఏదో ఒకఉపాయము మనసుకు తట్టినట్టు అయి నిలచినచోటనే చతి కిలబడి ఇసుకవిూద వేలితో ఏదో గూపము వాస్తాడు. అలలు వచ్చి తుడిచివేస్తవి అని అయినా ఆలోచించడు. అంతలో మనసుకు కొంతతనివి తీరుతుంది. అంతకూ తీరక పోతే ఇల్లుచేరి కాగితముపైని రంగులుపులిమి పటము తయారు చేస్తాడు. అతడు వాస్తూ ఉండగా గాని అరుస్తూ ఆనందిస్తూ ఉండగా గాని మనము చూచినా చూడకున్నా విన్నా విన కున్నా అందుతో అతనికి జోక్యము లేదు. ఇట్లు ఇతరుల మెప్పులతోను, ఆదరములతోను జోక్యము లేకుండా పుట్టిన (వేదములవంటి) సారస్వతమునకు సహజసంపద కద్దు. అది ఆకాశమం దెగిరేపక్షులపాటవంటిది. అడవిలో పూచేపువ్వుల వంటిది. కొండలను కాచేపండ్లవంటిది.''

కాని భవభూతి పాడినపాటమాత్ర మట్టిది కాదు. ''దివ్య మైననాపాట విని యానందించువారు లేక పోయిరి. ఉన్నవారిలో గొందఱు వట్టిచెవిటిమొద్దు లై పోయిరి. చెవి యున్నవారు గంటనాద మేదో, గాడిదెకూత యేదో తెలి యనిమూఢు లైరి. ఇట్టియసరసులయొద్ద బాడక తప్ప దయ్యెను. నాశ్రిమ మిప్పటికి నిరుపయోగ మైపోవలసి వచ్చెను ఈయసరసులంద టీదినమున గాకపోయిన ఱే పైన జచ్చు వారే కాని యుట్టికట్టుకొని యూగులాడువారు కారు. నాపాట శాశ్వతముగ నిల్చియుండునది. దానిని వినువారు, విని యానం

దించువారు బుద్ధిమంతులగునావంటిరసగ్రహణపరీణులు ముందు రా గలరు. వారికొఱకే నేను బాడు చున్నాను. వారే పిని కృతార్థు లగుదురు గాక!" యని భవభూతి యీపాట పాడెను గాని మాపిడిచిగురువగదున జీరవదలినకంఠముతో, మాకంద కునుమమకరందపానమువలనఁగలిగినమత్తుతోఁ గోకిలమువలె నీతఁడు పాడియుండ లేదు. వినువా రరసికు లైపోయి రే— అందువిూఁదట దుష్టు లై తన్ను నిందించుచుఁగూడ నున్నా రే—యని యొకకంట నగ్నితో నొకకంట నశ్రువుతో నీపాట పాడెనే కాని పొలముల పసరును జూచి, యప్పుడే యుదయిం చిన మేఘములనీలిమనుజూచి, యీ రెండురంగులు గలిసినపురిని విప్పి చేరువ నాడుచున్న నెమిలిని జూచి యేదియో యొకవిల క్షణ మగుమహానందము మనసున నుప్పొంగఁగ నప్రయత్న ముగ, నబుద్ధిపూర్వకముగ గేదెలనడుమ నొంటరి యై గొల్ల పిల్లవాఁడు పాడినట్లు పాడెనా? "అలలు తుడిచివే స్తవి అని ఆలోచించ కుండా ఇసుకమీద ఏదో ఒకరూపము వ్రేలితో వ్రాస్తాడు చిత్రకారకుడు." అని మనమిత్రులు సెల విచ్చినా రే! భవభూతి యంత యాలోచనము లేకుండ నీపటము ప్రాయ లేదు. అలలు కావు కదా—అవనీకంపములు కావు కదా—అగ్నిపర్వతములు కావు కదా—ఏయుపద్రవము లై న నీపటమును భగ్నము చేయ లే వనునిండునమ్మకముతో నాతఁ డీమాలతీమాధవీయమును వ్రాసెను. కావున "కాలోహ్యాయం నిరవధి ర్విపులాచ పృథ్వీ" యనుశ్లోకభాగ మసందర్భసమయ

మున, నసందర్భస్థలమున, నసంబద్ధముగ నుదాహరింపఁబడినది. వీరిక్లోకార్థము బోధపడిన ట్లగపడదు. అంత మాలోని శాస్త్రి లవా రీకథను జెప్పిరి.

"ఒకరాజునొద్ద నొకశాస్త్రి లుండెను. రాజునకు రాజ్యము లేదు. శాస్త్రిలకు శాస్త్రజ్ఞానము లేదు. పేరురాజు గారియొద్ద బుట్టుశాస్త్రిగా రాస్థానవిద్వాంసులు. గాజుగా రొకదినమున "శాస్త్రీ! పూర్వకాలాల్లో మనుష్యులు మహా పొడుగంటామ. ఎంతపొడుగో ఎక్కడైన చెప్పొందా?" యని పరిశ్నించెను. చిత్తము. మహాప్రభూ! లే కేమి? సప్తతాలాఃపరికీర్తితాఃయనుసూత్రము ననుసరించి ఏడుతాళ్ళపొడుగని సిద్ధాంతంగా ఘంటాపథంగా శాస్త్రిల్లో చెప్పొం" దని యా శాస్త్రి చెప్పెను. "ధ్రువమత్యగూపకశ్చ ధుంపాత్రిపుట ఏవచ, అటతాళైక్యతాళౌచ సప్తతాలాఃపరికీర్తితాఃయను శ్లోకములోని చతుర్థపాదమును శాస్త్రి యిట్లుదాహరించినాడు "కాలోహ్యం" అనునదీ "సప్తతాలాఃప్రకీర్తితాఃయను దానికి మేనమామపోలికతో దింపఁబడినవిగ్రహమే కాని వేఱు కాదు."

సహజకవినిగూర్చి మృదులముగ సముచితముగఁ జేసిన సంభాషణ మొదిగువ నొక్కసారి యుదాహరింతుము. "విషాదముచేతనో చెప్ప లేనిహసందముచేతనో తెలివితప్పి కవి తన నేర్పుకొద్ది వెఱ్ఱిమొఱ్ఱికూతలు పెడతాడు." ఈమాట లెంత

మృదులత తప్పియున్నవో, యెంతకఠోరముగ నున్నవో మన మిత్రుల కొకరికిఁ దక్క సందఱకు విస్పష్టముగఁ దెలియు చున్నది. మనమిత్రుల కట్లు తెలియకపోవుట మహాకవుల పారంభము. వేదములు సృష్టించినమహర్షులవంటివారినిగూర్చి యాడినపలుకు లివి. సెబాస్! ఆగమర్షులు మనమిత్రులమూల మున నేఁటికిఁ గృతార్థులైరి. ''ఆచార్యులవారు సాలగ్రామ తీర్థమును గతకు చున్నా'' రనగ నెట్లుండునో యంతకంటె వేయిరెట్లు వెగటుగ నున్నది. అదిగాక, ''చెప్ప లేనిఆనంద మేమి?'' ''ఏవెట్టిమొట్టిగనో కవిత్వము చెప్పుట'' యేమి? ''తెలివి తప్పుట'' యేమి? ''నేర్పుకొద్దీ'' యేమి? బోడి నేమి-- తలపై రాగిడి యేమి? అయిననీమోటుమాటలను గ్రామ్యముగా రెట్లు చెప్పిరో రవంత పరిశీలించినఁ దప్ప లేదు.

"Literature then, at its best and truest, is the simple and natural result of this instinctive passion for creative action and expression. It is so natural as often-times to seem almost involuntary. When most sincere, it is less a desire to be heard than a desire to speak. The true poet utters himself, as it were in solitude. Filled with anguish or rapture, he cries out in his passion, not knowing and not caring who shall hear or who forbear. The cry is, at least, a relief to his overburdened spirit'' దీనిలోఁ ''తెలివి తప్పుట'' యెక్కడ నున్నది? ''నేర్పుకొద్దీ'' యెక్కడనున్నది? ''వెర్రిమొర్రికూత''

యెక్కడ నున్నది? ఇదిగో ! లే కేమి? "He cries out in his passion" అని లేదా? 'cries out' అనఁగ వెట్టి మొట్టికూఁత లని యర్థము వాఁయ వచ్చునా? వెట్టి మొట్టికూఁత లే యగు నెడల నివియే వేదమువంటిసారస్వత మె ట్లయ్యెను? తెనివితప్పి పేఁలువాఁడు కాఁపాగారియభిప్రాయపరికారము 'True poet' యెట్లు కాఁ గలఁడు? అటు వైసఁ గల్లుగంగమ్మదాసు లందఱుఁ గాళిదాసు లే—'cries out' అనఁగ "నేడుస్తా" డని ప్రాసినయెడల నింతకంటె సందర్భముగ నుండు నే మో? 'తెలివితప్పుట' తో సరిపో లే దా? దానికి వెట్టిగూడఁ జేర్పవలసి వచ్చెనా? ఆవెట్టి చాలక దానికి మొట్టియొకటి యదుకు పెట్టవలసి వచ్చెనా? ఆవెట్టిమొట్టిచాలక దానికిఁ దోఁకగఁ గూఁత యొకటి కూర్పవలసి వచ్చెనా ? ఈమణిహారమునకు 'పెడతాడు' నాయకమణియా ? ఇట్టివాఁత లేల వాఁయవలయును ? రామాయణమునఁ గైకేయి కొకచోట మధ్యమాంబ యని చెప్పఁబడి యున్నది. ఈమె దశరథునకు నడిమి భార్య గదా యని యెంచి Kikeyi is Dasaratha's midwife' అని వాఁసి ముసలిరాజునకుఁ బురుషగర్భ మాపాదింప వచ్చునా ? "మాపిల్లవాని కున్నవి రెండే యవగుణములు. తనకుఁ దోఁచదు—ఒకరుచెప్పిన వినఁ" డనినట్లుగ మాఁమితుఁ లన్ని యోగ్యతలు గలవా రే కాని వారికి రెండుమాత్రములోపము లున్నవి. తాను ప్రాసినది పెంట— ఒకరిదారినిఁ బోవఁ జాలరు. తనకు గిట్టని, లోకులకు గిట్టని యీవాఁత లెందులకు?

గ్రంథకర్తృఖ్యాతిని గోరకుండ వీ రూర కుండినయెడల దేశీయులెంత నిశ్చింతులై యుందురు ?

తరువాత:—"మహాకావ్యము, ఒక్కరోజులో చెప్పినది కాని, ఒక్కపుణికిలో పుట్టినబుద్ధులవల్ల ఏర్పడ్డది కాని కాదు." 'పుణికి' అనగ నేమో మాకుఁ దెలియలేదు. దాని వైఖరిఁబట్టి యది విశేష్యములాగునఁ గనఁబడు చున్నది. ఈ శబ్దమున కర్థ మే మని యందఱు నడిగితిమి. ఎవ్వరు చెప్ప లేక పోయిరి. సీతారామాచార్యులవారినిఘంటువును జూచితిమి. ఈ శబ్దము దానిలో లేదు. 'పుణికిరించు' అనఁగా "కొంచెముగా ఇచ్చు, 2 (సన్నిపాతదోషముచేత వేళ్ళతో) గ్రహించు," అని యున్నది. "పుణికిళ్లు" అనఁగ "బాలక్రీడావిశేషము" అని యున్నది కాని "పుణికి" కనఁబడ లేదు. ఇది గ్రంథార్హమగు శబ్దము కా దే మో? విశాఖపట్టణము గంజాముజిల్లాల వ్యావహారికభాషలో నిది యేయర్థమున వాడఁబడుచున్నదో మాకుఁ దెలియదు. మాతూర్పుమిత్రులు నెవరి నైన నడిగి తెలిసికొంద మని యూహించితిమి. చేతిలో నున్న పశ్చిమమిత్రులనే యడుగ రా దా యని యొకరుద్ఘాటించిరి. అంతఁ గాని పొగా రీసందర్భమున నేమి చెప్పిరో మఁ చితిమి. వారిగ్రంథమున నిట్లున్నది. "It is a mistake to suppose that a great literary master piece is altogether the product of a single day or of a single brain." 'పుణికి' అనఁగా

'పుట్టె' యని యర్థ మనుకొంటిమి. ఇది పునుక శబ్దమునకు సంక
రరూపము కాఁబోలు !

ఈయధ్యాయము 'కావ్యము—జీవితప్రతిబింబనము'ను
గూర్చి నదై యున్నది. ఈప్రతిబింబన మనుమాట క్రాపా
గారి Revelation కుఁ బర్యాయపదముగా మనమిత్తు లుప
యోగించుటచేత నిది త ప్పని యిదివఱకుఁ జెప్పి యుంటిమి.
క్రాపాగారిగ్రంథమున నీయధ్యాయమునకు శీర్షిక Literature
as a revelation of life'' అయియున్నది. Revelation కు
'ప్రతిబింబన' మనుమాట యెట్లు సరిపోయిన దో మాకు దు
ర్బోధ మై యున్నది. ఈప్రతిబింబన మనుమాట సార్థకపఱ
చుకొనుటకుఁగాను మామిత్తు లీయధ్యాయమునందలి ప్రథ
మవాక్యము నిట్లు వ్రాసినారు. ప్రవాహిని అయినమానుష
జీవితమునుంచి పుట్టినది అవుటచేతనే సారస్వతములో మాను
షజీవితము ప్రతిఫలించి తననిత్యానిత్యత్వమును తెలుపుతున్న
ది.'' 'ప్రవాహిని' అని చెప్పినయెడలఁ బ్రతిబింబనమున కవ
కాశ ముండును గదా యని యీమాటను బ్రథమమందే ప్ర
యోగించినారు. కాని యీమాట మాతృకలో నున్నదా కల్పి
తమా ? తెలిసికొందము క్రాపాగారిమాట లివిగో ! :—

'It is because literature is, in the truest conception of its nature, a revealer of life and an interpreter of its mysterious significance '' వీనిలోఁ బ్రవాహిని యేది? ప్రతిబింబన మేది ? కావున నీరెండును స్వకపోలకల్పితము

లనక తప్పదు. క్రొపాగాదిమాటల కర్థ మేమియో తెలిసికొనిన మీఁదఁ గదా వానికి వన్నెలుచిన్నెలుగ నేవో కల్పనల నొ నర్పుట. అట్లు చేయుటకు శక్తిచాలనప్పు డీపనికిమాలినకల్పన లెందులకు? మాత్కలోనిమాటలనుగూడ విధ్వంసము చేయు టకా? మనమిత్రులు 19 వ పుటలో మఱియొక సందర్భమున నిట్లువ్రాసిరి. ‘‘పెద్దనవంటిమహానుభావుడు పుట్టుననీ, అతఁడు మనుచరిత్రవంటిగ్రంథము చెప్పుననీ అతనికి పూర్వులు అను కొని యుండరు. వివేకవర్ధనిలో ప్రచురించిన ప్రహసనములు వీరే శలింగముపంతులుగారు వ్రాతురని అంతకు పూర్వులు ఎవరు ఎరుగుదురు?,, అంతేకాదు. పైవాక్యములకు మేము కొన్నివా క్యములఁ జేర్చెదము. ‘‘క్రొపాగాగూ! శేషగిరిరావుగారి వంటిభాషాంతరీకర్త పుట్టు ననియు, మీగ్రంథ మింతధ్వంస ము చేయు ననియు మీ రెప్పు డైన ననుకొంటిరా? మీకుఁ గూడ దురదృష్టదినములు కాఁబోలు!

ఎటు లైన నేమి? పత్రికాహిని, ప్రతిబింబనము కేవల కల్పితములు. సరే! అట్లు కల్పించిన వా రేమాత్రపుసౌభా గ్యముగ వ్రాసినారో చూతము. మానుషజీవితము నది యని చెప్పినారు. అది నీరు గలిగియున్నవస్తు వగుటచేత దానిలో మఱియొక్కటి దో ప్రతిఫలించె నని చెప్ప వలయును గదా? కాని ‘‘సారస్వతములో మానుషజీవితము ప్రతిఫలించి,, అని మనమిత్రులు వ్రాసినా రెందుచేత? నీవలె నున్నది సారస్వత మా? మానుషజీవితమా? ‘‘పత్రికాహిని యైన మానుషజీవి

తమా? ''పరివాహిని యైన మానుషజీవితమసి,, వారు చెప్ప లేదా? నీటియొడ్డున బుట్టినచెట్టు నీటిలోఁ బ్రతిఫలించును గాని నీరు చెట్టులోఁ బ్రతిఫలించునా? సముద్రమునఁ బుట్టినపగడపుఁగొండ సముద్రమునఁ బ్రతిఫలించునుగాని సముద్రము కొండలోఁ బ్రతిఫలించునా? ఏమిమాటలు! ఏమి యనర్థములు! ఏమి సందర్భములు! ''మేక గాండ్రుమని యరచేసరికి కొబ్బరికాయ రాలినది. అందుకు జపానువా రొప్పుకొన్నారు కారు. దానిమీద క్రొత్తగా చేసుకొన్న పెంపు చెల్లనన్నారు. ఏ మైనా గాని కోమటివానికి అంతో యింతో అక్కడో యి క్కడో తామరమాత్రింతప్ప దని హైకోర్టువారు నిండుబల్ల తీర్మానంచేసినారు,, ఈవాక్యత యెంతసందర్భముగ నున్నదో మామిత్రులవ్రాత యట్లున్న దని చెప్పుటకు విచారపడు చున్నాము. అది కాక ''మానుషజీవితము తననిత్యానిత్యత్వ మును తెలుపుతున్నది,, తెలుపున దేది? మానుషజీవితము; కాని మానుషజీవితముయొక్క ''నిత్యానిత్యత్వము,, ను సార స్వతము తెలుపుతున్న దని యింగ్లీషుమాటలవలన నర్థమగుట లేదా? ''It becomes in turn a revealer of life and an interpreter of its mysterious significance'' 'It' అనఁగా సారస్వతము "Mysterious significance" అనఁగ నిత్యానిత్యత్వమని యర్థము వ్రాసినారు. ఇది సరిగ నున్న దే మో మాపాఠకులు గ్రహించుకొనవలసినదే. ఇఁక జెప్పుటకు మాకసహ్యముగ నున్నది.

తరువాత:—కొన్ని పంక్తులకు దిగువను మామిత్రులు వ్రాయు చున్నారు. ''ఒకేవిధ మైనసౌందర్యము ఒకనికి మెట్టి ఎత్తించును. ఇం కొకనిని ఆకర్షింప లేక పోవును. చరిత్రలో మన మిట్టివింతలు విని ఆశ్చర్యపడ వచ్చును. మనుచరిత్ర చదివితే దీనిమర్మము తేటపడుతుంది. ఇదే చరిత్రకున్న సార స్వతమునకున్న భేదము,, దీనియర్థము మాకు బోధము కా లేదు. ఈమాట లేవియు మాత్మకలో లేవు. ఇది యొక య లాకికధోరణి. ఇంతకంటె దీని నేమనము ? ''ఒక్కమో స్తరాడదే ఒకనికి రంభ—ఒకనికి కుబ్జ. పాకశాస్త్రములో మన మిట్టి చమత్కారములు చూచి ఆశ్చర్యపడ వచ్చును. త్యాగరాయకృతులు పాడితే దీనిమర్మము తేటపడుతుంది. ఇదే వంట కు పాటకున్న భేదము,, ఈశ్లోరణికిం బైధోరణికి నేమంతభేద మున్నది ?

తరువాత—'' ఊహలు పెంచడముచేతను విషయ విభాగముచేతను నఖశల్యపరీక్షచేతను తేలేది కాదు మన స్తత్వములోనిరహస్యము,, అని మనమిత్రులు సెల విచ్చినారు. నఖశల్యపరీక్ష యనునది యాంధ్రలోకమునకే కాదు—అఖిల జగత్తునకుం గూడ వింత. ఇట్టివాక్యాతలు వాక్యసనవా రార్యుల లోనే కాదు—ప్రపంచమున నిదివఱకుం బుట్టినయేజాత్యంతో గూడ నుండ రని చెప్పవచ్చును. ఏకాలమున నెవ్వరికింగూడ నిట్టియూహాము మనస్సునం బొడకట్టి యుండ లేదు. పొడకట్టి యున్నను లోకోద్ధరణార్థముగ ని ట్లెవ్వరు వ్రాసియుండ లేదు.

మనమిత్రులే యీనూతనసృష్టికిఁ గలియుగవిశ్వామిత్రుఁడు. నభూతో నభవిష్యతి యని చెప్పఁదగినపరిజ్ఞ నిటఁ గనఁబఱచి నారు. కాని యీసామెతమాత్రము కేవల ముపజ్ఞారహితమై నది కాదు. దీనిసృష్టికి స్తనశల్యపరీక్ష ప్రాతిపదికము. స్తనశల్య పరీక్ష యనుట యసభ్య మని యెంచి కాఁబోలు మినమిత్రులు దానిని నఖశల్యపరీక్ష యని యసహజముగ మార్చినారు. సభకుఁ దగియుండునట్లు చేయఁ దలఁచి సహజవైఖరి నిటఁ జంపినారు.

అంతట మాలో నొక్క రీకథను జెప్పిరి. ‘‘పరమానం దయ్యగారు పాదచారి యై దేశాటనమును జేయుటవలనిక్లేశము ను సహింప లేక, గుట్టపుగొడ్డు నొకదానిన్ని గొనితె మ్మని తమ శిష్యుల కాజ్ఞాపించిరి. అద్దేయని శిష్యు లంగడికిఁ బోవుచు గురువుగారు గొనితెమ్మన్నవస్తు వేది యని దారిలోఁ దమలోఁ దా మిట్లు వితర్కించుకొనిరి. ‘వారు తెమ్మన్నది గుట్టపుగొడ్డు కాని యట్టిశబ్దము ప్రపంచమున నుండదు. అట్టివస్తువునుండదు వారు పొరపాటునఁ బలికినది గొడ్డే కాని పరమార్థమున నది గుడ్డుగాని గొడ్డు గాదు. గుట్టపుగుడ్డనఁగ నర్థ మున్నది. అర్థ మున్నప్పుడు వస్తువుండి తీరవలసినదే. అంచులకు సందేహము లేదు. పిల్లకంటె గుడ్డు చవుకగ దొరకునని యు, దానిని నిమ్మళ ముగా జపముచేఁ దామే పొదిగి సులభముగఁ బిల్లను జేయ వచ్చుననియు గురువుగారు గుడ్డుకోఱ కాశపడిన ట్లూహించు కొని యంగడిలోని వర్తకుల

నెల్ల నొకవరుసనుండి మీయొద్ద గుట్టుపుగు డ్డున్నదా యని యడుగఁ జొచ్చిరి. వారిప్రశ్నను విని పో పో యని కొంద అనిరి. చీ చీ యని మఱికొంద అనిరి. గుడ్డు లభింపక పోవుటచేఁ బ్రాణము విసిగినవా రై కూరలయంగడిలోఁ గూడఁ గనుఁ గొంద మని యచటికిఁ బోయి యచటివ ర్తకుని గూడ నిటు లే యడిగిరి. ఆవ ర్తకుఁడు తెలివి గలవాఁడు. ఆమాటలను విని 'ఆర్యులారా! మీ రెవ్వ'రని యాతఁడు వారి నడిగెను. మేము పరమానందయ్యగారిశిష్యుల మని వారు ప్రత్యు త్తర మిచ్చిరి. నేను నటులే యనుకొంటి నని యావ ర్తకుఁడు మందహాస ముతోఁ బలుకుచు 'మీ కెఁ బెద్దగుడ్డు కా వలయునా చిన్న గుడ్డు కా వలయునా' యని వారి నడిగెను. ఏగు డ్డయిన మా కెందులకు? మాగురువుగారికిఁ గా వలయును. వారియొడ్డు పొడుగునకుఁ దగినంతగుడ్డు నిప్పింపు' మని యావ ర్తకుని గోరిరి. సరే యని లోనికిఁ బోయి యొకబూడిదగుమ్మడికాయను దెచ్చి వారియెదుటఁ బెట్టెను. ఈగుడ్డు గురువుగారికి సరిపోవును గదా యని తమలోఁ దాము పరిశ్నించుకొని సంతుష్టిపడినమీఁదట దీనిఁబెల యెంత యని యడిగిరి. నలువది రూపాయ లిచ్చి తీసి కొనవచ్చు నని యాతఁడు పలుకఁగ నాధన మాతని కిచ్చి దానిని దీసికొనిరి. దీనిపైని గాఁడవలె నున్న దదియే మని వారిలో నొకరు పరిశ్నింపఁగ 'నిప్పటివఱ కింకను వెండుక్క దొడుగ లేదు కాని ముందు రాఁబోవుతోఁక కిదియే మూలా ధారతత్వ' మని యాతఁడు పరిత్యు త్తరము చెప్పెను. 'ముందు

బయలుదేఱుతోఁక యని యను చున్నాఁడు. ఈగుఱ్ఱమునకు
రెండుతోఁక లుండును గాఁబోలు. రెండురికాబులగుఱ్ఱమని వి ని
యుంటిమి. కాని రెండుతోఁకలగుఱ్ఱ మని వి ని యుండ లేదు.
రెండుతోఁకలగుఱ్ఱమునే యింతతక్కువ వెలకుఁ గొనినయెడల
గురువుగారు మఱింతసంతోషింతు' రని తమలోఁదాము ర హ
స్యముగ ననుకొనుచు నశ్వాండమండితహస్తపుండరీకు లై
గురువుగారియొద్దకుఁ బోయిరి. గొడ్డును గుడ్డచేసి వీ రెంత
పరిపంచజ్ఞానమును వెల్లడించిరో స్తనమును నఖము చేసి
యంత కాకపోయిన నందులో సగ మైన జ్ఞానమును మన
మిత్రులు వెలడించు చున్నారు."

ఒకవేళ 'స్తనశల్యపరీక్ష' యున్నప్పుడు 'నఖశల్యపరీక్ష'
యేల యుండఁ గూడ దని మనమిత్రులు భావించి రే మో!
'చెవిటివానియొద్ద సం కూఁదిన' ట్లని యన్నప్పుడు 'గుడ్డివాని
యొద్ద డోలువాయించిన' ట్లని యేల యనరా దని తగవులాడు
గ్రంథకర్త యుండునా? 'తోలు వెల్లిమద్దెలయొద్ద మొఱ్ఱవెట్టు
కొన్నది'యని యున్నప్పుడు 'గోఁకలి వెల్లి తి త్తియొద్దఁ గూసిన
దని యెందులకుఁ గొఱ్ఱిత్తసామెతను గల్పింపఁ గూడ దనుకవి
చేతిలోఁ గల మం డుట తగునా? గడ్డపాఱయుండుట తగునా?
ఇట్టిమాటలు మేమనుకొను చుండఁగ మాలోనొక రిట్లుపలికిరి.
"ఒకయాస్థానమున నొకకవి యుండెను. అతఁడు బ్రాహ్మణుఁడు.
లంబోదరుఁడు. భోజనప్రియుఁడు. ఈయన భోజనప్రియత్వము
ను దెలుపుట కై యొకచిన్నకథను జెప్పెదను. ఈతఁడు కవి

యై పంచాంగశ్రవణ మొనర్చుబ్రాహ్మణుఁ డై సేవించు ప్రభుని లోకక్రదివా నుండెను. ఈయన వెలినాఁటి నియోగి. వైష్ణవమతస్వీకార మొనర్చినవారు. దృఢదేహము గలవారు. ఆఱడుగులనఱ పొడు వగుస్వగూపము గలవారు. అమితాహార ప్రియులు. మూఁడుతవ్వలబియ్యపుఁజితాన్నమును మూఁడు ముద్దలలో దిగమ్రింగఁగలదిట్టరి. కవికూడ భోజనప్రియుఁడే. కాని వీ రిద్దఱిలో నెవ రధికాహారము గొనఁగలరో చూతమని వారిప్రభుఁ డుద్దేశించి యొకనాఁటిరాత్రి భోజనానంతరమున వారినిర్వుర నాస్థానమునకుఁ బిలిపించెను. వాడుకూడ భోజన మొనర్చియే వచ్చిరి. ప్రశస్త మగుమిఠాయిని వైష్ణవునిచేఁ గొంతయు నడ్వెత్తిచేఁ గొంతయుఁ జేయించి యుంచితిని; మీ రిద్దఱు కూడ భుజియింప వలయును.' అని ప్రభుఁడు సెలవిచ్చెను. అద్దే యని కవిగా రాస్థానశాల ప్రతిధ్వని యిచ్చున ట్లొకగట్టి లొట్టను గొట్టాక్షించిరి. దివానుగారు ముసిముసినగవులతోఁ దమయంగీకారమును సూచించిరి. 'అంతయే కాదు. మీలో నెవ్వ రెక్కువ భుజియింపఁ గలరో మాకుఁ గనుఁగొన వలయు ననికుతూహలముగ నున్నది. కావున మోమోటము వీడి, శక్తి నంతయు వినియోగపఱచి, యొకరికంటె నొకరెక్కువ భుజియింప వలయు ననుపంతమును దెచ్చుకొని మఱి భుజియింప వలయు' నని ప్రభుఁడు పలుకఁగఁ బంచాంగపుబ్రాహ్మ ణుఁడు పరిధానునివంక గొంతభయముతోఁ జూచి 'అధికారు లగువారితో నావంటివానికిఁ బంత మేమి?' యని ప్రభుపుతో

మనవి చేసికొనెను. 'మీకట్టిసందేహ మక్క-అ లేదు. మీరు నిస్సంశయముగ భుజియింప వలయు' నని యాబ్రాహ్మణుని పరిభువుగారు హెచ్చరించిరి. దివానుగారు నూతనవీరవైష్ణవ మతస్వీకర్త యగుటచే నద్వైతులయందుఁ గలుగు నిరసన బుద్ధితో 'ఓయివెఱిబ్రాహ్మణుఁడా! నేను గోపింతు నను సందేహము మీ కేల? నే నలాకికుఁడను గా నే! ఛాందసపుఁజోరణిఁ కట్టిపెట్టి చేత నైనయెడల భుజియింపుము.' అని బ్రాహ్మణునితో నిర్లక్ష్యముగ నాయన మొగమువంక నైనఁ జూడకుండఁ బలికి 'బాబూ! ఈయన నాకాలంతమనుష్యుఁ డైనఁ గాఁడు. ఈయనతో నాకు బంతి మేమి?' యని పరిభువుతోఁ బలికెను. 'ఎక్కడకు? ముఖేముఖే సరస్వతి' యని కవి తనలోఁ గొంత గొణుఁగుకొనియెను. పరిభుఁడు పరిధానుని సమాధానపఱిచి మిఠాయిఁ దెప్పించెను. అద్వైతుఁడు చూచు చుండఁగ నావిశిష్టాద్వైతి భుజియింపఁడు గావున వారి కొకచాటు తెర నిర్మింపఁబడెను. దానినడుమ నాతఁడు పవేశించి బోనులో నున్నపులి వలెఁ బ్రకాశించెను. కవి యొక-తడివస్త్రమును గట్టుకొని పీటపైఁ బదాసనస్థుఁ డై కూరుచుండి వచ్చుచున్నమిఠాయి తట్టవంకఁ జూచి యొకవిలక్షణ మగులొట్టను మఱిలఁ బ్రిసాదించెను. ప్రధానుని కొకవైష్ణవుఁడు మిఠాయి వడ్డించు చుండెను. కవిగారి కొకబ్రాహ్మణుఁడు వడ్డించు చుండెను. ప్రధానుఁడు తెరలో నిశ్శబ్దముగ భుజియించు చుండెను. కవిగారు బట్టబయటఁ గట్టుదిట్టము లగులొట్టలరట్టుతో భుజియించు చుం

డెను. మిఠాయియుండలు పెద్దవెలఁగకాయలంతవి. వా రిట్లు రెండుగంటలు భుజియించినతరువాతఁ గవిగారు దూరమునఁ గూర్చుండిన పరిభువుగారు దద్దఱిల్లి పడున ట్లొక్కతేర్పు బేరునఁ దేర్చి పరిభువుతో ని ట్లనియెను. ‘‘ఇదివఱ కెంతసేపటి నుండియో భుజియించుచున్నాను. ఇఁక నెంతసే పైన నీరీతిగఁ బ్రభువువారికటాక్షముచేత భుజియింపఁ గలను గాని వెనుకాడు వాఁడను గాను. ఈసరికిఁ బ్రిథానుఁడుగా రెన్నియుండలు భుజి యించిరో నేనెన్నియుండలు దింటినో లెక్కఁ జూపింపుఁడు. 12 గంటలు కా వచ్చుచున్న దనుకొందును. ఇఁక నట్టెసేపు భుజి యింపఁ దగదను కొందున్నా.,, ఇట్లు వీరు పలుకఁగనే ప్రధానుని తెరయొద్దకుఁ బ్రభుఁడు పోయి ‘‘మీ రే మైన నింక భుజియిం తురా?’’ యని యాయన నడిగిరి. ‘‘భుజియింప’’ నని యాయన ప్రత్యుత్తర మిచ్చిరి. అంతట నెవ్వరెవ్వ రెన్నియుండలు భుజి యించిరో లెక్క చూడఁగ బ్రిథానుఁడు పందొమ్మిదియుండలు దినినట్లు తెలిసెను. అప్పటికి నిరువదియేడవయుండను గవిగారు చిదుపు చున్నారు. కవిగా రే గెలిచినా రని పరిభుఁడు పలికెను. తూర్పునుండి వచ్చినయాప్రభుని బావగా రొకరు ‘‘అద్వైతము విశిష్టాద్వైతమును గెల్చిన,, దని కొంత తెలివితక్కువగఁ బరి హసించిరి. ఈమాటలపై దివాను మఱింతకోపముతో నింటికిఁ బోయెను. కవిగా రింటికిఁ బోయి తాను పరిత్రిరాత్రిమును మా మూలుగ భుజించుపారణపుమద్దలంతి మూఁడుపచ్చిగోధుమ పిండియుండలను బండ్రెండు గొట్టకుండనే భుజించి పండుకొనెను

తెల్లవాఱఁగనే కాలకృత్యములను నిర్వహించుకొని స్నానము చేసి త్రిపుండ్రాలంకృతుఁ డై పంచాంగపుఁగట్ట చేతఁ బుచ్చుకొని యథారీతిగఁ గవియాస్థానమునకు విచ్చేసెను. ప్రభానుఁడు రా లేదు. ఎనిమిదిగంట లైనది. ఇంక రా లేదు. ఆయన యేమి చేయుచున్నారో చూచి రమ్మని యొకసేవకుని వారియింటికిఁ బ్రభుఁ డంపెను. షడుత్తరశతపర్యంత మెగబ్రాకినమహాజ్వర ముతోఁ జూడుకుడుత్త మ్మవారితిరుప్పావులోని పాశురములను దలకిందుగఁ జదువుచు మంచముమీఁదనుండి లేచి పాఱిపోవఁ బ్రియత్నించుచు మహారణగుణధ్వనిఁ జేయుచుఁ బ్రిధానుఁ డుండెను. ఇరువదియొక్కలంఘనములు చేసి చావు తప్పి యాఱుమాసములకుఁ దిరుగ నాతఁడు మనుజుఁ డయ్యెను. ఇది మనకవిగారికథ. ఈయనకు భోజనప్రియత్వ మెంతదియో కవితాప్రియత్వ మంతది. నోటికందిన దెల్లను వా రెట్లు భుజియించిరో నోటికి వచ్చిన ట్లెల్లను వారు కవితఁ జెప్పిరి. వారి కవితాభోజనప్రియత్వసంపుటీకరణమునకు వారు రచియించిన యీపద్యమే నిదర్శనము. విద్యానగరాస్థాన మొక్కవిస్తరిగా నుల్లేఖించి యున్నారు.

సీ. అధిపాన్నరాయు లే ఆస్థానపండితుల్
ఘనుఁ డగుపెద్దన్న కందిపప్ప
అష్టదిగ్గజము లే అష్టావకాయలు
ఆరామలింగంబు చారుపులుసు

పరమాన్నపాత్రంబు భట్టుమూరితికవి
ఆతిమ్మకవిరాజు నేత్రిదొన్న
అప్పడాల్ వడియాలు ఆచోపుదారులు
రహిని పచ్చళ్లు పారాజవాన్లు
పప్పుకూరలు సంగీతపాటగాళ్లు
మెంతి పెఱుగులు భోగము మేళములును
ఊరుబిండులు చిల్లరివార లెల్ల
మేలు అప్పాజి ఊరినమిరపకాయ.

ఈతనికవిత్వ మిట్టి దట్టి దని చెప్పుటకు వాణీభర్త
కైనను నలవి కాదు. ఆతఁడిప్పుడు శాశ్వతముగ శారదాసన్ని
ధానమునే చేరినాఁడు. వాడుకలో నున్నశబ్దములను నిరా
ఘాటముగ నుపయోగింతు మని మనగాగ్రిమ్యవాదులు గరువ
పడెదరు గాని యీయనశబ్దపరియోగచాకచక్యములో సహా
సాంశ మైన వీరికి లేదు. కలముపెంట రాని, నోటిపెంటఁ
బలుకని, కల్పనకు లొంగని, బుద్ధి కందనిశబ్దముల నాతఁడు
పరియోగించినాఁడు. వ్యాధు లనంతము లని చెప్పుదురు కాని
యీతనికల్పన లనంతము లని చెప్పఁదగును. దృతసంధితోఁ
బద్యమారంభించిన కవి యొక్కయీతఁడుతప్ప సృష్ట్యాదినుండి
యిప్పటికి రెండవవాఁ డేఁ డీ?

"నతఁడును నేను నప్పుడు తునాయనఁ జూడఁగ నేగి నాతునిఁ
కతిపయగోజు లుండితిమి కాని మనాధికనాయనద్వయీ
కితఁడు తులొచ్చునే &c. &c."

అని యాయన వ్రాయఁగలిగెఁ. నడుమ నాకస్మికముగ నవారణముగ స్వచ్ఛందముగ వచ్చినదృతములకు లెక్క యున్నదా? ''తిరుపతు లన్న వాక్యముకు దేవత లై నుపమాక ద్వాగకావరులన &c. &c.'' ''వాసమెఱుంగ వైతి వింక బాగు బళా నిది నీకు లేదు &c.'' అనుపయోగము లాకసమున జుక్కలవలెఁ గోటు లైనఁ గలవు. ఆయన యొకసారి తన ప్రభువు పై నొకపద్యము చెప్పెను. ఈతనియాస్థానమున నీతఁడు కవియుఁ బురోహితుఁడుగఁ గూడ నుండెను. ఇతనిపద్య మంతయు నాకు రాదు. వచ్చినంతవఱకుఁ జదివెదను.

''పాకిట.....నృపాలునికీర్తి మరాళి స్వర్గము
దీకువమొట్టి ముక్కున విదిర్చిన.....
జోకదలిర్ప నెంతయును శుద్ధసురన్నది రుద్రిరూపి యై
బ్రాకి ఝడేటిపేరఁ బిలువంబడె వింటిరె చిత్రవింతల్ల.''

ఈపద్యము నాతఁడు సభలోఁ జదివెను. అటకు మఱి యొకగ్రామమునుండి విచ్చేసినపండితుఁ డొకఁడు ''సురన్నది'' యనుప్రయోగమసాధువు కాదా యని యాతని ప్రశ్నించెను. ఈ కవి తోఁకఁద్రొక్కినవ్రాఁచువలె బుస్సు మనుచు ''వియన్నది, మరున్నది'' యని పెద్ద లేడ్చి యుండఁగా ''సురన్నది'' యని నే నేడిస్తే యేమిపుట్టి మునిఁగిపోయిం'' దని తీవ్రముగ ననెను. మఱియొకసారి,

''కడ్డొక రెడ్డితిలకము
దుడ్డిచ్చుటలోన మిగుల దొడ్డా దాతా &c.''

అని యాతఁడు చదివెను. ‘‘కడ్డ’’ ని యుండ వచ్చునా యని యెవ్వరో యాతని నడిగిరి. ‘కలదు’ కి ‘కద్దు’ న్నప్పుడు ‘కలదు’కి ‘కడ్డు’ంటే హానా? అపకీర్తా యని యాతఁడు పలికెను శబ్దములకు స్వేచ్ఛానుసారముగఁ దోఁకలు తగిలించుటలో గ్రామ్యవాదు లేఘను లని యనుకొను చున్నారు గాఁబోలు! యతిని జావఁగొట్టుటలో శేషగిరిరావుపంతులుగా రే ప్రథము లనుకొను చున్నారు కాఁబోలు! ఈదిగువపద్యమును జూచిన నెవరి పస యెట్టిదో తెలియును.

‘‘గతికిఁ సారటుబండీ
క్రొతిలో ఫలహారములకు ఖండామండీ
అతుకుకు బియ్యపుపిండీ
సతతము సరబ్రతుకు యేకదండాగొండీ’’

ఇదిగాక మఱియొకచిత్రి మైనపద్య మున్నది.

గీ. త్రిపలపులును పిత్తళపుపాత్రమున గాచి
తినగ ద్విజులకు దొరికించుకొనియెత్రికలు.’’

ఈపదార్థమును జదువఁగ నట నున్నయొకపండితుఁడు త్రిపలపులు సనఁగ నేమి యని యడిగెను. త్రిపలపులు సనఁగ బప్పుపులు సని యర్థ మని యాతఁడు చెప్పెను. త్రిపలకుఁ బప్పుని యర్థ మెట నున్న దని పండితుఁడు తిరుగ నడిగెను. ‘ద్విరేఫమున, కు దుమ్మెద యని యర్థ మెట్లు వచ్చిన దని యాతనిని గవి యడిగెను. భ్రమరశబ్దమున రెండు రేఫము లుండుటచేత ద్విరేఫశబ్దమునకుఁ దుమ్మెద యని యర్థ మని

యాతఁడు పలికెను. ‘‘పప్ప,, లో మూఁడు ‘ప, లుండుటచేత ‘‘త్రిప,, లనగఁ బ ప్పని యర్థ మని కవి జాడించి పలికెను. ఆ పండితుఁడు ముక్కుపైఁ జేయి వైచికొని యొక్కని మేష మూర కుండి మఱి ‘‘త్రిక,, లనఁగ నర్థమేమని కవి నడిగెను. ‘‘అదే పంపిణి. త్రిక లనఁగఁ గక్కు లని యర్థ,, మని యాతఁడు చె ప్పెను. ‘‘శబ్దసృష్టి యేడ్చినట్లే యున్న,, దని యాపండితుఁ డొడలు మండఁగఁ బలికెను. ఇదే మూఢత! ద్విరేఫమున్నప్పుడు త్రిప లెందు కుండఁ గూడదు? మనసునకుఁ గల్పన లేక బుద్ధికి దెగువ లేక పదములుకూర్చుటలో నేర్పు లేక, యొక చోటిసారస్య ము మఱియొక చోటికి లాగుటలో పట్టు లేక రసము లేని పాఁతపద ములతోడనే గుడుగుడుగుంచము లాడుటవలన భాషయెట్లువృద్ధి కాఁ గలదు? ఒకసమాసము చూచుసరికి దానివంటిదానిని దింపు టకు బుద్ధి యట్టియట్టి యందిపుచ్చుకొనవలయును గాని దీని కేమి మార్గమా? సూత్రమా? ద్విరేఫము నో నన్నవారు త్రిపలను గా దని యే మొగము పెట్టుకొని యనఁ గలరు?,, అని యాకవి పలికెను.

ఇట్లే మనమిత్రు లూహించుకొని యీయసన్యసాధా రణనఖశల్యపరీక్షాసృష్టి నాచరించి రేమో? ఎవరు చెప్పగలరు? బుద్ధిమంతులు ప్రకృతిజ్ఞానసంపన్నులు నగుపూర్వులు రచియిం చిన సామెతను ధ్వంసము చేయవలసినంతయావశ్యకత మన మిత్రుల కిప్పు డేమి కలిగెను. అది యసభ్య మని తోఁచిన యెడల ‘‘శల్యపరీక్ష,, యని దాటుకొని పో నచ్చునే—అటు

లైనఁ జేయక స్తనశబ్దమును దొలఁగించి నఖశబ్దమును నాస్థా
నమున కేల చేర్ప వలయును? అసభ్యతను దొలఁగించునుద్దే శ
ముతో నర్థమును మంటఁ బెట్టుట యెందులకు? అసభ్యసమా స
మును బ్రయోగింప మానివేయ రా దా? ప్రయోగింపు మని
బలాత్కరించినవా రెవ్వరు? మానివేయు వలసినవాఁ పూర్తిగ
వదలివేయ వలసినది కాని పూర్వపుసామెతను శిరచ్ఛేదన
మొనర్చి తోకనుమాత్రము భద్రపఱచి తలయొకటి క్రొత్తది
దానికిఁ దా నమకనేల? తోకకుఁ దగినతల యగునో కాదో
చూచుకొన నక్కఱ లే దా? ఏమియు నూహించుకొనకుండ
నే సామెతను గల్పించుట తగునా? 'స్తనశల్యపరీక్ష,
యని యున్న ప్పుడు 'నఖశల్యపరీక్ష, ''యుంటే
హానా? అపకీర్తా,, యను 'త్రిపల, కవిగారి 'బడితబాజా,
హేతుకల్పన మే కాని యంతకంటె వే ఱేమియు లే దా?
'కదలీవంధ్య, యనుసామెత యున్నప్పుడు 'అశ్వత్థవంధ్య,
యనుసామెత నేల కల్పింపఁ గూడ దని వాదించుమహానుభావు
డెంతవాఁ డో! 'కాకవంధ్య' యని యున్నప్పుడు 'శుకవంధ్య'
యని యేల కల్పింపఁగూడ దని వాదించునాతఁ డెంతలోక
జ్ఞు డయా చెప్ప వలయునా? 'కాకతాలఫలన్యాయము' ను
దగులఁబెట్టి 'గర్దభతాలఫలన్యాయ' మనుకొల్పిత్త సామెతను
గల్పింపఁ దగునా? 'కరతలామలకము' నెగరఁగొట్టి 'పృష్ఠతలా
మలకము' ను స్థాపించ వచ్చునా? మాఱు నొక్కటి కథను
జెప్పెదఁ.

ఒకయూర నొకబ్రాహ్మణుఁ డుండెను. ఈతనితండ్రి వైద్యుఁడు. వైద్యగ్రంథమును దానే వ్రాసి యింట నుంచెను. ఆతఁడు మరణించినతరువాత నీబ్రాహ్మణుఁ డావైద్యగ్రంథమును గొంత చూచెను. ఇతని కాశాస్త్రమం దేమియు మనసు పోయినది కాదు. ఈతఁడు పూర్వాచారపరాయణుఁడు. అనుదినమును గొంతజపము చేసెడివాఁడు! జపానంతరమున బ్రతిదినము నొక్కనేపాళపుమాత్రి వేసికొనుచుండెడివాఁడు. ఇట్లు కొన్నిదినముల కీతఁడు చాపునకు సిద్ధపడెను. వైద్యుఁ డొకఁడు వచ్చి యీతనిపూర్వచరిత్రమును దెలిసికొని "ప్రతిదినమును నేపాళపుమాత్రి నేల వేసికొంటి" వని యీతని నడిగెను. మాయింటిలోని వైద్యగ్రంథము ననుసరించియే వేసికొంటి, నని యీతఁడు ప్రత్యుత్తర మిచ్చెను. అదెట్లని యీతఁడడుగఁగా "జపాంతేతు విరేచనం" అని మాతండ్రిగారు వ్రాసిన వైద్యపుస్తకములో నున్నదని యీతఁడు బదులుచెప్పెను. "అయ్యయ్యో! అది 'జ్వరాంతేతు విరేచన' మయ్యా! ఎంత బుద్ధిహీనులవైతిరి! మీతండ్రిగారు రట్లు వ్రాఁతపొరపాటుచే వ్రాసి యుందు రని" వైద్యుఁడు చెప్పెను. 'జ్వరాంతమును' 'జపాంతము, గా భావించి బ్రాహ్మణుఁడు ప్రాణాంతమునకు వచ్చెను. కాని యీయాయంశము నింక వదలివైచి ముందునకుఁ బో రా దా? గ్రంథసూరక పెరుగు చున్నది."

నఖశల్యపరీక్షనుగూర్చిఁ జెప్ప వలసినయంశము లింకెన్నియో యున్నను సంక్షేపాభిలాషచే మానివేయవలసి వచ్చి

నది. మామిత్రులశారీరశాస్త్రజ్ఞాన మిట్లు ప్రకాశించు చున్నది. మాకు గౌరవస్థాన మగు మామిత్రులఁగూర్చి యింత కంటె మే మేమి యనఁ గలము? ఇఁక నిది చాలును.

ఇది 'కావ్యము—అదిపుట్టినకాలము' ను గూర్చిన దై యున్నది. ''కవిన్నీ ఒకకాలమునకు సంఘమునకు చెందినవాఁడు గనక తనకాలము తనసంఘము దేశము తెలియచేసే ఆశయ ములు లే కుండా ఏకవనమున్న చేయ లే డనియు, బుద్ధిప్ర భావముచాలనికవి అయితే తననాటిఊహలకు ఆశలకు పాండిత్య మునకు మించి ఎగర లేడు. తనకాలపుచర్యలు జరిగినవి జరిగిన ట్లుగామాత్రము వర్ణిస్తాడు. అప్పటివారికి నాటకములు రుచి స్తే అవిన్రావాస్తాడు. ప్రబంధములురుచి స్తే అవివార్సైడు.&c.''అని యు, ''మహాకవులకు ఇట్టినిర్బంధములు తక్కువ. వారికవనము లలోనూ కొంతవరకు ఈధర్మములు పట్టే ఉంటవి. కాని వీరి ఆధిక్యత ఎక్కడ ఉంది అంటే తమకాలపుస్థితిగతులలో వన్నె కెక్కినవీ మనస్సుకు సంతోషము కలుగజేసేవి బుద్ధి వికసించేవీ ఉత్సాహములు పురికొల్పేవీ జీవనమార్గములు మార్చేవీ ఎత్తి వీరు భావమునకు అనుగుణ్యమైనమాటలతోవర్ణించిచూపిస్తా'' రనియు, ''కొందరు మహాకవులు తమగ్రంథములు కాలాను సరణముగా ప్రవాసినా ఆశయములలోమాత్రము తమకాలమును మించి ఎగర గలరు. కవులలో ప్రతిచోటా పూర్వాచారపరా యణులు వర్తమానాచారాభిమానులు సంస్కర్తలు కూడా ఉంటారు ఇప్పటితెలుగుకవులలో కొందరు పూర్వాచారపరా

యణులు వారు నేర్చినదంతా పూర్వకాలపువిద్యే. వారిగొప్ప తనమంతా పూర్వులను అనుసరించుటలోనే—వారిదృష్టి అంతా పూర్వకాలమువైపే. వారిబుద్ధికి పూర్వకాలమే మెరుగు. పూర్వులే శిష్టులు. పూర్వాచారములే శ్రేష్ఠములు. ప్రబంధములే కావ్యము లనఁదగినవి. పూర్వపుగాథలే కవనమునకు మంచివి. పూర్వనియమములే పాటింపవలసినవి. పాతమాటలే సరసములు. పాతకల్పనలే మనోజ్ఞములు. శృంగారమే రసము. వారికి తెలిసినవి రెండేకవితారీతులు. ప్రాస్తే గచ్చపిక్క పాకంగా పొగిడంగా ప్రాయవలెను. లేదా నిఘంటులు చూచుకుంటూ మాటలు తారుమారుచేస్తూ అక్షరములు లెక్కపెట్టుకొంటూ అచ్చతెలుగు కవనము చేయవలెను. గ్రంథము చెప్పితే పండితులకైనా అర్థముకాకుండా పాండిత్యము కురిపించవలెను. లేదా ఊరుకొనవలెను.,, అనియు మనమిత్రుని లీయధ్యాయమున వ్రాసిరి. మనమిత్రుని లిచ్చట ముందుమాటలోని ప్రీతపాటనే పాడినారు. ఈమంగళపుటూరతి గ్రాంథికుల కా? మనగ్రంథములది గచ్చపిక్కపాక మో వారిగ్రంథములది తాండ్రిబెత్తుపాక మో లోక మెఱుగక పో లేదు.

తమపూర్వులలోక మే కాక ,,ఇంకా లోక మంటూ, పల్లె లంటూ, నాగరకత లంటూ, సాహిత్యము లంటూ, కళలు శాస్త్రములు అంటూ, ప్రచారములో నున్నవి అని గ్రహించి తాము కష్టపడి సంపాదించిన ఈకొత్తచదువు తమవారికి తెలిపి వాండ్లను బాగుపరచవలె నని తలఁచి కవనములు

చేస్తారు. వీరే జాతీయోద్ధారకులు. సంస్కర్తలు. వీరిగ్రంథములకు తాత్కాలికముగా ఎక్కువపరిచారము లేకున్నా రాను రాను వాటిలో పరిజలకు అభిరుచి కలుగుతుంది. వీరి యెడల గౌరవభావము హెచ్చుతుంది.,, యని వ్రాసిరి. ఇట్టి మహామహు లెవ్వరో చెప్ప వలయు నా?

,,మనకాలపుకవులలో తారతమ్యములు మన మెఱుఁగఁగలము. పూర్వాచారపరాయణులు—మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నంపంతులుగారు. వడ్డాది సుబ్బారాయఁడుగారు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.,,మాలోఁ,,దాంధ్ర బెత్తుపాకము,, వా డైనను ,,గచ్చపిక్కపాకము,,వా డైనను వీ రే ,,వర్తమానాభిలాషులు—మంత్రిప్రెగడ భుజంగరావు గారు, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, విజ్ఞానచంద్రికామండలివారు, ఆంధ్రభాషాభివర్ధనీసమాజమువారు, రెంటాల వేంకటసుబ్బారావుగారు,, వీ రెవరు? ,,బుద్ధిప్రభావము చాలనికవులు.,, ,,భావిసూచనలు చూపేవారు బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారు, కీర్తిశేషు లైనవల్లూరి బాపిరాజుగారు, మ.రా.శ్రీ గు. అప్పారావుపంతులుగారు, గిడుగు రామమూర్తిపంతులుగారు (రావుసాహేబు),, ఈపట్టిక మేము మ. రా. శ్రీ బుట్టా శేషగిరిరావుపంతులుగారిపేరు చేర్చితిమి. వీ రెవరు? వీ రే ,,జాతీయోద్ధారకులు, సంస్కర్తలు. మహనీయులు.'' సెబాస్! కవులనుగూర్చి మనమిత్రులు జేసినవిభాగమును మేము కణుపుకణుపునకు విఱుఁగఁగొట్ట వలసిన దే

కాని మా కంతయావశ్యకము కాదు. ఈవిభాగమును నమ్మిన లోకులు దురభిపాయములఁ బడువారు కారు. అదిగాక ముందు మాటలో ,,ఆంధ్రసారస్వతము సగటున జూచి మంచిచెడ్డలు ఎన్నటకు ప్రయత్నములు అంతగా జరగ లేదు. కడపటి రెండు వ్యాసములలోను అట్టిప్రయత్నము కొంతచేసి చూపినాను. అందులో అనుసరించినమార్గములుకని పెట్టిఅభిపాయభేదముల కై పోట్లాడతగ దని నామనవి. మార్గములు ముఖ్యము కాని అభిపాయములు ముఖ్యముకాదు.,, అని మనమిత్రులు వ్రాసియున్నారు. పైనిఁ జెప్పినవి ,,ముఖ్యము కాని అభిపాయము లు,, కావున వారియిష్టానుసారమే మేము వీనిని విమర్శింపము.

,,పూర్వపుకవనము లిప్పుడు రుచించ కుంటే ఆశ్చర్య మేమి? స్వభావరచనకు, సరసపోషణమునకు (సరసపోషణమున కర్థ మే మో?) వాచినమనసవీనయుగములో చింతామణిపత్రి కలో అచ్చుపడిన నవీనులనవలలు నాటకములు ఎంతో హృద్య ము లైనవి. చింతామణిపత్రిక ప్రారంభ మైననాటికీ ఇప్పటికీ జరిగినసాహిత్యాభివృద్ధి చూచుకుంటే ముఖ్యముగా నవలలూ, నాటకములూ ఎక్కడచూచినా కనబడుతవి.,, అటు లైనఁ బనికిమాలినగాంభ్యపుఁదగ వొకటిదెచ్చిపెట్టి పాఁకు చున్న తీఁగెను దెంపఁబూను చెందులకు ?

ఇది కావ్యము. మానుషకుటుంబశాఖాత త్వజాతీయ త త్వమానుషతత్వములగూర్చిన దై యున్నది. ,,జాతితత్వ ము సారస్వతాభివృద్ధికి తోడుపడుతుంది,, అనియు, ,,జాతీయ

భావము ఎక్కువగా ఉన్నప్పుడు దేశభక్తి పురికొల్పెగ్రంథములు అనేకములు బయలుపడుతవి,, అనియు, ,,పురాణములలో జాతితత్వము ఎక్కువగా కనబడుతుంది,, అనియు మనమిత్రులు వ్రాసినారు. దైవానుగ్రహమువల్ల తెలుగులు—,, అనుచు మాలో నొకరు చదువుసరికి ఓ పంచాయతిశాస్త్రులుగారు ,,అయ్యా! 'తెలుగు' లు కాదు. తెగులులు కాబోలు. తిన్నగ జూచి చదువు,,డని హెచ్చరించెను. ఆయన మఱిలగ ,,దెలుగు,, లనియే చదువగ ,,నచ్చుపొరపాటు కాబోలు. లగలు వ్యత్యస్తస్థానములగ బడిన ట్లున్నది. అంతే కాని 'తెలుగు' లేమి? ఇది గ్రంథాంతవాక్యము కావున దైవానుగ్రహమువలన స్ఫోటకాదిరోగములు నశియించుగాక యని శేషగిరిరావుపంతులుగారు భరతవాక్యమును బ్రసాదించుచుండిరి. యుందురు.,,అని శాస్త్రులవారు సెలవిచ్చిరి.,,తెలుగులో తెగులులోయేదోయొకటి. వాక్యమంతయు జదువు,,డని మఱియొకరనిరి. అట్లొక్కరు చదివిరి. 'తెలుగు లనగ నాంధ్రులని కవియభిప్రాయమై యుండు' నని మఱియొక్కరనిరి. ఇంకొకరు ,,ఆఆ! తెలుగులనగ నాంధ్రులా? ఏనిఘంటువులోనున్నదయ్యా? ఏపర్యాయమున గనబడుపగలరయ్యా? పోనిండు. ఆబ్రాహ్మణచండాలపర్యంతము నెవడీమాటను నోటబలుకుచున్నాడయ్యా! తెలుగుజిల్లా లన్నియు బాగుగా వెదకినయెడల నేమూలపల్లెలోనైన నీమాట వాడబడుచున్నదని యెవ్వడైన జెప్పగలడా? ఆ! నోటి

కెటువచ్చిన నటు వ్రాయుటా? భాషాసంప్రదాయ ముక్కఱ లేదా? ప్రయోగ ముక్కఱ లేదా? శబ్దసిద్ధి యక్కఱ లేదా? అర్థసంగ్రహణ ముక్కఱ లేదా? శిష్టవ్యవహార ముక్కఱ లేదా? అశిష్టవ్యవహారముకూడ నక్కఱ లేదా? ఆ! గొల్లసుద్దులకంటెను, మాలసోదులకంటె నధమాధమ మగురీతిని గ్రంథమును వ్రాయుటా? ఎంతనిర్లజ్జ్యము! ఎంత నిర్భయము! ఎంత హద్దుమీఱుట! ఎంతస్వాతంత్ర్యము! ఏమీ? ‘‘తెలుగులా?’’ కొంతతీవ్రముగఁ బలికిరి. ‘‘అయ్యా! శిష్టవ్యవహారములో నీప్రయోగము లే దనుచున్నారు. శిష్టులు మనముమాత్రమే కాదు. ఆంగ్లేయులుఁగూడ శిష్టులే. వారిలో “Telugus’’ అనఁగ దెలుఁగువా రని గ్రంథవ్యవహార మున్నది.’’ యని వారు చెప్పిరి. ‘ఆలాగా? అసంతపద్మ నాభచతుర్దశికి Ash Wednesday కి లంకెయా? పోనిండు. ఆలాగే. ఆంగ్లేయులు ‘Telugus’ అనఁగ వారిననుసరించి మన మిత్రులు ‘తెలుగు’ లని హ్రస్వముగఁ బ్రయోగింప నేల? తెలుగూ లన లే దేమి? అదిగాక వారి ‘టా’ ను, వీరు ‘తా’ గా మార్చుటకు వీరికధికార మెవ రిచ్చిరి? అదికొంత యిది కొంతయునా? కలగూరగంపయా? మొగము మీఁద గోపీ చందనచక్రము– కొమ్మమీఁదఁ ‘‘గ్రాసు’’ చిహ్నమునా? ఆంగ్లేయులు తెలుఁగువారిని ‘Andhras’ అని కూడ నందురు. ఆమాట ననుసరించి మనమిత్రులు ‘ఆంధ్రాలు’ అని వ్రాయుదురు కాఁబోలు!’’ అని నీరు ప్రత్యుత్తర మిచ్చిరి.

మన కాంగ్లేయులయభిప్రాయములే ప్రధానములు గాని వారిశబ్దరూపములు కావని యిదివఱకే చెప్పి యుంటిమి. చిలు కలవలె వారిశబ్దములను మాత్రమే యనుకరించుట కేవలము మౌఢ్యము. ఇట్టియనుకరణమువలన మనకా లాభ ముండదు. వారికా మనయెడల గౌరవ ముండదు. వారిభాష వారిది. వారి వ్యాకరణము వారిది. వారి యుచ్చారణపద్ధతులు వారివి. మన కున్నట్టివి యన్నియుఁ దగులఁబెట్టుకొని బుద్ధిపూర్వకముగ ముష్టిచిప్ప చేతఁ బూనుట యెందులకు? ఇట్టిశబ్దానుకరణమునకు మన కేమియావశ్యకత కలిగినది? గీర్వాణభాషాకల్పవృక్ష చ్ఛాయను గూరుచుండ మన కేమి కొదవ? ఆంగ్లేయు లనే కము లగుమనగ్రంథములను దమభాషలోనికి మార్చికొనిరి కదా? మనయభిప్రాయములనే తీసికొనిరి కాని మనపలుకుల బందుకట్టు నే మైనఁ దీసికొనిరా? సంస్కృతాంధ్రిభాషాసాహ చర్యమువలన వారి 'Idiom' ఏ మైన మాఱిన ట్లగపడు చున్నదా? వారు మనశబ్దముల నేల యనుకరింతురు? మన 'తెలుఁగు' శబ్దమును వారు 'Telugu' అని మార్చికొనినారు. మాతూర్పుసోదరుల 'బ్రిహ్మపురము' ను 'Berhampore' గా మార్చికొనినారు. 'వంగాలయుల' ను 'Bengalese' గా మా ర్చికొనినారు. 'సింహళేయుల' ను 'సింఘూలీసు' గా మార్చి కొనినారు. ఇటులే వారిభాషలోని యుచ్చారణసౌలభ్యాది రీతుల ననుసరించి మనమాటలను వారు మార్చికొన్నారు. వారియీరూపము లన్నియు మనభాషాదృష్టిచేతఁ దప్పులు.

వారికివియే యొప్పు లగుఁ గాక ! ఈ శబ్దములను మనము గ్రంథములలో నుపయోగపఱచుకొనవలసి వచ్చినప్పుడు మన సుష్ఠురూపములనే ప్రయోగించుకొందుమా వారియపరూప ములను బ్రయోగించుకొందుమా ? గ్రంథములలో ,, గోదా వరీ తీర్థ ,, మని వ్రాయుదుము కాని "Godavery తీర్థ" మని వ్రాయుదుమా ? ,, పాండిత్య ,, మని వ్రాయుదుము కాని 'Punditry' అని వ్రాయుదుమా ? మనముకూడ నాంగ్లేయుల శబ్దము లెన్నియో వాడుకలో గ్రహించి యున్నాము. కాని మనమాటల నాంగ్లేయులు తమభాషాసంప్రదాయానుసారముగ మార్చికొనినట్లు వారిమాటలను మనము మనభాషాసంపద్రా యానుసారముగ మార్చికొని వాడుకలోఁ జేర్చికొంటిమి.పరీక్ష లోను తీర్ణుఁడగుట యనియర్థ మిచ్చు Pass శబ్దమును మనము ,ప్యాసు'గా మార్చికొంటిమి.ఉ తీర్ణుఁడు కాలేదని యర్థ మిచ్చు Fail శబ్దమును ,ఫెయిలు' గా మార్చికొంటిమి. Office ను ,ఆఫీసు' గా మార్చికొంటిమి. School ను ,ఇస్కూలు' గా మార్చికొంటిమి. Rail ను ,రైలు' గా మార్చికొంటిమి. అనేకశబ్దముల నిట్లు మార్చికొని వాడుకొను చున్నాము. కాని యాంగ్లేయులు తమగ్రంథములలో నీ వికృతరూపము లేవి యైన వాడుకొనుచున్నారా ? ఏల వాడుకొందురు ? ఇట్టిలేఖన పద్ధతినిగూర్చి యనేకపర్యాయము లిదివఱకు గాఢముగఁ జెప్పి యుంటిమి. ఇంతకంటె నేమి చేయ వలసినది ?

అంతట మాలో నొకరు ‘ఇఁక జేయ వలసినది గ్రంథ మునకు శాంతిఁ జెప్పి యూరకుండుట తప్ప వే ఱేమియు లేదు. ఆయన మనకుఁ జేయ వలసిన దేదియు లేదు. మన మాయ నకుఁ జేయ వలసిన దేదియు లేదు. భాషావిషయక మగువా దము కావున మన మింతశ్రమపడి చెప్ప వలసి వచ్చినది. ఈ వాదమున విజయము మనకు మనప్రభువుల కటాక్షమునఁ గలి గిన ట్లే సర్వజగత్ప్రభునికటాక్షమువలన మనప్రభువుల కిప్పటి పోరాటములలో సంపూర్ణవిజయము కలుగ వలయు నని కో రుచు విమర్శన మింతటితోఁ గట్టిపెట్ట వలయును’’ అని పలికిరి.

‘తథాస్తు, తథాస్తు, తథాస్తు’ అని యంద ఱనిరి.

శ్రీ
స్వప్న కావ్యము

సంపాదకునియుపోద్ఘాతము.

నామిత్రుఁ డొకదినమున నుదయమునసే నాయింటికి వచ్చి ‘‘రాత్రి నాకుఁ జిత్ర మగుస్వప్నము వచ్చినది. దానిని నీవు స్వప్న కావ్య మనునొకచిన్నగ్రంథము నేకాశ్వాసముగా వ్రాయవలయును. నేను నూతనముగ ఛందస్సు నేర్చికొని యిప్పుడిప్పుడే గీతము లల్లుట కలవాటుపడు చున్నాను. గ్రంథరచనకు నాకింక సమర్థత తక్కువ. నాటకరచనయందు నీవు కొంత యలవాటు కలవాఁడ వగుటచే నుక్తిప్రత్యుక్తుల సందర్భము నీ వెఱుగుదు వని నిన్నిట్లు కోరితిని’’ అని చెప్పి స్వప్నము నామూలాగ్రముగా వెల్లడించెను.

నే ని ట్లంటిని. ‘‘స్వప్నములో మనసు హేతుబద్ధమై యుండదు. స్వచ్ఛందముగ నుండును. నీస్వప్నములోఁ గొంత భాగము సహేతుకమై సహజమై సందర్భసమన్వితమై యున్నది. నాకచ్చటమాత్రము సందేహముగ నున్నది.’’

ఈమాటలు విని యాతఁ డిట్లనియెను. "కన్నెరాఁడు తెల్పుకొని కాళ్ళు గుములుదీఱఁ బఱుగెత్తు నాదూఁడ, బొమ్మ జెముఁడుకంపలవోటఁ బొలములవెంటఁ బడుట యెంతసహాజ మో, రాజమార్గమువెంటఁ బాహాటముగా సూటిగాఁ బోవు టకూడ నంతసహాజమే యగును. కావున నీవు సందేహింప వలదు.

అప్పు డాతనిమాటల కీయకొని యిటు లంటిని. "నీవు నాతోఁ జెప్పినమాటలనే వ్రాసెదను. గ్రంథమున నాసొంత మేమియుఁ జేర్పను. నీవు నాయొద్దఁ గూరుచుండుము. ఇప్పుడే వ్రాసెదను."

అట్లీగ్రంథమును వ్రాసితిని. స్వప్నసంపాదకుఁడు నా మిత్రుఁడు. స్వప్నకావ్యసంపాదకుఁడను నేను. దీనిలోని యభి ప్రాయముల మంచిచెడ్డల కాతఁడే బాధ్యుఁడు. పాపము! ఆతఁడుమాత్ర మెట్లు బాధ్యుఁడు? స్వప్న మాతని కట్లు వచ్చినది.

భారతకవులలో నిద్దఱీస్వప్నకావ్యమునఁ బాత్రములు గా వత్తురు. వారిమాటలవలన, వారినడువడులు పాఠకులు సులభముగా గ్రహింపఁగలరు. కాని వా రెట్టినడత కలవారో మన మెఱుఁగము. స్వప్నసంపాదకుఁడు మాత్ర మాకవు లట్టి నడువడికలవా రని తలఁచినట్లు మనమెంచుటకు మాత్రము కొంత యవకాశ మున్నది. అది సత్యమో యసత్యమో యె

వరు చెప్పఁగలరు? స్వప్నముమాట్టునకు మాత్రము సత్యము. వ్యవహారమందైనను సత్యమనకతీఱనియీజగత్తు స్వప్న మని మహాజ్ఞాను లుపదేశించు చుండఁగా, మహాజ్ఞాని నైననేను స్వప్నము సత్య మని చెప్పవలసి నచ్చినందుకుఁ బాఠకులు నన్ను తుమింతురు గాక !

20-3-18,
పీఠికాపురము.

పా॥ లక్ష్మీనరసింహారావు,
సంపాదకుఁడు.

స్వప్నకావ్యము

ప్రథమాధ్యాయము.

తొల్లి నిత్యమందాగ్న బాధాసమాలబ్ధనిఖిలస్వప్న పరిపాటీవిచిత్రం డగునామిత్రుండు, నా కుపదేశించినరీత్తిగా నేను నామిత్రులకు విన్నవించుకొను స్వప్నకావ్యకథాక్రమం బెట్టి దనిన :—

రాత్రి పండ్రెండుగంట లయినది. తరువాత బండ్రెండు దెబ్బలటొకాయిం బైనది. కోటబురుజునుండి ' ధమధమ ధమ్, ధమధమధమ్' అని నొబత్తు బజాయింపులు కప్పదాటుల వలె గర్జములఁ బడుచున్నవి. వాని నడుమను సన్ననన్నగా, మెల్లమెల్లగా సన్నాయినాదము తీఁగప్రాఁకినట్లు పాఁకుచున్నది. ఈనాదద్వయమును సుతిగా మద్దెలగా సంగీకరించి, గొంతు సవరించికొని మోర మింటికెత్తి, వీధికుక్క, పైస్థాయిలో ముఖారిరాగ మందుకొని చౌకపుధోరణితో సంగీతకాలక్షేప మారంభించినది. కంటికలకవలె గాన మంటురోగమగుటచేఁ బిక్కసందులలోని పాటగాండ్ర సరసకళాగానధోరణిని శక్తివం చనలేకుండ జబాబుసంగతులను శరపరంపరలుగ విడుచుట విం

టిని. ఈతోఁక నాటకులపాటలనాటకము విని వెగటుచెంది కాఁ
బోలుఁ జిరకాలమునుండి పక్కిఁయింటి పాడుదొడ్డిలోనుండి
తీతువొకటి ‘టిటిట్టీ, టిటిట్టీ’ యని వెక్కిరించుచున్నది. ఆహా! ఒకరి
పాట యన్న నొకరికి నచ్చదుకదా! ఆహాహా! ఒకరికవిత్వ
మన్న నొకరికి మొదలే నచ్చదుకదా! ఈయవకతవకలక్షణ
ము—ఈదిక్కుమాలిన యసూయ—ఒక్క మనుష్యజాతికి
మాత్రమే కాదా? పశువులలోఁ గూడ నీపాపమా? పక్షు
లలోఁ గూడ నీపాపిరబ్బమా?

* * * * *

రవగాలి వీఁచుచున్నది. అదివఁ కాకాశముఖమునఁ బ్ర
కాశించు జలతారంచునీలిమేలిముసుఁ గీగాలియ్యూఁపున జాత్రి
నదిఁ నెత్తిపై నున్నచందురువంక నన్నఁ జూఁడు మనుచున్న
ది. కొప్పులోనితారలు ‘‘కనిపట్టితిరా చందుని యహంభావ’’
మని కన్ను గీటుచున్నది. గదిలోని యామదపుదీపము
‘మీలెక్క నాకే’ మని తల కొంచె మెగరవేయు చున్నది.
‘‘వింటిరా? ప్రపంచమున సహన మెంతసౌభాగ్యముగ వర్థిల్లు
చున్నదో’’ యని నవ్యకవిత్వమున నుపాలంభగీత మొకదో మ
సామగానము చేయుచున్నది.

* * * * *

దోమ కెంతపొగరు? మశక మెక్కుడ? మహాజగత్తె
క్కుడ? తాను ప్రపంచపరిపాటిని బరిహసించునంతటిప్రజ్ఞ

కలదా? ఏమివిరుద్ధత? అత్యల్పజంతు వెక్కడ? అధికజ్ఞాన సంపన్నుఁడగుమనుజుఁ డెక్కడ?

* * * * *

మనుజుఁడు మహాఘనుఁడా? ఇంతమనుజుఁడు నాపై నున్నను నేను నలిగితినా? నాకు లేనిఘనత యాతని కెక్కడి నుండి వచ్చెను? ఆతఁ డొకయంశమున ఘనుఁడైన నేనొక యంశమున గట్టిదాన నగుదును. లోకమున ఘనుఁడుకానివాఁ డెవ్వఁడు? అందఱు ఘనులే? ఆతనిదృష్టిచే నంద ఱల్పులే! అయినను నాయల్పతయెట్టిదో యతనిఘనత యేదో కనఁ బఱతు" అని చిటుక్కున నొకచీమ వీఁపుపై నంటఁబొడిచెను. "ఆహా! నల్లికుట్టినది కదా" యని యదరిపడి లేచి పక్కను దీపకాంతిచేఁ జూచుకొనఁగ నపరోక్షజ్ఞానసంపన్న మగుపిపీలిక కానఁబడెను. తానే బ్రహ్మమగుమానిసి వీఁపుపైఁ బొడిచినది నల్లియో చీమయో తెలిసికొన లేకపోవు టెట్టి దని, 'టిట్టిట్టీ' 'టిట్టిట్టీ' యనుధ్వనితోఁ దీతువు తిరుగ వెక్కి-రింపనారంభించెను.

అనేకకోటిభిన్న ప్రకృతిసమూహార మైనయీసృష్టియం తయు నొక్క-పరబ్రహ్మపరిణామమై యుండునా? కోటులో టంగున నొంటిగంట కొట్టినారు.

నిద్ర రాకుండ నున్నది. పట్టఁబోవు చున్ననిద్ర చీమ తనపొట్టను బెట్టికొన్నది. చాఁపపఱచుకొని మఱియొక చోటఁ బండుకొంటిని. పయ్యెర వీఁచుచున్నది. పనసకాయకూరలో మోతాదైనయీవసేళవింపువలె హితమైన, సరసమైన రవంత

చలి, చల్లగాలితో గలిసి యున్నది. వేగముగా నిదర్శిపోయి తీరవలయు నని నిశ్చయించుకొంటిని. కన్నులు గట్టిగ మూసి కొంటిని. మనసు స్తంభింపఁజేయ నుద్దేశించితిని. ఏనుఁగుతొం డమును గదలకుండఁ జేయఁగలమా? పాదరసమును జలింప కుండఁ బట్టఁగలమా? గాలిస్తంభించినను రావియాకు కదలక మానునా? మనస్సు నరికట్టనుద్దేశముకూడ మనసులోని చల నమే యగుటచేత భావచలననాటకమునకు భరతవాక్య మె న్నఁడు సిద్ధించును? అక్షినిమీలనముచేతనే యంతరంగశాసన మగునప్పు డంఘ్రి డ్వైతపరబ్రహ్మమొకంటె నన్యుఁడా? నిదురబోవ నున్ననాకేగొడవ యెందులకు? నాగొడవయే నా కక్క-అలేనప్పు డది యితరుల కెందులకు?

* * * * *

కనుఱెప్పలపై సరసమైన సహ్యమైన రవంతబరు వొ క్కటి యనుభవములో నున్నది. కన్నులు దెఱచుట కూహ ము లేదు. యత్నము లేదు. శక్తియు లేదు. ఈబరువు గురు వైనకొలఁది లోపలిత్రిరుగులాడికాలు లఘువగుచున్నది కాఁ బోలు. పైయాటలమారిభార్యకు బంధము హెచ్చినకొలఁది కడఁదొక్కుట ఘనమగును గాదా?

* * * * *

మనసునకు మునుపటికట్టుపాటు కనఁబడదు. మునుపటి క్రిమ మున్నట్లు కనఁబడదు. మునుపటి యాజ్ఞానువర్తిత్వ మున్నట్లు కనఁబడదు. గురునిభయము తీఱినకట్టునివలెఁ బలు

పోకలు పోవుచున్నట్లున్నది. కళ్ళెము తెగినకంఖాణమువలె బహుభంగులఁ బోవుచున్నది.

* * * * *

మొండిచేఁటలో దాఁబేలు కనఁబడినది. దానినిఁ బట్టి కొనుటకుఁ బోవఁగఁ గన్నులు గిట్టుసఁ దిరిగినవి. ఒక్కత్రుటికిఁ గన్నులు విప్పుసరికి శూర్పణఖను గౌఁగిలించుకొని దానిభర్త కాఁబోలు బాఁతెడుబాఁతెడున కొక్కఁగట్టిముద్దు పెట్టికొను చున్నాఁడు. ఆహా! విశిష్టాద్వైతుల సాపాటు చూడఁగూడదు కదా యని పక్కకు మఱులుసరికి ,,టూ లేటు'' ముద్రతోఁ గూడఁ బదియొకండుముద్రలను లేఖాలయములో పెడి పెడి యని ముద్రించుచున్నారు.

* * * * *

గీరు గారనుచు నాకసమునఁ గొంగలబా రగపడినది. అంతలో దడదడ వడగండ్లవాన గురిసినది. మింటిపై గుం చమునకంటె బెద్దతూటు పడినది. అంతలో నదేమొ యట్టె యట్టె యాకాశము కిందకు వ్రాలినది. ఆరంధ్రిములోఁ దలఁదూర్చితిని. అంతలో రంధ్రము సన్నసన్నబడినట్లు కనఁ బడినది. తల తప్పించుకొనుటకుఁ బ్రయత్నించుచుండఁగా ఢా మనుధ్వని కాలిక్రింద నైసట్లుండెను. రప్పావుని యాకాశ మొక్కసారి యుబ్బెత్తుగాఁ బైకి లేచెను. నేనుగూడ దానితోఁ బైకి బోయితిని.

* * * * *

ఓ! బంగారుభవనములు! పచ్చలతోరణములు! వెండినీటి నదులు. ఆహా! అద్భుతముగ నున్నది. మనసూర్యుడంతకాంతితోడ జంద్రుడై యట్టిచందురులు వేవురు పగలు రాత్రికాని సమయమునఁ బ్రకాశించిన నెట్లుండునో యక్కడనట్లున్నదని నే ననుకొంటిని. దివ్యపుష్పపరీమళములు ఘ్రాణతర్పణ మొనర్చుచున్నవి. బంగారుతామరపువ్వులలోని పరాగమున నిండిన మందాకినీనీరముపైనుండి వచ్చినగాలి కాఁబోలును స్పర్శసుఖమిచ్చుచున్నది. దేహమునకు మునుపు లేని పుష్టి బుద్ధికిఁ మునుపు లేనిచాకచక్యము కంటికి మునుపు లేనినైశిత్యము కలిగినట్లు కానవచ్చెను. తిరుగ దగునంతవఱకుఁ బట్టనములోఁ, దిగుటకు నిశ్చయించుకొని యొకవీనివెంటఁ బోవుచుంటిని. అక్కడఁ గొందఱు మునిబాలకులు గూర్చుండి పాఠకగోముఖములను దులుపుచుఁ రుద్రాక్షలను గొత్తతాటఁ గ్రుచ్చుచు 'నోన్నమశ్శివాయ' యను మంత్రి ముచ్చెచ్చన్నేర మునఁ బఠించుచున్నారు. మఱియొకవీనిఁ బోవఁగ నొక్క యత్యంతసుందరభవన మగపడినది. దానిద్వారమునొద్ద స్వర్ణవేత్రహస్తులై యిద్దఱు "జయా! అసురాంతక సార్వభౌమా! జయా! అమరావతీనాథా! జయా! అహల్యానూనచోరా!" యని హెచ్చరించు చున్నారు, అప్పు డీపట్టున మేమో తెలిసినది. అనేకపాపకర్మము లొనర్చిన నేను స్వర్గమున కెట్లురాఁగలిగితినని సందేహించితిని. ఇది స్వప్నమేమో యని వెంటనే కొంత నిశ్చయించుకొంటిని. సకలవైభవసంపన్నమై మహానంద

దాయక మగునాదివ్యదర్శనము ముందు పైఁబూర్వపట్టసిద్ధాం
తములు పరాకుపఱిచిని. మఱియొకవీథినిఁ బోవుచుంటిని.
అక్కడఁ బెద్దద్రాక్షపందిరి కనఁబడినది. దానికిఁందఁ నొక్క
దివ్యమంగళస్వరూపిణి యగుముప్పదియేండ్లకాంత కనఁబడినది.
కాని నూగదృష్టి నామె బహుదూరవస్థలో నున్నట్లు తెలిసి
కొని చేతనైనసాహాయ్య మొనర్పవలయునని సనిూపించితిని.
ఇద్దఱు శ్వేతశరీరధారులు (జర్మను లని యనుకొంటిని) నిద్దఱు
తురకలు గలిసి యాజంగమజాంబూనదవిగ్రహమును దెఱపి
లేకుండ నూపిరి విడువకుండ మూతికిమూతికిఁ దలవెండుకొక
యంతయైన నెడము లేక్కుండ మద్దుపెట్టుకొనుచున్నారు. అప్పు
డొకతురక నన్నుఁజూచి "జారే!" అని కేకవై చెను. ఇంతలోఁ
గొంచెము దూరమునఁ బచ్చతాతిబండపైఁ గూరుచుండిన
యెవ్వరో నన్నుఁ జేసన్న చేయఁగ నాతనియొద్దకు బోయితిని.
ఆతఁడు వృద్ధుఁడు. సోమపాన మొనర్చిన యాయజ్ఞకుఁడువలెఁ
గానఁబడినాఁడు. చంకను దర్భాసన మున్నది. చేతనుదకసహిత
మగుతొమ్మ్రచెం బున్నది. ఆతఁడు నాతో నిట్లనియెను.
వాయనా! నీవుగూడ రంభాపరీరంభమునకే వచ్చితివి కాఁబోలు.
నేను బెద్దవాఁడను. చెప్పినమాట విని యిప్పుడుమాత్రిము
తొందరపడకు. ఈగడ్డాలఘుర్షణ మేదో కడతేఱినతరువాత మన
మిద్దఱము కలిసి దానియొద్దకుఁ బోవుదము. ఎవరెన్ని చెప్పిన
సరే ఆ రంభగాదికిమాత్రిము బ్రాహ్మణునిమీఁద నున్నభక్తి
పరజాతిమీఁద లేదు. అయినను నాయనా నీవెన్నిసారులు

సోమపానము చేయుటచే నిక్కడకు వచ్చితివి. ఆమాటలువిని ‘అయ్యా! నే నేకర్మము నెఱుంగను. రాత్రిభోజనములోఁ దెలకపిండి చిక్కుడుకాయకూర రెండుమారులు కలుపుకొంటిని. ఆకూరపరిమళ మిప్పటికి నోరూరజేయుచున్నదని నేనంటిని. ‘చాలులే! చాలులే!’ ఇఁక జెప్పకు. నాకు నల్లే యున్నది. దిక్కుమాలిన సంస్కారాలు స్వర్గములోనికివచ్చినను వదలవుగదా’ యని నిట్టూర్పునిడిచి యాసోమయాజి పలికెను.

అంత నేను మఱియొకవీథికిఁ బోగ నక్కడ నొక్కచెట్టు క్రింద పాలఱాతిపలకపై నిద్దఱు గూరుచుండిరి. నేను వారి యొద్దకుఁ బోయి చూచితిని. వారినిఁ జూచుటతోడనే ముని శిష్యులకైనను నమస్కరింపనివాడను సాష్టాంగపడ మనసయ్యెను. వారు నన్ను దీవింపలేదు. నావంకఁ జూడలేదు. ఆంధ్రులవలెఁ బూజ్యులవలె—వారు నాకుఁ గానఁబడుటచేత నక్కడఁ గూరుచుంటిని. వారిట్లు మాటలాడుకొనుచుండిరి.

ఒకఁడు:—ఏలాగున నైన దైవకృతి దైవకృతియే మనుజకృతి మనుజకృతియే.

రెండ—నే నైనను భారతము రాజరాజనరేంద్రునకుఁ గృతిసేయకయే పోదును. ఆయన పరిత్యాసక్తిగా నంత ప్రార్థించినప్పుడీయకుండుట బాగుగా నుండదని యట్లు చేసితిని. నే నీయకపోయిన మఱియెవ్వరైన నిచ్చియుందురు. అపరిభువునకు లోపము లేదు. ఆంధ్రభారతము పైకిరాకనుపోదు. కాని నేను భారతకవి నన్నమాట నాకుమాత్రము దక్కియుండదని

నావిష్ణుపృథ్వీపతి యన్ననాన్యాయముచేత మనస్సును సమాధాన పఱచుకొని యట్లు చేసితిని. నీవు నాకంటె నదృష్టవంతుఁడవు. నరకృతిబాధ లేకుండ దాఁటుకొని వచ్చితివి. అప్పుడు వారిలో నొకఁడు నన్నయభట్టని రెండవయాత్రఁడు తిక్కన సోమయాజి యని నే ననుకొంటిని.

తిక్క—ఏది? నాకుమాత్రము నరకృతి లేనియదృష్ట మేది? ఆనుకూతి మానిర్వచనోత్తరగామాయణమునఁ దీరి నదికాదా?

నేను—మహాకవులారా! ఆవిషయమున బమ్మెరపోత నామాత్యున కందినవా రెవ్వరు పూర్వులలో లేరు.

తిక్క—ఆసంగతి కర్ణాకర్ణిగా నిక్కడివారివలన వినియుంటిమి.

నన్న—మీ రెవ్వరు?

నేను—నన్నయభట్టుగారూ! మీ రేనదీపవిత్రోదకమును దాకివితిరో యానీరు నేనును దాకినవాఁడనే. నే నాంధ్రుఁడను. మీ రేపట్టనమున భారతకృతిరచియించితిరో యాపట్టనమున నేను వసించువాఁడను.

నన్న—ఆలాఁగా! నాయనా! సంతోషమే.

తిక్క—భూలోకములోని విశేషము లేమియునఁ జెప్పెదవా? వినుదము.

నేను—అభ్యంతర మేమి? మొదటిది. ఇఁక మీభారతము పైసకు మారదని నానమ్మకము.

తిక్క—ఎందుచేత ?

నేను—సంస్కృత భారతమును నే నెఱిఁగినంత వఱకు మువ్వురాంధ్రీకరించుచున్నారు.

తిక్క—మీవలెనే కొన్నిపర్వము లొకరు కొన్ని పర్వము లొకరు చేయుచున్నారా ?

నేను—అట్లు కాదు. ఎవరిమట్టునకు వారు పూర్తిగనే చేయుచున్నారు.

తిక్క—వీరు మీకంటె గట్టికవులా యేమి ?

నేను—ఘటములు పూర్తి యగువఱకు గట్టివో యోటివో యెట్లు తెలియఁగలము ?

తిక్క—అదేమిమాట ? ‘‘మ్మదమాతంగతురంగకాం చన×’’ యను నన్నయభట్టారకునిపద్య మొకటి సర్వకవులకుఁ గవితాపరీక్షార్థమై పంపఁబడియుండలేదా ? దానికి వర్ణము నేసి తిరుగ దానిని మేము పంపియుండ లేదా ? కవిత్వఘనత కనిపట్టుట కొకపద్యము చాలదా ? పదివేలపద్యములలోనైన యథార్థకవిత యుండకపోవచ్చును. సహజకల్పనాసంయుక్తమై సందర్భశుద్ధిసహితమై తేజస్సమన్వితమై యొకపద్యమైన సరే కాక యొకవాక్యమైనసరే కవిత్వ మనిపించుకొనును. గణ బద్ధమైన కావడిగ్రింథమైనను రసహీన మైనయెడల గ త్తమని పించుకొనునుగాని కవిత్వ మనిపించుకొనదు.

నన్న—తిక్కయజ్వగారూ ! ఇన్నిమాట లెందులకు ? ఈకాలములోనైన భూమియందు గొప్పకవు లుండవచ్చును.

కాని నాయభిప్రేపణ మేమనఁగా మంచియో చెడ్డయో మేము చిరకాలముకిందఁ గష్టపడి వ్రాసినగ్రంథమును దిరుగ నొకరు వ్రాసిన వినియోగ మే మున్నది? మే మేమిక్రోపము లాచరించితి మని మఱియొకరు వ్రాయవలయును. ఇట్లు చర్వితచర్వణముగా గ్రంథములు వ్రాసినయెడల సారస్వతాభివృద్ధి యెట్లగును? ఒక్కొక్కగ్రంథము సరస్వతి కొక్క ముందడుగుగా నుండవలయును. అంతేకాని గ్రంథరచనయం దీగుడుగుడుగుంచము లెందులకు? కవితాసది యసాధారణవేగమున ముందునకుఁ బ్రవహింపవలయును గాని నుడిగుండములలో గిఱగిఱఁదిరిగినయెడల ధైర్ఘ్యమునకు వైశాల్యమునకు నవకాశ మేది? కావున నాధునికులయాంధ్రభారతరచన నామనస్సు నకు బాగుగా లేదు.

నేను—భట్టోజీగారూ! మీకాలములోనే పుట్టినభారతమును మీరు సహింపలేని మహానుభావులు. ఇప్పటిభారతమును సహింతురా?

నన్న—అట్లను చుంటి వేల?

నేను—అథర్వణాచార్యులవారిభారతముమీభారతము కంటె బాగుగా నుండుటచేత దానికిఁ బ్రభుకృతిగౌరవము గలుగకుండ దానిని ధ్వస్తపఱిచినవారు మీ రే కా రా?

నన్న—అయ్యో! నాపై భూలోకమున నిట్టియపవాదముస్సదా? యథార్థము చెప్పెదను. వినుము. ఆకాలమునాఁడు జైనమత మడుగంటు చున్నది. బ్రాహ్మణమతము తిరుగఁ

బైకి వచ్చుచున్నది. అప్పటిపరిభువు బాహ్మణపక్షపాతి. అథర్వణుఁడు జైనుఁడు. అందుచే జైనమతాసహనముఁ బరిభువే యాతనికృతి నందుటకు నిరాకరించినాఁడు. నే నేదోస మెఱుఁగను.

తిక్క—అనవసర మైనయీపూర్వగాథ లేల ?

నేను—తిక్కన్నగారూ ! మీరు మఱింతమహోను భావులు. పూర్వగాథలు వినుటకు మీకిష్ట ముండునా ? నన్నయ్యగారు జైనమతగ్రంథమునే గూపుమాపెనుకాని మీ రనేకజైనులను గూపుమాపినారు.

తిక్క—జాను. ఊరకేనా? వాదమునఁ—జావఁగొట్టి జయపత్రిమండి—మాగంటమునకుఁ గత్తికి నొక్కఁజేవాఁడి. అయిన నీగొడవయేల? మాభారతమును ధ్వస్తపఱుచుచున్నట్లు మాతాతగారి రామాయణమునుగూడ నెవ్వరైన ధ్వస్త పఱుచిరా ?

నేను—ఒకరా? నల్గురు. రామాయణమంతయు దృశ్య పరిబంధముగా సాగఁదీసి సపేదుపొట్లాలకిందఁ సవరాలకిందఁ తేటగీతలకిందఁ తెయితక్కలకిందఁ లాగిన పెద్దమనుష్యుఁడు మఱియొక్కఁ డున్నాఁడు.

నన్న—రామాయణమిసంగతి వేఱు. అదియెందఱు వ్రాసిరను వ్రాయఁదగినదే. దానిమాహాత్మ్య మట్టిది. సోమ యాజిగారూ! ఏనిర్వచనమో యేయుత్తరమో వ్రాసి మీతాత గారిది మీరే కొంత ధ్వస్తపఱచినారుకాదా? ఇఁక బైవారి

నశిక్షేపించుట యెందులకు ? నేనుమాత్రము రాఘవాభ్యుదయము వ్రాయలేదా ? దానిని ధ్వస్తపఱచుటకే మీతాతగారు రామాయణము వ్రాసినారాయేమి ? బాగున కెక్కడికి? ఓగున కెక్కడికి ? బొత్తుగా బాగులేక మిక్కిలి తీసికట్టుగా నున్నప్పుడుగాని యేగ్రంథమును దిరుగ వ్రాయుటకు వేఱొకడు పూనుకొనఁగూడదు. ఏమి ! సోమయాజిగారూ ! నేఁజెప్పినమాట సత్యమేకదా ?

తిక్క—మీరు సత్యముమాత్రమే చెప్పినారుకాని నేను మీ రన్నసత్యమును దైవముఖమును జూచి యాచరించితిని. మీరు రెండుపర్వములస్థర వ్రాసి విడిచినతరువాత విరాటపర్వమునుండియే నేను భారతమును వ్రాయలేదా? మీరు వ్రాసిన దాని నేమైనఁ దాఁకితినా? పదియైదుపర్వములు గుర్తింపక్రొత్తపకుండఁ జెప్పి వ్రాయించినవానికి మిగిలినమూఁడుపర్వము లేమి లెక్క? మీరు వ్రాసినభాగమును గూడ నేనే వ్రాసియుండిన యెడల మీభారతమున కీపరిపంచమునఁ బ్రసక్తియుండునా ?

నన్న—అ! అ! అంతమాట యెందులకు? నాయనా! ప్రసక్తి యుండునో యుండకపోవునో—జరుగనిసంగతుల పర్యవసానముతోఁ బనియేమి? నాకుఁ బ్రాప్తి లేకపోయినది. కాని మిగిలినపర్వములు నేనుమాత్రము వ్రాయలేనివాఁడనా?

నేను—మహాకవులారా ! మీరిద్దఱు సములే. మీ కనోన్యమత్సరముతోఁ బనిలేదు. తిక్కన్నగారికవిత్వములోఁ గొంచెము పెళుసుదనము, ననయకాఠిన్యము, శబ్దముల బ్ర

యు నుండును. నన్నయగారికవిత్వములోఁ గొంచెము లఘుత్వము, వదలుతనము, అనవసరసంస్కృతపదభూయిష్ఠత గలవ్రు. గుణము లిద్దఱకవితలోను సమానముగనే యుండును.

తిక్క—నీవు మమ్ము భూషింపవలదు. దూషింపవలదు.

నేను—చిత్తము. చిత్తము. దూషణభూషణవిషయములలోఁ దరువాత మనవిచేసికొందును. నన్నయగారూ! మీరెక్కవవారా? నారాయణభట్టెక్కవవాఁడా? ఈసందేహము కొంత బాధించుచున్నది.

నన్న—అట్లేల యడిగితివి?

నేను—"పాయక పాకశాసనికి భారతిఘోరరణంబు సంపు నా, రాయణునట్లు" అని యున్నది. కృష్ణుఁడే కీడి పాణముకదా! సైంధవవధదినమున కృష్ణుఁడు చక్రిమడ్డు పెట్టకుండినయెడల క్రీడిపస యెట్టిదో తెలిసియుండును. పార్థసారథియే లేనియెడల పరశురామశాసకుఁడైనతాతగారొక్కదినముననే పార్థుని తలప్రాణము తోఁకవఱకు వచ్చినట్లు చేసియుండును. ఇంత యెందులకు? నరనారాయణులు రథము దిగినవెంటనే యదివఱకుఁ గృష్ణభగవానుని మాహాత్మ్యమున నడపఁబడియున్న బాణాగ్నిచే నొక్క-సారి రథమంతయుఁ గాలిపోలేదా? అది యటుండనిండు. కృష్ణనిర్యాణమైనతరువాత నీసవ్యసాచి గోపికల నేమాత్రము కావఁ గలిగెనో యెఱుఁగరా? కృష్ణుఁడు లేనికవ్వడి గవ్వకన్న ఘనుఁడా? ఈయుప

మానములవలన నారాయణభట్టుముందు మీరుకూడ నట్లే మో యని తోఁచు చున్నది. క్షమింపవలెను.

తిక్క—(తనలో) వ్రాసిన యీ రెండుపర్వములవఱకే మఱియొకని సాహాయ్య మీకవికిఁ గావలసివచ్చియుండఁ బది యెన్మిదిపర్వములు తానే వ్రాయఁగల ననుప్రతిభ లేల ?

నన్న—నారాయణభట్టు నాసహపాఠి. మహాబుద్ధి శాలి. నాయనా ! ఒక్కమాట. మనసహపాఠిని మిత్తుర్తి గ్రంథరచనయందు మనకు సాహాయ్యముచేసినవాని నెప్పుడు కూడ మనకంటె ఘన్నుఁ డనియే వర్ణించు చుండవలయును. నాయనా ! తోడికవిప్రాణము సంతోషించుట కింతకంటె సురుచిర మైనమార్గ మున్నదా ?

నేను—సురుచిర మే మో నే నెఱుఁగనుగాని శుద్ధవైదికముమాత్ర మగును. ఇందువలనఁ గవితారతమ్యము కప్పివడిపోవును.

తిక్క—ఆమాట యసత్యము. వివేచనాశక్తి యున్న వివర్నకుఁ డొక్కపద్యముతో నెవఁడు ఘనుఁడో కనిపెట్టఁ గలఁడు. లక్ష చెప్పఁడు. కోటి చెప్పఁడు. పన్నుతకవు లింకఁ బదినాలుగుభారతములు వ్రాయనిండు. అవి యన్నియు మా భారతముముందుఁ బ్రాణహీనము లై పోవలసినవే కాని యన్యథా కాదు. మాభారత మొకటియే యాచంద్రార్కముగా నిలువఁదగిన దని నానిశ్చితము.

నేను—అమాటయుఁ గొంత నిజమే కాని యథర్వణా చార్యులభారతము దొఱికినయెడల మీభారతముమాత్రిము తలకిందియెత్తులకంటె నెక్కువ యుపయోగపడదేమో యని భయపడు చున్నాను.

తిక్క—నీమొగము చూడఁగా నీవు భారత మెన్నఁడు చదివినట్లే యగపడదు. నీబుద్ధికిఁ దగినట్లే మాటలాడుచుంటివి. చాలు! ఇఁక విశేషవాగ్వ్యయముతోఁ బని లేదు.

నేను—మీకు నేను శర్మ మీయను. నన్నయతాత గారూ! నారాయణభట్టుశాసనము వ్రాసినవారు మీరేకారా? అతని కట్టియుపకృతికిఁ గూడ గారకులు మీరేయై యుందురు కదా! ప్రభువు మీ కేయగ్రహార మిచ్చిన ట్లొక్కఁడను గనఁ బడదేమి ?

నన్న—కనఁబడదా? వెదకినవా రేరి? ప్రభువులలో నేమహానుభావు లిందునుగూర్చి విశేషోత్సాహముతోఁ బని చేయుచున్నారో చెప్పు.

నేను—ఆంగ్లేయపర్భువు లిందునుగూర్చి శర్మ మొన ర్చుచునే యున్నారు.

నన్న—నాయనా! ఆంగ్లేయపర్భువు లెవ్వరో గొప్ప వారే యై యుందురు. వారు పరరాజులని వినుచున్నాను. దేవ తార్చనవేటికలోఁ బెట్టికొని పూజించుశాసనములు సర్గింప ములు దేశీయపర్భువుల కిచ్చెదరుకాని పైవారి కేలయిచ్చెదరు? స్వదేశపర్భువు లెవ్వరైన మహనీయులు, భాషాభిమాను

లీమహాకార్యమునకుఁ బూనికొన్నచో భావిసారస్వతచరిత్రాం
శములపై సూర్యప్రభానిభ మైనదీప్తి పడుట కే మైన
సందేహమా ?

తిక్క—నిజమే. దేహముబాసి యిక్కడ కప్పుడప్పు
డు వచ్చుచున్న పండితులను గవులను నేను గలిసికొని భూలో
కవార్తలఁ గనుగొనుట నాకలవాటు. ఇప్పుడు కవులు తండోప
తండములుగ నున్నారఁట! కవిత్వము చెప్పలేనివాఁ డొక్కఁ
డును లేఁడఁట ! వీ రందఱు గ్రింథములు వ్రాయుచున్నా
రఁట! కాలమెప్పుఁడో యీపనికిమాలిన గ్రింథములను నశింప
జేయు నని యూరకుండఁ దగదు. పూర్వకవులతో సమాను
లగుకవు లీకాలమునఁ బుట్టుట యసత్యము. యథార్థకవి
త్వపుఁగాలము దాఁటిపోయినది. ఇది విమర్శకశకము. ఈకాలపు
ప్రభువు లిప్పుడు కవులను బోషించుటకంటె విమర్శకులను బో
షించుట మిగుల భాషోపయోగకరము. ఇప్పుడు బయలుదేఱు
చున్న పనికిమాలినగ్రింథములను భంజించుటకు విమర్శకు
లనేకులు కావలయును. ఎలుకలు విశేషముగాఁ బెఱిగి మహా
మారిని వృద్ధిచేయుకాలమున నెన్ని యెలుకలబోనులను జాగ్రత్త
పెట్టిన సంతమంచిది కాదా? ఇది యిప్పటి ప్రభువులకర్తవ్యము

నేను—బాగుగానే యున్నది కాని మంచియెలుక యే
దో మారియెలుక యేదో తెలిసికొనకుండ నన్నిఁటినిఁ జంపిన
యెడల బాగుగ నుండునా?

తిక్క—నేఁ జెప్పినది నీకు బోధయేకాలేదా? విమర్శకుఁడు చేయుపని యదియే కాదా?

నేను—చిత్తము. చిత్తము. నన్నయ్యగారూ! మతియొక్కసంగతి. నన్నయభట్టీయము మీరు వ్రాయలేదని యిప్పుడొక్క సిద్ధాంతము కొత్తగాఁ దలచూపినది. వింటిరా?

నన్న—ఆఁ! ఆఁ! నన్నయభట్టీయము నన్నయభట్టు వ్రాసియుండకపోవుటేలాగు? ఏమి నాయనా? నాకు బోధపడలేదు. జైమినిసూత్రాలు జాబాలి వ్రాసియుండునా?

నేను—బ్రహ్మసూత్రములు వ్యాసుఁడు వ్రాసినట్లే-నన్నయభట్టీయమును—అదే యాంధ్రశబ్దచింతామణిని—ఎలకూచిబాలసరస్వతి వ్రాసెనని సిద్ధాంతీకరిం—చు—చు—న్నా—

తిక్క—సంగిసంగిమాట లాడెద వేల? ఎవరా సిద్ధాంతీకరించుచున్నవారు. స్పష్టముగా విడఁగొట్టి చెప్పరాదా?

నేను—చెప్పినయెడల నేమిలాభము? మీరు వారిని దిట్టఁగలరా? కొట్టఁగలరా? మానసనష్టమునకు వ్యాజ్యము తీసికొనిరాఁ గలరా?

నన్న—(నవ్వుచు) నాయనా! నీ కా సందేహమక్కఱ లేదు. మాతిక్క-నసోమయాజిగారి రీనడుమ నంతపనియుఁ జేసినాఁడు. సోమయాజిగారూ? చెప్పమందురా?

తిక్క—నా కేమియు భయము లేదు. సందేహము లేదు. నాసడతలోఁ గాని పాండిత్యములోఁ గాని కవిత్వము

లోఁ గాని నలితొలి లేదు. నాకు టొం కెందులకు ? కడుపు లోఁ జల్ల గదలకుండ నొక చోటఁ గూర్చుండఁ దలఁచి గంటము చేతఁబట్టితిని గాని కత్తియే పట్టి యెఱఁగ రణతికిఁ గనలిద్ద ఱుండియుందురు.

నన్న—అబ్బాయీ ! నీ పే రేది ?

నేను—రామనాథరావు. అయ్యా ! మీరు పెద్దలై నను నఱువదియేండ్లవాఁడ నైన నన్నుఁ గేవలమజ్ఞుని సంబోధించిన ట్లబ్బాయీ యని పిలువ న్యాయమా ?

నన్న—నాయనా! తప్పు లేదు లే! నీవు నన్నుఁ ‘దాతగారూ’ యని పిలుచుట్కచేత ని ‘న్న బ్బాయీ’ యని పిలిచితిని. అదిగాక నీకంటె నేనెంతవృద్ధుఁడనో నీ వెఱుఁగుదువా ?

నేను—అదికూడ మీరే సెలవిచ్చెదరు గాక !

నన్న— ఇప్పటి శాలివాహనశక మేదో తెలియకుండ నే నెట్లు చెప్పఁగలను ? మీసంవత్సరపులెక్క లిక్కడ మాకెట్లు తెలియును ?

నేను—ఇప్పటి శకము 1839.

నన్న—అబ్బా ! అట్లయిన నీకంటె నేను దాదాపు గా 850 సంవత్సరములు పెద్ద.

నేను—ఆలాఁగా ! సోమయాజిగారు మీరు దాదాపు గా సమవయస్కులా ?

నన్న—ఆయన నాకంటెఁ జిన్న.

నేను—యేమాత్రపుఁ జిన్న !

నన్న—అది నే నెట్లు చెప్పఁగలను ? ఏమి తిక్కన్న గారూ !

తిక్క—దాదాపుగా 225 సంవత్సరములు చిన్న.

నన్న—సరే ! ఈగొడవ కేమి? రామనాథరావూ! ఇప్పటివఱకు నాకాసంగతి తలఁచుకొనఁగ నవ్వ వచ్చుచున్నది. నాకు లౌకికము తక్కువయగుటచే నే నెవ్వరితోడను విశేషించి భూలోకవార్తలఁ గూర్చి మచ్చటింపను. తిక్కన్నగారి యొద్దకుఁ దఱచుగా నిప్పుడు స్వర్గవాస్తవ్య లగుభూలోకపండితులు వచ్చువాడుక గలదు. ఆనడుమను గ్రామ్యవాదియొకరు—బుద్ధిశాలియఁట—యిచ్చటకు వచ్చిరి. నాయొద్దకు మొదట వచ్చి మాత్రోఁ గొన్నిసంగతులు ముచ్చటింప వలయునని నన్నుఁ గోరిరి. "నాయనా ! నేను వైదికుఁడను. కుడిపక్కసందులోఁ దిక్కనసోమయాజిగారున్నారు. వారియొద్దకుఁ బొమ్మని చెప్పెదిని. ఆయన యక్కడకుఁ బోయి "సోమయాజిగారూ ! మీరు భారతమంతయు మొదట గ్రామ్యభాషలోనే వ్రాసినమాట సత్యమే కాదా ? తరువాత పండితులు తెలివితక్కువచేత శుద్ధమైన మీ వ్యావహారికభాషను దిక్కుమాలిన గ్రాంథికభాషలోనికి మార్చిరి కాదా ?" యని పలికెను. సోమయాజిగారు రుగుస్థులై "నేను భారతమును గ్రామ్యభాషలో వ్రాసితినా? నాభాషను దరువాతిపండితులు దిద్దుటకు సమర్థులా" యని గంటముతో నొక్కపోటాతనిని బొడువబోవుసరి కాతఁడు చల్లచల్లగ జారిపోయి తరువాత నెన్న

డిక్కడకు రా లేదు. నే నైనను డిక్కనగా రిచ్చట నుంటచే నీతో నింతవఱకు మాటలాడుచున్నాను గాని మఱియొకటి కాదు.

నేను—ప్రస్తుత భారతకవులు మగ్గురున్నా రని నే నింతకుముందు మనవిచేసితినే. వారిలో నొక్కరు—

తిక్క—గట్టిగఁ జెప్పరాదా? సందేహ మేల?

నేను—వారిలోనొక్క రిప్పుడిగ్రామమునఁ యున్నా రు. వారు ఋషివిగ్రహులు. పరమయోగ్యులు. భారతము తెలిఁగించు తలఁపుతప్ప వారికి మఱియొకత వ్వేమియు లేదు. అట్టి తనపైనను మీకు—

తిక్క—వారు మనయొద్దకు రాకపోవుట యేల?

నన్న—ఈ భారతపుబాధచేతనే మిమ్ము జూచుటకు సందేహించి గనుకొందును. సరే! ఎవరు? ఎలకూచిబాలసర స్వతియా నన్నయభట్టీయమును వ్రాసినది? ఇంతటితో సరి పెట్టిరా? ఇబ్రహీంసాహేబు వ్రాసినాఁడని యనకపోయిరా? వారి కేమి కారణము లున్నవి?

నేను—ఒకటా? రెండా? ముప్పది రెండుకారణము లున్నవి.

నన్న—నాయనా! వినుటకుఁ గుతూహాలముగా నున్న ది. కొన్ని చెప్పుము.

నేను—నా కేమియుఁ దెలియువయ్యా!

తిక్క—ఇదిగో! ఇట్టి సగమునగముమాటలు చెప్పిన యెడల జాగ్రత్త !

నేను—విమర్శవిషయములు నా కేమియుఁ దెలియవు. ఆవిషయముల నాకభిరుచియు లేదు. కాని లోకమున వాడుక యిట్లున్న దని చెప్పినాను. కోపమా?

నన్న—నాయనా! తిక్కన్నగారిహృదయము సుధా కలశము వంటిది. వాక్కులే కొంచెము కటువుగా నుండును సందేహింపకుము.నీయిష్టానుసారముగఁ జెప్పఁదగినది చెప్పుము.

నేను—మీరాయెద్ద నెంతసేపైన మాటలాడవలయునని యే యున్నది కాని సోమయాజిగారినిఁ జూడ భయముచేయు చున్నది.

తిక్క—నీకు భయమేల ? నీపై నా కేమి వైరమా ? నీవు నిస్సందేహముగా మాటలాడుము. నీ దూషణభూషణము లను మేము గణించువారము కాము.

నేను—కసంగతియే యిప్పుడు నేను జెప్పఁదలఁచియుంటిని. ఈమాటనే మీరింతకుముం దంటిరి. మాదూషణభూషణములు మీకు లెక్కలేకపో వచ్చును.

తిక్క—వచ్చునేమి ? నిశ్చయముగా లే వని చెప్పుచుండ లేదా ?

నేను—లేకపోయిన మీకేవాద మెందులకు? భారత మెందఱుచ్చరించిన మీ కేమి? ఇప్పటికవు లధములైన మీ కేమి? మీ భారతము నిలుపకపోయినన్నైన మీ కేమి? న్యాయము

చేత—పిష్టపేషణముగా వేలకొలఁది గ్రంథములు బయలు దేఱుచున్నవి. తొమ్మిదాంధ్రిశాకుంతలములు. ఆఱునొకటి యాంధ్రోత్తరరామచరిత్రములు. పదిసూఁడు తెలుఁగుమేఘ సందేశములు. ఇటులే యెన్నియో యిప్పటివారికి జంకుకొంకు లేదు. ఈజలోదరబాధ, యీయోదకాళ్ళ సౌభాగ్యము నీ యుబ్బుకామిలలు సరస్వతీదేవికిఁ దగవు. ఈవ్యాధి శీఘ్రముగా నివారణకావలసినదే. మీరు చెప్పినట్లు విమర్శకభిషక్కార్వ్ భౌముల శల్యతంత్రిమాహాత్మ్యమునఁగాని తిరిగి యాంధ్ర వాణికి రక్తశుద్ధి, పుష్టి, తేజము, బలము కలుగవు. కాని భూషణతిరస్కారములతోఁ బొత్తిగాఁ బనిలేని పరమవేదాంతు లైన మీకిగొడవలెందుకొఅకని నే నడిగినాను.

తిక్క—నాకొఅకుఁ గాదు. మీకొఅకు. భాషకొఅకు. దేశముకొఅకు. సర్వసంగపరిత్యాగి యైనసన్యాసిమాత్రిము లోకసంగ్రహార్థము కర్మమాచరింపవలయునుగాదా? ఇది యేమి? ప్రఖ్యాతపండితులగుబౌద్ధులతోఁ జైనులతోఁ బ్రబల వాదములొనర్చిన నాకు నిరక్షరకుక్షివగు నీతో నేఁడు రాద్ధాం తసిద్ధాంతప్రారబ్ధము గలిగినదేమి? చాలుచాలు.

నన్న—రామనాథరావ్. నీవు చెప్పఁదలఁచినదేదో మానివైచినావు.

నేను—మూఁడూషణభూషణములు మీకు లెక్కలేక పోవచ్చును గాని మీఁడూషణభూషణములే మాకు నిత్యము లెక్కగా నున్నవి.

తిక్క—అదేల?

నేను—పూర్వము నియోగివై దికవైరములు రాజ కార్యములందే కాని యిప్పుడు సారస్వతకార్యములందుఁగూడఁ బ్రాకినవి. ఈపుట్టిమునక మీావలనఁ గలిగినది.

నన్న—అయ్యయ్యో! మాకట్టిభేదము లేదే.

నేను—మీాకు లేనివి మీాత్రరునాతవారికుండఁ గూడదా? మీా కించు గాగమయత్రియున్నదా? తీసిక, కొట్టిక యని మీారు ప్రయోగించి యెఱుఁగుదురా? రేఫశకటరేఫములకు మైత్రి మీారంతగా నంగీకరించితిరా? ఇప్పటివా రవి పాటించుచున్నారా? లేదా? అట్లే మతములోఁగూడ మీాకు లేనిభేదము లివ్వుడు కలిగినవి. వైదికుఁడైన నన్నయగారిని నియోగి యని పిలుచుటకు నియోగులు దేవులాడుచున్నారు. అట్లు చేయుట మీాయందు భక్తిచేతనే యగునఁ. కాని యన్యోన్య వైరము పరిధానకారణమై యున్నది. నియోగులలో నిరక్షర కుక్షులయినను వైదికుఁడైన నన్నయభట్టుగారిని సామాన్య కవియని తూలనాడుచున్నారు. వైదికులలోఁ బరిథమానంద వాచకపుస్తకమును జదువనివాఁడైనఁ దిక్కనసోమయాజిగారి కవిత్వములో రసము లేదని యధిక్షేపించుచున్నాఁడు. ఇంత వఱ కంతవిచారముగా లేదు కాని విమర్శకులు సంపాదింపనున్న నూతనగ్రంథజాలముల కర్తృత్వము నిర్ణయించుటలో నీమత వైషమ్యప్రాబల్యము కొంతవ్యత్యాసమును నీక ముందుఁ గలుగఁ జేయునేమో యని నేను భయపడుచున్నాను. కవు

లారా! నేను నిపుణముగా మాటలాడుశ క్తి గలవాఁడనుగాను నాయభిప్రాయము మీకు స్పష్టమైనదా? లేదా?

తిక్క—తెలిసినది. వైదికుఁ డొనర్చిన గ్రంథమును నియోగి రచియించిన దనియు, నియోగి చేసినగ్రంథమును వైదికుఁ డొనర్చె ననియు, నీఁకముందు చెప్పుదు రేమో యని.

నన్న—అది యెట్లు సాధ్య మగును?

తిక్క—తాళపత్రగ్రంథములలో గ్రంథకర్తృవంశా వతారవర్ణనఘట్టము లాగివేయుట యీయిందగ్రిజాలమునకుఁ బ్రథమావస్థ.

నన్న—అట్టి మోస మెంతకాలము దాగును? ఆభయ మక్క-అ లేదు కాని—రామనాథరావ్రూ! అయ్యయ్యో! బాగ్ర హ్మణులలో నిట్టి వైరములు పగ్రిబలుచున్నవా?

నేను—వారువీరన వలదు. అందఱలోను వైరములు గ్రబలముగా నున్నవి. దినదినగ్రవర్ధమానములై యున్నవి. కుమ్మ్కలాట గుగ్రిద్దులాట తప్ప వేఱుపనియే లేదు.

తిక్క—ఇది మిగుల శోచనీయముకదా! మాధ్వులేమి? నియోగులేమి? వైష్ణవులేమి? వైదికులేమి? అందఱుకూడ వైదికమతావలంబులేకాదా? ఈవైరములు చాలఁ దస్మగా నున్నవే. మాకాలమున నిట్లేయుండెనా?

నేను—కవులారా! ఈజాతివైషమ్యములఁగూర్చి నే నొక మూఁడు గీతపద్యములను వ్రాసితిని. విందురా?

తిక్క—నీవు పండితుఁడవువలెఁ గానఁబడుటలేదు. కవి త్వ మెట్లు చెప్పుచుంటివి ?

నేను—ఇప్పటి కవితాజ్ఞులవారి కెవ్వరికిఁ బాండిత్య మన్నమాట పనికిరాదు. అది లేకపోయినప్పుడే యిది.

నన్న—నాయనా! చదువుము పాండిత్యమున కెక్కడికి?

నేను—గీ. తెల్లసుద్దకు మతి విభూ ♦ తికిని బడదు
సుద్దముక్కలరెంటికిఁ ♦ జుక్కయెదురు
పగిలిన విభూతిపండులోఁ ♦ బ్రిబలతరము
లైన తెగలరెంటికిని ష ♦ ష్టాష్టకంబు.
బొగ్గుదారిబొగ్గుది సుద్ద ♦ బూడిదలకు
దానికెప్పుడునై ధన ♦ తారవరుస
అరవలకు నాంధ్రులకుగుర్తిద్దు ♦ లాటధాటి
పైఁగ బ్రాహ్మణా బ్రాహ్మణ ♦ భండనంబు.
ఇదియె మనజాతికీర్తి నో ♦ రెత్తసిగ్గు
తలకునొక్కొక్కమతమన్నఁ ♦ దప్పగాను
తలకుమూఁడేసిత త్త్వము ♦ ల్తలఁపులోన
నొకటి, మాటనొకటి చేష్ట ♦ నొకటి, యకట!

తిక్క—ఇదేమికవిత్వమోయి! ఇదొక కొత్తధోరణిగనున్న దేమి? అదిగాక శుభప్రదమైన కవిత్వములో బూడిద యేమి? బొగ్గేమి? సుద్దయేమి? నాపిండకూఁడేమి? మొత్తుకొన్నట్లేయున్నది.

నేను—ఇంతకంటె మొత్తుకోఁ దగినకవిత్వము మఱి యొకటి యున్నది. అది మీరు వినకపోవుటచేత నిట్లనుచున్నారు.

తిక్క—అదేమి ? అదేమి ?

నేను—నవ్యకవిత్వ మని సరికొత్తకవిత్వ మొక్కటి బయలుదేఱినది.

నన్న—అది యెక్కడినుండివచ్చినది ?

నేను—అది తూర్పుగాలితో వచ్చినతుపాను. ఏమి చెప్పుదును తాతగారూ! యతులులేవు. ప్రాసలులేవు. సంధులు లేవు. ఛందస్సులులేవు. శబ్దశుద్ధిలేదు.— చిట్టిచిట్టిపాటలు— పొట్టిపొట్టిపల్లవులు—పోనీ గానమర్యాదనుజూతమన్న తాళము ధ్వస్తము. రాగము సంకీర్ణము.

నన్న—నాయనా ! తూర్పునితుపానని చెప్పినావు. మా కేమియు బోధపడ లేదు.

నేను—తూర్పుదేశమున నొక్కమహానుభావులు, ఋషి వంటివారు, భక్తులు, గానప్రియులు, కవిత్వధోరణిగలవారు కవిత్వము, గానము, మతము, కలిపి గ్రామ్యగ్రామ్యభేదము గణింపకుండఁ గొన్ని గీతములు పాడినారఁట! ఆయన మహానుభావుఁడని యూంగ్లేయప్రభువు లామోదించిరి. అట్టిపైన మన వారందఱు కన్నులుతెఱచి పూర్వపు ధోరణులు,—అనఁగా మిథ్యోరణులు—మానివైచి యీకొత్తపుంతలోఁ బడి గిజగిజ కొట్టుకొనుచున్నారు. అర్థము విడకపోవుటచేఁ బారకులను గిజగిజ కొట్టుకొనఁజేయుచున్నారు.

తిక్క—రచియించినవారికైన నర్థము తెలియునుగదా?

నేను—ఆసంగతి మీరడిగితిరి కావునఁ జెప్పవలసివచ్చి నది. ఆపశ్నము నొక రిదివఱకే యడుగఁ గవితాసమాధి నిష్ఠాపటిష్ఠతలో నేమి చెప్పితిమో కాని యిప్పుడు మేముగూడ దాని కర్థము చెప్పలే మని యవతలివా రని రఁట !

తిక్క—రామనాథకవీ ! నవ్యకవిత్వమున నే వైన నొకటిరెండుగీతములుకాని పాటలుకాని పాడఁగలవా ?

నేను—నాకురావు.

తిక్క—నీవు దాని నెప్పుడుచూడకయే యుంటివా ?

నేను—చూచితిని. నాకు జ్ఞప్తి లేదు.

తిక్క—జ్ఞప్తిలేకపోవచ్చునులే. ఇదిగో ! ఈమచ్చుగా నుండునని యొకటిరెండుపాదములు కవిత్వ మెఱిఁగినవాఁడవు చెప్పలేకపోదువా ?

నేను—చిత్తము. పర్యత్నింతును.

గీ. చెంబుపైచుక్క అప్పున • జారిపడఁగ
చిలుకకులుకుచు దిశలతో • నేకమయ్యె.

కవులారా ! వారిధోరణిని నేను జెప్పలేను.

తిక్క—ఏలాగు ? ఏలాగు ? దాని కర్థ మున్నదా ?

నేను—ఇందులో నున్న సొగసేయది. చెంబు—అనఁగా ఘటము. ఘటమనఁగా నీశరీరము ; చుక్క—యనునప్పుడు తేజస్వంత మైనపరమాత్మ. చెంబుపైఁ జుక్క ఆప్పున జారి పడఁగ ననఁగా మనుజునకు భగవత్కటాక్షము కలిగినప్పుడని

యర్థము. చిలుకకులుకుచు దిశలతో నేకమయ్యె ననఁగా భక్తిచే
నార్ద్రమై జీవాత్మ పరమాత్మలో నైక్య మైన దనిభావము.

తిక్క—విషయనిగరణమని యింతకంటె సందర్భము
గల కవిత్వము స్వల్పముగా మనలో నున్నదే. ఇది నవ్యకవిత్వ
మెట్లగును? సరేకాని యేది యొక్కపాట.

నేను—'సరసగీతము' పాడుదునా? కృష్ణుఁడితరగోపికల
యొద్దనుండి రాధయొద్దకు వచ్చెను. ఆగోపికలాతనిచేతికి మ్రొక్కి
చండను గట్టిరి. అది రాధ కోఁగంటఁ జూచెను. కృష్ణుఁడాచేతిని
వెనుక నిడుకొనెను. ఈఘట్టమునుండి రసగీతమారంభము.

కుడిదగుచేతిని వెనుకకు నిడుకొన నేలర కృష్ణా
ప్రియసతి యేమనుకొనకుము వీఁపుమీఁదతామరేరాధా.

తిక్క—చాలుచాలు! ఇఁకఁబాడకు. హాఁ! ఇదికూడ
నవ్యకవిత్వముకాదే. జయదేవునిగీతగోవిందాదులలో నీమాదిరి
దివ్యకవిత్వమున్నదే.

బిలహరి—ఆది.

జయదేవగోవింద జయదేవమాధవా
జయసర్వజగదీశ జయభక్తవరదా
జయరమారమణకాంచనచేలహరిహరీ॥జయ॥

అమృతపరీవాహసన్నిభ మైనయీగానము చెవిఁబడు
సరి కామహోకవులు చేతులుజోడించికొని యట్టెలేచి ,,ఆహా!
నారదమహాముని వైకుంఠమునుండి వేంచేయు చున్నాఁడు
కాఁబోలు. ఓంనమోనారాయణాయ'' యని బిగ్గఅగఁ బ్రార్థిం

చిరం నాకు లేవవలెనని బుద్ధియున్నను లేచుట కేమో శక్తి లేకపోయినట్లుండెను. నిల్వగుడ్లు వైచికొని నోరు తెఱచుకొని కవులవంక జూచుచుంటిని. మెఱపు మెఱయునంత వేగమున నాకవి మొదట నీతనిలో గలిసెనో యీకవి యాతనిలో గలిసెనోకాని యిద్దఱు గలిసి చేయియెత్తు స్ఫటికలింగముగా మారిరి. ఈవింత చూచుసరికి గొయ్యయేయైపోయితిని. లోపల నేమూలనో చచ్చిచావకుండ మనస్సున్నదికావున ''ఆహా! నియోగులేమి? వైదికులేమి? అంద ఱాశివస్వరూపములే కాఁబోలునని యనుకొంటినేమో! నారాయణమంత్రము జపించుటతోడనే శంకరుఁడు ప్రత్యక్షమగుటచే శివకేశవులకుఁ గూడ భేదములేదనుకొంటిని కాఁబోలు. ఇంతలో నెవ్వరోవచ్చి శంకరసన్నిధానమున నేను గూఁచుండి లేవలేదనుకోపము చేతనో మహాలింగాభిషేకమందలి యాసక్తిచేతనో మహాదేవ శంభూయని యుచ్చైస్స్వరమునఁ బలుకుచుఁ గొబ్బెరకాయ యొక్కటి ''ఫర్లాంగు'' ఱాయివలెఁ గూర్చుండిన నాతలపైఁ బల్లునఁ బగులఁగొట్టెను. హరహరా! యని యొక్కచావు కేకవైచి లేచితిని. ఇక్కడికి స్వప్నము సరి.

* * * *

లేచి గడగడ వడఁకుచుంటిని. నోటివెంట మాటలేదు. కంటివెంటఁ జూపుకూడలేదేమో—శి—శి—శివా—వా—వాయని లోన గొణఁగుకొంటిని. మొగమువెంట నొడలివెంట నీరుగారుచున్నది. అయ్యయ్యో! నిజముగాఁ గొబ్బెరకాయ

తల పైఁబగిలినదికాఁబోలునని తలతడిమిచూచుకొనఁ గణఁత పైఁ
బెద్దయుసిరికాయ యంత బొప్పియున్నది. అయ్యయ్యో! !
యని మఱింత సంభ్రమపడితిని. కాని మనస్సును గొంతకుదురు
పఱచుకొనఁ బ్రయత్నించితిని. కొంతసేపటి కెదుటియాముదపు
దీప మగపడినది. ఆఁ! ఇక్కడకుఁ దిరుగ మనుజులలోఁ బడితిని
గదాయని యూహించి యీదెబ్బకుఁ గారణ మేమని యోచించి
తిని. ఇప్పటివఱకు నాకు యథార్థకారణము తెలియలేదు.
ఒకకారణ మై యుండునేమోయని యూహించితిని. మొదట
ప్రక్కపైఁ జీమకుట్టుటవలన నిద్రిపట్టకపోవుటచేఁ దుంగచాఁప
వైచికొనినప్పుడు తలగడపైఁ గూడఁ జీమయుండునేమోయని
యెంచి వాల్మీకిరామాయణకోశమును దలక్రిందఁ బెట్టికొని
పండుకొంటిని. అది కఠినముగానుంటచేఁ దల కెంతయొత్తుడైన
నిచ్చినది. అదికాక నిద్రిలో నొత్తిగిలునప్పుడు తల పుస్తకము
పైనుండి జాఱి చాఁప యున్నపైఁ బడియుండును. అందు
వలన బొప్పికట్టినదని యనుకొంటిని. ఇంతకంటెఁ దగినకారణ
మును నేను చెప్పఁజాలను. కాలుసేతులు గడుగుకొని స్వప్న
మంతయు నామూలాగ్రముగ జ్ఞప్తిలోనికిఁ దెచ్చికొని యిది
నామిత్రునిచే వ్రాయించి ప్రచురింపింతునని యూహించితిని.

స్వప్న కావ్యమున నేకాధ్యాయము.

సంపూర్ణము. శ్రీశ్రీశ్రీ

ఓంశాంతిశ్శాంతిశ్శాంతిః.

అంతఃపురోపన్యానము.

——:o:——

నిద్రియే? ఊరు మాటుమడఁగకుండనే? ఇదిగో! ఏమం
డోయి! అబ్బ! అటుతిరుగుదు రేమి? ఈరాత్రియే! లెండు. ఇంక
వారముదినములవఱకు నాబాధ మీకుండదు లెండు. ''ఏల
యనుచున్నారా? ఏమంత మఱపు? ఏమి? అంత నిర్లక్ష్యము?
ఎల్లుండి ''యాంధ్రమహిళాసభ'' యని లోకమంతయు నెఱుఁగ
మీరేల యెఱుఁగరు? జేపుసాయంకాలమున బయలుదేఱి నేను
బెజవాడ పోవలయును. ''మాయత్తగారికొఱ కాంధ్రమహిళా
సభ యాఁగునా? ఆంధ్రిదేశాభివృద్ధి యడ్డిపోవునా? ఏమైన
సరే నేనాఁగుటకు వీలులేదు. సభాపర్యవసానమున నే నెల్ల
సుందరులకు సుస్వాగతోపన్యాస మీయవలయును. ద్వితీయ
దినమున మఱియొక గొప్పయుపన్యాస మీయవలయును. దేని
గూర్చిన యుపన్యాస'' మనుచున్నారా? అదియొక యసాధ్య
విషయము. వివాహసంస్కరణముం గూర్చి. ఈయంశమును
గూర్చి సరిగ నొకదస్తాకాగితముల యుపన్యాసము వ్రాసిత్తిని.
ధారాళముగఁ జిత్తమువచ్చినట్లు చెరగిచెరగి జెలగడిగినట్లు
వ్రాసినవిషయమును (Exhaust) చేసిత్తిని. ఇదిగో శ్రీమతి సాన
కాంబగా రని బారెడు పేరేకాని వట్టిది సుమండి! నలితొలి
మాటలు నాలుగునేర్చి వట్టిపేలపిండివలె నామె వ్రాయును.

అంతకంటె శ్రీమతి పానకాంబగారి వాగ్రీతలోఁ గఱుకుఁ దన మొకటి హెచ్చుగ నుండును. అయిననేమి? త్రెంపిపోసిన చ్లిచ్చట కచ్చటే విఱుపు. ఎక్కడ కక్కడే యదుకు. ఎక్కడ కక్కడే ముడి. సందర్భశుద్ధియుఁ జాలదక్కువ. ఇప్పుడు సామా న్యముగ వ్రాయుసంబలలో నేయంబవాగ్రీత తిన్నగఁ జూచి నను పంబబఱుకునట్లో, కుంటికా లీడ్చునట్లో, చీఁకటిలో నెగుడుదిగుడు నేలలో నడ్డదిడ్డముగ దొరలినట్లో, సెనగలు నములుచుండఁగఁ బండ్లకుఁ గటుక్కున రాయితగిలినట్లో యుం డుటయెకాని కమ్మచ్చను దీసినట్లు, తీఁగెవాటముగ, జల్లున వార్చిన గంజివలె, సారవంతముగ భారాళముగ నుండుట యెంతమాత్రిమును లేదు. నే నాత్మస్తుతిని జేసికొందునని మీ రధిక్షేపింతురు కాని నా ''స్టైల్'' 'మెకాలె' వలె నుండునని కొం దఱు పెద్దపెద్దలే నాచాటున ననుచున్నట్లు నేను వింటిని. ఆ! అంత నవ్వోదగేమి? మీకంటికి నేనుచేతవాతగాని నిర్భాగ్య రాలివలె గనఁబడుచుంటిని కాని లోలాక్షిలోకమంతయు నన్ను నెత్తిమీఁదఁ బెట్టుకొనుచున్నది. సరి యీమాటల కేమిగాని నేను జెప్పవచ్చిన యంశమును మఱచితిని. అంతయావశ్యకత లేదుకాని యెందులకైన మంచిది. మీరు నాయుపన్యాసమును దిద్దవలయును. ''నేను 'మెకాలే' ను దిద్దునంతటివాఁడనా'' యని యనుచున్నారా? మీ రింగ్లీషుచదువుకొనినవారే కాని యందు వలన మీ కుపయోగ మేమియు సిద్ధింపలేదు. మీ రెంతసేపు

నన్ను దిగదొక్కిక్ కాలిక్రిందనల్లిని రాచినట్లు గాయనలయు ననియే యూహించు చున్నారు. కాని నేను నాలుగుముక్కలు చదువుకొనుట మిమ్మాత్రిట్టునట్లుగ భావించుచున్నారు. నాలుగు పంక్తులు వ్రాయుట మీకన్నులలోఁ గారమ్రాయుటగ నెంచుచున్నారు. నేను సభలోనిల్చి నాలుగుముక్కలు మాట లాడుట నడువీథిలో గడయెక్కి దొమ్మరియాఁట యాఁడినట్లు తలంచుచున్నారు. నేను దేశక్షేమమునకై యూరూరఁ దిరుగుట సంసారము వదలి లేచిపోయినట్లుగ నూహించు చున్నారు. నేను జేసినపాటలనాటకములు బహుదూరములో నున్నపంజాబు, బర్మాదేశములలోనైనఁ జదువుచున్నారు గాని ప్రక్కలోఁ బండుకొన్నభర్త వానిని జూడనే చూడఁడు. వాని పేరైన వినఁడు. ఇది యసూయకాదా? విద్యావతియగుభార్య దొరకినమగఁడు ధననిక్షేపము దొరకిన దరిద్రునివలె నుప్పొంగి పోవలసినదే. నేను మాటవరుసకుఁ జెప్పుచున్నాను. ఈ యుపన్యాసమును నేను వ్రాసినందులకుఁ అసూయారహితుఁడై, యజ్ఞానశూన్యుఁడై, స్త్రీపురుషసమబుద్ధియుక్తుఁడైన మగఁడే మతియొకఁ డుండునెడల నాతఁడు నన్నుఁ గన్నులలోఁ బెట్టి కొనఁడా? ఆ! అంత నవ్వేదకేమి? పుణ్యము సెప్పినప్పుడు పుల్లమాంబగారిది. ఆమె మగఁడు ఏమిరసజ్ఞుఁడు, ఏమిబుద్ధి మంతుఁడు, ఏమివిషయసంపన్నుఁడు, ఏమిశాంతచిత్తుఁడు, ఆమె వ్రాసినచిత్తులు కాతఁడే సాపువ్రాయుటగదా! ఆమె కోరిన శబ్దముల కాతఁడే నిఘంటువును జూచుటకదా? సందేహము

లే మైనఁ గలిగిన సమీపమున నున్న శాస్త్రులవారియొద్దకుఁ శంకానివృత్తికై యాతఁడే పోవుటకదా! అదిగాక యామె యుపన్యాసదినమున సభాభవనమున కొక్కయరగంట ముం దుగ నాతఁడు ''టిఫిన్'' పెట్టిన తోలుసంచి నీచేతిలోను, నుపన్యాసపుఁ గాగితము లుంచినతోలుసంచి నాచేతిలో నుంచు కొని సభాభవనమున నిల్లాలికై వేచియుండి యామెవచ్చి కుర్చీమీఁదఁ గూర్చుండుటతోడనే తగుసమయమును గనిపెట్టి యామెకుఁ గావలసినఁ గాగితములు బల్లపైఁ బెట్టి యామె కిం కేమైనఁ గావలసినఁ జేతి కందించుట కామెకనుసన్నల మెలఁ గుచు నట నెన్నిగంటలయిన నాతఁడే నిలువఁబడియుండవల యును గదా? మగఁడనఁగ:— ఇట్టివాఁడు.

ఇట్టిమగలవలన స్త్రీలకు విద్యాభివృద్ధి జ్ఞానాభివృద్ధి స్వాతంత్ర్యాభివృద్ధి గలుగుటయేకాక స్త్రీలవలన నెట్టిభాషాభి వృద్ధి యయిన నగును. ఎట్టిదేశాభివృద్ధియయిన నగును. ఇట్టి మగలసంఖ్య దైవకటాక్షమున నింక నభివృద్ధి కావలసియు న్నది. పుల్లమాంబగారు బంగారుపూలతోఁ బూజచేసినది. నే చేసినదొగ్గలిపూలపూజ యట్లు బుగ్గియయినది. ఏమిటి ''నీవి వాహసంస్కరణోపన్యాసమున నిట్టినిరుపయోగభర్తలను ఫీరా యించుట కేమైన తీర్మానమాచరించితివా?'' యనుచు న్నారా? ఏమి వాగ్విసితినోవినరాదా? అది పనికిరాదు. ఎత్తి పొడుపుమాటలు మాత్ర మాడుటకు సిద్ధము. '' నాకు నిద్ర వచ్చుచున్నది. జేపు నీపర్యాణము తప్పదు కాదా?''

యని యనుచున్నారా ? నేనొక్కఁ తెనే? నీ చెల్లెలినిగూడఁ దీసికొనిపోనా ? ''అదియేల ?'' యని యనుచున్నారా? ఆమె మాత్రమిట్టిసౌభాగ్యమును గాంచవలదా ? ఏమిటి? ''సౌభాగ్యమున కేమికాని సమర్థయోఁడుగలపిల్లను తీసికొనిపోయితివేని క్రిందటిసారి నిడదవోలుపట్టులో జరిగినట్లు దీనికిజరిగియెడల దానియత్తవారిచేత నాకు జెప్పుదెబ్బలగును '' అని యనుచున్నారా ? ఆహాహా! ఎంతవిద్య సంపాదించినను మగవారియజ్ఞానము, నాత్మలాభైకాపేక్ష తగ్గినదికాదుకదా?ఎంతసేపుసోదరపూరణాభిలాషయే గాని భాషాభివృద్ధి, దేశాభివృద్ధి నిమ్నజాత్యుద్ధరణము, కాంతాస్వాతంత్ర్యపరిధానము, సంఘసంస్కరణము, మీహృదయమున నెన్నఁడుఁదూఁటవుకదా? కొండంత భాషాభివృద్ధి యగుచోట గోరంత మనకుఁ గలుగునిబ్బందిని గణింపవచ్చునా ? హిందూదేశాభివృద్ధివలనఁ గలుగుసౌఖ్యముముందట నీఁడేరినపిల్లవలనఁ గలుగునిబ్బందియెంత? ఆంధ్రభాషాసేవకురా లనఁగ, నార్యావర్తసేవకురా లనఁగ—ఆబొట్టుమాంబగారే ! ఆశ్చర్యపుమాట చెప్పెదను వినుఁడు. ఆమె గర్భవతియై యున్నది. తొమ్మిదిన నెల ప్రవేశించి పదియైదుదినములు దాఁటినవి. ఒడలు నీరుపట్టినది. కుత్తుకుత్తమును చున్నది. అట్టలోకోపకారిణి —అట్టి మహానుభావురాలు— అట్టి యార్తీ్రయచింతాశూన్యురాలు— ఆపటిసభకగాగ్రాసనాధిపతియై—వినుచున్నారా—ఆపటిసభకగ్రాసనాధిపతియై వచ్చుచున్నది. దేవతలామెపై—ఉన్నయెడలఁ బుష్ప

వృష్టి గురియుఁదగినది. ఈమె పరిజ్ఞాసాహసాదులఁ జూచి మగ
వారు తలలు వంచికొనఁదగియున్నది. ఎందఱుమగవారిని జెఱ
పిన నొక్క-బొట్టుమూంబగా రగుదురు ? ఏమిటి ,,కిందటికూది
వారమునాఁడు మనయింటికి వచ్చినకాంతలలో మిగులలావుగ
నున్న యామెయే కదా'' యని యనుచున్నారా? జొన్ను!
కాని యాదినమున మీరు నడచిననడత నాకు మిగుల లజ్జాకర
మైనది. అందఱు శ్రీమతులు—అందఱు విద్యావతులు—నన్ను
జూచి—నాయింటికి వచ్చినప్పుడు మీరు వారి నట్టి చూచి
నిరాదరణముగ నిర్లక్ష్యముగ తలుపును వైచికొని లోపలఁ
జదువుకొనుచు నుందురా? వారిని వినయపూర్వకముగ
receive గౌరవపూర్వకముగ Shake-hand చేసి కుశలప్రశ్న
మడిగినారా ? Hospitality యేమయినఁ గనపఱచితిరా ?
Manners అయిన నెఱిఁగియున్నట్లు నటించితిరా? మీరు గది
లోపల డఱుగున బొడుముపీల్వఁగ బొట్టుమూంబగారు నన్నేమని
యడిగిరో వింటిరా ? ,ఆవిలేశ్రీబూ' యెవరని యడిగిరి. నా
కప్పుడు శిరచ్ఛేదమైనట్లుండెను. నిజము చెప్పనా? మాయింటి
కెవ్వరో వచ్చిరని చెప్పితిని. కోపమాయేమి? ఏమి? మాట్లా
డరేమి—అప్పుడే నిదర్శియే— సరే—

విమర్శాదర్శ విమర్శాదర్శము యొక్క అనుబంధము.

I

హైదరాబాదురాష్ట్ర వ్యావహారికాంధ్రపదపట్టిక.

పదములు.	గోదావరిజిల్లా వ్యావహారిక భాషలో వానియర్థములు.
1	వతను-రాబడి.
2	సాలె-బరి.
3	కూకుంటావ్-కూచుంటావు
4	సాలె-భావమగిది.
5	గోరం-చిత్రం.
6	బూరు-ఎక్కువబొచ్చు.
7	ఆన-వాన.
8	నాత్రి-రాత్రిరి.
9	వొయ్య-పొస్తకం.
10	వగ్నింపుట-గర్భాదానం.
11	తోలుకొచ్చుట-తీసుకొ [చ్చుట.
12	లొల్లి-అల్లరి.
13	ఎల్లుట-వెళ్లుట.
14	ఇయ్యాల-ఈరోజు.
15	గిటాగి-ఇలారా.
16	గిట్ల-ఇలా.
17	బేకిండు-కొట్టాడు.
18	ముల్కి-దేశం.
19	నీభాంచోణ్ని-నీనెఖర్ని.
20	నీకాల్లొక్క-నీ పాదాలు పడ
21	తోడెము-కొద్దిగ. [తాను.
22	ఇన్ని-విన్నారు.
23	ఇగో-ఇమగో.
24	అన్నాలం-అన్యాయం.
25	కరిగనున్నడు-చిక్కాడు.
26	గట్ల-అలా.
27	బావసయ్య, బామనయ్య, బావండు } బాహ్మడు.
28	యాడికి-యెక్కడికి.
29	గాడికి-అక్కడికి.
30	సీకటి-చీకటి.
31	పొస్తది-పోస్తుంది.
32	సనుగు-పత్తి.
33	అగ్గువ-చవక.

34 పుక్కటికి, ఊకె } ఊరికే.
35 దాంట్లె-అందులో.
36 గొల్లపొల్ల-గొల్లాళ్ళపిల్ల.
37 సైసు-ఉండు.
38 పొద్దుసూకటె-పొద్దుకూకు
39 యిస్తాళ్లు-ని స్తరంటలు. [టు.
40 గుద్దపట్టిండు-గుద్దడమొద్ద [లెట్టాడు.
41 దుకునం-దుకాణం.
42 చూ యించు-చూపించు.
43 అప్పయ్య-పి స్తండి.
44 చిన్ని-పి స్తల్లి.
45 తనఖా-జీతం.
46 వ్వం-రెండోతరగతి.
47 సువ్వం-మూడోతరగతి.
48 టొంభై యాలు-తొంభై [యారు.
49 కూలబడు-కూచో.
50 దవాఖానా-ఆస్పతి.
51 బసుబరుసు-మోటు.
52 ఎంటికలు-వెంట్రికలు.
53 తలంట్టారం-తలంటు.
54 ఆ స్తే-నెమ్మదిగా.
55 ఆకు-పేజీ.
56 ఎనాళ్ల-కొంతకభాగాన్ని.
57 కొంచబోతా, కొంటబో } తీసుకుపో.
58 కొట్టేశిండు-తీసుకున్నాడు.
59 అండ్ల-అందులో.
60 మంచోడు-మంచివాడు.
61 అడిగిండు-అడిగాడు.
62 బగోగి-గిన్నె.
63 దేకీచ, కొప్పెర } డేకిసా.
64 మీవోండ్లు-మీవాళ్లు.
65 తీస్కు-పోయినంక-తీసుకుపో [యాక.
66 గుడ్డోడు-గుడ్డాడు.
67 తెల్లారినంక-తెల్లవారాక.
68 —ంకిపోయిండు-పాతిపో [యాడు.
69 అయిందిగని-అయిందికాని.
70 పిల్సిండు-పిలిచారు.
71 రాంగనె-రాగానే.
72 బొయ్యారము-కన్నం. [లే
73 ఏంజేసిందికద-ఏంజేశిందం

74 పెయ్య-వొళ్లు.
75 ఈ-ఊరు.
76 ఆడివాండ్లు-ఆడాళ్లు.
77 ఎల్లిండు-వెళ్లాడు.
78 ధప్పా-నెత్తిమీ త్తన్న.
79 లాతు-తన్న.
80 తోవ్ల-తోవలో.
81 అవాకోరి-గాలిసీల్చడం.
82 ఇగేంగదంటె-ఇంకేమిటం
83 అరాజ్-వేలాం. [టే
84 ధా
తాస } దగ్గిర.
85 పురోతుడు-పురోహితుడు.
86 సక్-సంవత్సరం.
87 రొఖాయించకు-అడ్డంరాకు.
88 ధోతి-సిరాబుడ్డి.
89 కాయిదం-కాగిత్తం.
90 అగో-అదుగో.
91 గైరిది-గొప్పది.
92 నాసిది-తక్కువది.
93 అనంగ-ఆవేపు.
94 ఈనంగ-ఈవేపు.
95 ఎందుల కెల్లి-ఎక్కణ్ణుంచి.

96 నంగాగాడు-శక్కువాడు.
97 మోఖళా-పెద్దసంతర్పణ.
98 దొడ్డు, దొబ్బ-లావు.
99 తుశ్ని-గజ్జులపట్టెడ.
100 గవాయి-సాక్ష్యం.
101 పొద్దులు-పురిట్రోజులు.
102 సరువ-పాత్ర.
103 గేంటీలు-స్త్రీలు చెవలకు పె
[ట్టుకొనేనగ.
104 క్యాదకి-మొగల్ రేకు.
105 కిత్తి-ఇనప్పల్లెం.
106 కచ్చడం-బండి.
107 తేజుగావుది-ఎక్కువుగా
[వుండి.
108 ఇసురాయి-తిరగలి.
109 మిసిరి
సగుంగోతు } పటికిపంచదార
110 పయ్య-బండిచక్రం.
111 చిత్తలప్పండు-శీతాఫల
[ప్పండు.
112 యిలాచీలు
ఇలాచీలు } ఏలకులు.

113 అంబట్లతూటు-రెండుపక్క [లవాళ్లూ.
114 అందంక-అందాక.
115 అంళ-అందులో.
116 అత్తరబుత్తర-తొందరగా
117 అమ్మాయి, పెద్దాయి } పెత్తల్లి.
118 అన్నయ్య, కాక } తండ్రి.
119 అన్నగాడు-పెద్దాడు.
120 అల్లాయిపుల్లాయి-కాగలిం [చుకోవడం.
121 అప్పటికి-తర్వాత.
122 అనుకోజిక్కి-అనుకోన్నే [మో.
123 అరుచుకో-కనుకోక-.
124 అయ్యార్లు, అమ్మోర్లు } వైష్ణవులు.
125 అలుకుట-విత్తనాలుపోయ [డం.
126 అశ్వ, అశ్వ, కలప } మంగలిపొది.
127 ఆనంగ-అట్నించి.
128 ఆతోవపొంటిఉరుకు-ఆతో [వనుపారిపో.
129 ఆరిశలుజోడు-సులోచనా
130 ఆమెల్లి-నిన్న. [ల్లోడు.
131 ఆయిన్ని-అవన్ని.
132 ఆయింత-అదంత.
133 ఆలుగడ్డ-బంగాళాదుంప.
134 ఈనంగ-ఇట్నించి.
135 ఇడుగుపెట్టుట-మూగాణి భూమిని మొదటిసారి దున్నడం.
136 ఇక్కిర-హార్తికర్వారం.
137 ఇలపీట-కత్తిపీట.
138 ఉద్దెర-అరువుతేవడం.
139 ఏమిలె-వొప్పుకొనడం.
140 ఎక్కాను-లాభం.
141 ఎక్కా-గోడలాంపు.
142 ఒండింపుట, వొండింపుట, వొడినింపుట } గర్భాదానం చేయడం.
143 కంగు-పాలమీదమీగడ.
144 కంక పెనాలు-పెదుళ్ళబీడు.

145 కంచుడు-పూజారుడు.
146 కండ్లొచ్చినై-కళ్లుకలగడం
147 కంకగుల్ల } వెదురుపేళ్ళ
పాలగుల్ల } బుట్ట.
148 కంచె-బీడు.
149 కడిఅయినరు-వెళ్ళిపోయా
[రు.
150 కమ్మలయిల్లు-తాటాకిల్లు.
151 కణతలుతీయుట-ఊరేగిం
[చుట.
152 కళ్ళేపుగిన్నె-గోకర్ణం.
153 కట్టవిత్తులు-కుంకుమకా
[యల్లాటిగింజలు.
154 కరడాలుదిద్దుట-కాపీవొర
వడి పెట్టడం.
155 కడపపీట-బండిలోబండివా
[డు కూచునేచోటు.
156 కళాబఁదిమేళము-భోగ
[మేళము.
157 కిస్సాబడ్డది-తగాయిదావొ
[చ్చిరది.
158 కుట్లకెల్లతినుట-గొంతుక
[దాకాతినడం.
159 కొరకాసు-కొరకంచు.
160 గర్జులేదు-అవసరల్లేదు.
161 గడుగా-పంచిపాత్ర.
162 గడ్డినూనె-కిర్సనాయల్
163 గతర-కలరా. [నూనె.
164 గట్టిపిండి-నలుగుపిండి.
165 గది-అది.
166 గప్పుడు-అప్పుడు.
167 గాజులు-నూతివొరలు.
168 గాడెము-ఏతా .
169 గామాట-ఆమాట.
170 గిజగిజ ఉరుకుట } గబగబ
గిద్దగిద్ద ఉరుకుట } పరుగె
తడం.
171 గిట్టలు-బండిచక్రం.
272 గిరిగి-తాకట్టు.
173 గుద్దబట్టలు-కట్టుబట్టలు.
174 గుడాలు-గుగ్గిళ్ళు.
175 గై-వెదురుగడ.
176 గైరి-మంచిది.
177 గొట్టు-గట్టిది.
178 గోదలు-ఎడ్లు.

179 చిక్కుడుకాయలు పెట్టుట-[కితకితలెట్టుట.
180 చిమ్మెడునస్యము-ఒకపట్టు[పొడుం.
181 చిక్కసం-ముగ్గుపిండి.
182 చేపోయి-బదులేవడం.
183 చేరేళ్లు-ద్వారబంధాలు.
184 చైసు-నిదానించడం.
185 చాల్ జెయ్యి-చాలించు.
186 చక్కిలం, ముక్కిలం-మతం[వేయువిధం.
187 చుక్క-పావలా.
188 జీబిలిపుల్ల-గులివితెడ్డు.
189 జూకట-తూచడం.
190 జుట్టిల్లపోయింది-రవంతలో[తప్పిపోయింది.
191 జింగిపోయింది-ఆగిపోయింది
192 రొంగులుబొడుచుట-మొట్టడం.
193 తంతెలు-మేడమెట్లు.
194 తాయపెంకు-ఇనపసిబ్బి.
195 తింపు-తిప్పు.
196 తీటకోయిల-దూలగుండ.
197 లంటుకులంటు, ఉన్నడూ } చాలా లావుగా
తుంటుకుతుంట, ఉన్నడు } వున్నా డు.
198 తుట్టపోయినాడు-దండుగ[పోయాడు.
199 తుట్టబడాయించింది-పొగ[రెక్కింది.
200 తొడచిమ్మట-తొడపాశం.[పెట్టడం.
201 తొడుక్కోకపోవుట-సిలుచు[కపోవడం.
202 దండెడ-పెద్దమాను.
203 దప్పాలు-డబ్బలు.
204 దస్తీగుడ్డ-చేతిరుమాలు.
205 తెంకలాడుట, దేవులాడుట, నెంకలాడుట } వెతికడం.
206 దేహాతిపని-స్వదేశపన్ని.
207 దొంతికూగ్చున్నడు-గొం[తుకూచున్నాడు
208 నంగాగాడు-చాలాబీదవా[డు.

203 నక్క-దొంగవాడేశేక
210 పితుకు-ముక్క. [న్న.
211 నాలుగకక్ళ్లనించి-నాలు
[గువేపుల్ల్నించి
212 నిప్ప-సహాం.
213 పందార-చక్కీపంచదార
214 పండ్లపొడి-దాశిన్చెక్క.
215 పత్తులు-సాళీలు.
216 పన్నావా-పడుకొన్నావా.
217 పడిపోయినది-దిగబడింది.
218 పడగొట్టరా-పంపించిర్థా.
219 పాలబిండె-నల్లికిళ్ళపాము.
220 పిట్లా-ఉప్పుడుపిండి.
221 పిన్నాడు-పిల్లాడు.
222 పిస్సవాడు-పిచ్చివాడు.
223 పుంటికూర-గోంగూర.
224 పుల్లగండోడు-పోఖరి.
225 బంగుబాయి-తూగుటు
[య్యాలా.
226 బడెఉన్నవు-మహాపున్నా
[వు.
227 బరిబాతల-దిగంబరిగా.
228 బేడెము-తలుపుగడియ.
229 బేగిరా-చప్పున్రా.
230 బేపులు-తేనుపులు.
231 బొంగబోవుట-చెరువు గట్టు
కు బెజ్జంపడినీసుకారడం
232 బొక్కలు-ఎండుకలు.
233 మందిబీడుగాఉన్నరు-జనస
మ్మర్దంఎక్కవగావుంది.
234 మన్నెపువాడు-మూలాడు.
235 మాణిక్కాలు-దీపప్రేవిద
236 మిత్తి-వడ్డీ. [లు.
237 మూలగొట్టుమాట-మూ
ర్ఖ్యాలపదం.
238 మొక్క-పొట్టలు-మొక్క
[జొన్నపొత్తులు.
239 యసల-సిడమ.
240 యాప్టవచ్చింది-విసుగే
241 యాది-జ్ఞాపకం. [శింది.
242 లండోడు-పనికిమాలిన
[వాడు.
243 ఉలాసిగాకొట్టరా-ఈడ్చికొ
[ట్టగా.
244 వట్టలుబడగొట్టుట-దద్దురు
[పడేటట్టుకొట్టడం

వయి-పొ స్తకం.

245 వల్లు-శఘునంగా లేదు.

246 వుసుక } యిసక

247 వుస్క }

248 వొంటించుట-కుదర్చడం.

249 వొడిసిపో యినవి-అయిపో [యినవి.

250 వొర్లుట-గట్టిగాఆర్వడం.

251 వోదించుకొనిరా-భోజనా నిస్తానినిపించుకురా.

252 శాస-పారాయణ.

253 శేకో త్తరిపుకాయ-పంపన [పనాసకాయ.

254 సాలం-అన్నీ.

255 సాతచేయించుట-గుడ్డలు [చలవచేయించడం.

256 సానుపుచల్లుట-కళ్లాపుచ

257 సర్ది-కొంప. [ల్లడం.

258 సుర్కాకలం-పెనసలు.

259 సైదం-మెత్తనిగోధుంపిండి

260 పేంట-పేడ.

261 పెద్దమనిషి-చుసలాడు.

262 పొంకేలు-రుసూములు.

263 పొడావు-పొడుగు.

264 పొడగొట్టు-పోగొట్టడం.

265 పొప్పడికాయ-బొప్పాయి [కాయ.

266 పోచమ్మ-మశూచికం.

267 పల్లీలు-వేరుశనగపప్పు.

263 బాసండ్లు-వంటగిన్నెలు.

269 గోలుగా-గుండ్రంగా.

270 ఉనక-ఊక.

271 ఎందుల్లో-ఏమిరోయి.

272 కైకిలి-కూలి.

273 కీసాలు-చొక్కాజేబులు.

274 వాయి-ఓయి.

గుత్తితెలుఁగు.

యెట్టిమసి-యెట్టిసిరా. పేనా-కలం. చుట్టం-వుంచుకున్నది అన్నప్పాడి-కందిపొడుం.

గంజాము తెలుఁగు.

రెట్టకాయలు-కంకుడుకాయలు.

అనుబంధము

II

ఉత్తరములు.

మరాసిలాఅజ్క బెహరీ తహసీల్ తాలూకా శిరిశాల
జిలె యెల్ గందర్ వాక్కె ఐ 3 ఫర్వ్ది స్న గకేంక్ సాలు ని
పా 32ర.

భీంసేరసింహారావు వుమూవ్ వార్ తహసీల్ పాజాకు
తెలియపర్చనవుతుందికదా ఆలీజనాబ్ అవ్వల్ తాలాకాదార్
సాహేబ్ జిలె ఎల్ గందల్ గారు బిల్ముపాఫాయలాటిహొకుం
యిచ్చిఉన్నారుకదా. నీకు మోజె నల్లగొందవకో రెపట్వారి
గిరిపైన మాములచేయగలందులకు—

కావున హుకుం యివ్వనవుతాంది కదా నీవు మొవా
జాత్ మజ్కూర్కు నేడే హాజర్యిస్య దఫ్తర్ పట్వార్ గిరిజాయి
జాహాసిల్ జేసుకొన్ని ప్రతిదివసం మహాజాత్ మజ్కూర్ ల్లో
హాజరుండి సర్కార్ పని జహుజాగ్రత్తగా అదా చేస్తూవుండా
వలసిందిలాకె ఇందుల్ ఖులూఎజాయదాద్ సర్కార్ ఖిదమ్మతు
పైన ముస్తఖిలానా మామూరు చేయగలందులకు వేహాజ్
చేయడం కాగలదు.

(ం) ఇందువలన ముసన్న సాబక్ పట్వారి కిచ్చి వాయించేది యేమనగా నవుదప్థర్ పట్వార్ గిరిజాయిజాసరసిం హారావు కిచ్చి నీవు అలగ్ కావలసింది.

(ఎ) ముసన్న సానిదప్తర్ నగదీకి బగర్ జెయిూసాబో యిస్కా యివ్వడమైంది. ఫక్తు.

అర్థము. (గాంధిక భాషలో)

ఎల్ గందల్ జిల్లా శిరిశాలతాలూకా తహసీల్ కచ్చేరీనుండి

తేది 2 వ పర్వాది 1306 సం॥

నెం 374

ఉద్యోగాధి యగుపొలిటికల్ ఏజంటర్ నరసింహారావుగారికి తెలియపఱచున దేమనగా

నిన్ను నల్లకొండ, గోరెమనుగాలిమములపైని కరణముగా నియమించినామని

కావున నిప్పు డాజ్ఞాయిచ్చుచున దేమనగా నీవు గాలిమాదులకు నేడే వెళ్ళి కరణపులెక్కల కాగితములను స్వాధీనము చేసికొని పరితిదినమును ఆగ్రామాదులలో నెల్లప్పుడు నివసించుచు దొరతనమువారిపనిని జాగ్రత్తతో నెఱవేర్చుచుండవలసినది. దీనికి పరితిఫల మేమనగా దొరతనమువారియుద్యోగస్థానములలో నేదయినను కాళీయుండినయెడల నప్పటిమాచిత్త

ము ననుసరించి దానికి నిన్ను నుద్యోగిగాఁ జేయఁగలము. ఇం దులకుపక్రతి- ఇదివఱ కుండినకరణమునకు వ్రాయించి యిచ్చిన దేమనఁగా నీవు కరణపులెక్కలకాగితములను నరసింహారావున కిచ్చి నీవు తొలఁగవలసినది.

ఇంకొకప్రతి—కోశాధ్యక్షునికి వేతన మిప్పించుట కై యూజ్ఞ యీయఁబడినది.

ముగిసినది.

బెంగుళూరు 8—5—14.

చి॥ సుబ్బయ్యకి తాళంక్ర- చిన్న నరసింహ్న శెట్టిచే శేఆశీర్వాదం.

మీకి ఎ-కెకార్డులు వ్రాయించిన జవాబు లేదు. యేమి కారణం తెలియలేదు. నేను నిన్ను కణ్యకవుంచి చూచేకి రమ్మని రా స్తిని. యిదివర్ర- రానిదాన్ర- రాశేది. వారు యింకా వ్యా రేచూడవలనని వున్నారు. దాను వల్లారాయించి నాను. మాపుట్టయ్యయింట్ర-పోటువంటమనిషివచ్చెనా అడగి కొనివచ్చేది. బాకిలిబారం మీజాబు చూచిరాస్తాను. యిచ్చట అవ్వయ్య క్షేమముగా వున్నది. అయితే యూదేవనికి పూజ చేసివుంటో న అవ్వయ్య దొరకను. ఆయమ్మ తప్పు రామనా తప్పుగా వున్నది.

అర్థము (గ్రాంథిక భాషలో)

8—5—14.

చి॥ సుబ్బయ్యకు తాళంకి చిన్న నరసింహము శెట్టి చేయునాశీ
ర్వాదము.

మీకు 3-3 కార్డులు వ్రాయించినను బ్రత్యుత్తర
మీయలేదు. ఏమికారణమో తెలియదు. నేను గన్యాకను
జూచియుంచి నిన్నుఁజూచుటకు రమ్మని వ్రాసితిని. ఇంతవఱకు
రాకపోవుటకుఁ గారణ మేమో వ్రాయుటలేదు. వారు మఱొక
సంబంధమును జూడవలయునని యున్నారు. కాన వ్రాయించి
నాను. మావుట్టయ్య యింటికి వంటవాఁడువచ్చెనా? తెలిసి
కొని రావలయును. తొక్కివసంగతులు మీరు యుత్తరము వ్రాసి
వ్రాసెదను. ఇచ్చట అన్నగారు క్షేమముగా నున్నారు. ఇట్టి
యవ్వగారు లభించుటకు నే-నేదేవుని భూజించియుంటినో?
రామరామ ఆమెతప్పేమియు లేదు. అంతయు నాతప్పే.